పురాణములు

బ్రహ్మ పురాణము-1,2,3



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు


గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..





Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

121 | 3

శ్రీదేవాయనమః.

బ్రహ్మపురాణము.

(ఆంధ్రీవచనము.)

శ్రీ వెలయఁగ నారాయణ

దేవునకు నమస్కరించి దివ్యమునిసర్వ
భావమున నెంచి భాషా
దేవికిఁ బ్రణమిల్లి వ్యాసదేవుఁ దలఁచుచున్.

క. ఏవిభుతేజమునందు జనియించి వసించుచుఁ బంచభూతవా
యావృతమైన విశ్వము లయంబును గాంచునో కల్పకల్ప ; మే
దేవునిఁ గొల్చి మానులు బుధిక్ భక్తిసమేతపదంబుఁ గాంతురో
యావిభునాశ్రయింతుమమలాత్మునిజ్ఞానబురుషోత్తమాహ్వయున్.

క. సారససమాధినిష్ఠ లగు సంయము లాత్మఁ దలంచువాని సం
సారవినాశకారణుఁ బ్రసన్నుఁ బ్రమోదమయుం బ్రభ.్నిరా
కారు విశుద్ధు నీశు నవికారుఁ బ్రపంచవిదూరు ముక్తిసం
చారు హరిం దలంతు మనిశంబు సభీష్టపదార్థసిద్ధికిఁ.

అవతారిక.

పరమపవిత్రంబును, పుణ్యనిలయంబును, మనోహారపర్వదేశం బును, నానామునిజనాకీర్ణంబును, నానాపుష్పోపశోభితంబును, సరళ, కర్ణికార, పనస, ఖదిర, చూత, జంబూ, కపిత్థ, న్యగ్రోధ, దేవదారు, పారిజాత, చంద, నాగరు, పాటల, వకుళ, సప్తపర్ణ, పున్నాగ, నాగకేసర, సాల, తాల, తమాల, నారికే, ళార్జున, చంప, కాశ్వత్థాది బహువిధ వృక్ష విరాజితంబును, వివిధపక్షిగణ సంకీర్ణంబును, నానా మృగసమూహ సంయుక్తంబును, వాపీకూపతటాకాద్యనేకజలాశయా లంకృతంబును, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది బహుజన సమాకీర్ణంబును, యతి వానప్రస్థ గృహస్థ బ్రహ్మచారి జనసంకలితం బును, సంపన్నగోకులాభిశోభితంబును, యవ గోధూమాది సకలసస్య సంపన్నంబును నగు నైమిశారణ్యంబునం దొకప్పుడు మహాఋషులచే ద్వాదశవర్ష సత్రయాగంబు గావింపఁబడుచుండెను. యజ్ఞారంభసమ యంబుఁ దలంచి [illegible] డగు నైశ్వానరుండు యూగకుండం బుస్ఁ బ్రజ్వలిం[illegible]చుండెను. [illegible] సందర్శింప ననేక తాపసగణంబులును, నితరద్విజగణంబులును, నచ్చోటికి వచ్చేసి యథో చితపూజాసత్కారంబుల సంది యుపవిష్టులై యుండిరి. మహామునులు ను, బుణ్యగణంబును యథాస్థానంబుల నలంకరించియున్నపు డు మహ యంబున, మతిమంతుండును, రోమహర్షణపుత్రుండును నగు సూతుఁడే తెంచి, నిజాగమనంబుం గాంచి యమితానందభరితు లగుచున్న యచ్చటిమునివర్యులచే సభ్యర్చితుండై, మరల వారికిఁ బ్రతిపూజనం బులఁ గావించి యుత్తమాసనంబున నాసీనుండై యుండెను. పరస్పర కుశలప్రశ్నానంతరంబున బుత్విక్కులతోడను, సదస్యులతోడను గూడి

యున్న యజ్ఞదీక్షితులగు నమ్మహర్షు లందఱును వ్యాసశిష్యుఁడైన లోమహర్షణుం గాంచి హర్షముతో నిట్లనిరి.

పరమపూజ్యుండవు నైనయోలోమహర్షణో! సమస్తపురాణాగమ శాస్త్రేతిహాసంబులయందును, దేవదైత్యుల జన్మకర్మములతోఁగూడిన చరిత్రంబులయందును నీయెఱుంగనివిషయంబులు లేవు. మోక్షశాస్త్రంబులయందు నీవు సర్వంజ్ఞుండవే. సచరాచరం బగునీజగం బంతయుఁ దోలుత నెట్లుత్పన్నం బయ్యెను? ఇంకను నెట్లు కాఁగలదు? దీని యుత్పత్తి స్థితి లయంబు లెట్టివి? ఈమాసంశయంబుల నివారింపుము. మునీంద్రు లిట్లడుగుటయు, ధీమంతుం డైనయాసూతపుత్త్రుం డిట్లనియెను.

నిర్వికారుండును, నిశుద్ధుండును, నిత్యుండును, సత్యమాత్ముండును, నిత్యైకాకారుండును, విష్ణుండును, సర్వజిష్ణుండును, హిరణ్యగర్భుండును, హరుండును, శంకరుండును, వాసుదేవుండును, నేకానేకస్వరూపుండును, స్థూలసూక్ష్మాత్మకుండును, వ్యక్తావ్యక్తస్వరూపుండును, ముక్తికారణుండును, జగదుత్పత్తిస్థితిలయహేతుభూతుండును, అజరామరుండును, మూలకారణుండును, విశ్వాధారుండును, సూక్ష్మాతిసూక్ష్ముండును, సర్వభూతస్థితుండును, అచ్యుతుండును, పురుషోత్తముండును, జ్ఞానస్వరూపుండును, కేవలనిర్మలుండును, పరమార్థస్వరూపుండును, సర్వవ్యాపకుండును, సర్వజ్ఞుండును, సర్వేశ్వరుండును, అజుండును, అక్షయుండును, అవ్యయుండును, ఆద్యుండును, విశ్వనాథుండును, నగు భగవానునకును, బ్రహ్మాదిదేవతలకును నమస్కారంబు లొనర్చి, మతియు నితిహాసపురాణవేత్తయు, వేదవేదాంగవిదుండును, సర్వశాస్త్రార్థతత్త్వజ్ఞుండును, పరాశరసుతుండును, మత్పరిభుండును మదీయగురుండును, మునివర్యుండును నగు వేదవ్యాసమహర్షికిఁ బ్రణామంబు లాచ

రించి, వేదసమ్మితంబును, పరమపవిత్రంబును నగు నొకయుత్తమపురా
ణము నిప్పుడు మీకు వినుపించుచున్నాను. ఋషీంద్రులారా! తొల్లి
దక్షప్రజాపతి మొదలగు మునిసత్తములచేఁ బ్రశ్నింపఁబడి భగవంతుం
డగు బ్రహ్మదేవుండు వాక్రుచ్చిన విధం బంతయును గల కథను మీకు
నెఱుంగించుచున్నాను. ఆకథ సమస్తపాపవినాశకరంబును, బహ్వర్థ
సమన్వితంబును, చిత్రచరిత్రసంయుక్తంబును, వేదవిశ్రుతంబును నై
యొప్పుచున్నది. అట్టిదీని నెవ్వఁడు నిత్యమును ధారణము చేయునో,
ఎవ్వఁడు శ్రద్ధాభక్తులతో వినునో వానివంశ మాచంద్రార్కం మభి
వృద్ధి నొందుచుండుటయేకాక, యాపుణ్యాత్ముండంతంబునఁ బుణ్య
లోకప్రాప్తిం బొందువాఁ డగుచున్నాఁడు. ఇట్లు చెప్పి సూతుండు
మరల నీరీతిం బలికెను.

ఆదిసృష్ట్యభివర్ణనము.

అవ్యక్తుండును, కారణుండును, నిత్యుండును, సదసదాత్మకుం
డును, ప్రధానపురుషుండును నగు నీశ్వరునినుండియే యీవిశ్వమంత
యు వినిర్మితం బగుచున్నది. మునిశ్రేష్ఠులారా! నారాయణపరాయ
ణుండును, అమితతేజసుండును నగు నవ్యక్తుడే యీభూతసృష్టికం
తకును కర్త యని యెఱుంగుఁడు. మహత్తునుండి యహంకారంబును,
యహంకారంబునుండి భూతసముదాయంబును నుత్పన్నం బై
ఆభూతసముదాయమునుండి కాలక్రమమున ననేకవిధంబు లగు
సంఘంబు లావిర్భవించెను. ఇదియ సనాతనసృష్టిక్రమంబు. ముని
వర్యులారా! నాకుం గల శాస్త్రజ్ఞానంబునుం బట్టియు, వినికినిబట్టియు
వర్ణనీయంబును, పుణ్యవర్ధనంబును నగు సృష్టిక్రమంబును, సంతత
స్మరణీయంబులును, కీర్తివర్ధనంబులును నగు స్థిరకీర్తిశాలుల పుణ్యచా

వృత్తంబులును నాబుద్ధికొలంది మీకు సవిస్తరంబుగ వర్ణించి చెప్పెదను. సావధానచిత్తులరై యాకర్ణింపుఁడు.

స్వయంభువై భగవంతుండు వివిధప్రజలను సృజియింప నభిలషించినవాఁడై, ప్రథమమున నుదకంబులను సృజియించి వానియందు స్వకీయం బగు వీర్యంబును నిక్షేపించెను. ఉదకంబులు నారంబులని చెప్పంబడును. అజలంబులు "అయనంబు" (స్థానంబు)గాఁ గలవాఁడు గావునను యాభగవానుఁడు నారాయణనామంబున విఖ్యాతుండయ్యెను. అట్లు జలవినిక్షిప్తమైన యావీర్యము బంగరుఁగు గలయొకగుడ్డుగాఁ బరిణమించెను. దానినుండి బ్రహ్మదేవుండు స్వయముగ నుద్భవించెను. కావునను యాతఁడు స్వయంభు వని యస్మదాదులచే నాకర్ణింపఁబడుచున్నాఁడు. భగవంతుండగు హిరణ్యగర్భుండు బాజలంబునంబడియున్న యాయండంబున నొకసంవత్సరమువఱకు సంవసించి యుండి యమ్మట దానిని రెండుభాగములుగాఁ జీల్చుకొని వచ్చి, యొకభాగమును స్వర్గలోకముగను, రెండవభాగమును భూలోకముగను, ఆరెంటికిని నడుమ నున్న యంతరము నాకాశముగను సృజియించెను. పిమ్మటఁ గ్రమక్రమముగాఁ బృథ్వి, దశదిశలు, కాలంబు, మనంబు, వాక్యంబు, కామంబు, క్రోధంబు, రతి మొదలుగాఁ గల సృష్టి యంతయు నయ్యెను. అంతట బ్రహ్మదేవుండు ప్రజాపతిగణంబును సృజియింప సంకల్పించినవాఁడై తదనురూపముగ దక్షాదిప్రజాపతులను సృష్టించెను పిమ్మట మరీచి, అత్రి, అంగిరసుఁడు, పులస్త్యుఁడు, పులహుఁడు, క్రతువు, వసిష్ఠుఁడు—అను సప్తమానసపుత్త్రులాతనితేజంబునుండి యుద్భవించిరి. పితామహుని యీయేఁడుగురుపుత్త్రులును పురాణములయందు విశేషప్రసిద్ధిం గాంచియున్నవారు. వీరు నారాయణాత్మకు లనియుఁ జెప్పంబడుచున్నారు. పరమేష్ఠి తనరోషంబునుండి

రుద్రుని సృజియించెను. తరువాత సనత్కుమారుడు సృష్టింపఁబడి యెను. ఈసనత్కుమారుడు బ్రహ్మమానసపుత్రులకంటెను బూర్వుఁడని తలంపఁబడుచున్నాఁడు. ద్విజశ్రేష్ఠులారా! పైని జెప్పంబడిన బ్రహ్మమానసపుత్రసప్తకమునుండియే ప్రజాగణంబును, రుద్రగణంబును నుత్పత్తిం గాంచిన దయ్యెను.

స్కందుండును, సనత్కుమారుండును స్వస్వతేజంబుల సంవరణంబు గావించుకొని యుండిరి. మరీచిమొదలగు విరించిమానసపుత్రులేడ్వురనుండియు దివ్యంబులును, సకలదేవగణాన్వితంబులును, క్రియాసంపన్నంబులును, బ్రజాభివృద్ధికరంబులును, మహర్షిగణాలంకృతంబులును నగు మహావంశంబులు సముత్పన్నంబు లయ్యెను. భగవానుండగు బ్రహ్మదేవుండు పరిపరిధమమున మెఱుపులను, పిడుగులను, మేఘములను, ఇంద్రధనుస్సును, పక్షిగణంబులను, వ్యాధిదేవతను, యజ్ఞాదిసత్క్రార్యసిద్ధికొఱకు ఋగ్యజుస్సామాది వేదంబులను, మఱియు సాధ్యాదిదేవగణంబులను సృజించెను. ఇట్లే యమ్మహాత్మునిగాత్రంబునుండి యుత్తమమధ్యమాధమ భూతసంఘంబులు క్రమక్రమంబుగ నుత్పన్నంబు లయ్యెను. ప్రజావతియైన బ్రహ్మదేవుం డీరీతి నెంతగా సృష్టించుచున్నను బ్రజాభివృద్ధి యంతగాఁ గానరాకుండెను. దానం జేసి యాపరమేష్ఠి తనదేహంబును రెండుభాగములుగా విభజించి యందొక్కభాగమును బురుషునిగఁ జేసి రెండవభాగమును స్త్రీగా నొనర్చి యామెవలన నానావిధముగఁ బ్రజాభివృద్ధిం గావించినవాఁడై యీవిధముగఁ దనమహాతేజస్సును స్వర్గమర్త్యాదిలోకంబుల వ్యాపింపఁ జేసెను. భగవంతుండైన విష్ణువు విరాట్టును సృజియించెను. ఆవిరాట్పురుషుండు వేఱొక మహాపురుషుని సృష్టించెను. ఆమహాపురుషునే మను వని యెఱుంగఁదగు. ఆతనికాలము మన్వంతర మనఁబడుచు

న్నది. ఇది ద్వితీయమానసమన్వంతరంబు. అనంతరము మహాత్ముండును, విరాట్పుత్రుండును నగు మనువు ప్రజాసృష్టిని గావించెను. ఆప్రభువు నారాయణాత్మజుం డగుటంజేసి యాతనిసంతతివా రయో

మునిశ్రేష్ఠులారా! ఇయ్యాదిసృష్టివృత్తాంతము నెఱింగినమాన వుండు దీర్ఘాయుష్మంతుండును, కీర్తిమంతుండును, పుణ్యవంతుండును, ప్రాజ్ఞవంతుండును నగుటయే కాక యంతంబున యథేష్టగతిం బొందు చున్నాఁడు.

—♦ సృష్టికథనము. ♦—

రోమహర్షణతనయుం డగు సూతుండు మరల నిట్లు చెప్పనారం భించెను—ప్రజాపతి యగుబ్రహ్మదేవుం డారీతిని జగత్సృష్టికార్యము ను నెఱవేర్చినవాఁడై తనమహిమ నెల్లలోకంబులను వ్యాపింపఁజేసెను. మునిశ్రేష్ఠులారా! ఇంతకుమున్ను చెప్పిన మహాపురుషుం డగుమనువు సౌందర్యశాలినియు, నయోనిసంజాతయు నగుశతరూప యనుకన్యను బత్నిగఁ జేకొనెను. ఆశతరూపాకన్య ధర్మునికుమారిక. ఆమె పది వేలయేండ్లు తపం బొనరించి తపోనిధియైన యాతనిని భర్తనుగాఁ బడ సెను. అమ్మహాపురుషుఁడే స్వాయంభువమను వను ప్రసిద్ధనామము గల్గువాఁడు. డెబ్బదియొక్కదివ్వయుగములకాలము మన్వంతర మని చెప్పంబడుచున్నది. మహాత్ముఁ డగుస్వాయంభువమనువువలన శత రూపాదేవిగర్భంబున వీరుండును, ప్రియవ్రతుండును, ఉత్తానపాదుం డును జన్మించిరి. అందు జ్యేష్ఠుం డగువీరుండు కర్దమప్రజాపతి జ్యేష్ఠ పుత్రిక యగుకామ్యాదేవిని భార్యగాఁ బరిగ్రహించి యామెయందు సమ్రాట్టు, కుక్షి, విరాట్టు, ప్రభువు అను నలువురునందనులను బడ

సెను. ఉత్తానపాదుఁ డనువాఁడు ప్రజాపతియైన యత్రిచేఁ బుత్త్రుఁడు గా గ్రహింపఁబడియెను. ధర్మ్మనితనయయు, సుశ్రోణియు, నశ్వమేధ యాగఫలంబున జననంబుం గాంచినదియు నగు సూనృతాదేవిగర్భం బున నుత్తానపాదునకు నల్వురు పుత్త్రులు గలిగిరి. భవ్యయతియైన యాసూనృతాదేవియే సుప్రసిద్ధుఁడైన ధ్రువునిజనని. సూనృతగర్భ మునఁ బ్రజాపతి యైన యుత్తానపాదునకు జనియించిన నలువురు పుత్త్రులును—ధ్రువుఁడు, కీర్తిమంతుఁడు, ఆయుష్మంతుఁడు, వసువు అనువారలు.

ద్విజశ్రేష్ఠులారా! మహాభాగుం డైన ధ్రువుండు సువిశాల యశస్సు నభిలషించినవాఁడై మూఁడువేల దివ్యసంవత్సరంబులు మ హాతపస్సు నొనర్చెను. ఆతనితపంబునకు సంప్రీతుండై భగవంతుం డైనబ్రహ్మదేవుం డాతనికి సప్తమహర్షులసమ్ముఖమ్మున నాత్మ్నసమం బగు నిశ్చలస్థానంబు నాతనికిఁ బ్రసాదించెను. అధ్రువునకు లభియిం చిన మహత్తరం బైన యాగౌరవంబు నవలోకించి తొల్లి సురాసుర గురుండైన శుక్రుండు సంతసించినవాఁడై "అహాహా! ఏమి యీమ హాత్మ్నితపోవీర్యమూ! ఏమియీతనిప్రసిద్ధి! ఏమియద్భుతము! ఇప్ప డీధ్రువు నగ్రివర్తిగాఁ జేసికొని సప్తమహర్షులును వెలుంగుచున్నారు గదా!" అని ప్రశంసించెను.

ధ్రువునకు శిష్టి, భవ్యుఁడు, శంభుఁడు నను కుమారులొ ముగ్గురు లుద్భవించిరి. శిష్టి భార్యయైనసూచ్ఛాయియందు రిపుఁడు, రిపుం జ యుఁడు, వీరుఁడు, వృకలుఁడు, వృకతేజుఁడు నను పవిత్రులైన నం దను లేవురు వొడమిరి. రిపునకు బృహతీగర్భమున తేజోమయుం డగు చక్షుషుండు జనియించెను. మహాత్మ్నుండును, ప్రజాపతియు నగు వీరణునితనయయైనపుష్కరిణిగర్భమునుండి చాక్షుషమనువు ప్రభవిం

చెను. ఆమనువునకు నైరాజ (స్వాయంభువమను) ప్రజాపతి దుహిత యైన నడ్వలయందు తేజస్సంపన్నులగుపుత్త్రులు—మత్స్యుఁడు, పూరుఁడు, శతద్యుమ్నుఁడు, తపస్వి, సత్యవాక్కు, కవి, అగ్నిష్టుప్తు, అతిరాత్రిఁడు, సుమ్యమ్నుఁడు, అభిమన్యుఁడు—అనువారలుదయించిరి. పూరువునుండి అగ్నేయియందు; అంగ, సుమనస, ఖ్యాతు, క్రితు, ఆంగిరస, గయు లను నామంబులుగల తేజోమూర్తులాఱుగురుద్భవించిరి. అంగునకు సునీథయందు వేణుఁడనుపుత్త్రుఁడుదయ్యెను. ఆవేణుఁడు దుష్టుఁడై ప్రజాకంటకుఁడయ్యెను. వానిదుర్నీతకు మునీంద్రులెల్లరును గినిసి ప్రజాపరిపాలనార్థము మేలొకరాజును సృష్టింప నెంచి యవ్వేణునిదక్షిణకరంబును మథించిరి. ఇట్లు మథింపఁబడిన యూతపకుడిచేతినుండి యొకమహాపురుషుండుద్భవించెను. ఆతనిం గాంచి మునీంద్రులు మహాతేజుండును, కీర్తిమంతుండును, పరిజారంజకుండును నగు నని వక్కాణించిరి. ఆవేణనందనుండు పృథుచక్రవర్తి యనునామంబున సుప్రసిద్ధుండయ్యెను. ఆతఁడు జన్మించినప్పుడే ధనుర్ధరుండును, కవచధారియు నై యుండెను. క్షత్త్రియకులంబునకు మూలపురుషుండును, రాజసూయాభిషిక్తుల కాద్యుండును, నైశ్వానరసమతేజుండును నగు నప్పృథుమహారాజుచేఁ బృథివియంతయు సురక్షితయై ప్రకాశించెను. ఆతనిపరిభుత్వకాలంబుననే నిపుణులయిన సూతమాగధులుత్పన్నులైరి. అతఁడే గోరూపధారిణి యైనపృథ్వినుండి దేవర్షిసాహాయ్యంబున సస్యరూపక్షీరములను బిదికి ప్రజలకు వృత్తులను గల్పించెను. అటుపిమ్మట, పితృదేవతలును, దానవులును, గంధర్వులును, అప్సరోగణంబులును, నాగులును, పుణ్యజనులును, గుల్మంబులును, పర్వతంబులును క్రమక్రమంబుగఁ దమతమ విభిన్నపాత్రంబులయం దిట్లు వసుంధరను బిదుకుకొనిరి. వసుంధరయు వారి

యభీష్టప్రీతములను యథేష్టంబుగ నొసగెను. దానివలననే పజలు సుఖంబుగ జీవింపఁగలిగిరి. ఆపృథుచక్రవర్తికి ధర్మజ్ఞులగు 'అంతర్ధి' పాతి' అను నిరువురు కొమరులు గలిగిరి. అంతర్ధికి శిఖండిని యను భార్యయందు హవిర్ధానుండు పుట్టెను. హవిర్ధానునకు అగ్నినందినియైన ధిషణయందు పాచీనబర్హి, శుక్ర, గయ, కృష్ణ, వ్రజాజిను లను నాల్గురుపుత్త్రులు పొడమిరి. భగవానుం డగుపాచీనబర్హి పథాసవ్రజాపతులలో నొకం డయ్యెను. యజ్ఞసమయములయందు తఱుచుగఁ బాచీనాగ్రంబు లగునట్లు బర్హిస్సు (కుశసముదాయము) లను బఱిచుచుండెడివాఁడు గావున నాతండు ప్రాచీనబర్హి యను నామంబునం బరగెను. మునిశ్రేష్ఠులారా! హవిర్ధానునియగ్రనందనుం డగు ప్రాచీనబర్హి రాజ్యశాసనకాలంబునందు ప్రజావర్గం బెంతయు ధనసమృద్ధంబును సౌఖ్యసంపన్నంబునునై యుండెను. ఆప్రాచీనబర్హి సముద్రతనయ యగుసవర్ణ యను నొకవనితారత్నంబుం బెండ్లియాడెను. బహుకాలంబు తపస్సు చేసి యామహారాజు సముద్రసందినియైన సవర్ణాదేవి గర్భంబునఁ బదుగురుకొమరులను బడసెను. అరాజేందునిపుత్త్రులందఱును ప్రాచేతసనామంబునఁ బ్రఖ్యాతు లైరి. వారెల్లరును ధనుర్వేదపారగులును, ఏకధర్మనిరతులు నై యుండిరి. వారు పదివేలసంవత్సరంబులు కఠోరతపస్సును గావించుచు సముద్రసలిలంబుల శయనించియుండిరి. ఏతాదృశంబగు వారిదీర్ఘకాలతపంబుచేఁ దొంటివలె ధరిత్రీరక్షణంబు లేకపోయెను. పృథివి యంతయు మహావృక్షజాలంబులచే నావృతం బైపోయెను. అవృక్షజాలంబులు వాయుప్రసారంబునకుసయిత మెడఖాయనియంత దట్టముగాఁబెరిఁగిపోయి యాకాశంబు నొరయుచుండెను. ఈపదివేలవత్సరంబులును రాజరక్షణంబు లేకయుఁ జేయుపనులు గానరాకయుఁ గ్రమక్రమంబుగాఁ బ్రజాగణంబు నాశం

బుద్ధుండ నారంభించెను. తపోనిరతులైయున్న ప్రాచీనతసు లెల్లరును జగంబునకుం గలిగిన యాపదురవస్థ నాలించి క్రోధాన్వితులై తమము ఖంబులనుండి వాయువు నగ్నినిఁ గొత్తగా సృజియించినవా రయిరి.

అప్పు డావాయుదేవుం డావృక్షసమూహంబులన్నిం మొదలంటఁ బెకలించి యెండించి నైచుచుండ, నాయగ్నిదేవుండు వానిని దగ్ధము గావించుచుండెను. క్రమక్రమముగా నయ్యనిలానలప్రభావంబునఁ బృథ్వియందు గల సకలవృక్షంబులు చాలవఱకు దగ్ధము లైపోయెను. ఇఁక నల్పసంఖ్యాకంబు లగు మహీరుహంబులు మిగిలియుండుసమయంబున నోషధీనాథుం డగుచంద్రుండు పరిజ్ఞాతు లగునాప్రాచీనతసుల నెల్లరను సమీపించి "రాజేంద్రులారా! మీర లందఱును ప్రాచీనబర్హిమహారాజునందనులును, ప్రజారంజననిరతులునై యున్నారు. మీప్రచండకోపంబునఁ బృథివి యెల్లను వృక్షశూన్య మైపోయినది. కోపము నుపసంహరింపుఁ డని మిమ్ముం గోరుటకై యిప్పుడు వచ్చి యుంటిని. మీయాజ్ఞచే క్షణంబునన యగ్నిమారుతులు ప్రశాంతు లగుదురుగాక!

మహాభాగులారా! ఇదిగో! రత్నస్వరూపిణియు, వరవర్ణినియు నగు నీమె వృక్షకన్య యని యెఱుంగుండు. ఈమెపేరు మారిష. ఈమె భవిష్యద్వృత్తాంతంబు నాకుఁ దెలియును. సోమవంశవివర్ధని యగునీమె మీకు భార్య యగుఁగాక! తపోనిష్ఠ లగు మీదైన సగము తేజంబును, మదీయం బగునగ్ధతేజంబును గర్భంబునం దాల్చి యీమె విదార్వీసుం డగు దక్షప్రజాపతి నవతరింపఁజేయును. అమ్మహాత్ముఁడును మీతేజోనలముచే నైశ్వానరనిభుండై, దగ్ధభూయిష్ఠమైన యీపృథివి నుద్ధరించి, ప్రజాగణంబును సంవర్ధితముం గావించును." అని పలికెను. భగవానుం డగు చంద్రుని వాక్యంబుల ననుసరించి

తపోధను లైనయాపర్చేతసులు వృక్షంబులయెడలఁ దమకుం బొడమిన కోపంబు నుపసంహరించుకొని, వృక్షునందిని యగు మారిషాదేవిని బత్నిగాఁ బరిగ్రహించిరి.

ద్విజోత్తములారా! ఆపదివుంది పార్చేతసులవలనను మారిషాదేవిగర్భమునుండి భగవంతుం డగు సోమునియంశముచే మహాతేజస్వాలి యైన దక్షుపర్జాపతి యావిర్భవించెను. మహాత్ముఁడైన యాదక్షుండు తన మానసికశక్తిచే గర్వముగా స్థావర, జంగమ, ద్విపా, చ్చతుష్పాత్పర్భృతి యగుసృష్టి నొనర్చి యసంతర మేఁబదిమంది స్త్రీసంతానమును సృజియించెను. పిమ్మటఁ దత్కన్యకలలోఁ బదిమందిని ధర్మదేవతకును, పదుమువ్వురను కశ్యపపర్జాపతికిని, నక్షత్రినామములు గల తక్కిన యిరువదియేడ్గురను రాజయిన చంద్రునకును సమర్పించెను. ఆదక్షకన్యకల యందలిగర్భములయందును గర్వముగా దేవ, దానవ, దైత్య, గో, ఖగ, నాగ, గంధర్వాప్సరఃపర్భృతినమస్తజాతులు నుత్పత్తిం గాంచెను. ద్విజోత్తములారా! అదిమొదలుగఁ బర్పంచము నందు గలపర్జావర్గమంతయు మిథునధర్మమువలన నుద్భవమును జెందుచున్నది యయ్యెను; తత్పూర్వము సంకల్పముచేతను, దర్శనముచేతను, స్పర్శముచేతను గలుగుచు నుండెడిది.

సూతుని యీకథనమును విని మునీందుర్లిట్లనిరి. మహాను భావుఁడ వైన యోరోమహర్షణతనయా! దేవ, దానవ, గంధర్వ, రోరగ, రాక్షసాదుల సంభవవృత్తాంతమును, పర్జాపతియైన దక్షుని యుత్పత్తివిశేషమును మాకు నీవలన శ్రవణగోచరము లైనవి. మహాత్మా! శుభవర్తనుఁడైన దక్షపర్జాపతి బ్రహ్మదేవుని దక్షిణాంగుష్ఠము నుండియు నుద్భవించినట్లు మే మింతకుమున్ను వినియున్నాము గదా ఆతఁడిప్పుడు పార్చేతసనందనుఁ డెట్లయ్యెను? మఱియు నాతఁడు చం

ద్రుని చేాహితుఁడై యుండియు మరల నాతనికి మామయై ప్లయ్యె నఁ రోమహర్షణీ ! ఈమాసంశయమ్ము ల్లఁ బోఁగొట్టుము. అని మునీశ్వరులు వేఁడికొనుటయు సూతుం డీరీతిని వాకుఁచ్చెను.

ద్విజశ్రేష్ఠులారా ! ఉత్పత్తివినాశములు రెండును భూతకోటికి నిత్యసంఘటనములు. పరిపూర్ణజ్ఞానవంతు లగుటచే ఋషీంద్రులుమా త్ర మివ్విషయంబున మోహముగ్ధులు గారు. దక్షాదు లైనరాజేంద్రు లు యుగయుగమునను నావిర్భవించుచుందురు; తిరోహితు లగుచుం దురు. ఏది యెట్లయినను విజ్ఞానులుమాత్రి మవ్విషయంబున మో హగ్రస్తులు గారు. పూర్వకాలంబున గౌరవవిషయమందు జ్యేష్ఠ కని ష్ఠభావంబులు లేవు. అట్టిగౌరవంబునకుఁ దపఃప్రభావంబులే కారణంబు లై యుండెను. చరాచరాత్మకంబైన యీదక్షసృష్టి నెఱింగినవాఁడు సంతానవంతుఁడై యాయుష్మంతుఁడై యంతంబున స్వర్గసుఖభోగం బుల ననుభవించును.

సూతుం డిట్లు చెప్పినతరువాత మహర్షులు మరల నిట్లు ప్ర శ్నించిరి. మహాత్మా ! ఇంతకుమున్ను సంగ్రహంబుగ వచించిన దేవ దానవగంధర్వోరగరాక్షసాదుల సంభవక్రమంబును సవిస్తరంబుగ వ క్కాణింపుము. అనుటయు సూతుండిట్లు చెప్ప నారంభించెను.

ఋషిసత్తములారా! పూర్వకాలంబునందు స్వయంభు వైన బ్రహ్మదేవుండు దక్షుని గాంచి ప్రజాసృష్టి యొనర్పు మని యాదేశిం చెను. అప్పుడు దక్షప్రజాపతి సృష్టించినవిధంబును జెప్పెద నాకర్ణిం పుఁడు. బ్రహ్మదేవుఁ డట్లాజ్ఞాపింపఁగానే తపోనిధి యైన దక్షుఁడు తన మనస్సంకల్పంబుచే దేవ, ఋషి, గంధర్వ, దానవ, యక్ష, రాక్షసా దుల ననేకులను సృజియించెను. ఎప్పుడు చూచినను తాను సృజియిం చినభూతంబులే కాని ప్రజాభివృద్ధి గానరా దయ్యెను. అంతట ధర్మా

త్మజుండైన యాదక్షప్రజాపతి ప్రజాభివృద్ధి సేయునుపాయం బేది యని మనంబున బాగుగ నాలోచించి యాలోచించి మిథునధర్మమువలనఁ బ్రజ లుత్పత్తిం గాంచు మార్గంబును గనిపెట్టి ప్రజాసృష్టి కుత్సహించినవాఁడై, వీరణునితనయ యైన అసిక్నీదేవిని బాణిగ్రహణ మొనర్చెను. తపస్వినియు, మహాత్మురాలును, లోకధారిణియు నగునామెయందు వీర్యవంతుండైన యాదక్షుఁడు పదివేలమందిపుత్త్రులను బడసెను. వారు హర్యశ్వులనునామంబునఁ బ్రసిద్ధులైరి. అమ్మహాభాగు లందఱును ప్రజావృద్ధిం గావించుట కుత్సుకులై యుండుటం గాంచి వారి వినాశముకోఱకు నారదుండు వారికేమియో యుపదేశంబుం గావించెను. దేవర్షిప్రవరుం డగునారదుని కపటవాక్యంబులను విని వారందఱు నెచ్చటికోపోయి యదృశ్యులైరి. దానంజేసి యమితవిక్రముం డగు దక్షుండు క్రుద్ధుండై నారదుని వినాశంబుకోఱకు నుద్యుక్తుం డయ్యెను. అప్పుడు భగవానుం డగుబ్రహ్మదేవుండు ఋషిగణసమేతుండై దక్షసదనోపంబునకు వచ్చి యాతనిఁ గోపంబు నుపసంహరించుకొనుమని వేఁడికొనియెను. దక్షుండును బ్రీసన్నుండై నాతనయగర్భంబున నారదుండు నీపుత్త్రుండై జన్మింపఁగలఁడని చెప్పి బ్రహ్మదేవునకుఁ బ్రియానాప్తి యగుతనతనయ సర్పించెను. దక్షుశాపభయంబున నారదుండును నామె గర్భంబున జనియించెను.

సూతుం డిట్లు వచింపఁగా, మహర్షులు మరల నిట్లు ప్రశ్నించిరి. "పరమపూజ్యుఁడ వైన యోరోమహర్షణపుత్త్రా! దక్షప్రజాపతిపుత్త్రు లందఱును నారదుని యెట్టివాక్యములను విని వినాశంబుం గాంచిరో యావృత్తాంతం బంతయు వినవలయు ననుకోరిక మాకుం గలదు గావున దానిని సవిస్తరంబుగ వినిపింపుము." అని వేఁడుటయు సూతపుత్త్రుం డిట్లు వలికెను—ద్విజశ్రేష్ఠులారా! దక్షతనయులును, మ

హావీర్యులును నగునాహార్యశ్వులందఱును బుడమిపైఁ బ్రజావృద్ధిం గావించుపొంచె నొకచో సమావేశ మగుటను దేవర్షి యగునారదుం డవలోకించి చల్లఁగా వారిం జేరి యీరీతి వచియించెను. ప్రాచేతసాత్మజు లైన దాక్షాయణులారా! మహావిశాలంబైనయీపృథివి యెంత పరిమాణంబు గలదో యందిసువంతయైన యెఱుంగని మీరు ప్రజాసృష్టిని జేయుటకా యిచ్ఛయించుచున్నారు? ఈభూమి యూర్ధ్వాధోమధ్యభాగంబులచే నెంతపరిమాణము గలిగియున్నదో మీ కించుకంతయైనఁ దెలియునా? ఇట్టిమీరు ప్రజాసృష్టి నేరీతి నొనర్పఁగలరు? నారదునియీవచనంబుల నాకర్ణించి యాదక్షపుత్త్రులందఱును భూపరిమాణంబు నవలోకింప నానాదిశలకుం బ్రయాణమై పోయి మహాసముద్రంబులయందు సంగమించిన మహానదులంబోలె మరలఁ దిరిగిరాఁజొచ్చిరి. తనతనయు లైన యాహార్యశ్వుల వినాశము నెఱింగి మహాత్ముండైన దక్షప్రజాపతి వైరణ్యాయైన యసిక్నీదేవిగర్భంబునుండి వేయిమంది పుత్త్రులు మరల నుదయించుచ నట్లానరించెను. శబలాశ్వులను వేరం బరగు నా దక్షపుత్త్రులును ప్రజాసృష్టి నొనర్ప మనంబున నెంచునంతలో దేవర్షి యగునారదుండును మరల వారిం జేరి పూర్వోక్తవిధంబుననే వారికిసయితము ప్రబోధించుటయేకాక పుడమిపరిమాణంబును గనుంగొనుటకై వారియన్న లందఱును నరిగినవిధంబునుగూడఁ దెలిపెను. మహర్షులారా! ఆనారదవాక్యంబుల నాలించి వారును తమసోదరులపోకడలనరయుటకును జానింబట్టి పృథ్వీప్రమాణంబుం దెలిసికొనుటకును పిమ్మటఁ బ్రజాసృష్టిం గావించుటను నిశ్చయించుకొని, తమయన్నలమార్గంబులంబట్టి నానాదిక్కులకును జెదరిపోయి వెనుకటివారివలెనే మరలఁ గానరాకుండఁ బోయిరి. వారిజాడ మఱి యెవ్వరికిని మరలఁ దెలియరా దయ్యెను. అనంతరము దక్షప్రజాపతి

తనపుత్త్రిల యదృశ్యత్వము నెఱింగినవాఁడై, అనిన్నిదేవియందు మూ
రల నఱువదిమంది పుత్త్రికలను బడసెను. విప్రోత్తములారా! ఆకన్య
కలలోఁ బదిమందిని ధర్మునికిని, పదమువ్వురను గశ్యపమహర్షికిని
చంద్రున కిరువదియేడ్వురను, దక్ష్రునపదిమందికన్యకలను మహర్షులకు
ను నాతఁడు కన్యాదానము చేసెను. కడపటిపదుగురుకన్యకలలోను
అరిష్టనేమికి నలువురును, బహుపుత్త్రికున కిరువురును, ఆంగిరసున కిద్ద
ఱును, విద్వాంసుఁడైన కృశాశ్వున కిద్దఱను భార్య లైరి. మహర్షు
లారా! ఆదక్షప్రజాపతి పుత్త్రికలనామంబుల వినుఁడు. అరుంధతి,
వసువు, యామి, లంబ, భానువు, మరుద్వతి, సంకల్ప, ముహూర్త,
సాధ్య, విశ్వ—అనువారలు ధర్మునిభార్యలు. వారికిం గలిగినసంతాన
క్రమమునుసయితము చెప్పెద నాలింపుఁడు. విశ్వ యనునామెయందు
విశ్వేదేవులును, సాధ్యయందు సాధ్యులును, మరుత్వతికి మరుత్వంతు
లును, వసువునందు వసువులును, భాను వనునామెయందు భానులును,
ముహూర్తయందు ముహూర్తంబులును, లంబయందు ఘోషులును,
యామియందు నాగవీథియు, అరుంధతియందు సకలపృథివీవిషయంబు
లును, సంకల్పయందు సమస్తసంకల్పంబులును జననంబుం గాంచెను.
యామిసంజాతయైననాగవీథిగర్భంబున నృషలుం డనుపుత్త్రుం డొక్కఁ
డు ప్రభవించెను. చంద్రునిభార్యలైన అశ్విని మొదలగు నక్షత్రనామ
ములు గలవార లిరువదియేడుగురు జ్యోతిశ్శాస్త్రమునందు సుప్రసిద్ధ
ముగఁ జెప్పఁబడువారలే. జ్యోతిష్ప్రముఖులైనయితరదేవత లక్షనము
వులుగా విఖ్యాతులైరి. ఆపుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, ధరుఁడు,
అనిలుఁడు, అనలుఁడు, ప్రత్యూషుఁడు, ప్రభాసుఁడు—అను నెనమం
ద్రను వసువు లనంబడుదురు. ఆపు డనువానికి నైతండ్యుఁడు, శ్ర
మముఁడు, శ్రాంతుఁడు ననువారు పుత్త్రులు. ధ్రువునకు భగవంతుండును

సకలలోకాంతకుండు నైనకాలుండు పుట్టెను. సోమునకు వర్చసుండు
ను, నాతనికి వర్చస్వియు జనియించిరి. ధవునకు ద్రవిణుండును, అన
లునకు మనోహర యను పత్నియందు శిశిరుఁడు, ఘ్రాణుఁడు, రమ
ణుఁడు ననుపుత్త్రులును గలిగిరి. అనిలునకు శివయందు మనోజవ్రుం
డు, అవిజ్ఞాగతియు ననువార లుద్భవించిరి. అనలునకు శరస్తంబంబు
నుండి కుమారుం డనునింకొకతనయుండును బుట్టెను. ఆతనికి శాఖుఁ
డు విశాఖుఁడు నైగమేయుఁడు ననువారలు సహచరు లైరి. అక్కు
మారుండు కృత్తికాగణంబుల కపత్యం బగుటచేఁ గార్తికేయుం డను
నామంబునఁ బ్రసిద్ధుఁ డయ్యెను. ప్రత్యూషునకు నేవలుండు పుత్త్రుం
డై ఋషి యయ్యెను. ఆదేవలునకు క్షమావంతుఁడు మనీషియు నను
నిరువురు నందనులు పొడమిరి. అష్టమవసు వగుప్రభాసుఁడు బృహ
స్పతిసోదరిని బరిణయ మయ్యెను. ఆమె వరవర్ణినియు బ్రహ్మవాదిని
యు యోగసిద్ధయు నై యోగబలంబుచే సకలజగంబులయందును బ
లిభ్రమించుచుండెను. ప్రభాసున కామెయందు విశ్వకర్మ యను మ
హాభాగుండు పుత్త్రుండై పుట్టెను. ఆతఁడు శిల్పిసమూహమున కంత
కున్ను గర్త్తయు వివిధభూషణనిర్మాతయు సకలసురసమాజసంవర్ధనుండును
నయ్యెను. దేవతావిమానంబు లన్నియు నాతనిచేతనే నిర్మితంబు ల
య్యెను. ఆమహాత్ముని శిల్పకార్యంబుల ననుసరించియే మానవులు
తమజీవితములను నిర్వహించుకొనుచున్నారు. కశ్యపుని భార్య యైన
సురభి తపం బొనర్చి మహాదేవుం బ్రసన్నం గావించుకొని సతియై
యాతనివలన అజుఁడు, ఏకపాదుఁడు, అహిర్బుధ్న్యుఁడు, త్వష్ట, రు
ద్రుఁడు, హరుఁడు, త్ర్యంబకుఁడు, అపరాజితుఁడు, శంభుఁడు, రైవ
తుఁడు, శర్వుఁడు—అను నేకాదశరుద్రులను గాంచెను. వీరందఱును
త్రిభువనాధిపత్యమునం దధిష్ఠితు లైరి. అమితతేజు లగు నీరుద్రుల

సంఖ్యశతపరిమాణంబుగఁబురాణములయందు ప్రశంసితంబగుచుండును. ఈరుద్రగణంబులచే చరాచరం బగు నీవిశ్వమంతయుఁ బరిపూరితమై యుండును. కశ్యపుచకు అదితి, దితి, దనువు, అరిష్ట, సురస, ఖస, సురభి, వినత, తామ్ర, క్రోధవశ, ఇల, కద్రు, ముని—అనువారు పదుమువ్వురను పత్ను లైరి. వీరి సంతతిక్రమం బభివర్ణించెద ను వినుండు—

పూర్వము చాక్షుషమన్వంతరంబునఁ దుషితులు పండ్రెండు గురు సురోత్తములై యుండిరి. వా రందఱును గలిసికొని లోకహితం బుకొఱకు నై వస్వతమన్వంతరంబున నదితిగర్భంబున జన్మింపవలయు ననియు నందువలనఁ దమకు శ్రేయస్సాధన మమరు ననియుఁ బరస్పరము నిశ్చయించుకొనిరి. అనంతరము వారు దక్షకన్య యగు నదితి గర్భంబునఁ గశ్యపునివలన విష్ణు, శక్రుఁడు, అర్యముఁడు, ధాత, త్వష్ట, పూషుఁడు, వివస్వంతుఁడు, సవిత్రుఁడు, మిత్రుఁడు, వరుణుఁడు, అంశుఁడు, భగుఁడు—అనునామంబులతో ద్వాదశాదిత్యులై జన్మించిరి. భగవానుం డగుమహాముని సప్తవింశతి ధర్మపత్నులను మహావ్రతచారిణులై సంతానవతు లైరి. ఆసంతతివా రందఱును మహాతేజస్వులై యుండిరి. అరిష్టనేమికిఁ బదునార్గురు పుత్త్రులును, బహుపుత్త్రునకు నలువురుతనయులును గలిగిరి. వారు నలువురును విద్యున్నాములు. బుద్ధులన్నియు నంగీకరుసునిసంతానము. శ్రేష్ఠంబు లగునాబుక్కులు బ్రహ్మర్షులచే సత్కృతంబు లగుచుండును. దేవర్షి యగుకృశాశ్వునితనయులు దేవపరిహరణనామంబుల విఖ్యాతు లైరి. వీరు యుగసహస్రంబులు గడచినచో మరల జన్మించుచుండురు. వీరిలో ముప్పదిముగ్గురు దేవతలు కామజులు. వీరికిని నుత్పత్తివినాశంబులుగలవ్ర. ఆకాశమునందు సూర్యునియుదయాస్తమయంబులవలెనే పరివర్తయుగంబునందును దేవ

తాగణంబుల కావిర్భవతిరోభావంబుఁ గలుగుచుండును. కశ్యపు నకు దితివలన హిరణ్యకశిపుఁడు, హిరణ్యాక్షుఁడు ననుపీర్యవంతు లగు తనయులు గలిగిరి. మఱియు నాదితికి సింహిక యను తనయ యొకతె యుదయించెను. ఆమెను విప్రచిత్తి పెండ్లియాడెను. అదంపతులసం తాన మంతయును సైంహికేయనామంబున విఖ్యాతం బయ్యెను.

హిరణ్యకశిపునకు హ్లాదుఁడు, అనుహ్లాదుఁడు, ప్రహ్లాదుఁడు, సంహ్లాదుఁడు ననునలువురు పుత్త్రులు గలిగిరి. వారందఱును సుపర్వసిద్ధ ప్రభావు లైరి. హ్లాదునకు హ్లాదుండును, ఆతనికి మాయావ్రు లగుశివుఁ డు, కాలుఁడును బుట్టిరి. ప్రహ్లాదునకు విరోచనుండును, ఆతనికి బలి యును జనించిరి. బలికి నూర్వురు పుత్త్రులు. అందు బాణాసురుఁడు జ్యేష్ఠుఁడు. బాణుని కనిష్ఠభ్రాతలు ధృతరాష్ట్రుఁడు, సూర్యుఁడు, చందమాఁడు, చందతాపనుఁడు, కుంభనాభుఁడు, గర్దభాక్షుఁడు, కుక్షి—యనునామంబులచేఁ బ్రసిద్ధు లైరి. వారికి సర్వజ్యేష్ఠుండును, బలిష్ఠుండును నగుబాణాసురుఁడు భగవంతుం డగుపశుపతికిఁ బర మ భక్తుండై పూర్వకల్పంబున నయ్యుమాపతిని బ్రసన్నుం గావించుకొని తనపార్శ్వచరునిఁగా నొనర్చుకొనియెను. హిరణ్యాక్షునకు ఊర్జరుఁడు, శకుని, భూతసంతాపనుఁడు, మహానాభుఁడు, కాలనాభుఁడు ననునై దు గురు పుత్త్రులు గలిగిరి. వా రందఱును విద్వాంసులును మహాబలులు నై యుండిరి.

దనువునకుఁ దీవ్రపరాక్రములును, తపస్వులును, మహావీర్యు లును నగు నూర్వురు నందనులు జనియించిరి. వారిలో ద్విమూర్ధుఁడు, శంకుకర్ణుఁడు, హయశిరుఁడు, అయోముఖుఁడు, శంబరుఁడు, కపిలుఁ డు, వామనుఁడు, మరీచి, మేఘవంతుఁడు, ఇల్వలుఁడు, కన్యముఁడు, విక్షోభణుఁడు, కేతువు, కేతువీర్యుఁడు, శతహ్రదుఁడు, ఇంద్రజిత్తు

డు, పర్వీజిత్తు, వజ్రనాభుఁడు, ఏకచక్రుఁడు, తారకుఁడు, వైశ్వానరుఁడు, పులోముఁడు, విదార్వణుఁడు, స్వర్భానుఁడు, వృషపర్వుఁడు, విపర్చిత్తి—అనువారు ప్రధానులు. కశ్యపపుత్త్రు లగునీదానవు లందఱును మహాబలసంపన్నులు. వీరిలో వీర్యవంతుఁడగు విప్రచిత్తియే సర్వప్రధానుఁడు. అపరిమితం బగుటచే వీరినంతానమును బరిగణించుట యశక్య మైనది.

స్వర్భానునకు ప్రభయు, పులోమునకు శచియు, హయశిరున కు ఉపదానయు, వృషపర్వునకు శర్మిష్ఠయు జనియించిరి. వైశ్వానరునకు పులోమయు, కాలికయుఁ బుట్టిరి. ఆయిరువురును బుత్త్రవతులును మహాసత్త్వశాలినులు నైరి. వారిని మరీచి పెండ్లియాడెను. ఆ మరీచివలన వారి కఱువదివేలమందిపుత్త్రులు పుట్టిరి. మరీచి మహాతపంబు గావించి మఱియుఁ బదునాలుగువందలమంది తనయులం బడసెను. వారందఱును హిరణ్యపురవాసు లైరి. ఇట్లు మరీచిపుత్త్రులు తమతమతల్లులనామములనుబట్టి పౌలోమి కాలకేయులను నాఖ్యలచేఁ బ్రసిద్ధులై బ్రహ్మవరంబున నందఱును దేవతల కవధ్యులై యుండిరి. తుదకు వారి నందఱను సవ్యసాచి నిహతులం గావించెను. ఆదానవు లందఱు నట దారుణపరాక్రమంబులై యుండిరి.

విప్రచిత్తికి సింహికాగర్భంబున ననేకదానవు లుత్పన్నులైరి. వారే సైంహికేయులు. వారు దైత్యదానవసంయోగమున జనించిన వారగుటంజేసి యతితీవ్రపరాక్రములైరి. వారిలో వంశ్యుఁడు, శల్యుఁడు, నలుఁడు, బలుఁడు, వాతాపి, నముచి, ఇల్వలుఁడు, ఖస్వమురుఁడు, అంజికుఁడు, నరకుఁడు, కాలనాభుఁడు, నరమాణుఁడు, స్వరకల్పుఁడు ననుపదుమ్మిగ్గురు దానవు లతితరపరాక్రములై యుండిరి. హ్లాదునకు మూఁకుఁడు, తుభుండుఁడు, ననునిరువురు పుత్రులు గలిగి

రి. సుందునివలనఁ దాటకకు మరీచి యుదయించెను. ఈవిధముగాఁ బ్రధానులగుదానవులచే దనువంశము విస్తరిల్లెను. ఆదానవులకంటఁకును శతసహస్రపుత్రికాత్రాదులు గలిగిరి.

దైత్యవరుం డగు సంహ్లాదునివంశమునందు నివాతకవచు లనునేకదానవు లుదయించిరి. వీరందఱు నతితరంబగు తపంబును గావించిరి. వారిసంఖ్య మూఁడుకోట్లుగాఁ బరిగణితం బయ్యెను. వారందఱును మణిమతీపురంబున నివసించి యుండిరి. దేవతలు వీరిని వధింపఁజాలకపోయిరి. తుదకర్జునునిచే వీరందఱును నిహతులైరి. తామ్రికు కొంచి, శ్యేని, భాసి, సుగ్రీవి, శుచి, గృధ్రి యను నార్గురు తనయలు పుట్టిరి. అందు కొంచికి, ఉలూకపత్యులూకగణంబులును, శ్యేనికి శ్యేనగణంబులును, భాసికి భాసగణంబులును, గృధ్రికి గృధ్రగణంబులును, శుచికి జలపక్షిగణంబులును, సుగ్రీవికి అశ్వోష్ట్రగర్దభంబులును బుట్టెను. కశ్యపపత్నియగు తామ్రికు వీరే వంశధరులైరి.

వినతకు అరుణుఁడు, గరుడుఁడు ననునిరువ్రురుతసయులు గలిగిరి. అందు గరుడుఁడు తనదారుణకర్మముచేఁ బక్షిగణంబుల కధీశ్వరుఁడయ్యెను. సురసకు వేలకొలఁది సర్పంబులు పుట్టెను. అమితతేజస్సంపన్నము లగు నాసర్పములన్నియు బహుశిరస్సమంచితంబులును గగనచరంబులు నయ్యెను. కశ్యపపత్నియగుకద్రువకు నాగగణంబు లుదయించిరి. వీరిసంఖ్యయు సహస్రాతీతమైనదియే. బహుమస్తకులగు వీరితేజోబలంబులుగూడ నపరిమితములైనవియే. వీరు గరుడునకు వశీభూతులై యుండిరి. వీరిలో అనంతుఁడు, వాసుకి, తక్షకుఁడు, ఐరావతుఁడు, మహాపద్మఁడు, కంబళుఁడు, అశ్వతరుఁడు, ఏలాపత్రుఁడు, శంఖుఁడు, కర్కోటకుఁడు, ధనంజయుఁడు, మహానీలుఁడు, మహాకర్ణుఁడు, ధృతరాష్ట్రుఁడు, వలాహకుఁడు, పుష్పదంష్ట్రుఁడు, దుర్ముఖుఁడు,

సుముఖుఁడు, శంఖుఁడు, శంఖపాలుఁడు, కపిలుఁడు, వామనుఁడు, నహుషుఁడు, శంఖరోముఁడు, మణి యనువారు పరిధానులు. వీరిపుత్రపౌత్రాదులసంఖ్య శతసహస్రాతీతమైనది.

క్రోధవశకుఁ గ్రూరపరిక్రతులు, వాయుభోజనులు, దంష్ట్రాశాలులు నగుచతుర్దశసహస్రనాగ లుదయించిరి. ధరకు నసంఖ్యంబు లగునవంతజంతుపక్షులును, సురభికి గోమహిషీసమూహంబులును, ఇలకు వివిధంబు లగు తరుగుల్మలతాదులు పుట్టెను. ఖసకు యక్షరక్షోగణంబులును, మునికి అప్సరోగణంబులును, అరిష్టకు మహాసత్త్వసంపన్నులును, అమితతేజాలును నగు గంధర్వగణంబులును బుట్టిరి. ఈచెప్పంబడిన స్థావరజంగమాత్మకం బగు సంతతి యంతయుఁ గశ్యపవంశముగాఁ గీర్తింపఁబడియెను. వీరందఱకును శతసహస్రాతీతు లగు పుత్రపౌత్రాదులు జనియించిరి. ఇది యంతయు స్వారోచిషమన్వంతరమునందు గల సృష్టివిస్తరము.

వైవస్వతమన్వంతరమున సుప్రసిద్ధ మగు వారుణయజ్ఞము ప్రారంభింపఁబడియెను. అందు బ్రహ్మదేవుండు స్వయముగా హోతయయ్యెను. అప్పటి ప్రజాసృష్టిపరికార మభివర్ణించెదను. పూర్వము బ్రహ్మదేవుఁడు సప్తబ్రహ్మర్షులను తనమానసపుత్త్రులుగా సృష్టించినట్లే, వర్తమానమన్వంతరంబునను సృష్టించెను. దేవదానవుల విషమసంపుష్ణంబున దితిసంతానం బంతయు వినష్టం బగుటయు నామె కశ్యపునారాధించి పరిసన్నుం గావించుకొని యింద్రుని వధియించుటకు సమర్థుండగు నొకపుత్రునిఁ బ్రసాదింపవలయు ననియభ్యర్థించెను. కశ్యపుండును దితి కవ్వీరంబును బ్రసాదించి నీవు శుచివై బ్రహ్మచారిణివై శతవత్సరంబులు గర్భంబున ధరింపఁగలిగెదవేని నీగర్భమున నింద్రుని వధింపఁగలకుమారుఁడు జనియించు నని యానతిచ్చెను. దితియు దానికి

నంగీకరించి భక్తిపూర్వకంబుగ శుచిభావముతో గర్భధారణముం గావించెను. పరిశంసితవ్రతుండగు కశ్యపుండిట్లు దితి ననుగ్రహించి తపంబునకుం బోయెను. ఈసంఘటనంబున నిందుర్యండు చింతితుండై ఎట్లయిన దితిపవిత్రవ్రతాచరణంబునకు భంగము గలిగింపవలయు ననినిరీక్షించు చుండెను. ఇవ్విధంబుగా శతవర్షంబులు గడచుసన నొకప్పుడు దితి పాదశౌచంబు సేయక శయ్యనాశ్రయించి యలసభావంబున నిదురించెను. ఇంద్రుండీఛిద్రంబుం గనిపెట్టి వజ్రహస్తుండై నిద్రావస్థయందున్న దితి కుక్షిమధ్యంబునం బ్రవేశించి యామెగర్భంబు నేడుభాగంబులుగా ఛేదించినైచెను. గర్భస్థుండగుబాలుండు వజ్రప్రహారంబుచే విదీర్ణుండై రోదనముసేయ నారంభించెను. ఏమువవల దని యెంతగా నాశ్వాసించినను శాంతింపకుండుటచే నిందుర్యండు కుపిద్ధుండై యాసప్తశకలంబుల నొక్కొక్కదాని మరల నేడేసి ఖండంబులుగా నఱికెను. అట్లు విభక్తంబైన గర్భంబు తుట్టతుదకు మరుద్గణంబుగా జనించెను. ఆమరుత్తులు నలువదితొమ్మండుగురును నింద్రుండు చెప్పినరీతి సంచరించుచు వజ్రపాణి యగు నింద్రునకు సద్వితీయ సహాయులై యుండిరి. ఈవిధంబుగ భూతపరివృత్తి యగుటయు, అమితౌజసుండును, దేవగణగరిష్ఠుండును, భగవానుండు నగుహరి పరిత్యక్తముగ రాజ్యవిభాగంబు గావించు నుద్దేశంబుతో నొక్కొక్కనిం బ్రజాపతిపదంబున నియోగించెను. క్రమముగా నీసకలరాజ్యవ్యవస్థయుం బృథుమహారాజు నధికారమునుండియే పరితిష్ఠింపఁ బడియెను.

ఓద్విజోత్తములారా! ఆహరియే పురుషోత్తముఁడు, కృష్ణుఁడు, విష్ణుఁడు, ప్రజాపతి, పర్జన్యుఁడు, తపనుఁడు—అనురూపములం దాల్చి యుండెను. ఆతఁడే యీవిశ్వమంతటను వ్యాపించి విరాజిల్లుచుండును. ఇదిభూతసృష్టిపరికారము. దీనిని లెస్సగ నెఱుంగువానికిఁ బునర్జన్మభయంబు లేదు. ఆతనికిఁ బరలోకభయంబును లేదు.

పృథుజన్మమాహాత్మ్యము.

ఇట్లు చెప్పి సూతుండు మరల నిట్లనియెను. భగవానుం డగు పితామహుండు వేణనందనుం డగుపృథువును రాజాధిరాజుగా నభిషేకించి క్రమంబుగ సకలరాజ్యంబును విభక్తంబు గావించుటకుఁ బ్రవృత్తుండై, ద్విజులకును, గ్రహంబులకును, యజ్ఞంబులకును, తపంబులకు నధిపతిగా సోముని నభిషేకించెను. ఈవిధముగా జలరాసులకు వరుణుని, రాజగణంబులకుఁ గుబేరుని, ఆదిత్యగణంబులకు విష్ణుని, వసుగణంబులకు దక్షుని, మరుద్గణంబులకు వాసవుని, దైత్యదానవగణంబులకు నమితతేజుం డగుప్రహ్లాదుని, పితృగణంబులకు వైవస్వతుం డగుయముని, యక్ష, రాక్షస, పార్థివ, సర్వభూత, పిశాచగణంబులకు శూలపాణి యగు శంభుని, శైలగణంబులకు హిమవంతుని, అధిపతులుగా నియోగించెను. మఱియు నాతఁడు నదీనిచయంబుకు సాగరుని, గంధర్వనిచయంబులకుఁ జిత్రరథుని, నాగగణంబులకు వాసుకిని, సర్పగణంబులకుఁ దక్షకుని, గజగణంబుల కైరావతుని, అశ్వగణంబులకుచ్చైశ్శ్రవుని, పక్షిగణంబులకు గరుడుని, మృగగణంబులకు శార్దూలుని, గోగణంబులకు వృషభుని, వనస్పతిగణంబులకుఁ బ్లక్షభూజంబును నధీశులను గావించెను. బ్రహ్మ యీవిధముగా సమస్తరాజ్యంబును క్రమముగ విభజించి, దిక్పాలకులను స్థాపించెను. ఆతఁడు పూర్వదిక్కునఁ బ్రజాపతి యగు నైరాజికి నందనుం డైనసుధన్వుని, దక్షిణదిక్కునందు కర్దమప్రజాపతిపుత్త్రుం డగు శంఖపదుని, పశ్చిమదిక్కునందు రజిపుత్త్రుం డగు కేతుమంతుని ఉత్తరదిక్కునందు పర్జన్యప్రజాపతిపుత్త్రుం డగు హిరణ్యరోముని దిక్పాలకులుగా నభిషేకించెను. ఈదిక్పతు లందఱును మహాత్ములును దుగ్ధులును నై యుండిరి. వీరు సప్తద్వీపవిలసితం బగు సమస్తభూమండలంబును ధర్మానుసారంబుగఁ

ధర్మతత్త్వవిభాగక్రమంబున నిప్పటికిని పరిపాలించుచున్నాడు.

వీ రందఱును గలసి విధ్యుక్తంబుగ రాజాధిరాజగు పృథుని రాజసూయమునం దభిషిక్తుం గావించిరి. పిమ్మట చాక్షుషమన్వంత రంబున నీసమస్తధరణీరక్షణభారము వైవస్వతమనువుహస్తంబులకు సమర్పింపఁబడెను. మీరు వినఁదలంచితిరేని యావైవస్వతమనువృత్తం గూర్చి సవిస్తరంబుగఁ జెప్పెదను. ఈతనియధికారము పురాణములయందు సుప్రసిద్ధం బయి యున్నది.

సూతుం డిట్లు చెప్పుటయు మునీంద్రులు "మహాత్మా! పృథు జన్మవృత్తాంత మామూలచూడంబుగ వివరింపవేఁడుచున్నాము. అమ్మహాత్ముండు వసుంధర నెట్లు సందోహనంబు గావించెనో, పితృగణంబులును, ఋషిగణంబులును, దైత్యనాగయక్షగణంబులు, దుర్గము, శైల, పిశాచ, గంధర్వ, ద్విజగణంబులును, మహాసత్త్వసంపన్నంబులగురాక్షసగణంబులును భూతీర్దోహనంబు నెట్లు గావించిరో, ఎవ్వరెవ్వ రేయేపాత్రంబుల నుపయోగించిరో, ఎవ్వరు వత్సము లైరో, ఎవ్వరు దోగ్ధలైరో ఎవ్వరి కెట్టిక్షీరవిశేషంబు లుత్పన్నము లయ్యెనో పూర్వమేకారణంబున మహర్షులందఱును కుర్గ్రహులై వేణునిహస్తమును మథించిరో యీసకలవృత్తాంతములును మాకెఱింగింపవలయును." అని ప్రార్థించుటయు లోమహర్షణుం డిట్లనియెను.

ద్విజవరులారా! ఏకాగ్రచిత్తముతో మీరందఱు నాలకింపుఁడు. అశుచియు, భూపరిచేతస్కుండును, అనియమముండును, అశిష్యుండును నగువానికి నీపవిత్రచరిత్రంబును జెలుపంబగదు. గుణవంతుం డగు శ్రోతకుమాత్రమే దీని నెఱింగింపవలయును. ఈచరిత్రము స్వర్గ్యంబును, యశస్కరంబును, ఆయుష్కరంబును, ధన్యతమంబు నైనది. పురాతనమహర్షులు పూర్వ మీరహస్యమును వ్యక్తీకరించి యుంటిరి.

బ్రాహ్మణులకు నమస్కరించి సంపూర్ణముగ నీపృథుచరిత్రమును గీర్తించువానికిఁ గృతాకృతకర్మంబులవలన శోకభయంబులు గలుగవు.

పూర్వమత్రివంశంబున సత్రిసమపరిభాశాలియగు అంగుండనుప్రజాపతి యుదయించెను. ధర్మకోవిదుండగు నాతనికి వేణుండను నొకతనయుండు గలిగెను. ఆవేణునకు ధర్మిష్ఠ మించుకంతయు లేకుండెను. మృత్యుతనయ యగు సునీతిగర్భంబునం దాతఁడు జనియించుటచే మాతామహదోషంబున నాతనికి ధర్మవిచ్యుతి గలిగెను. ఆతఁడు స్వధర్మము నుల్లంఘించి కామలోభనిరతుఁడయ్యెను. ఆవేణుఁడు రాజై ధార్మికులమర్యాదలను వినష్టంబులఁ గావించుచు వేదవిధుల సతిక్రమించి, అధర్మసేవాసక్తుండయ్యెను. ఆతనిరాజ్యశాసనంబునఁ బ్రజలలో సాధారణముగా స్వైరాచారయవమర్యాదములు శూన్యము లైపోయెను. యజ్ఞంబులయందు దేవతలకు హవిర్గ్రహణంబులు లేకుండఁబోయెను. అధర్మచర్చయందే వేణునికాలము క్రమముగా నాసక్తమగుచుండెను. ఆతఁడు నారాజ్యమునం దెవ్వరును యజ్ఞపురుషునిఁ గావింపఁగూడదనియు నేనే యజ్ఞమును, యష్టను, ఋత్విజుండను గావున యజ్ఞసంబంధములు నాయందే వినియోగింపనలయుననియు సతి దారుణముగఁ జాటించెను. అప్పుడు మరీచిప్రభృతులగు మహర్షులందఱును వచ్చి అధర్మాసక్తుండును సాధుజనగర్హితకర్మాచరణుండును నగువేణుం గాంచి యిట్లనిరి. "రాజా! మేము బహుసంవత్సరంబులమీకును యజ్ఞదీక్షితుల మయ్యెదము. కావున నీ వొకయుపదేశముం జేయవచ్చితిమి. నీ వికనధర్మాచరణంబు గావింపవలదు. మహర్షి యగు సతిక్రి వంశధరుండవగు నిన్ను సనాతనధర్మ మాచరింపవలయును. నీవు ప్రజాపతిపదంబు నధ్యాసించుసప్పుడు సాధురీతిని బ్రజాపాలనం బొనరింతు ననిప్రతిజ్ఞ చేసియుంటివి. ఇవ్విషయము నిప్పుడు నీకుజ్ఞప్తికిఁ దెచ్చుచుంటిమి."

అని చెప్పుటయు దుర్బుద్ధియు నసగర్భజుఁడును సగు వేనుండు నవ్వుచు నిట్లనియెను.—ధర్మమును సృష్టించువాఁడింకను నెవ్వఁడు న్నాఁడు? నే నింకను నెవ్వనియుపదేశంబులను వినవలయును? తర్కిత, వీర్య, తప, స్సత్యబలంబులయందీభూమండలంబున నాతో సమానుఁడిం కెవ్వఁడున్నాఁడు? విశేషించి సర్వభూతంబులకు ధర్మకర్తను నేనే. మీరు కేవలము మూఢులగుటచే నాతత్త్వం బెఱుంగఁజాలకుంటిరి. నేను దలంచినచో నీవిశ్వం బంతయు దగ్ధముగను జలనిమగ్నముగను గావింపఁగలను. ఈదాన్వేవాస్మద్భవ్యాలను నే నింతలో సవరోధింపఁగలను. ఇట్టినాసామర్థ్యముంగూర్చి యించుకంతయును మీరు సందేహింపవలదు. అని చెప్పుచున్న వేనుం గాంచి మహర్షు లందఱును ఆతని గర్వమోహాంబులకుఁ గోపావేశపరవశులై తత్క్షణమే యావేనుని నిగ్రహించి యాతనిదక్షిణోరుమంథనంబు గావించిరి. అట్లు మథింపఁబడిన యూరువునుండి హ్రస్వాకారుండును, అతిక్రూరకర్మవ్యవసాయుండును నగు నొకపురుషుం డుదితుం డయ్యెను. అతఁడు భయవిహ్వలుండై చేతులు జోడించుకొని నిలిచియుండుటం గాంచి మహర్షి యగునత్రిముని దుర్జనుఁ భీతుం డగునాతని "నిషీద (కూర్చుండుము)" అనియెను. అత్రఁడే యసంతరము నిషాదవంశమునకు మూలపురుషుం డయ్యెను. అవేనునిపాపములనుండి క్రమంబుగ ధీవరగణంబు లుత్పన్నులైరి. మృతియు, వింధ్యాచలనివాసులును, అసభ్యులును, అధర్మ్యులును నగు కిరాతులకూడ జనియించిరి. పిమ్మట మహర్షులు క్రుద్ధులై మృతుని సవ్యేఱుని దక్షిణబాహువును అరణింబోలె మథించుటయు, దానినుండి పావకప్రతిభుం డగుపృథుమహారాజు భూమిపై నవతరించెను. ఇట్టి సరసమున్నవలదేహుండును, అజగవనామకధనుర్ధరుండును, దివ్యకవచధరుండును నై యాతఁడు జన్మించినంతటి

సకలభూతంబులును బహువిధానందభరితంబు లయ్యెను. వేణుండును బ్రీతుండు డయ్యెను. మహాత్ముండగు పృథునివంటిపుత్త్రుండు పొడమి నంతనే పురుషశ్రేష్ఠుం డగు వేణుండు పున్నామనరకవిముక్తుం డయ్యె ను. అప్పుడు సకలసముద్రంబులును, సకలనదులును వివిధరత్నంబుల లో్గనూడ జలంబులం గొనితెచ్చి పృథుమహారాజు నభిషేకింపవచ్చె ను. సకలదేవతలును, అంగిరఃప్రభృతిమహర్షిగణంబులును, భగవా నుం డగుపితామహుండును, చరాచరంబు లగునిఖిలభూతగణంబులు ను నచ్చటి కేతెంచి వేణనందనుని బట్టాభిషిక్తుం గావించిరి. రాజాధి రాజును మహాతేజుండును నగు నాతఁ డిట్లభిషిక్తుండై, ధర్మజ్ఞు లగు మంత్రిగణంబులతో నాలోచించి సత్యశౌసనంబునఁ బ్రజారంజనంబు నొనర్చుటకుఁ బ్రవృత్తుండయ్యెను. పరితాపశాలి యగునాతనిపాలనం బున నిదిపటి కాతనితండ్రి యగువేణుని తీవ్రశాసనంబులచే విరక్తులై యున్న ప్రజ లెల్లరును కొలఁదికాలంబునకే యనురక్తు లైరి. ప్రకృతి రంజనంబున నాతనిరాజనామంబు సార్థకం బయ్యెను. ఆతనిపర్యా ణంబుల కెల్ల సముద్రంబులును బర్వతంబులును సుగమంబు లగుమా ర్గంబుల నొసగుచు వచ్చెను. ఆతని కెన్నఁడును ధ్వజభంగంబు గా లేదు. ఆతనిరాజ్యంబున భూమి దున్నకయ ఫలించుచుండెను. కోరి నంతనే సమృద్ధిగా సస్యోత్పత్తి యగుచుండెను. గోగణంబులు పిదుక కయె క్షీరంబుల నవ్వారిగ నిచ్చుచుండెను. పరితృప్తిపుటంబునుండి యు వర్ణం బగుచుండెను.

ఆకాలంబున శుభకరంబును బ్రాహ్మమహంబు నగుయజ్ఞంబుప్రా రంభింపఁబడియెను. అందు మహామతి యగుసూతుండు జన్మించెను. అనంతర మమ్మహాయజ్ఞమునుండి మాగధజాతి యుదయించెను. అ ప్పు డమ్మహర్షిగణంబులు పృథుమహారాజుంగూర్చి స్తోత్రసారంబులఁ

గావించుటకై సూతమాగధులం బిలిచి మీ రందఱు నిమ్మహారాజు
ను స్తుతించుచుండవలయునని నియోగించిరి. వారి కదియే యనుపూ
పకర్మంబుగా నిర్దిష్టంబయ్యెను. మీస్తవంబుల కీప్రభువర్యుండే యో
గ్యుం డని మునులు చెప్పుటయు సూతుమాగధు లిట్లనిరి. మహాత్ము
త్ములారా! మేము మాస్తోత్రిసాధంబులచే దేవర్షిగణంబుల నైనఁ
బరితృప్తులఁ గావింపఁగలము. కాని, యీనరపాలుని యెట్టియుత్తమక
ర్మంబును, ఎట్టికీర్తిచరిత్రంబును, ఎట్టిశుభలక్షణంబును నింకనూ నెఱుఁ
గము. మే మెట్లీతని స్తుతియింపఁగలము? అనుటయు మహర్షులీతని
భవిష్యచ్చరిత్రమును గూర్చి కీర్తింపుఁ డని యానతిచ్చిరి. వారును పృ
థుచక్రవర్తి గావించు భవిష్యత్సకల సత్కర్మంబులంగూర్చియు గానం
బుసేయుటయు నాతనిచరిత్ర మస్పటినుండియుఁ బైర్యోక్యవిదితం బ
యెయ్యెను. అప్పుడు సూతమాగధప్రభృతివందిగణంబులు వివిధరీతుల స
మ్మహీనాథు నాశీర్వదించుటయుఁ బృథుచక్రవర్తి ప్రీతుండై సూతున
కనూపదేశంబును మాగధునకు మగధదేశంబును సంప్రదానంబు గా
వించెను.

ఆసూతమాగధులం గాంచి ప్రజలందఱు నానంబపులకితులై
తమకంఠఱుకును మహారా జుచితవృత్తులం గల్పింపఁగలఁడని యొండొ
రులకుఁ జెప్పుకొనుచు, మహాత్ముం డగుపృథుచక్రవర్తి సన్నిధికిం బో
యి మాకందఱుకును దగినవృత్తులం బ్రసాదింపు మని ప్రార్థించిరి. మ
హర్షులచేఁ బ్రేరితులై ప్రజలిట్లు తన్ను వేఁడుటయు నమ్మహీనాథుండు
జగద్ధితంబుకొఱకు బాణబాణాసనధారియై పృథ్వీవిదారణంబు గావింప
నుద్యుక్తుం డయ్యెను. అప్పుడు భూదేవి భయభ్రాంతయై గోరూపము
ను ధరించి పలాయనంబు గావించుచుండుటయు నాభూపాలుండును
దానిని వెంబడింపఁ దొడంగెను. భూదేవి యిట్లు పృథుభయంబున

బ్రహ్మలోకాది సమస్తలోకములను బరిభ్రమించి సముద్యోక్తకరశరాస నధారియై తన్ను వెంబడించివచ్చుచున్న పృథుసార్వభౌముం గాంచి యమదగణంబులకైనను దుర్జయుం డగునాతనికంటెఁ బరాక్రమశాలి బు లేదని చింతించి త్రిలోకపూజ్య యగునవ్వసుంధరాదేవి యప్పుడు కృతాంజలియై యప్పృథునందనుం గూర్చి యిట్లు ప్రార్థించెను.

మహారాజా! స్త్రీవధం బధర్మంబనువిషయము నీవెఱుంగనిది గాదు. నేను లేకున్నచో నీవు ప్రజల నెట్లు భరింపఁగలవు? సకలజీవులును నాయందే నిలిచి యుందురు. నేనే సమస్తజగంబును ధరించి యుందును. నాకు వినాశంబు గావించుట నీపరిజనసమూహమునంతను వినష్టంబు గావించుకొనుటయే యగును. కావున నాపైనీ సము నాలింపుము. నీవు పరిజాహితంబుఁ గోరెదవేని నాకమంగళంబు గావింప కుము. ఉత్తమోపాయంబునఁ గార్యారంభంబు గావించినచో నవశ్యముగఁ గార్యసిద్ధి గాఁగలదు. నీపరిజలు సుఖంబుగ జీవించునట్లు నీవు పాయమును నీవాలోచింపుము. నన్ను వధించుటవలన నీపరిజలకెట్టి లాభంబును గలుగఁబోదు. మహాప్రభూ! నీకోపము నుపసంహరింపు ము. నేను నీయిచ్చవచ్చినరీతిని మెలఁగుచుండెదను. స్త్రీహత్య యొనర్చి టికి నవధ్యంబైనదని సాధుపురులు చెప్పుదురు. విశ్వాసులచేఁగూడ నీ నియమము పరిపాడింపఁబడుచున్నది. వినియుండితివి, నెఱింగియుం డియు నీవిట్టియధర్మకార్యమునకుం గడంగవలదు.

అని ధాత్రీదేవి ప్రార్థించుటయు నుదారుఁడు నయము మరువనట్టి కోపతి కోగ్రము నుజ్జగించి యిట్లనియెను. ఓవసుంధరా! స్వార్థపరుండైగాని, పరార్థపరుండైగాని యొక్కనికోఱకు బహుజనవ్యక్తులను సంహరించువాఁడు మహాపాపంబు నందగలఁడు. కాని యొక్కని వధించుట వలన బహువ్యక్తులకు సుఖంబుగ జీవికానిర్వాహణంబు గానున్నచో న

ట్టిసమయంబున నాతనివధించినను మహాపాతకంబుగాని యుపపాతకంబుగాని కలుగదు. కావున నోధాత్రీ! నేను నిన్నుఁ బ్రజాహితంబు కొఱకు సంహరింపఁదలఁచితిని. నీవు నాచెప్పినచొప్పునఁ బ్రజాహితసాధనంబు గావింపకున్నచో నాశాసనము నుల్లంఘించిన నిన్ను మదీయ బాణప్రయోగంబున సంహరించి నాశరీరమునే విసర్జింపఁజేసి నేనే (స్వయముగ) సమస్తప్రాణులను ధరించెదను. కావున నోధర్మచారిణీ! నీ కింకను జెప్పుచున్నాను. నీవు నాశాసనమును మన్నించి యీసమస్తప్రజలను సంజీవితులను గావింపుము. ప్రజాభారణంబునకు నీవే సమర్థురాలవు. నీవు నాతనయవై యుండుము. అట్లయినచో, నిన్ను వధించుటకై కూర్చిన యతిదారుణం బగునీశరంబు నుపసంహరించెదను.

అనుటయు వసుధాదేవి "ఓవీరవరా! నేను నీయాజ్ఞచొప్పున సమస్తమును గావించెద ననినిశ్చయముగాఁ జెప్పుచున్నాను. నీవు నాకొకవిన్నపమును సంగ్రహించి యిమ్ము. నేను బానిసాహాయ్యంబు నఁ బ్రోంబుచే గొనఁగెదను. నీవుమాత్రము నన్ను సమతలము గలదానినిగాఁ జేయుము." భూదేవి యిట్లు పలుకఁగా, నేణసగదనుండు తన ధనుర్కోటిచే శలసహస్రంబు లగుశైలంబుల నుత్పాటితంబులను గావించెను. చూచి పర్వతంబు లెల్ల సమధికోన్నతంబులై వర్ధిల్లెను. భూపర్వతస్థితియుండు, ఈపృథ్వికి సమత్వం బెచ్చటను లేదు. అంతయు విషమత్వము గలిగియుండుటచే సప్తద్వీపకేవలము పురగ్రామవిభాగంబైనను లేకుండెను. మడియు, పల్యాదిస్థలియు, గోచరణంబును, క్షేత్రమును, వణిక్పథంబులును, సత్రాశ్రమంబులును, లోభమస్సరంబులును గూడ లేకుండెను. ఇప్పుడు నైవస్వతమన్వంతరంబునఁ బృథుమహారాజుకాలమునుండియే యవి యన్నియు నుత్పన్నంబు లయ్యెను.

అప్పుడు ప్రజలందఱును సమతలం బగు భూపరిదేశంబునకే

నివాసయోగ్యంబుగాఁ జేసికొనఁదొడంగిరి. పృథ్వీతలమంబునఁ బ్రజా గణంబులకు ఫలమూలాదులే యాహారము లగుచు నుండినట్లు మేము వినియున్నాము. అవి యైనను నతికష్టముచేఁ గాని లభించుటలేదు. పురుషశ్రేష్ఠుం డగుపృథుసార్వభౌముఁడు స్వాయంభువమనువును వత్స ముగఁ జేసి స్వయముగాఁ బృథ్వినుండి వివిధసస్యములను బిదికినప్పటి నుండియే సస్యాన్నమువలనఁ బ్రజలు జీవించుచున్నారు. అప్పుడు పృథుచక్రవర్తియే కాక దేవర్షిపితృగణంబులును దైత్యయక్షగంధర్వ కిన్నరగణంబులును, సరీసృపవృక్షగణంబులును గూడ వెవ్వేఱుగ నివ్వ నుంధరను సందోహనంబు గావించియుండిరి. వీరికి దోగ్ధంబులును వత్సంబులును పాత్రలును క్షీరంబులును వేఱువేఱుగాఁ గల్పింపఁబడి యెను. ఋషులు సోముఁడు వత్సముగను, బృహస్పతి దోగ్ధగను, ఛం దస్సులు పాత్రగను జేసి తపస్సు, బ్రహ్మమును క్షీరంబులుగాఁ బిదికి కొనిరి. దేవతలు శతక్రతుని వత్సంబుగను, భగవంతుం డగు రవిని దోగ్ధగను జేసికొని కాంచనపాత్రంబున నోజస్కరం బగుక్షీరంబును బిదికికొనిరి. పితరులు యముని వత్సంబుగను, అంతకుని దోగ్ధగను జేసికొని రజతపాత్రంబున సుధాక్షీరములను, నాగగణంబులు తక్షకుని వత్సముగను, ఐరావతుని దోగ్ధగనుజేసికొని అలాబూపాత్రంబున విష క్షీరంబులను, అసురులు విరోచనుని వత్సంబుగను, మధుదైత్యుని దోగ్ధగను జేసికొని యాయసపాత్రంబున మాయామయక్షీరంబును, యక్షులు వైశ్రవణుని వత్సంబుగను రజతనాభుని దోగ్ధగను జేసికొని ఆమపాత్రంబున అంతర్ధానక్షీరంబును, రాక్షసులు సుమాలిని వత్సం బుగను రజతనాభుని దోగ్ధగను జేసికొని కపాలపాత్రంబున శోణితక్షీరం బును, గంధర్వులు చిత్రరథుఁడు వత్సంబుగను వసురుచి దోగ్ధగను పం కజపాత్రంబునఁ బవిత్రగంధక్షీరంబును, బర్వతంబులు హిమవంతుఁడు

సతీ౯ర్తిసహితంబుగ నుతీర్ణుఁడు గాఁగలఁడుం. పృథుసార్వభౌముఁడు వైశ్యులకును శూద్రులకునుగూడ వృత్తివిధానంబును గావించెను. కావున, విత్తార్థు లగువైశ్యులును, పరమమంగళాభిలాషు లగుశూద్రులు నగణంబులుసయితము సదాభ్యనముతో నమ్మహీనాథునకు నమస్కరింప వలయును.

—♦ మన్వంతరసంకీర్తనము. ♦—

సకలమనువులంగూర్చియు, మన్వంతరంబులయందలి పూర్వసృష్టింగూర్చియు, మనుగణంబుల నిర్దిష్టకాలంబులంగూర్చియుఁ, గీర్తింపవలయు నని బుషులు ప్రశ్నించుటయు సూతుం డిట్లనియెను. మునీంద్రులారా! సకలమన్వంతరవృత్తాంతంబులును శతవర్షంబుల కైనను వర్ణింపఁజాలము. కావున దానిని సంక్షేపించి చెప్పెదను వినుండు. స్వాయంభువుఁడు, స్వారోచిషుఁడు, ఉత్తముఁడు, తామసుఁడు, రైవతుఁడు, చాక్షుషుఁడు ననువారలు పూర్వమనువులు. వర్తమానకాలంబున మనువు వైవస్వతుఁడు. సావర్ణియు, భౌత్యుఁడును, రౌచ్యుఁడును, మేరుసావర్ణిచతుష్కంబును భవిష్యన్మనువులు. ఇది యతీతవర్తమానభావిమనువృత్తాంతంబు. ఇఁక దేవర్షిగణంబుల వంశంబులనుగూర్చి చెప్పెదను. మరీచి, అత్రి, అంగిరుఁడు, పులహుఁడు, క్రతువు, పులస్త్యుఁడు, వసిష్ఠుఁడు ననునీసప్తర్షులును బ్రహ్మపుత్త్రులు. వీరుత్తరదిశయందు నివసించియుందురు. ఆగ్నీధ్రుఁడు, అగ్నిబాహుఁడు, మేధ్యుఁడు, మేధాతిథి, వసువు, జ్యోతిష్మంతుఁడు, ద్యుతిమంతుఁడు, హవ్యుఁడు, సబలుఁడు, పుత్త్రుఁడు ననుపదుంద్రురు స్వాయంభువమనువుపుత్త్రులు. ఇది ప్రథమమన్వంతరము. ఔర్వుఁడు, వసిష్ఠపుత్త్రుఁడు, స్తంబుఁడు, కశ్యపుఁడు, ప్రాణుఁడు, బృహస్పతి, దత్తుఁడు, అత్రి,

చ్యవనుఁడు నను మహర్షులు మహావ్రతు లని వాయుదేవునిచేఁ జెప్పం బడిరి. స్వారోచిషమన్వంతరంబున దేవతలు తుషితనామం బున వి ఖ్యాతులైరి. హవిష్మున్నఁడు, సుకృతి, జ్యోతి, ఆపోమూర్తి, ప్రతీతుఁ డు, నభస్యుఁడు, నభుఁడు, ఊర్జుఁడు ననువారు స్వారోచిషునిపుత్త్రు లు. వీ రందఱును మహావీర్యపరాక్రమసంపన్నులై పృథ్వీపాలనంబు గావించిరి. ఇది ద్వితీయమన్వంతరంబు. వసిష్ఠునకు వసిష్ఠనామంబునఁ బుత్త్రసప్తకం బుదయించెను. హిరణ్యగర్భునకు ఊర్జనామంబునఁ దేజస్వి లగుకొందఱు తనయులు గలిగిరి. వారందఱును మహర్షు లైరి. ఉత్తమమనువునకు ఇషుండును, ఊర్జుండును, తనూర్జుండును, మధుండును, మాధవుండును, శుచియు, శుక్రుండును, సహుండును, నభస్యుండును, నభుండును బుత్త్రు లైరి. ఈమన్వంతరంబున భానుగణంబులు దేవతలైరి. చతుర్థమన్వంతరంబునఁ గావ్యుండును, పృథుండును, అగ్నియు, జహ్నుండును, ధాతయు, కపీవంతుండును, అకపీవంతుండు ననువారు సప్తర్షు లైరి. వీరిపుత్త్రపౌత్త్రాదులంగూర్చి పురాణంబులయందు సవిస్తరముగా వర్ణింపఁబడియెను. ఈతామసమన్వంతరంబున దేవతలు సత్యనాము లైరి. తామసునకు ద్యుతియు, తపస్యుండును, సుతపుండును, తపోమూలుండును, సనాతనుండును, తపోరతియు, కల్మషుండును, తన్వియు, ధన్వియు, పరంతపుఁడు ననుపదుగురును పుత్త్రు లైరి. ఇది చతుర్థమన్వంతరం బని వాయుదేవుఁడు వక్కాణించెను. అనంతరమన్వంతరంబున దేవబాహుండును, యుద్ధుండును, దేవశిరుండును, హిరణ్యరోముండును, పర్జన్యుండును, ఊర్ధ్వబాహుండును, సత్యనేత్రుండు ననువారు సప్తర్షు లైరి. ఈమన్వంతరంబున దేవగణంబులును ప్రకృతిగణంబులును అభూతనాము లైరి. ఇది రైవతమన్వంతరంబు. ఈరైవతునకు ధృతిమంతుండును,

అవ్యయుండును, యుక్తుండును, తత్త్వదర్శియు, నిరుత్సుకుండును, ఆరణ్యుండును, ప్రకాశుండును, నిర్మోహుండును, సత్యవాక్కును, కృతియు ననుపదుండ్రు పుత్త్రులు గలిగిరి. షష్ఠం బగుచాక్షుషమన్వంతరంబున భృగుండును, నభుండును, వివస్వంతుండును, సుధాముండును, విరజుండును, అతినామముండును, సహిష్ణుండు ననువారు సప్తర్షులు. ఈ మన్వంతరంబున ఋషులకు నప్రసూత్రు లనియు, దేవతలకు లేఖు లనియు నామంబులు గలిగెను. ఈదేవతలు పంచగణంబులుగాఁ బరిగణింపఁబడుచుండిరి. ఈమన్వంతరంబున మహర్షి యగు నంగిరునకు నడ్వల యను పత్నియందు రురుప్రభృతు లగు పుత్త్రులు పదుగురు ద్భవించిరి. వా రందఱును మహాత్ములును, మహాతేజస్వులు నైరి. ఇఁక సప్తమం బగు వైవస్వతమన్వంతరం బభివర్ణించెద. ఈమన్వంతరంబున అత్రి, వసిష్ఠుఁడు, కశ్యపుఁడు, గౌతముఁడు, భరద్వాజుఁడు, విశ్వామిత్త్రుఁడు, మహాత్ముం డగుజమదగ్నియు సప్తర్షులు. వారిప్పుడు స్వర్గంబున నున్నారు. ఈవైవస్వతమనువుకాలంబున సాధ్య రుద్ర విశ్వేదేవగణంబులును, వసుమరుద్గణంబులును, ఆదిత్యగణంబులును, అశ్వినీకుమారులును విరాజిల్లుచుండిరి. ఈవైవస్వతునకు మహాతేజస్వులును, కీర్తిమంతులును, నగు ఇక్ష్వాకుప్రభృతులు పదుగురు తనయులు గలిగిరి. వీరెపుత్త్రపౌత్త్రాదులు సకలదిగంతంబులయందును నిండియుండిరి. ప్రతిమన్వంతరంబునను లోకధర్మవ్యవస్థకొఱకును, లోకరక్షణంబుకొఱకును, సప్తర్షులు ప్రసిద్ధులైయుండిరి. ఒక్కొక్కమన్వంతరం బతీతం బైనంతనే యాసప్తర్షులయందును, నలువురు నలువురు సత్కర్మానుష్ఠానంబుల నొనరించి బ్రహ్మలోకంబున కేఁగుచుందురు. ఇతరులు తపోనుష్ఠానంబుఁ గావించి వారివాసస్థానంబులఁ బూరించుచుందురు. అతీతవర్తమానఋషిగణంబులసంబంధ మీ

విధముగాఁ జెప్పంబడియెను. భవిష్యన్మన్వంతరంబునందలి సప్తర్షులు
ను ఇప్పుడు స్వర్గమునం దున్నారు. పరశురాముఁడు, వ్యాసుఁడు, ఆత్రే
యుఁడు, ద్రౌణి యగునశ్వత్థామ, గౌతమాత్మజుఁ డగు శరద్వంతుఁ
డు, కౌశికుఁ డగుగాలవుఁడు, ఔర్వుఁ డగుకాశ్యపుఁడు అనునీమహా
త్ములు లేమ్మీరును భవిష్యన్మన్వంతరశ్రేష్ఠు లగుదురు. నైరియు, అభ్వరీవం
తుండును, శమనుండును, ధృతిమంతుండును, వసుండును, అరిష్టుండు
ను, అధృష్టుండును, వాజియు, సుమతియు ననువారు సావర్ణమనువున
కుఁ బుత్త్రు లగుదురు. ప్రభాతకాలంబున నీయతీతానాగతమహర్షి గ
ణంబులనామంబులను స్మరించుచు లేచువానికి ఆయురారోగ్యయశ
స్సుఖంబులు లభింపఁగలవు.

మునివరులారా! గతమన్వంతరంబులనుగూర్చి సంక్షేపముగాఁ
జెప్పితిని. ఇఁక ననాగతమన్వంతరంబులను వచించెదను వినుఁడు. సా
వర్ణమనువు లయిదుగురు. అందు పరమేష్ఠితనయులగు నలువురు మేరు
సావర్ణి నామంబున విఖ్యాతులైరి. వీరు దక్షకన్య యగు ప్రియగ
ర్భంబున జనియించిరి. దక్షప్రజాపతిదౌహిత్త్రులును మహీజసులును
నగువీరు మేరుపృష్ఠంబునం దుండి మహాతపంబును గావించిరి. ప్ర
జాపతి యగు రుచిపుత్త్రుండు రౌచ్యుం డొకమను వయ్యెను. రుచికి భూ
తదేవిగర్భంబున భౌత్యుం డనువాఁడు పుట్టి మను వయ్యెను.
ఈ కల్పంబున వారేమ్మీరును మనువు లయ్యెదరు.
వారివలననే ద్వీప పట్టణమయం బగుసప్తభ్వి యంతయుఁ బరి
వ్యాప్తం బగును. వీరు యుగసహస్రంబులు భూపరిపాలనంబు గా
వింతురు. ప్రతియుగాంతంబునను ప్రజాపతి తపశ్చరణంబు గావించు
చుండును. డెబ్బదియొక్క- దివ్యయుగంబు లొక్క-మన్వంతరం బని
చెప్పంబడును. చతుర్దశమనుప్రలచరిత్రంబును వేదపురాణములయందు

పరిసిద్ధమైనది. అమ్మనువు లందఱును ప్రభువులును ప్రజాపతివాచ్యులు నైయుండిరి.

వీరినామంబులను గీర్తించువారు ధన్యులగుదురు. మన్వంతరాంతంబున సంహారంబును మరల సృష్టియు నగుచుండురు. ఇవ్విధంబున సృష్టిప్రళయంబు లెన్ని యైనను నూఱేండ్లకైనను లెక్కింపఁజాలము. మన్వంతరావసానంబునఁ బ్రళయారంభంబునందు తపోబ్రహ్మచర్యజ్ఞానబలంబున దేవతలును, సప్తర్షులుమాత్రము నిలిచియుందురు. తక్కినవారందఱును విలయంబు నందుదురు. యుగసహస్రంబులకుఁ గల్పాంతంబగును. కల్పాంతకాలంబున సకలభూతంబులును బరస్పరము రవిరశ్మిచే దగ్ధంబులై బ్రహ్మాదిత్యగణసహితంబుగ సర్వభూతసృష్టయు, సురశ్రేష్ఠుండును, ప్రభుండును, హరియు నగు నారాయణునందు విలీనంబు లగును. ప్రతికల్పాంతంబున నిట్లు జరుగుచుండును. ఈ జగం బంతయును అవ్యక్తుండును, శాశ్వతుండు నగు నాదేవదేవుని లీలయే. మునివరులారా! వృష్ణికులావతంసుండును, మహాత్ముండు నగు హరి యీవిధంబున సంభవించిన సద్వంశమునుగూర్చి వర్ణించుప్రసంగముగల నై వస్వతమన్వంతర సృష్టివృత్తాంతమును మీకు వర్ణించిచెప్పెదను.

—♦ ఆదిత్యోత్పత్తికథనము. ♦—

ద్విజోత్తములారా! కశ్యపునివలన దాక్షాయణీగర్భంబున వివస్వంతుండు జన్మించెను. ఆతనికి విశ్వకర్మకూఁతు రగు సంజ్ఞాదేవి భార్య యయ్యెను. భావిని యగునామె సురేణునామంబునఁ దద్భువనములయందును విఖ్యాత యయ్యెను. రూపవద్రూపవనవతియు, కీర్తిమతియు, మహాతపస్వినియు నగుసంజ్ఞాదేవి మార్తాండునిభార్య యయ్యెను. నాతనితీక్ష్ణరూపంబుచే నామె పరితృప్తింగానలేకపోయెను. ప్రచండతే

జుండగు నాసూర్యభగవానుని స్వాభావికతీక్ష్ణరూపజ్యోతి సోఁకినంతనే శరీరంబు దగ్ధంబై పోవును. అదియే సంజ్ఞాదేవి కపిత్వయం బయ్యెను. పూర్వకాలంబునఁ గశ్యపుఁడు స్నేహభావంబున "ఈఅండస్థుండు మృతినందఁడు" అనియెను. అందువలన "మార్తాండుం" డనునామం బు సూర్యునకు సుప్రసిద్ధం బయ్యెను. ఆవివస్వంతునితేజం బత్యధికం బై త్రిభువనంబులను దహింపఁజేయుచుండెను. అతనివలన సంజ్ఞాగర్భం బునుండి శ్రాద్ధదేవుండు నను నిరువురు తనయులును, యమున యను నొకతనయయుఁ గలిగిరి. ఆపుత్త్రి లిరువురును పవిత్రులై రి. అందు శ్రాద్ధదేవుం డగు యముండును, యమునయుఁ గవలు.

వివస్వంతుని శ్యామలవర్ణముఁ గాంచి సహింపఁజాలక మాయామయి యగు సంజ్ఞాదేవి తనకు సవర్ణ యగు ఛాయాదేవిని సృజించెను. అప్పు డాఛాయ పాదాంజలియై "ఓశుచిస్మితా! నే నేమిచేయవలయునో యానతింపు మనియెను. అప్పుడు సంజ్ఞాదేవి ఓసుందరీ! నీకు శుభమగుఁగాక! నేను నాపుట్టినింటికిఁ బోయెదను. ఈనాభవనంబున నిస్సంశయముగా నివసించి నాయిరువురుపుత్త్రులను, పుత్త్రికలను బెంచుచుండుము. నే నిట్లు పోయిన విషయమును భాస్కరున కెన్నఁడును నివేదింపకుము." అని బోధించుటయు ఛాయ "ఓదేవీ! ఎట్టిశాపంబును, ఎట్టికచగ్రహణంబును సిద్ధింపకుండునంతవఱకు నేను నీయాజ్ఞను బరిపాలించెదను. నీవు యథాసుఖంబుగఁ బొమ్ము. నీకు నమస్కారము" అని చెప్పెను.

తపస్వినియగు సంజ్ఞ, సవర్ణ సట నుంచి యామె యంగీకారముం బడసి సిగ్గుతోఁ దండ్రి యగు విశ్వకర్మనమీపమునకుం బోయెను. కాని, యామె తండ్రిచే సనేకవిధంబులఁ దిరస్కరింపఁబడియెను. విశ్వకర్మ యామెను భర్తసన్నిధికిం బొమ్మని మాటిమాటికి నాజ్ఞాపిం

చుచుండెను. ఆమె తనరూపమును మార్చుకొని బడబా (ఆడుగుర్రపు ము) రూపమున బాల్చి యుత్తరకురుదేశములకుం బోయి తృణక్షేత్రం బున సంచరించుచుండెను. ఇట నాదిత్యుండును ఛాయాసంజ్ఞను దన పత్నిగనే తలంచి యుండెను. ఆదిత్యునకు ఛాయయందు ఆత్మతు ల్యుండును, పూర్వజాతుండగు వైవస్వతున కనురూపుండును అగుసా వర్ణి యను నొకపుత్త్రుండు గలిగెను. ఆతఁడు వైవస్వతునియనంతర ము మనువు గాఁగలఁడు. మఱియు, ఛాయకు సూర్యునివలన శనైశ్చ రుం డను నింకొకపుత్త్రుండు గలిగెను. ఛాయ తనపుత్త్రులను సవత్నీ పుత్త్రులకంటె నధికముగఁ బ్రేమించుచుండెను. ఛాయాదేవి పక్షపాత మును వైవస్వతుండు సహింపఁగలిగెను గాని రోషవశంబునను బాల స్వభావముచేతను విధినియోగంబువలనను యముండుమాత్రము సహిం పఁజాలక తల్లి యగుఛాయను నిందించుచుఁ గాలెత్తి యామెను ద న్నఁబోయెను. సావర్ణిజనని యగు ఛాయయుఁ గ్రోధావేశంబున నీచర ణంబు పతితం బగుఁగాక యని యముని శపియించెను. దానికి య ముం డతిదుఃఖితుండై తండ్రిచెంగటికిం బోయి కృతాంజలియై సమస్త వృత్తాంతంబును విస్పష్టముగ నాతనికి విన్నవించి, "తండ్రీ! మాతల్లి శాపమునుండి న న్నుద్ధరింపుము. తల్లి యనునది సకలసంతానంబునం దును సమానప్రేమము గలదియై యుండవలయును. అట్లు తుల్యస్నే హమును జూపుటదే యామెకుఁ గర్తవ్యము. కాని, ఆమె మమ్ముఁ బరిత్యజించి, కనిష్ఠసంతానమునెడల నధికవాత్సల్యముం జూపుచున్నది. అందుచే నే నామెపైఁ గాలెత్తి బెదరించితిని. అంతియకాని నాపాద మామెదేహము నంటనేలేదు. బాల్యముచే నైన నేమి? మూఢత్వ ముచే నైన నేమి? నే నొనర్చిన యీయపచారమును మన్నింపుము. లోకేశ్వరా! తల్లిచే నేను శపింపఁబడితిని. నాచరణంబు భూపతితం బు గాకుండ ననుగ్రహింపుము.

అని ప్రార్థించుటయు వివస్వంతుండు "కుమారా! ఈవిషయంబున నిశ్చయంబుగ నేదియో నిగూఢకారణం బున్నది. అందుచే తనే నీవంటిధర్మజ్ఞుఁడును, సత్యవాదియు నగుపుత్త్రుని నీతల్లి క్రోధవశంబున శపింపఁగలిగినది. కాని, నీతల్లివాక్యమును వ్యర్థముగఁ జేయుటకు నేను సమర్థుఁడను గాఁజాలను. కేవల మీశాపోపశమనంబును మాత్రము చేసెదను. నీపాదమునందలి మాంసమును క్రిమిగణంబులు గైకొని భూతలంబునకుం బోఁగలవు. అందువలన నీతల్లివాక్యంబును నిరర్థకంబు గానేరదు. త్వదీయచరణ మాంసాపహరణంబు గారణంబుగా నీవును శాపంబుతుండి విముక్తుండవు గాఁగలవు." అని యూఱడించి యాదిత్యుండు ఛాయయొద్దకుం బోయి "దేవీ! సంతానం బింతయును తుల్యంబై యుండ, నీవొక్కనియందే యధికవాత్సల్యముంజూపుటకుఁ గారణంబేమని ప్రశ్నించెను. ఆప్రశ్నకు సంతృప్తికరంబుగాఁ బ్రత్యుత్తరము ఛాయ యసమర్థయై ఏమియు బదులుచెప్పక యూరకుండెను. ఆదిత్యుండును యోగబలంబున సర్వమును గ్రహించి, ఛాయాసంజ్ఞను శపింపం దలంచి, క్రోధముతోఁ నామోకచగ్రహణంబు గావించుటయు, ఛాయాదేవి భయభ్రాంతయై సమస్తవృత్తాంతమును సూర్యభగవానునకు విన్నవించెను.

ఆవృత్తాంతమును విని పరిభాకతుండు కుపితుండై విశ్వకర్మయొద్దకుం బోయెను. విశ్వకర్మయు నాతనిని యథావిధి నర్చించి, రోషభరంబున దహనోద్యతుం డగుదివాకరునిం గాంచి, సాంత్వవచనంబుల "ఓదేవా! నీతేజ మతితీక్ష్ణ మైనది. ఇట్టిరూపంబు దనచలోకం బైనది. ఇది నీ కుచితమైనది గాదు. నీభార్య యగు సంజ్ఞ యిట్టినీతేజంబును సహింపఁజాలకయే వనశాద్వలతలంబులం బరిభ్రమించుచున్నది. శుభచారిణియు, శ్లాఘ్యయు, యోగబలోపేతయు నగు నీప

హధర్మిణిని దివ్యదృష్టిచే నీవు గనుఁగొంటివిగదా! నీ కిష్ట మగునేని నే
నును నీకు యథోచితరూపంబును గల్పింపఁగలను. ఈతీక్ష్ణరూపంబునకు
మాఱుగఁ గమనీయరూపంబును నీకుం గూర్చెదను." అని చెప్పుట
యు, మార్తాండుండు కోపంబు నుపసంహరించుకొని యట్లొనర్చుట
కంగీకరించెను. అప్పుడు విశ్వకర్మ సూర్యదేవుని భ్రమియంత్రంబున
నారోపించి యాతనియధికతేజంబు గొంతవఱకు తగ్గునట్లొనర్చెను.
దానంజేసి సంహతతేజుం డగు సూర్యునిరూప మత్యుజ్జ్వలంబై య
త్యంతమనోహరంబై విరాజిల్లెను.

సూర్యదేవుండు యోగబలంబున దనభార్య యగు సంజ్ఞాదేవి
సర్వజీవులకు నభృష్య యై యతినియమంబున బడబారూపముతో ని
ర్భయంబుగ విహరించుచున్నవిషయము నెఱింగి యాతండును అశ్వ
రూపంబుం దాల్చి యామె యున్నయెడకుం బోయి తదీయముఖంబు
నఁ దనముఖంబుం జేర్చి మోహవశంబున రేతస్సును జాఱవిడిచెను.
బడబయుఁ బరపురుషసంశయంబునఁ దననాసికారంధ్రంబులనుండి యా
శుక్రంబు నుద్గీర్ణంబుఁ గావించెను. దానినుండి యత్యంతమనోహరా
కారు లగు అశ్వినీదేవత లుదయించి దేవవైద్యులైరి. ఆయశ్వినీకు
మారు లిరువురును నాసత్యదస్రనామంబుల విలసిల్లిరి. అష్టమప్రజాప
తి యగు మార్తాండునకు నీవిధముగా నశ్వినీకుమారులు పుట్టిరి. అసం
తరము భాస్కరుండు తనమనోహరదివ్యరూపమును బ్రదర్శించుటయు,
సంజ్ఞాదేవి చూచి సంతుష్టయయ్యెను. యమునిఁడు దాను గావించిన
యపచారంబునకుఁ జింతించి ధర్మముచేఁ బ్రజలను రంజించి ధర్మరా
జయ్యెను. ఆతఁడు తనశుభకర్మంబులచే దీప్తి మంతుండై పితృగణాధి
పత్యంబును లోకపాలకత్వంబును గాంచెను. ఆతనివై మాతేయియుం
డగు (సవతితమ్ముండగు) సావర్ణియుఁ బ్రజాపతియై మనవయ్యెను. ఈ

వైవస్వతుని యనంతర మతఁడే మనువు గాఁగలఁడు. ఆతఁ డిప్పటికిని మేరుపృష్ఠంబునఁ దపంబు గావించుచున్నాఁడు. ఆతనితమ్ముఁ డగు శనైశ్చరుఁడు గ్రహత్వముం గాంచెను. విశ్వకర్మ, శాతిత తేజోరజంబు వలన దానవదళనసమర్థంబును అపరిహతంబును నగు విష్ణుచక్రమును సృజియించెను. సూర్యకన్యయగు యమి లోకపావని యగు యమునా నది యయ్యెను. వైవస్వత సావర్ణిమనుసంభవం బీవిధంబుగ జగత్ప్రసిద్ధం బయ్యెను. సూర్యునకు ఛాయాదేవియం దుదయించిన సావర్ణి మనుభార్గిత యగుశనైశ్చరునకు లోకపూజ్యం బగుగ్రహత్వలాభంబు గలిగెను. ఈదేవగణోత్పత్తిచరితంబును వినువారు ధరించువారును నిరాపన్నులును యశస్వంతులును నగుదురు.

—♦ సూర్యవంశనిరూపణము. ♦—

మునివరులారా! వైవస్వతునకు నాత్మతుల్యు లగు ఇక్ష్వాకుఁడు, నాభాగుఁడు, ధృష్టుఁడు, శర్యాతి, నరిష్యంతుఁడు, ప్రాంశుఁడు, రిష్టుఁడు, కరూశుఁడు పృషధ్రుఁడు, ననుతొమ్మండ్రి పుత్త్రులు గలిగిరి. ప్రజాపతి యగు నమ్మనువు పుత్త్రికామేష్టి గావించుటచే నాతనికి పుత్త్రి లందఱును గలిగిరి. అయ్యిష్టిమునం దాతఁడు మిత్రావరుణులం గూర్చికావించిన యాహుతివలన దివ్యాంబరధారిణియు దివ్యాభరణ భూషితయు, దివ్యసంహననయు నగు ఇల యనురమణీమణి యుద్భవించెను. మను వామెంగాంచి యోభదాత్రి! నావెంట రమ్మనుటయు నామె ధర్మమయంబులగు వాక్యంబులతో, "ఓవాగ్మిపరా! నేను మిత్రావరుణులయంశంబున జనియించినదాన నగుటంజేసి నాకు ముందుగ వారిసందర్శనం బొనర్చుట కర్తవ్యంబు. నన్నధర్మనిరతం జేయకుము." అని ప్రార్థించి యాతనియనుమతిం బడసి మిత్రావరుణులచెం

తకుం బోయి కృతాంజలియై "ఓదేవనరులారా! నేను మీయుభయు లయంశంబునను బుట్టితిని. ఇట్టి నే నేమిచేయవలయునో యానతింపుడు. పత్నీవతి యగు మనువు ననున్నుఁ దనవెంటరమ్మని కోరుచున్నాఁడు." అని ధర్మపరాయణయు, సాధ్వియు, నగు నిలాదేవి విన్నవించుటయు, మితాత్మిపరుణులామెం గాంచి, "ఓవరవర్ణినీ! మేము నీధర్మంబునకును, వినయంబునకును, సత్యంబునకును, దమంబునకును సంప్రీతులనైతిమి. నీవు మాతనయనై ప్రఖ్యాతిం గాంచుటయే కాక మనువునకు వంశధరుండును విశ్వజనప్రియుండును ధర్మశీలుండును నగు తనయుండనై సుద్యుమ్ననామంబునఁ ద్రిజగంబులం బ్రసిద్ధుండవు గాఁగలవు."

అని యానతిచ్చుటయు, నిలాదేవి వారికడ సెలవుగైకొని పచ్చచుండఁగా, మార్గమధ్యంబున చందమ్రినికొమ్మనై న బుధుని సంయోగంబుచే నామెకుఁ బురూరవుం డను పుత్త్రుండు గలిగెను. ఆ పుత్త్రప్రసవానంతరమునందే యామెకు సుద్యుమ్నత్వంబు గలిగెను. ఆసుద్యుమ్ననకు—ఉత్కలుఁడు, గయుఁడు, వినతాశ్వుఁడు అను మువ్వురుపుత్త్రులు గలిగిరి. అందు ఉత్కలుఁడు, ఉత్కలదేశమును, వినతాశ్వుఁడు పశ్చిమదేశమును, గయుండు పూర్వదిక్సంస్థితం బగుగయాపత్రిదేశమును బరిపాలించిరి. మనువు ననంతరంబున నీభూమండలమునుతయుఁ బదిభాగములుగా విభక్తం బయ్యెను. అందు జ్యేష్ఠుం డగు నిక్ష్వాకునకు మధ్యదేశము లభించెను. సుద్యుమ్నుండు కన్యాభావము గలవాఁ డగుటచే నాతనికి భాగము లభింపదయ్యెను. వసిష్ఠునియుపదేశానుసారంబుగ నాతఁడు ప్రతిష్ఠాననగరంబున నివసించెను. ఆతఁడు ధర్మపరుండును, మహాత్ముండు నై ప్రతిష్ఠానలాభముం గాంచి దానిని బురూరవున కొసగెను. మనుపుత్త్రుం డగునాసుద్యుమ్నుండు స్త్రీలు

రుషలక్షణంబులు గలిగి యుండెను. ఇలాసుద్యుమ్ననామంబులచే సాతఁడు ప్రఖ్యాతుం డయ్యెను.

నరిష్యంతునకు శకుంతును, నాభాగునకు సుపర్ణిసిద్ధుండగునంబరీషుండును గలిగిరి. ధృష్టునకు రణదుర్మదుం డగుధృష్టుండనుపుత్రుండు పుట్టెను. కరూశునకుఁ గరూశనామకక్షత్రియు లుదయించిరి. నాభాగధృష్టవంశజు లగురాజులందఱును వైశ్యత్వముం గాంచిరి. పార్థుశునకుఁ బ్రీజాపతియనుతనయుండు జనించి ప్రఖ్యాతుం డయ్యెను. నరిష్యంతునకు దండధరుండగుయముండు వంశధరుండై రాజయ్యెను. శర్యాతికి, ఆనర్తుం డనుసుతుండును, సుకన్య యనుతనయయుంగలిగిరి. సుకన్య చ్యవనుం డనుబుషికిఁ బత్ని యయ్యెను. ఆసర్తునకు మహాప్రభావసంపన్నుఁ డగువైవుండనునాత్మజుండు గలిగి సుపర్ణిసిద్ధరాజధాని యగుకుశస్థలియందు నివసించి యుండెను. ఆవైవునకు, కకుద్మియను నపరనామంబు గలరైవతుండనుసూనుండు గలిగెను. వైవునిపుత్రి శతంబునందు నతఁడే యగ్రజుండగుటచేఁ గుశస్థలికిఁ బ్రభుండయ్యెను. రాజగునారైవతుఁడు తనయయగురేవతితోఁగూడి బ్రహ్మలోకమునకుం బోయి యట సంగీతమునాలకించుచు నొకముహూర్తమాత్రముండెను. ఆకాలము మానవమానంబుచే బహుయుగాంతరములయ్యెను.

పిమ్మట నాతఁ డటనుండి బయలుదేఱి యూహనగణపరిత్యక్తంబును, బహుద్వారసమన్వితంబు నగుద్వారకానగరమునకు నచ్చెను. ఆపురంబప్పుడు వసుదేవప్రముఖులగు యదువృష్ణిభోజాంధకులచే సునీతమై యుండెను. అప్పుడు రైవతుండు తాఁజేయఁగలసినవిషయము లన్నియుం దెలిసికొని, సువ్రతచారిణి యగుతనతనయ రేవతిని బలదేవునకుఁ గన్యాదానంబు గావించి యనంతరము మేరుశిఖరంబున

కుఁ దపంబుసేయుంబోయెను. ఇట ధర్మరతుం డగుబలరాముంబు రేవ తీసహితుఁడై మహాసుఖంబున విలసిల్లుచుండెను.

అని సూతుంబు చెప్పుటయు మును లిట్లు ప్రశ్నించిరి. మహా భాగా! రాజగుశైవతుంబు పుత్రీసహితముగ బ్రహ్మలోకంబునకుఁ బోయెనుగదా! అంతకాల మటనున్నను వారికి జరాపాస్తి యేల కా కుండెను? శర్యాతివంశధరుం డగుశైవతుం డప్పుడే తపంబునకుఁ బో యెనంటివి. ఇప్పటికిని శర్యాతివంశము భూమండలమునఁ గానంబ డుచున్నది. శైవతుంబు తపంబునకుం బోయిన-చో నీవంశ మెట్లు నిలిచి నది? ఈవృత్తాంతము సవిస్తరంబుగ నెఱిఁగింపవలయును.

అనుటయు సూతుం డిట్లనియెను. మునివరులారా! బ్రహ్మలో కంబున, జరామరణములు, తృట్పిపాసలు మొదలగునెట్టిక్లేశంబులును లేవు. ఋతుగణంబు లచ్చటఁ దమప్రభావమును విశేషముగ విస్తరిం పఁజేయఁజాలవు. శైవతుఁడు బ్రహ్మలోకమునకుఁ బోయినంతనే దు ర్వృత్తపరాయణు లగురాక్షసు లానగరంబును ధ్వస్తంబు గావించిరి. శైవతునితమ్ములు నిరుపాయులై పాఱిపోయి యందందు నివసించి యుండిరి. అచ్చటనే వారివంశంబులు వర్ధిల్లందొడంగెను. ఆవంశము లవారందఱును నరణ్యభూముల నాశ్రయించి యుండిరి. వారే శర్యా తివంశజులై పరిసిద్ధిం గాంచిరి. నాభాగపుత్త్రుం డొక్కఁడును, ధృష్ట పుత్త్రుండొక్కఁడును మొదట వైశ్యులై మఱల బ్రాహ్మణత్వముం గాంచిరి. రణదుర్మదులును, క్షత్రియులు నగుకరూశునిపుత్త్రులంగూ ర్చి యిదివఱకే చెప్పియుంటిని. పృషధ్రుండు గురుధేనువును హింసిం చి గురుశాపవశంబున శూద్రుం డై పోయెను. ఇది వైవస్వతపుత్త్రి వృత్తాంతము.

ఒకప్పుడు మనువు తుమ్మినటయు నిక్ష్వాకుండను తనయుండు

జనించెను. ఇక్ష్వాకునకు నూర్గురుపుత్త్రులు. వారందఱును బహుయజ్ఞ
ణలతో ననేకయజ్ఞములం గావించిరి. వారిలోఁ బరాక్రమవంతుం
డగువికుక్షియనుపాఁడు సర్వజ్యేష్ఠుఁ డై యుండుటచే నాతఁ డయో
ధ్యాసింహాసనము నధిష్ఠించి తనప్రభుత్వమును విస్తరింపఁజేసెను. ఆత
నికి మహాబలవంతులగు శకునిప్రముఖు లై దువందలమందిపుత్త్రులు
గలిగిరి. అందుఁగొందఱుత్తరాపథంబును, గొందఱు దక్షిణప్రదేశము
ను బాలించుభారమును వహించిరి.

ఒకనాఁ డిక్ష్వాకుం డష్టకాశ్రాద్ధంబు గావింపఁదలంచి పుత్త్రుం
డగువికుక్షింబిలిచి వేటకుఁ బోయి శశమాంసమును గొనితెమ్మని యా
జ్ఞాపించెను. వికుక్షియు నిర్దిష్టం బగుశ్రాద్ధము సంపన్నంబు గాకుండఁ
గనే శశమాంసమును భుజించి వేటకుం బోవుటచే నప్పటినుండియు
నాతనికి శశాదుం డనునామము గలిగెను. ఇట్లుపచారముం గావించిన
శశాదునియెడల నిక్ష్వాకుండు విరక్తుం డై వసిష్ఠానుమతంబున నాతనిఁ
బరిత్యజించెను. కాని యిక్ష్వాకు ననంతరమునందు శశాదుండు మరల
వచ్చి యయోధ్యాసింహాసనము నాక్రమించుకొనియెను.

ఆశశాదునకు వీర్యవంతుం డగుకకుత్స్థుండును, అతని కనేనుం
డును, అతనికిఁ బృథుండును, అతనికి విష్టరాశ్వుండును, అతని కార్ద్రుం
డును, అతనికి యువనాశ్వుండును, అతనికి యౌవనాశ్వుండును, అత
నికి శ్రావస్తుండును జనించిరి. శ్రావస్తునికాలమునందే శ్రావస్తినగర
ము నిర్మింపఁబడియెను. అతనికి బృహదశ్వుండును, అతనిఁ గువల
యాశ్వుండును జనించిరి. పరమధార్మికుం డగుకువలయాశ్వుండు ధుం
ధుం డనురాక్షసుని వధించుటచే నాతనికి ధుంధుమారుండనునామము
గలిగెను. అని చెప్పుటయు మునీంద్రులు కువలయాశ్వచరిత్రమును
సవిస్తరంబుగఁ గీర్తింపఁదలయు సని ప్రార్థించిరి.

—♦ కువలయాశ్వచరిత్రము. ♦—

లోమహర్షణుం డిట్లనియెను. మునీంద్రులారా! కువలయాశ్వు నకు నూర్గురు పుత్త్రులు గలిగిరి. వారందును ధనుర్వేదవిదులును, విద్వాంసులును, బలవంతులును, దుర్ధర్షులును, ధార్మికులు నై భూరి దక్షిణలతో బహుయజ్ఞములం గావించిరి. బృహదశ్వుండు పుత్త్రుం డగు కువలయాశ్వుని రాజ్యాభిషిక్తుం గావించి తాను వనగమనంబున కుద్యుక్తుండై యుండెను. అప్పు డుతంకుం డనుబ్రహ్మర్షి వచ్చి వాన ప్రస్థధర్మంబు నవలంబింపవల దని యాతని వారించుచు "మహారా జా! నీవు స్వయముగ రాజ్యభారంబు వహింపకున్నచో నేను నిర్విఘ్నముగ దపోనిర్వాహణంబు చేసికొనఁజాలను. నాయాశ్రమ సమీపమున సముద్రవాలుకామయంబగు నొక సమున్నతదేశముగలదు. మధుదైత్యతనయుం డగుధుంధుం డనుమహాసురుం డచ్చట భూగర్భ మునందు వాలుకాస్తూపంబున నంతర్హితుండై యున్నాఁడు. వానిహా కాయుండును, మహాబలవంతుండు నగు నమ్మహాసురవీరుండు దేవతల కుఁగూడ నవధ్యుండై యున్నాఁడు. అతఁడు దారుణతపంబు నవలం బించి లోకవినాశంబుకొఱకే యచ్చట శయనించి యుండెను. ఆరా క్షసుండు సంవత్సరమున కొకసారి నిశ్వాసమును విడుచుచుండును. దానిచే నీసమస్తభూమండలమును సంచలితంబై పోవుచుండును. ఆప్ర బలవాయువశంబున ధూళిరాశి యెగసి సప్తాహపర్యంతము నాదిత్యా నాచ్ఛాదనంబు గావించుచుండును. అంతవఱకు నీభూమండలమంతయుఁ గంపితమగుచునే యుండును. అప్పుడు భూమిసహితంబు లగుజ్వాలా మాలిక లతిదారుణంబుగ బయలువెడలుచుండును. అందుచే నేన ర్యాశ్రమంబున నిలువఁజాలకున్నాను. భూపాలచంద్రా! కావున నీ వమ్మహాకాయుం డగు రక్కసుని లోకహితంబుకొఱకు సంహరింపవల

యును. ఆతఁడు నీచే నిహతుండైనచో సకలలోకంబులును భ్రష్టంబులు గాఁగలవు. ఆతని వధించుటకు నీ వొక్కఁడవే సమర్థుఁడవు. పూర్వము నాకు వరప్రదానంబు గావించుసమయంబున విష్ణుదేవుండు, ఆక్రూరరాక్షసుని నెవ్వండు వధియించునో యాతనితేజమును నీవు వర్ధిల్లఁజేయఁగల వని యానతిచ్చియున్నాఁడు. ఓమహారాజా! అమ్మహాతేజుం డగుధుంధుఁడు కేవలము దుర్ధర్షుఁడు. అల్పతేజునిచే వాఁడు శత యుగంబులకైనను దగ్ధుండు గాఁడు. మహాబలుం డగునాతని నేవత్తలైనను జయింపఁజాలరు."

అని యుతంకుండు చెప్పుటయు రాజర్షి యగు బృహదశ్వుండు తనకుమారు నకార్యంబునకు నియోగంపం దలంచి "ఓమహాభాగా! నేను శస్త్రంబును త్యజించితిని. ఈనాకుమారుం డగు కువలయాశ్వునంపెదను. ఈతనిహస్తంబునందే ధుంధుండు నిహతుం డగును." అని చెప్పి కుమారుని ధుంధువధార్థము నియోగించి వ్రితావలంబనంబుఁ గావించి పర్వతాభిముఖుండై పోయెను.

కువలయాశ్వుండును తండ్రియాజ్ఞను శిరసావహించి తనసూర్యులు పుత్త్రులతోడను ధుంధుసంహారంబునకై యుతంకునివెంట బయలుదేఱి పోయెను. అయ్యుతంకునిప్రార్థనముచేతను, లోకహితంబుకొఱకును, భగవానుం డగు విష్ణుదేవుండు తనతేజంబుతోఁగూడఁ గువలయాశ్వుని శరీరంబునం దావిష్టుండయ్యెను. కువలయాశ్వుం డట్లు రాక్షససంహారంబునకై యాత్రి గావించునప్పుడాకసమునుండి "శ్రీమంతు డగు కువలయాశ్వుం డిప్పుడుతదేహుండై ధుంధుమారణంబు సేయంగలండు." అనువాక్యంబులు మేఘగంభీరస్వనంబుల వినసయ్యెను. విమానచారు లగు దేవతలు నలుదెసలనుండియు సుగంధకుసుమవర్షంబులు గురియింపఁదొడంగిరి. దేవదుందుభులు మ్రోయుచుండెను.

అప్పుడు విజయశ్రేష్ఠుండును వీర్యవంతుండును నగు కువలయాశ్వుండు చని చని ప్రపంచమంబున వాలుకాపూర్ణం బగు సముద్రంబును దర్శించి సంకల్పించెను. కువలయాశ్వునిపుత్త్రులు నూర్వురును సముద్రమును దర్శించి తర్శించి వాలుకాస్తూపమధ్యగతుండగుధుంధునిఁ బొడఁగాంచిరి. ఆరాక్షసుండు క్రోధభరంబునఁ దనవదనంబునుండి యగ్ని జ్వాలలం బుఱుపి పశ్చిమదిశ నంతను గప్పివైచెను. మఱియు నాతఁడు చందోదయంబున మహాతరంగకల్లోలితం బగు సముద్రంబునుంబోలిన జలపరీవాహము నతివేగముగఁ బరగించెను. అట్లు విజృంభించుచున్న యారాక్షసునిచే నాక్షణంబుననే కువలయాశ్వుని పుత్త్రశతంబునందు మువ్వురొదక్కఁ దక్కినవా రెల్లరును నిహతు లైరి. అనంతరము ద్యుతిమంతుండును మహాతేజుండును నగు కువలయాశ్వమహారాజు మహాబలుం డగు నారాక్షసుని సమీపించి వేగవంతం బగు వానిజలపరీవాహంబు నొక్కమ్మఱిఁ బానముగావించి యోగబలంబుచే నారాక్షసుని మహాబలజ్వాలలను శమింపఁజేసి మహాకాయుం డగు నాతని గతాసుం జేసి కృతార్థుండై యువంకునిఁ బరిత్యక్తు నొనర్చెను. ఉతంకుండును మహాత్ముం డగు నమ్మహీనాథున కక్షయధనంబును శత్రువిజయంబును, నిరంతరధర్మాసక్తియు, శాశ్వతస్వర్గభోగంబులును నిహతులగు నాతనిపుత్త్రులకు నాకలోకప్రాప్తియుఁ గలుగునట్లు వరంబులను బ్రసాదించెను.

కువలయాశ్వునకు మిగిలిన మువ్వురుపుత్త్రులలోను—దృఢాశ్వుండు జ్యేష్ఠుండును, చందాశ్వకపిలాశ్వులు కనిష్ఠులు నై యుండిరి. దృఢాశ్వునకు హర్యశ్వుండును, ఆతనికి క్షాత్రధర్మరతుండగునికుంభుండును, నాతనికి రణదక్షుండగు సంహతాశ్వుఁడును జనియించిరి. సంహతాశ్వునకు, అకృశాశ్వకృశాశ్వ లను నిరువురు పుత్త్రులును వై

మవతి యను కన్యకయుఁ బొడమిరి. హైమవతి త్రైలోక్యంబున దృష
ద్వతీనామంబునఁ బ్రఖ్యాత యయ్యెను. ఆహైమవతికిఁ బ్రసేనజిత్తు
పుట్టెను. ఆతనికి గౌరి యసునామె భార్య యయ్యెను. ఆమె భర్తచే
నభిశప్త యై బాహుదానది యైపోయెను. ప్రసేనజిత్తునకు రాజాధిరా
జగు యువనాశ్వుండు పుట్టెను. ఆతనికి త్రిలోకవిజయుం డగు మాం
ధాత యుదయించెను. ఆతఁడు శశిబిందుతనయ యగు చైత్రరథిని
బెండ్లియాడెను. అమెకు బిందుమతి యను నపరనామంబు గలదు.
ఆబిందుమతి యతిలోకరూపలావణ్యవతియు సతియు నై యుండెను.
ఆమె దశసహస్రభార్యలకు జ్యేష్ఠభగిని. ఆమెవలన మాంధాతకు
పురుకుత్సుఁడు, ముచుకుందుఁడు ననుధర్మజ్ఞ లిరువురు తనయు లైరి.
పురుకుత్సునకు త్రిసదశ్వుండును, ఆతనికి నర్మదయందు సంభూతుండు
ను, ఆతనికి రిపుమర్దనుం డగు త్రిధన్వుండును, ఆతనికి విద్యాపరిభావ
సంపన్నుం డగు త్రియ్యారుణియు, ఆతనికి సత్యవ్రితనాముం డగు
పుత్త్రుండును బుట్టిరి.

—♦ సత్యవ్రితచరిత్రము. ♦—

మహాబలుం డగు సత్యవ్రతుఁడు దుర్మతియై వివాహమంత్రిం
బులకు విఘ్నంబు గావించి కృతోద్వాహ యైన పరభార్య నపహరించె
ను. బాల్యముచేతను, కామముచేతను, మోహముచేతను, సాహసము
చేతను, నాతఁడు పురవాసియగు నొకనికన్య నపహరించెను. ఈయప
రాధంబులవలన రాజై న త్రియ్యారుణి యధర్మశంకచేఁ బుత్త్రుని జ
యించుచుఁ గ్రోధంబున ననేకపర్యాయములు, "అపధ్వంస, అపధ్వం
స,, అని ధిక్కరించెను. అట్లు త్యక్తుం డై న తనయుండు తండ్రిందగాం
చి, "నన్నెక్కడకుఁ బోమ్మనియెదవు?" అని యడిగెను. అప్పుడు తం

డిరి "ఓరి కులపాంసనా! నీవంటిపుత్త్రుని నేను వాంఛించుటలేదు. నీవు చండాలగణంబులతోఁ గలసి వసింపుము." అని యాజ్ఞాపించెను. తోడనే సత్యవ్రతుండు పురంబు నిర్మించెను. భగవానుం డగు వసిష్ఠుం డైనను వానిని వారింపలేదు.

సత్యవ్రతుం డప్పు డు తండ్రిచే బహిష్కృతుం డై చండాలావాసంబునకుం బోయి వాసము చేయుచుండెను. త్రిశంకుమహారాజు వాసప్రస్థుం డయ్యెను. అనంతర మారాజ్యంబున నధర్మంబు గారణంబుగాఁ బాకశాసనుండు ద్వాదశవర్షంబులవఱకును వర్షంబు గురిపింపఁడ య్యెను. మహాతపుం డగువిశ్వామిత్రుం డప్పు డారాజ్యంబునం దొక యజ్ఞార్థియుంబునఁ బత్నీపుత్త్రుల నునిచి సన్న్యసించి సాగరతీరంబున కుగ్ర బోయి మహాతపంబు గావించుచుండెను. అప్పుడు రాజ్యంబున మహాదారుణంబుగ నన్నాభావంబు గలుగుటయు, విశ్వామిత్రునిపత్ని తనమధ్యమపుత్త్రునిగళంబున రజ్జువును బంధించి తనయితరపుత్త్రులక క్షుణార్థము గోశతంబునకు విక్రయింపఁ బూనెను. అప్పుడు ధర్మాత్ముం డును, నృపనందనుండును నగుసత్యవ్రతుండు గళబంధితుం డగుమహర్షి పుత్త్రునిం గాంచి విశ్వామిత్రుని సంతుష్టికొఱకు నాతని బంధవిముక్తుం గావించెను. గళబంధనంబున నుమ్మనికుమారునకు గాలవుం డను నామంబు గలిగెను. వీరుం డగు సత్యవ్రతుం డీవిధముగాఁ గాలవమునిబంధమును విడిపించెను.

సత్యవ్రతుండు భక్తిచేతను కరుణచేతను ప్రతిజ్ఞచేతను విశ్వామిత్రకుటుంబమును బరిపాలించుచుండెను. ఆతఁడు ప్రతిదినంబును వనంబునకుం బోయి మృగవరాహమహిషాదులను జంపి విశ్వామిత్రకుటుంబము నివసించు నాశ్రమసమీపంబున నొకవృక్షంబునకుఁ గట్టిపోవుచుండెను. పిత్పనియోగంబున నారాజనందనుఁడు వనంబునకు వ

చ్చి ద్వాదశవర్ష పర్యంతము ఉపాంశువ్రతము నవలంబించి యుండెను.

సత్యవ్రతునితండ్రి వనంబునకుఁ బోవుటయుఁ బౌరోహిత్యము ను, అధ్యాపకత్వంబును గలిగియున్న వసిష్ఠుఁడే అయోధ్యాపురంబు ను రాజాంతఃపురంబును సమస్తరాజ్యమునుగూడఁ బరీక్షించుచుండె ను. సత్యవ్రతుండు చిన్నతనంబునుండియు భవితవ్యతావశంబున వసి ష్ఠునియెడ సతీక్రుద్ధుండై యుండెను. తండ్రి తన్ను రాజ్యపదచ్యుతుఁ గావించినప్పుడు వసిష్ఠుం డేవిధంబునను వారింపలే దనియు, సప్తపదాం తంబైనచోఁ బరిపూర్తి గానున్న తనవివాహమును వసిష్ఠుండు ధర్మ జ్ఞుం డయ్యును సముద్ధరింపలే దనియు వసిష్ఠు నెడల నాతనికిఁ బ్రజలక్రోధము జనియించును. వసిష్ఠుండు మంగళాకాంక్షి యై యుఁ డుటచేతనే యిట్లు గావించె వని యాతఁ డెఱుంగఁజాలకపోయెను. అం దుచేతనే యాతనికి వసిష్ఠునిపైఁ గోపము గలిగెను. సత్యవ్రతునిపైఁ దండ్రి యగు త్రిశ్యారుణునికిని బారుణకోపము గలిగెను. ఈసకల కారణంబులచేతను బాకశాసనుండు కుపితుం డగుట వలన రాజ్యము నందు ద్వాదశవర్షపర్యంతము ననావృష్టి యయ్యెను. ఈదేవకోపము నుపశమింపఁజేసి స్వకులంబునకు నిష్కృతిం గూర్పవలయుననియే సత్య వ్రతుండు ద్వాదశవర్షపర్యంతమును గఠోరదీక్షితుం డై యుండెను.

—♦ సత్యవ్రతుఁడు త్రిశంకునామపాప్తి. ♦—

ఒకనాఁడు సత్యవ్రతునకు మాంసాభావం బగుటయు నాతఁడు పర్వకామపధేనువు, దుగ్ధవతియు నగు వసిష్ఠమునీంద్రుని గోవుం గాం చి వసిష్ఠుండు తనకనిష్టంబు గావించె ననియుఁ, బైతృకరాజ్యమునకుఁ దన్నెప్పు డభిషిక్తుం గావించునో యింతవఱకు నభిషాయమును వె

లుపలేవనియు భావించి తుదాబ్ధచేఁ గోధమోహశక్తిభూతుం డై యాగోవును వధించి దానిమాంసమును దానుకొంతభుజించి కొం తమాంసమును విశ్వామిత్రపుత్త్రులకుం బెట్టెను. మునివరుం డగువసి ష్ఠుం డీగోవధవృత్తాంతము నాకర్ణించి సత్యవ్రతునియెడలఁ గోధాన్వి న్నితుండై యోకకూరా ! నాశాపంబుచే నీవవశ్యముగ నధఃపతితుండ వయ్యెదవుగాక ! జనకుని కసంతుష్టింగూర్చుటయు, గురుగోహత్యయు ననుదెండుశంకువులే కాక నీయందిప్పు డపోక్షితోపయోగం బను మూఁడవశంకువుగూడ నుపస్థితం బైనది. ఈకారణంబుచే నీవుత్రిశం కుండ వైతివి. అని వసిష్ఠుండు శపించుటయు నప్పటినుండియు సత్య వ్రతుండు త్రిశంకునామంబున విఖ్యాతుం డయ్యెను.

అనంతరము గొంతకాలమునకు విశ్వామిత్రుండు వచ్చి తనకు టుంబము నింతకాలమువఱకును బోషించినత్రిశంకునియెడలఁ బ్రీతుం డై వరంబు గోరుకొమ్మనుటయుఁ ద్రిశంకుండు దనకు సశరీరస్వర్గగమ నంబు గావలయు నని కోరుకొనియెను. విశ్వామిత్రుండు నాతని కవ్వ రంబును బ్రసాదించెను. అప్పటికి ద్వాదశవర్షక్షామం బపగతం బగు టయు విశ్వామిత్రుండు త్రిశంకుని పైత్రికరాజ్యంబునకుఁ బట్టాభిషి క్తుం గావించి తాను స్వయముగా నాతనికిఁ బురోహితుండయ్యెను. పిమ్మట మహాతపుండగువిశ్వామిత్రుండు దేవగణంబులను, మహర్షి యగువసిష్ఠునిగూడఁ దిరస్కరించి త్రిశంకునకు సశరీరస్వర్గసుఖంబును బ్రసాదించెను.

ఆత్రిశంకునకుఁ గేకయరాజనందనయగుసత్యరథయనుపత్నియం దనఘుండగు హరిశ్చంద్రుండు పుత్త్రుండై జన్మించెను. త్రిశంకునసం తరమున హరిశ్చంద్రుఁడే రాజ్యపట్టాభిషిక్తుఁడై రాజసూయంబు గా వించి చక్రవర్తిపదముం గాంచి సుప్రసిద్ధుం డయ్యెను. ఆహరిశ్చం

మున్నకు నోహితుండును, ఆతనికి హరితుఁడు, చంచుఁడు, హరీతుఁడు, నలువురుపుత్రులుకలిగిరి. అందు మధ్యముం డగుచంచునకు విజయుం డనునొకతసయుండు పుట్టెను. అతఁడు సకలభూమండలమును జయించుటచే విజయనామంబున విఖ్యాతుం డయ్యెను. ఆవిజయునకు రాజధర్మవిదుం డగురురుకుండును, ఆతనికి వృకుండును, ఆతనికి బాహుండును బుట్టిరి. ఆబాహుని హైహయులు, తాళజంఘులు ననురాజగణంబులు రణరంగంబున నిహతుం గావించిరి.

గర్భవతి యగుబాహునిపత్ని యౌర్వాశ్రమంబునకుఁ బోతిపోయి యాశ్మరకమునిం గావించుకొనిదెను. ఆబాహుండు ధర్మాత్ముండు గంబునందు తనపూర్వపురుషులవలె నంతధర్మాత్ముండు గాలేదు. ఔర్వాశ్రమమం దాతనికి గరళసహితంబుగా సగరుం డనుపుత్రుండు జన్మించెను. మహర్షి యగునౌర్వుఁడే యాతని సంరక్షించెను. సగరుం డమ్మునీంద్రునియొద్దనే యాగ్నేయాస్త్రముం బడసి తత్ప్రభావముచే హైహయతాళజంఘులను నిహతులం గావించెను. ఈవిధముగా నాతనికి సమస్తభూమండలమును వశీభూతం బయ్యెను. అతఁడు శక, హ్లూణ, పారదపహ్లవక్షత్రియులను ధర్మవిచ్యుతులం గావించెను.

—♦ సగరచరిత్రము. ♦—

అని సూతుండు చెప్పుటయు మునీంద్రులు సగరచరిత్రం బంతయును సవిస్తరంబుగా నెఱింగింపవలయు ననిప్రార్థించిరి. సూతుండు మరల నిట్లనియెను. మునీంద్రులారా! బాహుం డతివ్యసనాసక్తుండై మెలంగుచుండుటవలన నాతనిసమస్తరాజ్యమును విపక్షులచే నపహృతం బయ్యెను. ఆరాజ్యాపహరణవ్యాపారమునందు హైహయతాళజంఘులే ప్రధానులై యుండిరి. వారికి శక, యవన, పారద, కాంభోజ,

పహ్లవులు సహాయులైరి. బాహుం డిట్లు రాజ్యపదభ్రష్టుండై వనంబు నకుంబోయి యచ్చటనే మరణించెను. అప్పటికాతనిపత్ని గర్భవతియై యుండెను. అట్లుండియు వామె సహగమనంబునకు సంసిద్ధయై యుండెను. ఆమెసవతి యామె కదివటకే గరళప్రయోగముం గావించియుండెను.

అప్పుడామె పతికిఁ జితిని సిద్ధము చేసి తానుగూడఁ జితారోహణముం గావింప నుద్యుక్త యగుచుండఁగా భార్గవుండగునౌర్వుండు వచ్చి కారుణ్యవశంబున నామె నకార్యమునుండి మరలించి తనయాశ్రమంబునకుఁ దీసికొనిపోయెను. ఆయాశ్రమమునందే యామె గరళసహితుం డగుపుత్త్రునిం గనియెను. ఆతఁడే సగరనామంబున విఖ్యాతుం డయ్యెను. ఔర్వుం డమ్మహాత్మునిజాతకర్మాదుల నిర్వర్తించి యథావిధిగ నాతనిచే వేదశాస్త్రాధ్యయనంబు సేయించెను. అనంతరమౌర్వుం డాతని కాగ్నేయాద్యస్త్రంబులఁ బ్రసాదించెను. అయ్యాగ్నేయాస్త్ర మమరగణంబులకుఁగూడ దుస్సహమైనది.

బలవంతుం డగుసగరుండు కుర్దుండై యాపరిధానాస్త్రప్రభావముచేతనే సంగ్రామరంగంబున హైహయగణంబులను సంహరించెను. ఆతనియీసంహారకార్యము పరిభయకాలంబున రుద్రునిసంహారకృత్యముంబోలి యుండెను. కీర్తిమద్వరుం డగుసగరుండు త్రైలోక్యంబున నపరితిమానకీర్తి నార్జించెను. ఆతఁడట్లు హైహయులను నిర్జించి యనంతరము శకయవనపారదకాంభోజపహ్లవగణంబుల నిర్మూలంబు గావింప నుద్యుక్తుం డయ్యెను. మహాత్ముం డగుసగరునిచే నిరంతరము హన్యమానులగుచున్న వారందఱును నిష్కృతిం గాంచఁజాలక తుదకు వసిష్ఠునిపాదంబులసై ఁబడి యాతనిశరణముం గోరుకొనిరి.

ద్యుతిమంతుం డగువసిష్ఠుండు శరణాగతులగువారిం గటాక్షిం

చి యభయంబొసంగి సగరుని శత్రునిధనోద్యమమునుండి మరలించెను. సగరుండును గురువాక్యంబులను మన్నించి శత్రులగువారిని ధర్మచ్యుతులను, వ్యత్యస్తవేషులను గావించెను. అప్పు డాతడు శకుల కర్ధమస్తకంబును, గాంభోజయవనులకు సమస్తమస్తకంబును ముండనంబు గావించి వారిని బరిత్యజించెను. మఱియు మహాప్రభావుండగు నాతనిచే బారదగణంబులు ముక్తకేశులుగను, పహ్లవగణంబులు శ్మశ్రుమాత్రధారులుగను జేయంబడిరి. ఆవసిష్ఠులనియాజ్ఞచే శకయవనకాంభోజపారదులకు స్వాధ్యాయవషట్కారాదులు లేకుండఁబోయెను. ఇంతియకాక వసిష్ఠునా దేశముచే నస్త్రధారియగునమ్మహారాజు మూలమున, కోణసర్పులును, మాహిషకులును, కేరళులును మొదలగుక్షత్రియులు స్వధర్మబహిష్కృతులై పోయిరి.

ధర్మవిజయుం డగుసగరమహీపతి యీవిధముగా నెల్లరాజులను జయించి యశ్వమేధయజ్ఞదీక్షితుండై యశ్వంబును విడిచెను. ఆహయంబు క్రమంబుగాఁ బూర్వదక్షిణంబులకుం బోయి యచ్చట సపహ్నుతంబై భూగర్భంబునఁ బ్రవేశించెను. అప్పుడు సగరపుత్రులు తండ్రియాదేశంబుచే నాపృథివీతలంబును ద్రవ్వ నారంభించిరి. అట్లు మహాసాగరంబును ద్రవ్వుచుఁ బోయి వారొకచో నాదిదేవుండును, కృష్ణుండును, విష్ణుండును, గపిలమూర్తియు, ధ్యాననిష్ఠుండు నగుహరిం గాంచిరి. అప్పు డుత్తరపురుషునకు ధ్యానభంగం బగుటయు నాతని నయనతేజముచే సగరసంతానం బంతయు దగ్ధంబై పోయెను. కాని వారిలో బర్హికేతుఁడు, సుకేతుఁడు, ధర్మరథుఁడు, పంచజనుఁడు ననునలువురుమాత్రము దగ్ధావశిష్టులైరి. ఆసలుగురే సగరవంశమును విస్తరింపఁజేసిరి.

భగవానుం డగు నారాయణుం డిక్ష్వాకువంశము శాశ్వతఁ

బగునట్లును, దదీయం బగుకీర్తి యవిలుప్తం బగునట్లును సగరునకు వరం బిచ్చియుండెను. మఱియు నాతనికి సముద్రింపు పుత్త్రుం డగునట్లును, అక్షయం బగుస్వర్గసుఖం బాతనికి లభించునట్లును గూడ ననుగ్రహించెను. నారాయణుం డిట్లు వరం బొసఁగినంతనే సముద్రిం డభ్యుముం గైకొని మహీపతి యగుసగరు నర్చితుం గావించెను. ఈ హేతుపుచేతనే సముద్రినకు సాగరత్వము ప్రాప్తించెను. సగరునకు యజ్ఞాశ్వము సముద్రిమునుండియే లభించెను. అనంతరము సగరుండు శతాశ్వమేధములం గావించెను.ఆసగరున కఱువదివేలమందితనయులు గలిగిరని వినియుంటిని.

సగరునకుఁ దపఃపవిత్ర లగు నిరువురుభార్య లుండిరి. అందు విదర్భరాజదుహిత జ్యేష్ఠురాలు. ఆమెపేరు కేశిని. రెండవయామె యరిష్టనేమితనయ. ఆమె పరమధర్మచారిణియు, అతిలోకరూపగుణ మణియు, రమణీమణియు నై యుండెను. మహర్షి యగునౌర్వుం డా యిరువురు దేవులకును వరప్రిదానంబు గాచింపం దలంచి యాయిరువు రిలో నొక్కరఱువదివేలమంది పుత్త్రులను, మఱియొక్కరు వంశధరుం డగునేకపుత్రుని గాంచఁగలరు. ఇందు మీలో నెవ్వరికేది యిష్టమో యెఱింగింపవలయునని చెప్పెను. అప్పుడు జ్యేష్ఠభార్యయేకపుత్రుని, ద్వితీయభార్య షష్టిసహస్రిపుత్రులను వాంఛించెను. "తథాస్తు" అని యౌర్వుండు వారి ననుగ్రహించి వెడలిపోయెను.

అనంతరము కేశిని సగరునివలనఁ బంచజనుం డనునేకపుత్రి నిం బడసెను. రెండవయామె యొకతుంబీఫలమును బ్రిసవించెను. ఆ తుంబీఫలమును బీజపూర్ణంబై యుండెను. వానియందుఁ దిలాకారం బున షష్టిసహస్రగర్భంబులు విలసిల్లి యుండెను. అవి యథాక్రిమం బుగ, యథాకాలంబున నొక్కొక్కపుత్రిని బ్రిసవింపఁదొడంగెను.

అక్కమారులను బెంచుటకై పరిత్యేకముగ నొక్కొక్కదాది నియమింపఁబడియెను. ఈసమస్తపుత్రులను గాంచినసగరుని యానందమున కవధి లేకుండెను. అలాబూగర్భమునుండి యీవిధముగా సగరునకువదివేలమంది తనయులు గలిగిరి.

కపిలరూపధరుండగు నారాయణునితేజమునందు మహాత్ముండగు సగరునిసంతానం బంతయు విలీనంబగుటయుఁ గేశినితనయుండగు పంచజనుండు రాజయ్యెను. ఆతనికి వీర్యవంతుం డగునంశుమంతుండును ఆతనికి దిలీపుండును బుట్టిరి. ఆదిలీపునకు ఖట్వాంగనామము గలిగెను. ఆతఁడు స్వర్గమునుండి మరల భూతలంబునకు వచ్చి ముహూర్తమాత్రము జీవితముం గాంచి బుద్ధిబలంబుచేతను, సత్యబలంబుచేతను మూఁడులోకంబుల నభిసంధితంబులం గావించెను.ఆదిలీపునకు మహారాజగు భగీరథుండుదయించెను. అమ్మహాత్ముండు స్వర్గమునుండి గంగను భూమికిం దెచ్చి సముద్రునితోఁ గలిపి యాగంగాదేవిని దనతనయుగాఁ జేసికొనియెను. ఆకారణంబుచేతనే గంగకు భాగీరథీనామంబు గలిగెను.

ఆభగీరథునకు శ్రుతుండును, అమ్మహారాజునకు నాభాగుండును, ఆతని కంబరీషుండును, ఆతనికి సింధుద్వీపుండును, ఆతనికి వీర్యవంతుం డగునయుతాజితుండును, ఆతనికి ఋతుపర్ణుండును బుట్టిరి. ఆతఁడు దివ్యం బగునక్షహృదయంబు నెఱింగి నలసార్వభౌమునకు సఖుం డయ్యెను. ఆఋతుపర్ణునకు యశస్వి యగు, ఆర్తపర్ణుండును, ఆతనికి సుదాసుండును జనించిరి. ఆసుదాసుం డింద్రసఖుం డయ్యెను. ఆతనిపుత్త్రుం డగుసౌదాసుండు కల్మాషపాదనామంబున విఖ్యాతుం డయ్యెను. ఆకల్మాషపాదునకు సర్వకర్మ్మండును, ఆతని కనరణ్యుండును, ఆతనికి నిఘ్నుండును, ఆతని కనమిత్రుండును, రఘుండు ననునిరువురుపుత్త్రులును గలిగిరి. ఆయిరువురును మహీపతులయం దగ్రగణ్యులైరి.

అనమిత్రునకు విధ్వంసుం డగుదులిదుహుండు పుట్టెను. ఆతని సుతుండు దిలీపుండు. ఆదిలీపుండే శ్రీరామచంద్రునిపితామహుండు. ఆతనికి మహాబాహుం డగురఘుండుపుట్టి యయోధ్యాధిపతియయ్యెను. ఆతని కజుండును, ఆతనికి దశరథుండును, ఆతనికి ధర్మాత్ముండును, గర్వి మంత్రుండు నగుశ్రీరామచంద్రుండును బుట్టిరి. శ్రీరామునకు విఖ్యాతుం డగుకుశుండును, ఆతనికతిథియు, ఆతనికి నిషధుండును, ఆతనికి నలుండును, ఆతనికి నభుండును, ఆతనికిఁ బుండరీకుండును, ఆతనికి క్షేమధన్వుండును, ఆతనికి దేవానీకుండును, ఆతని కహీనగుండును, ఆతనికి సుధన్వుండును, ఆతనికి శలుండును, ఆతనికి ఉక్కుండును, ఆతనికి వజ్రనాభుండును, ఆతనికి నలుండును గలిగిరి.

పురాణప్రస్తావమునందు నలనామంబున నిరువురురాజులువిఖ్యాతులై యుండిరి. అందొకఁడప్పుడు పేరొక్కనఁబడిన యిక్ష్వాకువంశధరుం డగు నలుండును, రెండవవాఁడు వీరసేనతనయుం డగునలుండునై యుండిరి. నేనిప్పుడు ముఖ్యముగా నిక్ష్వాకువంశీయులను సవిస్తరంబుగా వర్ణించి చెప్పితిని. భూరితేజులగుసీసకలభూపాలురును సూర్యవంశోత్పన్నులై యుండిరి. మునీంద్రులారా! వివస్వంతుఁడు, ఆదిత్యుఁడు, ప్రజాపతి, శాస్త్రిదేవుఁడు మొదలగువారి సృష్టిచరిత్రమును బఠించువాడు ప్రజాపతులై యంతంబున సూర్యలోకవాసు లగుదురు.

—♦ సోమోత్పత్తికథనము. ♦—

లోమహర్షణుం డిట్లనియెను. ద్విజవరులారా! భగవానుం డగువత్రిమహాముని సోమునకు జనకుఁడు. పూర్వము బ్రహ్మదేవుఁడు సృష్టిగావింప నుత్సుకుండైనప్పు డాతనిమానసమునుండి యత్రిమునీం ద్రుం డుదయించెను. ఆతఁడు మహాతపంబు గావించెను. తపఃప్రభా

వసంపన్నుం డగునాతనితేత మూర్ధ్వగతంబయ్యెను. అదియే సోమత్వ
ముం గాంచెను. అమ్మునీందుర్నినయనయుగళమునుండి దశదిశలను
వెలింగించుచుఁ దేజము వినిర్గతం బగుటయు విధినిభానంబుచే దశది
క్కాంతలు నాతేజమును గర్భమునందు ధరించిరి. ఆదిగ్దేవత లంద
ఱును గలసియే యాగర్భమును ధరించిరి, గాని చాలకాలమాతేజమును
దాల్పఁజాలకపోయిరి. ఇఁక భరింపఁజాలమని తోఁచినప్పుడు వారాగ
ర్భమును బరిత్యజించుటయు నది భూపతితంబై దానినుండి సోముం
డావిర్భూతుం డయ్యెను.

అది యంతయుం గాంచి లోకపితామహుం డగుబ్రహ్మదేవుం
డు జగద్ధితంబునకై యాసోముని దనరథంబు నధిరోహింపఁజేసికొనియె
ను. అత్రినందనుం డగుసోమదేవుండు భూపతితుం డైనంతనే దేవగ
ణంబులును, బ్రహ్మపుత్త్రిగణంబులును, మునిగణంబులును నాతని
స్తుతింపం దొడంగిరి. అట్లు సంస్తూయమానుం డగు నాసోమునితేజము
లోకాహ్లాదకరంబుగా సర్వత్ర వ్యాపింపఁదొడంగెను. యశస్వి యగు
నాసోమదేవుండు బ్రహ్మరథారోహణంబు గావించి యిరువదియొక్క-
పర్యాయము సాగరవలయితం బగువసుంధరామండలము నంతను బ్ర
దక్షిణంబు గావించెను. తురితం బగునాతనితేజము భూపతితం బగుట
వలన భూమియందు సకలౌషధులును జనించెను. ఆయౌషధులే యీ
జగంబునకంతకు నాధారంబు లయ్యెను.

భగవాను్ం డగుసోముండు మహాస్తోత్రంబులవలనను, లోక
హితకరకర్మంబులవలనను దేజోలాభంబు గాంచి శతపద్మవత్సరంబులు
మహాతపంబు గావించెను. అనంతరము బ్రహ్మర్షిం డగుపితామహుం
డాతనికి రాజ్యదానంబు గావించెను. అప్పటినుండియు నాతఁడు సకల
బీజంబులకును, ఓషధులకును, సముద్రంబులకు నధీశుం డయ్యెను.

అతిలోకసుందరుండగుసోముం డట్లు మహారాజ్యప్రాప్తుండై శతసహస్ర దక్షిణాన్వితం బగురాజసూయయజ్ఞముం గావించెను. ఆయజ్ఞంబునం దనేకబ్రహ్మర్షులు సదస్యులై యుండిరి. సోమదేవుండు వారికిఁ బ్రభవ నంబులను దక్షిణగా సమర్పించెను.

స్వయముగా హిరణ్యగర్భుండగుబ్రహ్మయు, నత్రిమునీందుర్గిం డును, భృగుండును మొదలగువా రయ్యజ్ఞమునందు ఋత్విక్కులై యుండిరి. మునిగణపరివృతుం డగుసాక్షాద్విష్ణుదేవుం డందు సదస్యుఁ డై యుండెను. సోమదేవుండు బహుమునిగణపరివృతుండై విరాజిల్లు చుండెను. సిని, కుహ్యుతి, పుష్టి, ప్రభ, వసు, కీర్తి, ధృతి, లక్ష్మి యను నీతోమ్మండ్రిదేవీమూర్తులును నాతని సేవించుచుండిరి. ఇట్లు యజ్ఞంబు సర్వసంపన్నం బగుటయు నాతఁడు నిఖిలదేవర్షిగణసన్నుతుండై తనప్రభావమును దశదిశల వ్యాపింపఁ జేయుచు మహారాజా ధిరాజుం బోలి విరాజిల్లుచుండెను.

క్రమముగా సోమదేవుం డసాధారణం బగునైశ్వర్యమున కధి నాథుం డయ్యెను. మహర్షు లందఱు నాతని నాదరించుచుండిరి. ఐశ్వ ర్యాధిక్యముచే నాతనిమనంబు భ్రమించుటయు నాతఁడు విసయవిచ్య తుం డయ్యెను. సోముం డిట్లైశ్వర్యమందు విమోహితుండై బృహ స్పతిదార యగుతార నపహరించెను. సోమునిచే బృహస్పతి యవమా నితుం డగుటం గాంచి సకలదేవతలును, ఋషులును గూడి యెట్లయి నఁ దారాదేవిని మరల బృహస్పతికి సమర్పింపవలయు నని యనేకవి ధంబుల సోమదేవునకు బోధించిరి. కాని యాతఁ డెంతమాత్రము నంగీకరింపలేదు.

ఆసందర్భమునందు శుక్రుఁడు చంద్రనిపక్షంబును, అజగవధ నుర్ధారియైరుద్రుండు బృహస్పతిపక్షంబు వహించి యుండిరి. అప్పు

ము యుద్ధారంభమగుటయు మహాత్ముం డగుశుక్రుండు దేవగణంబుల పై బ్రహ్మశిరోనామకాస్త్రమును బ్రయోగించెను. అమ్మహాస్త్ర పరితాపముచే దేవగణంబులు విలుప్తయశులై పోయిరి. లోకక్షయకరం బగునాదేవదానవభీషణసంగ్రామ మప్పుడు తారకామయనామంబున విఖ్యాతం బయ్యెను. అంత వసిష్ఠుండును, సకలదేవతలును బ్రాహ్మణులును బ్రహ్మపాలికిం బోయి శరణార్థులగుటయు వనజాసనుండు వ యాళుండై రణరంగంబున కేతెంచి శుక్రశంకరులమహాటోపంబును వారించి చంద్రునికడనున్న తారను మరల బృహస్పతి కర్పించునట్లు గావించెను.

బృహస్పతియు నప్పటికిఁ దార యంతస్సత్వయై యుండుటం గాంచి క్రోధావిష్టుండై యాగర్భంబు పరిత్యాజ్యంబని యుగ్గడించుట యుఁ దారాదేవి యప్పు డొకయసీకస్తంబంబుచాటునకుంబోయి గర్భ మోచనంబుగావించుకొనియెను. ఆగర్భమునుండి మహాప్రభాసంపన్నుం డగునొకకుమారుండుదయించెను. పుట్టినప్పుడే యాతనిరూపము దేవ తాసౌందర్యమును దిరస్కరించుచుండెను.

అప్పుడు సకలదేవతలును సంశయాపన్నులై యీపుత్రుఁడు సోమునివలనఁ గలిగెనో, బృహస్పతివలనఁగలిగెనో సత్యము చెప్పవల యునని తారంగూర్చి పలుమాఱు ప్రశ్నించిరి. తారయు సిగ్గుచే నట్టి ప్రత్యుత్తరము నీయకుండుటంగాంచి జనించినయక్కుమారుండును ద ల్లినేకవిధంబులఁ దిట్టుచు సత్యము చెప్పవలయునని పీడింప నారంభిం చెను. బ్రహ్మదేవుం డప్పు డక్కుమారుని వారించి స్వయముగాఁ దా రచెంతకుం బోయి సత్యము చెప్పవలయునని యడిగెను. బ్రహ్మదేవు నకుఁ గృతాంజలియై తారయు యస్పష్టస్వరంబున వ్రీడాగద్గదకంఠము తో నీతఁడు సోమపుత్రుఁడే యని సత్యముం జెప్పియై చెను.

ఆమాట విన్నంతనే ప్రజాపతి యగుసోముం డాబాలకునిమూ ర్ధాఘ్రాణంబు గావించి యాతనికి బుధుండనునామకరణముం గావించె ను. ఆబుధుండు ప్రతికూలభావముతో గగనము నధిష్ఠించి యుండె ను. ఆతనిపిలన రాజపుత్రియగునిలాదేవి మహాతేజుం డగుపురూరవుం డనుతనయుం గాంచెను. ఆపురూరవున కూర్వశీగర్భంబున నేడ్గురుపు త్రులు గలిగిరి. వారందఱును మహాత్ములై యుండిరి. ఇది సోమోత్ప త్తి చరిత్రము. ఇంక సోమవంశముం గూర్చి సవిస్తరంబుగఁ జెప్పెద ను. ఈసోమోత్పత్తింగూర్చి వినువారు సకలసంకల్పసంసిద్ధులై యా యురారోగ్యైశ్వర్యసంపన్నులగుదురు. మఱియు నట్టిపుణ్యాత్ములు సకలపాపవిముక్తు లగుదురు.

—♦ చంద్రవంశవర్ణనము. ♦—

మునివరేణ్యులారా! ఆబుధునకుఁ జేజనిస్వీయు, దానశీలుండు ను, బ్రహ్మవాదియు, యజ్వయు, బహుదక్షిణాప్రదాతయు నగుపు రూరవుండు పుట్టెను. పరాక్రమవంతుం డగునాతఁడు శతుర్విద్యము ఖును, అగ్నిహోత్రియు, సత్యవాదియు, పుణ్యమతియు నై యుండెను. ఆతనికి సమాను లగుయశస్వులు త్రిభువనములయందు నెవ్వరును లే కుండిరి. కీర్తిమతి యగునూర్వశి తననాకలోకగౌరవమును విడిచి ధర్మ జ్ఞుం డగునాపురూరవుని వరించెను. మహారాజగు పురూరవుండును గ్నిమముగాఁ బది, ఐదు, ఆఱు, ఐదు, ఏడు, ఎనిమిది, పది, ఆఱుసం వత్సరము లయూర్వశితోఁ గలసి చైత్రరథవనంబునను, మందాకినీ తటంబునను, అలకాపురంబునను, విశాలానగరంబునను, నందనకాన నంబునను, మనోహరఫలద్రిమకోభితంబులగు నుత్తరకురుదేశంబుల ను, గంధమాదనశైలంబునను, ఉత్తరమేరుపృష్ఠంబునను మహానంద

మునితో యథేచ్ఛావిహారమును గావించెను. మహాద్భులచే బ్రశంసితం బును, బుణ్యతమంబు నగుపర్యాగభూమి యీతనిరాజధానియై యుం డెను. చక్రవర్తి యగుపురూరవుండు పర్యాగయందుండి రాజ్యపా లనమును గావించుచుండెను. ఇలానందనుం డగుపురూరవుం డిట్లుప్రభా వము గలవాడు.

ఆయూర్వశీయందుఁ బురూరవునకు దేవకుమారులుల్యా లగు ఆయువు, అమావసువు, విశ్వాయువు, శ్రుతాయువు, దృఢాయువు, వనాయువు, బహ్వాయువు ననువేమ్వీయపుత్త్రులు గలిగిరి. అం దమా వసువునకు రాజాధిరాజగు భీముండును, ఆతనికి శ్రీమంతుం డగుకాం చనప్రభుండును, ఆతనికి మహాబలశాతియు, విద్వాంసుండు నగు సుహోత్రుండును, ఆతనికిఁ గౌశిని యనుపత్నియందు జహ్నుండును బుట్టిరి. ఆజహ్నుండు సర్వమేధం బనుయాక మహోయజ్ఞము గావిం చుటకుఁ బ్రారంభించెను. గంగాదేవి యాతని భర్తగా వరించుటకై వచ్చుటయు నాతఁ డందుల కంగీకరింపఁడయ్యెను.

అప్పు డాగంగాదేవి యాతనియజ్ఞభూమినంతను జలప్లావితంబు గావించెను. అంత జహ్నుండు కోపించిదోదిక్కుంజే యోగంగా! నేని ప్పుడు నీసమస్తజలంబును బానముచేసిపై చెదను. అందుచే నీసకలప్ర యత్నములును విఫలములపై బోవును. నీయుద్ధతస్వభావమునకుఁ దగిన ఫలంబు ననుభవింపఁగలవు. అని గద్దించి పలుకుచు నమ్మహారాజు గంగాజలము నంతను బానము చేయఁదొడంగెను. అది యంతయుం గాంచి మహాద్భు లందటును గంగాదేవిని జహ్నునకు దుహితృరూపం బున నుపనీతం గావించిరి. అప్పటినుండియు గంగకు జాహ్నవీనామం బు గలిగెను.

జహ్నుండు యువనాశ్వసుందస యాగుకావేరిని పెండ్లియాడెను.

ఆకావేరి యువనాశ్వశాపముచే గంగాగర్భాగమునుండి వినిర్గతం బయ్యెను. అనిందితయు, జహ్నుపత్నియు నగుకావేరి సరిద్వర యని విఖ్యాతిం గాంచెను. జహ్నుండు గావేరియందు సునహ్యుండను పుత్త్రుం గనియెను. ధార్మిం డగు నాతనికి అజకుశుమును, ఆతనికి మృగయాసక్తం డగుబలాకాశ్వుండును, ఆతనికిఁ గుశుండును జనించిరి. కుశునకుఁ గుశికుండును, కుశనాభుండును, కుశాశ్వుండును, మూర్తిమంతుండును నను నలువురుతనయులు పుట్టిరి.

—♦ గాధిరాజచరిత్రము. ♦—

అందు కుశికుండు రాజయ్యును నిరంతరమును వల్లపగణసహితంబుగ వనచరుండై యింద్రితుల్యం డగుతనయుం బడయవలయు ననితపంబు గావింపఁదొడంగెను. ఆతనితపంబువలన మహేంద్రునకు మహాభయంబు గలిగెను. అట్లాతఁ డతితీవ్రంబుగ మహాతపంబు గావించుచుండుటయు నెట్లయిన నాతనికోరిక సిద్ధింపకమాన దని తలంచి సహస్రాక్షుం డగుపురందరుఁడే స్వయముగ నకుశికునకుఁ బుత్త్రుండై యావిర్భవించి గాధిరాజనామంబున విఖ్యాతుం డయ్యెను. కుశికునిభార్య కుత్స- ఆమెయే గాధిరాజుజనని.

గాధిరాజునకు మహాభాగ్యవతి యగుసత్యవతి యనునొకతనయ జనించెను. ఆమె నాతఁడు కావ్యనందనుఁ డగుబుచీకున కిచ్చి పెండ్లి చేసెను. భృగునందనుఁ డగుబుచీకుం డాసత్యవతియెడల నతిప్రీతిమంతుండై యుండెను. ఆతఁడు తనకును, దనమామయగు గాధిరాజునకును బుత్త్రసంతానము లభించుటకై యొకచరుపును సిద్ధముచేసి రెండుభాగములుగఁ జేసి తనభార్య యగుసత్యవతిం బిలిచి "దీనిని నీవును, నీజననియు భుజింపుఁడు. ఈభాగము భుజించుటవలన నీజననికి

క్షత్రియశ్రేష్ఠుండును, దీప్తిమంతుండు నగునుతుం డుదయించును. మఱియు నీరెండవభాగమును భుజించుటచే నీకు ధృతిమంతుండును, తపోధనుండును, శాంతుండు నగునందనుండు జనించును. అప్పుత్రుఁడు ద్విజగణంబులలోఁ బ్రధానుం డగును." అని చెప్పి యాతఁడు తపశ్చరణంబునకై యరణ్యమునకుం బోయెను.

కొంతకాలమునకు గాధిరాజు పత్నీసహితుఁడై తీర్థయాత్ర గావించుచుఁ బుత్రికాసందర్శనార్థమై ఋచీకాశ్రమంబునకు వచ్చెను. అప్పుడు సత్యవతి పతియొసగినచరువును దెచ్చి తనతల్లికి సమర్పించెను. విధివశంబున నామె యాచరుభాగద్వయమును దుల్యంబనియే తలంచి పుత్రికాభాగమును దాను గ్రహించి తనభాగమును బుత్రికకిచ్చెను. కాలక్రమంబున సత్యవతీదేవి క్షత్రియాంతకం బగుగర్భముం దాల్చెను. క్రమముగా నామెదేహకాంతి ప్రదీప్తం బగుచు నాకార మతి భీషణం బగుచుండెను. ఋచీకుం డదియంతయును దివ్యదృష్టివలన గ్రహించి వరవర్ణిని యగుభార్యం గాంచి యోభద్రా! నీవు నీజననిచే వంచింపఁబడితివి. చరుభాగములు వ్యత్యస్తము లైపోయినవి. అందుచే నీకుఁ గ్రూరకర్ముండును, భయంకరుండు నగుపుత్రుండు పుట్టఁగలఁడు. నీజననికిఁ దపోధనుం డగునొకతనయుం డుదయించి యాతఁడు బ్రాహ్మణుం డగును.

అని చెప్పుటయు మహాభాగ్యవతి యగుసత్యవతి తనపతిని బ్రసన్నుం జేసికొని "స్వామీ! మీరు బ్రాహ్మణులు. ఇట్టిమీవలన బ్రాహ్మణాధముండును, దారుణచరిత్రుండు నగుతనయుండు నాగర్భంబున జనించుట యుచితము గాదు" అని ప్రార్థించుటయు ఋచీకుండు ప్రియా! నేనట్లు సంకల్పించి యాచరుభాగములను సమకూర్చితిని. ఇప్పుడు నేనింకొకవిధముగాఁ జేయఁజాలను. ఇది యిట్లుజరుగవలసినదే.

జననీజనకులయపచారఫలములే సంతానమునకు సంభవించునుగదా!

అనుటయు సత్యవతీదేవి మునికులతిలకా! మీరు తలంచిన-చో నీవిశ్వామంతను సృజింపఁగలరు. ఇట్టిమీ కొక్క-పుత్త్రిసంతానమును సృష్టించుట యసాధ్య మగునా? కావున మీరు నాయంచనగ్రహించి సరళస్వభావుఁడును, శాంతగుణప్రధానుఁడు నగునొకపుత్త్రిని నాకుఁ బ్రసాదింపవలయును. కేవలదారుణస్వభావుఁడే నాతనయుఁడై జనించుట తప్పదంటికేని స్వామీ! నాప్రార్థనమును మన్నించి నాపుత్త్రిఁడు గాక, పౌత్త్రిండట్టివాఁ డగునట్లయిన ననుగ్రహించుఁడని ప్రార్థించెను. అంతఁబుచీకుఁడు ప్రసన్నుఁడై తనతపోబలంబుచే భార్యకోరిక సిద్ధించునట్లు వరంబిచ్చి "ప్రేయసీ! పుత్త్రిపౌత్త్రిల కైక్యభావంబును లేదుగావున నీవు కోరినరీతిని నీపౌత్త్రిఁడే యట్టిహాఁడు గాఁగలఁడు" అనియెను.

అనంతరము సత్యవతీదేవి శోమదమాదిసద్గుణసంపన్నుండును, మహాతపస్వియు నగు నొకపుత్త్రిని గాంచెను. ఆతనిపేరు భార్గవజమదగ్ని. పుణ్యవతియు, నిత్యభర్మనిరతయు నగుసత్యవతీదేవి కౌశికియను మహానదియై పరిఖ్యాతిం గాంచెను. అది యిప్పటికిని ప్రవహించుచున్నది.

ఇక్ష్వాకువంశజుం డగురేణుండనునొకరాజు గలఁడు. ఆతనికి రేణుక యనుభాగ్యవతి యగునొకతనయ యుండెను. తపోవిద్యాసంపన్నుండును, బుచీకనందనుండు నగుజమదగ్ని యారేణుకను బెండ్లియాడెను. ఆమెయందు జమదగ్నికి దారుణాచరిత్రుండగునొకతనయుం డుదయించెను. ఆతఁడు సకలవిద్యాప్రపూర్ణుండును, ధనుర్వేదపారంగతుఁడు, నిఖిలక్షత్త్రియకులసంహారకుండు నయ్యెను. ఆతఁడే ప్రదీప్తపావకపరశురాముఁడు. సత్యవతికి కౌశికియు శునశ్శేపుండు, శునఃపుచ్ఛుండు ననుతనయులు గల్గిరి. కౌశికినదినం డగుగాధి

విశ్వామిత్రుండు పుట్టెను. ఆతఁడు జ్ఞానతపోనిధానుండై బ్రహ్మర్షితుల్యుండై తుదకు బ్రహ్మర్షియయ్యెను. ధర్మాత్ముండగువిశ్వామిత్రునకు విశ్వరథుం డనునింకొకనామము గలదు. భృగుప్రసాదంబున నాతఁడు గాధినంశధరుండై యుదయించెను.

విశ్వామిత్రునకు దేవరాతుఁడు మొదలగుకొంతమందిపుత్త్రులు జనించిరి. వారందఱును దిగ్విభువసవిఖ్యాతచరిత్రులే. అందు దేవరాతుఁడు, కతి యనువారు ప్రముఖులు. కతివలననే కౌత్స్యాయనగణంబు పుట్టెను. ఇంతియకాక విశ్వామిత్రునకు శాలవతి యనుభార్య యందు హిరణ్యాక్షుఁడు, రేణుఁడు, రేణుకుఁడు, సంస్కృతి, గాలవుఁడు, ముద్గలుఁడు, మధుచ్ఛందుఁడు, జయుఁడు, అష్టకుఁడు, కచ్ఛపుఁడు, దేవలుఁడు, హారీతుఁడు మొదలగువారు జనించిరి. కౌశికులగు నమ్మహాత్ములగోత్రములయందు పాణినులు, బభ్రవులు, ధాన్యనబభ్యులు, పాస్థవులు, దేవరాతులు, సాలంకాయనులు, వాస్కలులు, లోహితులు, యమదూతలు, కాసారశకులు ననువంశములవారు జన్మించిరి. పౌరపుంసను, బ్రహ్మర్షియు నగునకౌశికునిసంబంధమువలన నీవంశము బ్రహ్మత్రైనామంబున విఖ్యాతం బయ్యెను.

విశ్వామిత్రునిసంతానమునందు తునశ్శేపుండు జ్యేష్ఠుండు. అతనికి భృగుధర్మంబును, కౌశికధర్మంబునుగలుఁడఁ బాల్చించెను. అతఁడు శ్శేపుండు హరిదశ్వనియజ్ఞంబునఁ బశుప్రాయఁ జేయఁబడి విష్ణుభక్తి దేవతలయనుగ్రహంబుచే మరల విశ్వామిత్రునొద్దకుఁ బంపఁబడియెను. దేవతలచే నిట్లు ప్రసాదింపఁబడినవాఁడు గావున తునశ్శేపున కప్పుడు దేవరాతనామంబు గలిగెను. విశ్వామిత్రునకు దేవరాతుఁడు లేమ్మీరు పుత్త్రులుండిరి. మఱియు నాతనికి దృషద్వతి యనుభార్యయుండు, అష్టకుం డనుతనయుఁడు జనియించెను. అతనికి లోహి యనువాఁడు

జనించెను. ఇది జహ్ను వంశప్రకారంబు. ఇఁక మహాత్మ్యం డగునా యువువంశముంగూర్చి చెప్పెదను.

—♦ రజిచరిత్రము. ♦—

మునివరేణ్యులారా! ఆయువునకు స్వర్భానుతనయ యగుప్రభా దేవిగర్భమునుండి మహారథులును, మహావీరులును, మహారాజులునగు నహుషుఁడు, వృద్ధశర్మ, రంభుఁడు, రజి, అనేనుఁడు ననునై దుగురుపు త్త్రులు జనించిరి. వీరందఱును త్రిలోకవిఖ్యాతులై యుండిరి. రజిమ హారాజునకుఁ బంచశతపుత్త్రులుదయించిరి. విశాలం బగువీరివంశము నకు రాజేయం బగునామము గలిగెను. వీరింగూర్చి మహేంద్రుఁడు గూడ భయపడుచుండెను.

పూర్వకాలంబున నతిదారుణం బగుదేవాసురసంగ్రామము తటస్థించినప్పుడు దేవాసురు లిరుతెగలవారునుగూడఁ బ్రత్యేకముగ బ్రహ్మపాలికిం బోయి మాలో నేపక్షమువారికి విజయముగలుగునో యానతీయవలయు ననిప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మదేవుఁ డిట్లనియెను. రణరంగమునందు రజిమహారాజు ధనుర్ధారియై యెవ్వరిపక్షమున నిలిచి యుద్ధము చేయునో యాపక్షమునకే త్రిలోకవిజయంబు నిశ్చయముగా నగును. రజియున్నచోటనే ధృతి యుండును. ధృతియున్నచోటనే లక్ష్మియుండును. ధృతియు, లక్ష్మియుఁ, గలచోట ధర్మంబును, ధర్మంబున్నచోట నిశ్చయముగా విజయంబును విరాజమానం బగుచుండును.

అని పితామహుండు చెప్పుటయు దేవదానవులు జయాభిలాషులై రజిమహారాజును దమకు సహాయునిగా, జేసికొనవలయు ననుతలంపులతో వెడలిపోయిరి. మహారాజగురజి స్వర్భానుదౌహిత్రుండును,

సుధాంశువంశవివర్ధనుండగు నగుటంజేసి యాతఁడు దేవాసుర లీయవుర్తోడను సంబంధము గలవాఁడై యుండెను. అందుచే దేవతలును, రాక్షసులునుగూడఁ బ్రీహ్లష్టహృదయులై రజిచెంతకుం బోయి ‘‘నీవు ధనుర్ధారివై మాపక్షముసందుండి యుద్ధము చేయవలయును’’ అని ప్రత్యేకముగఁ బ్రార్థించిరి.

అప్పుడు రజి యుభయపక్షంబుల వాక్యంబుల నాకర్ణించి స్వార్థసాధనోద్దేశముతోడను, నాత్మయశఃప్రతిష్ఠాపనాభిప్రాయముతోడను ముందుగా దేవతలంగూర్చి యో మహేంద్రా ! నేను బలపరాక్రమంబులచే రాక్షసులను బరాజితులం గావించినచో నాకప్పుడు ధర్మానుసారంబుగ నింద్రత్వము లభింపవలసియుండును. అట్లు మీరంగీకరింతురేని నేను మీపక్షమున నిలిచి యుద్ధము చేయుదునని చెప్పెను.

రజి యిట్లు కోరినంతనే దేవతలందఱును బ్రీహ్లష్టహృదయులై సమ్మతించి ‘‘నరనాథా ! నీవెట్లుకోరిన నట్లే యగుఁగాత. ఆవిషయంబున మాకెట్టికష్టంబును లేదు.’’ అని చెప్పిరి. దేవతలయుత్తరంబును విని రజిమహారాజు రాక్షసులంగూర్చికూడ నట్లే ప్రశ్నించెను. కాని దర్పితులగుదానవు లాతఁడు స్వార్థపరుండై యున్నాఁడని తలంచి సాభిమానంబులగునచనంబులతో ‘‘రాజా ! నీయుద్దేశము మాకు సమ్మతంబు గానేరదు. మాకుఁ బ్రీహ్లాదుఁడే మహేంద్రుఁడు గావలయును. మేమట్టికోరికతోడనే విజయంబునకుఁ బ్రయత్నించుచున్నారము. ఓభూపాలా ! ఇష్టమున్నచో నీవు మాప్రతికూలపక్షమునసే నిలిచి యుద్ధము చేయవచ్చును.’’ అని ప్రత్యుత్తరమిచ్చిరి.

రజిమహారాజట్లే యగుఁగాక యని దానవులను వీడ్కొలిపి సమరవిజయానంతరమునఁ దన్ను స్వర్గనాయకుం గావించునట్లు దేవతలంబఱిచే నంగీకరింపఁజేసి దేవతాపక్షమునవహించిరణరంగమున నిందుర్

నకజేయు లగుదానవులనందఱను నిహతులం గావించి వినష్టం బగు దేవతలవిజయలక్ష్మిని బునరుద్ధారణంబు గావించెను.

అప్పుడు శతక్రతుండు దేవతాసహితుండై నేను రజిపుత్రుండ నని చెప్పుచు రజియుద్ధకుం బోయి తండ్రీ! నీవిప్పుడు నిశ్చయముగా దేవేందుర్రండ నైతివి. ఇంద్రుండ నగునేను నీతనయుండనైతిని. నేను నీకర్మంబులచే విఖ్యాతుండ నయ్యెదను." అని చెప్పుటయు దేవమాయామోహితుం డగురజి యందులకు సమ్మతించెను. అనంతరము కొంతకాలమునకు రాజర్షి యగురజి కాలగతుం డయ్యెను. అప్పుడు రజిపుత్రులేనూర్గుర్ను మహేంద్రపదము నధ్యాసించుటకంటె యందఱు నొక్కటిగా జేరి స్వర్గరాజ్యము నాక్రమించుకొనిరి. అంతియకాక వారు మర్త్యలోకంబులను వశపఱచుకొని యధికారముం గావించుచుండిరి.

క్రమముగా వారి ఐశ్వర్యమదముచే మోహోచ్ఛన్నులై నిషయలంపటులై, యున్మత్తులై, ధర్మజ్ఞానశూన్యులై పోయిరి. దేవబ్రాహ్మణద్వేషంబువలనను, దుర్వృత్తంబువలనను వారిబలపరాక్రమంబులు సర్వంబును నశించిపోయెను. అందుచే వారిఐశ్వర్యమునుగూడ దొలగిపోయెను. మఱల నింద్రుండు తనస్వర్గరాజ్యమును, సురగణాధిపత్యమును సంపాదించుకొనియెను. కామక్రోధపరాయణు లగురజినందను లందఱు నింద్రునిచేనిహతులై పోయిరి. ఈవిధముగా శతక్రతునిరాజ్యము విచ్ఛిన్నం బగుటయు, మరల బ్రతిష్ఠితం బగుటయు గలయీచరిత్రమును సవిస్తరముగ నాకర్ణించువారికిని ధరించువారికిని దుర్గతులు గలుగవు.

——♦ దివోదాసచరిత్రము. ♦——

లోమహర్షణుం డిట్లనియెను. మునులారా! రంభుం డనపత్యుడై పోయెను. ఇఁక అనేనునివంశమునుగూర్చి వర్ణించెదను. అనేనసుతు

మహాయశస్వియు, మహారాజును, మహాపురుషుండు నగుపరీక్షత్తుం డు పుట్టెను. ఆతనికి విఖ్యాతుం డగుసంజయుండును, ఆతనికి జయుం డును, ఆతనికి విజయుండును, ఆతనికిఁ గృతియు, ఆతనికి హార్యత్వ తుండును, ఆతనికిఁ బ్రతాపవంతుఁడగుసహాదేవుండును, ఆతనికిఁ బర మధార్మికుండగు నదీనుండును, ఆతనికి జయత్సేనుండును, ఆతనికి సం స్కృతియు, ఆతనికి ధర్మాత్ముం డగుకృతీవృద్ధుండును జనియించిరి.ఆ క్షత్రవృద్ధుండు తనమూలపురుషుం డగుననేనునింబోలి లోకవిఖ్యాతుం డయ్యెను. కృతీవృద్ధునకు మహాయశుం డగుసునహోత్రుండును, ఆతనికిఁ బరమధర్మపరాయణులగు కాశుఁడు, శలుఁడు, గృత్నమదుఁ డు ననుముగ్గురుతనయు లుదయించిరి.

అందు గృత్నమమునకు శునకుండును, ఆతనికి శౌనకుండును గ లిగిరి. శునకునివలననే బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులుత్పన్నులైరి. శ లునకు ఆర్ష్టిషేణుండును, ఆతనికిఁ గాశ్యపుండును బుట్టిరి.కాశునకుకా శిపుండును, ఆతనికి దీర్ఘతపుండును బుట్టిరి. ఆతఁడు వృద్ధవయస్కుండై సంతానములేక మహాతపంబు గావించుటయు ధన్వంతరి యాతనికిఁ బు త్రుండై జన్మించెను. సర్వరోగవినాశకుం డగునాధన్వంతరిమహారాజు కాశరాజనామంబున విఖ్యాతుం డయ్యెను. ఆతఁడు భరద్వాజునొద్ద నాయుర్వేదమును జికిత్సాపద్ధతులను నభ్యసించి యావేదము నెనిమిది భాగములుగా విభజించి తనశిష్యపరంపరచేఁ బ్రచారము సేయించెను.

ఆధన్వంతరికి విఖ్యాతుం డగుకేతుమంతుండును, ఆతనికి వీర్య శాలి యగుభీమరథుండును, ఆతనికి దివోదాసుండును జన్మించిరి. దివో దాసుఁడు పరిఖ్యాతపరిజాపరిపాలకుఁ డయ్యెను. ఆతనికిఁ బరమపవిత్రం బగువారణాసీనగరము రాజధాని యయ్యెను. మహాత్ముండును మతి మంతుండు నగునికుంభుం డొకప్పుడు కాశీనగరము సహస్రవర్షపర్యంత

మును జనశూన్యంబై పోవుఁగాక యనిశపించి యుండెను. అది కారణంబుగా శ్రీమకుం డనురాక్షసుఁడు వచ్చి కాశీపురంబుసమస్తంబును నిర్జనంబుగాఁ జేసినై చెను.

ఆపురం బట్లు శాపగ్రస్తం బైనకొలఁదికాలమునకే పరిపాలకుండగు దివోదాసు తనరాజధానిని మార్చుకొని గోమతీనదీతీరంబున నూతనముగ నొకసుందరనగరమును నిర్మించుకొని యుండుండి రాజ్య పాలనము చేయుచుండెను. పూర్వ మీకాశీరాజ్యము భద్రశ్రేణ్యుని యధికారమునందుండెను. ఆతనికి ధనుష్క-ళావిశారదులగునూర్గురు తనయలుండిరి. దివోదాసు వారిసందటిను నిపాతులం గావించి యా రాజ్యమునాకర్మించుకొనియెను.

ఆభద్రశ్రేణ్యసకు సుపర్శిద్ధుఁ డగుపుత్రుఁడు డగుదుర్దముం డగుపుత్రుం డుండెను. అప్పటికి బాలకుండగుటచే నాతనిని దివోదాసుఁడు నిర్లక్ష్యముగ విడిచినై చెను. కాలక్రమంబున దుర్దముండు హైహాయ రాజ్యమును స్థాపించి ప్రభువై దివోదాసునితో రణంబు గావించి తన పైతృకరాజ్యమును మరల నుద్ధరించుకొనియెను. దుర్దముం డీతిగాఁ బాల్యసాధారణప్రభావముచే నైరనిర్యాతనంబు గావించెను.

ఆదివోదాసునకు ద్వృషద్వతీయనుభార్యయందు మహావీరుం డగుపరితర్దనుండు పుట్టెను. ఆతఁడు చిన్నతనమునుండే పైతృకం బగు వినష్టరాజ్యమును బునరుద్ధారణంబు గావించెను. పరితర్దనునకు వ త్సుండును, భర్గుండు ననునిరుప్రతితనయులు గలిగిరి. అందు వత్సున కలర్కుండును, ఆతనికి సన్నతియు, ఆతనికలర్కుండును జనించిరి. అ య్యలర్కుండు సత్యవాదియు, బ్రహ్మజ్ఞానసంపన్నుఁడు నయ్యెను. ఆ తఁ డడుగువదియాఱువేలవత్సరములసఁకు సంపూర్ణయౌవనముతోనుం డి యతివిశాలం బగురాజ్యపాలనంబు గావించె ననియు, నాతఁడు లో

పాముదాల్చినగ్రహంబున దీర్ఘాయుష్యముంగాంచె ననియుఁ బాఁచీన రాజన్నులు కీర్తించి యుండిరి. అలర్కుఁడతికోకరూపయౌవనశాలియై యుండెను. అతనిరాజ్యమపారమైనది. వారణాసీనగరమునకు శాపావ సానంబైనంతనే యాతఁడు త్రోమకాసురుని సంహరించి మరల నాపట్ట ణమును దనరాజధానిగాఁ జేసికొనియెను.

భూపాలుం డగుసన్నతికి సునీథుండను నింకొకకుమారుఁడు గలఁ డు. ఆతనికి క్షేముండును, ఆతనికిఁ గేతుమంతుఁడును, ఆతనికి ధర్మ్మకే తుండును, ఆతనికి ఘుహారథుం డగునత్యకేతుండును, ఆతనికి విభుండు ను, ఆతని కానర్తుండును, ఆతనికి సుకుమారుండును, ఆతనికి ధృష్టకే తుండును, ఆతనికి వేణుహోత్రుండును, ఆతనికి భార్గుండును గలిగిరి. వారందఱును ధర్మ్మనిష్ఠులగుపత్రిపాత్రకు లైరి. వత్సునివలన వత్సభూ మియు, భార్గవివలన భార్గభూమియుఁ గలిగెను. అంగిరులు, భార్గవు లు కాశ్యపులు నగుబ్రహ్మర్షిత్రియత్రైశ్యగణంబుల విస్తృతవంశంబు లంగూర్చి చెప్పితిని. ఇఁకసహుషవంశంబును గీర్తించెదను.

—♦ యయాతిచరిత్రము. ♦—

సహుషునకుఁ బిత్మకన్య యగు విరజయందు ఇందోర్వేందర్సి మాసతేజు లగు యతి, యయాతి, సంయాతి, ఆయాతి, యాతి, సు యాతి యను నార్గురుతనయులు గలిగిరి. అందు యయాతియే రాజ న్యెను. పరమధార్మ్మికుం డగునాతఁడు కకుత్స్థకన్యం బెండ్లియాడెను. యతి మోక్షధర్మ్మంబు ననలంబించి బ్రహ్మస్వరూపుం డయ్యెను. ఇత రు లగు నైదుగురుసోదరులలోను యయాతియే భూమండలమునంత ను జయించెను. అతఁడు శుక్రాచార్యతనయ యగు దేవయానిని వృ షపర్వసుందన యగు శర్మ్మిష్ఠను బెండ్లియాడెను. యయాతికి దేవయాని

యందు యదుఁడు, తుర్వసుఁడును, శర్మిష్ఠయందు ద్రుహ్యుఁడు, అనువు, పూరుఁడును జన్మించిరి. శుక్రాచార్యుండు ప్రీతుండై యయాతికిఁ బరమదీప్తిమంతంబును, కాంచనమయంబును, దివ్యంబును నగు నొక రథమును బ్రిసాదించెను. ఆరథంబు మనోవేగవంతంబు లగు నుత్తమాశ్వంబులచే సంయోజితమై సర్వకార్యజయప్రదమై యుండెను. యయాతి యాస్యందన మధిరోహించి యాఱురాత్రులలో మహీమండలం బంతయు జయించెను. అయ్యురదంబువలననే యయాతి దేవదానవుల కజయ్యుం డయ్యెను. క్రిమముగ నారథము కురువంశీయు లెల్లరచేతను నుపయోగింపఁబడుచు వచ్చెను. కొరవుండును, బరీక్షిన్నందనుండును నగుజనమేజయునియనంతర మీరథము భీమంతుండగు గర్గమహామునిశాపమువలన వినష్టంబై తరువాతిరాజుల కనుపయుక్తం బయ్యెను.

జనమేజయుం డొకప్పుడు గర్గమునీందుర్నితనయుండగు నొక బాలుని సంహరించి బ్రిహ్మహత్యాన్వితుం డయ్యెను. ఆరాజర్షి సకలాంగకములనుండియు లోహగంధము వినిర్గతం బగుచుండెను. ఆతని కెందును శాంతి లేకుండెను. పౌరులును జానపదులునుగూడ నాతనిఁ బరిత్యజించిరి. అప్పు డాతఁడు నిష్ప్రతీం గాసక దుఃఖసంతప్తుండై శౌనకమునీందుర్నిశరణంబు గోరుకొనియెను. జ్ఞాని యగు శౌనకుండు ఆతనిఁ బవిత్రునిఁ గావించుటకై యాతనిచే నశ్వమేధంబును జేయించెను. అయ్యశ్వగాంతంబున నమ్మహారాజు శరీరదుర్గంధం బపనీతం బయ్యెను. పూర్వోక్తం బగు నారథము చేదిరాజునకు వశమయ్యెను. ఇందుర్నిమ సంతుష్టుండై దాని నాబృహద్రథునకుఁ బ్రిసాదించెను. అనంతర మది బార్హద్రథం డగు జరాసంధునకు వశమయ్యెను. ఆజరాసంధుని వధించి యయ్యుత్తమరథంబును భీమసేనుండు వాసుదే

వునకుఁ బ్రీతిపూర్వకముగా పమర్పించెను.

యయాతిమహారాజు సాగరవలయితంబును, సప్తద్వీపవిలసితంబును నగుపృథ్వీమండలమును జయించి తనరాజ్య మంతయుఁ దనపుత్త్రులకు నైదుభాగములుగా విభజించి యిచ్చెను. అందు జ్యేష్ఠుఁడగు యదునకుఁ బూర్వభాగంబును, పూరునకు మధ్యభాగంబును తుర్వసునకు దక్షిణభాగంబును, ద్రుహ్యునకు నుత్తరభాగంబును, అనువునకుఁ బశ్చిమభాగంబును నిచ్చెను. వారు క్రమముగా నాభూఖండముల ధర్మానుసారముగాఁ బరిపాలించుచు వచ్చిరి. కాలక్రమంబున యయాతి జరాభరాక్రాంతుండై, ధనుర్బాణంబులఁ బరిత్యజించి రాజ్యభారమును బుత్త్రీయం దునిచి వీతుండై భూసంచారము సేయఁ దొడంగెను. అతఁడు శస్త్రంబులఁ బరిత్యజించినను నపరాజితుండై యుండెను. ఇట్లాతఁడు రాజ్యంబును బుత్త్రీలకుఁ బంచిపెట్టి యొకప్పుడు జ్యేష్ఠపుత్త్రీం డగు యదునిం గాంచి యిట్లనియెను. "కుమారా! నీవు నావృద్ధత్వముం గైకొని నీజవ్వనము నాకిమ్ము. అట్లుచేసినచో నేను యువకుఁడనై యొకకార్యముకొఱకీభూమండలమునఁ జరింతును." అని కోరుటయు యదుండు, "ఓమహారాజా! నే నొకబ్రాహ్మణునకు ననిర్దిష్టమైన భిక్ష నొసగుటకై యాచింపఁబడియుంటిని. యౌవనబలముచేతనే నే నాతనికార్యమును దీర్పవలసియున్నది. అకార్యమును నెఱవేర్చునటకును నే నీవృద్ధత్వమును దాల్పనోపను. వార్ధకము బహుదోషసంకలితమైనది. పానభోజనాదివ్యాపారములు ముసలితనమునందు పరితికూలములై యుండును. కావునఁనోమహారాజా! నీముసలితనమును గ్రహించుటకు నాకిష్టము గలుగుటలేదు. తండ్రి! నావంటిప్రియపుత్త్రీలు నీకింకను జాలమంది యున్నారు. ధర్మజ్ఞా! వారిలో నెవ్వరినైన నిక్కార్యంబునకు నియోగింపుము."

యదుం డిట్లు పలుకుటయు యయాతి కుద్ధతుండై తనయునిఁ దిరస్కరించుచు "ఓరీ! దుర్బుద్ధీ! నేను నీకు గురుండను. నాయెడల నీవజ్ఞుండ వైన, నీకు ధర్మ మన నేమి? మూఢా! నీవు నామాజ్ఞ నతి క్రమించితివి గావున నీసంతతి కెన్నఁటికిని రాజ్యలాభంబు లేకుండుఁ గాక!" అనిశపించెను. పిమ్మట యయాతి క్రమముగా పురిహ్యుని, తుర్వసుని, అనువును నిట్లే యర్థించెను గాని వారెవ్వరును నాతనియాజ్ఞను మన్నింపకైరి. క్రోధాన్వితుం డైన యయాతియు వారికి నట్లే శాపంబిచ్చి పురునిచెంతకుం బోయి కుమారా! నీవిచ్చగింతువేని నా వృద్ధత్వమును నీయందుంచి నీయౌవనముం గైకొని తరుణుండవై సమస్తభూసంచారంబును గావింపఁదలంచితిని." అని తండ్రి పల్కుటయు పరితాపవంతుం డగు పురుం డందుల కంగీరించెను. అప్పుడయ్యయాతి తనయునితారుణ్యంబుం గ్రహించి కామోపభోగంబుల పరావధిని బొందుటకై సమస్తపృథ్వీమండలంబును సంచరింప నారంభించెను. ఆతఁడు విశ్వాచీసహితుండై చిరకాలంబు చైత్రరథనసంబున విహరించి సమస్తభోగంబులు శేషంబులేకుండ నట్లనుభవించి క్రన్నన బూరునియొద్ద కరుదెంచి తనజరాభరము నెప్పటియట్లు పరిగ్రహించెను. కూర్మంబు తనసకలాంగకంబులంబోలె సకలకామభోగంబులను బ్రహ్మార్పితంబులుగాఁ జేసికొన్నయయాతిమహారాజుచే నీక్రింది యర్థము గలగీతము మనోహరంబుగ గానము సేయంబడియెను.

"కామములు భోగములనలన శమింపవు. హవిఃపోసినచో నగ్నిజ్వాలలుంబోలె ననుభూతిచే నది యుత్తరోత్తరాభివర్ధిం గాంచుచుండును. ఈపృథ్వియందున్న సమస్త వ్రీహి, యవ, హిరణ్యంబులును, సకలపశుస్త్రీజనంబులును గూడ నొక్కనికి లభించినను సంతతో సతనికి సంతృప్తి గలుగు ననుట యు సందేహమే. కర్మము చేఁతనె,

మనస్సునచేఁగాని, వాక్కుచేఁగాని యెట్టిజీవులయెడలను బాపభావంబు లేకుండువాఁడు బ్రహ్మస్వరూపపాత్రుం డగును. ఇతరుల కెంతమా త్రింబును భయంకరుండు గాక యితరులవలన నించుకంతయు భీతిల్లక యిచ్ఛాద్వేషవిరహితుం డగునాతండు బ్రహ్మపదపాత్రి కర్హుండగు ను. చుర్మతులు దేనిని బరిత్యజింపఁజాలరో యాహారము జీర్ణించినను నేది జీర్ణింపదో మానవుల కేది ప్రాణాంతికరోగస్వరూపమై యుండు నో యట్టి తృష్ణను ద్యజించువాఁడు నిత్యసుఖుం డగును. జరాభార గ్రస్తునకుఁ గేశములును దంతములును జీర్ణంబు లగును గాని ధనాశ యు, జీవితాశయు నెంతకును జీర్ణంబులు గానేరవు. ఈజగంబునందలి సమస్తకామసుఖంబులును, సకలస్వర్గసుఖంబులును గూడఁ దృష్ణాక్షయ సుఖంబున కోడగొంశమునై నను బోలఁజాలవు."

అని యిట్లు గానము చేయుచు రాజర్షి యగుయయాతి వత్నీ సహితుండై వసంబునకుం బోయి బహుకాలంబు దపంబు గావించెను. అనంతరమాతండు భృగుతుంగంబున మహాతపంబు చేసి క్రమంబుగ ననశనవ్రతుండై దేహత్యాగం బొనరించి సస్త్రీకుండై స్వర్గారోహణ ముం గావించెను. ఆతనివంశధరు లగునైదుగురురాజర్షులవలనను నా తనివంశము సూర్యతేజముంబోలి జగమంతటను బరివ్యాప్తంబయ్యెను. మహాములులారా! ఇంక వృష్ణికులధురంధరుం డగునారాయణుం డవత రించిన యదువంశమునుగూర్చి చెప్పెద నాకర్ణింపుఁడు. ఈయయాతి చరిత్రము నిత్యము నాకర్ణించువారును, గీర్తించువారునుగూడఁ బర మాయుష్మంతులును, గీర్తిసంపన్నులు నగుదురు.

—♦ పురువంశవర్ణనము. ♦—

సూతుం డిట్లనియెను. మునిశ్రేష్ఠులారా! మహాత్ముండగు పురునివంశమును సవిస్తరంబుగ వర్ణించెదను. పురునకు సువీరుండు త

నయుండయ్యెను. సువీరునకు మనస్యుండును, ఆతని కభయదుండును, ఆతనికి సుధన్వుండును, ఆతనికి సుబాహుండును, ఆతనికి కౌదార్శ్వుండును జనించిరి. ఆకౌదార్శ్వునకు దశార్ణేయుఁడు, కృకణేయుఁడు కక్షేయుఁడు, స్థండిలేయుఁడు, సన్నతేయుఁడు, ఋచేయుఁడు, స్థలేయుఁడు, జలేయుఁడు, ధనేయుఁడు, వనేయుఁడు ననుపదుగురుపుత్త్రులును, భద్ర, శూదర్శి, మదర్శి, శలద, మలద, ఖలద, నలద, సురస, గోచపల, రత్నకూట యనుపదుగురుపుత్త్రికలును జనించిరి. అత్రివంశంబునఁ బుట్టినప్రభాకరుం డనుమహర్షి యాపదుగురుకన్యలను బెండ్లియాడెను.

అందు భదర్శి యనుకన్యకు యశస్వియగుసోముండు సుతుండై యవతరించెను. పూర్వము రాహువుచే నాహతుండై దివాకరుండు స్వర్గపతితుం డైనప్పు డీప్రభాకరమహర్షితేజముచేతనే జగమంతయుఁ బ్రభామయం బయ్యెను. ఈప్రభాకరుం డస్తుపతితుం డగుచున్నదివాకరునుద్దేశించి "నీకుశుభమగుఁగాక" యని యాశ్వాసించెను. అమ్మహనీంద్రుని యమోఘవచనానుసారంబుగా నప్పుడు సూర్యునకు భూపతనమస్థితి తప్పిపోయెను. అత్రిశ్రేష్ఠం బగునత్రివంశ మీప్రభాకరమహర్షి మూలముననే పరివర్ధితం బయ్యెను. ఆతనివలననే యత్రిమునీంద్రునకు యజ్ఞంబులయందు దేవతలచే గౌరవము పరితిష్ఠితం బయ్యెను. ఆ ప్రభాకరుండు పదుగురుభార్యలవలనను బదుగురుపుత్త్రులం బడసెను. వారందఱును మహాసత్త్వులును, మహాతపోనిరతులును, గోత్రికరులును, ఋషులును, వేదపారగులునై యాత్రేయులను నామంబునఁ బ్రసిద్ధులైరి.

కక్షేయునకు సభానరుఁడు, చాక్షుషుఁడు, పరమన్యుఁడు ననుముగ్గురుపుత్త్రులు పుట్టిరి. అందు సభానరునకుఁ గాలానలుండును,

అతనికి ధర్మజ్ఞుండు డగుసృంజయుండును, అతనికిఁ బురంజయుండును, అతనికి జనమేజయుండును, అతనికి మహాశాలుండును బుట్టిరి. అమ్మహాశాలుండు సకలదేవతాపరిచితుండును, సుపర్వసిద్ధుండు నైయుండెను. అతనికిఁ బీతృతుల్యుండును, బరమధార్మికుండు నగుమహామనుండు పుత్రార్థి డయ్యెను. మహామనునకు ధర్మజ్ఞులగు ఱేశినరుఁడు, తితిక్షుఁడు ననునిరువురునందను లుదయించిరి. అందు రాజర్షియగునుశీనరునకు నృగ, కృమి, నవ, దర్వీ, దృషద్వతి యనునైదుగురుభార్యలుండిరి. వార్ధకమునం బా తఁడైదుగురుపత్నులవలనను సంతానముం బడసెను. అందు నృగకు నృగుండును, కృమికి కృమియు, నవకు నవ్రుండును, దర్వీకు సువ్రతుండును, దృషద్వతికి శిబియు జన్మించిరి.

అందుశిబికి వృషదర్భుండును, సుక్షీరుండును, కైకేయుండును, మద్రికుండు ననునలువ్రుతనయులు గలిగిరి. వారు పరిపాలించినజన పదంబులు వారినామంబులచేఁ బ్రసిద్ధంబు లయ్యెను:—ఇఁక తితిక్షు వంశముంగూర్చి వర్ణించెదను. తితిక్షుఁడు పూర్వదేశమును బరిపాలించెను. అతనికి మహావీర్యుఁ డగు ఉషదశ్వుండును, అతనికి శైనుఁడును, అతనికి సుతపుండును, అతనికి బలియు జనించిరి. ఆబలి మానవయోనియందుఁ బుడయించి మహాయోగియు మహారాజు నయ్యెను. అతనికి వంగోద్ధారకులగు, అంగుఁడు, వంగుఁడు, సుహ్మాఁడు, పుండ్రుఁడు, కళింగుఁడు ననునేవ్రురునఁబనులు గలిగిరి. వారైదుగురును బోలేయుల ను నామముచే విఖ్యాతులైరి. బోలేయనామకులగు బ్రాహ్మణులు గూడ బలినంశీయులుగనే కీర్తింపఁబడుచుండిరి. పూర్వకాలమునందు బ్రహ్మదేవుండు బలియెడలఁ బ్రీతుండై యోబలీ! నీవు మహాయోగి వయ్యెదవు. కల్పాంతపర్యంతమును జీవింపఁగలవు. అతిలోకధర్మతత్త్వ జ్ఞానంబును, సంగ్రామవిజయంబును, ధర్మబుద్ధియు, త్రిలోకసంచారశ

బును నీకు లభించును. చతుర్విధవర్ణాశ్రమధర్మంబులును నీచేఁ బ్రతిష్ఠితంబు లగును. అని వరంబిచ్చెను. రాజగుబలి యావిధముగా శాంతిలాభముం గాంచి బహుకాలంబున కాతఁడు స్వర్గారోహణము గావించెను. ఆతనిపంచపుత్త్రులచేఁ బాలింపఁబడిన జనపదంబులు, అంగ, వంగ, సుహ్మ, కళింగ, పుండ్రనామంబులచేఁ బ్రఖ్యాతంబు లయ్యెను.

అంగరాజునకు దధివాహనుండు పుట్టి రాజ్యంబుఁ జేయ్యను. ఆతనికి దివిరథుండును, అతని కింద్రపరాక్రమం డగుధర్మరథుండును, ఆతనికి చిత్రరథుండును జనించిరి. ఆచిత్రరథుండు ధర్మానుష్ఠానతత్పరుండై క్రాలంజరగిరియం దొకమహాయజ్ఞము గావించెను. అయజ్ఞము నందు మహేంద్రుండు స్వయముగా సోమపానము గానించెను. చిత్రరథునకు దశరథుండు పుట్టి లోమపాదనామంబునఁ బ్రఖ్యాతుం డయ్యెను. ఆతనికి శాంతయను నొకతనయయు, ఋష్యశృంగుననుగ్రహంబుచేఁ జతురంగుఁడనుతనయుండును గలిగిరి. ఆచతురంగునకు పృథులాక్షుండును, ఆతనికి మహాయశుం డగుచంపుండును బుట్టిరి. ఆచంపుని పాలనమువలన మాలినీనగరము చంపాపురం బని విఖ్యాతిం గాంచెను. పూర్ణభద్రపరిసాదముచే నాతనికి హర్యంగుం డనుసూనుండు గలిగెను. ఆహర్యంగుండు మంత్రబలంబుచే నైరావతతుల్యం బగునైభాండకం బనునొకయేనుఁగును భూమిపై నవతరింపఁజేసి దానిని దనయుత్తమ వాహనముగాఁ జేసికొనియెను.

ఆహర్యంగునకు భద్రరథుండును, అతనికి బృహత్కర్మణుండును, ఆతనికి బృహద్ధర్మండును, అతనికి రాజాధిరాజగుబృహన్మనుండును, ఆతనికి జయద్రథుండును, ఆతనికి వృద్ధరథుండును, ఆతనికి విశ్వజయుం డగుజనమేజయుండును, ఆతనికి సైకర్ణుండును, ఆతనికి వికర్ణుం

మును, ఆతనికి వంశోద్ధారకులగునూర్గురుపుత్త్రులును బుట్టిరి. ఇది యం గవంశవిస్తారంబు. ఈవంశమువా రందఱును సత్యవ్రతులును, మహా త్ములును, బుత్త్రీవంతులును, మహారథులునై యుండిరి. ఇంక రౌద్రా శ్వనందనుండగు బుచేయునివంశముంగూర్చి చెప్పెద నాకర్ణింపుఁడు.

సంయమినరులారా ! బుచేయునకు మతినారుండు పుట్టెను. ఆ తనికిఁ బరమధర్మనిరతు లగు వసురోధుఁడు, పరిరక్షుఁడు, సుబాహుఁ డు సనుమప్రీరుఁడు లుదయించిరి. వీరుముప్పీరును సత్యవాదులు, ధర్మజ్ఞులు, వేదవిదులు, బ్రహ్మపరాయణులు నై యుండిరి. పూర్వము బ్రహ్మవాదిని యగునిలాకన్యగూర్చి మీరు వినియుంటిరి. మహారాజ గుతంసుఁడామెను బెండ్లియాడెను. ఆతనికి బ్రహ్మజ్ఞుఁడును, బరాక్రమ శాలియు నగుధర్మనేత్రుండుపుట్టెను. ఆతని కుపదానవి యనుభార్య యందు దుష్మంతుఁడు, సుష్మంతుఁడు, పరివీరుఁడు, అనఘుఁడు ననునలుగురుసందనులు గలిగిరి. అందు దుష్మంతునకు మహాపరాక్రమ ధనుండగుభరతుండు పుట్టెను. ఈతఁ డయుతనాగబలుండై సర్వద మనుండనుసరనామముచే విఖ్యాతుండై చక్రవర్తి యయ్యెను. ఈత విజనని శకుంతల. భరతనామమువలననే భారతనామము పరిసిద్ధ మ యెను. భరతపుత్త్రి లందఱును మాత్సర్యకోపముచే నిహతు లై పోయి రి. అందుచే నాంగిరసుండగుభరద్వాజుం డాతనిచేఁ బుత్త్రికామేష్టిం జేయించెను. అమ్మఖఫలంబుగా భరతున కొకతసయిండు జనించెను. పూర్వమాతనిసంతానము వితథం బయ్యెనుగావున నిప్పుడక్కుమారు నకు వితథుం డనునామకరణంబు గావించిరి. పుత్త్రోదయానంతరము నఁ గొంతకాలమునకు భరతుండు స్వర్గస్థుండయ్యెను. వితథుండు రా జ్యాభిషిక్తుం డైనపెనుక భరద్వాజుండు నగంబునకుం బోయెను.

ఆవితథునకు యథాక్రమంబుగ సుహోత్రుఁడు, సుహోత్ర,

గయుఁడు, గర్గుఁడు, మహాత్మ్యఁడగుకపిలుఁడు ననునై నుగురుకొడుకులు గలిగిరి. వారిలో సుహోత్రునికు మహాసత్త్వులగు కాశికుఁడు, గృత్సమతి యనునిద్దఱు నందను లుదయించిరి. అందు గృత్సమతికిఁ గలిగినపుత్త్రులలోఁ గొందఱు బ్రాహ్మణులును, గొందఱు క్షత్త్రియులును, గొందఱు వైశ్యులు నైరి. కాశికునకు, కాశేయుఁడును, అతని కి విద్వాంసుఁడగుధన్వంతరియు, అతనికిఁ బ్రసిద్ధుఁడగు దీర్ఘతపుఁడును, అతనికి భీమరథుఁడును, అతనికి ధార్మణాసీపతియు, నప్రతిరథుఁడు జయుఁడు నగుదివోదాసుఁడును, అతనికిఁ బ్రతర్దనుఁడును బుట్టిరి. ప్రతర్దనునకు వత్సుఁడు భార్గవుఁడు ననునిరువురుసుతు లుదయించిరి. రాజపుత్త్రుఁడగునలర్కుఁడు వైహాయరాజ్యమునుపహరించెను. భద్రశ్రేణ్యునితనయుఁడగుదుర్మదుఁడు, పూర్వుఁడు దివోదాసుఁడాక్రమించుటచేసై తృకరాజ్యమును మరల సంపాదించెను. దివోదాసుఁడప్పు డాతని బాలునిగాఁదలంచి యపేక్షించెను.

భీమరథున కష్టారథుఁ డనునింకొకతనయుఁడు గలఁడు. ఈతఁడు మరల నామర్దునిజయించి తనపగదీర్చుకొనియెను. కాశిరాజగునల ర్కుఁడు బ్రహ్మనిష్ఠుఁడును, సత్యసంధుఁడు నై యుండెను. అతఁడు వటిమూఁడువేలసంవత్సరములవఱకును యువకుఁడై కనఁబడుచుండుట యెఱిఁగి యోగముచేతనుగ్రహముచే నాతనికి దీర్ఘాయుష్యము లభించెను. వాల్మీకముపం దాతఁడు క్షేమకదానవునిసంహరించి కాశీనగరము నెప్పటియట్లుస్థాపించెను. అతనికి క్షేమకుఁడును, అతనికి వ్రతకేతుఁడును, అతని కౌసల్యుఁడును, అతనికి ధర్మసూత్రుఁడును, అతనికి సత్యకేతుఁడును, అతనికి నత్సుఁడును జనించిరి. వత్సుని బలన వత్సదేశమును, భార్గవునివలన భార్గవదేశమును గలిగెను. పూర్వోక్తసంతానమంతయు నాంగిరసగోత్రసంభూతమైనది. వారందఱును బ్రా

బ్రాహ్మణులును, క్షత్రియులును, వైశ్యులు నైరి.

ఇంక నజమీఢవంశమును వర్ణించెదను. సుహోత్రునకు బృహత్సనువాఁడు పుట్టెను. ఆతనికి అజమీఢుఁడు, ద్విమీఢుఁడు, పురుమీఢుఁడు ననుముగ్గురుసుతులు జనించిరి. అం దజమీఢునకు నీలి, కేశిని, ధూమిని యనుముప్పురుభార్యలు గలరు. అందు కేశినికి జహ్నుండు పుట్టెను. ఆతఁడు సర్వమేధంబను నొకమహాయజ్ఞము గావించెను. అప్పుడు గంగాదేవి యాతని బతిగాఁ గోరివచ్చెను. దాని కాతఁ డంగీకరింపకుండుటచే గంగాదేవి యాతనియజ్ఞభూమిని ముంచి వైచెను. అందుచే జహ్నుండు కుర్రుండై గంగగంగాంచి నీపరివాహం బంతయును బానముచేసి వైచెద నని యుడలించుచు జలపానము చే యందొడంగెను. మహర్షులందఱు నాతని వారించి గంగ నాతనికి దు హితం గావించిరి. అజహ్నుండు యువనాశ్వతనయ యగుకావేరిం బెండ్లియాడెను. ఆతని కజుండును, ఆతనికి బలాకాశ్వుండును, ఆతనికి కుశికుండును జనించిరి. కుశికుఁడు మృగయారతుఁడై వరంబులఁ బరి భ్రమించుచు పన్నగాగణబలతోఁ గూడి యుండెను. ఆతఁ డింద్రి తుల్యుం డగుపుత్రుం గోరి మహాతపంబు గావించుటయు సంకల్పసి ద్ధుండగు నాతని కింద్రుండు స్వయముగాఁ దనయుఁడై యవతరించెను. ఆతఁడే గాధినాఁబు. ఆతనికి విశ్వామిత్రుండును, ఆతని కష్టకుండును, ఆతనికి లాహియు జనించిరి. ఈజహ్నువంశమున గూర్చి యిదివఱకే వర్ణించితిని.

అజమీఢునకు నీలి యనుభార్యవలన సుశాంతియు, సుశాంతికి పురుజాతియు, పురుజాతికి బాహ్యాశ్వుండును జనించిరి. ఆతనికి దేవకు మారసదృశు లగు మున్నలుఁడు, సృంజయుఁడు, బృహదిషుఁడు, యవీ నరుఁడు, కృమిలాశ్వుఁడు ననుపైదుగురుసుతు లుదయించిరి. ఈ

యైమగుంచేతను బాలింపఁబడినదేశము పాంచాలనామంబునఁ బ్రసిద్ధం బయ్యెను. ముద్గలునకు మహాయశుం డగుమౌద్గల్యుండు పుట్టెను. ఆతని కిందసేన యనుభార్యనలన బర్హిష్మంతుండు జనించెను. మహా త్ముం డగుసృంజయునకుఁ బంచజనుండు పుట్టెను. అతనికి సోమదత్తుం డును, ఆతనికిఁ గీర్తిమంతుఁ డగుసహదేవుండును, ఆతనికిఁ బ్రఖ్యాతుం డగుసోమకుండును జనించిరి. అజమీఢవంశము విలుప్తం బగునట కా రంభించినసమయమునఁ సీసోమకుండు పుట్టెను. ఆతనికి జంతుం డుద యించెను. ఆజంతునకు నూర్గురుపుత్త్రులు గలిగిరి. అందు జ్యేష్ఠుఁడు పృషతుఁడు. ఆతఁడే ద్రుపదుని జనకుఁడు. అజమీఢవంశజు లగు వారందఱును మహాత్ములై యుండిరి.

అజమీఢునిపత్నులలో ధూమిని యనునామె యనపత్యయై సంతానముకొఱ కయుతవత్సరంబులు కఠోరతపం బొనరించెను. సాధ్వి యు, సౌభాగ్యవతియు, సత్కులసంభూతయు నగునామె పుత్రార్థమై యనేకవ్రతంబుల నాచరించెను. ఆమె యొకప్పుడు విధివిధానంబున నగ్నియందు హోమంబునేసి యగ్నిహోత్రశాలయందు కుశేశయాస్తీ ర్ణాయినియై యుండఁగా నజమీఢుం డామెం గలిసికొనియెను. ఆసం యోగఫలంబుగా ధూమ్రవర్ణుండును, సుందరుండు నగుబుధుఁడు డను తనయుండు జన్మించెను. ఆబుధునకు సంవరణుండును, ఆతనికి కురుం డును బుట్టిరి. మహారాజగు కురునిచే బ్రియాగనుమించిన పుణ్యస్థానము కురుక్షేత్ర మావిష్కృతం బయ్యెను. అది పరమపవిత్రంబును, బుణ్యా త్ములకు సేవ్యంబును, సతిరమణీయంబు నై యుండెను. కురునివిశాల వంశమువారందఱును, కౌరవులను నామంబుచే విఖ్యాతు లైరి. కురు నకు సుధన్వుఁడు, సుధనుఁడు, పరీక్షితుఁడు, అరిమేజయుఁడు సనుసలు గురుసుతు లుదయించిరి.

* అంపు సుధన్వునకు మతిమంతుం డగు సుహోత్రుఁడును, ఆతనికి ధర్మకోవిదుఁ డగుచ్యవనుఁడును, ఆతనికి కృతయజ్ఞుఁడును, జన్మించిరి. కృతయజ్ఞుఁడు పుత్త్రికామేష్టిచేసి యుపరిచరవసుని దనయు శేగాఁ బడసెను. అయ్యుపరిచరుఁడు గిరికవలన నేడ్గురు తనయులం గాంచెను. అందు జ్యేష్ఠుఁడు మహారథుఁ డగుబృహద్రథుఁడు. ఆతఁడు మగధాధిపతియై ప్రఖ్యాతుం డయ్యెను. ఆతఁడు జనించినతరువా తనే గిరికగర్భముసుండి పరిత్యక్తుఁడు, కర్తుఁడు, శౌకలుఁడు, యదుఁడు, మత్స్యుఁడు, కాలి యనునార్గురుతనయు లుదయించిరి. బృహద్రథునకు కుశాగ్రుండును, ఆతనికి ఋషభుండును బుట్టిరి... ... ...

పరీక్షితునకు జనమేజయుఁడు, భీమసేనుఁడు, ఉగ్రసేనుఁడు, భీమసేనుఁడు సనువారు పుట్టిరి. వీరందఱును భాగ్యవంతులును, బలవంతులు నై యుండిరి. జనమేజయునకు సురక్షుండును, మతిమంతుండును బుట్టిరి. అందు సురక్షునకు విదూరథుండును, ఆతనికి మహాబలుం డగు బుక్షుండును జనించిరి. సోమవంశమునం దిరుపురుబుక్షులు, నిరుపురు పరీక్షితులు, ముప్పురు భీమసేనులు, నిరువుర జనమేజయులును రాజు లై యుండిరి. భీమసేనునకుఁ బ్రతీపుఁడు జనించెను. ఆతనికి శంత నుఁడు, దేవాపి, బాహ్లీకుఁడును గలిగిరి. వారిలో జ్యేష్ఠుఁ డగుశంత నునకుఁ బ్రసిద్ధుం డగుభీష్మఁడు పుట్టెను. బాహ్లీకునకు సోమదత్తుఁడు జనించెను. ఆతనికి భూరి, భూరిశ్రవుఁడు, శలుఁడు సనుముగ్గురుసుతు లుదయించిరి. దేవాపి యనువాఁడు దేవతల కుపాధ్యాయుఁడయ్యెను.

మహాత్ముం డగు చ్యవనునకు కృతకుండనుపియపుత్త్రుఁ డుద యించెను. కౌరవధురంధరుఁ డగుశంతనుఁడు మహారా జయ్యెను. లోకవిశ్రుతం బగునాతనివంశము నభివర్ణించెదను. గంగాగర్భంబున

* ఇది యధికపాఠము. కాని బాగుగాసంధిసమ్మతమైనది గాదు.

శంతనునకు దేవవ్రతుండను నొకతనయుఁడు గలిగెను. ఆతఁడు పాండవులకుఁ బితామహుఁడై భీష్మనామమునఁ బ్రఖ్యాతుం డయ్యెను. శంతనునకు కాళి యనుభార్యయందు విచిత్రవీర్యుఁ డనునింకొకతనయుఁడు గలిగెను. అనఘుండును, ధర్మాత్ముఁడు నగువిచిత్రవీర్యుఁడు శంతనున కతిప్రియతముఁడై యుండెను. ఆవిచిత్రవీర్యునిక్షేత్రములందు మహర్షి యగు కృష్ణద్వైపాయనుఁడు ధృతరాష్ట్రుఁడు, పాండుఁడు, విదురుఁడు ననుమువ్వురు తనయులం బుట్టించెను. అందు ధృతరాష్ట్రునకు గాంధారియందు నూర్గురుపుత్త్రులు గలిగిరి. పాండునకు ధనంజయుండును, అతనికి సౌభద్రుండగు నభిమన్యుండును, అతనికిఁ బరీక్షీతుండును జనించిరి. ఆపరీక్షీతునకు కాశ్య యనుభార్యయందు చంద్రాపీఁడుఁడును, సూర్యాపీఁడుఁడును జనించిరి. అందు చంద్రాపీఁడునకు ధనుర్ధరులగు నూర్గురునందను లుదయించిరి. పరీక్షిన్నందనుండగుజనమేజయునినఁశేము భువనపరిసిద్ధమైనది.

చంద్రాపీఁడునిశతపుత్త్రులలోనను జ్యేష్ఠుఁడగునత్యకగ్రుఁడు హస్తినాపురంబున బహుదక్షిణాన్వితంబగు నొకమహాయజ్ఞము గావించెను. ఆతనికిఁ బ్రితాపవంతుఁడగు శ్వేతకగ్రుఁడు పుట్టెను. ఆతఁడు ధర్మాత్ముఁడగురాజయ్యెను. కాని పుత్త్రిసంతానము లేకుండుటచే రాజ్యమును త్యజించి యాతఁడు వనంబునకుం బోయెను. సుచారుసందినియు, మహాసాధ్వియు, సౌందర్యవతియు నగు మాలిని యనునామముగల యాతనిభార్య వనంబునకుం బోవు నమ్మహారాజు ననుగమించెను. మార్గమధ్యంబున సాసతీరత్నము గర్భమునుండి సుకుమారుండగు కుమారుం డొకఁడు జనియించెను. పాంచాలనందన యగు క్రౌపదివలెనే మహాభాగ్యవతియు, మహాపతివ్రతయు నగు నారాజమహిషి తేకతేక పుట్టిన యానెమ్మురుకంచు నచ్చోటనే విడిచిపెట్టి, తనప్రాణే

శ్వేరుపెట్టి నిశ్చబాయక చనియెను. సుకుమారాకారుం డగు నక్కు మారుంపును సప్పుస్వీతభాగంబెల్ల మాఱుమ్రోయునట్లు బిగ్గఱగ నేడ్చు వందోడంగెను. మహారణ్యమధ్యంబున దిక్కఱియున్న యక్కు మాత కునియెపఁ గరుణాగొనినవియుంబోలె నాసమయంబున మేఘుబ్బందంబు లాకసంబున నలమికొనియెను. అంతఁ గొంతసేపటికి శ్రీవిష్ణానందనుఁ లగు పైప్పలాదియు, కౌశికుంపును నచ్చోటికి వచ్చి తాన్గరాయిడిచే విషలంబు లగు పార్శ్వభాగంబులచే శిలాతలంబెల్ల రుధిరమయంబు గావించుచు రోదనముసేయుచున్న యాపసిపావను గాంచి కరుణార్ద్ర హృదయుఁలై సమీపజలంబులచేఁ బరితోషనంబు గావించిరి. శీలాసం ఘుణముచే నాతనిపార్శ్వము లజాక్షావములమ్రైపోయెను. ఆకారణ ముచే నాబాలుని కజపార్శ్వఁ డనునామము గలిగెను. ఆతఁడు రోమ కశ్యపాంబున నిరవుగు బ్రాహ్మణులచేఁ బెంపఁబడుచుండెను. రోమక దన్నిఁ బ్రాచీబాలుని దనపుత్త్రునిగాఁ జేసికొనఁగోరి పెంచుచుండెను. కు మారుండును నాతనిఁ దల్లిగ భావించి యుండెను. కాలక్రమంబున నాతఁడు పెద్దవాఁడై తన్నుఁ బిన్నతనమునఁ బెంచిన బ్రాహ్మణులను దనమంత్రులుగాఁ జేసికొనియెను. ఆతనిపుత్త్రపౌత్రాదులచేఁ బురువం శము విస్తరింపఁబడ్డది. బహులాశనుఁడనుమంత్రిని, ధీమంతుండు నగు యయాతి తనజరాభారమును వహించినపురునియెడలఁ బ్రీతుండై చం ద్రసూర్యాగ్రహాంబుజంబును, భూమండలమును నిలిచియున్నంతవఱకుఁ బురువంశము సుస్థిరమై యుండుఁగాక యని యాశీర్వదించెను. మహా మునులారా! ఇది పురువంశచరిత్రంబు. ఇక, యదు, తుర్వసుపరిభ్ర వివంశంబుఁజూచి చదివించెదను.

తుర్వసునకు వహ్నియు, అతనికి గోభానుండును, ఆతని కపరా భానుండుగు త్రైభానుండును, ఆతనికిఁ గవర్ణమునుండును, ఆతనికి మరుత్త

ను జనించిరి. మరుత్తున కవీక్షితుం డను నపకనామము గలదు. ఆత నికిఁ బుత్త్రిసంతానము లేదు. విపులదక్షిణలతోఁ నాతఁ డనేకయజ్ఞ ములం గావించెను. అతనికి సంయత యనునొకతనయ యుండెను. మరుత్తుఁడు యజ్ఞదక్షిణగా నామెను సంవర్తునకు దానము చేసెను. మరుత్తుఁడు పోరవుండగు దుష్మంతుని బుత్త్రినిగాఁ గైకొనియెను. ఆ దుష్మంతునకు కరురోముఁడును, ఆతనికప్రీదుండును, ఆతనికి పాం డ్యుఁడు, కేరళుఁడు, కోలుఁడు, చోళుఁడు ననునలువురుతనయులును బుట్టిరి. మునివరులారా! ద్రుహ్యునకు బభ్రుండును, సేతుండును జనిం చిరి. సేతున కంగారసేతుఁడు సుతుండై పుట్టి మరుత్పతినామంబునఁ బ్రసిద్ధుం డయ్యెను. మహారాజగుయువనాశ్వుఁడు పదునాలుగువన్నెం బులును, బదునాలుగుమాసంబులు నాతనితోఁ మహారణంబుగావించి తుదకాతని నిహతుం గావించెను. అయ్యంగారసేతునకు గాంధారుఁ డను తనయుఁడు గలఁడు. ఆతనివలననే గాంధారదేశనామము గలిగెఁ ను. గాంధారదేశజంబులగునశ్వంబు లత్యుత్తమంబులు.

అనునకు ధర్మ్మంబును, ఆతనికి ద్యుతుంబును, ఆతని కనదు వుంబును, ఆతనికిఁ బ్రీచేతుంబును, ఆతనికి సుచేతుంబును, గలిగిరి. యదునకు సహస్రదుఁడు, పయోభుఁడు, క్రోష్ట, అనిలుఁడు, అంజి కుఁడు ననునై దుగురు జనించిరి. అందు సహస్రదునకు స్తోహాయుఁడు, హాయుఁడు, వేణుహాయుఁడు ననుపరమధార్మికులగుమువ్వురుతనయులు గలిగిరి. అందు హైహాయునకు విఖ్యాతుం డగు ధర్మ్మనేత్రీంబును, ఆతనికిఁ గర్త్తయు, ఆతనికి సాహంజుఁడును జనించిరి. ఆసాహంజునిచే తనే సాహంజనీపురంబు పరిత్తిష్ఠింపఁబడియెను. మహిష్మంతునితన యుం డగు భద్రశ్రేణ్యునింగూర్చి పూర్వము చెప్పియుంటిని. ఆతనికి దుర్ద్దముంబ్రుమ్ము, ఆతనికి ధీమంతుం డగుకనకుంబును, ఆతనికిఁ గృతవీ

ర్యుండు, కృతతేజుండు, కృతకర్ముండు, కృతాగ్ని యనునలువురుపుత్త్రులను జనించిరి.

—♦ కార్తవీర్యార్జునచరిత్రము. ♦—

అంచ కృతవీర్యునకు సహస్రబాహుండు సుతుండై యర్జునుడనా మంబునఁ బ్రఖ్యాతుండయ్యెను. ఆతఁడు సప్తద్వీపములందును దనయధికారమును బ్రతిష్ఠించెను. ఆతఁ డొకవీరుండై సూర్యకిరణతేజోమయం బగురథమునధికోహించి పోయి సప్తద్వీపములను జయించెను. ఆకార్తవీర్యార్జునుం డయుతవత్సరంబులవఱకును దపంబు చేసి దత్తాత్రేయు నారాధించి యాతనియనుగ్రహంబుచేఁ దనరాజ్యంబున నెవ్వరికి నధర్మచింత లేకుండునట్లును, కలిగినను దదనామశ్రవణమాత్రంబున నివృత్తి యగునట్లును లోకవరంబును, తాను ధర్మబలంబుచే సకలభూమండలమును జయించి ప్రజారంజకముగాఁ బరిపాలించునట్లులోకవరంబును, సంగ్రామరంగమునఁ దనచే నెన్నివేలమందిశత్రువులైనను నిహతులగునట్లులోకవరంబును, యుద్ధసన్నద్ధుండైనంతనే తనకు సహస్రబాహువులు లభించునట్లులోకవరంబునుగా నాల్గువరంబులను బడసి సప్తద్వీపములను జయించెను. సరిత్సముద్రశైలనగరంబులలో నాతనికజేయంబగునది యొక్కటియును లేకుండెను. దండప్రభావముచే నాతఁ డీసమస్తమును జయించెను. ఆతఁడు సప్తద్వీపములందును సహస్రాధికదక్షిణలతో నూఱుయజ్ఞములం గావించెను. అందు వేదియూపాదులు కాంచనమయంబులై యుండెను. విమానస్థులగుదేవగంధర్వాప్సరోగణములచే నీసకలయజ్ఞవేదికలు నలంకృతములయ్యెను. ఆతనిమహత్త్వముం జూర్చి విస్మయాపన్నుఁడై విద్వాంసుం డగునారదుం డాతనియజ్ఞశాలయం దీకీర్తిదిరీతి గానము చేసెను.

"యజ్ఞాచరణమునందును, దానమునందును, దేవంబులందును, విక్రమమునందు, శాస్త్రజ్ఞానమునందును కాన్వీరాన్వయునితో సమానుఁడగు మహారాజెవ్వఁడును లేఁడు. వాగ్మియు, భిక్షగారియు, ధనాఢ్యుఁడును, రథికుఁడు నగుసీతని సప్తద్వీపములందలి పర్జిలును బనమానసందవముతోఁ గాంచుచుండుదురు. మహామహిమఁ డగు సీతనిపరిపాలనముచే రాజ్యమునం దెవ్వరికిని ధననష్టముగాని, శోకవిభ్రమంబులుగాని లేకుండెను. ఈతఁడు ధర్మానుసారముగాఁ బ్రజలను బాలించుచుండెను. ధనమునకుఁ గాని రత్నాదులకుఁ గాని యాతని కిష్టియభావమును లేదు. ఈచక్రవర్తి సకలసుభోగంబుల ననుభవించుచుండెను. మహోయోగి యగుసీతఁడు స్వయముగాఁ బరుపాలకుఁడును, క్షేత్రపాలకుఁడును, వర్షంబు గురియించుటకు, బ్రజాపాలుఁడు నై యుండెను. ఈతనిసహస్రబాహులును, బ్యాకీర్ణాంతీతములై యుండెను. ఈతఁడు సహస్రబాహుసమన్వితుఁడై సహస్రకిరణుండగు సూర్యుఁడలభాస్కరుని భోలి విరాజిల్లుచుండెను. మహాపరిభావసంపన్నుఁడు దగునిమ్మహీపతి కర్కోటకనందనాది మహానాగులను జయించి మాహిష్మతీపురంబునఁ బ్రవేశించెను. ఈతఁడు తన బాహుసహస్రముచే సముద్రసర్వాహమును సవిలాసముగ బధించి విహరించుచుండును. మహారాజగు కార్తవీర్యుఁడు నర్మదాపదియందు ప్రవేశించి జలక్రీడం గావించుసమ్మడిప్రవాహిని సహస్రించుచలోర్మినాలినియై వివిధకుసుమమాలికాభూషితయై శంకితయయి బోలి పరివహించుచుండును. ఆతనిబాహుసహస్రాఘూతంబులచే మహావేగావధి సంక్షుభితం బగుటయుఁ బాతాళవాసులగుతాపసులు నిశ్చేష్టులై చూచుచుందురు. మఱియు సంక్షుభితంబగు సముద్రమునందలి తిమింగిలాదిజలచరంబు లాకులీభూతము లై పోవుచుండఁ బాతాళాహుతులచే ఫేసరాశి పుంజీభూత మగుచుండును. తరంగ

సంక్షోభముచే జలరాశి యుప్పొంగిపోవుచుండును. అట్లాతఁడు క్షీర సాగరంబుసందలి మందరముంబోలి సముద్రజలంబుల విహరించుచుండును. మరల సముపర్వమథనం బగుచున్న దనుశంకచే మహోరగంబులు భయభ్రాంతములై వెడలివచ్చి యమ్మహారాజుం గాంచి తలలు వంచి సాయంసమయమున వాయుభరముచేఁ గంపించు కడళీఖండము లంబోలి యుండును. ఆతఁడు ధనుష్టంకారంబు గావించి పంచశతంబులు ప్రయోగించినంతమాత్రమున లంకేశ్వరుఁడగురావణుఁడు నిజతుఁడై యాతనిచే బందీకృతుఁడయ్యెను. మహాబలస్థుఁడీవృత్తాంతము నాలకించి యర్జునుని సందర్శించి యాతనిచే రావణుని బంధవిముక్తుం గావించెను. ఆవీరశేఖరునిజ్యాఘోషము కల్పాంతజలదగర్జనము వలెను, భీకరాశనిఘోషమువలెను, అతిభీకరమై యుండును. కాని యెంతవింత! భగ్నమహాస్త్రపరాక్రమ మెట్టిదియో కాని యమ్మహా రాజు బాహుసహస్రమును గనకతాళనలంబునుంబోలి ఖండించివైచెను. తృషితుండగుచున్న దేవుండొకప్పుడు కార్తవీర్యార్జునునిచెంతకుం బోయి యర్థించుచుండును నాతఁడు సప్తద్వీపవనిలసితం బగుభూమండలమునం తను వైశ్వానరుఁడు భిక్షారూపమున దానము చేసివైచెను. అప్పుడు దేవుండు సకలసగరగాఢాంబులను సకలరాజ్యంబులను దహించుటకుఁ బ్రవృత్తుండయ్యెను. అయ్యగ్నిపరిభావముచే నగ్నునినిసమస్తరాజ్యము నుఁ బ్రజ్వలింపఁదొడంగెను. ఆభూపాలునికీర్తిశైలమును, కీర్తిపావన మునుగూడ దగ్ధములై పోయెను. మఱియు వరుణనందనుని రమణీయం బగు శూన్యాశ్రమమునుగూడ నగ్నిదేవుండు భయపడుచునే దగ్ధము గావించెను. మహాపరిభావసంపన్నుఁడగునమ్మునీంద్రుని వరుణుండు పూర్వకాలంబునఁ బుత్త్రునిగాఁ బడసెను. ఆతనికి వసిష్ఠుఁడు, ఆపవ్రుఁడు మునని నామత్రయంబు గలదు. అయ్యాశ్రమంబు దగ్ధం బగుటయు

నాపవుండు క్రుద్ధుండై యర్జును నుద్దేశించి నీవు నాయాశ్రమంబు నగ్ని చే దహింపఁజేసితివి గావున నీదుపాకార్యమునకు ఫలంబుగా నీవు జమదగ్ని నందనుం డగు పరశురాముని చే నిహతుండ వయ్యెదవు గాక యని శపించెను."

అరిందమునందును, ధర్మపరిపాలకుండు నగునాతనికాలమున నెవ్వరికి నెట్టికష్టంబును లేదు. ఆతనిపరితాపముచే దుర్జనుల దుర్వృత్తములు శాంతించుచుండెను. అట్టిమహారాజుగూడ మునిశాపముచే మృత్యుముఖపతితుం డయ్యెను. వరపరిభావముచే నాతనికి నూర్గురుతనయు లుదయించిరి. అందు శూరుఁడు, శరారసేనుఁడు, వృషణుఁడు, మధుపధ్వజుఁడు, జయధ్వజుఁడు ననునైదుగురుమాత్రము జీవించిరి. వారందఱును గృతాస్త్రులును, బలవంతులును, యశస్వులు నైయుండిరి. అందు జయధ్వజుఁ డవంతిదేశమునకు రాజయ్యెను. ఆతనికిఁ దాళధ్వజుఁడను నొకపుత్రుఁ డుదయించెను, ఆతనికిఁ దాళజంఘులను నూర్వీరుపుత్త్రులు గలిగిరి. మహాత్ములగు హైహయులవంశము వీతిహోత్రులు, సుత్రితులు, భోజులు, అవంతికులు, తొండికేరులు, తాళజంఘులు, భారతులు, సుజాతులు ననునామంబులచే బహువంశములుగా విభక్తం బయ్యెను. బహుత్వం బగుటచే నావంశచరిత్రము పరిత్యేకముగ వర్ణింపఁబడలేదు.

వృషపరిభృతు లగు యదువంశీయరాజు లెల్లరును బుణ్యాత్ములై యుండిరి. వృషుఁడు వంశకర్త యయ్యెను. ఆతనికి మధుండు పుట్టెను. మధునకు నూర్గురుపుత్త్రులు గలిగిరి. అందు వృషణుఁడు వంశకర్త యయ్యెను. వృషణునివలన వృష్ణివంశమును, మధునివలన మాధవవంశమును, యదువువలన యాదవవంశమును బ్రసిద్ధం బయ్యెను. వీరందఱును హైహయవంశశాఖలోనివారే.

మహాత్మ్యం డగుకార్తవీర్యునిదివ్యచరిత్రము నిత్యముఁ గీర్తి
చువారికి ధననాశంబులేకుంటయే గాక . నష్టద్రవ్యలాభంబుగలుగును.
త్రిలోకవిఖ్యాతపరాక్రమములును, స్థావరజంగమాత్మకవిశ్వపరిపాలకులు
ను నగుయయాతిపంచపుత్త్రులవంశమును వర్ణించితిని. వీరిచరిత్రంబుల
నాకర్ణించుభూపాలురకు ధర్మార్థసిద్ధి చేకూరును. ఈచరిత్రములను
ధారణ గావించువారి కీశ్వరుండు పరిసన్నుండై యాయువు, కీర్తి, సం
తానము, ధనము, ఐశ్వర్యమును బరిపాడించును. ఇక యదువంశే
ధరుండును, యజ్ఞకర్తయు నగుక్రోష్టునివంశము నభివర్ణించెదను. దీని
నాకర్ణించుటచే సర్వపాపవినాశం బగును. ఈవంశమునందే వృష్ణికుల
ధురంధరుఁడగువిష్ణుదేవుం డవతరించెను.

—♦ శ్రీకృష్ణజన్మసంకీర్తనము. ♦—

క్రోష్టునకు గాంధారి, మాద్రి యనునిద్దఱుభార్యలుండిరి. అందు
గాంధారికి మహాబలుండగుననమిత్రుండును, మాద్రికి యుధాజిత్తు,
దేవమీఢుండు ననునిర్వురుపుత్త్రులును బుట్టిరి. శూరువ్వీరివలననే
వృష్ణికులము విస్తరిల్లెను. మాద్రికి మజీయు నులఘుణులగువృష్ణి, అం
ధకుండు ననువారు పుట్టిరి. అందు వృష్ణికి శ్వఫల్కుండు, చిత్రకుండు
ననువారు జనించిరి. ఆశ్వఫల్కుండు నివసించుతావున వ్యాధులుగాని
యనావృష్టిభయంబుగాని లేకుండెను. ఒకప్పుడు కాశీరాజ్యంబున
మూఁడువత్సరములు లనావృష్టి వాటిల్లినప్పుడు కాశీరాజు సగౌరవంబుగ
నాతని దనరాజ్యమునకుఁ దీసికొనిపోయెను. ఆరాజ్యమున శ్వఫల్కుం
డు వసించుటచే సువృష్టిలాభంబు గలిగెను. కాశీరా జాశ్వఫల్కునకుఁ
దనదుహిత యగుగాందిని నిచ్చి పెండ్లిచేసెను. ఆమె నిత్యము నో
బ్రాహ్మణునకు గోదానము గావించుచుండెను. ఆమెగర్భమునం

టక్రకూతుం డుదయించెను. ఆతఁడు ధాతయు, యజ్వయు, వీరుండును, శుక్రితవంతుఁడును, అతిథిప్రియుఁడు నై యుండెను.

అంధకుని కకువమ్ముఁడు, వమ్ముఁడు, మేమరుఁడు, అరిమేజయుఁడు, అవిక్షితుఁడు, ఆక్షేపుఁడు, శత్రుఘ్నుఁడు, అరిమర్దనుఁడు, ధర్మధృక్కు, యతిధర్మ్మఁడు, ధరోత్తమాఁడు, అంధకరుఁడు, అపపాయుఁడు, పరివాపాయుఁడు మొదలగుపుత్త్రులును, సుందరి యనుపుత్త్రికయుఁ గలిగిరి. అకూరుని కుగ్రసేనయనుభార్యయందు ప్రసేనుఁడు, ఉపదేవుఁడు ననువారు జనించిరి. చిత్రకునకు పృథుఁడు, విపృథుఁడు, అశ్వగ్రీవుఁడు, అశ్వవాహుఁడు, సుపార్శ్వకుఁడు, గవేషణుఁడు, అరిష్టనేమి, అశ్వుఁడు, సుధర్మ్మఁడు, ధర్మభృత్తు, సుబాహుఁడు, బహుబాహుఁడు ననుపుత్త్రులును, శ్రవిష్ఠ, శ్రవణ యనుపుత్త్రికలును జనించిరి. దేవమీఢుని కసిక్నియనుభార్యగర్భమున శూరుండుపుట్టెను. అతనికి భోజసుందినియందు పదుగురుసుందను లుదయించిరి. అందుమహాభాగుం డగునసుదేవుఁడు జ్యేష్ఠుఁడు. అతని కానకదుందుభి యను నింకొకపేరు గలదు. ఆతఁడు జనించునప్పుడు సకలదేవదుందుభులును మ్రోసెను. ఆసకాదివివిధవాద్యంబులచే స్వర్గమునుండి దివ్యమంగళధ్వనులు చెలరేఁగెను. శూరభవనంబున సజ్రసపుష్పవర్షంబు గురిసెను. మానవలోకమునందు నసుదేవసమానసుందరుఁడు లేకుండెను. అతఁడు చంద్రునివలెఁ గాంతిమంతుఁడై యాహ్లాదకరుఁడై యుండెను. అతనితరువాత దేవభాగుఁడు, దేవశ్రవుఁడు, అనాధృష్టి, కనవకుఁడు, వత్సవంతుఁడు, గ్రంజిముఁడు, శ్యామకుఁడు, శమీకుఁడు, గండూషుఁడు ననుపుత్త్రులుగురు పుట్టిరి. మఱియు పృథుకీర్తి, పృథ, శుక్రితదేవ, శుక్రితశ్రవ, రాజాధిదేవి యనునై దుగురుపీరమాతలుదయించిరి. అందు శుక్రితశ్రవకు చేదిరాజగు దమఘోషుండు పుట్టెను. ఈతఁడే పూర్వజన్మమున హిరణ్యాక్షుఁడు. పృథుకీర్తికి పృథశర్మ్మబలనఁ గరూశాధిపతి యగువక్రుండు పుట్టెను.

అతఁడు పృథను దనయుగాఁ జేసికొనియెను. ఆమెకు పృథయనియు, కుంతి యనియు ద్వినామములు గలవు.

ఆకుంతిని శూరసేనుఁడు పెండ్లియాడెను. అకుంతిగర్భమున ధర్మునివలన ధర్మజ్ఞుఁడగు యుధిష్ఠిరుఁడును, వాయుదేవునివలన భీమసేనుఁడును, మహేంద్రునివలన ధనంజయుఁడును జనించిరి. ఈజగంబున ధనంజయునివంటి వీరుఁడు దెవ్వఁడును లేకుండెను. ఆతఁడింద్రతుల్యపరాక్రమశాలియే యుండెను. కనిష్ఠస్వర్ణినందనుఁడగుననమిత్రునకు శిని యును, నాశినికి సాత్యకియు, యుయుధానుఁడును జనించిరి. దేవభాగునకు మహాభాగ్యశాలియగునొక్కపుత్రుఁడు పుట్టెను. ఈతఁడు పరమపుణ్యుఁడని విఖ్యాతుఁడయ్యెను. అనాధృష్టి కనకవృష్ణుఁడు పుట్టెను. శ్వఫల్కదేవునకు గాంధారినందనుఁడు పుట్టెను. ఈతఁడే యేకలవ్యుఁడనుపేరితో నిషాదులచేఁ బెంపఁబడి వర్ధిల్లెను. పరీక్షాపుత్రుఁడగునక్రూరదేవుఁడపుత్రికుఁడగునశ్వనుఁడనుపుత్రునకుఁ దనతనయుఁడగుకొఁకుని దత్తునిగాఁ జేసెను. విష్వక్సేనుఁడను గంధారునకుఁ దనసుతులగు చారుదేష్ణుఁడు, సుదేష్ణుఁడు, పాంచాలుఁడు మొదలగువారిని దత్తులుగాఁ జేసెను. అందు కనిష్ఠుఁడు కౌక్షేయుఁడు. మహాబాహుఁడగునాతనిపెంపు నహాసత్రివాయసము లనుగమించుచుండును. యుద్ధము నేయకుండ నాతఁడు రణరంగమును విమర్దుఁడుగాఁడు. కనకమునకు తంత్రిజిత్తు, తంత్రిపాలుఁడు ననునిరువీరసుతులుదయించిరి. శ్యామునకు శమీకుండు పుట్టి రాజయ్యెను. భోజవంశీయుఁడగు నింద తొలఁగించుకొనుటకై యాతఁడు రాజసూయమును గావించెను. అతనికి శతృజిత్సూచనుఁడగు నజాతశత్రుఁడు పుడయించెను.

ఇఁక నమచేనవంశమునుగూర్చి చెప్పెదను. పృష్ణిసంబంధమగు వంశత్రయమును, నాభాపరిశాఖలచే విస్తరిల్లెను. ఈమూఁడువంశములు

లును బరాక్రమవంతములైనవియే. అందెన్నఁడు నసగ్ధంబు లేకుండు
ను. వసుదేవునకు పౌరవి, రోహిణి, మదిర నైశాఖి, భద్ర, సహదేవ,
శాంతిదేవ, శ్రీదేవి, దేవరక్షిత, వృకదేవి, ఉపదేవి, దేవకి మొదలుగా
గల చతుర్దశపరిధానపత్నులు గలరు. వీరికి సుతనువు బడబ యను ని
ద్దఱుపరిచారిక లుండిరి. వసుదేవునకు దేవకి యేడవభార్య; బౌద్ధకనం
దన యగురోహిణి జ్యేష్ఠపత్ని. వసుదేవునకు రోహిణియందు రాముఁ
డు, శరణ్యుఁడు, శఠుఁడు, దుర్దమునఁడు, దమనుఁడు, శుభ్రుఁడు, పిండా
రకుఁడు, ఉశీకరుఁడు మొదలగుపుత్త్రులును, చిత్ర యనుపుత్రికయుఁ
గలిగిరి. ఈచిత్రయే తరువాత సుభద్రానామముచే విఖ్యాత య
య్యెను. మఱియు వసుదేవునకు దేవకియందు మహాయశుం డగుశౌరి
యుదయించెను., రామునకు రేవతియందు నిశఠుఁ డనుకుమారుఁడు గ
లిగెను. పార్థునకు సుభద్రియం దభిమన్యుఁ డుద్భవించెను. అకూరి
నకు కాశికన్యయందు సత్యకేతుఁడుపుట్టెను. వసుదేవునిభార్యలలో నే
ష్టురు మహాభాగ్యవతులై యుండిరి. అందు శాంతిదేవకు భోజుఁడు,
విజయుఁడు నను నిద్దఱుసుతులును, సునామకు వృకదేవుఁడు గదుఁడు
ననునిర్వురు తనయులును, వృకదేవి కవగాహుండును జనించిరి.

త్రిగర్తరాజనందన యగుజిజ్ఞాస శిబిరారాయణికి భార్య యయ్యె
ను. ఆరాజునకుఁ బుత్త్రిసంతానములేక తనభార్యయందు సంతానము
నుత్పాదింపఁజేయుటకై గార్గ్యమునీంద్రుని నియోగించెను. కృష్ణాయ
సప్రతిముం డగునమ్మునీంద్రుఁడును బంద్రోంను నత్సరములు దనపౌరు
షమును వినియోగించి విఫలుండై కోపాతిరేకంబున నొకగోపకన్యను
బరిగ్రహించి పరివర్తింప నారంభించెను. ఆమె శూలపాణినియోగం
బున గోపభామినియైయున్న యుక యప్సరస్సుందరి. ఆమె గార్గ్యము
నికి భార్యయై కాలయవనుండనుపుత్త్రుం గాంచెను. ఆకాలయవనుని

పూర్వార్ధశరీరము సువ్యక్తమై యుండెను. సింహపరాక్రముఁ డగునక్రూ
మారుఁడు జన్మించినదిమొదలుగ నయ్యాపుత్త్రికుండగురాజుచేఁ బెంపఁ
బడుచుండెను. క్రమముగా నాతఁడు రాజయ్యెను. ఒకప్పు డాతఁడు
నారదుం గాంచి పరాక్రమవంతులగుయోధులంగూర్చి తెలుపవలయు
ననిప్రార్థించుటయు నారదుం డాతని కంధకవృష్ణినంశములరాజులం
గూర్చి చెప్పెను. అప్పుడు కాలయవనుం డఖౌహిణీసేనాపరివృతుం
డై మథురాభిముఖంబుగ యాత్రి గావించి వృష్ణ్యంధకవీరులకడకు
దూతం బంపించెను.

అప్పు డావీరులందఱును గాలయవనభయంబునఁ గృష్ణునితోఁ
గలిసికొని మంత్రాలోచనంబు గావించి యిట్టిసమయమున నగరమును
విడిచిపోవుటయే యుత్తమమని నిశ్చయించుకొనిరి. తుద కట్లే జరిగె
ను. వారందఱును మథురానగరమును విడిచి మహాదేవు నర్చించి ద్వా
రావతీనగరమునఁ బ్రవేశించి యందు సుఖనివాసముం గావించిరి.—
జితేంద్రియుండును, నిశ్చలచిత్తుండునై యీపవిత్రచరిత్రమును బ్రతి
పర్వమునందును వినువాఁడును, వినిపించువాఁడును విద్వాంసుఁడై సు
ఖియై యుండఁగలఁడు.

—♦ వృష్ణివంశనిరూపణము. ♦—

క్రోష్టునకు వృజినీవంతుఁ డను నింకొకతనయుఁడు గలఁడు. ఆ
తనికి స్వాహయు, ఆతనికి ఉషద్గుండును జనించిరి. అయ్యుషద్గురుండు
పుత్త్రార్థియై బహుదక్షిణాన్వితంబు లగుననేకయజ్ఞముల నాచరించి చి
త్రరథుం డనునొకతనయుం గాంచెను. సత్కర్మనిరతుం డగునాచిత్ర
రథునకు శశిబిందుఁడు పుట్టి రాజర్షియై యనేకయజ్ఞములఁ గావించెను.
ఆతనికి పృథుశ్రవుండును, ఆతని కంతరుండును, ఆతనికి సుయజ్ఞుండును,

ఈతని కుషతుండును, ఆతని కరిందముం డగు శినేయుండును, ఆతనికి రాజ్యమగుమరుతుండును, ఆతనికి కంబళబ్రహ్మయు జనించిరి. కంబళబ్రహ్మ పుత్రకామేష్టి చేసి రుక్మకవచుం డనుతనయుం గాంచెను. ఆతడు రణరంగముల నిశితశరంబులచే శతసహస్రాధికవీరయోధులనిర్జించి విజయలక్ష్మీలాభముం గాంచెను. ఆతనికి పరిజితుండు పుట్టెను. ఆతనికి రుక్మేషుండు, పృథురుక్ముండు, జ్యామఘుండు, పాలితుండు, హరితుడునునై దుగురుసుతు లుదయించిరి. వీరందఱిను మహోపరాక్రమవంతులై యుండిరి. అందు పాలితునకును, హరికిని దండ్రి విదేశరాజ్యములు నొసంగెను. రుక్మేషుండు తనభ్రాతయగుపృథురుక్మునితోడ గలసి స్వరాజ్యమునం దధికారమును స్థాపించుకొనిరి. ఆయన్నెదమ్ములలో పెద్దయు నేకసై సోదరుండగు జ్యామఘుని రాజ్యమునుండి వెడలగొట్టిరి.

పరిశాంతచిత్తుడగుజ్యామఘుండు పోయి యొకతపోవనమున నివసించి యుండెను. అచ్చట సాతంమ బ్రాహ్మణులచే బోధితుండై శరశరాసనంబులగ దాల్చి ధ్వజోపేతం బగురథము నధిరోహించి దేశాంతరమునకై పోయి నర్మదానదీతీరంబునఁ గల మేకలానగరమును, మృత్తికావతీపురమును వశపఱచుకొని ఋక్షవంతంబను పర్వతమును జయించి శుక్తిమతీనగరమును రాజధానిగాఁ జేసికొని సుఖముగా రాజ్యము చేయుచుండెను. ఆతనిభార్య యగుశైబ్య మహోపలిపరితయై యుండెను. ఆమె కెట్టిసంతానమును లేకుండెను. జ్యామఘుఁడొకప్పుడొక యుద్ధమునందు సంపూర్ణవిజయము నంది యొకకన్యకను సంపాదించి భార్యచెంతకు వెంటఁబెట్టుకొనిపోయి సంతసిస్తుండై యీబాలిక నీకోడలు గాఁగలదని చెప్పెను. ఆమాట విని రాజమహిషియగు శైబ్య, "నాథా! ఎవరికోడలు?" అని ప్రశ్నించెను. నీకుఁ గుమారుఁడు

గలిగినచో నీమె యీతనిభార్య యగునని జ్యామఘుఁడు చెప్పెను. ఆకన్య యప్పటినుండి మహాతపంబు గావించుచుండెను. ఇట్లుండ వాళికంబున శైబ్య యొకకుమారుం గనియెను. ఆతఁడు విదర్భుం డను నామముచే విఖ్యాతుం డయ్యెను. ఆతఁడు తనతండ్రిచేఁ గొనితేఁబడిన యాకన్యకను బెండ్లియాడి యామెవలన క్రిథుఁడు, కౌశికుఁడు ననునిరుపురుపుత్త్రులం గాంచెను. వారిరువురును విద్వాంసులును, శూరులును, రణకోవిదులు నై యుండిరి.

విదర్భునకు భీముం డను నింకొకసుతుండు గలఁడు. ఆతనికి కుంతియు, ఆతనికి ధృష్టుఁడు, ఆతనికి ఆవంత్యుఁడు, దశార్హుఁడు, విమహారుఁడు ననుముగ్గురుసూనయులును గలిగిరి. అందు దశార్హునకు వ్యోమముఁడు, అతనికి జీమూతుఁడు, అతనికి వికృతి, అతనికి భీమరథుఁడు, అతనికి నవరథుఁడు, అతనికి దశరథుఁడు, అతనికి కేకుని, అతనికి కరంభుఁడు, అతనికి దేవరాతుఁడు, అతనికి దేవక్షత్త్రిఁడు, అతనికి వృద్ధక్షత్త్రిఁడు, అతనికి దేవమీఢుషుం డగుమధుండును జనించిరి. ఆమధుండు మధుభాషియై మధువంశమునకుఁ గర్తయయ్యెను. అతనికి వైదర్భి యను భార్యవలన పురుద్వంతుం డను తనయుండును, జతుర్వాకి యనుసత్పుత్రివలన సర్వగుణసంపన్నుం డగు సత్వానుండు జనించిరి. ఆతనినుండియే కృష్ణుఁను లగుసాత్వతు లావిర్భవించిరి. ఇది జ్యామఘువంశవృత్తాంతంబు. దీని నాలించుచారు సంతానవంతులును, సుఖవంతులు నగుదురు.

మధుసంజ్ఞుం డగుసత్వానునకు కౌసల్య యనుభార్యయందు మహాబలసంపన్నులగు కొందఱుసూనయులు గలిగిరి. అందు భాగినుఁడు, భజమానుఁడు, విన్ష్యుఁడు, దేవాభృథుఁడు, అంధకుఁడు, వృష్ణి యనువారు పరిధానులు. వీరిలో నలుగురివంశము లీపురాణమున వర్ణింప

బడినవి. భజయూనునకు బాహ్యక, ఉపబాహ్యక యనునిద్దఱు భార్య గలరు. అందు బాహ్యకకు క్రిమి, క్రమణుఁడు, ధృష్టుఁడు, శూరుఁడు, పురంజయుఁడు ననువారును, ఉపబాహ్యకు అయుతాజిత్తు, సహస్రజిత్తు, శతాజిత్తు, దాసకుఁడు ననువారును జనించిరి. రాజగుదేవాబృధుండు సత్త్వగుణసంపన్నుం డగుపుత్త్రుం గోరి యనేకయజ్ఞములను దపంబును గావించెను. అతఁడు పర్ణాశుంజై నదీజలంబులను స్పృశించుచుఁ గొంతకాలము తపంబు చేసెను. నిరంతరసంస్పర్శవశంబున నానదీమతల్లి యాతనియెడల నతిప్రీతయై యాతనికి శుభసంపాదనంబు గావించుటకై యనేకవిధంబుల నాలోచించి యేయుపాయమును నిశ్చయించుకొనఁజాలక పోయెను. ఆతనికి భార్యయై యాతని వలన సత్పుత్త్రునిం బడయఁగలుగునంతటి భాగ్యవతి యగుకన్యక యెవ్వతెయు నవ్వాహినీదేవికి గోచరింపలేదు. అప్పు డాదేవి నేనే యాతనికి భార్య నయ్యెద నని నిశ్చయించుకొని పరమసుందరకుమారీరూపముం దాల్చి యానరనాథునిం జేరి యాతనిఁ బతిగా వరించెను. ఉదారహృదయుం డగు దేవాబృధుం డామెను భార్యగాఁ బరిగ్రహించెను. పదిమాసములనాఁటి కామె మహాతేజస్సంపన్నుఁ డగుబభ్రుండును నొక తనయుం గాంచెను.

పురాణజ్ఞులగువా రీబభ్రువంశముల గూర్చియు, దేవాబృధుని గుణములం గూర్చియుఁ బ్రశంసించియుండిరి. "నరశ్రేష్ఠుం డగు దేవాబృధునియు, మహాత్ముం డగుబభ్రునియు గుణకీర్తులను దూరము నుండి మేమెట్లు వినియుంటిమో సవిూపమునకు వచ్చి యట్లే కనియుంటిమి. వీరివంశమునందు షట్సప్తషష్టిసహస్రపురుషపర్యంతమును అమరత్వసిద్ధి యయ్యెను. ఈవంశీయులగురాజు లందఱును బుద్ధియందును, ధనుర్విద్యయందును, దానమునందును, యజ్ఞాచరణమునందును,

బ్రహ్మనిష్ఠయందును బ్రధానుడై యుండిరి—" అంధకులనిలయందు కాశ్య దుహిత కుమారుడు, భజమానుడు శశకుడు, బలబర్హి యను నలు గురుతనయులం గాంచెను. అందు కుకురునకు వృష్టియు, ఆతనికి కపోతముడు, ఆతనికి తివిరి, ఆతనికి పునర్వసుడు, ఆతనికి అభిజిత్తు, ఆతనికి ఆహుకుడు, కాశిహుకుడు ననుకవలును జనించిరి. అయ్యాహుకుం డశీతికవచధారియై యుద్ధమునకుం బోవుచుండె ననియు, నీతనివంశమున భూరిదాతలు, శతసహస్రపరమాయుష్కులు, విశుద్ధకర్మలు, యజ్వలు గానివారు లేనేలేరనియు, నందఱును బూర్వదిగ్విలసింతం బగుభోజరాజ్యము నాకర్మించుటకుం బ్రయత్నించువారేయనియు, నందఱును రథగజతురగపదాతిసేనాపరివృతులై యుద్ధయాత్రలంగావించి విజయలక్ష్మీసనాథులైనవారేయనియు, నీవంశమువారిచేతనే భోజరాజులు సింహాసనచ్యుతులగుచుండిరనియు నభిజ్ఞులు కీర్తించియున్నారు.

అంధకగణంబులు తమసోదరి నవంతీశ్వరునకు సమర్పించియుండిరి. ఆహుకునకు కాశ్యయనుభార్యయందు దేవకుడు, ఉగ్రసేనుడు ననునిరువురుపుత్త్రులు గలిగిరి. అందు దేవకునకు దేవవానుడు, ఉపదేవుడు, సుదేవుడు, దేవరక్షితుడు ననుపుత్త్రులును, దేవకి, శాంతిదేవ, సుదేవ, దేవరక్షిత, సృకదేవి, ఉపదేవి, సునామ యనునేడ్గురు పుత్త్రికలును గలిగిరి. ఆతఁడాపుత్త్రికలను వసుదేవున కిచ్చి పెండ్లిచేసెను. ఉగ్రసేనునకు కంసుడు, న్యగ్రోధుడు, సునాముడు, కంకుడు సుభూమిడు, రాష్ట్రపాలుడు, సుతనుడు. అనావృష్టి, పుష్టిమంతుడు ననుతోమ్మిదిపుత్త్రులును, కంస, కంసవతి, సుతను, రాష్ట్రపాలి, నరాంగసయనుకంక యను నేడుగురుతనయలును గలిగిరి. అందఱికంటెను గంసుడే జ్యేష్ఠుడు. ఉగ్రసేనుడు తనసంతతితోఁగూడ భోజకుకురవంశీయుఁడయ్యెను. ఈభోజకుకురవంశచరిత్రమును స్మరించువాఁడు బ్రజాపతుఁడై వంశసన్నతుండగును.

—♦ స్వాయంభువకచరిత్రము. ♦—

మునివరులారా! భజమానునకు రథిక శ్రేష్ఠుఁడగువిదూరథుఁజేసెను, ఆతనికి మహాబలుఁ డగురాజాధిదేవుఁడను జనించిరి. ఆరాజాధిదేవునకు వీర్యవంతులగు దత్తుఁడు, అతిదత్తుఁడు, శోణాశ్వుఁడు, శ్వేతవాహనుఁడు, శమి, దండశర్మ, దంతశకుఁడు, శత్రుజిత్తు ననుతనయులును, శ్రీవణ, శ్రవిష్ఠయుతనయులును బుట్టిరి. అందు శమికి ప్రతిశ్రుతుఁడును, ఆతనికి స్వాయంభోజుఁడును, అతనికి భదికుఁడును జనించిరి. భదికునకు మహాబలపరాక్రమసంపన్నులగు కృతవర్మ, శతధన్వుఁడు, దేవాంతుఁడు, నరాంతుఁడు, భీమకుఁడు, ప్రతరణుఁడు, సుదాంతుఁడు, అతిదాంతుఁడు, నికాస్యుఁడు, కామవంభుఁడు ననుబహుపుత్త్రులు గలిగిరి. అందు దేవాంతునకు విద్వాంసుఁడగుకంబళబర్హిపుట్టెను. అతనికి, అసమౌజుఁడు, కామసౌజుఁడు ననువారు జనించిరి. అసమౌజుఁడపుత్త్రికుఁడై సుదంష్ట్రుఁడు, సుచారుఁడు, కృష్ణుఁడు ననుముప్పురిని దత్తులుగాఁ జేసికొనియెను. వీరందఱు నంధకవంశీయులైరి.

క్రోష్టునకు గాంధారి, మాద్రి యను నిరుపురుపత్నులుండిరని యిదివఱకే చెప్పియుంటిని. అందు గాంధారికి మహాబలుఁ డగుననమిత్త్రిఁడను నేకపుత్త్రుఁడు జనియించెను. మాద్రికి యుధాజిత్తుపుట్టెను. ఆతనికి దేవమీఢుఁడు జనియించెను. అమిత్రవిజయుఁడగుననమిత్త్రునకు నిఘ్నుఁడును, ఆతనికి ప్రసేనుఁడు, సత్రాజిత్తు ననునిద్దఱుతనయులును గలిగిరి. ప్రసేనుఁడు ద్వారకాపురంబున నివసించియుండెను. రథికశేఖరుఁ డగు సత్రాజితుఁ డొకనాఁడు నిశావసానంబున సూర్యోపస్థానంబు గావించుటకై రథారూఢుఁడై నదీతీరంబునకుఁ బోయి జలస్పర్శనంబు సేయుచు సూర్యోపాసనంబు నిర్వర్తించుచుండెను. అసమయంబున భగవానుఁడును, దేవోపయుక్తుఁడు నగువివస్వంతుఁడు నిజ

భక్తిపూర్వకముగ డాల్చి యాతనిసమ్ముఖమున సాష్టాంగపడెను.

అప్పుడు సత్రాజిత్తు సమీపస్థితుండగుసూర్యదేవు నుద్దేశించి యోపాస్యమూర్తివైన ! గగనభాగంబున జ్యోతిర్మండలమధ్యస్థ నగుచున్న నేను నిత్యకర్మమును సంపర్శించుచునే యుంటిని, నాయందు మిత్రభావం బుంతో పచ్చి దర్శనంబిచ్చినయప్పటినీమూర్తియందు నీసఖుండనగునా కెట్టిదేహంబును గానవచ్చుట లేదు. అనుటయు నప్పుడు సూర్యభగ వానుండు తనకంఠమునందలి స్యమంతకరత్నమును దీసి దాచినాచెను. అప్పుడు సౌమ్యమూర్తియై యున్నపరిపాకుతనిదివ్యమోహనాకృతిం గాంచి సత్రాజిత్తు ప్రీతుండై ముహూర్తమాత్రము తెప్పరిల్లకుండ నట్లే చూచుచుండెను. అనంతరము సూర్యదేవుండు గమనోద్యుక్తుం డగుటయు సత్రాజిత్తు వినీతుండై మహాత్మా ! దేనిప్రభావముచే నీవీ లోకము సంతసను బ్రీకాశింపఁజేయఁగలుగుచుంటివో యట్టిదివ్యరత్న మును నీవిప్రుండ నగునాకుఁ బ్రసాదింపనలయు ననిప్రార్థించెను. భా స్కరుండును బ్రీతుండై యాతనికి స్యమంతకరత్నము నొసంగుటయు దానిం గైకొని పరమానందముతో సత్రాజిత్తు నిజనగరంబునకుఁ బ్రీతి శించెను.

ఆతనిపురప్రవేశసమయంబునఁ జూరులంబటిను "ఇదిగో! సూర్యుఁడు వచ్చుచున్నాఁడు" అనిపల్కుచు వెంబడింప సారంభించిరి. అమణిప్రభావముచే సత్రాజిత్తు తనపురంబునను, నంతఃపురంబునను బనేకచిత్రక్రియలం గావించుచుండెను. కొంతకాలమునకుఁ బిమ్మట సత్రాజిత్తు తనసోదరుఁడగుసత్రేనుసంబలిప్రీతిచే నాదివ్యరత్నము నాత ని కొసంగెను. క్రమముగా సమ్మణి వ్యష్ణ్యంధకనివాసంబులయందు తనకవష్టమున గురియించుచుండెను. ఆరత్నప్రభావముచే నాదేశంబు నందు బ్రజన్యుండు యథాసమయంబున వర్షించుచుండెను; ప్రజలతో

సంపత్సమృద్ధులు లేకుండెను. ఎల్లయెడల శాంతిసుఖంబులు వర్ధిల్లుచుండెను. అంతట గోవిందుం డగుకృష్ణునకు దానిని గ్రహింపవలయు ననుకోరిక గలిగెనుగాని లాభము లేకపోయెను. బలవంతముగఁ గైకొనుటకు సమర్థుండయ్యెను నాతఁడన్నుఁ గావించుట కిష్టపడఁడయ్యెను.

ఇట్లుండ నొకప్పుడు ప్రసేనుం డమ్మణిచే నలంకృతుండై వేఁట కై వనంబునకుం బోవ్రుటయు మణిలోభముచే నొకసింహ మాతని వధించి రత్నముం గైకొనిపోవుచుండఁగా ఋక్షరా జాపంచాననమును సంహరించి యమ్మణిని గ్రహించి గిరిగుహామధ్యంబునఁ బ్రవేశించెను. అనంతరము ప్రసేనుండు వనంబున మరణించినవృత్తాంత మెల్లరికిని దెలియవచ్చెను. పూర్వము కృష్ణుం డమ్మణిని గోరినవాఁ డగుటచే మణిలోభంబున నాతఁడే ప్రసేనుని రహస్యముగ వధించి మణినపహరించియుండు నని వృష్ణ్యంధకగణంబులందఱును సందేహపడఁదొడంగిరి. ధర్మాత్ముం డగుశ్రీకృష్ణదేవున కీవిషయముసం దెట్టిసంబంధమును నిజముగా లేకపోయినను ప్రజలందఱు నకారణముగ నాతని ననుమానింప నారంభించిరి.

ఈయపయశంబును సహింపఁజాలక శ్రీకృష్ణుండు చింతితుండై యెట్లయిన నారత్నమును మరల సంపాదింతుమని ప్రతిజ్ఞగావించి ప్రసేనుండు వేఁటకుఁ బోయినవనంబునుగూర్చి విశ్వస్తులగుననుచరులతోఁ గూడి పోయెను. అట్లు పోయి శ్రీకృష్ణుండు ఋక్షనగంబును, వింధ్యాచలమునందును బలుతావుల వెదకి వెదకి పరిశ్రాంతుండై తుదకశ్వసహితంబుగఁ జచ్చిపడియున్న ప్రసేనుం గాంచి యాతనిచెంత నమ్మణిం గానక యాతనితోఁచుకదూరంబునఁ బడియున్న సింహకళేబరముం గనుఁగొని యదియొకఋక్షంబుచే నిహతంబై నట్లు గ్రహించి పదవిహ్నంబులంబట్టి యాఋక్షరాజంబున్న గుహాద్వారముకడకుఁ బోయె

ను. అప్పు డాగుహామధ్యమునుండి యొకయువతికంఠస్వరము వినవచ్చు టయు నాతఁ డాశ్చర్యపడియెను. ఆగుహలో నొకదాది జాంబవంతుని పుత్త్రి నెత్తికొని స్యమంతకమణి యాతనిచేతి కిచ్చి యూడించుచు వత్సా! ఏమువనలదు. ఓసుకుమారా! ఒకసింహము ప్రసేనుని వధించినది. నీతండ్రి యగుజాంబవంతుఁ డామృగేంద్రమును సంహరించి యీరత్నమును గ్రహించి తెచ్చియున్నాఁడు. ఏమునకుము. ఈమణి రాజము నీదియే" అని చెప్పి యుపలాలించుచుండెను.

భగవానుం డగుశ్రీకృష్ణుం డీవాక్యముల నాలకించి యాగుహా ద్వారంబున బలరామసహితంబుగ యాదవులను నిలువనియోగించి తానాగహ్వారమధ్యంబునఁ బ్రవేశించెను. జాంబవంతుం డాతనిం గాంచి క్రుద్ధుండై యుద్ధమునకుఁ దలపడియెను. క్రమముగా నయ్యిరువుర కు నతిఘోరం బగుబాహుయుద్ధ మారంభ మయ్యెను. అట్లిరువదియొక్కదినంబువఱకును మహారణము జరుగుచునే యుండెను. బలదేవుండు యాదవవీరులతోఁగూడ బిలద్వారంబునఁ గొంతకాల ముండి శ్రీకృష్ణుం డెంతకును రాకుండుటచే నాతఁడు మడిసియుండు నని యెంచి యటగొందఱుయదుకుమారుల నుంచి మగిడి ద్వారకాపురంబునకు వచ్చి శ్రీకృష్ణమరణవార్త విచారముతో నెల్లవారికిని దెలియఁజేసెను.

కృష్ణుండును గొన్నాళ్ళకు జాంబవంతుని విజితుం గావించి యాతనిపుత్త్రికామణితోఁగూడ నాత్మవిశుద్ధికొఱకు స్యమంతకమణిని బరిగ్రహించి జాంబవంతు ననునయించి బిలద్వారంబు వెలువడి వినీతు లగుసహచరులతోఁగూడ మరల ద్వారకాపురంబునఁ బ్రవేశించెను. ఇట్లచ్యుతుండు స్యమంతకమణిని మరల సంపాదించి తెచ్చి యాత్మకళంకమును బాపుకొని సకలసాత్వతగణంబుల సమ్ముఖంబునను సత్రాజిత్తున కారత్నమును సమర్పించెను. శ్రీకృష్ణుం డీవిధముగా లో

— ♦ స్యమంతకపుసస్సంగ్రహము. ♦ —

సత్రాజిన్నందన యగుసత్యభామను బాలకాలమునుండియు నక్రూరుఁ డడ్డంచి యుండెను. కాని యాతనికోరిక నెఱవేఱలేదు. స్యమంతకమణిసహితముగ నామెను సత్రాజిత్తు శ్రీకృష్ణున కర్పించెను. అక్రూరుం డొప్పుయిన నాతనిస్యమంతకము నపహరింపవలయు ననియు వకాశమునకు వేచి యుండెను. ఒకప్పుడు రాత్రివేళ శతధన్వుండు సత్రాజిత్తుండంపి యామణి నెత్తుకొని వచ్చి యక్రూరుని కర్పించెను. ఈసంగతి యితరులెవ్వరితోడను జెప్పవనని శతధన్వునిచే శపథము చేయించుకొని యక్రూరుం డారత్నమును గైకొనియెను. మఱియు నీమణిప్రభావమువలన నింతటినుండి ద్వారకాపురమే మనవశమగునునియు, శ్రీకృష్ణుండు దెప్పించిన నిన్ను నిగ్రహింపఁ బ్రయత్నించినచో నేను నీపక్షముండెద ననియు నక్రూరుండు శతధన్వునకు ధైర్యము చెప్పెను. మఱియొకనాఁడు సత్రాజిత్తు పిత్రుమరణంబున కత్రి ముఖ్యుఁడై రథారోహణము గావించి వారణావతంబునకుం బోయెను. అప్పుడు శ్రీకృష్ణుండు దచ్చటనుండెను. సత్యభామ యొప్పుచుఁ దనతండ్రిని శతధన్వుఁడు వధించినవృత్తాంత మంతయును శ్రీకృష్ణునకు నివేదించెను.

అన్నంతఁ గొంతసేటికించి శ్రీకృష్ణుండు బలరామునిం దోడ్కొని తత్పురికిఁ గదలి వనంబుల ద్వారకానగరంబున కరుదెంచి యుగ్రజుండగుబలాయుధుఁ గాంచి "ఆర్యా! సింహము ప్రసేనుని, సత్రాజిత్తును శతధన్వుఁడును నిహతులం గావించిరి. స్యమంతకము నాకుఁ బ్రాప్తించినదగుటచే నేను దానికిఁ బ్రభుండ నైతిని. కావున నీవిప్పుడు వేగమ రథారోహణంబు గావింపుము. మహారథుండగుభోజసందనుని వధించి యమ్మణిం గైకొని దానికధికారుల మగుదము. అని చెప్పి యాతనితోఁగూడి శ్రీకృష్ణుండు శతధన్వునిపైఁ గొత్తిపోయెను. శతధన్వుండును దనకక్రూరుండు

సహాయుఁడై వచ్చునని యెదురుచూచెను గాని యేమియు లాభము లేకపోయెను. శ్రీకృష్ణునిమహాసంరంభముం జూచి యక్రూరుండు భయపడి సమస్థం డయ్యెను శతధన్వునిపక్షమునఁ జేరఁజాలకపోయెను. అందుచే శతధన్వుండు భయభ్రాంతుఁడై యాత్మరక్షణంబున కొకయుపాయము నాలోచించుకొనియెను. ఆతనికి శతయోజనగామియగు హృదయ యనునొకయాఁడుగుఱ్ఱము గలదు. దానిసథికోహించిపోయి యాతఁడు శ్రీకృష్ణునితో యుద్ధము చేయ నారంభించెను. ఆగుఱ్ఱము చాలదూరము నడచి యలసియుండుటయుఁ, దనరథము సుదృఢంబై యుండుటయుఁ గనుఁగొని కృష్ణుండు విజయోత్సాహుఁడై శతధన్వుని మర్దింప నారంభించెను. కృష్ణుని విక్రమంబు సహింపఁజాలక శతధన్వుండప్పుడు హయసహితముగఁ బలాయితుం డగుటయుఁ గృష్ణుం డాతనిఁ దఱుముకొనిపోవఁదొడంగెను. క్రమముగా నతిశ్రమం బగుటయు నాగుఱ్ఱము పథిమధ్యమునందే మృత్యుముఖంబునఁ బడిపోయెను.

ఆయవకాశముం గాంచి శ్రీకృష్ణుండు బలరాముం గాంచి "అగ్రజా! నీవిచ్చట నుండుము. మనగుఱ్ఱంబులుగూడఁ జాల సలసియున్నట్లుగనఁబడుచున్నవి. నేను పాదచారినై పోయి శతధన్వుని వధించి యమ్మణిని సంగ్రహించికొని వచ్చెదను" అని చెప్పి దివ్యాస్త్రధారి యగు నచ్యుతుండు పదగమనంబున మిథిలాభిముఖుండై పోయి శతధన్వు నాక్రమించి నిహతుం గావించెను. కాని స్యమంతకమణి యాతనియొద్ద నగపడకుండుటచేఁ గృష్ణుండు విఫలప్రయత్నుండై మరలి వచ్చెను. బలరాముం డాతనిం గాంచి మణినింగూర్చి యడిగెను. కృష్ణుండు మణి యాతనికడ లేదని చెప్పుటయు హలాయుధుండు కృష్ణుండై నీవునాసోదరుండవుగాన నిన్ను క్షమించితిని. నీస్వభావము తెలిసినది. పోనిమ్ము! నీవే యనుభవింపుము. నీకు శుభమగుఁగాక! నేనిఁక బోయెదను.

నాకు నీతోఁగాని, వల్లిగణంబుతోఁగాని ద్వారకానగరముతోఁగాని యెట్టిప్రయోజనంబును లేదు. అని యుగ్గడించి యరిందముం డగుబల రాముండు మిథిలానగరంబునకుం బోయెను. మిథిలేశ్వరుండును వివిధో పహారంబులచే బలరాము నభ్యర్థించి తనయొద్దనుంచుకొనియెను.

ఇట యక్రూరుండు నిరంతరయజ్ఞదీక్షితుండై బహువిధయజ్ఞం బులఁ గావింప నారంభించెను. యశస్వియు, విజ్ఞుండు నగు నాతఁడు స్యమంతకమణిమూలంబునఁ బ్రాణంబుల విడువవలసివచ్చునేమో యనుభయంబుచే నాత్మరక్షార్థము దీక్షామయదివ్యకవచముం దాల్చి యజ్ఞభూమిం బ్రవేశించెను. స్యమంతకరత్నమువలననుత్పన్నంబగుభూ రిధనంబుతో ధర్మాత్ముం డగునాతఁడు షష్టివత్సరపర్యంతము ననేకయజ్ఞ ములం గావించెను. ఆయజ్ఞములం దన్నదానంబువలనను, ధనకనకాది భూరిదానంబులవలనను సద్ధ్రులకుఁ దీఱనికోరికలు లేకుండెను. సర్వోత్త! త్తమంబులగునయ్యజ్ఞంబులకు "అక్రూరయజ్ఞము" లను నామముపై సిద్ధంబయ్యెను. మహారాజగుమరోధనుండాసమయమునండే మిథిలాన గరమున బలరాముని యొద్ద గదాయుద్ధవిద్య నభ్యసించెను.

అనంతరము మహాత్ముండగుశ్రీకృష్ణుండు బంధులగు యదువృ ష్ణిభోజాంధకులతోఁగలసిపోయి బలరాముని బ్రసన్నుం జేసికొని మర ల నాతని ద్వారకానగరమునకుఁ దోడ్తెచ్చెను. నిద్రించుచున్న సత్రా జిత్తును జంపించుటకుఁ గారణుండైన మహాబలుండు డగుశతధన్వుండు కృష్ణభయంబుచే నంధకగణసహితుండై ద్వారకానగరమును బరిత్య జించిపోయెను. కృష్ణుండు డిది యుంతయు నెఱింగియుండియు, జ్ఞాతిభేదం బగునసూయచే నాతని నుపేక్షించి యుండెను. అక్రూరుండు ద్వారకను విడిచినప్పటినుండియు నటు యనావృష్టిసంభవించెను. దేశము నందును, రాజ్యమునందును ననేకవిధములగునష్టకష్టములు సంప్రాప్త

ము లయ్యెను. అప్పుడు కుకురాంధకగణంబు లక్రూరుని బ్రబసన్నుం జేసికొని కృష్ణుఁ డాతని ద్వారకానగరంబునకుఁ దీసికొని వచ్చిరి. అది మొదలుగ ద్వారకానగరము పూర్వసమృద్ధిం గాంచి యుండెను. సుమ్మీ లభించెను.

అట్లు కొంతకాల మైనతరువాత నక్రూరుండు పాసుదేవునకుఁ బసయుండుఁ బ్రీతి గలుగుటకై తనమేనగోడలి నాతని కొసఁగెను. శ్రీకృష్ణుండును స్యమంతకమణి యక్రూరుని హస్తగతం బయ్యె నని యోగబలంబున గ్రహించి యొకనాఁడు సభామధ్యంబున నక్రూరుం గాంచి ఓఁపర్థిభూ! స్యమంతకరత్నరాజము నీయొద్ద నున్నదని నాకుఁ దెలియవచ్చినది. నీకు నాయెడల నిశ్చయనవ్యవసాయంబు వగుము. అమణిని మాల నాకిచ్చివేయుము. ఓయక్రూరా! అమణినిగూర్చి యబుధవచనంబులనుండి రాజుచున్ననాకోర్కిశానల మిప్పు డొక్కసారిగా మండుచున్నది. ఇంతకాల మైనతరువాత నిఁక సైఁచి యుండఁజాలను. సహింపఁగలయంతకాలము సహించి యుంటిని" అని పలుకుటయు మహామతి యగునక్రూరుం డాక్షణంబుననే పోయి యమ్మణిం దెచ్చి నకలబంధుసమక్షంబున నాసభామధ్యమునందు శ్రీకృష్ణునకు సమర్పించెను. తోడనే బలరామునిహృదయమునందలి సంశయతమము కూడఁ బోలఁగిపోయెను. శ్రీకృష్ణుని కీవిధముగా స్యమంతకమణి మాల లభించెను. శ్రీకృష్ణుండును మనోత్కుండగునక్రూరునిసత్ప్రభావమునకు సంతోషించి యూరన్నరాజమును మరల నాతనికే యిచ్చివేసెను. అక్రూరుండును సద్భావంబుతోఁ దానిం బరిగ్రహించి యుఁచితరించుకొని తత్ప్రభావముచే నంతరుమంతుండునుంబోలె విరాజిల్లుచుండెను.

❋ ❋ ❋ ❋ ❋ ❋

సప్తద్వీపవర్ణనము

మును లిట్లనిరి. సూతమునీంద్రా! మహాత్ముండవగునీవలన సనేకదివ్యచరిత్రములను విని యుంటిమి. పురాణకథాసుధారసము నెంతగ్రోలినను మాకుఁ దనివి తీఱకున్నది. సర్వజ్ఞా! ఇంక మాకీభూమండలముంగూర్చి సవిస్తరముగ వినిపింపు మని ప్రార్థించిరి. సూతుండిట్లనియెను. మునిశ్రేష్ఠులారా! మీకావిషయమును సంక్షేపముగవర్ణించెదను. ఇదియంతయును సవిస్తరముగఁ గీర్తించుటకు శతవత్సరంబులైనను జాలవు. ఈభూమండలంబున జంబూద్వీపము, ప్లక్షద్వీపము, శాల్మలద్వీపము, కుశద్వీపము, క్రౌంచద్వీపము, శకద్వీపము, పుష్కరద్వీపము, నను సప్తద్వీపములును, లవణసముద్రము, ఇక్షుసముద్రము, సురాసముద్రము, సర్పిసముద్రము, దధిసముద్రము, క్షీరసముద్రము, జలసముద్రము, నను సప్తసాగరంబులచేఁ బరివేష్టితములై యున్నవి. సమస్తద్వీపములకును జంబూద్వీపము మధ్యభాగమునందున్నది. అజంబూద్వీపమధ్యమునఁ గనకాచలము విరాజిల్లుచుండును. అది భూపద్మమునకుఁ గర్ణికవలె నొప్పుచుండును. దానికి దక్షిణంబున హిమవంతము, హేమకూటమును, నిషధంబును, ఉత్తరంబున, నీలము, శ్వేతము, శృంగి యను వర్షపర్వతంబులును గలవు.

జంబూద్వీపమునందు భరతవర్షము, కింపురుషవర్షము, హరివర్షము, రమ్యకవర్షము, హిరణ్మయవర్షము నొకదానికొనుకనొకటిగానున్నవి. హిరణ్మయవర్షంబునకుత్తరమున నుత్తరకురుభూములు గలవు. ఇలావృతవర్షంబున నాలుగుపర్వతంబులు గలవు. దానికిఁ బూర్వంబున మందరంబును, దక్షిణంబున గంధమాదనంబును, పశ్చిమంబున విపులంబును, ఉత్తరంబున సుపార్శ్వపర్వతంబును గలవు. అవియన్నియు బహువిధతరులతాసమాకీర్ణములై యుండును. జంబూవృక్షంబులచేత

నే జంబూద్వీపమునకుఁ బేరు గలిగెను. అందలిజంబూఫలములు మహా గజపరిమాణములై యుండును. ఆఫలరసంబుచేతనే జంబూనది యు ద్భవం బయ్యెను. అందలిపరిజలాజలపానంబు గావించి ఖేద దౌర్గంధ్య జరాప్లైకల్యాదులులేక సుఖంబుగా నుందురు. అనదియం దుదయించు టచేతనె స్వర్ణమునకు జాంబూనద మనుపేరుగల్గెను. మేరువునకుఁ దూ ర్పున భద్రాశ్వంబును, బశ్చిమంబునఁ గేతుమంతంబు ననువర్షంబులు గలవు. ఈరెంటికి నడుమనే యిలావృతవర్షం బున్నది. అరుణోదము, మహాభద్రము, అసితోదము, మానసము ననుచతుస్సరోవరంబులు పరిసిద్ధంబులై దేవదేవ్యంబులై యుండెను. శాంతవంతము, చక్రకుం జరము, కురరి, మాల్యవంతము వైకంకము మొదలుగునగంబులు మేరు వునకుఁ బూర్వంబునను, త్రికూట, శిశిర, పతంగ రుచక, నిషధాదిపర్వ తంబులు దక్షిణంబుననను, శిఖివాస, వైదూర్య, కపిల, గంధమాదన పరిముఖ్యశైలంబులు పశ్చిమంబుననను, శంఖకూట, ఋషభ, హంస, నాగ, కాలంజరాదిభూధరంబు లుత్తరంబుననను గలవు. మేరూపరిభా గంబున స్వర్గభూమియందు బ్రహ్మపురంబు విరాజిల్లుచుండును. దానికిఁ జుట్టును దిక్పాలకనగరంబులు గలవు. విష్ణుపదంబునుండి వెలువడి గం గాదేవి యీబ్రహ్మపురినలువంకలను ప్రవహించి స్వర్గభూమిని జేరు చుండును. అచ్చట గంగానది సీత, ఆలకనంద, చక్షు, భద్ర యను నాలుగుపాయలుగా నాల్గుపాయలై యుండును. అందు మొదటిపాయ పర్వ తప్రాంతమునుండి పైకిఁ బ్రవహించిపోయి భద్రాశ్వవర్షమధ్యంబున సాగర మున్ జేరుచుండును. రెండవపాయ దక్షిణముగఁ బోయి భారతవర్ష మును జేరి యేకుభాగములై సముద్రమునఁ గలియుచుండును. మూఁ డవది పశ్చిమముగఁ బోయి కేతుమాలవర్షంబున సాగరసంగతం బగు చుండును. నాలవది యుత్తరాభిముఖంబుగ నుత్తరకురుభూముల సంక్రా

మించి పోయి సముద్రమునం జేరుచుండును.

మాల్యవంతంబును, గంధమాదనంబును, నీలనిషధపర్వతంబులం బోలి విశాలములై యుండును. వానినడుమ గర్ణికలై మేరుశైలము నిరాజిల్లుచుండును. లోకశైలంబులను పర్వతంబులనెనుక భారతకేతుమాలభద్రాశ్వకురువర్షంబులు పత్రాకృతిని విలసిల్లుచుండును. గంధమాదన, కైలాసనగంబులు మేరువునకు బూర్వపశ్చిమంబుల జెలునంచుచుండును. నిషధపారియాత్రంబులు మర్యాదాశైలములు. నీలనిషధంబులు తుల్యపరిమాణంబులై పశ్చిమంబున విలసిల్లుచుండును. త్రిశృంగజారుధిపర్వతంబు లుత్తరవర్షపర్వతంబులు. ఇవి మేరువునకు నలువంకలను వ్యాపించి యండును. బారచుట్టునున్న కేసరాచలంబులు సిద్ధచారణసంసేవితములై యతివమనోహరములై యుండును. ఆ పర్వతద్రోణులయందు లక్ష్మి, విష్ణువు, అగ్ని, సూర్యుడు, ఇంద్రుడు మొదలగుదేవతల రమ్యనగరంబులు విరాజిల్లుచుండును. అందలిరమణీయగృహంబులయందు యక్షకిన్నరగంధర్వాదులు నివసించి యుందురు. అవి యన్నియుం బుణ్యాత్ములకు గమ్యంబులు. పాపాత్ములు తొల్లి జన్మములకైనను వానిని దర్శింపజాలరు.

శ్రీమహావిష్ణుండు భద్రాశ్వవర్షంబున హయగ్రీవాకృతిని, కేతుమాలావర్షంబున వరాహరూపమునను, భారతవర్షంబున గూర్మాకారమునను, కురువర్షంబున మత్స్యమూర్తిని, తదితరస్థానంబులయందు విశ్వరూపమును దాల్చి విరాజిల్లుచుండును. సనాతనుం డగుగోవిందుండు సకలేశ్వరుండై సకలాధారుండై సర్వత్ర వివిధరూపంబులతో విలసిల్లుచుండును. కింపురుషాద్యష్టవర్షంబులను శ్రీకళ్కేశభద్రాశ్వగతుడ్వీరహితంబులై రొప్పుచుండును. అందలిప్రజలందఱును సర్వదుఃఖవిముక్తులై నిరాతంకముగ జీవించుచుందురు. వారు పదిపండ్రింపువేల

మత్స్యకములు పరమాయుష్మగలవారై యుందురు. వారికి తృష్ణాపిపాసాదిబాధలు లేవు. అందు కృతత్రేతాదియుగభేదంబును లేదు. పూర్వోక్తంబులగుసప్తవర్షంబులయందును సప్తకులపర్వతంబులు గలవు. అందు నదీశతంబు లుత్పన్నంబులై ప్రవహించుచుండును.

—♦ భారతవర్షవివరణము. ♦—

సముద్రమున కుత్తరంబునను, హిమాచలమునకు దక్షిణంబునను భారతవర్షము తేజరిల్లుచుండును. ఇదియే భారతీయప్రజలకు నివాసభూమి. ఇది నవసహస్రయోజనపరిమితమైనది. స్వర్గాపవర్గకాములగువారి కండఱికును భారతవర్షమే కర్మభూమి. ఇందు మహేంద్రము, మలయము, సహ్యము, శుక్తిమంతము, ఋక్షము, వింధ్యము, పారియాత్రము నమానసప్తకులాచలంబులు గలవు. ఇందలిమానవులు కర్మానుసారంబుగ జన్మించుచు స్వర్గనరకభోగంబుల ననుభవించుచుండుదురు. స్వర్గమోక్షంబులును, మధ్యమాంత్యగతులును నీభారతవర్షమునందే గాని మఱి యేకర్మక్షేత్రమునందును లేవు. ఈభారతవర్షము తొమ్మిది ద్వీపములుగా విభజింపఁబడినది. అందు ఇంద్రద్వీపము, కసేరుమంతము, తామ్రపర్ణము, గభస్తిమంతము, నాగద్వీపము, సౌమ్యము, గంధర్వద్వీపము, వారుణము ననునెనిమిదియుఁ గాక తొమ్మిదవద్వీపము సాగరసంవృతమై యుండును. భారతవర్షమునకుఁ దూర్పునఁ గిరాతులును, పశ్చిమంబున యవనులును, మధ్యదేశమున బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రగణంబులును యథావిభాగకర్మంబున నివసించి యుందురు. వారు యజ్ఞయుద్ధవాణిజ్యాదివృత్తులు గలవారై యుందురు.

శతద్రు, చంద్రభాగాదినదులు హిమాచలంబునుండియు, వేదస్మృతిపర్ణాశాదినదులు పారియాత్రమునుండియు, నర్మదాది

వాహినులు వింధ్యభూధరమునుండియు, పయోష్ణి, కావేర్యాదిసోత్త స్వినులు ఋక్ష నగంబునుండియు నుత్పన్నములై ప్రవహించుచుండును. ఈసకలనదీనామమాత్రశ్రవణంబునఁ బాపభయనివారణం బగును. ఇదిగాక యింకను గోదావరి, భీమరథి, కృష్ణవేణి మొదలగునదులు సహ్యపర్వతమునుండి ప్రవహించుచుండును. మలయపర్వతమునుండి కృతమాల, తామ్రపర్ణి మొదలగునదులును, మహేంద్రాచలమునుండి ఋషికుల్యాదినదులును, త్రిసంధ్యయనునదంబునఁ, శుక్తిమంతమునుండి కుమారాదినానానదీనదంబులును వినిర్గతంబులగుచుండును. ఇవిగాక భారతవర్షమునందనేకనదులును, ఉపనదులును గలవు. ఆనదీతీరంబులయందు కురుపాంచాలమత్స్యదేశాదిజనపదంబులు శోభిల్లుచుండును. మఱియుఁ గామరూపవాసులు. పూర్వదేశీయులు, పౌండ్రులు, కళింగులు, మగధులు, దాక్షిణాత్యులు, అపరాంతుయులు, సౌరాష్ట్రులు, శూద్రులు, ఆభీరులు, అర్బుదులు, మాళవులు, సౌవీరులు, సైంధవులు, సాల్వులు మొదలుగాఁగలనానాజాతులవారాయానదీతీరంబుల నివసించి యుందురు.

భారతవర్షవాసు లందఱును శాంతిపరులై యుందురు. అందలిజనపదంబు లన్నియును సర్వసమృద్ధంబులై యుండును. ఇందు కృత త్రేతాదియుగభేదంబులు గలవు. తపస్వు లిందు తపంబుగావించుచు యజ్ఞాదిక్రియల నిర్వర్తించుచుందురు. పరలోకశుభంబుకోఱ కిందలి ప్రజలు భూరిదానంబులు సేయుచుందురు. ఈభారతవర్షమునందు యజ్ఞప్రధానం బగుదివ్యంబు నిరంతరము నభ్యర్చితుం డగుచుండును. జంబూద్వీపమునందు భారతవర్షమే శ్రేష్ఠమైనది. ఇదియే కర్మక్షేత్రము. తక్కినవర్షంబు లన్నియును భోగక్షేత్రములు. జీవులు బహుజన్మసుకృతఫలంబుచే భారతవర్షంబున మానవులై జన్మించుచుందురు. స్వ

స్వర్గాపవర్గసంప్రాయకంబగుభారతభూమియందు జన్మించినమానవులే ధన్యతములని దేవతలు ప్రశంసించుచుందురు. సత్కర్మఫలసమూహంబుల నీశ్వరార్పణంబు గావించుమహాత్మ లగువారీభారతభూమిని జనించియందే విలీను లగుచుందురు.

—♦ ప్లక్షద్వీపవర్ణనము. ♦—

లవణసముద్రము జంబూద్వీపమును జుట్టియున్నట్లే ప్లక్షద్వీపము లవణాబ్ధిచుట్టును వ్యాపించి యున్నది. అది జంబూద్వీపముకంటె రెట్టింపుపెద్దది. దానికి మేధాతిథి యనునాతఁడు పరిభుండై యుండును. ఆతనికి శాంతిభయుఁడు, శిశిరుఁడు, సుఖోదయుఁడు, ఆనందుఁడు, శివుఁడు, క్షేమకుఁడు, ధ్రువుఁడు ననునేడ్వురుతనయులు గలరు. వారినామంబులచేఁ బ్లక్షద్వీపమునందు సప్తవర్షంబులు విలసిల్లుచుండును. ఆవర్షంబులకు సీమలుగా గోమేదము, చంద్రము, నారదము, దుందుభి, సోమకము, సుమనము, శైలము, వైభ్రాజము ననుసప్తపర్వతంబులు గలవు. అందు దేవగంధర్వాదులు నివసించి యుందురు. పుణ్యాత్ములగు వీరపురుషుల కవి యాశ్రయము లైనవి. అందలిప్రజలకు మృత్యువ్యాధిభయాదులు లేవు. ఆసప్తవర్షంబులును సముద్రగామినులగునేమనదులచే విరాజిల్లుచుండును. అనుతప్త, శిఖి, విపాశ, త్రిదివ, క్రిము, నృత, సకృత, యని వాని నామములు. అందింకను ననేకపర్వతపంక్తులును, నదీనదసమూహంబునుగూడ నలరారుచుండును. అందలినదు లన్నియు నంతర్వాహినులై యుండును. ఆవర్షసప్తకంబునందును యుగభేదంబు లేదు. ప్లక్షశాకద్వీపములందలి ప్రజలందరును బంచసహస్రవర్షములు నిరామయజీవనులై యుందురు. అందును జతుర్విధవర్ణాశ్రమభేదంబులు గలవు. చతుర్వర్ణంబులవారు నందు నివసించుచుందురు.

అందు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులు కర్మంబుగా, ఆర్యక కురువిశ్వభావినామంబులచే వ్యవహరింపఁబడుచుందురు. జంబూద్వీపమధ్యమున జంబూవృక్షమువలెనే ప్లక్షద్వీపమునందును ప్లక్షవృక్షము గలదు. అభూరుహమువలననే యాద్వీపమున కాపేరు గల్గెను. సోమరూపి యగు పరమేశ్వరుఁ డుండలిబ్రిజలచే నారాధింపఁబడుచుండును. ఆద్వీప మంతయు నిక్షుసముద్రిజలంబులచేఁ బరివేష్టితమై యుండును.

శాల్మలద్వీపవర్ణనము.

శాల్మలద్వీపమును వపుష్మంతుండను రాజు పరిపాలించుచుండును. ఆతనికి శ్వేతుఁడు, హరితుఁడు, జీమూతుఁడు, రోహితుఁడు, వైద్యుతుఁడు, మానసుఁడు, సుప్రభుఁడు ననుసోదరులతనయులుగలరు. వారినామంబులచే నాద్వీపము సప్తవర్షంబులుగా విభక్తంబై యుండును. ఆద్వీపమంతయు నిక్షుసముద్రము నావరించి యున్నది. అందును రత్నాకరంబులగు కుముద, దోన్నత, బలాహక, ద్రోణ, కంక, మహిష, కకుద్మంతంబులను సప్తవర్షపర్వతంబులును, శ్రేణి, తోయ, విత్రృష్ణ, చంద్ర, శుక్ర, విమోచని, నివృత్తి యనుసప్తనదులును జెలువొందుచుండును. ఆనదీసైకస్మరణమాత్రంబునఁ బాపతయంబు గాఁగలదు. అందు కపిలారుణపీతకృష్ణవర్ణంబులచే జతుర్విధవర్ణంబులప్రిజలును నివసించి యుందురు. వారందఱును సర్వేశ్వరుండును, సర్వాత్మకుండును వాయుభూతుండునును, యజ్ఞపతియు, భగవానుండు నగువిష్ణుదేవుని మహాయజ్ఞంబులచే సర్చించుచుందురు. ఆ మనోహరద్వీపము నిరంతరదేవ గణనివాసంబై శోభిల్లుచుండును. శాల్మలివృక్షముచేతనే యాద్వీపమున కాపేరు గలిగినది. ఆద్వీపముచుట్టును సురాసాగరము పరివేష్టించి యుండును.

—♦ కుశద్వీపవర్ణనము. ♦—

కుశద్వీపము జ్యోతిష్మంతుఁడను భూపాలునిచే బరిపాలింపఁబడుచు౦డును. ఆతనికి, ఉద్భిదుఁడు, వేణుమంతుఁడు, స్వైరథుఁడు, ధనూఁడు, ధృతి, ప్రభాకరుఁడు, కపిలుఁడు వనునేడ్గురుపుత్త్రులు గలరు. వారినామంబుల ననుసరించియే యందలి సప్తవర్షంబులును బ్రసిద్ధము లై యుండును. అందు దైత్యమానవదానవగణంబులును, యక్షగంధర్వాదిదేవతాగణంబులును నివసించియుండురు. అందు చతుర్వర్ణంబులవారును స్వస్వకర్మానుష్ఠాననిరతులై యుందురు. బ్రహ్మక్షత్త్రియవైశ్యశూద్రులందు గ్రమంబుగ దమోపశమ్నేహమందేహానామంబులచే వ్యవహరింపఁబడుచుందురు. వారు స్వీధర్మానుసారంబుగా స్వాధికారఫలదాతయు, బ్రహ్మస్వరూపియు నగు జనార్దను నారాధించుచుందురు. కుశద్వీపమునందు విద్రుమము, హేమము, ద్యుతిమంతము పుష్పమంతము, కుశేశయము, హరి, మందరము ననుసప్తపర్వతంబులును, ధూతపాప, శివ, పవిత్ర, సమ్మతి, విద్యుత్తు, అంభస్సు, మహీ యనుసప్తనదులును విరాజిల్లుచుండును. ఇంకను ననేక నదీనదంబులును, పర్వతంబులునుగూడ సందున్నవి. ఆద్వీపమునఁగుశస్తంబం బుండుటచే దానికానామము గలిగినది. అది ఘృతసముద్రముచే బరివేష్టితమై యుండును.

—♦ క్రౌంచద్వీపవర్ణనము. ♦—

ఆఘృతసాగరమును క్రౌంచద్వీపము పరివేష్టించి యుండును. అది కుశద్వీపముకంటె ద్విగుణాధికపరిమితంబై ద్యుతిమంతుఁడను రాజుచే బరిపాలిత మగుచుండును. ఆద్యుతిమంతునకు కుశగుఁడు, మందగుఁడు, ఉష్ణుఁడు, పీవరుఁడు, అంధకారకుఁడు, ముని, దుందుభి

మును నేడ్గురు తనయులు గలరు. ఆద్వీపమునందు క్రౌంచము, వామనము, అంధకారకము, దేవవ్రతము, ధర్మము, పుండరీకము, దుందుభియనునవ్తవర్షపర్వతంబు లొకదానికంటె నొకటి ద్విగుణపరిమితంబులై యుండును. రాజపుత్త్రినామంబులచే విలసిల్లునందలినవ్తంబులనుండియు, వవ్తపర్వతంబులనుండియు నతిరమణీయంబులగు ద్వీపాంతరంబులును, పర్వతపంక్తులు నున్నతంబులై శోభిల్లుచుండును. ఆద్వీపము దేవదానవమానవగణసమృద్ధంబై యుండును. అందలిప్రజలందఱును నిత్యతుష్టులును, ధన్యులు నై యుందురు. వర్ణచతుష్టయవిభేదం బందునుగలదు. గౌరి, కుముద్వతి, సంధ్య, రాత్రి, మనోజవ, ఖ్యాతి, పుండరీక యనునేడునదు లందుఁ బ్రధానములైనవి. అవి యందలినవ్తవర్షంబులందును బ్రవహించుచుండును. ఇంకను జిన్న చిన్ననదు లెన్నియో యుండఁగలవు. అచ్చటిప్రజలు స్వధర్మానుసారంబుగ భ్యానయోగంబుచే యజ్ఞస్వరూపుఁడగుజనార్దను నారాధించుచుందురు. ఈక్రౌంచద్వీపము తనతో సమపరిమాణంబగు దధిసాగరముచే బరివేష్టితమైయుండును.

—♦ శాకద్వీపవర్ణనము. ♦—

దధిసముద్రమును జుట్టియున్నశాకద్వీపము క్రౌంచద్వీపమునకు ద్విగుణితంబై భవ్యుండను రాజుచే బాలింపఁబడుచుండును. ఆరాజునకు జలసుఁడు, కుమారుఁడు, సుకుమారుఁడు, మనీరకుఁడు, కుశలుఁడు, మోదాకి, మహాద్రుమముఁడు సనునేమగురును పుత్త్రులై స్వనామాంకితంబు లగునందలినవ్తవర్షములను బాలించుచుందురు. అవ్వనిబుల కెల్లలుగా, ఉదయాచలము, జలధరము, రైవతకము, శ్యామము, అంబికేయము, అస్తికేయము, కేసరి యనునవ్తపర్వతంబులు గలవ్తం. వీ

ద్వీపము దేవగంధర్వాదిసేవితమై, రమణీయారామములచేఁ బ్రకాశిత మై యుండును. అందు చతుర్వర్ణవిశిష్టంబు లగుపుణ్యజనపదంబు లెన్నియేని గలవు. అందలిప్రజలు సదాభవసంపన్నులును, నిరాతంకులు నిరామయులు నై యుందురు. అందు సుకుమారి, కుమారి, నలిని, రేణుక, ఇక్షు, ధేనుక, గభస్తి యనుపాపభయనివారకంబు లగుపుణ్యనదులు ప్రవహించుచుండును. ఇవిగాక యింకను ననేకనదీపర్వతంబులు గలవు. ఇందలినదు లన్నియును బుణ్యఫలప్రదంబులు. అవి యన్నియు స్వర్గమునుండి భూతలమున నవతరించి యున్నవి. శాకద్వీప వాస్తవ్యులకు భయశోకాధర్మాదులు లేవు. వారు పరిస్ఫురనియమం బుల నతిక్రమింపక ఋజుమార్గమునఁ జరించుచుందురు. అందు మగ, మాగధ, మానస, మందగనామంబులచేఁ బ్రసిద్ధులుగా బ్రహ్మక్షత్త్రి యవైశ్యశూద్రులు విలసిల్లుచుందురు. భగవానుం డగువిష్ణుదేవుం డందు సూర్యసౌరాయణమూపంబున విరాజిల్లుచుండును. అందలిప్రజ లందఱు నమ్మహాదేవు నర్చించుచుందురు. ఆద్వీపమంతయు క్షీరసాగ రవలయితమై యుండును.

— ♦ పుష్కరద్వీపవర్ణనము. ♦ —

ఆక్షీరసాగరముచుట్టును బుష్కరద్వీపము గలదు. అది శాక ద్వీపమునకు ద్విగుణితమై యుండును. దానిని సవనుం డనురాజు పా లించుచుండును. ఆతనికి మహాభీతుండు, ధాతకి యనునిరువురుపుత్రు లు గలరు. వారిసామంబులచే నందు రెండుపర్వతంబులు గలవు. వాని నడుమ మానసోత్తరం బను నొక వర్షపర్వతంబు విరాజిల్లుచుండును. అది పుష్కరద్వీపమునకంతకును మధ్యభాగమునందున్నది. ఆద్వీపము నందలిప్రజలు దశసహస్రవర్షజీవులును, నిరామయులును, రాగద్వేష

శోకభయశూన్యులు నైయుందురు. వారిలో నుత్తమాధమభేదంబులు లేవు. అందఱును సములై యుందురు. వారిలో వర్ణవిభేదంబును లేదు. ఆద్వీపమునందెచ్చటను నసత్యంబు లేదు. ఆద్వీపవర్షంబులలో నెందు నొక్కటనిగాని, శైలంబుగాని లేకుండును. అవి దేవమానవుల కుఁ దుల్యనివాసంబై యలరారుచుండును. అందు వర్ణాశ్రమాచారంబులుగాని, ధర్మానుష్ఠానంబులు గాని, త్రయీవార్తాదండనీత్యాదులు గాని లేవు. అయినను బుష్కరద్వీపము భూమస్వర్గనామంబునఁ బ్రఖ్యాతంబై యుండును. అచ్చటఁ గాలము నిత్యసుఖప్రదంబును బురాపదస్థితంబు నై యుండును. వపుర్వ్యయవిలసితం బగునాద్వీపమధ్యంబునం దొకస్యగోత్రిభవృక్షంబు గలదు. అది బ్రహ్మదేవునకు నివాసస్థానమై యుండును. సురాసురగణపూజితుండగుబ్రహ్మదేవుం డావృక్షంబున వసించియుండును. ఆద్వీపమంతయు శుద్ధోదకసాగరపరివృతమై యుండును.

ఈవిధముగా సప్తద్వీపములును సప్తసాగరంబులచే వేష్టితములై యున్నవి. ఆద్వీపంబులును, సముద్రములునుగూడఁ బరిమాణంబునఁ బరస్పరద్విగుణితంబులై యుండును. ఆసాగరంబులన్నియు నిరంతరంబు పూర్ణంబులై యుండును. ఆజలంబుల కెన్నటికిని న్యూనాధికత్వంబులు లేవు. సకలసాగరజలంబులును జంద్రికలచేఁ బొంగిపారలుచుంచుట గలదుగాని యంతమాత్రమునచే నాజలంబులకు హానివృద్ధులు లేవు. శుక్లకృష్ణపక్షంబులయందుఁ గ్రమంబుగ సముద్రజలంబులకు నూటపదునేనంగుళములపరిమాణమువృద్ధియు, సంతీయక్షయంబును గానంబడుచుండును. ఆద్వీపంబులయందలిప్రజలందఱును షడ్రసమయంబు లగుపానభోజనద్రవ్యంబులచేఁ బరితృప్తులగుచుందురు. శుద్ధోదకసాగరంబున కవ్వలఁగూడఁ గొన్నిలోకంబులు గానవచ్చుచు

స్వవి. కాంచనమయం బగునాభూపృదేవము పుష్కరద్వీపమునకుఁ
ద్వీపణిత్వమై యుండును గాని యందెట్టిజీవజంతుప్రేలును నివసించుట్ట
లేదు. ఆవెనుక నయుతయోజనవిస్తృతంబులగులోకాలోకపర్వతపం
క్తులు గలవు. అవి యస్మినయు ఘూరితమోవృతంబులై యుండును.
ఆతమఃపుంజమంతయు బ్రిహ్మాండకటాహపరివృతమై యుండును. ఇట్లు
ద్వీపమహీధరాభిశోభితం బగుపృథ్వియంతయుఁ బంచాశత్కోటియో
జనవిస్తృతమై యుండును. ఈభూదేవియే ధాత్రియు, విధాత్రియు,
సర్వధాతగుణాధికయు, సర్వజగద్ధారభూతయునై విరాజిల్లుచున్నది.

—— పాతాళలోకవర్ణనము. ——

మునివరులారా! అతలము, వితలము, నితలము, సుతలము,
తలాతలము, రసాతలము, పాతాళము ననిన నవ పాతాళలోకంబులు
భూమి. అవి కృష్ణ, శుక్లాదిమీతశర్కరాశైలకాంచనభూములచే విరా
జిల్లుచుండును. నమున్నతవిశేషప్రాసాదశోభితంబులగు నాలోకము
లన్నియు దైత్యదానవనాగగణంబులకు నివాసంబులై యుండును.
ఒకప్పుడు నారదమునీంద్రుండు పాతాళం బంతయును దిగిచనచ్చి స్వర్గ
సభామధ్యంబున నీవిధముగా నభినర్ణించెను:——నేను పాతాళమును
జూచి వచ్చితిని. అది స్వర్గలోకముకంటెను రమణీయమైనది. అచ్చట
హృదయానందదాయకంబులును, శుభ్రంబులును, పరిపూర్ణయంబులు
నగుసనేకామూల్యరత్నంబులు గలవు. ఆమణు లన్నియు నాగగణం
బులకు భూషణంబులై యుండును. చూడఁగోరఁదుల్యమగులోకమొం
టున్నదిగా దైత్యదానవకన్యాగణంబులకు విహారప్రదేశం బగునాలోక
ముం గాంచినచో నెట్టిముక్తపురుషునకైనను బ్రియంబు జనింపక మా
ఱదు. పగిదినమునందు సూర్యకిరణములు ప్రకాశించుచుండును గాని

యాతపతాపమువాతర్కిము వానియందు లేకుండును. ఆలోకరామణీ యకమును వర్ణింపజేయుటకువాతర్కిమే యటఁ బంద్రుండు ప్రకాశించు చుండును. కాని వైతాళ్యాధిక్యమువాతర్కి మాతనియందు గానవచ్చు ట లేదు.

అందలి దానవగణంబులు రుచ్యంబులగు నుత్తమభక్ష్యభోజ్యం బుల నారగించుచు మదోన్మత్తులై కాలగమనమునుగూడ లక్ష్యము సేయకుందురు. అందు సుందరోద్యానంబులును, నదులును, కమలేం దీవరవిరాజితంబులగు సరోవరంబులును గన్నులపండువగా నుండును. అందలి సుందరారామములు కోకిలాదికలవిహంగమకలకూజితంబుల చేతను, సురభికుసుమగంధంబులచేతను మనోజ్ఞంబులై, యుంబకతల ము నిరంతరనిర్మలమై, భూషణములు రమణీయములై, యనులేపనము లు సౌరభకలితములై, వేణువీణామృదంగాది మంగళవాద్యధ్వనులు శ్రవణానందదాయకములై యుండును. ఆపాతాళమునందలి దైత్య దానవపన్నగగణంబులు సర్వదాభాగ్యభోగంబులు ననుభవించుచుండు దురు. అలోకమున కధోదేశంబున విష్ణుదేవుని తామసతనుస్వరూపుఁడగు శేషుఁడు వసించియుండును. ఆతని గుణగణంబుల నభివర్ణించుట కెవ్వ రును సమర్థులు గాఁజాలరు. అనంతనామముచే నాతఁడు వ్యవహరిం పఁబడుచుండును. సిద్ధులును, దేవతలును, దేవర్షులునుగూడ నాతని బూజించుచుందురు. వ్యక్తమూర్తియు, సహస్రశీర్షుండును, మంగళా లంకారభూషితుండును నగునాతఁడు, తనసహస్రఫణామణులచే దిజ్మం డలంబుల వెలింగించుచు, జగద్ధితంబునకై యసురాదుల వీర్యవిజ యంబుం గాంచించుచుండును. మదావేశఘూర్ణితనయనుండును, నిర లై కకుండలియు, పుష్పమాలికాధరుండును, కిరీటియు నగు నాతఁడు వహ్నిసహితం బగు శ్వేతాభ్రలంబుంబోలి విరాజిల్లుచుండును. మద

గర్వితుండును, శ్వేతమాలికాధారియు నగు నయ్యనంతుఁడు సురనదీ పరివాహాయుతం బగు కైలాసంబుంబోలె శోభిల్లుచుండును. లాంగల ముసలధారి యగు నాతని వారుణియు, కాంతియు నుపాసించుచుండు రు. కల్పావసానంబున నాతనివక్త్రంబులనుండి విషానలశిఖోజ్వలుండు ను, సంకర్షణాత్మకుండు నగురుద్రదేవుండు వెలువడి త్రిజగంబులను గ్రసించుచుండును. సకలసురపూజితుం డగు నాశేషదేవుఁడే యశేష భూమండలంబు నుద్ధరించి పాతాళమూలంబున నివసించు చుండును. ఆతనిరూపవీర్యప్రభావంబులు సువిదితంబు లయ్యును దేవతలకుఁగూడ నవర్ణనీయంబులై యుండును. ఈభూమండలమంతయు నాతనిఫణా మణిశిఖలచే సరుణితమై కుసుమమాలికంబోలె విరాజిల్లుచుండును. అం తటివీర్యవంతుం డగు నాతని నివ్వారు వర్ణింపఁగలరు? ఆతనివిజృంభ ణంబులచే సరిత్సముద్రశైలకాననసహితంబుగ నీభూమండలంబంతయు నప్పుడప్పుడు చలించిపోవుచుండును. అజేయపురుషుం డగు నయ్యనం తునిగుణగణంబులను సిద్ధగంధర్వకిన్నరోరగాప్సరోగణంబులలో నెవ్వరు ను వర్ణింపఁజాలరు. నాగకాంతలచే నాతనిగాత్రంబున నలందఁబడిన చందనాదిలేపనంబులు శ్వాసానిలంబులచే మాటిమాటికి నుత్సృష్టంబు లై దిగంగనామణులకు సురభిపటవాసత్వంబుం గల్పించుచుండును. పురాణఋషియగు గర్గుం డాతని నారాధించి జ్యోతిష్తత్త్వ మంతయు ను గ్రహింపఁగలిగెను. ఈపృథ్వీమండలంబును దనమస్తకంబులపై దాల్చియున్న యయ్యనంతమూర్తి సురాసురసకలపరివృతం బగు నాసా తాళలోకంబును బరిపాలించుచుండును.

—♦ సప్తదశాధ్యాయము. ♦—

ద్విజవరులారా! పాతాళాధోలోకనివాసంబు లగు నరకంబులను గూర్చి చెప్పెదను వినుండు. కాలిక, సూకర, రోధక, తాల, విశస

మహాజ్వాల, తప్తకుడ్య, మహాలోభ, విమోహన, రుధిరాంధ, వసాతప్త, క్రిమీశ, క్రిమిభోజన, అసిపత్రవన, కృష్ణ, లాలాభక్ష్యణ, దారుణ, యూపవహా, పాప, వహ్నిజ్వాల, అధఃశిర, సందంశ, కృష్ణసూత్ర, తమ, అవీచి, శ్వభోజన, అపరిష్ఠ, మూరీచిపరిభృతి దారుణనరకంబులు యమునిచే బరిపాలింపఁబడుచుండును. ఈఘోరనరకములన్నియు, శస్త్రాగ్నివిషమయాకారంబులచే లక్షితంబు లగుచుండును. పాపరతులగుపురుషు లెల్లరు నీనరకంబులఁ బతితు లగుచుంచురు.

కూటసాక్షులును, పక్షపాతులును, అసత్యవాదులును, కేవలమిథ్యావాదులును, భ్రూణహంతకులును, పురధ్వంసకులును, గోహంతకులును, ఘోరమగు కౌరవంబునఁ బడిపోవుచుండురు. పంచమహాపాతకులు సూకరనరకము ననుభవించుచుండురు. రాజస్వాపహారులును, వైశ్యహంతకులును, శ్వశూర్యాగమనులును, తప్తకుంభనరకంబునను, మధువిక్రయులు, వధ్యపశుపాలకులు, భక్తజనపరిత్యాగులును తప్తలోహనరకంబునను, సుతాగమనులును, సుతవధూగమనులును మహాజ్వాలానరకంబుననును, గురుజనదూషకులు, ఆక్రోశకారులు, వేదనిందకులు, వేదవిక్రయులు, అగమ్యాగమనులు నగువారు వివిధంబులగు మిశ్రీమనరకంబులను, చోరులు, మర్యాదాలంఘనులు విమోహనరకంబునను, దేవర్షిపిత్రద్వేషులును, రత్నదూషకులును క్రిమిభక్షనరకంబునను; కుయజ్ఞకారులు క్రిమీశనరకంబుననను, పిత్రదేవాతిథిపరిభావకులు లాలాభక్ష్యణనరకంబుననను, శరనిర్మాతలు రోధకనరకంబుననను, భక్ష్యాద్యప్రక్తలు విశేషసంబుననను, అసత్ప్రతిగ్రహీత లగ్నోముఖనరకంబుననను, అయాజ్యయాజకులు నక్షత్రవక్తలు మొదలగువారు క్రిమిప్రాయసనరకంబుననను, లాక్షా మాంస రస క్షీర లవణవిక్రేతలును, బ్రహ్మణాల, కుక్కుట, చాఛ్ఛగ, కుకుర, వరాహ, విహంగపోషకు లగు

బ్రాహ్మణులు పూర్వోక్తనరకంబునను, రంగోపజీవ్యులు, వైద్యులు, కుండాశనులు, విషప్రయోక్తలు, సూచకులు, మాహిషకులు, పర్వసతీగమనులు, గృహదాహకులు, మిత్రద్రోహకులు, గ్రామయాజకులు, సోమవిక్రయులు నగు బ్రాహ్మణులు రక్షిరాంధనరకంబునను, మద్యాపహారణులు, గ్రామపాంత్రికులు నగువారు వైతరణీనరకంబునను, తోయపానకర్తలు, మర్యాదాభేదకులు, కూహకులు నగువారు కృచ్ఛ్రినరకంబునను వృథాపశుచ్ఛేదకులు లసిపత్రవనంబునను మృగవ్యాధాదులును, అపాకపోత లగు బ్రాహ్మణులును వహ్నిజ్వాలానరకంబునను, అశ్రోత్రియభర్తృలు సందంశనరకంబునను దివాస్వప్నశీలురును లగు బ్రహ్మచారులును, పుత్రసన్నిధి సభ్యయనంబు సేయు తండ్రులును శ్వభోజననరకంబునను నిపతితు లగుచుందురు. ఇంకను ననేకదుష్కృతంబులం గావించువా రనేకదారుణనరకంబులం బడి విషమయాతనలనుభవించుచుందురు. పూర్వోక్తంబు లగుపాపంబులే కాక యింకను ననేకవిధంబు లగు కిల్బిషంబులు గలవు. అట్టిపాపంబులఁ గావించు స్త్రీపురుషులు నరకంబులం బడి తత్కర్మఫలంబుల ననుభవించుచుందురు. మనోవాక్కర్మంబులచే వర్ణాశ్రమధర్మవిరుద్ధానుష్ఠానంబులఁ గావించువా రందఱును నిరయనిమగ్నులఁ బొందుదురు.

ఓమహాభాగులారా! స్థావర, జంగమ, కృమి, జలజ, స్థలజ, వయు, పక్షి, మనుష్యాదు లెల్లరును కర్మానుసారంబుననే భార్గవులు గాఁగలరు. వారికి దేవత్వమును, ముక్తియుఁగూడఁ గర్మాధీనంబై యుండును. స్వర్గమున నెందఱు జీవు లుందురో నరకమునందును నందఱు గానవచ్చుచుందురు. ప్రాయశ్చిత్తకర్మానుష్ఠానపరాఙ్ముఖు లగు నాపాత్మలకు నరకభోగం బగును. మహార్షు లెందరో చింతించి పాపంబులకుఁ దగినప్రాయశ్చిత్తవిధులను విధించియున్నారు. పాపంబులన్నీ

సాధ్యంబులంబట్టి ప్రాయశ్చిత్తంబులు తపస్వులును, కర్మాత్మకులును నగునాచార్యంభువపరిభృతులచే విహితంబు లయ్యెను. కానియీపాప్మా యశ్చిత్తము లన్నిటియందును కృష్ణస్మరణమే పరిధానంబై యున్నది.

పరితాపము జనించిన పాపాత్మునకునూతనమే ప్రాయశ్చిత్తము విహితమైనది. పాపి యగువాఁడు త్రికాలములయందును రాత్రులయందును నారాయణస్మరణము సేయుచు సర్వపాపవిముక్తుండును శ్రేశరహితుండునై భగవన్నామకీర్తనంబున ముక్తినిశ్రేయము పొందఁగలఁడు. జపనూహోమార్చనాదులయందు వాసుదేవునియెడల నిశ్చలచిత్తుండై యుండువానికి దేవేంద్రత్వాదిఫలలాభంబులుగూడ విష్ణుస్వరూపములుగానే యుండును. పునరావృత్తిహేతువు లగు స్వర్గాదిగమనంబు లెక్కడ? ఉత్తమముక్తిబీజం బగు వాసుదేవనామజపంబెక్కడ? కావున దివారాత్రములు విష్ణునామస్మరణంబు గావింపవలయును. అశ్వినీమాసము విశుద్ధమును, నిష్పాపుండు నగుటయేకాక యెన్నటికిని నరకపతితుండు గానేరఁడు. స్వర్గము మనఃప్రీతికరంబును నరకము తద్విపరీతంబు నై యుండును. కావునసే పుణ్యపాపములకు స్వర్గనరకనామంబు లన్వర్థంబు లై యున్నవి. పరితివస్తువును సుఖదుఃఖాత్మకమై యుండును. కేవల సుఖాత్మకముగాఁగాని, కేవల దుఃఖాత్మకముగాఁగాని యేవస్తువును లేదు. సుఖదుఃఖములు మనఃపరిణామమాత్రములు. జ్ఞానమే పరబ్రహ్మము. అజ్ఞానము బంధకారణము. ఈవిశ్వమంతయు జ్ఞానాత్మకమైనది. జ్ఞానమునకంటెఁ బవమబంధు వెవ్వియును లేదు. విద్యావిద్యలు రెండును జ్ఞానస్వరూపములే.

భీష్మపర్వములారా! నే నివ్వేళ సకలపాతాళములు సమస్తభూమండలమును, సకలనరకములు, సాగర, శైల, ద్వీప, వర్షములు మొదలగువానింగూర్చి సంక్షేపముగ వర్ణించితిని.

ఖగోళవర్ణనము

ఇక ఖగోళంబునుగూర్చి వక్కాణించెదను వినుండు. సూర్య చంద్రులకాంతి యెంతవఱకు వ్యాపించునో అంతవఱకును గలప్రదేశ మంతయు స్వర్గోమండల మని చెప్పంబడును. ఆకాశమండలము భూమండలముతో సమానమైన పరిమాణముగలది. వృత్తమునకు లక్షయోజనము లవ్వైని సూర్యమండలంబును, దానికి లక్షయోజనములవ్వైని చంద్రమండలంబును దానికి లక్షయోజనములవిస్తారమున నక్షత్రమండలంబును విరాజిల్లుచుండును. నక్షత్రమండలమునకు లక్షయోజనములమీద బుధగ్రహము, దాని కింతియదూరంబున శుక్రగ్రహంబును, దానిపై నంతదూరంబుననే మంగళగ్రహంబును, దాని కాపైనంతియదూరంబుగ బృహస్పతిగ్రహంబును దానికి రెండులక్షయోజనముల దూరంబున శనిగ్రహంబును గలవు. వీనికి రెండులక్షయోజనముల దూరమున సప్తర్షిమండలం బున్నది. దానికి లక్షయోజనములదూరమున జ్యోతిశ్చక్రంబున కంతకును కేంద్రీభూతం బగుధ్రువమండలంబు గలదు. భూర్లోకస్థానంబున కాపైనంబున భువర్లోకంబు సిద్ధాదులకు నివాసంబగు మహర్లోకంబు గలదు. జనలోకమున సనందనాదిబ్రహ్మపుత్రులును నివసించియుందురు. తపోలోకంబున వైరాజులును, వైరాజసామ కు లగుదేవగణంబులు విరాజిల్లుచుందురు. సత్యలోకంబున నిర్మలమునిగణంబులు నివసించియుందురు. అందు చేరువారికి మృత్యుభయోగంబు లేదు. పాదగమ్య మగుస్థాన మంతయును భూర్లోకమండలం బని చెప్పంబడును. భూమికిని, సూర్యునికిని సమీప నిర్మలమునివేదితం బగుస్థానము భువర్లోకము. భూర్భువస్సూర్యమండలంబుల కంతరాళంబున జనమ్మొదలి యుతయోజనపరిమిత మగు ప్రదేశము స్వర్లోకము. మిక్కిలిశాంతాత్ము, ఈలోకతిర్యగ్జాతియము కృతకం బనియును జనలపస్సత్యలోకతిర్యగ్జాతియం

బక్కతకం బనియుఁ జెప్పుదురు. ఈరెంటికిని నడుమ కృతకాకృతకం బగు మహాలోకంబు గలదు. ఇది శూన్యతోమయ మైనది. కల్పాంతంబునం జైనను దీనికి నాశంబు లేదు. సప్తమహాలోకంబులును, సప్తపాతాళలోకంబులును గల యీబ్రహ్మాండము తిర్యగధోభావంబున కపిత్థబీజంబుంబోలె నండకటాహముచే సమావృతమైనది. ఆకటాహము దశగుణాధికజలంబులచేతను, ఆజలము దశగుణాధికానలంబుచేతను, అయ్యనలంబు దశగుణాధికానిలంబుచేతను, అయ్యనిలంబు దశగుణాధికాకాశంబుచేతను, అయ్యాకాశము దశగుణాధికమహత్తత్త్వముచేతను బరివేష్టితంబులై యుండును.

అమ్మహత్తత్త్వమునంతను బ్రధానము (ప్రకృతి) నిండుకొని యుండును. ఈప్రకృతి యనంతమైనది. దీని కంతముగాని, సంఖ్యగాని లేదు. ఈప్రకృతియే సమస్తబ్రహ్మాండములకును హేతుభూతమైనది. సహస్రసహస్రబ్రహ్మాండంబు లీప్రకృతియందే అధిష్ఠితంబులై యున్నవి. చైతన్యాత్మకుండును సర్వవ్యాపియు నగుపురుషుండు ఈప్రకృతియందు దారువునందలియగ్నివలెను, తిలబీజమునందలి తైలమువలెను, సమ్మిళితుండై యుండును. ఈవిధముగాఁ బరస్పరాశ్రయ. ధర్మము గల ప్రధానపురుషు లిరువురును సర్వభూతానుభూతం బగు విష్ణుశక్తిచే నాబద్ధులై యుందురు. వీరిలోఁ బ్రకృతి పురుషునికంటె భిన్నమై సర్వకారణం బగుచున్నది. ఈప్రకృతియే సర్గకాలంబున త్రిగుణాత్మకాకారణభూతమైనది. జలకణంబులయందలి శైత్యమును వాయువు ధరించినట్లు విష్ణుశక్తి ప్రకృతిపురుషాత్మకం బగునిజగంబును ధరించుచున్నది.

బీజమునుండి మూల, స్కంధ, శాఖాసమన్వితంబైన పాదపముదయించుచున్నది. దానినుండి యనేకబీజంబు లుత్పన్నంబు లగు

చున్నవి. ఆబీజంబులనుండి మరల ననేకవృక్షంబులు పరిభవించుచు న్నవిం అవి యున్నియుఁ దమకుఁ గారణాంబు లగు లక్షణంబులచేతనే కానవచ్చుచున్నవి. ఈవిధముగనే అవిక్రుతం బగు మూలప్రకృతినుండి మహాబాదివిశేషాంతిపర్యంతంబును గలసకలంబును బ్రాకృతసృష్టం బై, దానినుండి సురాసురాదులు జనియించిరి. వారినుండి వారిపుత్ర పౌత్రాదులు పొడమిరి. బీజమునుండి మొలక యుదయించుటనలన బీజకారణం బగు వృక్షమున కెట్లు నష్టము లేదో, అట్లే భూతముల నుండి భూతసృష్టియగుటవలనఁ దదూహింబుల కెట్టియపాయము నుండదు. సన్నిధానవశంబున నాకాశంబును గాలంబును వృక్షంబునకుఁ గారణంబు లైనట్లు, దృశ్యసృష్టంచమున కంతకును అపరిణామక్రమం బున భగవానుండు కారణుండగుచున్నాఁడు. ఏకమాత్రవిత్తబీజము నుండి మూలము, నాళము, పత్త్రము, అంకురము, కాండము, కోశ ము. పుష్పము, క్షీరము, తండులము, తుష, కణము మొదలగునవి జనించునట్లే అత్మనుండి పరిదృశ్యమానం బగు సవిశ్వ మంతయు నా విర్భూతం బయ్యెను. ప్రరోహహేతుసామగ్రిం గాంచి యనేకకర్మం బులయం దనేకతనుప్రులు విరాజిల్లి చున్నవి. విష్ణుశక్తి ప్రాపించినంత మాత్రంబుననే వానికిఁ బ్రరోహప్రాప్తి యగుచుండును.

ఆవిష్ణుదేవుఁడే పరబ్రహ్మము. అతనినుండియే సకలజగంబులు ను సముద్భూతంబు లైనవి. ఆతఁడు జగన్మయుఁడు. ఆతనియందే జగంబునకు స్థితియును లయంబును బ్రాపించుచున్నవి. ఆబ్రహ్మమే నవసత్స్వరూపం బగు పరమవస్తువు. చరాచరం బగునీవిశ్వం బంత యు దాని కభిన్నరూపంబునఁ బ్రకాశించుచుండును. అదియే మూల ప్రకృతి. ఈజగం బంతయు దాని వ్యక్తస్వరూపమే. దానియందే ప్రపంచంబును లయించును. దానియందే సకలంబును వసింపుచును.

అదియే సర్వక్రియలకును కర్త. విష్ణుస్వరూపం బగు నాపరబ్రహ్మము నుండియే సకలము నావిర్భవించుచుండును. దానికి వ్యతిరిక్తంబైన దేదియును లేదు.

—♦ ధ్రువమండలనిరూపణము. ♦—

ఆకాశమండలంబున భగవానుండైన విష్ణుదేవుని తారామయం బగు శింశుమారాకారము విరాజిల్లుచుండును. దానిపుచ్ఛభాగంబున ధ్రువమండలం బొప్పారుచున్నది. ధ్రువమండలభ్రమణము ననుసరించియే సూర్యచంద్రాదిగ్రహంబులును నక్షత్రపుంజంబులును జక్రాకృతిం దిరుగుచుండును. వాతాసీకమయుంబు లగు పాశంబులచే బంధింపఁబడినవో యనునట్లు సూర్య, చంద్ర, గ్రహ, నక్షత్రాదులెల్లఁ ధ్రువమండలంబుతోఁ బరిభ్రమించుచుండును. గగనగోళంబున శింశుమారాకృతి నున్న పరంధాముండైన నారాయణుఁడే వాని కన్నిటికి నాధారభూతుండై యున్నాఁడు. ఉత్తానపాదతనయుం డగు ధ్రువుండావిష్ణుకర్త నారాధించియే, తత్ఫలంబుగా, నాదేవదేవునితారామయ శింశుమారాకారమునం గల పుచ్ఛదేశంబున శాశ్వతస్థానమును బొందియున్నాఁడు. సూర్యునకు ధ్రువుండును, ధ్రువునకు శింశుమారచక్రంబును నాధారభూతంబులు. సర్వాధ్యక్షుం డగుజనార్దనుం డాశింశుమారచక్రంబున కాధారుండై యున్నవాఁడు.

ద్విజోత్తములారా! సురాసురనరపరివృతం బగు నీజగం బంతయు సూర్యునిచే నేవిధంబుగ విరాజమానం బగుచున్నదో యక్కారణం బెఱ నాకర్ణింపుఁడు. వివస్వంతుం డొనరించుదివసము లీజగంబునుండి క్రమక్రమముగా రసాత్మకంబు లగు జలంబులం గ్రహించి పిమ్మట వర్షరూపంబున నాజలంబులనే భూమిపై నను గ్రహించుచున్నాఁడు.

ఆజలంబులవలన నన్నంబు గలుగుచున్నది. ఆయన్నంబువలన నిఖిల జగంబును జీవించుచున్నది. భానుదేవుండు తనతీక్ష్ణకిరణజాలంబులచే జగంబునుండి జలంబులను సంగ్రహించి వానిని జంద్రుమియం దునిచి యాతనికిం బరిపుష్టిని గలిగించుచున్నాండు. ఆసోముండును వాయునాడీమయంబు లగుతయ్యుదకంబులన్నిల భూమూగ్న్యనిలమయంబులగు సభ్రిబృందంబులయందు నిక్షేపించుచుండును. ఆయభ్రంబులనుండి యుదకంబులు భ్రూంశంబులు గావు గనుకనే వానియభ్రనామంబు సార్థక మగుచున్నది. పైరీతి నభ్రసమూహములయందు గలిగిన జలరాసులు వాయువశంబున భూపతితంబులై కాలసంస్కారంబుచేనిష్ఫలంబు లగుచున్నవి. విప్రవరులారా! జలంబులు సరిత్సన్నిధంబులు, సాముద్రికంబులు, భౌమంబులు, పార్థివసంభవంబులు వని నాలుగువిధంబులు గలవి. భగవానుండైన సూర్యదేవుండీనాలుగువిధంబులగు సలిలంబులను గ్రహించుచున్నాండు. ఖంబియేకాక, యాభానుదేవుండు, తనసహస్రకిరణంబులచే నాకాశగంగను దివంబునుండి యాహరించి యప్పుడప్పుడు పృథ్వీతలంబుం గొనయుచున్నాండు. ద్విజోత్తములారా! ఆగంగాజలసంస్పర్శముచేతనే యాయాఘకోటి పాపములలంబుం భస్మీభూతంబు లగుచున్నవి. దానంజేసియే యామానవు లెన్నండును నరకనిమగ్నులుగాక స్వర్గస్థానసంపన్నులు గాంగలుగుచున్నారు. ఆకాశగంగాజలంబు లోకోకపుణ్యను సూర్యునిచే స్పృశింపఁబడకుండఁగనే మేఘుంబులనుండి పతితంబు లగుచున్నవి. ఎగ్గాయిసను, సారకరసాహాయ్యంబుననే యవి భూతలనిపతితంబు లగుచుండును. కృత్రికాదినిషమనక్షత్రంబులనుండి పతితంబగు జలమే దివ్యగోక్షీరంబును, సూర్యస్పృష్టంబు నగు స్వర్గగంగాజలం బని యెఱింగింపబడినది. యుగ్మనక్షత్రంబులనుండి సూర్యోద్ధృతంబై పతితంబగు సలిలంబు సూర్యరశ్మిస్పృ

బగు నుదకం బని యెఱుంగవలయును. ఈయిరుదెఱుంగులతో యుంబు
ను నతిపవిత్రంబును పాపహారంబును, దివ్యస్నానఫలదంబు నైనది.
ఇదిగాక మేఘుపతితం బగుజలంబు సకలౌషధులకుఁ బరిపుష్టికరంబును
సకలజీవులకు నాధారంబును నగుటచే నమృతస్వరూపమై యుండును.
ఓషధులన్నియును దానివలననే వర్ధిల్లును. ఫలపరిపాకంబును నోషధు
లవసన్నంబు లగును. ఓషధీసమూహమే పర్జలజీవధారణంబునకుఁ
బ్రధానకారణం బగుచున్నది. శ్రౌస్మార్తు లగుమానవులు ఓషధులచే
తనే యథావిధిగ యజ్ఞనిర్వహణంబు గావింతురు. మఱియు దినదిన
ము దేవగణంబులకుఁ బరితృప్తిం గూర్చెదరు. ఇట్లే యజ్ఞంబులును,
వేదంబులు, ద్విజాదివర్ణచతుష్టయంబు, దేవగణంబులు, పశుపులు, స
కలభూతంబులునుగూడ నోషధులమూలమువలనే తృప్తింగాంచుచున్న
వి. కావున, సచరాచరంబగు నీజగం బంతయుఁ గేవలవృష్టిమూలము
ననే ధృతంబైయున్నది. అవ్వృష్టి సూర్యునినుండి కలుగుచున్నది. ఆ
సూర్యుఁడు ధ్రువమండల మాధారముగా నిలిచి యున్నాఁడు. ధ్రు
వునకాధారము శింశుమారము. దానికి నారాయణుఁ డాధారస్వరూ
పుఁడు. సర్వభూతవిధాతయు, ఆదిభూతుండును, సనాతనుండును నగు
నద్దేవుండు శింశుమారహృదయంబున నుస్థితుండై యుండును.

—• తీర్థమాహాత్మ్యవర్ణనము. •—

మునిశ్రేష్ఠులారా! విద్యయు, కీర్తియు, తపశ్చర్యయుఁ గలవా
రును, హస్తపాదమనంబులను సంయతంబులుగఁ జేసికొన్నవారును తీ
ర్థఫలంబును బడయఁగలరు. విశుద్ధహృదయము, సంయతవచనము,
ఇంద్రియనిగ్రహము, సనునివియే పుష్కరక్షేత్రభవిష్యములందినవి
యు స్వర్గమార్గమును నిర్దేశించుచున్నవి. అపరిశుద్ధంబును దుష్టుండు

నగుచిత్తంబు గలవారు జలంబులచేనూఱుసారులు కడుగఁ బడినను శు
ద్ధంబుగాని సురాభాండముంబోలెఁ దీర్థస్నానంబులచే నెన్నఁటికిని బరి
శుద్ధులు గాఁజాలరు. ఇంద్రియాసక్తుండగు బాంధికసతుఁ దీర్థ, దాన,
వ్రితాశ్రిమాము లెవ్వియును శుద్ధిం గూర్పఁజాలవు. ఇందిర్రియంబుల
ను వశీభూతంబులను గావించుకొన్నపుణ్యపురుషుం డెంతయున్నవేఁ?
ఆతనికాస్థానంబులు కురుక్షేత్రి నర్రియాగ పుష్కరతీర్థస్వరూపంబులు
గాఁగలవు. ఋషివరులారా! ఈపృథ్వీమండలాంబునం గల సకలతీర్థం
బులం గూర్చియు, పుణ్యక్షేత్రంబులంగూర్చియు సవిస్తరంబుగఁ
జెప్పుట శతవర్షంబులకైనను సాధ్యంబుగాదు గావున సంక్షేపించి పరి
శంసించెదవినుండుఁ. పుష్కరతీర్థము, నైమిశారణ్యము, ప్రయాగ,
ధర్మారణ్యము, ధేనుకాతీర్థము, చంపకారణ్యము, సైంధవారణ్యము,
మగధారణ్యము, దండకారణ్యము, గయ, ప్రభాసము, శ్రీతీర్థము, క
నఖలము, భృగుతుంగము, హిరణ్యాక్షము, భీమారణ్యము, కుశస్థలి,
లోహార్గలము, కేదారము, మందరారణ్యము, మహాబలము, సర్వపా
పహారము, కోటితీర్థము, రూపతీర్థము, శూకరవము, చక్రతీర్థము, యో
గతీర్థము, సోమతీర్థము, సహోటకము, కోకాముఖము, బదరీశైలము,
సోమతీర్థము, తుంగకూటము, స్కందాశ్రిమము, అగ్నిసరము, పంచ
శిఖము, ధర్మోద్భవనము, బాధాపరిమోచనము, గంగాద్వారము, పం
చకూటము, మధ్యకేసరము, చక్రప్రభ, మతంగతీర్థము, కుశికవంశ
ము, దంష్ట్రాకుండము, సర్వకామపదము, విష్ణుతీర్థము, మత్స్యతీలతీ
ర్థము, సుప్రభ, బ్రహ్మకుండము, వహ్నికుండము, సత్యపదము, చతు
స్రోన్నితము, చతుశ్శృంగము, దాన్యవశధారాకతీర్థము, మానసము, స్థూ
లశృంగము, స్థూలవంశము, ఊర్వశీతీర్థము, లోకపాలతీర్థము, మునిసర
తీర్థము, శైలతీర్థము, నదీప్రభ, మోక్షకుండము, సోమాభిషేకము,

మహాస్రోతము, కోవిరకము, పంచధార, త్రిధార, సప్తధార, ఏకధార, అమరకంటకము, సాలగ్రామచక్రతీర్థము, కోటితీర్థము, బిల్వప్రభ, దేవహ్రదము, విష్ణుహ్రదము, శంఖప్రభ, దేవకుండము, వజ్రాయుధము, అగ్నిప్రభ, పున్నాగము, దేవప్రభ, విద్యాధరము, గాంధర్వము, బ్రహ్మహ్రదము, లోకపాలతీర్థము, మణిపూరగిరి, పంచహ్రదము, పిండారకము, మాళవ్యము, గోప్రభాతము, గోవరము, వటమూలకము, స్నానదండము, విష్ణుపదము, కన్యాశ్రమము, వాయుకుండము, జంబూమార్గము, గభస్తితీర్థము, యయాతిపతనము, భద్రవటము, మహాకాలవనము, నర్మదాతీర్థము, వజ్రితీర్థము, అర్బుదము, పింగువు, వాసిష్ఠము, పృథుసంగతము, చార్వాసికము, పింజరకము, ఋషితీర్థము, బ్రహ్మత్రుంగము, వసుతీర్థము, కుమారికతీర్థము, శకతీర్థము, పంచనదము, రేణుక, పైతామహము, రుద్రపాదము, మణిమంతము, కామక్షతీర్థము, కుశావిలము, యజనము, యాజనము, బ్రహ్మవాలుక, పుష్పన్యాసము, పుండరీకము, మణిపురము, దీర్ఘసత్రము, హాయపదము, అనశనము, గంగోద్భవము, శిరోద్భేదము, సర్వదోద్భేదము, వస్త్రాపదము, దారుబలము, ఛాయారోహణము, సిద్ధేశ్వరము, మిత్రబలము, కాళికాశ్రమము, వటావటము, కౌశాంబి, దివాకరము, సారస్వతద్వీపము, విజయము, కామదము, సుమనము, సదాశివనామితము, స్వయంతపంచకము, బ్రహ్మతీర్థము, సుదర్శనము, పృథ్వీసర్గము, పారీక్షితము, పృథూదకము, దశాశ్వమేధికము, సర్పిజము, విషయాంతికము, వరాహము, యాక్షిణీహార్తివము, ముంజపటము, బదరీవనము, రత్నమూలకము, లోకద్వారము, కపిలతీర్థము, సూర్యతీర్థము, పంచతీర్థము, శంఖినీతీర్థము, గోభవనము, యమకూరాజతీర్థము, సుతీర్థము, బ్రహ్మావర్తము, కామేశ్వరము, మాతృతీర్థము, శీతవనము, స్నానలోమాపహము,

మానసంసరకము, బ్రహ్మోదుంబరము, సప్తర్షికుండము, దేవీతీర్థము, సుజంబుకము, ఈహాస్పదము, కోటికూటము, కిండానము, కింబుపము, కారండవము, అవేధ్యము, త్రివిష్టపము, పాణిపాత్రము, మిశ్రికము, మధూటము, మనోజవము, కౌశికి, దేవతీర్థము, బుణమోచనము, మృగధూపము, అమరహ్రదము, శ్రీపుంజము, శాలితీర్థము, నైమిషేయము, బ్రహ్మస్థానము, మనస్తీర్థము, కురుపావనము, సౌగంధికవనము, మణితీర్థము, సరస్వతీతీర్థము, ఈశానతీర్థము, పాంచయజ్ఞికము, త్రిశూలధార, మాహేంద్రి, దేవస్థానము, కృతాలయము, శాకంభరి, సువర్ణతీర్థము, కాళీహ్రదము, క్షీరస్రవము, విరూపాక్షము, భృగుతీర్థము, కుశోద్భవము, బ్రహ్మతీర్థము, బ్రహ్మయోని, నీలాచలము, కుంజామ్రికము, భద్రవటము, వాసిష్ఠపదము, స్వర్గద్వారము, కాళికాశ్రమము, రుద్రాస్యము, సుగంధాశ్వము, శిలావనము, భద్రకర్ణహ్రదము, శంకుకర్ణహ్రదము, సప్తసారస్వతము, ఓఘసనము, కపాలమోచనము, అవకీర్ణము, కామ్యకము, చతుస్సామముద్రికము, శతికము, సహస్రికము, రేణుకము, పంచవటకము, విమోచనము, ఔజసము, స్థాణుతీర్థము, కురుతీర్థము, కుశధ్వజము, విశ్వేశ్వరము, మానవకకూపము, నారాయణాశ్రమము, గంగాహ్రదము, వటము, బదరీపాటనము, ఇంద్రిమార్గము, ఏకరాత్రి, క్షీరకావాసము, సోమతీర్థము, దధీచతీర్థము, భృగుతీర్థము, కోటితీర్థస్థలి, భద్రకాళీహ్రదము, అరుంధతీవనము, బ్రహ్మవర్తము, అశ్వవేది, కుంజావనము, యమునాపరిభవము, వీరస్రమోక్షము, సింధూద్భవము, ఋషితుల్య, కల్పిక, ఉర్వీసంక్రమణము, మహాయూపవిదోద్భవము, మహాశ్రమము, నైతసికూపము, సుందరికాశ్రమము, బాహులతీర్థము, చారుమతి, విమలాశోకము, పంచనదము, మూర్ఖ్యంజేయసోమతీర్థము, అశోకవనతీర్థము,

అరుణాస్పదము, కాపవము, శుక్రతీర్థము, వాలుకము, విశోచమోచనము, సుభద్రాశ్రమము, విమలదండకుండము, చండేశ్వరతీర్థము, జ్యేష్ఠస్థానమాశ్రమము, బ్రహ్మసరము, జైగీషవ్యగుహ, హరికోశవనము, అజాముఖిసరము, ఘంటాకర్ణహ్రదము, పుండరీకహ్రదము, కర్కోటకవాపి, సువర్ణోదపానము, శ్వేతతీర్థహ్రదము, ఘుఘురికాకుండము, శ్యామకూపము, చందికాతీర్థము, శ్మశానస్తంభకూపము, వినాయకహ్రదము, సింధూద్భవకూపము, రుద్రవాసము, నాగతీర్థము, పులోమకము, భక్తహ్రదము, క్షీరసరము, పేశితభార, కుమారకతీర్థము, బ్రహ్మావర్తము, కుశావర్తము, దధికర్ణోదపానకము, శృంగతీర్థము, మహాతీర్థము, మహానది, బ్రహ్మసరము, గయాశీర్షము, అక్షయవటము, దక్షిణగోమయము, ఉత్తరగోమయము, రూపశీతికము, కపిలాహ్రద గృధ్రినటము, సావిత్రీహ్రదము, ప్రభాసనము, శీతవనము, యోనిద్వారము, ధేనుకము, ధన్యకము, కోకిల, మతంగహ్రదము, పితృకూపము, రుద్రతీర్థము, శక్రతీర్థము, సుమాలి, బ్రహ్మస్థానము, సప్తకుండము, మణినాగాహ్రదము, కౌశిక్యము, భరతతీర్థము, జ్యేష్ఠాలిక, విశ్వేశ్వరము, కల్పసరము, కన్యాసంవేద్యము, నిశ్చీవాపరిభవము, వాసిష్ఠాశ్రమము, దేవకూటకు, వాసిష్ఠాశ్రమకూపము, వీరాశ్రమము, బ్రహ్మవిరము, అవకాపిలితీర్థము, కుమారభార, శ్రీభార, గౌరీశిఖరము, శ్వకుండము, నందితీర్థము, కుమారవాసము, శ్రీవాసము, కుంభకర్ణహ్రదము, కౌశికీహ్రదము, ధర్మతీర్థము, కామతీర్థము, ఉద్దాలకతీర్థము, సంధ్యాతీర్థము, కరతోయ, కపిల, లోహితార్ణవ, శోణోద్భవ, వంశగుల్మము, బుషభ, ఫలతీర్థము, పుణ్యవతీహ్రదము, రామతీర్థము, పితృవసము, విరజాతీర్థము, మార్కండేయవనము, కృష్ణతీర్థము, రోహితకూపము, పరివరతీర్థము, ఇంద్రద్యుమ్నసరము, సానుగర్తము, మా

హేంద్రిము, శోణనదము, ఇక్షుతీర్థము, కావేరీసంగమము, గోకర్ణము, గాయత్రీస్థానము, బదరీప్రదము, మహాస్థానము, విష్ణుతీర్థము, చాత్రవ్యాశ్రమము, దేవకూపము, మహేశ్వరాశ్రమము, సప్తదేవసంగమము, కన్యాశ్రమ మహాశ్రమము, వాజపిల్యమహాశ్రమము, యమాశ్రమాశ్రమము, అభిషేకమహాశ్రమము మొదలుగాఁగల యీ స్థలతీర్థంబులయుందును మానవుఁడు దేహం దిగియుండి యుపవసించి, స్నానముజేసి, కర్మంబున దేవర్షిపితృతర్పణంబులఁ గావించి దేవతాపూజ సర్పించి బ్రాహ్మణులఁ బూజించినను తీర్థంబులు గడపినవలయును. అట్లొనర్చినమనుజులకు పుణ్యాత్ములకుఁ బ్రీతిమనసు బ్రహ్మత్వైకముగ సర్వాభీష్టఫలలాభంబు సిద్ధించును. ఈయు త్తమోత్తమమాహాత్మ్యంబును వినువారును బఠించువారును వినిపించువారును సకలపాపవిముక్తులగుదురు.

—♦ బ్రహ్మర్షిసంవాదము. ♦—

అనుటయు మునివర్యులిట్లనిరి. శివాశ్రితవరా! ఈభూమండలమం దుత్తమోత్తమమహాప్రదంబును సకలతీర్థాధికంబునుం దుల్యంబు నగు పవిత్రస్థానమెందుఁగలదు? తెలుపఁగోరెదము. అని వేడుకొనుటయు రోమహర్షణుం డిట్లనియెను. ద్విజవర్యులారా! పూర్వపురాణకాలమున నొకప్పుడు మహర్షియుగంబవబ్యాసుండు మునులకోరికంబునఁ బుణ్యాజనకంబును, నానాఖ్యలతాకల్పంబును, నానావిధపుణ్యసమాఖ్యాకల్పంబును, నానాధర్మాగమకల్పంబును సనుశిష్యులకుఁ జెప్పుచుండుటయు సుఖాసీనుండై యుండెను. మహర్షిసనుం డగు సరూపుండనుండును, మతిమద్వరేణ్యుండును, మహాభాగుండగు పృథుండును, సర్వశాస్త్రనిధానుండును, అధ్యాత్మవిద్యాధిపతియుండును, పరమస్థవిషయాభిజ్ఞుండును, సర్వభూతహితరతుండునుం, భృగుపుంగవుఁడగు భార్గవుఁడు, జీవవేదాంగవేద్యుఁడు నైయుండు

డును. పద్మపలాశలోచనుండును, సమగుణావలంబియు నగునప్పారా శర్యుని సందర్శించుటకై ప్రీతిపూర్వకంబుగఁ బ్రశంసితవర్తులగు క శ్యపుఁడు, జమదగ్ని, భరద్వాజుఁడు, గౌతముఁడు, వసిష్ఠుఁడు, జైమిని, ధౌమ్యుఁడు, మార్కండేయుఁడు, వాల్మీకి, విశ్వామిత్రుఁడు, శతానం దుఁడు, వాతున్యుఁడు, గార్గ్యుఁడు, ఆసురి, సుమంతుఁడు, భాగ్నవుఁడు, కణ్వుఁడు, మేధాతిథి, మాండవ్యుఁడు, చ్యవనుఁడు, భూగ్రుఁడు, (అసి తుఁడు) దేవలుండు, మౌద్గల్యుఁడు, తృణయజ్ఞుఁడు, పిప్పలాదుఁడు, అ కృతవ్రణుఁడు, సంవర్తుఁడు, కౌశికుఁడు, లైభ్యుఁడు, మైత్రేయుఁడు, హా రితుఁడు, కౌండిల్యుఁడు, విభాండుఁడు, దుర్వాసుఁడు, లోమశుఁడు, నారదుఁడు, పర్వతుఁడు, వైశంపాయనుఁడు, గాలవుఁడు, భాస్కరి, పూరణుఁడు, సూతుఁడు, పులస్త్యుఁడు, కపిలుఁడు, ఉలూకుఁడు, పుల హుఁడు, వాయువు, దేవస్థానుఁడు, చతుర్భుజుఁడు, సనత్కుమారుఁడు, శైలుఁడు, కృష్ణుఁడు మొదలగువారందఱును వచ్చి చందర్శనఁ బరివే ష్టించినఋషిసమూహంబోలి యావ్యాసదేవునిఁ బరివేష్టించియుండిరి.

వేదజ్ఞుఁడగు వ్యాసదేవుండును సమాగతులగు నమ్మునివరుల కు యథాయోగ్యసత్కారంబు లాచరించి వారలచేఁ బ్రతిపూజితుఁడై యున్నసమయంబునఁ బ్రసంగనకంబున మునివరు లగదఱును దమసం శయముంగూర్చి కృష్ణద్వైపాయను నిట్లు ప్రశ్నించిరి. పరమయోగీం ద్రా! నీవు నిఖలవేదశాస్త్రపురాణాగమజ్ఞుండవు. భూతభవిష్యద్వ్యా మానవిషయాభిజ్ఞుండవు. ఈసంసారము దుఃఖమయ మైనది. ఈభవ సాగరంబున సార మేమియునులేదు. ఇందు విషయసలిలంబులును, రా గగ్రాహగణంబును, ఇందియావర్తసమూహంబును, ప్రసంచతరంగ మాలికాపుంజమును, మోహపంకమును నిండియున్నవి. కలుషలోభ గాంభీర్యవతంబున నది సురవగాహం బైనది. మేము, ఈయుపారభీకర

భవసాగరంబున నిరాశ్రయం బగు జడజగం బంతయు నిమగ్నం బగు చుండుటం గాంచి, మహాపురుషుండ వగు నిన్నుఁ బ్రార్థించుచున్నాము. లోమహర్షణం బగు సీదాభూతవాసంబుఁ బాసి బ్రహ్మత్వమంగళకరం బగుచ దేదియో మా కుపదేశించి లోకోద్ధరణంబు గావింపుము. ఈమండలంబున మోక్షప్రదంబును దుర్లభంబును నగుకర్మక్షేత్రి మే దియో వినఁ గుతూహలపడుచున్నాము. ఓమహాప్రజ్ఞా! మానవు లందఱు నేక్షేత్రంబున విహితకర్మానుష్ఠానంబులఁ గావించి పరమపు ద్ధిం గాంతురో అట్లు గావింపరున్న నరకపాప్తి లగుచురో సుఖీజను లే మోక్షక్షేత్రంబున మోక్షలాభంబును గాంచియుండిరో అట్టిదివ్యక్షే త్రిముంగూర్చి మా కెఱుంగింపనలయును. ఇదియే మాప్రార్థనము. అనుటయు భూతభవ్యభవిష్యద్వేదుండును, భగవానుండును నగువేద వ్యాసుండు భావితాత్ములగు నమ్మునివరులం గాంచి యిట్లనియెను.

తపోధనులారా! ఈవిషయంబున పూర్వము బ్రహ్మకును మహా ర్షులకును సంవాదము జరిగినది. దానిని మీ కెఱుంగించెదను వినుండు. నానారత్నవిభూషితంబును, నానామణిమయతోరణంబును, నానాపుష్పో పశోభితంబును, నానావిహంగానునాదితంబును, నానాసౌఖ్యసమన్వితం బును, నానావిచిత్రకృత్రిమాసనపరిపూర్ణంబును, నానాశాలాభిరామాలంకృతం బును, నానామునిసమేతంబును, నానాశ్రీమదధిష్ఠితంబును, విస్తీర్ణం బును, రమణీయంబునునగుమేరుపర్వతంబుఁ జగన్నాథుండును, జగద్ధా నియు, చతుర్వక్త్రుఁడు నగుబ్రహ్మదేవుఁ డాసీనుండై యుండఁ, దేవ, దానవ, గంధర్వ, యక్ష, విద్యాధర, ఉరగ, ముని, సిద్ధ, సాధ్యపరిష్ప తులును, దేవర్షిగణంబులును, అప్సరోనివహంబులును, తదితరస్వర్గివా సులును జగద్వంద్యుం డగు నాజగత్ప్రభుని వరివేష్టించి స్తవంబులును, గుణకీర్తనంబులును, వివిధవాద్యవాదనంబులును, నృత్యంబులును, గా

నందులును గావించుచు సేవించుచుండిరి. అట్టిరమణీయసుఖసమయం బున సర్వజీవసమాగమసమయంబున వివిధకుసుమగంధంబులతో దట్టిం గానిలంబు ప్రవహించుచున్నసమయంబున భృగుపరిభృతిమహార్షులెల్ల రును భగవానుం డగు పితామహునకుం బ్రణమిల్లి ఓదేవదేవా! మ మీతలంబున మున్నభమోక్షక్షేత్రం బగు కర్మభూమి యెద్దియో మా కెఱుంగింపవలయు ననిపార్థించిరి. బ్రహ్మదేవుండును వారివిన్నపం బును మన్నించి యిట్లనియెను.

మునివరులారా! నే నిప్పుడు భుక్తిముక్తిప్రదంబును వేదమతా నుగతంబును శుభావహంబును పురాతనంబు నగు నొకవిషయంబును బ్రీసంగించుచున్నాను. ఈభూమండలంబున భారతవర్షం బొక్కటియే కర్మభూమిగాఁ బ్రఖ్యాతం బైనది. అందు గర్మానుసారంబుగ స్వర్గ నరకాదిఫలంబులు ప్రాప్తించుచుండుటచే దానికిఁ గర్మభూమి యని కూడ నామంబు గలదు. అందుగల జనులు తమతమపుణ్యపాపంబు లకు శుభాశుభఫలంబుల నవశ్యముగ ననుభవించుచుందురు. భారత వర్షంబున బ్రాహ్మణులు నియతులై తమతమవిహితకర్మంబుల సాచరిం చి పరమసిద్ధిం గాంచుచుందురు. అందు నియమనంతు లగుపురుషులు భక్త్యాకామమోక్షపురుషార్థఫలలాభంబులం గాంతురు. వేయేల? మ హేంద్రప్రముఖు లగుదేవత లెల్లరును భారతవర్షంబున శుభకర్మంబు లం గావించియే దేవత్వముం గాంచియుండిరి. మఱియు జితేంద్రియులు ను, శాంతులును, వీతరాగులును, విమత్సరులు నై మోక్షంబుం గాం చినవారిసంఖ్యకు నిర్దేశమే లేదు. స్వర్గమున విగతజ్వరులై విమానచా రులై విహరించుచు నెల్లరును భారతవర్షంబున శుభకర్మములు నాచ రించినవారలే. స్వర్గావవర్గఫలదాయకం బగు భారతవర్షమును జూచు టకును, అందు విహరించుటకును దేవత లెల్లప్పుడును గుతూహలపడు

చుండురు. అని చెప్పుటయు, మునివరులు ఓయుర్వ్రేష్ఠా! నీవు వచించి నట్లు భారతవర్షంబుకంటె మఱియెందును బాపపుణ్యకర్మానుష్ఠానంబు లేదు; స్వర్గమోక్షమధ్యగతిప్రాప్తియును లేదు. శుభాశుభకర్మనిధానం బును లేదు. కావున నోదేవా! మా కిప్పుడు భారతవర్షవృత్తాంతము సవిస్తరముగ నెఱింగింపు మని వేఁడుటయు బ్రహ్మదేవుండు వారల కిట్లనియెను.

—• భారతవర్షానుకీర్తనము. •—

మునిసత్తములారా! ఇంద్రద్వీపము, కశేరుద్వీపము, తామ్రపర్ణము, గభస్తిమంతము, నాగద్వీపము, సౌమ్యద్వీపము, గాంధర్వము, వారుణము సాగరసంవృతము అను నవద్వీపములచే భారతవర్షము తొమ్మిదిభాగములుగా విభక్తంబై యున్నది. అందు సాగరసంవృతద్వీపము దక్షిణోత్తరంబుల సహస్రయోజనవిస్తృతమై యున్నది. భారతవర్షంబునకుఁ బూర్వంబున కిరాతులును, పశ్చిమంబున యవనులును వసియింతురు. మధ్యభాగము బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులకు నివాసంబై యుండును. ఇజ్యాయుద్ధవాణిజ్యాదికర్మంబులచేఁ బవిత్రులగువారికిఁ బ్రత్యేకకర్మంబులు విహితంబులై యుండును. భారతవర్షము స్వర్గాపవర్గహేతుభూమిని, పుణ్యపాపఫలోత్పత్తిస్థానంబును నై యున్నది. మహేంద్రము, మలయము, సహ్యము, శుక్తిమంతము, ఋక్షము, వింధ్యము, పారియాత్రము—అను నివి యందలి కులపర్వతములు. ఇంకను వానిసమీపమున ననేకసహస్రభూధరములు గలవు. అవి యన్నియు నున్నతములును, విస్తృతములును, నవ్యములును, విపులములును, విచిత్రములును నగునానుపులతోఁ విరాజిల్లుచుండును. మంజీయు, కోలాహలము, మందరము, దర్దురము, వాలిశేయము, సైన్యకము, సై

సోకము, సురసము, తుంగపర్వతము, నాగగిరి, గోవర్ధనము, పాండుర
ము, పుష్పగిరి, వైజయంతము, వైపతము, అర్బుదము, ఋశ్యమూక
ము, గోమంథము, కృతశైలము, కృతాచలము, శ్రీశైలము, చకోర
ము మొదలుగాగల యనేకపర్వతంబులు గలవు. వానిపార్శ్వంబులను
అంతంబులను మధ్యసీమలను అసంఖ్యజనపదంబులుగలవు. వానియందు
భిన్నభిన్నమూర్తు లగు మ్లేచ్ఛాదిజాతులవారు నివసించి యుందురు.
గంగ, సరస్వతి, సింధు, చంద్రభాగ, యమున, శతద్రు, విపాశ, విత
స్త, ఇరావతి, మహువు, గోమతి, ధూతపాప, బాహుద, దృషద్వతి,
దేవిక, చక్షు, సిష్టీవ, గండకి, కౌశికి యనునదులు హిమాలయపాద
మునుండి ప్రవహించుచుండును. దేవస్మృతి, వాతఘ్ని, సింధువేణ్య,
చందన, సదానీర, మహి, చర్మణ్వతి, వృషి, విదిశ, వేదవతి, శివ,
అవంతి మొదలగునదులు పారియాత్రపర్వతమునుండి యుత్పన్నము
లగుచున్నవి. తోణ, మహానది, నర్మద, సురథ, క్రియ, మంధాకిని,
దశార్ణ, చిత్రకూట, పేత్రినతి, కరమోద, సిద్ధాచిక, అతిలఘుకోణి,
విపాప్మ, వైఏల, సధేరుజ, తుక్తిమతి, శకుని, త్రిదివ, క్రిమువు, వేగ
వాహిని మొదలగునదులు ఋక్షశైలసముద్భూతము లైనవి. శివ,
పయోష్ణి, నిర్వింధ్య, తాపి, పేణ, నైతరణి, సినీవాలి, కుముద్వతి,
తోయ, మహాగౌరి, మన్ద, అంబశ్మల మొదలగునదులు వింధ్యపాదము
నుండి వినిసృతంబు లగుచున్నవి. ఈసకలనదీజలంబులు హితంబులు
ను, పుణ్యప్రదంబులు నైనవి. గోదావరి, భీమరథి, కృష్ణవేణ, తుంగ
భద్ర, సుప్రయోగ, పాపనాశిని మొదలగు శ్రేష్ఠవాహినులు సహ్య
పర్వతసానుప్రదేశమునుండి బయలువెడలుచున్నవి. కృతమాల, తా
మ్రపర్ణి, పుష్పజ, పరిత్యలావతి మొదలగు పవిత్రశీతలజలపూరితంబు
లగునదులు మలయాచలమునుండి వెలువడుచున్నవి. పిత్రకుల్య, హో

మకుల్య, ఋషికుల్య, వంజుల, త్రిదివ, లాంగలి, వంశకర మొదలగు నదులు మహేంద్రాచలంబునుండి వినిర్గతంబు లగుచున్నవి. సువికాల, కుమారి, మురుగ, మందగామిని, కుయోపలాశిని మొదలగుతరంగిణులు శుక్తిమంతమునుండి పొడముచున్నవి. ఈచెప్పంబడిన సమస్తనదులును పుణ్యజనకములును గంగాసరస్వతీసమంబులు నై నముద్రాభిముఖంబు గఁ బ్రవహించుచున్నవి. ఈనాహీను లన్నియు జగన్మాతృస్వరూపిణులును, పాపహారిణులు నై విరాజిల్లుచున్నవి. ఇవిగాక భారతవర్షమునం దింకను చిన్నచిన్ననదు లెన్నియేని గలవు. వానిలోఁ గొన్ని వర్షాకాలంబునమాత్రమే ప్రవహించుచుండును. కొన్ని నిరంతరప్రవాహములై విరాజిల్లుచుండును. మత్స్య, ముకుటకుల్య, కుంతల, కాశి, కోసల, అంధక, కళింగ, శేమక, వృక ప్రభృతిజనపదంబులు భారత వర్షమధ్యస్థితంబులు. సహ్యాచలంబున కుష్ణరంబున గోదావరీనదీప్రవాహాంత మగు ప్రదేశం బంతయును భూమండలంబున నతినమోహర మైనది. అప్రదేశమునందు మహాత్ముం డగు భార్గవుని నివసియించుటంబగు గోవర్ధన పురము విలసిల్లుచుండును. వాసీకత, వాటధాన, నుపేక, కాలతోయద, అపరాంత, కూదర్శి, బాహ్లీక, కేరళ, గాంధార, యవన, సింధు, సౌవీర, మద్రిక, శతద్రుమ, కళింగ, పారమూషిక, మూకర, కనక, కైకేయ, దండమాలిక, త్రిదశోపమదేశ, క్షైత్యకుల, కూదర్శికుల, కాంభోజ, బర్బర, లౌకిక, వీర, తుషార, పల్లవ, ఆశ్చేయ, భరద్వాజ, పుష్కల, డాహేరక, లంపక, ధుసశ్రేష్ఠ, మలిక, జాంగల, ఔషధ్య, చలచంద్రి, కిరాతజాలి, తోమర, హంసమార్గ, కాశ్మీర, కదూశ, శూలిక, కూహాత, మాగధ ప్రభృతిజనపదంబు లుత్తరదేశంబులు. అంధ, వామంకురీక, వల్లిక, మాధాంధక, అంగ, వంగ, మళద, పూర్ణవర్తిక, భద్రాంగ, త్రిశిఖ, భార్గవాంగ, వామమర్దక,

పాగ్జ్యోతిష, మవర్గి, విదేహ, తామ్రలిప్తక, మల్ల, మాగధక, నంద ప్రభృతిదేశంబులు పాచ్యజనపదంబులు. పూర్ణ, కేరళ, గోలాంగూల, బుుషిక, మూషిక, కుమార, రామఠ, శక, మహారాష్ట్ర, మాహిషక, కళింగ, ఆభీర, సైసిక్య, అటవ్య, శబర, పుళింద, మూలేయ, సైదర్భ, దండక, పౌలిక, మౌలిక, అశ్వక, భోజవర్ధన, కౌలికకుండల, దంతక, నీలకాలకప్రభృతిజనపదంబులు దాక్షిణాత్యదేశంబులు. శూర్పారక, కాలిధన, లోల, తాలకటపర్వతులు అపరాంతదేశంబులు. వింధ్యాచలంబున మలజ, కర్కశ, మేలక, చోళక, ఉత్తమార్ణ, దశార్ణ, భోజ, కిష్కింధ్య, తోషల, కోసల, త్రైపుర, నైదిశ, తుంబుర, చుక, యవన, పవన, అభయ, రుంకేర, చర్చర, హోత్రధర్తిప్రభృతి జనపదంబులు గలవు. సీహోర, తుషమార్గ, కురవ, తంగణ, కస, కర్ణ ప్రావరణ, ఊర్ణ, దర్వకుంతక, చిత్రిమార్గ, మాలవ, కిరాత, తోమర పర్వతప్రభృతిజనపదంబులు పర్వతాశ్రితంబులై యుండును. భారతవర్షంబున కృత, త్రేతా, ద్వాపర, కలినామంబులచే చతుర్యుగంబులు వ్యవహరింపఁబడుచుండును. దీనికిఁ బూర్వదక్షిణంబుల మహోదధియు, ఉత్తరదిగ్భాగంబున ధనుర్గుణాకారంబుతో హిమవంతంబును విరాజిల్లు. పరోక్షపదంబునకు నిదానంబగు నిదియే భారతవర్షము. బ్రహ్మత్వము, ఇంద్రత్వము, దేవత్వము మొదలగునవి దీనియందే ఘటిల్లుచున్నవి. ఇందు శుభాశుభకర్మానుసారంబుగా జీవులు దేవ మానవాది జన్మంబులను పశుపక్షిసరీసృపాదిజన్మంబులను గాంచుచుందురు. దీని కంటె నితరం బగు కర్మభూమి యేదియును లేదు. స్వర్గచ్యుతి యైనం తనే భారతభూమిని మానవులై పుట్టవలయు నని దేవతలుగూడ నభిలషించుచుందురు. కర్మశేషంబులాబ్ధులును గర్మక్షయంబునఁ బతనోన్ముఖులును నగు సురాసురగణంబులకు భారతీయమానవులతో సమంబగు

సామర్థ్యంబు లేదు. ఈభూమండలంబున భారతవర్షముతో సమానమగు వర్షం బేదియును లేదు. భారతవర్షమునందే బ్రాహ్మణాదివర్ణంబు అభీష్టఫలసిద్ధులం గాంచుచుండును. భారతవర్షంబున జనించిన మానవశ్రేష్ఠులే ధన్యులు. వారే ధర్మార్థకామమోక్షంబుల చతుర్విధఫలాభంబును బడయఁగలుగుదురు. భారతవర్షమునందే సరమదుర్లభం బగుతపము, సర్వదానములు, సర్వయజ్ఞములు, తీర్థయాత్రలు, గురుసేవ, దేవారాధనము, స్వాధ్యాయము మొదలగువానికి ఫలప్రాప్తి యగుచుండుటచే దేవతలుగూడ సంతుష్టులై భారతవర్షంబున జన్మింప వలయుననియే సర్వదా కోరుకొనుచుందురు. వివిధవ్రతంబులు, నానా శాస్త్రాధ్యయనములు, అహింస, బ్రహ్మచర్యము, గాన్యాస్యసేవ, వన వాసము, సన్న్యాసము, ఇష్టాపూర్తము మొదలగునివిధశుభకర్మంబుల కన్నిటికిని భారతవర్షమునందే ఫలసిద్ధి యగుచున్నది. ఇంచుమించుక మఱియేవర్షంబునందును సకలఫలప్రాప్తి లేదు. భారతవర్షగుణగణంబులను సంపూర్ణముగ వర్ణించుటకు నాకు సామర్థ్యము లేదు గాపున నిట్లు సంక్షేపించి చెప్పితిని. పవిత్రంబగు నీభారతాఖ్యానము సర్వపాపహారంబును ధన్యమును బుద్ధివిన్యాసము నైనది. నియతుండై దీనిని నిత్యమును వినువాఁడు సర్వపాపవిముక్తుండును విష్ణులోకప్రాప్తుండును నగును.

—• కోణాదిత్యమాహాత్మ్యము. •—

మునివరులారా! భారతవర్షంబున దక్షిణసముద్రతీరమున సహ్యమోక్షపర్వతంబును, పర్వసిద్ధం బగు ఓఢ్రదేశంబు గలదు. సముద్రము నకుత్తరమున విరజమండలపర్యంతమును గల విస్తృతభూభాగము పుణ్యపురుషసమన్వితమై సర్వగుణాలంకృతమై యుండును. ఆదేశమున

జితేంద్రియులును తపస్స్వాధ్యాయనిరతులును నగు బ్రాహ్మణులు జన్మించుచుందురు. వారెల్లప్పుడును సకలజనులకు వంద్యులును పూజ్యులునై శ్రౌతస్మార్తవివాహాయజ్ఞాదికర్మంబులయం దాచార్యులై యుందురు. షట్కర్మనిరతులును, వేదపురాణేతిహాసవిదులును, సర్వశాస్త్రార్థపారదర్శులును, యోగశీలురును, మాత్సర్యహీనులును నగునా బ్రాహ్మణులలో ననేకు లగ్నిహోత్రనిరతులును, అనేకులు స్నానాన్నతత్పరులును నై యుందురు. ఆయుత్కలదేశమున నివసించు బ్రాహ్మణులు దాతలును, సత్యవాదులు, పుత్రదారధనసంపన్నులును నై యుందురు. బ్రాహ్మణులేకాక తక్కినజాతులవారును స్వధర్మనిరతులై యుండు నివసించుచుందురు. ఆదేశంబున కోణాదిత్యనామంబున నొకభాస్కరమూర్తి ప్రతిష్ఠింపఁబడియుండెను. తద్దర్శనము మానవులకు సర్వపాపవిమోచకంబైనది. లవణసముద్రతీరంబున నాభాస్కరదేవుని మనోహరక్షేత్రము గలదు. అది సకలదిశలయందును సైకతస్థావరములచే సమాకీర్ణమై యుండును. సర్వర్తుసంపన్నంబు లగుచంపకాశోకపున్నాగాదివివిధకుసుమసమృద్ధులంబును, పనస, నారికేళ, కపిత్థసహకారాది ఫలభూరుహంబులచే నలంకృతంబును నగునాపుణ్యక్షేత్రము సకలజగత్ప్రసిద్ధమైనది. అది నలుడెసలను యోజనపరిమితంబుగలది. భోగమోక్షప్రదాయకుండును, సహస్రకిరణుండును నగుదినాకరుండు డుండు కోణాదిత్యనామంబున విరాజిల్లుచుండును. మాఘమాసంబున శుక్లపక్షసప్తమియం దుపవసించి యథావిధిగ సముద్రస్నానంబు చేసి శౌచాచారంబున విశుద్ధుండై యాదినం బంతయు దివాకరుని స్మరించుచు పరదివసంబు ప్రభాతంబున మరల సముద్రస్నానం బొనర్చి దేవర్షిపితృతర్పణంబుల నాచరించి జలోత్థితుండై నిర్మలవస్త్రద్వయమును ధరించి కృతాచమనుండై మహోదధితీరంబునఁ గూర్చుండి నియమ

పూర్వకంబున సూర్యోదయకాలంబున బాహ్యముఖుండై రక్తచందనపద్మ
వంబుచే అష్టపత్రవిలసితంబును ఊర్ధ్వకర్ణికాయుతంబును కేసరసమ
న్వితంబును నగునొకసారపద్మమును లిఖింపవలయును. తదుపరిభాగం
బున నొకతామ్రపాత్రమునుంచి తిలతండులజలంబులను, రక్తచందన
మును, రక్తపుష్పములను, కుశలను అందు పరిక్షేపింపవలయును. తా
మ్రపాత్రాభావంబున అర్కపత్రపుటంబున దిలాదుల నునిచి పా
త్రాంతరంబుచే నాచ్ఛాదింపవలయును. అనంతరము విశేషశ్రద్ధతో
అంగన్యాసకరన్యాసంబులఁ గావించి, తన్ను భాస్కరమూర్తిగా ధ్యా
నించుచు ధీమంతుం డగుసాధకుఁడు, ఆగ్నేయము, నైఋతి, వాయు,
ఈశానకోణంబులయందును, మధ్యభాగంబునను భాస్కరునిఁ బూజిం
పవలయును. పరమసుఖస్వరూపుండును, పరమారాధ్యుండును, గగన
స్థితుండును నగుసూర్యదేవుని పద్మోపరిభాగంబున నారాధనంబుచేసి
పూజించి పిమ్మటఁ గర్ణికోపరిభాగంబున స్థాపించి ముద్రాప్రదర్శన
మాచరింపవలయును. పిమ్మట స్నానాదిసకలోపచారంబులను జేసి
సమాహితుండై తేజోబింబస్వరూపుండును, రక్తపద్మస్థితుండును, పిం
గాక్షుండును, ద్విభుజుండును, రక్తవర్ణుండును, పద్మపత్రారుణాంబరుం
డును, సర్వలక్షణలక్షితుండును, సర్వాభరణభూషితుండును, సుస్వరూ
పుండును, వరదుండును, శాంతుండును, పద్మాసనస్థలమండితుండు
నగుభాస్కరుని ధ్యానింపవలయును. తదుపరి, ఉదయించుచున్న
సాంద్రసింధూరసదృశుం డగుకవిమూర్తిఁ గాంచి పూర్వకల్పితంబగు
సర్ఘ్యపాత్రంబును గైకొని నతజానుండై అర్ఘ్యపాత్రమును మస్తక
సం దాల్చి, యేకాగ్రచిత్తంబున మౌనము వహించి తర్వాతరమంత్ర
ముతో సూర్యదేవుని కర్ఘ్యప్రదానము చేయవలయును. అదీక్షితుం
డైనచో శ్రద్ధాపూర్వకంబుగ భావయుక్తుండై సూర్యసామీప్యాచార

ణంబు సేయుచు అర్ఘ్యదానంబు చేయవలయును. సూర్యదేవుండు భక్త్యోగలభ్యుండు గావున నంతమాత్రంబుచేతనే యాతనియర్చనం బు సంపూర్ణంబు గాఁగలదు. అనంతరము అగ్ని, నైఋతి, వాయు, ఈశానకోణంబులయందును మధ్యభాగంబునను పూర్వాదిదిగ్దళంబుల ను ఆయాదిగధీశ్వరులనుగూర్చి హృదయము, శిరస్సు, శిఖ, చర్మము నేత్రోద్యంగంబులను బూజింపవలయును. తరువాత, సుగంధధూప దీపనై వేద్యంబుల నివేదించి జపస్తవనమస్కారంబులను ముద్రాప్రద ర్శనంబును గావించి యుద్వాసనంబు నొసర్పవలయును. ఈవిధముగా బ్రహ్మక్షత్త్రియవైశ్యశూద్రులలో స్త్రీలైనను, పురుషులైనను నిర్భ రభక్తిభావముతో, విజితేంద్రియులై సూర్యాగ్ర్యార్ఘ్యప్రదానంబు సేయు వారికి నిహపరలోకసుఖంబు లభియింపఁగలదు. త్రైలోక్యదీపకుండు ను, నభోమణియు నగుభాస్కరు నాశ్రయించినమానవులు పరమసుఖ భాజను లగుచుందురు. భాస్కరున కర్ఘ్యప్రదానము సేయకుండ, విష్ణువు, శంకరుఁడు, సురేశ్వరుఁడు మొదలుగాఁగలయెవ్వరిపూజనంబును గావిం చుట విధేయంబు గాదు. కావున పరితిదినంబును ప్రయత్నపూర్వకం బుగ మనోహరపుష్పగంధాదులచే నాదిత్యున కర్ఘ్యమీయవలయును. సప్తమీతిథియందు సమాహితచిత్తుండై స్నానాంతంబున శుచియై ఆదిత్యున కీయర్ఘ్య మిచ్చువానికి సర్వాభీష్టసిద్ధి యగును. సూర్యార్ఘ్య ప్రదానమువలన రోగులకు రోగనాశనంబును విద్యార్థులకు ధనలాభం బును, విద్యార్థులకు విద్యాప్రాప్తియు, సంతానార్థులకుఁ బుత్రలాభం బును గాఁగలవు. భీమంతుం డగువాఁడు, ఎట్టికోర్కులతో సూర్యార్ఘ్య ప్రదానం బొనర్చిన నట్టికోర్కులెల్లను సిద్ధింపఁగలవు. స్త్రీపురుషుల లో నెవ్వరైనను సాగరస్నానంబుచేసి సూర్యార్ఘ్యప్రదాన మాచరిం చి ప్రణామంబు గావించినచో వారికి సర్వకామఫలప్రాప్తి యగును.

మానవుఁడు శ్రద్ధాయుక్తుఁడై మౌనియై పుష్పములం గైకొని సూర్యా
లయంబునకుం బోయి ముమ్మారు ప్రదక్షిణ మాచరించి భానుదేవు
నర్చింపవలయును. గంధపుష్పధూపదీపంబులును, నైవేద్యంబు నర్పిం
చి దండప్రణామంబు చేసి జయశబ్దపూర్వకంబుగ నాజగత్పతిని స్తవం
బునేసి యీసహస్రనామ మర్చించువాఁడు సర్వపాపవిముక్తుండై దివ్యదే
హంబును ధరియించి దశాశ్వమేధఫలలాభంబును గాంచఁగలఁడు. కో
ణాదిత్యు నర్చించువాఁడు తనకుఁ బూర్వము సప్తపురుషులను పరము స
ప్తపురుషులనుద్ధరించుటయే కాక సూర్యప్రతిముండై కామగమనంబగు
నుజ్జ్వలవిమానంబు నధిరోహించి, గంధర్వగణస్తూయమానుండై సూ
ర్యలోకంబున ప్రళయకాలపర్యంతమును దివ్యభోగంబుల ననుభవించి
పుణ్యక్షయంబున మరల మర్త్యలోకంబున నుత్తమకులంబున జన్మించి
చతుర్వేదవిదుండును, స్వధర్మనిరతుండును, పవిత్రుండును, బ్రాహ్మ
ణుండును నై తుదకు సూర్యసమ్మితుండై మోక్షలాభంబును బొం
దును. చైత్రమాసంబున దమనభంజికాయాత్ర యను మహోత్సవం
బు నచ్చటు సందర్శించుమహాత్మునకుఁ బూర్వోక్తసకలఫలంబులును
కరగతంబు లగును. భానుదేవుని శయనోత్థానంబులందు విష్ణువా
యనంబులను, రవివారంబులను, రవితిథులను, పుత్తియు నిరవధికాలం
బులను శ్రద్ధావంతులై నియమపూర్వకంబుగా నీయుదాహరించుస్తవం
బులను గావించువారు రవినిభవిమానారోహణంబు నొసర్చి సూర్యలోక
ప్రాప్తు లగుదురు. ఆసముద్రతీరంబుననే సన్నిధానప్రదుం డగుశివుండు
రామేశ్వరనామంబున విఖ్యాతుండై యున్నవాఁడు. యథావిధిగ మ
హోపచారంబులు గావించి యీకామారిని సందర్శించి గంధపుష్ప
ధూపదీపనై వేద్యప్రదక్షిణాదులచే నర్చించి నా రాధించువారికి హయమేధరాజసూయఫలంబులు లభించును. మోక్షం

బుగూడ వారికిఁ గరతలామలకంబు లగును. అట్టివాఁడు దివ్యవిమానా రూఢులై శివలోకంబునఁ జేరి దివ్యభోగంబుల ననుభవించి పురల మర్త్యలోకంబున నుత్తమబ్రాహ్మణజన్మంబునంది యంతంబున కైవల్యావలంబనంబుచే మోక్షప్రాప్తి లగుదురు. ఆసూర్యక్షేత్రంబునఁ బ్రాణత్యాగంబు సేయువాఁడు సూర్యలోకప్రాప్తుండై స్వర్గంబున దేవసన్నిభుండై విహరించుచు ననంతరము మర్త్యలోకంబునఁ గర్మనిష్ఠుం డగురాజై పుట్టి యంతంబున భాస్కరునందు విలీనుండై మోక్షలాభంబు నందఁగలఁడు.

—♦ సూర్యపూజావిధానము. ♦—

అని యిట్లు బ్రహ్మదేవుం డానతిచ్చుటయు మునివరు లానందాంతఃకరణులై దేవదేవా! భుక్తిముక్తిప్రదం బగు భాస్కరక్షేత్రంబు నుంగూర్చి మీరు పరికించించితిరి. సుఖదాయకంబులును పాపనాశకంబులును భవదీయముఖనిస్సృతంబులును నగు పవిత్రకథల నెన్ని యాకర్ణించినను మాకుఁ దనివి దీఱకున్నది. మహాదేవా! ఆసూర్యదేవుని పూజాఫలము, దానఫలము, మఱియు, ప్రణిపాతము, నమస్కారము, ప్రదక్షిణము, ధూపము, దీపము, సమార్జనము, ఉపవాసము, నక్తభోజము మొదలగువానివిధులును అర్ఘ్యప్రదానవిధియు భానుదేవుండు ప్రసన్నుం డగుటకుఁ దగినభక్తిపూజావిధానంబులును మా కెఱింగింపవలయు నని ప్రార్థించుటయు బ్రహ్మదేవుం డిట్లనియె.

ద్విజోత్తములారా! మనంబుచే భగవంతుని భావించుటయే భక్తి యగుచున్నది. ఆవిషయంబున మానసికం బగు నిచ్ఛయే శ్రద్ధ యనంబడును. ధ్యానమే సమాధి. భగవత్కథలను వినువాఁడు, వినిపించువాఁడును, భగవద్భక్తులను బూజించువాఁడును అగ్నిపరిచ్యా

గావించువాఁడును భగవన్నివిష్టహృదయుండును నిరంతరదేవపూజానిర
తుండును పరమభక్తుం డనంబరగును. దేవోద్దిష్టంబులగు కర్మంబుల
నామోదించువాఁడును, సర్వదా భగవన్నామసంకీర్తనంబు గావించు
వాఁడును భక్తశ్రేష్ఠుం డనఁబడును. భక్తులయెడల నసూయలేక కుల
వైవతంబుల నిందింపక యాదిత్యవ్రతానుష్ఠానతత్పరుం డగువాఁడు
భక్తుం డని యెన్నఁబడుచున్నాఁడు. గమనావస్థాననిదాఘూర్ణోష్మ
నిమేషాది సకలవ్యాపారములయందును భాస్కరస్మరణంబు గావించు
వాఁడు భక్తశ్రేష్ఠుండు. అభిజ్ఞుం డగువాఁడు భగవానునియెడల నీవిధ
ముగా భక్తి గలిగియుండవలయును. భక్తిధ్యానకీర్తనంబులచే నియ
ముతై దేవపితృప్రీతికరంబుగా బ్రాహ్మణులకు దానంబు గావించిన-చో
దానిని దేవపితృగణంబులు ప్రతిగ్రహింతురు. భక్తిసహితంబుగ పత్ర
పుష్పఫలజలంబులను ఏకొలఁదినైన దేవతలకు సమర్పించిన-చో వానిని
ప్రీతిపూర్వకంబుగ దేవతలు ప్రతిగ్రహింతురు. నాస్తికపరిత్యక్తంబు
లగు వేనినిగూడ దేవతలు పరిగ్రహింపరు. నియమపూర్వకంబుగా
విశుద్ధభావంబుతో దానంబు సేయవలయును. అట్టిదానమే సఫలంబు
గాఁగలదు. భక్తిపూర్వకంబుగ నుపవసించి జపస్తుతిపూజోపహారంబు
లచే భాస్కరు నారాధించిన-చో సర్వపాపవిముక్తుం డగును. మహీత
లంబున మస్తకంబు మోపి వినతుండై సూర్యునకు నమస్కరించువాఁ
డు త్రిజగన్నమస్కృతుం డగును. భక్తితో సూర్యదేవునకుఁ
బ్రదక్షిణంబు సేయువానికి సప్తద్వీపసహితం బగు భూమండలంబును
బ్రదక్షిణంబు చేసిన ఫలంబు లభియించును. నిర్మలహృదయంబున
సూర్యదేవునే ధ్యానించుచు వ్యోమమండలప్రదక్షిణంబును గావించిన
వాఁ డవ్యాదేవతాప్రదక్షిణంబుఁ జేసినఫలంబు చేకూరును. భక్తితో
నేకాహారియై షష్ఠితిథియందు సూర్యదేవు నర్చించి, నియతవ్రతానుష్ఠా

నతత్పరుండై సప్తమీతిథియం దహోరాత్రిము లుపవసించి భాస్కర దేవునిం బూజించువానికి నశ్వమేధఫలంబు గలుగును. సప్తమియం దైనను, షష్ఠియందైనను సూర్యదేవార్చనము మిగుగతికారణం బగు చున్నది. కృష్ణసప్తమియందు జితేంద్రియుండై యుపవసించి సకోపచారంబులచే నాదిత్యు నారాధించువాఁడు పద్మపత్రిసదృశం బగు విమానము సధిరోహించి సూర్యలోకంబును జేరఁగలఁడు. శుక్లసప్తమి యందు ఉపవాసతత్పరుండై శుక్లోపహారాదులచే సూర్యారాధనంబు సేయువాఁడు సర్వపాపముక్తుం డగును. సూర్యలోకప్రాప్తుఁడును నగును. అర్కపత్రిసంపుటంబునఁ బ్రతిసప్తమియందును నేకైకవృద్ధిక్రమంబుగఁ జతుర్వింశతిపుటంబుల నుదకపానంబు సేయుచు నిట్లు రెండు వత్సరంబులు నియమపాలనంబు గావించుటయే యర్కసప్తమీవ్రతం బు నాఁబడును. ఇది ప్రశస్తంబును సర్వకామప్రదంబునై యది. రవివార సహితం బగుశుక్లసప్తమి విజయ యనంబడును. ఆదినంబున స్నాన దానజపతపోహోమోపవాసాదివ్రతంబులు మహాఫలదాయకంబులు. రవివారంబున శ్రద్ధాయుతులై దేవార్చనంబు గావించువారు అభీష్టఫల సిద్ధు లగుదురు. తా మొనరించు సకలకర్మంబులును ఆదిత్యోద్దిష్టంబు లుగా నాచరించువారివంశంబున దరిద్రులును వ్యాధితులును గలుగరు. శ్వేత, రక్త, పీతవర్ణంబుల మృత్తికతో సూర్యస్థానం బుపలేపించువారు సర్వాభీష్టసిద్ధు లగుదురు. ఉపసించి, చిత్రపుష్పగంధాదుల చేఁ జిత్రభానునిఁ బూజించువారికిఁ గోరిన కోర్కెలు సిద్ధించును. నెయ్యి తముతోఁగాని, తిలతైలముతోఁగాని సూర్యునకు దీపదానంబు సేయువానికి నెన్నఁటికిని చక్షూరోగంబు గలుగదు. ఆతనిదాసదీపకులు నిరంతర ముద్భాసిత మగుచుండును.

తిలరాశి, పవిత్రతైలము, తిలధేనువు—ఈమూఁడును దానము

నకుఁ బ్రశస్తము లైనవి. అగ్నిహుండు దిలాహుతి సేయుటయు, దే వాలయంబులఁ దైలదీపంబుల సర్పించుటయు మహాపాతకనాశకంబు లు. చతుష్పథదేవాయనాదులయందు దీపదానంబు గావించువాఁడు రూపవంతుండును, సుభగుండు నగును. ఘృతదీపము ప్రశస్త మైనది. ఓషధీతైలాదులచే నైనది ద్వితీయపక్షము. వసామేదోస్థినిర్యాసంబుల చే నెన్నఁటికిని దీపదానంబు సేయంజనదు. దీపము ఊర్ధ్వగతంబై యుండును గాని యధోగతిగా నెన్నఁడు నుండదు. అట్లైదీపదాతయు దీప్తిమంతుండై యెన్నఁటికిని దివ్యోగ్రతుండు గానేరఁడు. జ్వలించుచు న్నదీపమును హరించుటగాని నశింపఁజేయుటగాని తగదు. దీపహర్త యగువాఁడు బంధము, నాశము, క్రోధము, తమంబును బొందఁగలఁ డు. దీపదాత స్వర్గంబున కేగి దీపమాలికంబోలి విరాజిల్లుచుండును. కుంకుమాగరుచందనంబులచే నతినియమంబున విశేషసంబు గావించు వాఁడు పరజన్మంబున యశస్వి గాఁగలఁడు. సూర్యోదయకాలంబున రక్తచందనమిశ్రితము లగు రక్తపుష్పంబులచేఁ బ్రతిదినము సూర్యప్రదా నంబు గావించువానికి సంవత్సరాంతంబున సిద్ధిలాభం బగును. సూ ర్యోదయంబు మొదలుగ నస్తమయంబువఱకును ఏదేనొకమంత్రజపంబు గాని స్తోత్రపాఠంబుగాని గావించుచుండుట యాదిత్యవ్రతం బనంబడు ను. ఈవ్రతాచరణంబున మహాపాతకనాశనం బగును. సూర్యోదయం బున శ్రద్ధతో సూర్యుం బర్పించుటచే సర్వపాపవిముక్తి యగును. సూ ర్యార్ఘ్యప్రదాత యగువాఁడు నస్తజన్మంబులవఱకును ధనకనకవస్తువా హనసంపన్నుం డగును. అగ్ని, జలము, అంతరిక్షము, పుణ్యభూమి ప్రతిమ మొదలగువానియందు పర్యుత్సుపూర్వకంబుగ సూర్యార్ఘ్యప్ర దానంబు గావించుట కర్తవ్యంబు. సవ్యాసనవ్యంబులఁగాక భక్తితోఁ దిన్నగ సూర్యాభిముఖుండై ఘృతగుగ్గులాదిసహితంబుగ సూర్యార్ఘ్యం

బు నేయువాఁడు సద్యఃపాపవిముక్తుండు గాఁగలఁడు. సూర్యదేవునకు శ్రీవాస, దేవదారు, కర్పూ, రాగురుధూపాదుల నర్పించువాఁడు స్వర్గ లోకప్రాప్తుం డగును. ఉత్తరదక్షిణాయనంబుల సూర్యదేవు నర్చించుట పుణ్యప్రదము. విషువంబులయందును, ఉపరాగంబులయందును, షడశీతిపుణ్యకాలాదులయందును సూర్యదేవు నర్చించుట మహాఫలదాయకము. సప్తకాలంబులయందును భక్తిపూర్వకంబుగ నాదిత్యు నారాధించువాఁ డర్కలోకప్రాప్తుం డగును. కృసర, (పులగము) పాయస, పూప, ఫల, మూల, ఘృతోదనాదులచే నాదిత్యున కుపహారప్రదానంబు గావించుట సర్వకామప్రదంబు. సూర్యునకు ఘృతతర్పణంబు గావించువాఁడు సర్వసిద్ధుండగును. క్షీరతర్పణంబు సేయువాని కెన్నఁటికిని మనస్తాపంబు గలుగదు. దధితర్పణంబువలన నభీష్టసిద్ధియగును. శ్రద్ధాయుక్తుండై సూర్యాభిషేకంబునకు జలంబు దెచ్చువాఁడు సర్వతీర్థశుద్ధుండై పరమగతిం గాంచును. ఛత్రము, ధ్వజము, వితానము, పతాక, చామరము మొదలగువస్తువులను శ్రద్ధతో సూర్యదేవున కర్పించువాని కిష్టార్థసిద్ధి యగును. భక్తితో భానుదేవునకు నేయేద్రవ్యంబుల నర్పించిన నాయాద్రవ్యంబులు భాస్కరదేవానుగ్రహంబున శతసహస్రగుణాధికంబులై వర్ధిల్లఁగలవు. భానుదేవతాపప్రసాదంబున మనోవాక్కాయకంబులగుసకలదుష్కృతంబులును సమూలంబుగనశింపఁగలవు. ఒక్కదినంబున భానుదేవుని భక్తితోఁ బూజించినఫలము యథావిధి దక్షిణాసంపన్నంబు లగు శతక్రతువులవలననైనను గలుగనేరదు.

♦— ఆదిత్యమాహాత్మ్యము. —♦

అని పితామహుం డుపదేశించుటయు మునివరు లోదేవదేవా! గృహస్థబ్రహ్మచారివానప్రస్థులలో మోక్షకాము లగువా రేదేవు నా

రాధింపవలయునో, అక్షయం బగుస్వర్గలాభం బెల్లు సిద్ధించునో, యే కర్మంబు నాచరించుటచే స్వర్గవాసులగువా రటనుండి పుణ్యక్షయంబున మరల భ్రష్టులు గాకుందురో, చేసగణంబులకు చేసతయు, సిత్యగణంబులకుఁ బితయుఁ, బరాత్పరుండు సగునాతఁ డెవ్వఁడో, స్థానరజంగమాత్మకం బగునీవిశ్వమంతయు నెవ్వనినుండి జనించునో, మఱల నిదియంతయుఁ బ్రళయకాలంబున నెవ్వని నాశ్రయించునో సవిస్తరంబుగ నెఱింగింపవలయు నని ప్రార్థించుటయు బ్రహ్మదేవుం డిట్లనియెను.

తపోధనులారా! ఉదయించినంతమాత్రమున స్వీయకరనికరంబుచే జగదంధకారమునంతను బటాపంచలుగాఁ జేయు భానుదేవునికంటె నితరదైవతంబు లెవ్వరును లేరు. అతఁడు ఆద్యంతరహితుఁడును, శాశ్వతుండు సగునవ్యయపురుషుఁడు. అతఁడు తనరశ్మినిచయంబుచే సకలభువనంబులను దపింపఁజేయుచుండును. సర్వదేవమయుండును, తపనశీలుండును, సర్వజగన్నాథుండును, సర్వలోకపితయు నగునాతఁడే భూతంబులసృష్టిసంహారంబులు గావించుచుండును. అతఁడు తనకిరణంబులను బ్రసరింపఁజేసి తాపంబును, వర్షంబునుగూడఁ గల్పించుచుండును. ధాతయు, విధాతయు, భూతాదియు, భూతభావనుండును నగునాతని కెన్నఁటికిని క్షయంబులేదు. అతఁడే పరిసిద్ధం బగుధ్రువస్థానము. సృష్టికాలంబున జగంబంతయు నాదిత్యునుండియే జనించి ప్రళయకాలంబున నాతనియందే విలీన మగుచుండును. మహాయోగులగువారు దేహపరిత్యాగంబు సేసి వాయుమూర్తులై తేజోరాశి యగుదివాకరునందు ప్రవేశింతురు. ఆకాశప్రసారితంబులగుతరుశాఖలంబోని యాతనిసహస్రకిరణంబుల నాశ్రయించి సిద్ధగంధర్వాదిదేవమునిగణంబులు నివసించి యుందురు.

గృహస్థులును, మహాయోగులగు సనకాదిమహర్షులును, బ్ర

హ్మవాదులగువాలఖిల్యాదిబుషులును, వానప్రస్థులగునితరమునిగణం బులును, వ్యాసప్రముఖులగు సర్వసాధుపురుషులును, యోగమార్గంబున సౌరమండలమునఁ బ్రవేశించి యుందురు. శ్రీమంతుఁ డగు వ్యాస నందనుఁడు శుకుండును, యోగమార్గమునవలంబించి సూర్యకిరణాలాభ ముం గాంచి భవవిజయుండయ్యెను. బ్రహ్మవిష్ణుమహేశ్వరాదిసకల దేవతలును బ్రత్యక్షదేవస్వరూపుఁడును, దిమిరధ్వంసకుండు నగుభా స్కరునికంటెఁ బరులు గారు. కావున శుభాకాంక్షియగునాతని కన్య దైవతంబులయెడల భక్తి యవిధేయమైనది. బ్రహ్మవిష్ణ్వాదిదేవతలు దృష్టిగమ్యులుగారు. భాస్కరుఁ డొక్కఁడుమాత్రమే ప్రత్యక్షదైవత ము. ఆతఁడే జగంబునకంతకును మాతయుఁ బితయు గురుండునై యున్నవాఁడు. రశ్మిమంతుం డగునాతఁడు జగన్మిత్రుఁడు. సాగరద్వీప సహితంబులగుచతుర్దశభువనంబుల నాతఁడే సృజించి నిలిపి యున్నాఁ డు. భగవానుం డగునాతఁడే ప్రజాపతులను, బ్రజలనుగూడ సృజిం చి తన్ను ద్వాదశమూర్తులుగా విభజించుకొని యాదివ్యరూపంబున విరాజిల్లుచున్నవాఁడు. ఇందుర్రీఁడు, ధాత, పర్జన్యుఁడు, త్వష్ట, పూ షుఁడు, అర్యముఁడు, భగుఁడు, వివస్వంతుఁడు, విష్ణు, అంశుఁడు, వరు ణుఁడు, మిత్రుర్రీఁడు ననుసీద్వాదశమూర్తులచేఁ బరమాత్మోడగుసూర్య దేవుఁ డీజగంబంతటను వ్యాపించి యున్నాఁడు.

ఇందర్రీనామకంబగు నాతనిప్రథమమూర్తి దేవగణంబులశత్రు వులను సంహరించుచు దేవరాజత్వముం గాంచి తేజరిల్లుచుండును. ధాతృనామకంబగునాతనిద్వితీయమూర్తి ప్రజాపతిత్వముంగాంచి ప్ర జాసర్గంబు సేయుచుండును. పర్జన్యనామకంబగుతృతీయమూర్తి మేఘ రూపమున వర్షంబును గురియించుచుండును. త్వష్టృనామకంబగుచతు ర్థమూర్తి వనస్పతులయందును, ఓషధులయందును వ్యాపించియుండు

ను. పూషాఖ్యం బగుపంచమమూర్తి యున్నాధిష్ఠితంబై యుండును. అత్యమనామకంబగుషష్ఠమూర్తి వాయురూపంబునఁ జలనశీలంబై దేవజీవతలనాశ్రియించి యుండును. భగనామకంబగుసప్తమమూర్తి జీవదేహమధ్యగతంబై యుండును. వివస్వన్నామకం బగునష్టమమూర్తి యగ్నిపరిష్ఠితమై జీవులభుక్తాన్నపరిపాకంబు గావించుచుండును. విష్ణునామకంబగునవమమూర్తి యమనైరిసంహారంబునకై యెల్లప్పుడు నవతరించుచుండును. అంశుమన్నామకదశమమూర్తి వాయుపరిష్ఠితమై జీవులకాహ్లాదంబు గూర్చుచుండును. వరుణనామకంబగునేకాదశమూర్తి జలజంబులయందుండి నిరంతరమును బీజపోషణంబు నేయుచుండును. మిత్రినామకంబగుద్వాదశమూర్తి లోకహితార్థమై చంద్రసరిత్తీరంబున బ్రతిష్ఠితమై యుండును. నామంబుచేతనేగాక యీతేఁడు జగంబునకంతకును బరమమిత్రుండై యుండును. అమిత్రుండు వాయుభోజియై తపంబు సేయుచు భక్తాభీష్టంబులఁ బ్రసాదించుచుండును. పరమాత్ముండగు సవిత్రుండు ద్వాదశమూర్తులచేతను జగమంతటను వ్యాపించి యుండును గావున భక్తులగువారు నిత్యము నమ్మహాదేవుని ద్వాదశమూర్తిరూపంబున ధ్యానపరిణామాదులం గావించు చుండవలయును. ద్వాదశనామస్మరణపఠనంబులవలన సూర్యలోకప్రాప్తి యగును.

అనిచెప్పుటయు మునులారా! సూర్యుండు బాదిదేవుండను నానాతనుండు నైనయాతఁ డవతారక్రియలు పాక్షతునిం బోలి తపంబేలగావింపవలయునని పరిశ్నించిరి. అంత బ్రహ్మదేవుండు డిట్లు చెప్పందొడంగెను. మునులారా! మిత్రినారదసంవాదం బనునితిహాసముపలస నియ్యర్థంబు సర్వంబును దేటపడఁగలదు. వినుండు. ఆదిత్యునిద్వాదశమూర్తులం గూర్చి యిదివఱకే చెప్పియుంటిని. ఆమూర్తులలో మిత్రుండును,

వరుణుండు ననునిరువురును దపోనిరతులై యుండిరి. అందు వరుణుండు జలమాత్రాహారియై పశ్చిమసాగరంబునను, మిత్రుండు వాయుమాత్ర భోజనుండై మిత్రవనంబునను విరాజిల్లుచుండురు.

ఒకప్పుడు యోగీందుండు డగునారదుండు మేరుగిరిశృంగము నుండి యవతీర్ణుండై భూమండలసంచారంబు సేయుచు మిత్రుండు దపంబు సేయుచున్నయాశ్రమంబున కేతెంచి తపోనిరతుం డగుమిత్రుం గాంచి యాశ్చర్యాన్వితుండై అక్షయుండును, అవ్యయుండును, వ్యక్తా వ్యక్తస్వరూపుండును, సనాతనుండును, త్రిలోక్యధరుండును, సర్వదేవేశ్వరుండును, బ్రిభుండును నగునీతడు మరల దేవపితృగణంబుల నేల యర్చించుచున్నాడని వితర్కించి యద్దేవుని సమీపించి యో దేవా! వేదవేదాంగశాస్త్రపురాణాదులు నిన్నజుండనియు, శాశ్వతుండనియు, భూత యనియు, నుత్తమనిధానుండనియుఁ బ్రశంసించుచున్నవి. భూతభవిష్యద్వర్తమానంబు లన్నియు నీయందు ప్రతిష్ఠితంబులై యుండును. చతురాశ్రమవాసులు సహారహంబును నిన్నర్చించుచుందురు. అట్టినీవుగూడ నింకను నేదేవునిగూర్చి యారాధించుచుంటివో నాకేమియును బోధపడకున్నది. దయయుంచి యెఱింగింపవలయునని ప్రార్థించుటయు మిత్రుండిట్లనియెను.

నారదమునీంద్రా! పరమభక్తుండవగునీయెదుట సనాతనంబును, గుహ్యంబును, బరమపదంబును నగువిషయముంగూర్చి ప్రశంసించెదను. సూక్ష్మంబును, అవిజ్ఞేయుంబును, అవ్యక్తుండును, అచలుండును, ధ్రువుండును, ఇంద్రియంబులకు, నింద్రియార్థంబులకును, సర్వభూతంబులకు నగోచరుండును, క్షేత్రజ్ఞుండు నగుపురుషుండు సర్వభూతాంతరాత్మయని ప్రశంసితుం డైయుండును. త్రిగుణాతీతుం డగునాభగవానుఁడే హిరణ్యగర్భుఁడు. అతఁడే బుద్ధి. మహత్స్వరూపుఁడును, బ్ర

ధానుండనుగూడ నాతఁడే. సాంఖ్యయోగు లాతని బహునామంబుల చేఁ గీర్తించియుండిరి. ఏకాత్మకుండగునాతఁ డీత్రైలోక్యమును ధరించియుండును. త్రిమూర్త్యాత్మకుఁడు, విశ్వాత్మకుఁడు, శర్వుఁడు, అక్షరుఁడు ననునామంబు లాతనికి నిర్దిష్టంబులైనవి. అశరీరి యగునాతఁడు సర్వశరీరంబులయందు నుండియుఁ గర్మలిప్తుండు గాకుండును. నీకును, నాకును, దేహధారులగునెల్లవారికినిగూడ నాతఁడు సాక్షీభూతమగు నంతరాత్మయై యుండును. ఆతని నెవ్వరు నెన్నఁటికిని గ్రహింపఁజాలరు. సగుణనిర్గుణస్వరూపుఁ డగునాతఁడు జ్ఞానైకవేద్యుఁడై యుండును. ఆతనిసర్వాంగకములును సర్వతోముఖములై యుండును. సర్వదేవతాముఖ్యుండును, సర్వేశ్వరుండు నగునాతఁడు సర్వజగంబుల నాచ్ఛాదించియుండును. విశ్వవ్యాపి యగునాతఁడు క్షేత్రస్థితుండై యథేచ్ఛముగ విహరించుచుండును. శరీరసమూహము క్షేత్రసంజ్ఞకంబైనది. సర్వశరీరంబుల నెఱింగినవాఁడు గావున నాతఁడు క్షేత్రజ్ఞుండనఁబడును. విశ్వవ్యాపియు, బహురూపుఁడు నగుటచే నాతఁడు విశ్వరూపుఁడనియు, మహత్వం బాతనియందు పరిస్థితం బగుటచే నాతఁ డేకమాత్రపురుషుండనియు, సనాతనుండగుటచే మహాపురుషుండనియు నాతఁడు పరిశంసితుండు డగుచుండును. విధికిర్యాయత్తుం డగునాతఁడు తన్నఁదానే శతధా, సహస్రధా, శతసహస్రధా సృజించుకొనుచుండును. ఆకాశముసుండి పతితం బగుజలము మృత్తికాభేదసంబంధవశంబున రుచిభేదముం గాంచునట్లాపురుషుండును గుణభేదంబులచే విభిన్నరూపంబులతోఁ బ్రతీయమానుం డగుచుండును. ఏకంబగుఛాయువు దేహిసమూహంబునందు పంచవిధంబుల విభక్తంబగునట్లాతనియందేకత్వమును పృథక్త్వమును గానవచ్చుచుండును. అగ్ని నానాసంజ్ఞలం గాంచినట్లే సనాతనైకపురుషుం డగునాతఁడు హరిపరిభృతిసంజ్ఞల

చే విరాజిల్లుచుండును. ఒకదీపము సహస్రదీపములుగాఁ బ్రతిష్ఠిల్లినట్లే యీసనాతనపురుషుండును సహస్రవిభంబుల సృష్టిని విస్తరింపఁ జేయుచుండును. ఆతనికాత్మజ్ఞానలాభం బైనప్పుడు కైవల్యభావము సిద్ధించుచుండును. ఏకత్వము లయంబైనంతనే యీతనియందు బహుత్వము పరివర్తితం బగుచుండును. ఈజగంబునం దేవస్తున్నకు నిత్యంబు గాదు. సర్వవ్యాపియు, సనాతనుండు నగునాతఁడొక్కఁడే నిత్యుఁడు. వ్యక్తావ్యక్తంబు లీతనినుండియే యుత్పన్నంబు లైనవి. వ్యక్తము, నవ్యక్తము నగునదియే ప్రకృతి. అదియే బ్రహ్మయోని. సనాతన్మూరూపుండును, దేవపిత్రకర్మములయందు పూజ్యుండును నగునాతని కంటె దేవపిత్రగణంబులలో శ్రేష్ఠులెవ్వరును లేరు. కేవలాత్మచేతనే విజ్ఞేయుం డగునాతనింగూర్చియే నేను పూజించుచున్నాను.

ఓదేవమునీంద్రా! స్వర్గవాసులగువారిలో నెవ్వ రీతనినారా ధింతురో వారు తదుద్దిష్టగతిప్రాప్తు లగుదురు. నానారూపధరులగు దేవతలు తమయాశ్రమంబులయందే యుండి భక్తిపూర్వకంబుగ నాద్యుం డగునయ్యాదిత్యు నారాధించి తత్ప్రసాదంబుచే నభీష్టసిద్ధిం గాంచుచుందురు. ఆసూర్యదేవుఁడే సర్వగామియు, నిర్గుణుండు నని చెప్పంబడును. ఆదేవదేవుఁ డగుదినాకరుని నేనుగూడ నిట్లే భావించి జ్ఞానమూలంబున నాతని నారాధించుచున్నాను. నారదమునీంద్రా! నేనిప్పుడు నీయెదుట నీగూఢతత్త్వముంగూర్చి కీర్తించితిని. మీవలెనే నీవుగూడ నాతని పరమపదంబని యెఱుంగుదువు. దేవతాగణంబులును, ప్రాచీనబుషిగణంబులునుగూడఁ బరమపురుషుండగునాతని వరప్రదునిగా నెఱింగియున్నారు. కావునసే వారందఱును బరాత్పరుం డగుదివాకరు నర్చించుచుందురని బోధించెను.

మునివరులారా! పూర్వము భానుదేవుండు స్వయముగ నీర

మున కుపదేశించిన యీగూఢతత్త్వముంగూర్చి తెలిపితిని. నాచే జెప్పండిన యియ్యాఖ్యానము నాదిత్యభక్తివిహీనుం డగునాతని కెన్నటి కును దెలుపవలదు. ఈనిర్మలాఖ్యానమును వినువాఁడును, వినుపించు వాఁడును నిశ్చయముగా నాదిత్యచేనునందు విలీనులగుదురు. ఈచరిత్ర ము నాద్యంతము నాకర్ణించునార్తుండు రోగముక్తుండును, జ్ఞానియు, నిష్టగతిపాఁగల్గుండు నగును. దీనిని బఠించువాని కచిరకాలంబుననే ము క్తిలాభం బగును. దీనిని బాఠముచేయువానికిఁ గోరినకోరికలు లభిం పఁగలవు. కావున మీరంతయును దేవదేవుం డగుదివాకరుని నిత్యమును స్మరించుచుండుఁడు! అయ్యాదిత్యుఁడు సర్వజగద్విధాతయు, ధాత యుఁ బ్రభుండు నని యెఱుఁగుఁడు.

—♦ ఆదిత్యునియేకవింశతినామములు. ♦—

అని యుపదేశించి బ్రహ్మదేవుండు మఱియు నిట్లనియెను. ము నులారా! ఆదిత్యుఁడే త్రిభువనంబులకును మూలము. సురాసురనర పరివృతంబగు సమస్తజగంబును నాతనినుండియే యుత్పన్నం బైనది. ఆతఁడే రుద్రోపేంద్రయమేంబ్రాదిలేఖామూస్తలకుఁ దేజం బగుచు న్నాఁడు. ఆతఁడే పరమదైవతము. అగ్నియందు పరిదగ్ధం బగునా హుతివలన నాదిత్యుండు తృప్తుం డగును. ఆతనివలన వృష్టియు, దా నివలన సన్నంబును గలుగుచున్నవి. ఆయన్నముచేతనే ప్రజలు జీవిం చుచుందురు. ఆతఁడు ధ్యాతలకు ధ్యానంబును, ముముక్షువులకు మో క్షంబు నై యుండును. ఆదిత్యునకు భిన్నముగా ఋణముహూర్తాహో రాత్రిపక్షమాససంవత్సరాదికాలపరిణామంబులు లేవు. కాలంబు లేకు న్నచో నియమనిర్దేశం బెంతమాత్రమును లేకయుండును. అగ్నికా ర్యములు విలుప్తములై పోవును. ఋతువిభాగంబు లేకయుండును. ఇంకఁ

బుష్పఫలోత్పత్తికిని, సస్యనిష్పత్తికిని మార్గ మేమున్నది? కాలాభావం బునఁ ద్రిలోకవ్యవహారంబు లన్నియుఁ గట్టువడిపోవును. అవ్యభావ ము జగత్కారణమంచును, జలతస్కరుండు నగుభాస్కరునిమూలమునసే సంపూర్ణమగుచున్నది.

సూర్యదేవుండు వర్షింపకుండఁ దాపశోషణంబులంగూర్చుటగాని పరివేషంబు దాల్చుటగాని యెన్నఁటికిని జేయఁడు. జలవర్షణంబువల ననే సవిత్రుండు దీప్తిమంతుం డగును. ఆదిత్యుఁడు వసంతంబునఁ గపి లవర్ణంబును, గ్రీష్మంబునఁ గాంచనవర్ణంబును, వర్షంబున శ్వేతవర్ణం బును, శరత్తునఁ బొండువర్ణంబును, హేమంతమునఁ దామ్రవర్ణంబు ను, శిశిరంబున లోహితవర్ణంబు నగుప్రభతో నుదయించుచుండును. ఇట్లు ఋతువుల తనురూపం లగువర్ణంబులతో నుదయించుసూర్యుఁడు లోకమంగళంబు, సుభిక్షంబును గూర్చుచుండును. ఆదిత్యుఁడు, సవి త, సూర్యుఁడు, మిహిరుఁడు, అర్కుఁడు, ప్రభాకరుఁడు, మార్తండుఁ డు, భాస్కరుఁడు, భానుఁడు, చిత్రభానుఁడు, దివాకరుఁడు, రవి యను నీసూర్యద్వాదశనామంబులును విశిష్టము లైనవి. మఱియు సూర్యదే వుండు విష్ణుఁడు, ధాత, భగుఁడు, పూషుఁడు, మిత్రుఁడు, ఇంద్రుఁడు, వరుణుఁడు, అర్యముఁడు, వివస్వంతుఁడు, అంశుమంతుఁడు, త్వష్ట, ప జన్యుఁడు ననుద్వాదశనామంబులచే ద్వాదశమూర్తుల విరాజిల్లుచుం డును. ద్వాదశమూనంబులయుండును గ్రీష్మంబుగ నీద్వాదశాదిత్యులు నుదయించుచుందురు.

అందు విష్ణుండు పంచదశవందలును, అర్యముండు పదునూఁ పువందలును, వివస్వంతుండు పదునాలుగువందలును, అంశుమంతుం డు పదునేనువందలును, పర్జన్యుండు పదునాలుగువందలును, వరుణుం డు పదమూఁడువందలును, త్వష్ట పదునొకండువందలును, ఇంద్రుఁ

డాతనికి, ద్విగుణంబున్ను, ధాత పదునొకండువందలును, మిత్రుండు సహస్రంబును, పూషుండు తొమ్మిదివందలు నగుకిరణంబులచేఁ బ్రదీపించుచుండురు. సూర్యకిరణంబు లుత్తరాయణంబునఁ బ్రవృద్ధంబులును, దక్షిణాయనంబునఁ బ్రక్షీణములు నగుచుండును. ఈవిధముగా సూర్యలోకమునుండి సహస్రసహస్రకిరణంబులు ప్రవర్తిల్లుచుండును. సూర్యదేవునకుఁ జతుర్వింశతినామంబులే కాక యింకను సహస్రనామంబులు గలవు. అం దతిపవిత్రంబు లగు వికర్తనుఁడు, వివస్వంతుఁడు, మార్తండుఁడు, భాస్కరుఁడు, రవి, లోకప్రకాశకుఁడు, శ్రీమంతుఁడు, లోకచక్షువు, గ్రహేశ్వరుఁడు, లోకసాక్షి, త్రిలోకేశుఁడు, కర్త, హర్త, తమిస్రహనుఁడు, తాపనుఁడు, తపనుఁడు, శుచి, సప్తాశ్వవాహనుఁడు, గభస్తిహస్తుఁడు, బ్రహ్మ, సర్వదేవనమస్కృతుఁడు ననునీయేకవింశతినామంబులచేతను స్తవంబుసేయుట యాదిత్యున కతిప్రియంబు. ఈస్తవరాజము లోకత్రయవిశ్రుత మైనది. ఉభయసంధ్యల నుదయాస్తమయకాలంబుల శుచియై సూర్యునింగూర్చి యీస్తవంబు గావించుట యారోగ్యధనయశస్కరంబును సర్వపాపహరంబును ముక్తిప్రదంబును నగును. సూర్యసమీపంబున నీస్తవము నొక్కసారి పఠించినచో మనోవాక్కర్మజన్యంబులగు సకలపాపంబులును నశింపఁగలవు. హోమము, సంధ్యోపాసనము, ధూపము, అర్ఘ్యము మొదలగువానియందు కేవల మీమంత్రజపమే ప్రశస్తమైనది. ఈమహామంత్రమును జపించుచు అన్నదానము, ధనదానము, ప్రణిపాతప్రదక్షిణాదులు గావించుట సర్వపాపహరం బగును.

—♦ మార్తాండజననాదికథనము. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండు మఱియు నిట్లనియె. మునివరులారా! దక్షప్రజాపతికి- అదితి, దితి, దను, వినత మొదలుగాఁగలయట్టి

బదిమందికన్యలు గలిగిరి. సుందరీమణు లగునాకన్యలలోఁ బదుము వ్వీర నాతఁడు కశ్యపున కిచ్చెను. అం దదితి కశ్యపునివలనఁ ద్రిభువనేశ్వరు లగు దేవతలను పుత్త్రులుగాఁ గాంచెను. దితి దైత్యగణంబులను, దనువు దానవగణంబులను, వినతాదిసతీగణంబు స్థావరజంగమాదివివిధసంస్థానంబులను గాంచెను. ఆకశ్యపుని పుత్త్రిదాహితాదులచే సకలజగంబులును బరివ్యాప్తంబు లయ్యెను. ఆతనిపుత్త్రులలో సాత్త్వికులగు దేవతలే పరిధానులు. ఆతని కింకను రజస్తామోగుణపరిధాను లగునందను లనేకులు గలరు. దేవతలు యజ్ఞభాగులును త్రిభువనప్రభువ్రలును నై యుండిరి. ప్రజాపతియు బ్రహ్మవిద్వర్యుండును సర్వభూతస్రష్టయు నగుపరమేష్ఠి దేవతలను యజ్ఞభోజనులుగను, త్రిభువనేశ్వరులుగాను గావించెను. దైత్యదానవులు శత్రుభావముచే సర్వదా దేవతలను పీడించుచుండిరి. దైత్యదానవులచే తాడితు లగుచుండుటయుఁ, ద్రిభువనంబులును దైత్యదానవులవశంబు లగుచుండుటయు దేవత లందఱును దుఃఖాతురు లై యుండుటయుఁ గనుంగొని అదితి తనపుత్త్రులకై యజ్ఞభాగంబుల నాహరించి యతిప్రయత్నంబున సవిత్రుదేవు నారాధింపఁ దొడంగెను. ఆమె నియతాహారయై యతినియమంబుతోఁ నేకాగ్రచిత్తంబునఁ దేజోరాశియు, గగనస్థితుండును నగు దివాకరు నవలోకించి యిట్లు స్తోత్రముచేయనారంభించెను.

"మహాత్మా! నీవు సూక్ష్ముండవు వయ్యును అతులపవిత్రతేజోమయుండవు. తేజస్వుల కీశ్వరుండవు. సర్వతేజోధారుండవు. నిత్యపురుషుండవు. ఓదేవా! అట్టినీకు నమస్కారము. లోకోపకారకంబునకై నేను నిన్నుఁ బ్రార్థించుచున్నాను. అతితీవ్రం బగు నీమూర్తినుద్దేశించి నమస్కరించుచున్నాను. ఎనిమిదిమాసంబులపర్యంతమును, అంబుమయం బగురసంబును గ్రహించుచు నతితీవ్రం బగు నీమూర్తియెదు

టు నిలిచి నమస్కరించుచున్నాను. అగ్నిసోమసమేతంబును గుణాత్మకంబు నగు నీమూర్తికి నమస్కారంబు. ఋగ్యజుస్సామషమూహంబులకేభూతంబులై నీయందు ప్రతిభాసిల్లుచున్నవి. ఓవిభావసూ! త్రయీపంజికం బగు నీవిశ్వమూర్తికి నానమస్కారంబు. తత్వరం బగు నీయోంకారమూర్తికి నమస్కారంబు. ఓసనాతనా! అస్థూలంబును, స్థూలంబును అమలంబునగు నీమూర్తికి నమస్కారము."

అని యిట్లదితిదేవి నిరాహారయై స్తుతియించుచు నిరంతరమును వివస్వంతు నారాధింపఁదొడంగెను. ఇట్లు బహుకాలంబు సనుటయు భగవానుం డగుతపనుండు దనుమహిత యగునదితిదృష్టిపథంబున నావిర్భూతుం డయ్యెను. అట్లు సాక్షాత్కరించి భూమండలంబున నంబరావృతం బగువిపులశైలశ్యేంగాకారం బగు తేజోరాశిని బోలియున్న యాభానుదేవునిదివ్యమూర్తిం గాంచి యదితి యతిసంత్రస్తభావంబున వినీతస్వరం బుతో "ఓజగదాదిమూర్తీ! నేను నీదివ్యమూర్తిని సందర్శింపఁజాలకున్నాను. నీవు నాయెడలఁ బ్రసన్నుండవై సౌమ్యరూపంబున సాక్షాత్కరింపుము. ఓభక్తదయామయా! విభూ! నీభక్తురాలగు నన్ను నుగ్రహించి నాపుత్త్రులను రక్షింపు" మని ప్రార్థించుటయు నాతేజోమండలమునుండి తప్తకాంచనవర్ణంబున విభావసుం డవతరించి ప్రణతయైయున్న యదితిం గాంచి "ఓదేవీ! నీకభీష్టం బగు వరంబు గోరుకో" మ్మని పలికెను.

అదితియును జానుపుల వినతంబులఁ గావించి మస్తకంబును వంచి వరదాత యగువివస్వంతుం గాంచి యిట్లు ప్రార్థించెను. దేవదేవా! ప్రసన్నుండవగుము. ప్రబలులగు దైత్యగణంబులు నాపుత్త్రులఁ ద్రిభువనరాజ్యంబు నాక్రమించి, వారిని యజ్ఞభాగంబులనుండి వంచితులం గావించిరి. మహాత్మా! నీవు నన్నునుగ్రహించి, అంశకశ్యపు

మంబున నాపుత్త్రులకు భాగ్యస్వరూపుండనై సకలశత్రువినాశంబు గావింపుము. నానందను లందఱకు నెప్పటియట్లు యజ్ఞభాగంబులును త్రైలోక్యాధిపత్యంబును లభించునట్లు పరికల్పంబునను వారియెడల బ్రసన్నుండ వగుచుండుము.

అని యదితి ప్రార్థించుటయు వారితస్కరుం డగు భాస్కరుం డు ప్రసాదసుముఖుండై, ఓదేవీ! నేను సహస్రాంశంబుచే నీగర్భంబున నుద్భవించి, నిరాకులచిత్తంబున నీపుత్త్రులశత్రువుల సంహరించెదను' అని చెప్పి యంతర్ధానంబు నొందెను. అదితియు నీవిధంబుగా సూర్య దేవునివలన వాంఛితసిద్ధిం గాంచి తపంబు చాలించెను. పిమ్మట నొక్కవత్సం బతీతంబగుటయు భాస్కరునిసహస్రికరంబులలో సుషుమ్నా నామకం బగు నొక్కకిరణంబు దేవమాత యగు నదితిగర్భంబునం బ్రవేశించి యామె యభీష్టసిద్ధికై వర్ధిల్లుచుండెను. అప్పు డదితి నేనీగర్భమును శుచినై ధరించెద నని నిశ్చయించి సమాహితచిత్తంబున కృచ్ఛ్రచాంద్రాయణాదివ్రతంబుల నాచరింప నారంభించెను. ఇట్లుండ, నొకప్పుడు కశ్యపుండు కించిత్ప్రోషస్వరంబున నదితిం గాంచి నీవీవిధముగ నితోపవాసంబులచే నీగర్భాండంబు నేల వినష్టంబు గావించుకొందు వని మండలించెను. అప్పు డదితియును గోపముతోనే స్వామీ! బాగుగఁ బరీక్షింపుము. నే నీగర్భాండమును నాశముచేయుట లేదు. దీనివలననే శత్రుకులంబంతయు వినాశనంబు గాఁగలదు. అని యుత్తరం బిచ్చుచు పతివచనకుపిత యగుసురమాత తత్క్షణమే తేజఃపరిదీప్తం బగు స్వీయగర్భంబును విమోచనంబు గావించెను. ఉదయించుచున్న సూర్యునివలెనే తేజఃపుంజమయం బగు గర్భాండమును దిలకించి సంతుష్టుండై కశ్యపుండు, శ్రద్ధాసహితంబుగ నుదారవచనంబులతో స్తుత్రియుసేయనారంభించెను. అసమయంబున నయ్యండమునుం

డి పద్మపత్త్రిపరిభాసంపన్నుండును, తేజోమండలమండితుండు నగు నొకపుత్త్రుఁ డావిర్భవించెను. పరమహూ్లాదమునందే మునిపరివరుండగు కశ్యపుని సంబోధించుచు సజలజలదగంభీరంబున సశరీరవాణి ''ఓమునిచందా్ర! నీవదితియెడలఁ గుపితుండనై గర్భాండంబును నాశంబు గావించుచున్న దని శంకించితివి గావున నీపుత్త్రుండు మార్తండనామంబున విఖ్యాతుండు గాఁగలఁడు. ఈతఁడు యజ్ఞభాగాపహారులగు నసురులను సంహరింపఁగలఁడు.'' అని పరిబోధించెను. ఆవాక్యంబుల నాలకించి దేవత లందఱును బరమానందభరితులైరి. అసురులు తేజోవిహీనులైరి. పిమ్మట దేవగణపరివృతుండగు నింద్రుండు యుద్ధంబునకై దైత్యుల నాహ్వానించెను. అప్పుడు దేవాసురులకు ఘోర సంగ్రామం బయ్యెను. శస్త్రాస్త్రవర్షణంబున సకలభువనాభ్యంతరంబులును బ్రదీప్తంబు లయ్యెను. అరణరంగమునందు అప్పుడు భగవానుండగుమార్తండుండు విపక్షదళంబుపై దృష్టిపాతంబు గావించుటయు నమ్మహాతేజముచే సకలదానవులును భస్మీభూతులైరి. దేవతలు పరమానందముతోఁ దేజోమండలమండితుండగు మార్తండుని అదితిని గీర్తించుచు నెప్పటివలె ప్వస్వపదపాత్రులైరి. భగవానుండగు మార్తండుఁడును దనయధికారమును స్థాపించుకొనియెను. ఆతఁడు తనరశ్మినిచయంబుచే కదంబపుష్పాకృతిగా నూర్ధ్వోధోదేశంబుల నావహించి యగ్నిపిండసదృశం బగు నాతిస్ఫుటదేహధారణంబు గావించెను.

ప్రజాపతి యగు విశ్వకర్మ ప్రణతుండై యావివస్వంతునిఁ బ్రసన్నుఁ జేసికొని తనతనయ యగు సంజ్ఞాదేవి నాతనికి సంప్రదానంబు గావించెను.

* * * * *

అని చెప్పి వసబాసుండు నుపాయు నిద్రించెను. సమస్తలోక

బులును తమఃపుంజపరిపృతంబులై స్థావరజంగమంబులు విస్తరస్తంబులైనప్పుడు ప్రకృతినుండి ప్రప్రథమంబున గుణహేతుకం బగుబుద్ధి యుత్పన్నం బయ్యెను. దానినుండి మహాభూతప్రవర్తకం బగునహంకారంబును పిమ్మట వాయువు అగ్ని జలము ఆకాశము భూమి బ్రహ్మాండమును ఆవిర్భూతంబు లయ్యెను. ఆబ్రహ్మాండంబునందే సప్తలోకంబులును సప్తద్వీపసప్తసాగరపరివృతం బగు పృథ్వీమండలమును విరాజిల్లుచుండును. నేనును విష్ణుండును మహేశ్వరుండును ముప్పురుషులు నుగూడ నందే యుందుము. తమఃపరివృతు లగుజీవు లెల్లరు నప్పుడీశ్వరారాధనంబు గావించుటయు మహాతేజుం డగుతిమిరనైరి యూవిర్భూతుం డయ్యెను. ఆతని ధ్యానయోగంబుచే సవిత్రమూర్తిగా నెఱింగి మేమందఱమును విభిన్నంబులును దివ్యంబులు నగుస్తవంబులచే నాతనిని స్తుతించితిమి.

* * * * *

భగవంతుం డగు సూర్యదేవుం డీవిధముగాఁ బ్రస్తుతుండై తేజసరూపంబున సాక్షాత్కరించి కల్యాణకరంబు లగువాక్యంబులతో నభీష్టవరప్రార్థనంబు గావింపుఁ డని యానతిచ్చుటయు దేవగణంబులోపప్రభూ! అత్యుజ్జ్వలం బగునీరూపము నెవ్వరమును సహింపఁజాలకున్నాము. జగద్ధితంబుకొఱకు భవదీయదివ్యరూపంబు సకలజీవసమూహనీయం బగున ట్లనుగ్రహింపవలయు నని ప్రార్థించిరి. భగవానుండగునాదిత్యుం డందులకు సమ్మతించెను. సాంఖ్యనుతవేదులును యోగమార్గావలంబులును ధ్యాననిష్ఠాగరిష్ఠులును ముముక్షువులు నగువారందఱును దివాకరదేవుని హృదయంబున ధ్యానించుచుందురు. సర్వకరణహీనుండైనను సర్వపాపాన్వితుండైనను దివాకరునిశరణంబు గాంచి సర్వపాపవిముక్తుం డగును. అగ్నిహోత్రిబలంబులైనను వేదాభ్యా

సబలంబైనను బహువక్షిణాన్వితయజ్ఞబలంబైనను భానుభక్తబలంబున పోడశాంశంబైనను గాఁజాలవు. ఇందాదిసురనందితుండగు దివాకరునిశరణంబు గాంచువారికి తీర్థసేవనఫలంబును పవిత్రతాలాభంబును వారు పాపముక్తులై సవిత్రలోకప్రాప్తులగుదురు.

అని చెప్పి బ్రహ్మదేవుండు కృపాళుండై యమ్మునినరులకు భగవానుండగు నాదిత్యునియష్టోత్తరశతనామస్తవంబును* సవిస్తరంబుగ నుపదేశించెను. ప్రాతఃకాలంబున సమాహితచిత్తులై యాస్తనరాజంబును బఠించువారికి ధనదారపుత్రలాభంబును, జాతిస్మరత్వంబును పరమమేధాలాభంబును గలుగును.

—♦దక్షాధ్వరవిధ్వంస కథనము.♦—

బ్రహ్మదేవుండిట్లనియెను. మునివరులారా! సర్వవ్యాపియు, దేవదేవుండును, త్రిపురారియుఁ, త్రిలోచనుండును, ఉమాపతియు, చంద్రమౌళియు, రుద్రుండును, పూర్వకాలంబున దక్షయజ్ఞసమాగతులగు సురసిద్ధవిద్యాధరాదులను పలాయితులం గావించినవాఁడును సర్వసంభారపరిపూర్ణం బగు దక్షయజ్ఞంబును ధ్వంసముచేసినవాఁడును, కైలాసశైలనివాసుండును, వరప్రదాతయు, పినాకపాణియు, త్రిశూలధారియు, భగవానుండు నగు వృషభధ్వజుండు—ఉత్కలదేశసంస్థితం బగు నేకామ్రవనంబున సర్వకామప్రదాతయై వెలసియున్నవాఁడు. అని చెప్పుటయు మునివరులోదేవా! సర్వభూతహితార్థియగు శివుండు సర్వదేవమయంబును సంపన్నంబు నగు దక్షయజ్ఞంబు నేల విధ్వంసము గావించెను. అల్పకారణంబుచే నిట్టికార్యం బెన్నఁటికిని జరుగదని తలంచెదము. కావునసే సవిస్తరంబుగ నక్కథ నాకర్ణింప మిక్కిలి

---

* ఈస్తవము గ్రంథాంతమునఁ గాననగును.

కుతూహలపడుచున్నా మని ప్రార్థింపఁగా వారికి వసజగర్భుం డిట్లని యెను.

మునీంద్రులారా ! దక్షప్రజాపతికి నెనమండ్రు తనయలు గలరు. వారందఱకును వివాహము లయ్యెను. ఒకప్పుడు దక్షుండు యజ్ఞస్థలమై తనదుహితలఁ బుట్టినింటికిం గొనితెచ్చి విశేషాదరంబున స్నానభోజనాచ్ఛాదనాదులచే సన్మానించుచుండుటయు నాకన్యకలు పరితృప్తులై పితృగణంబున సుఖనివాసంబు గావించుచుండిరి. త్र्యంబకపత్నియగుసతీదేవి దక్షునిజ్యేష్ఠపుత్త్రిక. ఋషులందలిద్వేషముచే దక్షుండామె నాహ్వానింపఁ డయ్యెను. స్వభావతేజస్వియు జామాతయు నగుమహేశ్వరుండును మామ యగుదక్షునియెడల నెట్టివినయంబును బ్రకటింపలేదు.

తనతోడంబుట్టువు లందఱును బుట్టినింటికి విచ్చేసి కనువృత్తాంతమును దెలిసికొని సతీదేవి అనాహూత యయ్యును పుట్టినింటికి బయలుదేఱెను. ఆమె పితృగృహంబునఁ బ్రవేశించెను గాని దక్షుండామెను దక్కినకూఁతులకంటె హీనురాలుగను శ్రీద్ధారహితముగను సత్కరించెను. అది యంతయుం గాంచి సతీదేవి కుపితయై జనకు నవలోకించి "ప్రభూ ! నేను నాచెల్లెండ్రందఱకంటె వయస్సునఁ బెద్దనగుటయే కాక యెల్లవిధముల శ్రేష్ఠురాలను. అట్టినన్ను యథాయోగ్యముగ నీవేల గౌరవింపవు? గర్వితభావంబున నిప్పుడు నేను నీచే నవమానితనై యసత్కృతనైతిని. తండ్రి ! మరలఁ జెప్పుచున్నాను. నేను జ్యేష్ఠురాలను; శ్రేష్ఠురాలను.నన్ను నీవు సత్కరింపవలయును." అని సతీదేవి యుగ్గడించుటయుఁ గ్రోధావేశంబుచే దక్షునినయనంబులు రక్తవర్ణంబు లయ్యెను. అప్పు డాతఁడు తీవ్రస్వరముతోఁ దక్కినసాతసయ లందఱును నీకంటె నెల్లవిధంబుల శ్రేష్ఠురాండ్రను, వరిష్ఠులను

బూజ్యురాండగు నై యున్నారు. అకన్యాగణంబులఁ బాణిగ్రహణం
బు గావించియున్నవా రందఱునుగూడ నాకు బహుమాననీయులై
యున్నారు. వారందఱును నీపతియగు విరూపాక్షునికంటె బ్రహ్మని
ష్ఠులును, వరిష్ఠులును, మహాయోగరతులును, ధర్మపరాయణులును,
గుణశ్రేష్ఠులును, శ్లాఘ్యులు నై యున్నారు. వసిష్ఠుఁడు, అత్రి, పుల
స్త్యుఁడు, అంగిరుఁడు, పులహుఁడు, క్రతువు, భృగుఁడు, మరీచి అను
వారు నాజ్ఞాపూర్తలు. నీపతి యగుశర్వుండును వారును పరస్పరము
స్పర్ధాళువులై యుందురు. అందుచేతనే నేను నీవిషయంబున శ్రద్ధవహిం
చుటలేదు. ఱఱియు నీపతి యగు భవుండు నాకుఁ బరమశత్రుఁడు.

అని యిట్లు దక్షుండు మూఁడుచొప్పుండై అగ్నినాశంబుకొఱకు
తత్కాలంబున సతీదేవితో నిట్లు పలికెను. అంతట సతీదేవి తండ్రివచనంబులకు
సతీదేవి కోపపరవశయై ‘తండ్రి! మనోవాక్కర్మంబులచే నెట్టిదు
ష్కృత్యంబును గావించియెఱుంగని నన్ను నీవీవిధంబున గటూక్తులచే
నొవ్వఁజేసితివి. కావున నీవలనం గలిగినయీశరీరమును బరిత్యజిం
చుచున్నాను. అని సతీదేవి పిత్రకృతానమానమభంబును సహింపఁ
జాలక యమ్మితయై స్వయంభువునకు నమస్కరించి ‘యో దేవా! నేనీ
దేహంబును బరిత్యజించి మరల నుజ్జ్వలదేహంబు ధరియించి ధార్మికు
రాలను అసనూన్మషురాలను నై జన్మించి యప్పటివలె భీమంతుం డగు
త్రిశూలంబుని ధర్మపత్నిత్వమును గాంతును.’ అని పలుకుచు కోపోద్రే
కముతో నచ్చట సమాసీనయై యాత్మను సమాధియుగ్నంబుం గావించి
యాత్మయం దాత్మమూలంబున నాగ్నేయీధారణంబును గావించెను.
అనంతరము వాయుసముద్దీప్తంబు లగువహ్నిజ్వాల లామెసకలాంగక
ములనుండియు విసర్గంబులై నిమేషమాత్రంబున నామెను భస్మీభూ
తం గావించెను.

కర్మముగా నీసతీదారుణనిధనవార్త త్రిశూలపాణికిఁ దెలియవ చ్చెను. దక్షసతీసంవాదవిషయముగూడ నాతనికి యథారూపంబుగఁ గర్ణగోచరంబయ్యెను. అప్పుడు భగవానుండగుశంకరుండు దక్షువినా శనంబునకుఁ గుపితుండై యోదక్షా! సతీదేవి నీయింటికి వచ్చి నీచే నవమానితయైనది. అచ్చటనే నీయితరపుత్త్రికలు తమభర్తలతోఁగూ డ సత్కరింపఁబడిరి. కావున నీజామాతలందఱును చాక్షుషమన్వంత రంబున వైవస్వతమనువునధికారకాలంబున భవదనుష్ఠితంబగుద్వితీయ యజ్ఞంబువ నయోనిజులై జన్మింతురుగాక! అక్కాలంబున నీవును మానవరాజేంద్రుఁడవై ప్రాచీనబర్హిపౌత్త్రిం డగుప్రచేతునకు మాధి షయనుపత్నిగర్భంబునఁ బుత్త్రుండవై జన్మింపఁగలవు. అప్పుడును. నీకు దక్షనామమే యుండును. ఓదుర్మతీ! అప్పుడు నీవొనరించుధర్మకామా ర్థదాయకంబు లగుకర్మంబు లన్నియును నాచే విఘ్ననంకలితంబు ల గుతగాక!

అని రుద్రుండు శపించుటయు దక్షుఁడును గుస్థుండై యో కూరా! నాయొనరించినకర్మంబునకు నీవుబుషులను శపించితివి గావు న బ్రాహ్మణులు యజ్ఞంబులయందు సురగణంబులతోఁగూడ నిన్ను ర్చింపకుండెదరు గాక! నీకాశాంతి నిచ్చుసమ్పుడైనను నీ(రుద్ర)నామ ము నుచ్చరింపునప్పుడెల్ల హోతలు జలమును స్పృశింతురుగాక! యు గాంతమున స్వర్గమును వీడి భూలోకవాసుఁడవగుచున్నావు." అని శపి యింపఁగా, రుద్రుండిట్లు పలికెను. "ఓయీ! దేవతలలోసయితము చాతుర్వర్ణ్యమున కెల్లను గలదు. అయినను వా రందఱు నొక్కచోటనే భు జింతురు. దానంజేసి వారితోఁ జేరి పూజింపఁబడుట నాకెన్నఁడును సంభవపడదు. కావునసే నాకుఁ గలుగుపూజాదికము ప్రత్యేక మగుచున్న ది. మఱియు, నెన్లలోకంబులక్రిను భూలోకమే యాదిలోకము. కావు

నసే దానిని నే నొక్కఁడనే స్వేచ్ఛాపూర్వకముగ ధరించుచున్నాను గాని నీయాజ్ఞచే ధరించుచుండుట లేదు. నాచే ధరింపఁబడిన యీలోక మునుబట్టి తక్కినలోకములును కాల్పితముగా నవస్థితంబు లగుచున్నవి. అన్నిటికంటె పరిధానమైనది గావున నే నిలోకమునందే నసించుచున్నాను. అంతియకాని యింక నీయాజ్ఞ యేమియు లేదు."

(అట్లు చెప్పి బ్రహ్మదేవుఁడు మరలనిట్లనియెను.) అనంతరము రుద్రుని యభిశాపంబుచే దక్షప్రజాపతి స్వయంభువం బగుతనదేహ మును బరిత్యజించి మత్కలోకంబునందు మానవగర్భంబున జనియించి, గృహాపతి యైనపిమ్మట సమస్తయజ్ఞానుష్ఠానంబులను సమకూర్చి దేవతలసహాయముగ యజ్ఞేశ్వరారాధనమును గావించెను.

ఈసమయంబున నైవస్వతమన్వంతర ముపస్థితంబు గాఁగా పరమేశ్వరి యగుసతీదేవి పర్వతరాజగు హిమవంతునికి మేనకాగర్భంబున జనసంబుం గాంచెను. ఆమె పూర్వజన్మమునందు సతీనామంబున విఖ్యాత యయ్యెను. ఇప్పు డామె యుమాదేవి యని యొఱుంగఁబడుచున్నది. సతీదేవి భగవంతుండైన భవుని నెన్నఁడును విడిచియుండ లేదు. ఇట్లే భవుండును సతీదేవి నెడఁబాసి యెప్పుడు నుండలేదు. ఈ పరికారము వారుతమయమితప్రేమముతో ననేకమన్వంతరంబులు గడపిరి. మహాపతివ్రతయగు—అదితిదేవి కశ్యపుని, శ్రీదేవి నారాయణుని, శచీదేవి మహేంద్రుని, కీర్తిదేవి విష్ణుదేవుని, ఉషాదేవి సూర్యుని, అరుంధతీదేవి వసిష్ఠుని—నేరీతిని విడిచి యుండలేదో యారీతినే సతీదేవియు శివుని విడనాడి యెన్నఁడు నుండలేదు. రుద్రునిచే నభిశప్తుడై మహాత్ముఁడగు దక్షప్రజాపతి చాక్షుషమన్వంతరంబునఁ బ్రాచీనబర్హిప్రాశ్రంశను పరిచేతసనశేషంబునకు పుత్రుండు నై రెండవమారు మారిషాదేవిగర్భంబున మానవజన్మంబుం గాంచినవాఁడయ్యెను.

రుద్రశాపంబున భృగ్వాదిమహర్షులుగూడ నట్లే జనించిరి. వైవస్వత మన్వంతరంబున నాదితేయితాయుగంబున యజ్ఞస్థలంబున మహాదేవుడు వారుణీమూర్తిం దాల్చి జనించెను. ఈవిధముగా దక్షుండును మహాదేవుండును వేర్వేఱువిధంబుల జనించి యనుతపుర్వైరి. కావున జన్మాంతరంబుల శుభాశుభంబులంగూర్చి యెన్నఁడు ననుతపించుట తగదు. అభిజ్ఞులగువారు వానింగూర్చి యెన్నటికిని విచారింపరు.

మునిశ్రేష్ఠులారా! సర్వకామప్రదంబును, పాపనాశకంబును, పావనంబు నగు నుమాశంకరకల్యాణమునుంగూర్చి చెప్పెదను వినుండు. ఒకప్పుడు మునివరుం డగుకశ్యపుండు తనయాశ్రమంబు వెలువడి హిమాలయమునకుం బోయినసమయంబున హిమవంతుం డాతనింగూర్చి మునిసత్తమా! లోకహితంబును, విఖ్యాతంబును, అక్షయస్వర్గప్రాప్తికి హేతుభూతంబును, సాధుకీర్తితంబు నగుకర్మం బెయ్యదియో యానతీయనలయునని యడుగుటయుఁ గశ్యపుం డిట్లనియెను. ఓమహాభాగా! నీవడిగినయర్థంబు లన్నియు నపత్యంబుమూలంబున సిద్ధింపఁగలవు. బ్రహ్మదేవుండు నన్నును, మఱియు నితరర్షులను నపత్యరూపంబున బడసి యెట్టివిఖ్యాతిం గాంచెనో నీవెఱుంగవా? ఎఱింగియు నన్నిట్లు పరీక్షించుచున్నావు. ఈయర్థంబున నేనెఱింగినపూర్వేతిహాసంబును జెప్పెదను వినుము.

నేనొకప్పుడు వారాణసీధామంబునకుఁ బోయి యంతరిక్షంబున సుందరంబును, దివ్యంబును, ననుపమానంబును, సర్వలక్షణసంపన్నంబు నగునొక విమానమును సందర్శించితిని. దానికిఁ దిన్నగఁ గ్రిందిభాగంబున భూమియుం దొకగర్తంబుండెను. దానినుండి యొకయార్తనాదము వినవచ్చుచుండెను. తపోబలంబుచే నేనంతయుం గాంచుచుఁ బ్రీతుఁడనై యుంటిని. అప్పుడు తీర్థస్నానపవిత్రుండును, దపస్వి

యు, నియమనిష్ఠుండు నగు నొకవిప్రుండు వ్యాఘ్రుభయంబున సచ్ఛ
టికి వచ్చి యాగర్తంబునఁ బ్రవేశించి యుండలిపీరణార్థంబు బవలంబ
నంబుగా నిలిచి దుఃఖార్తుఁడై యున్న కొందఱమునీంద్రులం గాంచి
యిట్లనియెను. అయ్యా! కృష్ణకోముఖుఁడై వ్యాఘ్రుఁడు నిన్నుఁబాధించు
చున్నదిగా దెవ్వఁడు? ఏకార్యమునఁబట్టి మీరిచటికిఁ బ్రాప్తులైరి? మీ
రంగీకరించుఁడనుటయుఁ బిత్రాగణంబు లిట్లు చెప్పందొడంగిరి.

ఓమహాభాగా! మేమందఱమును గృతపుణ్యాంశ వగుసీకుఁ
బితృపితామహాపరపితామహులమై యున్నారము. నీపుణ్యకర్మంబునఁ
ననే మాకిట్టికష్టంబు సంప్రాప్తించినది. అందుచేతనే మాకిట్టిగర్తా
పం బగుసరకంబు లభించినది. నీవే యీపీరణార్థంబవపుఁ. నిన్నాహా
రముగఁ జేసికొనియే మేమిట్లు వ్రేలాడుచున్నాము. తివారా! నీవీ
భూమండలమున జీవించి యున్నంతకాలమును మేమిట్లు వ్రేలాడుచుం
దుము. నీయనంతరమున మేమందఱమును నరకపతితులమైపోయెదము.
నీవు దారపరిగ్రహంబు గావించి గుణవంతుండగు నొక్క-పుత్రునిం
బడయఁగలిగినచో మేమందఱమును బొవవిముక్తులము గాఁగలము.
ఇదిగాక నీవెన్నితపంబులు చేసినను, ఎన్నితీర్థాటనంబులఁ గావించినను
మమ్ములను నుద్ధరింపఁజాలవు. కావున నోమహామతీ! నీవు మాచెప్పిన
విధంబున నాచరించి మాకుఁ బరితాపాగ్నిం బాపుము. అని పిత్రగ
ణంబులు ప్రార్థించుటయు నాభూసురోత్తమునందు వారివచనంబుల కం
గీకరించి యట్లు గావించి వృషభధ్వజు నారాధించి తనపితృదేవతల నం
దఱను మహాదేవానుగ్రహంబున గర్తంబునుండి యుద్ధరించి గణాధిప
తులం గావించి తానును సునేకనామంబున రుద్రసాయుజ్యమందు
గణపతి యయ్యెను.

ఓయుచథేంద్రా! నీవును భూరితపంబు గావించి గుణవంతుం

డగు పుత్రుని, వరవర్ణిని యగుపుత్రికను గాంచి ధన్యుండ వగుము. అని కశ్యపుం డుపదేశించుటయు శైలేంద్రుండు వల్లె యని నియమ పూర్వకంబుగ నన్నుఁగూర్చి మహాతపంబుగావించుటయు నేను పరితు ష్టుండనై నీయభీష్టవరప్రార్థనంబు గావింపు మని యనుగ్రహించితిని. అంత హిమాచలేంద్రుండు వినతుండనై దేవదేవా! సర్వగుణాలంకృ తుండగు నొకపుత్రుని నాకుఁ బ్రసాదింపవలయు నని ప్రార్థించెను. మునివరులారా! నేనాతనికోరికను మన్నించి యోనుసన్నితా! నీమహాతపం బుచకు ఫలంబుగా నీకొకకన్యారత్నంబు గలుగఁగలదు. అసంతానపరి భావముచే నీవు సర్వత్రి పూజ్యుండ వయ్యెదవు. నీవు కోటికోటితీర్థం బులచేఁ బరివృతుండనై సకలగణార్చితుండనై సర్వదా సర్వపుణ్యంబు లచేఁ బవిత్రుండ వయ్యెదవు. నీకు శుభసుతు లగుమువ్వురు తనయ లుదయింతురు. అందీతపోలబ్ధి యగుకన్యయే జ్యేష్ఠురా లగును. అని వరం బిచ్చితిని.

కాలక్రమంబున నప్పర్వతాధీశ్వరునకుఁ బత్నియగుమేనగర్భము నుండి అపర్ణ, ఏకపర్ణ, ఏకపాటల యనునామంబులచే మున్మూరుపుత్రి కలు జనించిరి. అందేకపర్ణ యొకనటపత్రంబును నొకపాటలపత్రంబు నాహారంబుగా దేవదానవులలో నెవ్వరికినిగూడ దుస్సాధ్యంబగు మ హాతపంబును శతసహస్రవర్షంబులు గావించెను. ఏకపాటలయు నేక మాత్రపాటలపత్రంబును భక్షించుచు సంపూర్ణముగ సహస్రవర్షంబు లపర్యంతమును గఠోరతపంబు గావించెను. అపర్ణమాత్ర మాహారము నే విసర్జించి ఘోరతపంబు సేయుచుండెను. తల్లియగుమేన వాత్సల్య ముచే నీకుఁ గఠోరతపంబు పలదని యపర్ణను నిషేధించెను. అయినను నామె తపంబును విడువలేదు. అందుచేతనే యామెకు "ఉమా" నా మంబు గలిగెను. అవనీమణులతపోవ్రతాంత మీభూమండల ము

స్నంతవఱకును బ్రశంసితంబగుచునే యుండును. మహాభాగ్యవతు లగునాహిమాచలతనయలు మువ్వురును యోగానలంబసంబుచేఁ ద పంబు గావించుచు నిత్యయౌవనశాలినులై విరాజిల్లుచుండిరి. సర్వలోక జనులును, బ్రహ్మచారిణులు నగునామువ్వురును దపోమూలంబున సర్వదా సర్వజీవులయెడలను స్వయముగా ననుగ్రహముఁ జూప చుండిరి.

వారిలో వరవర్ణిని యగునుమాదేవి సర్వజ్యేష్ఠయై మహాయోగ ప్రభావముచే నిత్యయును మహాదేవు నారాధించుచుండెను. భృగుసం భవుం డగునుశనుం డామెకు వక్షపుత్త్రుం డయ్యెను. అతనివలన నేక పర్ణ దేవలుం డను నొకతనయుం గనియెను. ఏకపాటుల యలర్కసం భవుండగు శైశిషవ్యనియొద్ద నుండెను. ఆమెకు శంఖలిఖితు లను న యోనిజు లగునిరుపురుషందనులు గలిగిరి. ఉమాదేవి ఘోరతపంబుచే నిఖిలజగంబును బరితప్తంబై పోవుచున్నసమయంబున నేఁ చ్చ్చటికిఁ బోయి యామెను సంబర్శించి ఓదేవీ! నీవీజగంబు నేల పరితపింపఁజేసె దవు? ఇదియంతయు నీచేతనే సృజింపఁబడినది. తల్లీ! నిజతేజముచేతనే నీవీవిశ్వమునంతను ధరించియుంటివని నేనెఱుంగుదును. అట్టినీవిశ్వము గాఁ దపంబుగావించుటకు నీయభీష్టమేమియో తెలుపుమనిన నది యడిగితిని. అప్పుడాదేవి యోపితామహా! నేనెంచుకొలఁది నీయు చుంటినో యీవిషయమును నీవెఱుంగనిది గాదు. అయినను నిన్నిల పిల్చి చెప్పవనుటయు నేనోదేవీ! నీవెవ్వనికొఱకుఁ దపంబొనర్చుచుంటివో యాతఁడు స్వయముగనే యిచ్చటికి వచ్చి నిన్ను వరింపఁగలఁడు. జగన్మాతా! శర్వుఁడే సర్వలోకేశ్వరుఁడు. ఆతఁడే నీకుఁ దగినవాఁడు. మేమందఱము నాతనికి వశీభూతులమగుకింకరులము. దేవదేవుండును పరమేశ్వరుండును, స్వయంభువు నగుసదాశివుఁడే స్వయముగ నీ

చెంతకు రాఁగలఁడు. ఉదారుఁడగునవ్వీరూపాక్షుఁడే మాదిదేవుఁడు. ఆతనితో సమానులెవ్వరును లేరు. మహేశ్వరుఁడగునాతఁడు పశ్చిమతంబులయందు వసించి యుండును. చరాచరేశ్వరుఁడగునాతఁడపరిమేయుఁడు. ఇంద్రియసమతేజుండగునిందుండు లేకయున్నచో నాతనిభీషణమూర్తి నెవ్వరును భరింపఁజాలరు. తల్లీ! నీయభీష్టమచిరకాలంబున సిద్ధింపఁగలదని చెప్పితిని.

—♦ పార్వతీసహస్రాదర్శనము. ♦—

బ్రహ్మదేవుండు మఱియు నిట్లనియెను. మునివరులారా! నిమ్మిట దేవతలందఱు నచ్చటికి వచ్చి శోభనాంగి యగునద్దేవినుద్దేశించి యచిరకాలంబుననే నీలలోహితుండగుభూజటి నీభర్తకాఁగలఁడని నివేదించి యద్దేవికిఁ బ్రదక్షిణంబుచేసి ప్రణమిల్లి యంతర్ధానులైరి. దేవతలు శుభవచనంబులు పలికిరని దేవియు నవ్వునమ తపంబు పాలించి తనయాశ్రమపదాభిముఖుఁడగుభూజటి నీభర్తకాఁగలఁడని యశోకతరుతలంబున నివసించియుండెను. అంతలోనమ బ్రహ్మహారుండును, జంద్రికాధారియు నగుమహాదేవుండు భార్గవీబాహ్యాంతరమున, భగ్ననాసుండును, బింగళకేశభారుండును, నుజ్జ్వలుఁడై విక్రతరూపముతో నవ్వుకడకు నచ్చి వికృతస్వరముతో నోదేవి నిన్ను నేను వరియించితిని సుమీ. రమ్మాగమిష్యతీతి అను, బార్వత్యాణిగ్రహముము నగుమయూదేవి యోగబలంబున నాతని శంకరునిగా నెఱింగి విశుద్ధాంతఃకరణముతో నమ్మహాదేవుని యనుగ్రహంబుగోరి యష్టసాహస్రాదివిధిపూర్వకంబుగా నక్కపటబ్రాహ్మణు వర్చితుం గావించి యోమహాభాగా! నేనస్వతంత్రురాలను. నాకు నిష్టవిషయములు నివ్వియనేరయకు నాభరించి గ్రహణంబునం దున్నాఁడు. ఓవిపశ్చిత్కా! నేను కన్యను. ఇట్టినన్ను సంపరిగ్రహంబుగావించుట కా

తఁడే కర్తయై యున్నాఁడు. నీవిప్పుడు నాతండ్రియగుటై వేఁడుకొనికడ కుఁబోయి యర్థింపుము. ఆతఁడు నన్ను నీకొసంగిన చో నది నాకును సమ్మతమే యని చెప్పెను.

అంతభగవానుండగు శంకరుం డావిక్రృతాకారముతోడనే హిమవంతునిచెంతకుం బోయి నాకు నీతనయనిచ్చి పెండ్లిచేయవలయు ననికోరెను. హిమవంతుండును వికృతరూపుండగునాతని రుద్రునిగా నెఱింగి శాపభయంబుచే భీతుండై వికలహృదయముతో నోదేవా! భూదేవతలగుబ్రాహ్మణుల నెన్నఁడును నేనవమానించువాఁడనుగాను. కాని పూర్వమే నేనీవిషయంబుల నొకసంకల్పంబు చేసికొని యుంటిని. స్వయంవరసభయుండామె యెవ్వని వరించునో యాతని కామె నర్పింపఁదలంచితినని చెప్పుటయు వృషభధ్వజుం డటనుండి కధలి మనల దేవియొద్దకు వచ్చి యోదేవీ! నీజనకుండు స్వయంవరంబున నీవు వరించినవారికి నిన్నొసంగునఁట. ఓవరాననా! నిన్నొక్కమాట యడుగుచున్నాను. ఎందఱోసుందరమూర్తులగువారు స్వయంవరసభకు విచ్చేయఁగలరు. అప్పుడు నీవు వారినందఱిఁ గాదని యిట్లీశున్ను వరించుట యెట్లుసొసంగును? అని మహాదేవుండు పలుకుటయు, నద్దేవి రుద్రార్పితచిత్తంబున విషయపర్యాలోచనంబు సేయుచుఁ బ్రసన్నహృదయయై యోదేవదేవా! నీచిత్తం బన్యథాయత్నంబుగాకుండునేని నేను నిన్నే వరింతును. దీనికిన్నటికిని వ్యత్యయంబు లేదు. నీకీవిషయంబున సంశయంబయ్యునేని నేను నిన్నిప్పుడే వరించెదను.

అని చెప్పి యమ్మహాదేవి స్వయముగా సరోరుహపుష్పస్రగంబు గ్రోసి దానిచే శంకరుని స్కంధపరిదేశము నలంకరించి నేను నిన్నేవరించితి ననిపలికెను. ఇట్లు మహాదేవుఁడు హిమవాదేవిచే వరింపఁబడి సంతుష్టుండై తన్మహనీయచరణంబులచే నయ్యద్రిరాజసౌధమును సుశోభింపఁ

జేయుచున్న వాఁడంబోలి యుల్లసిల్లెను. ఓయలోకతరువరమా! పవి త్రింబగు నీకుసుమస్తబకంబుచే నేను వరింపఁబడితిని గావున నియ్యుప కారంబు కారణంబుగా నీవు జరామరణంబులులేని యమరత్వముం గాంచెదవుగాక. నీవింతటినుండి సర్వకామదంబులగుపర్యంకంబులతో గామరూపముందాల్చియుండి నాకతిప్రియపాత్రమవయ్యెదవుగాక. నీవు సర్వాభరణపుష్పసమన్వితవై సర్వపుష్పఫలాఢ్యవై యమృతమధురం బగునీమూర్తిచే దేవతలందఱికిను సంతుష్టింగూర్చుచుందువుగాక. నీ కెందు నెట్టిభయంబును లేకుండుఁగాక. ఇంతటినుండి యీయాశ్రమ ము చిత్రకూటనామంబున విఖ్యాతం బగుఁగాక! దీనినిదర్శించుపుణ్య కాములకు వాజిమేధఫలంబు లభించును. ఇందు మరణించినవారికి బ్రహ్మలోకప్రాప్తి కాఁగలదు. ఈయాశ్రమంబున నియమనిష్ఠులై మరణించువారు మహాగణపతిపదారూఢు లగుమరుగాక! అని దేవదే వుండును, భూతపతియు నగుశంకరుండు దేవదేవితో సంభాషించి యం తరమంతర్ధానుండయ్యెను.

అంత గిరిరాజనందన దేవదేవుండు సనినదిక్కుమొగంబై యొక శిలాఖండముపై నధివసించి నిశాకరవిహీనం బగురజనింబోలి పరిమ్లాన మైయుండెను. అప్పు డయ్యాశ్రమంబున కనతిదూరంబుననున్న సరో వరమధ్యంబున నుండి యొకబాలకునియార్తనాదము వినవచ్చెను. పరా త్పరుండగుశంకరుఁడే స్వయంభుగ లీలాబాలకవేషముం దాల్చి యా సరోవరంబున గాహగాహిస్తుండై యార్తక్రందనము గావించుచుండెను. యోగమాయాబలపూర్వకంబుగ నిఖిలప్రపంచసృష్టికి హేతుభూతుం డగు నాదేవుం డట్లు బాలకరూపంబుతో నుండి "అయ్యో! ననొక్కని మొసలి పట్టిలాగుచున్నది. ఎవ్వరైన బుణ్యాత్ములు వచ్చి నన్ను రక్షింపుఁడు. నేను బాలకుఁడను. ఇంకను నాకెట్టిమనోరథములును

దీరలేదు. అతిదారుణం బగ్నుముకరముఖంబుకఁ బతితుండనై యుపా యంబు గానక మరణించుచున్నాను. భగీరథుఁడు నన్ను గన్నిసించి నైచుచున్నది. నేనేకాకినై దిక్కుమాలి చనిపోవుచున్నాను. నేను నాజీవితంబునకై యించుఁగా నగచుట లేదు. దీనులగు నాతల్లిదండ్రులు దిక్కుమాలినవారై పోయిరుగదా యని మిగుల దుఃఖించుచున్నాను. వారికి నేనొక్కఁడనే తనయుఁడను. వారు నన్నెంతయో ప్రేమించుచున్నారు. నానిధనవార్త విన్నంతనే వారు మరణింపకమానరు. అయ్యో! ఎంతకష్టము! ఏయాశ్రిమచర్యయుఁ గావింపకుండఁగనే మరణించుచున్నాను." అని రోదనము చేయఁదొడంగెను.

దేవియగు శైలేంద్రనందన యతికరుణాకరంబగు విప్రబాలకుని యార్తనాదము నాలకించి లేచి యతివేగంబున నచ్చటికిం బోయి సరోవరమధ్యంబున గ్రాహగ్రస్తుండై కంపించిపోవుచున్న సుకుమారాకారుండగు నవ్విప్రబాలకుం గనుంగొనియెను. ఆదేవి యచ్చటికి వచ్చినంతనే యాబాలకుని బట్టి సరోవరగర్భంబున కీడ్చికొనిపోయెను. బాలకుండును దేజస్వియయ్యు నేమియుం జేయఁజాలక యాక్రందించుచుండెను. అదియంతయుం గాంచి గిరిజాదేవి మకరంబు నుద్దేశించి యోగ్రాహరాజా! మహాసత్వా! మహానుభావా! భీమవిక్రమా! దయయుంచి యీబాలకుని విడువుము! అతిశీఘ్రముగ విడువుము! అని ప్రార్థించెను.

అప్పుడమ్మకరంబు పార్వతి నుద్దేశించి దేవీ! దివసంబున షష్ఠ ముహూర్తంబున కేజీవి నన్ను సమీపించునో దానిని నే నాహారంబుగాఁ గైకొందును. పూర్వంబున లోకకర్తలచే నాకట్లనిధి విహితంబైనది. ఓదేవీ! నీవనఁదగునా! ఈబాలకుండు షష్ఠముహూర్తంబున నాకు లభించినాఁడు. నిశ్చయముగా నాకొఱకే వీనిని బ్రహ్మదేవుండు పంపి యుం

మును. కావున నీతని నేనెంతమాత్రమును విడువఁజాలను. అనుటయు దేవదేవి యోగాగ్రిహారాజా ! నీకు నమస్కరించెదను. నేను హిమాలయశృంగమునందుండి యతికఠోరం బగునుత్తమతపంబు గావించితిని. ఆతపోబలంబుచేనైన నీవీతని విముక్తుం గావింపుమని ప్రార్థించెను. ఆమాట విని మకరము దేవీ ! నీవూరక తపోవ్యయంబు నేయకుము. నేను చెప్పినట్లు చేసినచో నీబాలకుఁడు ముక్తుం డగును. అనుటయు దేవి మహాత్మా ! బ్రాహ్మణులు నాకతిప్రియతములు. సాధుజనసమ్మతం బగునేకార్యమైనను నిచెప్పిన ట్లీబాలకునికొఱకు నేను గావించెదననియెను. అప్పు డమ్మకర మోదేవీ ! నీవు గావించినయుత్తమ తపఃఫలం బంతయు నర్పించినచో నేనీబాలకుని విడుతు నని యంగీకరించుటయుఁ ద్రిలోకజననియగు నుమాదేవి సంతుష్టయై నేనీజన్మంబునఁ గావించినతపం బంతయు నీకర్పించితిని. ఈబాలకుని రక్షింపుము. అని చెప్పినంతనే యాతపఃప్రభావముచే నమ్మకరము మధ్యందిన మార్తండసదృశంబగు దివ్యతేజోరూపముం దాల్చి లోకధాత్రి యగు శైలపుత్రిం గాంచి దేవీ ! ఎంతపని చేసితివి! అతికష్టంబుచే సంచితం బైన మహాతపఃఫలం బంతయుఁ బరిత్యజించుట యుక్తసంగతముగ లేదు. నీవెంతమాత్రమును సంశయింపక యింతటి ఘనకార్యముం గావించితివిగావున నేను - నీబ్రాహ్మణభక్తికిఁ బరితుష్టిం గాంచితిని. కావున నీకు వరంబిచ్చెదను. ఈబాలకునితోఁగూడ నీతపఃఫలంబును మరలఁ గైకొనుము.

అని చెప్పుటయు మహావ్రితయగు నుమాదేవి యోగాగ్రిహోంద్రి ! దేహపాతంబు గావించియైనను బ్రాహ్మణకర్తణంబు గావించుట నాకుఁ గర్తవ్యము. ఎట్లయినఁ బ్రియత్నించి మరలఁ దపస్సంచయంబు నేయఁగలనుగాని మరణించినచో నీవిపక్షకుమారు నెట్లు పడ

యఁ గలుగుచును? విపుత్రినికంటెఁ దపంబు శ్రేష్ఠంబైనది కాదుగా
నున నేనాలోచించియే యిక్కార్యంబు గావించితిని. నేను నీతపం
బంతయును నీకు దానము చేసితిని. దానిని మరలఁ గైకొనఁజాలను.
సాధుజను లెవ్వరును దత్తవస్తువును బరిగ్రహింపఁజాలరు. నేను దీనిని
నీకిచ్చివైచితిని. ఇఁక నాకక్కఱలేదు. ఈబాలకుని విముక్తుం గావిం
చుటయే నాకోరిక. ఈనీతపం బంతయు నీయందే పరిభాసితం
బగుఁగాక! అని యిట్లు గౌరి వచించుటయు నాదిత్యనిభతేజోవిరాజి
తం బగునాగ్నిహో త్రావిపరిబాలకుని విముక్తుం గావించి యంతర్ధానం
బునొందెను. గ్నిహోత్రముక్తుం డగు నాబాలుండును సరోవరతీరంబునకు
వచ్చి స్వప్నదృష్టం బగునౌషధముంబోలి యంతలోనే యదృశ్యుఁడై
పోయెను.

అంత నైలేంద్రనందనయుఁ దనతపంబంతయును సంపూర్ణం
బయ్యె నని భావించి మరలఁ దపశ్చరణంబు గావించుటకై నియమ
మవలంబించెను. అప్పుడు శంకరుం డామెకు సాక్షాత్కరించి యో దేవీ!
నీవింకను దపంబు సేయనక్కఱలేదు. నీవు నీతపంబు నంతను నాకే
దానము చేసితివి. ఈదానంబునకు ఫలంబుగా నీతపంబంతయు సమా
స్రిగుణంబుల వర్ణింపఁగలమ. అది నీకభీష్టయంబు గాఁగలదని పరిభా
వించి యమ్మహాదేవుం డంతర్ధానం డయ్యెను. పార్వతీదేవియుఁ దనతపం
బక్షయం బయ్యెనని విని యానందించి తనన్వయంవరవ్యాపారముం
గాంచుటకై సంతోషముతో బయలుదేఱెను. మహాదేవుని యీ
బాలకీర్తిఁగూర్చి వినువారును బఠించువారును దేహాంతంబునఁ గుమా
రస్థితిమం బగుగణాధిపలాభముం గాంచఁగలరు.

ఉమామహేశ్వరకల్యాణము.

బ్రహ్మదేవుండు వెండియు నిట్లుచెప్పం దొడంగెను. ముసిప్రుం గవ్వులారా! క్రమముగా హిమవంతంబంతయు శతసహస్రవిమానంబు లచే నిండిపోయెను. పర్వతేశ్వరుం డగు హిమాచలుండు తనతనయ దేవదేవుని వరించియుండె నని ధ్యానయోగముచే నెఱింగియుండియుఁ దనపత్నిజ్ఞాపాలనంబు గావించుటకై సకలలోకంబులయందును బార్వతీస్వయంవరవార్తను ఘోషింపఁజేసెను. దేవదానవసిద్ధగణసమక్షంబున నాబిడ్డ దేవదేవుం డగునీశ్వరుని వరించినచో నాసుకృతము ఫలించి నేను ధన్యుండ నగుదునని యాతఁడు భావించుకొనియెను. అచలేశ్వరుం డిట్లు నిశ్చయించుకొని హృదయంబున మహేశ్వరుని ధ్యానించుచుఁ దనరాజ్యంబంతయు నమూల్యరత్నాలంకారపరిశోభితంబు గావించి బ్రహ్మాదిసకలదేవతాసమాజంబులందును గౌరీస్వయంవరవార్తను ఘోషింపఁజేసెను. అంత సకలజగన్నివాసు లగుదేవతలందఱు నమూల్యవేషభూషణాలంకృతులై పరమానందముతో హిమాచలంబునకు విచ్చేసిరి. ఆగిరీంద్రుని యామంత్రణంబున నేనును సిద్ధయోగిగణపరివృతుండనై యచ్చటికిం బోయియుంటిని.

మదధారాకలితం బగునై రావతగజారోహణంబు గావించి సర్వాభరణాలంకృతుండై వజ్రహస్తుం డగుమహేంద్రుండును, ఆతనికంటె నధికతేజస్వియై తనకిరణసమూహంబులు దశదిశలవెలింగించుచుండ దివ్యపతాకాలంకృతం బగుహైమవిమానారూఢుండై యమాత్యంబును, తేజోబలాజ్ఞానురూపం బగురూపంబుతో ఛీమాఁడుచు నారూఢుండై దండపాణియు, మహామహీధరోన్నతం బగువపుంజేమాసు సుందరహేమాలంకారశోభితంబు గావించుకొని దివ్యవిమానం సధిరోహించి వాయుదేవుండును మఱియుఁ దమతమవిభవంబులు మె

అయ పచుత్తాశనుండును, గుబేరుండును, సుందరాకారుం డగుభూతా
కరుండును, గదాధరుండగువిష్ణుదేవుండును, అశ్వినీకుమారులును, మ
హానాగపరివృతుం డగుననంతుండును, దైత్యేంద్రుండును, గంధర్వ
రాజును, స్వయంవరసభారంగమున కేతెంచియుండిరి. దివ్యభూషణా
లంకృతులై యప్సరగంధర్వోరగకిన్నరగణంబులు హిమాచలంబునకు
విచ్చేసియుండిరి. సకలదేవతామధ్యంబునఁ దనప్రాభవంబు దీపించు
చుండ శచీపతియగుసురపతి యాసీనుండై యుండెను.

అప్పుడు త్రిలోకహేతుభూతయు, జగద్ధాత్రియు, సురాసురగ
ణంబులకు సూతయు, పురుషపరిధానుండగుశంకరునకుంబత్నియు, పు
రాణకీర్తిత యగుపరాపరికృతియు, భగవతియు నగుసతీదేవియవతారం
బై జనించి దేవకార్యసాధనంబు గావింపనున్న గిరిరాజనందన మణి
హేమమయం బగువిమానము నధిరోహించి చెలికత్తియ లిరుగడల
చామరంబులు వీచుచుండ సర్వర్తుసంభవంబులగుసుగంధపుష్పంబుల
చే గూర్పంబడినవరణమాలికను గరంబునం దాల్చి స్వయంవరరంగం
బునకు వచ్చెను. మహాదేవుం డగుశంభుండర్ధదేవిమనోభిరామయము నె
ఱుంగం దలంచి యప్పుడు పంచశిఖుండగునొకశిశుమూర్తి దాల్చి
యాకస్మికముగ నాపెయుత్సంగమును జేరి నిద్రించుచున్నట్లు నటిం
చెను.

దేవి యగుపార్వతియు నాబాలకుం గాంచి భ్యానబలంబుచే
నాతని శంకరునిగా నెఱింగి పరమానందముతో నాతని నెత్తికొని తన
మనోరథంబు సిద్ధించెననుసంతోషముతో నటనుండి నెడలిపోవుచుండె
ను. పార్వతీదేవియొడియందలియాబాలకునిం గాంచి దేవతలందఱు నా
శ్చర్యముతో నిదియేమని యాకోర్కింప నారంభించిరి. ఆబాలకుని
నిహతుం గావింపవలయు ననియమహేంద్రుండు కోపముతోఁ దన

వజ్రాయుధమును బైకెత్తెను. కాని యాతని యెత్తినబాహు వస్తే స్తంభించిపోయెను. బాలకరూపుఁడగునీశ్వరునిప్రభావముచే నిందుర్కు డును స్తంభితుఁ డైపోయెను. ఆదిత్యుండుగూడ నట్లే చేయంబోవుట యు శంకరుఁడాతనిబలతేజంబులనుగూడ స్తంభితములుగాఁ జేసినైచె ను. అప్పుడు విష్ణుదేవుండు శిరఃకంపంబు నేయుచు శంకరునివంక వీ క్షింపఁదొడంగెను. ఈరీతగా సురసమాజం బంతయు కోపపరవశం బయ్యి నేమియుం జేయఁజాలకపోయెను.

అది యంతయుం గాంచి నేనప్పు డతిశీఘ్రుంబుగా లేచి పరమా వరంబున బాలకమూర్తియగునీశ్వరునిచరణకమలంబులకు నందనంబు గావించి యతిప్రాచీనంబులగుసామగీతంబులచేతను, బరమగుహ్యంబు లగుదివ్యనామంబులచేతను నమ్మహాదేవుని ననేకవిధంబుల వినుతింప నారంభించితిని. నిమ్మాట నమ్మహాదేవుండు ప్రసన్నుం డగుటయు నీ దేవతలకందఱికును యథారీతిబలతేజంబులఁ బ్రసాదింపవలయు ననియద్దేవుని బార్థించి దేవతలనుద్దేశించి మీరందఱును విమూఢులై పోయితిరి. ఈమహాత్ముండు సాక్షాత్సదాశివుండు. ఈతని మీరెఱుంగఁజాలరైతిరి. కావున మీరిప్పుడు నాతోఁగూడ వచ్చి యీమహాదేవుని శరణంబు గోరుకొనుఁడు. అని ప్రబోధించితిని.

ఇంతవఱకును స్తంభితులైపోయియున్న దేవతలందఱు నప్పుడే భవించి విశుద్ధచిత్తంబున మనస్సంయోగంబు గావించి యమ్మహాదేవునిపాదంబులకుఁ బ్రణామంబులు గావించుటయు దేవదేవుం డగు మహేశ్వరుండు వారియెడలఁ బ్రసన్నుండై బలతేజంబుల నెప్పటియట్లు ప్రసాదించెను. ఈవిధముగా దేవతలకు శాంతి లభించుటయు దేవ దేవుం డప్పుడు పరమాద్భుతం బగుత్రిలోచనరూపంబును దాల్చెను. ఆదినవ్యతేజోమయమగుపంచవక్త్రంబుచే నెన్నఁడానేత్రంబులును బ్రతి

హతంబు అయ్యెను. దయాళుం డగుమహేశ్వరుం డప్పుడు వారికంద ఱకును దనదివ్యరూపముం గాంచఁగలనేత్రశక్తిని బ్రసాదించుటయు సురాసురగంధర్వాదులందఱును బరమానందముతో నవ్విభునికల్యాణ మూర్తిం దర్శించి కృతార్థమ్మన్యు లగుచుండిరి.

ఆసమయంబున గిరిరాజనందన యగుభవానీదేవి సకలదేవతా సమక్షంబున దనహస్తమునందలి వరణమాలికను దేవతలందఱును సాధువాదంబులు సేయుచుండఁ బరమహర్షంబున భవునిపాదపద్మంబుల కడ సమర్పణంబు గావించి పాదతలంబుల దనమస్తకంబు నుంచి నమస్కారంబు గావించెను. అప్పుడు నేనును సకలదేవతాగణంబులును గలసి మహోద్యతిమంతుండగు హిమాచలేంద్రు నిట్లు ప్రశంసించితిమి. ఓపర్వతరాజా! భగవానుం డగుశర్వుని జామాతగాఁ బడయుటచే నీకు మహాభ్యుదయంబు గలిగినది. నీవెల్లవారికిని బ్రశంసనీయుఁడవు, పూజ్యుఁడవును, వంద్యుఁడవు నైతివి. మహాత్ముండవగు నీవింకను గాలక్షేపము చేసెదవేల? శుభకరంబగు వివాహమహోత్సవము సంపూర్ణంబు గావింపుము.

అని యుత్సాహంబు గూర్చుటయు నయ్యచలేశ్వరుం డసగౌరవంబుగ నాకుఁ బ్రణామంబు గావించి దేవా! నాసకలాభ్యుదయంబులకును నీవే కారణుండవు. పితామహా! ఏసమయంబున నేవిధముగాఁ గల్యాణంబు సర్వసంపన్నం బగునో యట్టిసమయమ్మున బంతయును నీవే కావింపుమని ప్రార్థించెను. అసంతరము నేనును శంకరుం గాంచి యుద్వాహవిధి ననుష్ఠింపవలయు నని ప్రార్థించుటయు సమ్మహాదేవుం డంగీకరించెను. అప్పుడు మేమందఱమును గలసి నానారత్నమయం బగు నొకపురంబును నిర్మించి మణిహేమమయాలంకారములతో నలం కరించితిమి. ఆపురంబు మరకతకుట్టిమశోభితంబును, సుస్నిగ్ధస్తంభవిరా

జితంబును నై కన్నులపండువుగా నుండెను. రమణీయం బగునాపురం బునకు ద్వారదేశంబున సూర్యచంద్రులంబోని మహామణు లలంకరిం పఁబడి ప్రకాశించుచు నైత్యతాపంబులఁ గూర్చుచుండెను. సుఖస్ప ర్శంబులగు మందపవనంబు లందు సుగంధంబులఁ బ్రవహింపఁజేయు చు నీశ్వరేశ్వరునియందలి భక్తిభావమును బ్రదర్శించుచు వీతెంచు చుండెను.

సాగరచతుష్టయంబును, శకాదిసురగణంబులును, సకలదేవ నదులును, మహానదులును, సిద్ధగంధర్వాప్సరోగణంబులును, నాగయ క్షరాక్షసగణంబులును, జలచరఖేచరకిన్నర దేవచారణగణంబులును, నారదతుంబురుప్రభృతినామగాయకగణంబులును నానగరంబు నలంక రించి యుండిరి. తపోధనులగు ఋషిగణంబులు వేదసమ్మతంబులగు విధులు నుపదేశించుచుండ ననేకులగు మహర్షులు నైవాహికంబు లగు మంత్రంబులను బఠించుచుండిరి. దేవకన్యకల వివిధమంగళసంగీత ము లారంభము లయ్యెను. ఆకల్యాణంబుసకు ఋత్విజులాతిను మూర్ధ్ని మంత్రములై విచ్చేసెను.

నైవాహికమంత్రనిర్వహణంబుచే నీలనీరదసదృశంబులగు శిఖం డులంబులు హర్షోత్కర్షంబుచేఁ గేకారవంబు సేయుచు నృత్యము సేయ నారంభించెను. అసమయంబున విలోలపింగళస్ఫులింగవిస్ఫులింగపంక్తిస మందహాసంబు గావించుచు వహ్నిదేవుఁ డొప్పెను. కుముదకుముదవిరచితం బులగు శిరోభూషణంబులంబోలి శుక్లవర్ణంబులగు బలాకపంక్తులు గగనతలంబునఁ బరిభ్రమింప నారంభించెను. అందంద శిలీంధ్రికవళీ పరిష్కృతి వివిధతరులతాపాములు నవ్వసవోద్భిన్నపల్లవసమూహంబులచే శోభిల్లుచుండెను. మనోహరంబులగు మయూరకేకారవంబులచే మాన వతులగు మహర్షికాంతుల మనోధైర్యములు క్షణకాలంబున విభంగంబు

లగుచుండెను. శశాంకలేఖంబోలి కుటిలంబును, వివిధవర్ణోజ్జ్వలంబును దర్శనీయంబునగు నింద్రధనువు మేఘమండలసమీపంబున నతిరమణీయంబై యుండెను. విచిత్రపుష్పాంబుసంభూతంబులును, సుగంధకలితంబులు నగుసమీరణంబులు వర్షజలసంపర్కంబున శీతలంబులై యతిసుఖంబుగ వీతెంచుచు సురాంగనలనీలాలాకంబులఁ గంపింపఁజేయుచుండెను. శబ్దాయమానంబులగు పయోదమాలికలు చంద్రిమండలమునావరించుచుండెను. పథికాంగన లుత్కంఠలై నిట్టూర్పులు విడుచుచు సాదరంబుగ వర్షాగమంబును నిరీక్షించుచుండిరి. మఱియు నవ్వర్షాగమంబు హంసనినాదంబులను నూపురధ్వనులతోడను, సముస్నతపయోధరంబులను పయోధరంబులతోడను, చంచలచంచలాలతలను హారంబులతోడను, వికచకమలంబులనులోచనంబులతోడను సతిరమణీయంబై యుండెను. ఆనీలనీరదధ్వనులం గాంచి మదమరాళంబులు విత్రస్తంబు లగుచుండెను. నిరంతరవిమలధారాపతనంబువలన నుత్పలదళాగ్రింబులు వినమ్రింబు లగుచుండెను. ఇట్లు సురభికుసుమరాగంబు లంగరాగంబు చేసికొని గిరిజాదేవివివాహమునకు వర్షర్తువే తెంచెను.

పిమ్మట ననురాగవతియు, మనోహారిణియు నగుకాదంబినీమణిం బోలి శరత్తు ననుదెంచెను. ఉన్మక్తమేఘుకంచుకయు, విస్ఫుటకమలశోకపయోధరయు, హంసధ్వనినూపురనినాదయు, విస్తీర్ణపులినశ్రోణియు, సారసమాలికామేఖలయు, పరిఫుల్లేందీవరసీలనయనయు, పక్వబింబఫలాధరయు, కుందదంతపరిహాసినియు, ననశ్యామలతాశ్యామరోమరాజియు, చంద్రాంశుమాలికయు, సమవాళికులోద్దీతమధుపభాషియు, చలత్కుముదకుండలశోభినియు, రక్తాశోకపల్లవాంగుళియు, అశోకపుష్పనిలసితామూల్యవసనశోభినియు, రక్తోత్పలదళచరణయు, జాతీకుసుమ

సఖావళియు, కదళీస్తంభవామోరువిరాజితయు, శశాంకవదనయు, సర్వలక్షణసంపన్నయు, సర్వాలంకారవిలసితయు నై ప్రేమమయియు, సానురాగయు, మనోరమయు నగుకాంతంబోలి నిర్ముక్తాసితమేఘుకం చుకపటియు, పూర్ణచంద్రబింబాననయు, నీలారంభోజవిలోచనయు, రవి కరోద్భిన్నపద్మకోశపయోధరయు నగుశరదభ్రమణి నానాకుసుమరజో గంధంబులచే హృదయాహ్లాదంబు గూర్చుచు దేవదేవియగు గౌరీదేవి కల్యాణంబునకు విచ్చేసెను.

అనంతర మతిశీతలంబులగు మంచుబిందువులచే దశదిశలను ప్లావితంబులుగాఁ జేయుచు హేమంతఋతు వేతెంచుటయు నెల్లెడల వ్యాపించినమంచుచే సాహిమాచలంబంతయు క్షీరసాగరమువోలె విరాజిల్లుచుండెను. హిమాచ్ఛన్నంబులగుశిఖరంబులచే సాగిరీంద్రము సితచ్ఛత్రశోభితుండగు మహారాజేందుర్బింబోలె నెయ్యెడమోఁచుచుండెను. నిర్మలజలపూర్ణంబులగు సరోవరంబులయందలి పద్మోత్పలకుసుమ షండంబులపై నుండి సురనారీగణంబులకు మనోద్దీపకంబులగు సహకార డింభకంబులు మెల్లమెల్లగ వీతెంచుచుండెను. మాఘియు నాశై లేంద్ర కన్యకాపరిణయంబునకు వసంతంబు వచ్చుటయు నాకస్మికముగ రమ ణీయాకృతులం బాల్చిసరమణీమణుల పయోధరాగ్రిభాగంబులు కించి ద్భిన్నములయ్యెను. నాశీతోష్ణంబు లగుసరోవరజలంబులు పద్మపరా గంబులచే గపిలంబులై జలవిహంగదంపతులకలకలారావంబులచే ము ఖరితంబు లయ్యెను. దిక్పాలకులు మదగజేంద్రంబులు పరమానందం బునఁ గ్రీగ్గదాటుచుండెను. పేరింకణంబులును, సహకారంబులును బరస్పరాతిశయంబుఁ జూపుచు వికచమంజరులచే విలసిల్లుచుండెను. శుభ్రిన్నంబులగు హేమశృంగంబులయందలి తిలకభూజంబులు కుసు మ్నణంబు సేయుచు శుభకార్యసమాగతులగుస్నిగ్ధులంబోలి శోభిల్లు చుండెను. సాలవృక్షాశ్రితములగుసకోకవల్లికలు కాంతునికంఠాలిం గనంబు గావించుకొనుకామినీగణంబులంబోలి మనోజ్ఞంబులై యుండె

మ. అవ్వనసంతోగమంబుతోఁగూడఁ గదంబ, సీప, తాల, తమాలా, సరళ, అశోక, పున్నాగ, కోవిదార, లవంగ, కర్ణికార, సప్తపర్ణ, అగరు, నారికేళాదిలతాతరురాజంబులు పర్వుల్లకుసుమంబులతోడను, బరిణతఫలంబులతోడను రమణీయంబులై యుండెను. నిర్మలజలపూరితంబులగుజలాశయంబులు చకోరచకోరండవాదివిహంగంబులచేతను, బద్మోత్పలాదికుసుమంబులచేతను, మీనాదిజలచరంబులచేతను తేజరిల్లుచుండెను. మలయానిలంబులు సుఖశీతలంబులై పర్వతనిచయంబులందలి పరిసూనంబుల రాల్చుచు మందమందగమనంబులఁ బ్రీతించుచుండెను.

ఈవిధముగా బుత్తువు లన్నియును బరస్పరమిశ్రితంబులై ప్రభావంబునఁ బ్రవర్తిల్లుచు నతిమనోహరంబులనుగు సుమమంజరులచేఁ దమతమశోభను బ్రకటింపఁజేయుచుండెను. జలాశయంబులందలిజలంబులొకచో మత్తమధుకరవేష్టితంబులగుపద్మంబులచే నీలవర్ణంబులును, వృణాలదండంబులచే గౌరవర్ణంబులును, రక్తోత్పలంబులచే రక్తవర్ణంబులు నై యుండెను. హిమాలయశృంగంబు లన్నియు బహుపుష్పశోభితంబులై, బహువిహంగనినాదితంబులై, బహువిలతాతరుపరిశోభితంబులై కన్నులపండువుగా నుండెను. అందందు జరించుకోకిలాదివిహంగముల మృదుమధురకలగీతంబుల నాలకించి చంచలపత్రంబులై నీలకంఠంబులు నృత్యంబులు సేయుచుఁ గేకారవంబులఁ గావించుచుండ ననంగదేవుండు బలసంచయంబు గావించుకొని కుసుమచాపధరుండై దేవాంగనలనువేధించుటకు బద్ధపరికరుండయ్యెను.

గ్రీష్మముగా సూర్యతాపంబు ప్రఖరంబగుటయు జలాశయంబులు శుష్కపాత్రయంబులగుచుండ గౌరీకళ్యాణంబునకు గ్రీష్మం బేతెంచెను. ఆగ్రీష్మంబునందును హిమాలయశృంగములు వివిధకుసుమలతాతరువిలసితంబులుగనే యుండెను. పాటలకదంబాద్యనాదితరుషండంబులనుండి సుగంధకలితంబులగు మందమరుద్వనంబులు ప్రీతించుచుండఁ

యుండెను. జలాశయంబులన్నియు జలజకేసరంబులచే నరుణితంబుల గుటయుఁ దీరంబులఁ గలహంసాదిజలవిహంగములు మధురగీతంబుల చే వీనులవిందు నేయుచుండెను. నగశృంగములు కుసుమపాండురంబు లగు కురవకంబులచే శోభిల్లుచుండెను. అమ్మహీధరవిశాలనితంబంబు లయం దందందువకుళకుసుమంబులు పరివ్యాప్తములై యుండెను. అప్పు డు సకలజాతివృక్షంబులును గుసుమవిలసితంబులై, సకలపక్షిగణంబు లును మధురగానకలితంబులై యుండుటయు నెల్లయెడల నతిరమణీ యంబై యుండెను.

ఈవిధముగాఁ బార్వతీవివాహమహోత్సవంబునకు ఋతుషట్కంబును వచ్చెను. క్రీమముగా సర్వజీవగణంబులును సమాగతంబు లయ్యెను. వివాహమంటపంబున వివిధవాద్యంబులు మ్రోయుచుండె ను. ఓమునివరులారా! అప్పుడు నేను గౌరీదేవికి యథాయోగ్యం బగు నలంకారంబు నేయించి స్వయముగాఁ గళ్యాణవేదికడకుఁ దీసికొనివచ్చి దేవదేవుండగు శంకరుంగాంచి మరల నిట్లు నివేదించితిని. దేవా! నేను నీకుఁ బురోహితుండనై యగ్నిహోత్రంబు గావించెదను. దేవరయా జ్ఞ యైనచో నీకల్యాణవిధు లన్నియు యథోచితంబుగ నిర్వర్తించెదను.

అనుటయు మహాదేవుండు నన్నుంగాంచి పితామహా! నీచెప్పిన విధంబున సమస్తకార్యంబులును సంపన్నంబులుగాఁ జేయుము. నేను నీయుపదేశానుసారంబుగఁ బ్రవర్తించెదనని యూనతిచ్చెను. అప్పుడు నేను ప్రహృష్టహృదయుండనై సత్వరంబుగఁ గుశానయనంబు గావించి పార్వతీపరమేశ్వరులహస్తద్వయంబును యోగబంధంబుచే నాబద్ధంబు గావించితిని. సుతాశేనుండాసమయంబున స్వయముగా నేతెంచి కృతాంజలిపుటుండై యుండెను. శ్రుతిగీతంబులును, మహామంత్రం బులునుగూడ మూర్తిమంతంబులై వచ్చి యుపాసనంబు నేయుటయు యథావిధిగ హోమకార్యనిర్వాహణంబు గావించి గౌరీశంకరులచేఁ గల్యాణవహ్నికిఁ బ్రదక్షిణంబు నేయించి పరమానందముతోఁ గంకణ

వివాహోచనంబు గావించితిని. ఈవిధముగా గల్యాణవిధులన్నియుఁ జరి
సమాప్తంబు లైనమెనుక నేను భగవానుండగుస్వయంభూమనుకుఁ బ్రీతి
మం బొచ్చరించితిని. ఇట్లు దోగబలంబుచేతనే యుమామహేశ్వరుల
వివాహవ్యాపారంబంతయు సంపన్నంబయ్యెను. కాని యీతత్త్వమును
దేవతలుకూడ నెఱుంగఁజాలకుండిరి. మునులారా! స్వయముగఁ బో
ధింపత్యముం గావించిననేనే మీకిస్తుము గౌరీశంకరులకల్యాణచరిత్ర
మును సంక్షేపముగఁ జెప్పితిని. ఆవివాహసంబంధమునం దింకను న
త్యపూర్వంబగు విచిత్రవిషయంబున్నది చెప్పెదను వినుండు.

—♦ శివస్తుతినిరూపణము. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండు వెండియు నిట్లనియెను. తపోధను
లారా! ఈవిధముగా సమితతేజుం డగుమహాదేవునిపరిణయమహోత్సవ
ము సంపూర్ణం బగుటయు నందాగ్ది బ్రహ్మాదికబ్రహ్మండంబులు పరమా
నందభరితంబై యతిపాచీనంబులగు వాక్కులుబాయంబుచే నద్దేవ
దేవు నిట్లువినుతింపం దొడంగిరి. ఓపర్వతలింగా! పర్వతేశ్వరా! పవన
వేగా! విరూపా! నీకు నమస్కారము. అజితుండవు, క్లేశనాశనుండవు,
శుభసంపత్తి ప్రాతవు, నీలకంఠుండవు, అంబికానాయకుండవు నగునీకు
వందనములు. ధవళరూపుండును, శతరూపుండును, సహస్రనేత్రుండు
ను, సహస్రపాదుండును, దేవవయస్యుండును, త్రైనయనరూపుండును, వి
రూపాక్షుండును, వేణాంగుండును, ఖండపరశుస్తంభనుండును, వే
దాంకుశుండును, చరాచరేశ్వరుండును, శమనుండును, సలిలలింగుండ
ను, యుగాంతుండును, కపాలమాలాధరుండును, కపాలసూత్రాభర
ణుండును, కపాలహస్తుండును, దండధరుండును, గదాధరుండును, త్రి
లోకనాథుండును, పశుపతియుఁ, ఖట్వాంగహస్తుండును, పరిమథారి్హ
రుండును, నగునీకుఁ బ్రణామంబులు. యజ్ఞశిరోహంతయు, కృష్ణకేశా
కృష్ణహరియు, భగనేత్రనిపాతనుండును, పూషదంతహరుండును, వినాశ

పాణీయు, శూలహస్తుండును, ఖడ్గముద్గరధరుండును, కాలకాలుండును, త్రినయనుండును, అంతకాంతకుండును, సర్వాతనిలయుండును, సువర్ణదేహుండును, నగుసీకు నమస్కారము. దేవా! నీవు యోగిగురుండవు. చండార్కనేత్రుండవు, సాధుగృహాష్ఠండవు, శ్మశానరతుండవు, శ్మశానవరుండవు, దేవతానాథుండవు, త్ర్యంబకుండవు, కార్యకారణస్వరూపుండవును, అపరిమేయుండవు, నగునీకు నమస్కారము. ఓ భూతభావనా! ప్రభూ! మాయెడల సౌమ్యుండవగుము.

అని యిట్లు భగవానుండగు జగత్పతింగూర్చి దేవతలందఱు నానేకవిధంబుల వినుతించుటయు దేవదేవుండు ప్రసన్నుండై మీయభిమతవరంబుల నర్థింపుఁడని యానతిచ్చెను. అప్పుడు సురలందఱును బ్రణతులై మహాత్మా! అవశ్యకంబైనప్పుడు మేమునిన్నర్థించెదము. అప్పుడు మాయీప్సితవరదానంబు గావించునట్లనుగ్రహింపు మని ప్రార్థించిరి. భగవానుండగుమహేశ్వరుండట్లేచేసెదనని కరుణించి వారికి సెలవొసంగి పంపి తానును స్వీయభవనంబునఁ బ్రవేశించెను. కల్యాణోత్సవసమయంబున దేవతలచేఁ గావింపఁబడినయీశానస్తోత్రరాజమును బఠించువారును, వినిపించువారును, దేహాంతంబున గణేశతుల్యులగుదురు.

—♦ మదనదహనము. ♦—

దేవదేవుండగుమహేశ్వరుండిట్లు స్వీయంభవనంబునఁ బ్రవేశించుటయు కూర్చినహృదయుండగుమన్మథుండద్దేవుని గుసుమశరగ్రహణంగావింపనలయు ననినిశ్చయించెను. దురాచారుండును, దురాత్ముండును, గులాభముండు నగునిమ్మదనునకు సకలలోకపీడనంబు గావించుటయేస్వభావము. అతఁడు మహాగ్రులవ్రతనియమంబులకు విఘ్నకారియై యుండును. అప్పుడాకుసుమశరుండును, రతియును, చక్రవాతవసంతులనుపమంచాల్చి నిశ్చయటనిఁ జూచుచుండిరి.

ఆతతాయి యగునమ్మదనుం గాంచి మహాదేవుండు తిరస్కా రంబు సేయుచు నాతనిపై దనతృతీయనయనంబు దృష్టిపాతంబు వించెను. తోడనే యద్దేవునినయనంబునుండి సహస్రసహస్రంబులగు పటుతాశనజ్వాలామాలికలు పరిదీప్తంబులై వెలువడి సత్వరంబుగ రతి పతిని సపరిచ్ఛదంబుగ భస్మీభూతునిం గావించెను. దహ్యమానుండగు మదనుండును కరుణస్వరంబున రోదనంబు సేయుచు దేవదేవుని చరణ సమీపభూతలంబునఁ బడిపోయెను. అప్పుడు రతీదేవి దుఃఖాతిరేకం బున విలపించుచుఁ బార్వతీపరమేశ్వరులంగూర్చి పతిభిక్షముం గోరు కొనియెను. అట్లు దుఃఖించుచుఁ బ్రార్థించుచున్న రతీదేవిం గాంచి దేవియు, దేవుండును దయార్ద్రహృదయులై యీమె నూఱడించుచు నోభదా! నీపతి దగ్ధుండయ్యెను. ఇఁక నాతనిపునరుత్పత్తి కుపాయం బు లేదు. కావున నీనాళుఁ డింతటినుండి యసంగుఁడై యుండియు సకలకార్యంబులను నిర్వర్తించుచుండును. కొంతకాలంబునకుఁదరువాత నాతఁడు వాసుదేవునకుఁ బుత్రుండై జనించి నిన్నుఁ బెండ్లియాడఁగలఁ డు. అని యానతిచ్చుటయు రతీదేవి వరలాభంబునందు ముదితహృ దయయై యాదేవదేవులకడ నెలవు గైకొని నిజనివాసంబునకుం బోయెను.

—♦ సుమేరుపర్వతస్థానము. ♦—

వృషభ్వజుండును నీరీతిగాఁ గామదహనంబు చేసి పరిహ్వష్టచి త్తుండై యుమాసహితంబుగ హిమాచలంబున యథేష్టవిహారంబులఁ గాలక్షేపము సేయుచుండెను. రమ్యకందరంబులయందును, నిర్మలజ లాశయంబులయందును, రమణీయకర్ణికారవనంబులయందును, కమనీ యనదీతీరంబులయందును, సుందరశైలశృంగంబులయందును, నానా విహంగకలాలాపముఖరితంబులగుపుణ్యతీర్థంబులయందును, పవిత్రాశ్ర మంబులయందును, సకలపుణ్యమయపరిదేశములందును, యుక్తగంధ

శ్వేవిద్యాధరసేవితంబులగునితరసుందరదేశంబులయందును దిగ్గజేంద్రుం
డు గిరితనయాద్వితీయుండై విహరింపఁదొడంగెను.

అప్పు డింద్రాదిదేవతాగణంబులును, మునిగణంబులును నమ్మ్రో
హాదేవుని బరివేష్టించియుండిరి. పరమానందముతోఁ నప్సరోగణంబులు
నృత్యంబులు సేయందొడంగిరి. గంధర్వులు వివిధవాద్యగీతంబులు గా
వింప నారంభించిరి. అనేకు లయోద్యదివిరుదంపతులను స్తోత్రిము సేయు
చుండిరి. మహాత్ముం డగుమహేశ్వరుం డిట్లు బహువినోదంబులతోఁ
గాలయాపనంబు సేయుచు దేవీప్రియంబు సేయంగోరి యాహిమా
చలంబును విడువ నొల్లఁడయ్యెను. చందగిరిపుత్రి యగునాదేవుండ
దేవికి సంతోషంబు గూర్ప నెంచి హిమాచలశృంగంబున నివసించి
యుండి యనేకగణేశమూర్తులం దాల్చి యామె కానందంబుఁ గూర్చు
చున్నుండెను.

ఇట్లుండ నొకప్పుడు పరమేశ్వరి యమోఘాహిమానసమానీన
యైయున్న తల్లియగు మేనఁదెంత కరుణించెను. తల్లియుఁ దనపుత్రిక
నొకయమూల్యపీఠంబునఁ గూర్చుండఁజేసి తల్లీ! నీవు చాలదినంబుల
కిచ్చటికి వచ్చితివి. నీమనోభసంవాదంబు నాకెఱిఁగింపుము. అమ్మా!
నీవు దరిద్రురాలనయ్యును భర్తతోఁ గలసి గలసి క్రీడించుచుంటివిగా
దా? నిరాశ్రయులును, దరిద్రులు నగువారు నీనాథునివలెనే క్రీడిం
చుచుందురు. అనుటయు సతీదేవి యసంతుష్టయయ్యును మిగుల నో
ర్చుగలిగి తల్లి కెట్టియుత్తరమును జెప్పక యటనుండి కదలి మరలఁ దన
పతికడకుం బోయి భర్తం గాంచి దేవదేవా! నేనిఁక నీభూధరంబున
నివసింప నొల్లను. ఈభూమండలమున నివసించుటకు మనకనేకస్థలం
బు లున్నవి. నావిన్నపమును మన్నించి మీనము మఱియెచ్చటికైనఁ
బోయి నివసించియుండుట కంగీకరింపవలయును. అని ప్రార్థించుటయు
దేవదేవుండు ప్రియా! మరమనోహరినివసింపవలయు ననినీకెప్పుడును
జెప్పుచూనే యున్నాను. కాని నీకప్పు డట్టియభిప్రాయము లేకపోయి

నది. ఏకారణముచేతనో నీకిప్పు డట్టియుద్వేశము గలిగినది. ఇప్పు డేమి దేవీ ! ఇంతయాకస్మికముగా నిట్టిభావపరివర్తన మేల గలిగినది ? అని ప్రశ్నించుటయు దేవి యిట్లనియెను.

దేవదేవా ! నేనిప్పుడు నాపితృగృహంబునకుఁ బోయితిని. అప్పు డెవ్వరును జెంతలేని సమయంబున నాతల్లి నన్నుఁ గాంచి సనూదరభావంబునఁ గూర్చుండఁజేసి తల్లీ ! నీభర్తృపరిత్యాగమయ్యెను సుఖముగఁ గీర్తిం చుచున్నాఁడు. అట్లు కీర్తించువారు దేవతలలోఁగూడ నెవ్వరును లేరని పలికినది. మహాదేవా ! నీవు గణసమూహంబులతోఁ గలసికీర్తించుట మాయమ్మ కిష్టముగా లేదు. అనిచెప్పుటయు శివుఁడు చిఱున వ్వు నవ్వుచు దేవిని బరిహసించుటకై ప్రియా ! మీయమ్మచెప్పినమా ట సత్యమే. అందులకు సందేహము లేదు. దానికై నీవింతదైన్యంబు ను, గ్రోధంబును గాంచుటేల ? నేను చిరకాలమునుండియుఁ గృత్తివా సుఁడను, దిగంబరుఁడను, శ్మశానవాసియు నైయుంటిని. నివసించుటకు సొకొకగృహంబును లేదు. నేను భూతగణంబులతోఁ గలసి వసంబ లను, జర్వితకందరంబులను బరిభ్రమించుచుందును. నీవు నీతల్లివలెఁ లఁ గోపింపకుము. ఆమె సత్యమే వచించినది. ఈభూతలంబునఁ దద్దే తోఁ దుల్యులగుబంధువు లెందును లేరని యెఱుంగుము.

అనుటయు దేవదేవి యోమహాదేవా ! నాకు బంధువులతోను బాంధవముతోడను బ్రియోజనంబు లేదు. నేనుసుఖంబుగ నినసించ నట్లియేర్పాటు గావింపుమని వేఁడుకొనియెను. ఇట్లు దేవి ప్రార్థించుట యు మహాదేవుఁడు గౌరీదేవికిఁ బ్రియంబు సేయుఁగోరి యాక్షణాం శిమాలయంబును బరిత్యజించి ప్రియపరిజనంబు లగుగణబృందము లతోఁగూడ సురసిద్ధచారణసేవితంబగు సుమేరుశైలంబునకుఁ బ్రస్థాన ముఁ గావించెను.

శ్రీరామచంద్రం

ప్రమేయరత్నావళి

ద్వితీయసంపుటము.

రూపగుణరహితము, సజా, ని
ర్వికారపుని, గూటస్థు, నచలు, ♦ నీలాత్మయు, స
ర్వోపాధిముక్తు, సచ్చిద్వి
ద్విషత్, సచ్యుతుని బ్రస్తుతింతుము భక్తిన్.

—♦ పంచమ్యష్టాధ్యాయము. ♦—

బ్రహ్మదేవుం డిట్లనియెను. నుమేరుశృంగంబున నానారత్నవిరాజితంబును, విచిత్రంబును, త్రిలోకపూజ్యంబును, అపరిమేయంబును, సర్వజనపూజితంబును నగుశ్వేతద్వీపంబు బనుశ్చంగమునందును సర్వకాంతు చితిత్రంబును, వర్యంకముంబోలి విశాలతరంబుగునెటంబునందు పూర్వ మొకవ్యాఘ్రదేవదేవుండుగునంతరం జొకాకినై పరూర్వ్యంజీయుండొనును. నిత్యానపాయినియగుగిరికుమారియు సమ్మహాదేవునిసార్వ్వముసం దుప విష్టనై యుండొను. మహోత్సాహులగునాదిత్యగణంబులును, దేజోనిధు లగువసుగణంబులును, భీమగర్వితులగుసద్వీతుమారులును, సుహ్యకగణ పరివృతుండుగుయక్షరాజు నై శ్వర్యవంతుండుగునాతని నుపాసించుచుండిరి. ఆసమయంబున మహామునియగునుశేనుండాను, సనత్కుమారపరిముఖమహర్షులును, అంగిర ఆది దేవర్షులును, పర్వతనారద

డులును, గంధర్వాప్సరోగణంబులును నచ్చటికేతెంచిరి. వివిధకుసుమ పరిమళంబులతో మందమారుతంబులు వీతెంచుచుండెను. తరులతాదులు సర్వర్తుకుసుమసమూహంబులచే విరాజిల్లుచుండెను. సిద్ధవిద్యాధరాదితపోధనులును, నానారూపధరు లగుభూతగణంబులును, మహాకాయులగురాక్షసగణంబులును, పిశాచసంఘములును, వివిధాయుధధరులై, వివిధాకారులైన దేవానుచరులును, శూలధరుండును, భగవానుండు నగునందీశ్వరుండును, సర్వతీర్థమయియైయై మూర్తీభవించియున్నగంగాదేవియు పశుపతి యగునమ్మహాదేవు నుపాసించుచుండిరి.

ఇట్లు సకలదేవతాసమూహంబులచేతను భగవానుండగుశంకరుండు సంపూజితుండై యున్నసమయంబునఁ బ్రజాపతి యగుదక్షుండు పూర్వోక్తవిధానంబున యజ్ఞము గావించుట కారంభించి యుండెను. స్వర్గమునుండి యింద్రాదిదేవతలందఱును దక్షాలయంబునకుఁ జేరియుండిరి. వారందఱును దివ్యవిమానారూఢులై నానాద్రుమలతాకీర్ణంబగు గంగాద్వీపమునఁ బరివేష్టించి యుండిరి. యజ్ఞభాగులగునాదిత్యవసురుద్రసాధ్యాదిదేవగణంబులందఱును విష్ణుదేవునితోఁగూడ వచ్చియుండిరి. యజ్ఞకర్తలగుబ్రుహ్మగణంబులను విచ్చేసియుండిరి. అనలతేజులగుదేవతాగణంబులు కళత్రసహితములుగా విమానారూఢులై వచ్చియుండిరి.

యజ్ఞదర్శనార్థులై యిట్లునచ్చియున్నవారినందఱం గాంచి దధీచి మునీంద్రుండు దక్షప్రజాపతి నుద్దేశించి సకోపంబుగా నిట్లనియెను. అపూజ్యులఁ బూజించుటవలనను, పూజ్యులఁ బూజింపకుండుటవలనను గూడ మహాపాపము సంభవించు ననుటకు సందియము లేదు. పశుపతి సర్వపూజ్యుండు. నీవాతనిఁ బూజింపక యేలయుపేక్షించితివి? అనుటయు దక్షుండు నాకిచ్చటఁ దిగంబరులు, గపర్దులు నగునేకా

దశరుద్రులున్నారు. వీరికిభిన్నం డగుమహేశ్వరు నేనెన్నండు నెఱుం గ ననియెను. అంత దధీచిమునీంద్రుండు క్రోధముతో సకలలోకాధ్యండగుశంకరుని నీయజ్ఞమునకాహ్వానింపనైతివి. నేను నిశ్చయముగా నమ్మహాదేవునికంటె నితరదైవతంబుల నెఱింగనివాడ నైతి నేని నాసత్యబలంబుచే నీదక్షయజ్ఞము సుస్థిరంబు గాకుండుఁగాక! అని పలుకుటయు దక్షుండు నేను విష్ణుదేవునకు వివిధంబు లగుయాగభాగం బుల నర్పించితిని. రుద్రాదులును, దక్షసదేవతలునుగూడఁ దమతమ భాగములం గైకొనిరి. నేను శంకరునకుమాత్రము యజ్ఞభాగము నర్పింపఁదలఁచుకొనలేదు. అని చెప్పెను.

ఇట నుమాదేవి దక్షయజ్ఞమునకుఁ బోవుచున్న దేవతలం గాంచి తనపతి యగుపశుపతినుద్దేశించి దేవా! ఈయింద్రాదిదేవతలందఱును నెచ్చటికిఁ బోవుచున్నారో యానతీయనలయునని ప్రార్థించుటయు మహేశ్వరుం డోదేవీ! ప్రజాపతి యగుదక్షుం డశ్వమేధయాగము చేయుచున్నాఁడు. వీరందఱు నచ్చటికే పోవుచున్నారని చెప్పెనం దంతఁ బార్వతీదేవి మహాదేవా! ఆయజ్ఞమునకు మీరేల పోలేదని ప్రశ్నించుటయు మహేశ్వరుండు ప్రియా! సర్వయజ్ఞములందును నాకు భాగము లేకుండుమనట్లు దేవతలచేతనే కల్పింపఁబడియెను. నేనట్లే పూర్వాగతపథము నవలంబించి సంచరింపవలయును. దేవతలు నాకు యజ్ఞభాగము ల నర్పింపరు. అనుటయు గౌరీదేవి దేవా! గుణప్రధానములచే సకల దేవతలయందును మీరే ప్రధానులు. తేజోయశశ్శ్రీలచే మీరెల్లవారికి నధికులు. అట్టినీకు యజ్ఞభాగము లేకుండుట నాకు విచారమున్నది. ఈదుఃఖముచే నాదేహమంతయుఁ గంపించిపోవుచున్నది. ఓ భూతనాథా! ఇంద్రాదిదేవగణంబులతోఁగూడ నీకును యజ్ఞభాగము లభించుటకు నేనెట్టిదానతపోనియమాదులఁ గావింపవలయునో చెప్పు

మనియెను. నతీమశి యగుగౌరి యిట్లు సంక్షుభితహృదయముతో బ్రహ్మించుట యు .మహాదేవుం డించుకచించించి యోదేవీ ! నీవిట్లనుట యుక్తము గాదు. ఓవిశాలాక్షీ ! ఇందాదిదేవతాగణంబులు ధ్యాన మూలంబున నాతత్త్వము నెఱింగియే యున్నారు. నేను గోపించిన చో దిగ్భువనంబులును దగ్ధములై పోవును. బ్రహ్మాదేవ లగుసాధుపు రుషులు నన్ను యజ్ఞేశ్వరునిగా బ్రస్తుతించుచుందురు. రథంతరసామ గీతము నన్నుద్దేశించియే గానము చేయబడుచున్నది. యజమానులు బ్రహ్మమంత్రములతో నన్నర్చించుచుందురు. నాకంటకు యజ్ఞభాగ ము కల్పింపబడియున్నది.

అని యుపలాలించుటయు దేవి యిట్లనియెను. ప్రభో ! నీవు సాధారణస్త్రీజనంబునుంబోలి యాత్మస్తుతి చేసికొని గర్వినపడుమన్నావ ని యెత్తిపొడుచుటయు, భగవానుం డోదేవీ ! నేనూరకయాత్మస్తవము చేసికొనుట లేదు. ఇదిగో ! నాభాగరథంబునకై యొక్కని సృష్టిం చెదనో చూడుము ! అని చెప్పిమహాదేవుండు తనకోపాగ్నిలంబుచే వ క్త్రిమునుండి యొకభూతమును సృజించి నీవు సత్వరంబుగఁ బోయి దక్షాధ్వరధ్వంసము గావించిరమ్మని యాజ్ఞాపించెను. సింహావేషముం దాల్చియున్నయాభూతము తీవ్రవేగంబున బయలుదేఱినప్పుడే దక్షు ఖంబు విధ్వస్తంబైనట్లు తోఁచెను. భీమవిగ్రహాయు మహేశ్వరియు నగుభద్రకాళి సాక్షీరూపంబున నాతని ననుసరించి పోయెను. శ్మశా నవాసనిరతుండును, శివకోపమూర్తియు నగునాభూతము వీరభద్రనా మంబున విఖ్యాతిం గాంచెను. ఆవీరభద్రుండును స్వయముగాఁ బన లోమకూపంబులనుండి రుద్రవీర్యములగుబహుసహస్రరుద్రానుచరులను సృజించెను. ఆగణేశ్వరు లందఱును రుద్రానుచరులును, రుద్రప్రకాశ మూర్తులునై రి. వారందఱును గిలకిలారావంబులచే భూనభోంతరములఁ

బ్రతిధ్వనింపఁజేయుచు నత్యుత్సాహముతో బయలుదేరిరి. వారిభీష
ణారావంబులచే స్వర్గవాస్తవ్యులందఱును విత్రస్తు లగుచుండిరి. మన్ని
తములు బ్రద్దలై పోవుచుండెను. వసుంధర కంపించిపోవుచున్నదా యన
సమీరములు చెలరేఁగిపోవుచుండెను. సాగరములు సంక్షుభితములగు
చుండెను. అగ్నులు దీప్తిహీనము లగుచుండెను. భూస్థిరపరిధులు
పరిమ్లానము లగుచుండెను. గ్రహతారకాగణంబు లపస్థితములు లగు
చుండెను. దేవబాసవమానవాదిసకలజీవులును నిస్తేజు లై పోయిరి. ఇ
విధముగా జగంబంతయు నిబిడాంధకారబంధురముగా జేయుచు అవ
ధేచ్ఛాగమనంబులచే గణేశ్వరు లందఱును విజృంభించుచుండిరి. వారు
యజ్ఞశాలం బ్రవేశించినంతనే యూపంబుల నన్నిటిని బెల్లగించి సా
నై చి యొక్కసారిగా సింహనాదములం గావించుచు భీకరాకారంబు
తో నుద్ధతులై చిందులుద్రొక్కుటయు యజ్ఞపాత్రంబు లన్నియును
ఛూర్ణీభూతములై పోయెను. యజ్ఞశాలయంతయు విధ్వస్తమై పోయెను.
పర్వతోపమంబు లగుదివ్యాన్నంబులును, బానీయంబులును, భక్ష్యం
బులును, మఱియు నాయజ్ఞంబునకు సంపాదింపఁబడిన పాలు, నేయి,
తేనె, పాయసము, షడ్రసములు, మాంసములు, దివ్యంబులగు వో ష్య
లేహ్యపేయపదార్థంబులునుగూడ నారుదానుచరులచేఁ గబళితములై
యపవిత్రములై వినష్టములై పోయెను.

రుద్రకోపసంభవులును, గ్రోధమూర్తులును, గాలాగ్నిరుద్రులే
జులును, బర్వతాకారులునగు పరిమథగణంబులు భయంకరవిహారంబు
లఁ గావించుచు, వివిధభక్ష్యంబుల భుజియించుచు, సురసుందరీమణు
లం బట్టి నలుదెసలకు విసరిపాఱనై చుచు ననేకవిధంబుల యజ్ఞశాల
యంతయును జిందఱవందఱగఁ జేసివై చిరి. ఈవిధముగా రుద్రకోపప్ర
రితుండును, బ్రతాపవంతుఁడు నగువీరభద్రుఁడు ద్రుగ్ధులగురుదానుచ

చరులతో గలసి సర్వదేవరక్షితంబగు దక్షయజ్ఞమును భద్రకాళీసమ
క్షంబున దగ్ధంబు గావించివైచెను. రుద్రానుచరులందఱును విజయో
ల్లాసముచే సింహనాదములం గావించుచుండిరి. అప్పుడిందాదిదేవత
లందఱును దక్షప్రజాపతిసహితులై నిటలతటంబుల నంజలిబంధంబు
గావించుకొని వీరభద్రునుద్దేశించి మహాత్మా ! నీవెవ్వండవో యెఱింగిం
పు మని ప్రార్థించుటయు వీరభద్రుం డిట్లనియెను.

ఓసురవరులారా ! నేనుదేవదానవులలో నెవ్వండను గాను. నే
నెద్దియైన ననుభవింపఁగోరి యిచ్చటికి వచ్చియుండలేదు. నాకుఁ జూ
డఁదగిన దేదియును లేదు. నేనిందుండఁడనుగాను. ఇటకు వచ్చుటకు
నాకెట్టికోరికయును లేదు. దక్షమఖధ్వంసము చేయుటయే నాయుద్దేశ
ము. అందుకొఱకే వచ్చితిని. నేను రుద్రకోపమువలన జనించితిని.
నాపేరువీరభద్రుండు. దేవీకోపసంజనితయగునీమె భద్రకాళి. ఈమె
దేవదేవుని యాజ్ఞచే నిటకు వచ్చినది. కావున నోదేవతలారా !
మీరుసత్వరంబుగ మహాదేవునిశరణముం గాంచుఁడు. ఏమనిన—
శివానుచరులయనుగ్రహముకంటె నుమాపతికోపమే యించుకపెద్ద
యయ్యెనది. అనిప్రబోధించెను.

మునివరులారా ! దక్షమఖశాలయందలి సకలవస్తువులను జెల్లా
చెదరై పోయెను. శివానుచరు లెల్లకడల నమంగళారావములం గావిం
చుచుండిరి. అప్పుడు యజ్ఞము మృగరూపముం దాల్చి యాకాశమా
ర్గమునఁ బలాయితం బగుచుండుటయు గణేశ్వరుండగువీరభద్రుండు క
నుంగొని ధనుర్బాణధారియై యామృగంబు ననుసరించెను. అప్పుడు
తేజోమయుండగువీరభద్రునికోపమువలన నొకస్వేదబిందువుపతితం
బై దానినుండి కాలానలసన్నిభంబగు నొకయగ్నిజ్వాల యుదయించె
ను: ఆయగ్నిమధ్యమునుండి హస్వీకారుండును, రక్తాక్షుండును, హ

లితశ్మశ్రుండును, ఊర్ధ్వరోమముండును, భయంకరుండు నగునొకపురు
షుండుదయించెను. ఆతనిశరీరమంతయును రోమధారులచే నిండియుండి
ను. కృష్ణవర్ణుండును, రక్తకర్ణుండును, రక్తవసనధారియు మహాసత్త్వశాలి
యు నగునాపురుషుఁ డగ్నింబోలి పాతిపోవుచున్నయజ్ఞమృగమును ద
గ్ధముచేసివై చెను. అప్పుడు దేవతలందఱును భయభ్రాంతులై దశది
శలఁ బలాయితు లగుచుండిరి. ఆపురుషునివిక్రమవిహారంబునకు న
ష్టద్వీపవతి యగుపృథ్వీ యంతయును గంపింపసాగెను. దేవలోకభ
యంకరంబులగుమహాభూతంబులు నలుదెసలఁ బరుగులెత్తుచుండెను.
అప్పుడు నేను మహాదేవుని బూజించి మహాదేవా ! సకలదేవతలును
నీకు యజ్ఞభాగమును సమర్పించెదరు. నీవు క్రోధము నుపసంహరింపుత
ము. ఈసకలదేవతలును, ఋషులును నీకోగ్రధమునలన శాంతిర్లాభమును
ను బడయఁజాలకున్నారు. మహాత్మా ! నీస్వేదమునుండి జనియించిన
మహాపురుషుఁ డింతటినుండి జ్వరనామంబున విఖ్యాతిం గాంచఁగలఁ
డు. నీతేజమునందలియీయంశమును లోకమంతయు నేకమైనను భ
రింపఁజాలదు. కావున దీనిననేకరూపములుగా విభజింపుమని ప్రార్థిం
చుటయుఁ బినాకపాణి నావిన్నపమును మన్నించి సంహరిత్రుండై యీ
కోగ్రధజ్వరము ననేకభాగములుగా విభజించెను. అప్పుడు దేవదేవుని
కు యజ్ఞభాగము నిర్ధారితమయ్యెను.

అప్పుడు దక్షుఁడు ప్రాణము లుగ్గఁబట్టుకొనివచ్చి మహాదేవుని
శరణముం గాంచెను. శత్రుర్దమనుండగు నద్దేవుం డుండఁడు ననలోకిం
చుచు మందహాసవదనముతో దక్షునుద్దేశించి సకేమికావలయునోకోరు
కొను మనియెను. దక్షుండును బ్రాంజలియై భయముతో సబాష్ప
నయనుండై మహాదేవా ! నీవు నాయెడలఁ బ్రసన్నుండవైతివేని, నేను
నీదయకుఁ బాత్రుండ నగుదునేని చిరకాలమునుండి యతిప్రియమైన

త్రో సంపాదింపఁబడి నీయనుచరగణంబులచే విధ్వస్తంబులై పోయిన సకలయజ్ఞపరికరంబులును, అన్నాదికానులును, వివిధభక్ష్యభోగ్యదక్ష్యంబులునుగూడ నీయనుగ్రహంబుచే సఫలసంపన్నంబులగుంగాక! యని ప్రార్థించెను. అంత మహాదేవుండట్లేయగునని యనుగ్రహించెను.

దక్షుండిట్లు వరప్రాప్తుండై పరమేశ్వరునకు సాష్టాంగనమస్కారంబు గావించి యష్టోత్తరసహస్రనామంబుల నుచ్చరించుచు సంస్తవంబు గావించెను. అప్పుడు మహాదేవుండు సుప్రసన్నుండై యోమహాపత్రా! నీసంస్తవంబునకు నేను సంతుష్టుండనైతిని. నీకు సాలోక్యము నొసంగితినని యనుశాసించి యోప్రజాపతీ! నీవు నీయజ్ఞము విధ్వస్తంబయ్యె నని విచారింపకుము. నాయనుగ్రహముచే నీకు సహస్రాశ్వమేధయజ్ఞఫలంబును, శతవాజపేయయజ్ఞఫలంబును లభింపఁగలదు. దేవదానవమన్నభంబును, నిగూఢంబును, అనిందితంబును, వర్ణాశ్రమధర్మావిరుద్ధంబును, బశుపాశవిమోక్షణంబును, సర్వాశ్రమసమ్మతంబును, సర్వపాపహరంబును, శుభకరంబునగు ద్వాదశోపన్యాసపతవ్రితఫలలాభంబు నీకు సిద్ధించుఁగాక! నీవు విచారమును విడువు మని యనుగ్రహించి గణసహితంబుగా సంతర్ధానుం డయ్యెను.

అసమయమునందు మహాదేవుఁడు యథోచితముగా యజ్ఞభాగమును బడసి సర్వభూతశాంతికొఱకు శైవజ్వరమును బహురూపములుగా విభజించెను. అందు నాగగణంబులకు శిఖాభితాపంబును, పర్వతంబులకుశిలాజత్తును, జలంబులకు నీలికయు, భుజగంబులకు నిరోష్ఠకంబును, సురభిగణంబులకు ఖోరకంబును, భూతలంబున కుపరంబును, శకునకంబులకు దృష్టిపరితిరోధంబును, అశ్వంబులకు రంధ్రాగతంబును, బ్రహ్మగణంబులకు శిఖోద్భేదంబును, కోకిలంబులకు నేత్రరోగంబును, మహాత్మ్మలకు ద్వేషణంబును, శుకంబులకు హిక్కయు, శార్దూలంబుల

కు శ్రీమయు జ్వరంబులయ్యెను. మానభలలో నిడి జ్వరంబనియే విఖ్యాతంబగుచున్నది. ఈజ్వరము జనించినదిమొదలుమరణించువఱి కును మానవదేహాముల నధిష్ఠించి యుండును. జ్వరనామకంబగునీమ హేశ్వరతేజము సర్వజనసనాశ్యంబును వంద్యంబు నైనది. నిశ్చల చిత్తుండై యీశ్వరచరిత్రమును నిత్యమునుబఠించువాఁడు ముక్తడోగి యై పరమానందముతో సర్వాభీష్టసిద్ధుండగును.

—♦ ఏకామ్రక్షేత్రమాహాత్మ్యము. ♦—

మహాస్థలందమును బ్రహ్మచేఁ జెప్పంబడినయీపుణ్యచరిత్రము నాలకించి యానందపులకితుఁడై పితామహుంగాంచి దేవా ! నీవుమ హాదేవుండగుశంకరునిమాహాత్మ్యమును వర్ణించితివి. దక్షయజ్ఞధ్వంసక థను వింటిమి. మాకిఁక నేకామ్రక్షేత్రమాహాత్మ్యముంగూర్చి బోధిం పుమని ప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మదేవుం డిట్లుచెప్పందొడంగెను.

మునివరులారా ! మహాదేవునకుఁ బ్రియంబగునేకామ్రక్షేత్ర ము సర్వపాపహారంబును, పుణ్యప్రదంబును, సర్వజనదుర్లభంబు నైన ది. దానింగూర్చిసంక్షేపముగాఁ జెప్పెద నాలకింపుఁడు. అది యష్టతీ ర్థసమన్వితమైనది. కోటివిలసితంబగువారణాసింబోలి యది యతిపవి త్రమైనది. ఆక్షేత్రమునందుఁ బూర్వమొకయామ్రవృక్షముండెడిది. అవృక్షమువలననే యాక్షేత్రమున కాపేరు గలిగినది. ఆదివ్యక్షేత్ర ము నిత్యసంతుష్టులగునరనారీగణంబులచేతను, విద్వజ్జనంబులచేతను, ధనధాన్యసమృద్ధులచేతను మనోహరగృహగోపురంబులచేతను, అమూ ల్యమణిగణంబులచేతను, రాజహంససన్నిభంబులగుశుభ్రసౌధమా లికలచేతను, వివిధరాజమార్గంబులచేతను, విచిత్రప్రాకారబులచేతను, విరాజిల్లుచుండును. వివిధనగ్నపతాకాభిశోభితంబగునానగర మగాధం బులగునగడ్డలచేతను, ఆయుధపాణులగుభటులచేతను సర్వదా పరిరక్షి

తమై యుండును. అందెల్లప్పుడు నానందోత్సవములు పూర్ణీభవించి యుండును. వీణావేణుమృదంగాదివివిధవాద్యంబులు దశదిశలనూఁటఁ బోగ్రుచుండ నాక్షేత్రము దివ్యోద్యానంబులచేతను, దేవభవనంబులచేతను శోభిల్లుచుండును. అందు రత్నహారాలంకృలలును, బద్మపత్రాయతాక్షులును, పీనోన్నతవక్షోభాగలును, యువతులును, పూర్ణచందాననలును, సూక్ష్మావలగ్నలును నగురమణీమణులు సర్వదా పరిపుల్లహృదయములతో విహరించుచుందురు. అందలిరమణీమణులందఱును విదుషీమణులే. అందఱును బ్రియదర్శనులే. అందఱును సౌభాగ్యవతులును, బ్రియవాదినులు, స్థిరయౌవనగర్వితలు, సుచరిత్రలు దివ్యమాల్యాలంకృతలు నై యుండుదురు. అందు స్త్రీలేకాక పురుషులుగూడ రమణీయాకారులె. అందు చతుర్వర్ణంబులవారును స్వధర్మనిరతులై వాసము చేయుచుందురు. అందు దుర్వృత్తులుగాని, పరద్రోహాకారులుగాని, నిర్ధనులుగాని, మూర్ఖులుగాని, మలినులుగాని, రోగులుగాని, మాయావులుగాని యెవ్వరునులేరు.

అచ్చటివారందఱును నిత్యసుఖులే. అచ్చటిసర్వక్షేత్రములును సస్యపరిపూర్ణములై యుండును. కుసుమఫలభరితంబు లగువివిధతరులతాదులచే నందలివనంబులు విరాజిల్లుచుండును. అందలి కమలేందీవరమండమండితంబు లగుసరోవరంబులు జలవిహంగమకలకూజితంబులచే సతిమనోహరంబులై యుండును. ఈవిధముగా నేకామక్షేత్రము సర్వసంపత్సమృద్ధంబై పుణ్యజలాశయంబులచేఁ బరిశోభితంబగుచుండును. ఆక్షేత్రమునందు భుక్తిముక్తిప్రదాయకుండును, కృత్తివాసుండును, వృషధ్వజుం డగుసదాశివుండు సర్వలోకహితార్థియై స్వయముగా వేంచేసియుండును.

భూమండలమునందలిసమస్తపుణ్యతీర్థములు, నదములు, నదు

లు, సరోవరములు, పుష్కరిణులు, తటాకములు, వాపీకూపములు, సాగరములు మొదలగువానినుండి మహాదేవుండొక్కొక్కబిందువును సంగ్రహించి లోకహితంబుకొఱకు దేవతాసహితుండై యాక్షేత్రంబు ననొకతీర్థంబును నిర్మించియుండెను. ఆతీర్థము బిందుసరనామంబుచేఁ బ్రఖ్యాతం బగుచున్నది. మార్గశీర్ష బహుళాష్టమీతిథియందును, విషువంబులయందును బిందుసరతీర్థంబునఁ జితేంద్రియుండై సందర్శించి యథావిధిగ నందు స్నానంబు గావించి దేవర్షిపిత్రాదితర్పణంబులు చేసి మౌనియై తిలోదకప్రదానంబుశ్రద్ధతోఁ గావించువాఁడు దశాశ్వమేధఫలలాభంబు నందఁగలఁడు. చంద్రసూర్యగ్రహణంబులయందును, విషువసంక్రాంతులయందును, యుగాదులయందును, అయనసంక్రాంతులయందును, మఱియునితరపుణ్యదినంబులయందును, నచ్చట దానము లం గావించుట యితరతీర్థదానంబులకంటె శతగుణాధికఫలదాయకంబగును. ఆబిందుసరస్తీరంబునఁ బితృదేవతలకుఁ బిండప్రదానంబు గావించినచో వారికక్షయసంతృప్తి కాఁగలదు.

అనంతరము జితేంద్రియుండును మౌనియునై మహాదేవసమీపంబునఁ బ్రవేశించి శంకరునకు ముమ్మాఱు ప్రదక్షిణంబు చేసి స్తుతిస్తోత్రములచేనభిషేకంబు చేసి చందనము, కుంకుమాదిసుగంధద్రవ్యములు, వివిధపుష్పములు, బిల్వదళములు, అక్షతములు, అమలఫలములు మొదలగువానిచే నాగమోక్తమంత్రవిధానంబునఁ బంచోపచారాళి యగుసనూపతి నర్చింపవలయును. దీక్షాధారియైనవాఁడు శివనామోచ్చారణమాత్రంబుననే పూజింపవలయును. ఇవిధముగా గంధపుష్పధూపదీపనైవేద్యాదులచే నర్చించి పిమ్మట సాష్టాంగప్రణామంబొనరించి నృత్తగీతవాద్యాదులతోడను, స్తోత్రసూక్తములతోడను, జయధ్వనులతోడను బ్రదక్షిణంబు చేయవలయును. ఇట్లనిధివి

ధానంబున దేవదేవు నర్చించువారు సర్వపాపవిముక్తులును, రూపయౌ వనశోభితులును, సర్వాభరణభూషితులు నై, మణిమయవిమానంబునా నంబు నధిరోహించి గంధర్వాప్సరోగణంబులచే గీర్తింపబడుచు దివ్యగంతంబులచే దమతేజముచే వెలింగించుచు శివలోకప్రాప్తులగుదురు. అట్టివారు శివలోకంబున నభీష్టసుఖభోగంబు లనుభవించుచుఁ గల్పాంతమువఱకును నివసించి యనంతరము మఱల నీభూమండలంబునఁ జతుర్వేదవిదులగు యోగినరులగృహంబున జన్మించి పాశుపతయోగపారిప్తులై తుదకు మోక్షలాభముం గాంతురు.

శయనైకాదశి, సంక్రాంతి, అయనములు, అష్టకాస్టమిమొదలగు పవిత్రదివసములందు కృత్తివాసుం డగునమ్మహాదేవుని సందర్శించువారుసూర్యసన్నిభంబగువిమానము నధిరోహించి శివలోకముం జేరఁ గలరు. ఆదేవదేవుని నిత్యమును సందర్శించుభీమంతు లెల్లరును శివలోకపారిప్తు లగుదురు. ఆదేవునకు నలువంకలను సార్ధయోజనద్వయపరిమితంబగు పరిదేశంబంతయును భుక్తిముక్తిసాధకం బైనది. ఆక్షేత్రంబున భాస్కరేశ్వరలింగంబు గలదు. పూర్వకాలంబున నాదిత్యుండు దాని నర్చించి యుండెను. అందు గల కుండంబునందు స్నానంబుచేసి యాశివలింగమును దర్శించువారు సర్వపాపవిముక్తులై దివ్యవిమానారూఢులై గంధర్వాప్సరస్సంస్తుత్యులై శివలోకంబుఁ జేరి, యందు నిఖిలభోగంబుల ననుభవించుదుఁ గల్పాంతమువఱకు నుండి యనంతర మిహలోకంబున యోగికులంబున వేదవేదాంగవిదులును, సర్వభూతహితులును, మోక్షపర్వులును, సర్వసములును, ద్విజశ్రేష్ఠులు నై జన్మించి శాంభవయోగసిద్ధులై మోక్షప్రాప్తు లగుదురు. ఆక్షేత్రమునందలి సకలవనంబులయందును రథ్యలయందును చతుష్పథంబులయందును, శ్మశానాదులయందును, మఱియు నెల్లపరిదేశంబులయం

మును గల ప్రాజ్యంబులు, నభూజ్యంబులు నగులింగంబు లన్నియును మానవులకు బ్రసిద్ధింబు నైనవి. అవ్యగ్రచిత్తుండును, సమాహితాత్ముండును, శ్రద్ధాపాత్రుండును నై తల్లింగంబుల నభిషేకించి గంధ పుష్పధూపదీపనై వేద్యనమస్కారస్తవప్రణామాదులచేతను, నృత్తగీతాదులచేతను యథావిధిగ నర్చించువాఁడు శివలోకప్రాప్తుం డగును. స్త్రీజనంబుల నైనను శ్రద్ధాసహితంబుగ శివపూజం గావించినచో బూర్వోక్తఫలలాభంబు గలుగు ననుటకు సందియం బేమాత్రంబును లేదు. ఆదివ్యక్షేత్రంబునందలి సకలగుణంబులను వర్ణించుటకు పగ మేశ్వరుండు గాక మఱియెవ్వండు సమర్థుం డగును? నైశాఖాదిమా సంబులయం దేతిథియం దైనను శ్రద్ధతో నైన నశ్రద్ధతో నైన స్త్రీ యైనఁ బురుషుండైన నయ్యుత్తమక్షేత్రంబునకుం బోయి బిందుసరో వరంబున స్నానంబుసేసి యందున్న దేవదేవుండగు విరూపాక్షుని దేవి యగు వరదాభవానిని చండాఖ్యుండగు గణముఖ్యుని, కార్తికేయుని, గణేశ్వరుని, నందీశ్వరుని, కల్పద్రుమంబును, సావిత్రిని సంపర్శించిన చో నట్టివారికి శివలోకప్రాప్తి యగును. అట్లే సాపహారం బగు కపిలా తీర్థంబున విధిపూర్వకంబుగ స్నానంబుసేయువానికి సగిమతేఫలలాభం బు చేకూరుటయే కాక శివలోకావాసంబుకూడ సిద్ధించును. జితేంద్రి యుండై యాదివ్యక్షేత్రంబున స్తంభారోపణంబు గావించువాఁడు తనకులంబున నేకవింశతిపురుషుల నుద్ధరించి శివలోకసాయుజ్యంబు సే కూర్పంగలండు. శివప్రియంబగు నీయేకామ్రక్షేత్రంబు వారాణసీ తుల్యపవిత్రంబు. అందు స్నానపూజనంబులఁ గావించువానికి మోక్ష లాభంబు ధ్రువంబు.

—♦ ఉత్కలక్షేత్రవర్ణనము. ♦—

బ్రహ్మదేవుం డిట్లనియెను. మహర్షిశ్రేష్ఠులారా! బ్రహ్మణి

యు, జగన్మాతయు నగువిరజాదేవిచేఁ బ్రతిష్ఠితంబగువిరజాక్షేత్రమును దర్శించినమాత్రమునఁనే సప్తపురుషాంతరంబులనఘుఁడు గులంబు పవిత్రిం బగును. ఒక్కసారి యాక్షేత్రమును సందర్శించి భక్తిపూర్వకంబుగ పూజాపరిణామాదులు గావించువారు కులోద్ధారకులై బ్రహ్మలోకప్రాప్తులగుదురు. ఆక్షేత్రమునం దనేకదేవీమూర్తులు ప్రతిష్ఠింపఁబడి యున్నవి. వానినారాధించుటచే సర్వపాపహరంబును, నభీష్టఫలలాభంబును నగును. అందు సర్వపాపహారిణి యగునైతరణీనది కలదు. ఆనదియందు స్నానముచేయువారు సర్వపాపవిముక్తులగుదురు. ఆక్షేత్రంబున విష్ణుదేవుండు స్వయంభువంబగువరాహమూర్తితో విరాజిల్లుచుండును. ఆదేవుని దర్శించుటవలనను, పూజించుటవలనను విష్ణులోకప్రాప్తి యగును. ఆవిరజాక్షేత్రంబున కాపిలంబును, గోగర్భావంబును, సోమతీర్థంబును, అలాబుతీర్థంబును, మృత్యుంజయంబును, కోడితీర్థంబును, వాసుకంబును, సిద్ధేశ్వరంబును, ననునష్టతీర్థంబులు గలవు. ఆతీర్థంబులయందు విధిపూర్వకంబుగా స్నానంబుచేసి యందలిదేవతాగణంబుల నర్చించువారికి సర్వపాపవిముక్తియు నంతంబున బ్రహ్మలోకప్రాప్తియునగును.

మదీయం బగువిరజాక్షేత్రంబునఁ బిండప్రదానంబుగావించిన చో పితృదేవతలు పరితృప్తులగుదురు. ఆదివ్యక్షేత్రంబున మరణించువారికి మోక్షలాభంబు సిద్ధించును. సాగరతీర్థంబున స్నానముచేసి కపిలదేవుని సందర్శించి వరాహమూర్తి నారాధించువానికి స్వర్గలోకప్రాప్తియగును. ఆవిరజాతీర్థంబున నింకను ననేకపుణ్యతీర్థంబులును, బుణ్యాయతనంబులునుగలవు. సముద్రంబున కుత్తరతీరంబునఁ బశమగువ్యాంబును, పాపహరంబును, ముక్తప్రదంబు నగునొకక్షేత్రి ముగలదు. అచ్చటిప్రదేశంబు లన్నియును వాలుకామయంబులై

యుండును. ఆక్షేత్రము సర్వకామప్రదంబైనది. దశయోజనపరిమి తంబగునది మానవులకు దుర్లభంబైనది.

ఆక్షేత్రమునకు నలువంకలను ఫలపుష్పభరితంబులగునానాత రులతాభిశోభితంబులగుమనోహరనదంబులు విరాజిల్లుచుండును. అన కలపావపంబులయందును గోరశారికాకోకిలాదివిహంగములు కిలకిలధ్వ నులచే వీనులవిందు చేయుచు విహరించుచుండును. కమలోత్పలశో భితంబు లగుజలాశయంబును, పుష్కరిణులును, దీర్ఘికలును, తటాక ములును నందందు విలసిల్లుచుండును. అవియన్నియును నిర్మలజల పూరితంబులై యుండును. కాదంబ, చక్రవాక, జలకుక్కుట, కారం డవ, ప్లవ, మరాళాదిజలవిహంగములును, మత్స్యకూర్మాదిజలచర ంబులును వానియందు విహరించుచుండును. ఆక్షేత్రమునందుఁ జతు ర్విధాశ్రమనిష్ఠులును, స్వధర్మనిరతులునగు చతుర్వర్ణములవారు నం దు నివసించియుందురు. అందలిస్త్రీపురుషు లెల్లరును నిత్యసంతుష్ట లై యుందురు. సకలవిద్యలకు నానాకరమై సకలధర్మములకు నా కరమై సకలగుణంబులకు నిధానమై జగంబునఁ బరమపుణ్యం బగు నాక్షేత్రముశోభిల్లుచుండును.

మునివరులారా! ఆదివ్యక్షేత్రమునందు విఖ్యాతుండగుపురు షోత్తమదేవుఁడు విరాజిల్లుచుండును. భగవానుం డగుపురుషోత్త మదే వుని సంస్థానంబగునుత్కలదేశమంతయును శ్రీకృష్ణదేవ సనుగ్రహాంబు చే నతిపవిత్రంబైనది. జగద్వ్యాపకుండగుజగన్నాథుం డుండే సుస్థిర ముండై యుండును. నేనును, రుద్రేంద్రాగ్న్యాదిమరుద్గణంబులు ను సర్వదా యందు నివసించి యుందుము. గంధర్వులు, అప్సరసలు, పితృదేవతలు, దేవమానవగణంబులు, యక్షులు, విద్యాధరులు, సిద్ధ లు, నియమవంతులగుమునిగణంబులు, వాలఖిల్యాదిఋషిగణంబులు,

కశ్యపాదిప్రజాపతులు, సువర్ణులు, కిన్నరులు మొదలగువారందఱును, సాంగకంబులగుచతుర్వేదంబులును, వివిధశాస్త్రంబులును, సకలేతిహాసంబులును, పుణ్యపురాణసమూహంబులును, బహుదక్షిణాస్వీయజ్ఞంబులును, వివిధపుణ్యనదీగణంబులును, నానాతీర్థంబులును, నానాయతనంబులును, సాగరసమూహంబులును, శైలబృందంబులును సర్వంబు నందు విలసిల్లుచుండును. దేవర్షిపిత్సేవితంబును, సరోవిభోగమయంబును భావనంబు నగునాదేశమునందు వసించుట కెవ్వరభిలషింపకుందురు? ఆదేశముకంటె శ్రేష్ఠతమం బగుదేశ మింకెచ్చట నున్నది?

ఆపుణ్యదేశంబున ముక్తిప్రదాత యగుపురుషోత్తముఁడు స్వయముగా నివసించి యుండును. ఉత్కలదేశంబున నివసించుభాగ్యముం గాంచిన విబుధసదృశులగుమానవులే జగంబున ధన్యులు. అచ్చటఁ దీర్థస్నానంబు చేసి పురుషోత్తముని దర్శించువారికి యమాలయసందర్శనంబు లేదు. వారు స్వర్గమునే చేరఁగలరు. పవిత్రమగు నుత్కలదేశమునందలి పవిత్రపురుషోత్తమక్షేత్రంబునందు వసించువారిజీవితము సఫలమైనది. సుప్రసన్నాయతలోచనాన్వితంబును, మనోహరభ్రూలతావిలసితంబును, వినీలకుంతలవిరాజితంబును, సువర్ణమణిమకుటశోభితంబును, మందహాససుందరంబును, కర్ణకుండలాలంకృతంబును, సుకపోలలలాటనాసాభిశోభితంబును, సులక్షణాన్వితంబును, త్రిలోకానందజనకంబు నగుశ్రీకృష్ణదేవునిప్రసన్నవదనమండలమును సందర్శించుమహాత్ములే ధన్యులు.

—♦ అవంతికావర్ణనము. ♦—

అని చెప్పి లోకపితామహుండు మఱియునిట్లనియెను. మునివరులారా! కృతయుగంబున శ్రీమంతుండును, మహేంద్రపరాక్రమశాలి

యు, సత్యవాదియు, సర్వశాస్త్రోపదేష్టయు, యజ్ఞీయు, శుచియు, సత్కుండును, బ్రహ్మనిష్ఠుండును, దృఢవ్రతిష్ఠుండును, సుపూజితుండును, సౌభాగ్యవంతుండును, శూరుండును, ధాత్రేయు, భోగియు, ప్రియంవదుండును, పూర్ణచంద్రనివలె సకలలోకమనోహరుండును, సుగంధద్రవ్యనివలె దేజోమయుండును, శత్రునీకరుండును, విష్ణుభక్తుండును, సత్యసంపన్నుండును, జితక్రోధుండును, జితేంద్రియుండును, గుణగణ్యుండును సుపర్వసిద్ధుండు నగునింద్రద్యుమ్నుం డనుమహారాజు భూమండలమును ధర్మపద్ధతిని బరిపాలించుచుండెను. సకలసుశాస్త్రజ్ఞుడు డగు నారాజేంద్రుండు భూపాలనిరతుం డై యుండగనే యనూనసియజ్ఞమును నిష్ణుని వునారాధింపవలయు ననుబుద్ధివల్ల నిశ్చయించి బయల్వెడ లి నేనేవిధముగా నేక్షేత్రమునం జేతీర్థమునందు జనార్దనుసారాధించవలయు నని యాలోచించి సకలమహీమండలమును బట్టి సకలపుణ్యక్షేత్రంబులను, సకలనగరంబులను సందర్శించి క్రమముగా మరు ధన్వి దంబును, సువిఖ్యాతంబు నగుపుష్కరక్షేత్రమునకుం బోయెను.

నరనాథుండగునింద్రద్యుమ్నుండు తపసికులమహితులగుమునులతోడను నానాక్షేత్రమునందు బరికేశించి యచ్చటిబహుపుణ్యతీర్థంబు లాడి పుష్కరక్షేత్రమును యథావిధిగ బ్రవేశించెను. నిర్మలమనస్కుడై యారాజు మచ్చట మహాపుణ్యతీర్థంబగుదివ్యసరోవరమును నిర్మించి యందు సంకర్షణుని, శ్రీకృష్ణభగవానుని, సుభద్రాదేవిని బ్రతిష్ఠించి యథావిధిగ బంచతీర్థంబుల నేర్పఱించి నిత్యంబును బ్రహ్మాదులచే పోషణోమదేవదర్శనాదికంబులఁ గానించుచు నందఁ బరమభక్తి మిగుల పుగుపోత్తము నారాధించి తదీయానుగ్రహంబున మహాపాతకంబును జాలఁగొనియెను. అందుఁ బ్రతిష్ఠితుఁడై యున్న పరమాత్మయందు మనోవాక్కాయకర్మలచే సంకర్షణుని, శ్రీకృష్ణభగవానుని, బలరామసోదరుని సంబంధించి యంతరిక్షమున్

మన్నసాగరంబున స్నానంబు సేయువారికి మోక్షలాభం బగును.

అని చెప్పుటయు మునివరులారా యిందద్యుమ్నం డెందు కొఱకు ముక్తిపదం బగుపురుషోత్తమదివ్యక్షేత్రంబునకుఁ బోయెనో, యాతఁ డచ్చట నశ్వమేధంబు నెట్లు నిర్వర్తించెనో, యథావిధిగఁ బురుషోత్తమదేవు నెట్లర్చించెనో, సర్వకామపదంబగు నాక్షేత్రమునఁ దైర్లోక్యవిశ్రుతం బగుసాగరతీరంబు నెట్లు నిర్మించెనో, కృష్ణబలరామ సుభద్రామూర్తుల నెట్లు నిర్మింపఁజేసి యాపాగసావమధ్యంబునం దెట్లు ప్రతిష్ఠించెనో సవిస్తరంబుగ నెఱిఁగింపవలయు నని ప్రార్థించుటయు బ్రహ్మదేవుండిట్లనియెను.

మునివరులారా ! సర్వపాపహరంబును, భోగమోక్షప్రదంబును, పురాణికంబునగునీపుణ్యచరిత్రమునుగూర్చి తెలిసికొనవచ్చినవిధా కనేకసాధువాదములు. మీరునిశ్చలచిత్తములతో నీపవిత్రేతిహాసము నాలకింపుఁడు. మాళవదేశమునందు భువనవిఖ్యాతి [illegible] ము గలదు. అది యింద్రద్యుమ్ననకు రాజ [illegible] గరము నిత్యతృప్తులగుజనంబులతోడను, దృఢంబులగు [illegible] రణ, యంత్రాగ్గళద్వారపరిఘాసమూహంబులతోడను, సుశోభితమై సు రక్షితమై యుండెను. అచ్చట వివిధదేశములనుండి యేతెంచినవర్తకులవివిధవస్తుసంభరితంబులగునంగడులచే వీథులన్నియును [illegible] ను. రాజహంసంబులంబోలి శుభ్రివర్ణంబులై విచిత్రంబులును, మనోహరంబులు నగుపాసాదములం చనేకములు గలవు. అందలి రథగజ తురగపదాతిసేనలకును, నివిధవర్ణంబులగుపతాకలకును, నానాదేశస మాగతవీరయోధులకును [illegible] యే లేదు. ఆనగరంబు నిరంతరమును యజ్ఞోత్సవంబులచే నామోదితమై, మనోహరగీతవాద్యంబులచే ముఖరితంబగుచుండును. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రాదినానావర్ణంబుల

హారు నందు నివసించియుందురు. ఆపట్టణంబున విద్వాంసులెందఱో కలరు. మలినులును, మూర్ఖులును, నిర్ధనులును, రోగులును, హీనాంగులును, ద్యూతాదివ్యసనలంపటులును నందు లేరు. అందలిస్త్రీపురుషులు నిత్యానందులై సర్వదా విహరించుచుందురు. పురుషులందఱును సుందరవేషభూషణాలంకృతులును, కందర్పకాంతిసంపన్నులును, సులక్షణులును, రూపవంతులును, సర్వశాస్త్రజ్ఞులును, శత్రుమర్దనులును, దాతలును, భోగులునై యుందురు. రమణీమణులు మదమాతంగగమరాళగమనలును, వికచారవిందనయనలును, సుందరకటిజఘనలును, చారువదనలును, సుకపోలలును, స్థిరాలకలును, హావభావవిలాసవిభ్రమతులును, తాంబూలరాగరంజితాధరలును, అమూల్యమణిసువర్ణాలంకారవిభూషితలును, దివ్యమాల్యాలంకృతలును, దివ్యాంబరధారిణులును, దివ్యగంధానులేపితలును, చతురలును, సౌభాగ్యవతులును, కాంతలును, ప్రియదర్శినులును, రూపలావణ్యవతులును, మందహాసవిలసితలును, విలాసనిరతలును, మదాలసలు నై యుందురు. వారందఱును సభలయందును, ప్రాంగణములయందును, క్షేత్రంబులయందును గీతవాద్యమధురాలాపంబులచే హృదయాకర్షణంబు గావించుచుందురు. అటనున్న నానావిధదివ్యకుసుమశోభితంబులగు దేవాలయంబులకును, పవిత్రంబులగుమనోజ్ఞనందనోపవనంబులకును లెక్కయే లేదు. అవియన్నియును బహువిధకుసుమఫలభరితంబులగు లతాతరుసంతతులచేఁ గన్నులపండువుగా నుండును.

ఈరీతిగా బహువిధప్రియదర్శనీయంబులగు లతాపాదపగుల్మంబులచేతను, నానాపుష్పమయజలాశయంబులచేతను, సనేకోద్యానంబులచేతను, స్థలజలవిహంగకలకలాలాపంబులచేతను, దివ్యదేవాయతనంబులచేతను నమ్మహానగరము శోభిల్లుచుండును. అందుఁ బ్రియవ్రతా

రియుఁ, దిగ్లోచనుండును, సర్వకామప్రదుండును, భగవానుండు నగు శివుండు మహాకాలనామంబున విరాజిల్లుచుండును. ధర్మనిధుం డగు నరుం డాశినకుండంబున నవగాహనంబు చేసి దేవర్షిపితృతర్పణంబులం దీర్చి శివాలయంబునఁ బ్రవేశించి మహామ్నాయ ప్రదక్షిణంబు చేసి ధౌతవసనుండును, జితేంద్రియుండునునై శివమందిరంబుఁ జేరి పుష్పగంధధూపదీపనై వేద్యోపహారగీతవాద్యస్తుతిజపాదిపరిణామంబులచే నమ్మహాదేవు నర్చించి యభిషేకంబు గావించినచో సమస్తాభీష్టఫలలాభంబు సంభవింపఁగలఁడు. అతనినికలపాపంబులును విరహితులంబు లగును. అట్టివానికి దివ్యవిమానలాభంబును శివలోకప్రాప్తియు నగును. మునివరులారా ! శివలోకంబు చేరిన మానవులకు జరామరణంబులు లేవు. పుణ్యక్షయం బైనంతనే వారు మరల మనుష్యలోకంబున బుట్టి సత్కులంబున జన్మించి చతుష్పాదములును, సకలశాస్త్రములును, పాశుపతవ్రతావలంబనములుఁ బడసి మోక్షము గాంచఁగలరు.

మునిశ్రేష్ఠులారా ! ఆకనకనదీసంగమంబున పుణ్యుండగు [illegible] ప్రాణదిపరివహించుచుండును. అందు స్నానము [illegible] ర్పణంబులఁ గావించువారు సనత్సుజాతముఖులై [illegible] హించి స్వర్గలోకమున జేరి యందు బహుపుణ్యభోగంబులు ననుభవించుచుందురు. ఆ క్షేత్రంబున భక్తిపూర్వకప్రదానంబును, జపదేవార్చనము నగుజనార్దనుండు గోవిందసన్నిధినామంబున విరాజిల్లుచుండును. ఆ హరివునిదర్శించినంతమాత్రమునఁ బూర్వజన్మ లందుఁ జేసిన దుష్కృతములను హరింపఁజేయుఁగావున. [illegible] విష్ణులోకంబు నందిగమించి యందు సుఖంబులనుభవించును, సౌభాగ్యవంతులును, రూపవంతులును, సద్గుణోపేతులగు పుత్రపౌత్రాదులచేత తమను వివిధాభీష్టఫలభోగముల సనుభవించుచుండఁ బూర్ణకాములై యుం

దురు. మఱియునా క్షేత్రమునందు విష్ణుదేవుండు విక్రమస్వామినామం
బున సుపరితిష్ఠుండై యుండును. ఆదేవునిసందర్శించుమానవులకుఁగలు
ఁగు బూర్వోక్తఫలలాభం బగును. ఆదివ్యక్షేత్రమునం దింద్రాదిసకల
లదేవతలును, మాతృగణంబులును నివసించియుందురు. వేఱువేఱుగ
వారిని దర్శించి పూజాప్రణిపాతాదిసకలారాధనంబులఁగావించువారు
సర్వపాపవిముక్తులై స్వర్గప్రాప్తి లగుచుందురు.

ఈరీతిగా వివిధోపచారంబులచేఁ బ్రీతుఁడైనట్టి యప్పద్మనాభపు నకరి
వృత్తమై విలసిల్లు నారసుణేయనగరరాజము రాజశ్రేష్ఠుండగునింపరిపుక్ష
మున్నిచేఁ బరిపాలితం బగుచు దేవేంద్రునియమరావతింబోలి శోభిల్ల
చుండును. అందలివిశాలంబులును, దీర్ఘంబులు నగుచతుష్పథంబు ల
న్నియును ధవుర్గణనినాదంబులచే మారుమ్రోగుచుండును. బ్రహ్మాది
సమస్తదేవతలకు [illegible] నిలింబును, నిరంతరంబు
[illegible] పుణ్యకారిణింబును నగునప్పురవ
[illegible] లీలఁ దేఁటరిగాంచుచుండును.

—• ఆంధ్ర దుష్యమున్నిచక్షేత్రనిరూపణము. •—

మతిమంతుం డగునింద్రద్యుమ్నుం డొనగరంబునుండుండి య
త్యుత్తమపద్ధతిని రాజ్యశాసనంబుగావించుచుఁ బ్రజలను దనబిడ్డలుగా
భావించి పాలించుచుండెను. సత్యవాదియు, మహాపరిక్షాంతుండును, ధీరు
రుండును, సర్వగుణాకరుండును, ధార్మికుండునును, బ్రతిపన్నపాలుఁడును, వి
స్రుబ్ధారులయందు శ్రేష్ఠుండును, సత్యశీలుండునును, బూతదయాళుండును, శ్రీ
మంతుండునగు నారాజేంద్రుండు పరమపురంజయుఁడై విభాసితుం గాంచ
ను. అతఁడు తేజమునం బావిత్ర్యనివహంబును, రూపమునం జిత్తక్షోభమా
రులపోల్కిని, ప్రజ్ఞయందు సురాచార్యునిఁబోలి, పరాక్రమంబున శ

క్రమవిధంబునను, సులక్షణంబున శరత్సుధాకరునికైవడిని విరాజిల్లు చుండెను. ఆభూపాలచంద్రుఁడు అశ్వమేధాదివివిధయజ్ఞాహరణకర్తయై యుండెను. దానమునందును, యజ్ఞానుష్ఠానమునందును, తపంబునందును, మఱి యేవిషయంబుననుగూడ నాతనింబోలినమహీపాలుఁడింకొకఁడొన్వఁడును లేఁడు. ఆనృపుండు యజ్ఞంబులయందు దక్షిణలుగా బ్రాహ్మణులకు బహుమానన్న మణిమయోక్తికమహాధనవాహనాదులను దానము చేయుచుండెను. అతనికిఁగల యేనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కంబళములు, అజినములు, వస్త్రములు, రత్నరాసులు, ధనధాన్యములు మొదలగువానికి బరిమితిలేదు. ఈవిధముగా నానరినాథుండు సర్వసంపన్నుండై నిష్కలంకభావంబున మహీపాలనంబు గావించుచుండెను.

భక్తుండగు నొకప్పు డమ్మహారాజునకు భుక్తిముక్తిప్రదాయకుండును, సర్వయోగేశ్వరుండును నగుశ్రీహరి నారాధింపవలయు ననుసద్భేషము గలుగుటయు, నాతఁడు సకలశాస్త్రములను, తంత్రములను, ఆగమంబులను, పురాణములను, ఇతిహాసములను, వేదాంగములను సమగ్రంబులగుధర్మశాస్త్రములను బాగుగ శోధించి యత్నపర్యంబున వేదపారగులగుబ్రాహ్మణుల నుపాసించి కృతకృత్యుండయ్యెను. మఱియు బలమంబును సన్యయంబు సగుస్థిరమును [illegible] ను, భ్రాంతిరహితంబును, జితేంద్రియత్వమునకును, మహాపాపిష్ఠమునకును, పాపభీతికిని భీతవాసుండును, జితోత్సాహుండును, శంఖచక్రగదాధరుండును, వనమాలాలంకృతుండును, బద్మపలాశేక్షణుండును, శ్రీవత్సలాంఛనుండును, ముకుటాంగదభూషితుండును, పీతాంబరుండును [illegible] దేవు నిష్ణుచింపవలయు నని చింతించుచు నాతఁడు [illegible] సభృత్యపురోహితపరివృతుండై తనరాజధానినుండి బయలుదేఱెను.

ఆయుధపాణులగుమహారథులనేకులుచిత్రధ్వజవిలసితంబులును, విమానప్రతిమానంబులు నగుమహారథంబుల నధిరోహించియమ్మహీపాలు ననుసరించి వెడలిరి. పార్శ్వతోమరహస్తు లగుసాదిగణంబులు గూడ బవనజవంబులగుతశ్వంబుల నధిరోహించి యూనరనాథుని వెంబడించిరి. హిమగిరిసంజనితంబులును, బ్రిమత్తంబులును, ప్రచండంబులును, షష్టివత్సరవయస్సంపన్నంబులును, హేమకక్షంబులును, పతాకాభిశోభితంబులు నగుగజంబులనధిరోహించి యనేకులగుగజయుద్ధనిపుణులును, శరశరాసనకృపాణధారులై దివ్యమాల్యాలంకృతులై దివ్యగంధానులేపితులై మహావీరులగు నసంఖ్యపదాతిసైనికులును, సర్వశస్త్రాస్త్రవిదులును, నిత్యరణోత్సాహులును, శౌర్యధనులు నగుయువకదళంబులును, బింబాధరలు, చారుదశనలు, సర్వాభరణభూషితలు, దివ్యవస్త్రములు, దివ్యగంధానులిప్తలు, శరచ్చంద్రనిభాననలు, తనుమధ్యలు, మనోజ్ఞవేషలు, తాంబూలరాగాధరలు, రక్షకభటసురక్షితలు, మణికాంచనాలంకారశోభితలు, ఉత్తమమధ్యమ యూనాధిరూఢలు, గాయకస్తుతిపాఠకోపగీయమానలు, పద్మపత్రలోచనలు, నగునంతఃపురరమణీమణులును, బ్రహ్మక్షత్రియవైశ్యగణంబులును సారాజేందునను సరించిరి. ఇంతియకాక నగరవాస్తవ్యులగు సువర్ణరత్నవస్త్రకులును, అస్త్రవికయిులును, తాంబూలవికయులును, తృణకాష్ఠవస్త్రైలమాంసాదిబహుపదార్థవికయులును, సస్త్రీకులై యాభూపాలునితో బయలుదేతిరి. మతియు గాయకులు, నర్తకులు, మంగళపాఠకులు, శైలూషులు, పురాణపండితులు, కథకులు, కవులు, కావ్యకర్తలు, నానాకళాకోవిదులు, గారుడవిషఘ్నులు, రత్నపరీక్షకులు, లోహకారకులు, చిత్రకారకులు, కుంభకారకులు, దండకారకులు, మల్లయుద్ధనిపుణులు, కాయస్థులు, తంతువాయులు, రూపకారులు, వార్తికులు, శైలకారులు,

శ్వేతద్వీపకులు, మృగవిహంగోపశోభితములు, గోగజాశ్వసరస్వత్పుష్పవృక్షములు, భేదకులు, దాహకులు, మొదలగువానందఱు మహోత్సాహము సమున్నతించి తండ్రితో బిడ్డలనలె పరమానందముతో బయలుదేఱిరి.

ఈరీతిగానిందర్మిష్ఠను మహీపాలుఁడు మహోత్సాహభవముతో సపరివారముగఁ బ్రయాణము సాగించి చాలదినంబులకు దక్షిణసాగరతీరముం జేరి బహుసహస్రతరంగమాలికలతో స్పర్ధ్యము చేయుచున్న న్నున్న సముద్రమును సందర్శించెను. మఱియు సమస్తాహితాపహ వివిధరత్నాకరంబును, అగాధజలపూర్ణంబును, వివిధజీవసమూహములంబును, మహాశ్చర్యమయంబును, తీర్థపరిపూర్ణంబును, గభీరావర్తసంకలితంబును, అపారంబును, భయంకరంబును, బహువిధజలచరజీవసమన్వితంబును నై యుండెను. ఆమహాసాగరము శ్రీమన్నారాయణునకు శయన స్థానము. సర్వపాపహరమైనది. పవిత్రమైనది. సర్వకామప్రదమైనది. అనేకావర్తములచే గంభీరమైనది. దానవులకు నివాసము. అమృతంబున కరణి. దేవయోని. జలపతి. నిఖిలజంతుసృష్టులకును జీవనాధారము. పవిత్రంబులకెల్లఁ బవిత్రమైనది. మంగళంబులకెల్లఁ మంగళమైనది. తీర్థంబులకెల్లఁ నుత్తమతీర్థము. సకలభూతంబులకు సంభవస్థానము, దేవగణంబుల కమ్మతాలయంబును, సకలదోషనివారణంబును, సంహారహేతుభూతంబును, సనాతనంబును, సకల [illegible] రంబును నగులవణసముద్రమును సందర్శించి [illegible] మాద్భుతపరిమోదకలితుండై యాతీరంబు [illegible] సించియుండెను.

అనంతర మారాజేంద్రుం డానదీపంబున సముద్రమును బోలి విశాలమై సారవంతమై పవిత్రమై మనోహరమై యమరావతీపురంబు దిగి లోకవందితంబు నగునీక్షేత్రమును గాంచెను. అదికదంబపున్నాగనారి

కేళ, పనస, నారంగ, వకుళకపిత్థనాగకేసరబిల్వప్లక్షజూతబదరీసనసంబొ
ప్రూతకకోవిదారభల్లాతకామలకవటచేవదారుచందనజంబీరాది వివిధఫ
లభూరుహంబులచే విరాజిల్లుచుండెను. అందుఁ బ్రతివృక్షశాఖయం
దును శుకశారికాహారీతభృంగరాజచాతకబహుపుత్రిక జీవంజీవక కల
కంఠకలవంకకపోతాదివిహంగములు శ్రుతిమనోహరంబుగ గానము చే
యుచుండెను. మఱియు నందు నిరంతరపుష్పశోభితంబులగు కేతకీమల్లి
కాదిలతావనఖండంబులు వేర్వేఱుగ విరాజిల్లుచుండెను. ఆలతలన్ని
యును సురభిళకుసుమగుచ్ఛంబులచే భూర్ణాతర్పణంబు గావింపుచు
నాలోకరమణీయములై యుండెను. తల్లి యుందనతరుషండ ములచేత
ను, కుసుమలతానికుంజములచేతను, సిక్థలసరోవరంబులచేతను, స్థ
చరంబులును, జలచరంబులును, ఆకాశసంచరులు నగు నానాజీవసంఘం
లచేతను నతిరమణీయమైయున్న యాదివ్యక్షేత్రము పరమాశ్చర్యవిస్మ
ర్ణంబును, బంచయోజనాయతంబునై యాశ్చర్యమయంబును, బవ
మదుర్లభంబునై యుండెను.

—♦ పురుషోత్తమక్షేత్రపూర్వవృత్తాంతము. ♦—

అని బ్రహ్మదేవుండు చెప్పుటయు మునివరులాలోపరీక్షూ ! ఇంద్ర
ద్యుమ్నభూపాలుం డచ్చటికి సపరివారంబుగ వచ్చి యందు బలరాను
కృష్ణమూర్తులను, సుభద్రామూర్తిని ప్రతిష్ఠించుటకును బవిత్రంబును
బుణ్యక్షేత్రంబునగునాపురుషోత్తమస్థానంబునం దట్టివిగ్రహప్రతిమయుఁ
బ్రతిష్ఠింపఁబడనేలేదా ? యని ప్రశ్నించుటయు లోకపితామహుండి
ట్లని చెప్పం దొడంగెను. మునివరులారా ! పాపనాశనం బగునీలాద్రి
నచరిత్రము నాకర్ణింపుఁడు. పూర్వకాలంబున లక్ష్మీపతి భగవానుం
డగుశ్రీహరిని ప్రశ్నించినయావిషయమును సంక్షేపంబుగఁ జెప్పుదును.
సుమేరుశైలంబున సర్వైశ్వర్యమయం బగుకాంచనశృంగమునందు

లోకవిఖ్యాతు లగు సిద్ధవిద్యాధరయక్షకిన్నరదేవదానవగంధర్వాప్సర సాంనవగ్ణముసిగుహ్యకమరుద్గణంబులును, గశ్యపాదిపర్జాపతులును, వా లఖిల్యాదిమహర్షులును జేరియుండి యాకాంచనభూధరంబునకు శోభా సంపాదనంబు చేయుచుండిరి. సర్వర్తుకుసుమవిలసితంబులును, విపధవ గ్ణవిరాజితంబులు నగులతాతరువనంబులాగిరిశృంగము నలంకరించు చుండెను. వివిధకుసుమపరిమళంబులచేతను, విహంగకలకూజితంబుల చేతను విలసిల్లుచున్నయాసువర్ణశృగంబున నొకప్పుడు జగద్విఖ్యాతయు, జగన్నాథుండు నగువానుదేవుండు నివసించి యుండఁగా భగవతి యగు కమలవాసిని యమ్మహాదేవునకు సాష్టాంగపర్జామంబు గావించి సర్వ లోకహితంబు గోరి యోసర్వలోకేశ్వరా ! నాహృదయంబున నొక సంశయంబు గలదు. దానిని నీవు నివారింపవలయును. మహాశ్చర్య మయంబును, సుదుర్లభంబును, గగ్మభూమియు నగుమా [illegible] కామకోర్జిభలోభమోహాదులచే జలజంతుపూర్ణ [illegible] ముంబోలి విలాజిల్లుచున్నది. ఈసంసారసాగరమున [illegible] క్తిలాభం బెట్లు గలుగునో నాయందు దయయుంచి యెటులనిండువల యునని ప్రార్థించెను.

అంతజనార్దనుండు శ్రీదేవివచనంబుల నాకర్ణించి ప్రీతచేతస్కుం డై యమృతోపమంబులును, బరమంబులును, సారవంతంబులు నగు వచనంబులతో నిట్లనియెను. దేవీ ! పరిధానంబులగుతీర్థము లన్నిటియం దును 'బురుషోత్తమక్షేత్రమే ముఖ్యోపాస్యమైనది. అది సుసాధ్యంబు ను, మనోరమంబును, సత్ఫలదాయకంబునై జగద్విఖ్యాతంబైనది. పు రుషోత్తమంబునకుఁ దుల్యంబగుతీర్థము త్రిభువనంబులయం దెందును లేదు. ఆతీర్థనామకీర్తనంబుననే సకలపాపహరం బగును. సమస్తదేవ దైత్యదానవులకును, మరీచ్యాదిమహర్షులకును గూడ నాతీర్థమహిమం

బు సువిదితంబు గాదు. ఓవరాననా ! అదియే గుహ్యంబగుమదీయ క్షేత్రము. ఆక్షేత్రమహిమంగూర్చివర్ణించెద నాకర్ణింపుము.

పూర్వము ప్రళయకాలమునందు చరాచరంబు లగునకలసచా ర్థములును వినష్టంబు లయ్యెను. దేవదైత్యవిద్యాధరోరగాదు లంద అును విలీనులై పోయిరి. విశ్వమంతయును తమోమయంబై యుండె ను. జ్ఞానగమ్యంబగువస్తు వేదియును లేకుండఁబోయెను. అప్పు డొక మాత్రీభూతాత్మకుండును, బరమాత్ముండును, జగద్గురుండును, సగ తీర్థియుఁ, ద్రిమూర్తిధరుండును, మహేశ్వరుండును, వాసుదేవుండు నగుశ్రీహరియొక్కఁడే సాక్షీభూతుఁడై యుండెను. ఆతఁడు రాత్రి దివసానంబునఁ దననాభీకమలమునుండి పద్మకేసరసంకాశుండును, అవ్యయుండు నగుబ్రహ్మదేవుని సృష్టించెను. సర్వలోకేశ్వరుఁడగు విరించి యప్పుడయించి కల్పకల్పముగాఁ బంచభూతాత్మకం బగుస మస్తచరాచరసృష్టిని గావించుటకుఁ బ్రేరకుండై స్థూలసూక్ష్మస్థావర జంగమంబులనుచతుర్విధభూతబృందంబులను దనాత్మలనుండి సృష్టిం చెను. అనంతరము ప్రజాసృష్టి కారంభించి మరీచి ప్రభృతి మునిబృంద ములను, సమస్తదేవతలను, అసురులను, పిశాచదేవతలను, యక్షవిద్యా ధరాదులను, గంధాదినదులను, నరవానరసింహాదులను, విహంగమం బులను, జరాయుజములను, అండజములను, స్వేదజములను, భూజము లను వరుసగాఁ బుట్టించెను. ఈవిధముగాఁ దృణగుల్మలతాదులను, బిపీలికావర్యంతసకలజీవ బృందంబులను, సృష్టించి మహాత్ముండగుని భూత మతియు నాత్మచింతనంబు చేసి లనదక్షిణాంగంబునుండి పురు షుని వామాంగమునుండిస్త్రీని సృష్టించెను. అంతటినుండి యన్యో న్యసంబంధమువలన నుత్తమమధ్యమాధమ శ్రేణులుగాఁ బ్రజాగణం బసమృద్ధాభం బయ్యెను.

పూర్వకాలంబునఁ బద్మసంభవుం డీరీతిగా సృష్టిసంకల్పంబు చేసి ధ్యానావలంబనంబున వాసుదేవమూర్తినే చింతింపఁదొడంగెను. అతఁడట్లనాద్యంబు నేమునిచేయు సహస్రాతీతుండును, సహస్రపాదుండును, సహస్రశీర్షుండును, బుండరీకాక్షుండును, నీలనీరదసంకాశుండును, శ్రీవత్సలాంఛనుండును, శ్రీవసుంధరుండును సగుజనార్దనుండు స్వయముగ నావిర్భవించుట యెఱింగెను. అట్లు పొడగాంచిన దేవదేవుం గాంచి విరించి యప్రమేయస్తవనానందప్రదానంబులచే నాతని సంస్తుతించి సమాహితచిత్తుండై సృష్టిక్రియ చేయనారంభించెను. నీవేవీ ! అప్పుడు నేను వీక్షణుండవై పద్మసంభవా ! నీవు నన్ను ధ్యానించుటకు నిమిత్తం బేమని సంశ్లేషించుటయు లోకపితామహుండ వోదేవా ! స్వర్గద్వారంబునకు పూర్వద్వారంబు లగునకలయజ్ఞంబులను, దానంబులను, వ్రతంబులను, యోగంబులను, సత్యమును, తపంబును, శౌచమును, విధితీర్థసేవనంబును, బరిత్యజించి యొనరను దేనినాశ్రయించినచో ననాయాసంబుగ సకలఫలలాభంబును సిద్ధించునో, జగంబునం దేస్థానమునకో స్వర్గప్రదంబని భువనవిఖ్యాతిం గాంచెనో, మర్త్యలోకమున్నతంబగునట్టి పవిత్రక్షేత్రంబేదియో, లోకహితంబుకొఱకు నాకెఱిగింపవలయు ననిప్రార్థించెను.

దేవీ ! అప్పుడు నేను బ్రహ్మదేవుని కిట్లు పరిభోధించితిని. ఓవిధాతా ! సర్వక్షేత్రబలయం దున్నతంబును, సంసారతారకంబును, ధన్యంబును, పుణ్యదాయకంబును, గోబ్రాహ్మణహితకరంబును, చతుర్వర్ణశుభప్రదంబును, సుఖసంపదలకుఁ బుట్టినిల్లైనట్టిదియు, భోగమోక్షపదంబును, సర్వసిద్ధిప్రదంబును, అగునట్టిక్షేత్రమునుగూర్చి చెప్పెదవు వినుము. పూర్వకాలమునందే సర్వలోకవిఖ్యాతంబును, దుష్టదుర్భరనివారితంబును, సనాతనంబును, సకలతీర్థపరిపూర్ణంబు నగునొకదివ్యక్షేత్ర

మాహాత్మ్యంబై యున్నది. ఆక్షేత్రము దేవదానవగంధర్వాదులయందును, సకలచరాచరవస్తుసముదాయమునందును నుత్తమపురుషునివలె విరాజిల్లుచుండుటంజేసి పురుషోత్తమనామంబునఁ బ్రఖ్యాతంబైనది. దక్షిణసాగరతీరంబునం దెచ్చట వటమహీరుహంబు గలదో యటనుండి దశయోజనవిస్తీర్ణంబగు పురుషోత్తమక్షేత్రము తేజరిల్లుచుండును. ఆవటభూజము ప్రళయకాలమునందలి మహోల్కాపాతంబులచేఁ గూడ వినష్టంబు గాదు. స్వయముగా నేనచ్చట నివసించియుండును. ఆఘునతరుసందర్శనంబునను, దానిచాయసోఁకుటవలనను సకలపాపములను నశింపఁగలవు. దానికిఁ బ్రదక్షిణంబు సేయుమానవులు పాపవిముక్తులగుదురు. ఆవృక్షంబునకుత్తరంబునఁ గలకేశవాలయమునకుఁ గొంచెముదక్షిణముగాఁ బురుషోత్తమప్రాసాదము విరాజిల్లుచుండును. అదియే ధర్మమయం బగుస్థానము. అందు దేవతలచేఁ బ్రతిష్ఠితమై యున్న దివ్యప్రతిమను సందర్శించువారు రనాయాసముగా మహీయం బగుస్థానమును బొందఁగలుగుదురు.

ప్రియా ! మానవులందఱను నాలోకమును జేరుచుండుటం గాంచి యొకప్పుడు ధర్మరాజగుయముండు నాసన్నిధికి వచ్చి ప్రణామము గావించి యోలోకనాథా ! జగత్పతీ ! క్షీరసాగరనిలయా ! శేషభోగిశాయీ ! వరా ! వరేణ్యా ! నీకునమస్కారము. వరదుండవు, కర్తవు, అకారణుండవు, ప్రభుండవు, విశ్వేశ్వరుండవు, అజుండవు, సర్వజ్ఞుండవు, అపరాజితుండవు, నీలోత్పలనిభుండవు, పుండరీకాక్షుండవు, విష్ణుండవు, నిర్గుణుండవు, శాంతుండవు, జగద్విఘాతవు, అవ్యయుండవు, సర్వలోకమయుండవు, పురాణపురుషుండవు, వ్యక్తావ్యక్తస్వరూపుండవు, సనాతనుండవు, పరాపరుండవు, లోకనాథుండవు, జగద్గురుండవు, శ్రీవత్సాంకితవక్షుండవు, వనమాలాధరుండవు, పీతాంబరుండవు, చతు

ర్భాబహుండవు, శంకచక్రగదాధరుండవు, హారకేయూరభూషితుండవు, ముకుటాంగదమండనుండవు, సర్వలక్షణసంపన్నుండవు, సర్వేంద్రియవి రహితుండవు, భానాభావవినుక్తుండవు, సర్వవ్యాపివి, ప్రకృతిపరుండవు, సుఖదుండవు, ఈశ్వరుండవు జగన్నాథుండవు, పరిభుండవు, దేవదేవుండవు, కూటస్థుండవు, అచలుండవు నగు నీకు నమస్కారము.

అని స్తోత్రము చేయుచు సంజలిబద్ధుండై నిలిచియున్నయమధర్మరాజుం గాంచి యోవైవస్వతా! మహాభాగా! నీరాకకుఁ గతంబే మి యని నేనడుగుటయు యముం డిట్లనియెను. ఓపుండరీకాక్షా! వి ఖ్యాతంబును, పవిత్రంబు నగుపురుషోత్తమక్షేత్రంబున సర్వకామ పదంబును, ఇంద్రనీలమయంబు నగునుత్తమప్రతిమ విరాజిల్లుచున్న ది. ఏకాగ్రచిత్తముతో దానిని దర్శించి యారాధించుమానవులు నిశ్చ యముగా విష్ణులోకప్రాప్తి లగుచున్నారు. అందువలన నాయధికా రమున కుచితంబులగు కార్యముల నాచరించుటకు నాకవకాశము లేకుం డఁబోవుచున్నది. కావున నో మధుసూదనా! నీవు నాయెడలఁ బ్రస న్నుండవై యాప్రతిమ నటనుండి యపసారితంబు గావింపవలయు ననిప్రార్థించుటయు నేను కరుణించి యప్రతిమను వాలుకాచ్ఛ న్నంబుగాఁ జేసివైచితిని.

ఓదేవీ! స్వర్ణవాలుకాగాశిచే నాప్రతిమ లోకమ్మభంబుగాఁ జేసివైచినంతనే యముండును సంతోషముతోఁ దనసగరంబునకుంబో యి విధాయకకృత్యముల నిశాతంకముగ దీర్చికొనుచుండెను.

—♦ పురుషోత్తమక్షేత్రవర్ణనము. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండిట్లనియెను. ఓమునివరులారా! అట్టి దివ్యక్షేత్రంబును జేరి మహీపాలుం డగునింద్రద్యుమ్నుం డంబలిరమ ణీయపరిదేశములను, నదీసమూహంబులను సందర్శింప నారంభించెను.

అచ్చట వింధ్యపాదమునుండి విర్గతంబైన సర్వపాపహరం బగుమహా
నది శివజటాజూటనిర్గతంబగుగంగానదింబోలి దక్షిణసాగరాభిముఖం
బుగా బ్రవహించుచుండెను. ఆనదీమతల్లి చిత్రోత్పలానామంబుచే
గూడ గీర్తింపబడుచుండును. అది దక్షిణాగ్నిమధ్యంబునంబ్రవేశిం
చి మిగుల శోభిల్లుచుండును. ఆమహానది కుభయతీరంబులయందును
నెన్నియోనగరంబులును గ్రామంబులును గానవచ్చుచుండును. అగ్రా
మము లన్నియును సస్యపరిపూర్ణములై మనోహరములై, నిత్యోత్సవ
లగుజనులచే నాకర్షకములైయుండును. అందు స్వధర్మనిరతులును, శాం
తులును, సుందరవేషభూషణాలంకృతులు సగుచతుర్వర్ణములప్రజలు
ను వాసము చేయుచుందురు. అచ్చటివారివసనములు తాంబూలరా
గరంజితములును, గ్రీవములు, సురభికుసుమమాలికాలంకృతములునై
యుండును. అగ్నిహోత్రనిరతులును, వేదశాస్త్రనిపుణులును, యా
గశీలురును, భూరిదాతలు సగునందలిబ్రాహ్మణులవాణి వేదమయంబై
యుండును. ఆనగరంబులయందలిచత్వరంబులును, రాజమార్గములును,
వనోపవనంబులును, సభామండపములును, ప్రాసాదమాలికలును, దే
వాలయములును బహుజనసమాకీర్ణములైయుండును. ఎచ్చట నాల
కించినను పురాణేతిహాసప్రశంసలును, వేదశాస్త్రపాఠంబులును, వినవ
చ్చుచుండును. అందలిరమణీమణులు సర్వాంగసుందరులును, సర్వా
లంకారభూషితలునై సకలజనహృదయనయనానందకారిణులై విలసి
ల్లుచుందురు. అంతటను వేణువీణామృదంగస్వనగోముఖశంఖధ్వని మ
ధురనాదంబులు శ్రవణమనోహరంబుగ వినవచ్చుచుండును. ప్రజలం
దరును నిత్యానందులై విలాసవిహారములం గావించుచుందురు. ఆ
గ్రామంబులయందనేకులు భిక్షులు, వైఖానసులు, సిద్ధులు, స్నాతకు
లు, మంత్రసిద్ధులు, తపస్వులు, సోమయాజులు, మొదలగుసాగ్నిక

షులు గాననచ్చుచుండుదురు.

ఈవిధముగా బగమనుంగళిమయం బగునాదివ్యక్షేత్రమును సందర్శించి యింద్రద్యుమ్నభూపాలుండు తానచ్చటనేయుండి భగవానుండును, సనాతనుండును, జగద్గురుండును, పరాత్పరుండును, పరమపురుండును, సర్వేశ్వరుండును, అపరాజితుండు, అనంతుండు నగువిష్ణుదేవు నారాధింపనలయునని యస్థిరసంకల్పుండయ్యెను. అతండు పరమోత్సాహముతో నూరు సతీర్థం బగుపురుషోత్తమక్షేత్రమును నేను దర్శింపగలిగితిని. ఇదియే యాదివ్యతీర్థము. విశాలంబును, సాంద్రంబు నగునివ్వటభూజముచెంగటనే దేవదేవుని యింద్రనీలమయం బగుదివ్యప్రతిమ శ్రీమన్నారాయణునిచే నతిగోప్యముగ దాచబడినది. ఇచ్చట నింక నేవిధమగునైష్ణవప్రతిమయుం గాననచ్చుట లేదు. కావున నేనిచ్చట సత్యపరాక్రముండును, దేవదేవుండును, జగన్నాథుండు నగువిష్ణుండు నాకుం బ్రత్యక్షుంబగునట్లు సాధ్యమైనంతవఱకుం బ్రయత్నించి చూచెదను. నేనింక నిశ్చలచిత్తుండనై యింతటినుండి యాదివ్యక్షేత్రంబున, యజ్ఞదానతపోహోమాధ్యయనార్చనోపవాసాదులను విధిపూర్వకంబుగ నాచరించుచు దేవదేవసాక్షాత్కారంబునకు వేచియుండెద ననని నిశ్చయించుకొనియెను.

—♦ పురుషోత్తమప్రాసాదనిర్మాణము. ♦—

మునివరులారా! పృథ్వీపాలుండగునింద్రద్యుమ్నుండు దృఢసంకల్పుండై ముందుగ బురుషోత్తమమందిరమును నిర్మింపఁదలంచి బహుశాస్త్రజ్ఞులగుగణకులను, ఆచార్యులను బిలిపించి భూరిధనంబు చేయించి జ్ఞానసంపన్నులగుబ్రాహ్మణులు, అమాత్యులు, మంత్రులు, వాస్తువిద్యావిశారదులు మొదలగువారితో నాలోచించి చంద్రతారాగ్రహబలసంపన్నం బగుశుభదినంబున శుభముహూర్తం

బున జయమంగళధ్వనులతోడను, వివిధమనోజ్ఞవాద్యంబులతోడను, మధురసంగీతంబులతోడను పూర్ణకుంభదీపస్థాపనంబు సేయించి పుష్పములు, లాజలు, అక్షతలు, చందనము మొదలగువానితో శ్రద్ధాసహితుడై యర్ఘ్యం బొసంగి యుత్కళకళింగకోసలాధిపతులను బిలిపించి వారితో నిట్లనియెను.

ఓపరిభువరులారా! మీరు స్వామికార్యతత్పరులై మీయనుచరులతోఁగూడి యతిశీఘ్రముగ శిలాసంగ్రహంబు గావింపుఁడు. శిలాకర్మనిపుణులగుశిల్పిశ్రేష్ఠులను బిల్పించి బహుసుందరవిలసితంబును, సువిస్తీర్ణంబును నగువింధ్యాచలమునకుం బంపి సానుదేశంబులం గల యుత్తమశిలాఫలకంబులఁ దీయించి నిటంబునకాఁదును, నాశిలలనీకాఁదను వేయించి తీసికొని రండు! ఆలస్యము చేయవలదు. అని మీ జ్ఞాపించి వారిని బంపి పిదప నమాత్యులను, బురోహితులను బిలిపించి మహాభాగులారా! ఈభూమండలంబునం గలరాజులనందఱికిని దూతలను బంపి యెల్లవారును నమతమరథగజతురగపదాతిసైన్యంబులతో నిచ్చటికి వచ్చునట్లు చేయుఁడనియాజ్ఞాపించెను. ఆనుపూరాజు నానతిం దలఁదాల్చి దూతలందఱును రాజులకడకుం బోయి యింద్రద్యుమ్నమహీపతియాజ్ఞ నెల్లవారికిని దెలియఁజేయుటయుఁ బూర్వపశ్చిమోత్తరదక్షిణభాగంబులం గలరాజన్యులంపటమును, బర్వతద్వీపభూపాలురందఱును సపరివారంబుగ బహుధనరత్నరాసులంగొని పురుషోత్తమక్షేత్రమునకు వచ్చిచేరిరి.

వారినందఱిం గాంచి యింద్రద్యుమ్నుండు సంప్రీతుండై యథాదరపూర్వకముగా నృపవరులారా! నేనీ భోగమోక్షప్రదంబగు నీవ్యక్షేత్రంబున నశ్వమేధమహాయజ్ఞంబును, శ్వేతవరాహస్వామి నిత్యస్థానంబును గావింపఁదలంచితిని. ఇక్కార్యంబెట్లుసంపన్నంబగునని చింతిం

చుచున్నాఁడను. మీరందఱును నాకు సాహాయ్యంబు గావించినచో నిరంతరాయంబుగ సకలకార్యంబులును సఫలంబులగునని యాశీపము చున్నాను. అని చెప్పుటయు వచ్చినరాజులెల్లరును సంతుష్టులై ధనక నకరత్నసమ్మంబులు గురియింప నారంభించిరి. ఉత్తమోత్తమంబులగు కంబళాజినంబులు, రత్నకాంకవాస్తరణంబులు, వజ్రవైడూర్యాదినవర త్నములు, గజములు, అశ్వములు, ధనధాన్యాదులు, వివిధద్రవ్యము లు, నవధాన్యములు, దధిక్షీరఘృతాదులు మొదలగు నమస్తవస్తువుల తోడను యజ్ఞస్థలం బంతయును నిండిపోయెను.

అప్పుడు శ్రీమంతుం డగునింద్రద్యుమ్నుఁడు సకలసంభారంబు లను, యజ్ఞధర్మజ్ఞులును, శాస్త్రజ్ఞులును, సర్వకర్మకుములు నగుభూ సురులను, ఋషులను, మహర్షులను, తపస్వులను, బ్రహ్మచారులను, గృహస్థులను, వానప్రస్థులను, యతులను, స్నాతకులను, ద్విజులను, మతియు నితరాగ్నిహోత్రులను, తపస్వాధ్యాయసంపన్నులగు నాచా ర్యులను, ఉపాధ్యాయులనుగాంచి పరమానందముతోఁ దనపురోహి తునింబిలిచి వేదపారీణులగు నీబ్రాహ్మణగణంబులతోఁగూడ నశ్వమేధ యాగక్రియానిర్వహణంబున కై యజ్ఞస్థలంబును సంశోభితంబుగఁ జేయుమని చెప్పుటయుఁ బురోహితుండు పరిముదితుండై మంత్రి లతోఁగూడ నాతని యాదేశములను బరిపాలించెను.

అప్పుడు పార్శ్వం డగుపురోహితుండు యజ్ఞక్రియాదక్షులగు భూసురోత్తముల నగ్రవర్తులం జేసికొని వచ్చినమహారాజులతోఁగూడ యజ్ఞస్థానమునఁ బ్రవేశించి యచ్చట యథావిధిగ యజ్ఞవాటమును ని ర్మాణంబు సేయించెను. అచ్చట మహేంద్రప్రాసాదసన్నిభంబులగు సనేకమణియసౌధంబులును, గనకచిత్రితస్తంభంబులును, నతివిశాలో న్నతంబులగుతోరణంబులును, నిర్మితంబు లయ్యెను. ధర్మాత్ముండగుపు

రోహితుండు కనకమయం బగుయజ్ఞాయతనంబు నట్లు నిర్మింపఁజేసి నానాదేశాగతులగురాజన్యగణంబుల కంతఃపురంబులును, వివిధదేశవాసులగు బ్రహ్మక్షత్రియవైశ్యాదులకు నివేతనంబులును నందు యథోచితంబుగ నేర్పఱించెను.

నరనాథుం డగునింద్రద్యుమ్నుని సంప్రీతుం గావించుటకై దేశదేశంబులనుండి పృథానులగుమహారాజులును, రమణీగణంబులును బహురత్నంబులంగైకొని యయ్యుత్సవంబునకు విచ్చేసి యుండిరి. ఆ రందఱును సపరివారంబుగఁ దమతమశిబిరంబులఁ బ్రివేశము గావించునప్పుడు సాగరఘోషముంబోలినయొకమహాగభీరారావము భూనభోంతరముల వ్యాపించిపోయెను. మహారాజగునింద్రద్యుమ్నుఁడు స్వయముగావారి కందఱికిను యథోచితస్థానంబుల నేర్పఱిచి యథాయోగ్యాసనశయ్యాదులనొసంగి, యుత్తమంబులగుపానభోజనాదులనందించునట్టియేర్పాటులను గావించెను. ఆమహాయజ్ఞంబునకు బ్రహ్మవాదులగుననేకభూసురశ్రేష్ఠులు తమతమశిష్యులతోఁగూడ వచ్చియుండిరి. మహామతియగునమ్మహీపతి వారికందఱికిను దగినవసతుల నొసంగి సన్మానసత్కారాదులం గావించెను. ఆమహీపాలుండు గర్వంబించుకంతయును లేక వినీతభావంబున నెల్లవారిని దానేయెదుర్కొని యజ్ఞసందర్శనాగతులగువారినందఱను సన్మానించుచుండెను.

అనంతరము శిల్పిగణంబులు తమతమకార్యములను బూర్తిచేసి యజ్ఞవిధులంగూర్చి విజ్ఞాపనంబు సేయుటయు మహారాజు మంత్రిగణంబులతోఁగూడఁ బ్రహ్లష్టహృదయుండై యజ్ఞారంభంబు గావించెను. నానాదేశాగతులగునరపతులందఱిను మహేంద్రవిభవుండగు నింద్రద్యుమ్ననిందర్శించి యజ్ఞశాలయందలికనకతోరణశయ్యాసనాదులను, రత్నకంబళములను, రత్నకుంభంబులను, రత్నపాత్రలను, రత్నక

టాహాంబులను, ననేకంబులగు మంగళకలశంబులను దిలకించి యూనం దంసదోడంగిరి. అయజ్ఞపరికరంబులలో సువ్ర్ణమయంబుగాని వస్తు వొక్కటియును లేకుండెను. హేమమయంబులగుయజ్ఞయూపంబులన్ని యును, మంత్రపూర్వకంబుగా స్థాపింపఁబడియెను. స్థలజంబులును, జలజంబులునగుపసువు లన్నియును సమానీతంబు లయ్యెను. ధనధా న్యాదులతోడను, సమస్తయజ్ఞపరికరంబులతోడను నిండియున్నయజ్ఞ శాలం గాంచి రాజులందఱును మనశ్చర్యభరితులైరి. బ్రాహ్మణా దిజనంబులు బహువిధంబులగుమృష్టాన్నంబుల నారగించుచుండిరి. ల మఁబ్రాహ్మణభోజనానంతరంబున మాటిమాటికిని మేఘగంభీరంబగు దుందుభిధ్వనము వినవచ్చుచుండెను. అట్టిదుందుభి, దివమున కెన్ని యోసారులు మ్రోగుచుండెను. సహస్రసహస్రంబులగునన్నపర్వతం బులను, వధికుల్యలను, దుగ్ధకుల్యలను, ఆజ్యనదులను దిలకించినవా రందఱును బరమాశ్చర్యభరితు లగుచుండిరి.

నానాజనపదపరివృతంబగుజంబూద్వీపమునందలిబ్రాహ్మణు లెల్లరు నాయజ్ఞంబునకు విచ్చేసి యుండిరి. ఎచ్చటఁజూచినను వేలకొలఁ దిపర్జలు గానవచ్చుచుండిరి. అందఱును రాజభోగ్యంబు లగునన్న పానాదులచేఁ బరితృప్తు లగుచుండిరి. భూపాలచండుఁడు డగుసుందర్య న్నుఁడు బ్రహ్మవిదులగుబ్రాహ్మణులను భూరిదక్షిణలచేతను, నా నాదేశాగతులగురాజన్యులను యథాయోగ్యసత్కారంబులచేతను బరి తుష్టులం గావించుచుండెను. ఆరాజేందునకు సర్వాంగసుందరులును, సర్వాలంకారవిభూషితలునగువదునొకండువందలమంది భార్యలు గల రు. వారెల్లరును బ్రత్యేకమణిమందిరములయం దుచితపరివారములతో నివసించియుండిరి. పర్వతోపమానంబులగుమదగజంబులును, పవన జవసంబులగునుసంపన్నాశ్వంబులును, దేవకుమారపరితిము లగుపదాతిస్తో

నికులును, నంపు నివసించియుండ నాయజ్ఞశాల కన్నులపండువుగా నుండెను.

అప్పుడు మహారాజు తనకర్మచారులం బిలిచి సర్వలక్షణసంప న్నం బగుమఖాశ్వము నతిశీఘ్రముగ భూపర్యటనంబు సేయింపవల యును. ఆయశ్వరక్షణంబునకై జితేంద్రియులగురాజపుత్రులను బం పవలయును. విద్వాంసులగుధర్మజ్ఞులు హోమకార్యములందుఁ బ్ర వృత్తులు గావలయును. ద్విజగణంబులు, కృష్ణచాఛగకృష్ణసారాదియ జ్ఞపశువుల నన్నింటిని సంసిద్ధములుగఁ జేయవలయును. విష్ణుప్రాసాద నిర్మాణంబునకుఁ ద్వరపడవలయును. స్త్రీ [illegible] యు, నగర, ధ నాదులను బ్రాహ్మణుల కభీష్టానుసారంబుగ [illegible] సేయింపవలయు ను. ఎవ్వరికి నేదియు లేదనుమాట చెప్పఁగూడదు. మహాదేవుండగు పురుషోత్తమునందు సాక్షాత్కరించుననుకం జేసిచ్చటనేయుండి నిరంతర యజ్ఞకార్యాచరణంబున నిమగ్నుఁడనై యుండెదను. అని యాజ్ఞ చి యాభూపతియండపస్సమ కోటికోటిసువర్ణంబులను దాననుచేయనారం భించెను. అతఁడు వేదవిదు లగుబ్రాహ్మణులకు వేలకొలఁదియేనుంగు లను, నియుతసంఖ్యాకంబులగునశ్వములను, అర్బుదంబులకొలఁదివృష భంబులను, రూపవంతములును, బలసిస్థూలులును, స్వర్ణశృంగనమంచి తంబులు నగుననేకధేనువులను దానము గావించెను. మఱియు నమూ ల్యవస్త్రంబులను, రత్నకంబళంబులను, నవరత్నంబులను, సర్వాలంకా రశోభితలై [illegible] యందరీమణులగుకన్యలనుగూడ బ్రాహ్మణులకు దానంబు గావించెను. సర్వజనులకును నిరంతరమన్నాద్యసంతర్పణం లఁ గావించుచుండెను. ఆమహీపాలుఁడు దానముచేసినధనమునకుఁ బ రిమితిలేదు.

ఇదియంతయుం గాంచి, దేవగంధర్వోరగణంబులును, సి

ద్ధచారణదైత్యదానవాదులును, ఋషులును, ప్రజాపతులునుగూడ బ
రమాశ్చర్యనిమగ్నులై పోయిరి. ఆయజ్ఞంబిట్లు నిరంతరాయముగఁ గొ
నసాగుచుండుటంగాంచి పురోహితులును, మంత్రులును, మహారాజ
నుగూడఁ బరమానందభరితులైరి. అస్థలంబున మలినులును, దీనులు
ను, క్షుధార్తులు నగువారొక్కరును లేకయుండిరి. ఆధివ్యాధిభయా
దు లందుఁ జేరవచ్చుటలేదు. ఆయజ్ఞంబునకు వచ్చినమహాత్ములంద
అును బరమానందనిమగ్నులై యుండిరి. అంతటిమహాసైభవముతో
నట్టి యజ్ఞము మఱి యేకాలమునందును జరుగలేదు. ఈవిధముగా
నమ్మహారాజు హయమేధయాగంబును, బురుషోత్తమప్రాసాదనిర్మాణం
బును నిర్విఘ్నవరిసమాప్తిం గావించెను.

—• ప్రతిమానిర్మాణచింతనము. •—

ఇట్లు మహారాజచంద్రుఁడగునింద్రద్యుమ్నుండు యజ్ఞంబును,
ప్రాసాదంబును పూర్తి గావించి ప్రతిమావిషయంబున నేయింబవ
లాలోచింపనారంభించెను. సర్వదేవతాధీశ్వరుండును, సర్వలోకపా
నుండును, సృష్టిస్థితిసంహారకారణుండును నగుపురుషోత్తము నేవిధముగా
నందర్శింపవలయు ననీ యారాజేంద్రుండు దివారాత్రంబులు నిద్రాహా
రంబులులేక విచారించుచుండెను. అతఁడాహారమును బరిత్యజించెను;
ట్టిభోగ్యవస్తువును గైకొనుట లేదు. తుద కాస్నపాలుఁడు స్నానభూ
షణాదులనుగూడఁ బరిత్యజించివైచెను. వాద్యములు, గానములు,
గంధద్రవ్యములు, వర్ణకములు, మదమాతంగములు, ఉత్తమాశ్వము
లు, పద్మరాగములు, ఇంద్రనీలములు, సువర్ణములు, వజ్రములు, మౌ
క్తికములు మొదలగునేపదార్థము లైనను, అంతరిక్షచరంబులును, వన
చరంబులు నగు నెట్టివిహంగమాదులైనను నాతనిమనంబునకు సంతు
ష్టిం గూర్పఁజాలకుండెను. శిలామయంబును, మృత్తికామయంబును

దొరయమయేంబు నగుపర్వతమలయం దేమూర్తి సర్వలక్షణసంపన్నుండ గు విష్ణుదేవు నారాధించుటకు యోగ్యమైనదిగా నుండునో, ఈత్రివిధ మూర్తులయందును దేనిని బ్రతిష్ఠించి యర్చించుటచే సర్వదేవార్చి తుండును, సకలలోకప్రియుండును నగువిష్ణుదేవునకుఁ బ్రీతిలాభం బగు నో యని యాలోచించుకొనుచు దివారాత్రము లాభూపాలుండు పరి తపించిపోవుచుండెను.

—♦ కారుణ్యస్తవము. ♦—

ఇట్లుండి యొకనాఁ డమ్మహీపాలుండు పాంచరాత్రవిధానంబున విష్ణుదేవార్చనంబు గావించి యించుకసేపు ధ్యాననిమగ్నుండై యనం తర మీరీతిగా జగన్నాథు నుద్దేశించి స్తోత్రము సేయ నారంభించెను. ఓవాసుదేవా ! మోక్షకారణా ! నీకు నమస్కారము. సర్వలోకేశ్వరుం డవగు నీవు దయామయుండవై నన్నీభవసాగరమునుండి తరింపఁజేయు ము. పురుషోత్తమా ! నిర్మలాంబరసన్నిభుండవు, సంకర్షణుండవు, ధరణీ శ్వరుండవు నగునీకు నమస్కరించెదను. నన్ను రక్షింపుము. ఓమకర ధ్వజా ! హేమగర్భాభా ! రతికాంతుండవు, శంబరాంతకుండవు నగు నీకు మాటిమాటికిని నమస్కరించెదను. నాకుఁ బరితాపంబు గూ ర్పుము. భక్తవత్సలా ! అంజనసంకాశుఁడవు, అనిరుద్ధుఁడవు నగునీకు వందనములు. నన్నుఁ గరుణించి నాకు వరప్రదానంబు సేయుము. విబు ధప్రియా ! నారాయణా ! నీకనేక సాష్టాంగపరిణామములు. నీకు శర ణాగతుండ నగునన్ను రక్షింపుము. బలిశ్రేష్ఠా ! లాంగలాయుధుఁడవు, చతుర్ముఖుండవు, జగద్ధాముండవు, పరమేష్ఠియవు నగునీకు నమ స్కారము. నన్నుఁ గరుణింపుము. నీలమేఘశ్యామా ! త్రిదశార్చితా ! జగన్నాథా ! విష్ణుదేవా ! భవసాగరనిమగ్నుండ నగునన్నుద్ధరింపుము. పరమయోగులసంకాశుఁడవు, దితిజాంతకుండవు, మహావీర్యుండవు, దీప్త

లోచనుండవు, నరసింహుండవు నగునీకు నమస్కారము. నాయెడలఁ బ్రసన్నుండవగుము. పూర్వకాలంబున రసాతలమునుండి యీభూతలమును వరాహరూపధారివై నీవే యుద్ధరించితివి. అట్టినీవు నన్నీదుఃఖసాగరమునుండి దరిఁజేర్చుటకుఁబాత్రుఁడవు! సకలాభీష్టప్రదంబగు నీదివ్యమూర్తి నిగీర్తించెదను. బ్రహ్మవు నీవే. విష్ణువును నీవే. నీవే యీసకలరూపంబులతోడను వేఱు [illegible]

అచ్యుతా! [illegible] ప్రసన్నుండవు నగు నీకు [illegible] నన్నిమూర్తులఁ నన్నిటిని భావించి యర్చనాస్తవప్రణామంబులఁ గావించుచుంటిని. నీవా సకలదివ్యమూర్తులతోడను సాక్షాత్కరించి నాకు ధర్మార్థకామమోక్షంబులఁ బ్రసాదింపుము. శ్రీహరీ! నిన్నర్చించుకొఱకు భిన్నరీతులఁ గల్పింపంబడిన భవదీయంబులగు సంకర్షణాదిదివ్యమంగళమూర్తు లన్నియును నీయందే ప్రతిష్ఠములై యున్నవి. కాని దేవేశా! పరమార్థదృష్టిచే నీకెట్టిభేదభావంబును లేదు. నీకుపచారంబులఁ గావించుటకే నీవిషయంబున వివిధమూర్తులు కల్పితంబు లయ్యెను. నీవు కేవలమద్వితీయుండవు. నిన్ను ద్వైతమూర్తిగా మానవు లెట్లు నిర్దేశింపఁగలుగుదురు? శ్రీహరీ! నీవేకమూర్తివి. అద్వయుండవు. సర్వవ్యాప్తుండవు, చిన్మాత్రస్వభావుండవు, నిరంజనుండవు, పరమంబగు నీదివ్యమూర్తి భావాభావవిరహితంబును, నిర్లేపంబును, నిర్గుణంబును, శ్రేష్ఠంబును, కూటస్థంబును, అచలంబును, ధ్రువంబును సర్వోపాధివినిర్ముక్తంబును పరమాత్మనిబంబునై విరాజిల్లుచుండును. అట్టి నీరూపతత్త్వమును దేవతలైనను గ్రహింపఁజాలరు.

పరీక్షా! నేను మానవుఁడను. అట్టి నీదివ్యమంగళస్వరూపము నెట్లు భావింపఁగలుఁగుదును? మహాదేవా! పీతాంబరవిలసితంబును,

జతుర్బాహుసమన్వితంబును, శంఖచక్రగదాభ్జసంకలితంబును, ముకు
టాంగదాద్యలంకారవిభూషితంబును, శ్రీవత్సాంకితంబును, వన
మాలాలంకృతంబు నగు దివ్యమూర్తి నీసహస్రమూర్తులలో నేకతమంబై
నది. విబుధగణంబులును నిన్నాశ్రయించిన మానవగణంబులును నీమూర్తి
నట్టి నీమూర్తినే యారాధించుచుందురు. దేవదేవా! సుజ్యేష్ఠా!
భక్తజనాభయప్రదా! పద్మపత్రాక్షా! విషయాజ్ఞాననిమగ్నుండ నగు
నన్నుఁ గటాక్షింపుము.

లోకేశ్వరా! శరణాగతుండ నగు నేను నీకంటె నితరజీవతం
బుల నెఱింగినవాఁడను గాను. కావున నోకమలాకాంతా! మనసూ
దనా! కృపాళుండవై నాయెడలఁ బ్రసన్నుండవగుము. మహాత్మా!
నేననేకంబులగు నాధివ్యాధిజరాజాలంబులచే జడితుండనై నానాదుఃఖం
బులచే నిపీడితుండనై, హర్షవిషాదంబులచే విమూఢుండనై, అసం
ఖ్యంబులగు కర్మపాశంబులచే బంధితుండనై డస్సియున్నాఁడను. మ
ఱియు నతిభీషణంబగు సంసారసాగరంబునఁ బతితుండనై కొట్టుకొను
చున్నాఁడను. ఈ సంసారపారావార మతివిషమంబులగు దుఃఖతరంగ
ములచే నపారమైనది. రాగద్వేషాదిజలచరంబులచే నాకులమైనది.
ఇంద్రియావర్తములచే గంభీరమైనది. తృష్ణాశోకవీచికలచే సంక్షుభితం
బైనది. ఇందెట్టి యాశ్రయమును లేదు. ఎట్టియవలంబనమును లేదు.
ఎట్టిసారమును లేదు. ఇది సరంతరమును జంచలమైనది. శ్రీకృష్ణా! నేను
నీమాయచే మోహితుండనై చిరకాలమునుండి యీసంసారజలధిలోఁ
బడి భ్రమించుచుంటిని. అనేకపర్యాయము లనేకగర్భాంతరములఁ
నవతరించుచుంటిని. ఈసంసారమునందు నే నెన్నిపేల లక్షలతోఁ బుట్టు
ముల నెత్తితినో వానికి లెక్కయేలేదు.

ఓజనార్దనా! నేను సాంగములగు సమస్తవేదములను, విపుల్గా

స్త్రములను, అనేకేతిహాసములను, బురాణములను, బహువిధశాస్త్రము లను గూడ నధ్యయనంబు చేసితిని. జగన్నాథా! ఎన్నియోక్షయం బులును, వృద్ధులును, స్థితులును, శీలంబులును, సంతోషములును, దుఃఖములును, సంచయంబులును, అపచయంబులును, వ్యయంబులు ను నాకుఁ బ్రాప్తించినవి. ఎందఱోభార్యలును, మిత్రులును, శత్రు లును, బుత్రులును, బంధువులు మొదలగువారితో సంయోగవియో గములు నాకనుభవంబు లైనవి. ఎన్నియోపర్యాయము లెందఱో తల్లిదండ్రులు నాదృష్టిపథంబునసంచరించిరి. నేననేకదుఃఖంబులను, సు ఖములనుగూడ ననుభవించితిని. భ్రాతలు, పుత్త్రులు, బాంధవులు, జ్ఞాతులు మొదలగునా రనేకులు నాకు లభించిరి. నే ననేకపర్యాయము లనేకయువతుల విస్రామూత్రపిచ్ఛలంబులగు గర్భకుహరంబులయందు వాసము చేసితిని. ఆగర్భవాససమయంబులం దనేకదుఃఖంబుల ననుభ వించితిని.

ప్రభూ! నేను బాల్యయౌవనకౌమారములయం దేయేదుఃఖ ముల ననుభవించితినో యవియన్నియును వాగ్ధకంబునఁగూడఁ బట లైంచినవి. హృషీకేశా! మరణానంతరంబునఁగూడ యమాలయమా ర్గంబునం గలదుఃఖముల నన్నిటిననుభవించితిని. మఱియు నరకలోకం బున డెంకటిభీషణయాతనలుగలవో యవియన్నియు నే నెఱుంగనివి లేవు. కృమికీటాదులు, మృగములు, పక్షులు, గోమహిషాదిబంధువు లు, మొదలగునానిగర్భంబులయందును, బ్రాహ్మణులు, శూద్రులు, ధనాఢ్యులు, దరిద్రులు, క్షత్రియులు, దీనులు, గృహస్థులు, నృపాలురు, రాజసేవకులు, మొదలుగాఁగల యనేకులగృహస్థులయింట్లయందు నేను మాటిమాటికిని జన్మించుచునే యుంటిని.

దేవా! నేననేకపర్యాయములు దాసజాతులకు దాసత్వముం

గావించితిని. ఒకప్పుడు దరిద్రపదంబునను మఱియొకప్పుడు ధనాఢ్యపదంబునను, వేఱొకప్పుడు ప్రభుపదంబునను నేను బ్రతిష్ఠితుండనైతిని. ఒక్కొకప్పుడు నేనొక్కనిని, బలువురనుగూడి నిహతులం గావించితిని. మఱియు ననేకులచే ననేకులను నిహతులగునట్లు సేయించితిని. అనేకులు నాకు డాఁంబులఁ గావించి యుండిరి. నేనుగూడ ననేకులకు భూరిదానములం గావించితిని.

జనార్దనా ! నేను కేవలమును సిగ్గువిడిచి తండ్రులు, తల్లులు, మిత్రులు, భ్రాతలు, భార్యలు మొదలగువారికొఱకు కొన్నిమోసాయములు ధనికులుమొదలుదరిద్రులవఱకునుగలయెందఱోపురుషులయొద్దఁ నేకవిధంబులగుదైన్యోక్తులను బచరించితిని. పరిభూ ! సచరాచరంబగు నీపర్వతం చమునందుఁ గలతిర్యగ్జాత్యాదిజాతులలో నేను జన్మింపనిస్థానమేదియును లేదు. జగన్నాథా ! ఈరీతిగా నేనొకప్పుడు నరకమునందును, మఱియొకప్పుడు స్వర్గమునందును నివసించుచుంటిని. ఒకప్పుడు మానవలోకమునందును, మఱియొకప్పుడు తిర్యక్సంసృతినందునను సంభ్రమించుచుంటిని. జలయంత్రమునందు రజ్జునిబద్ధంబగు ఘటంబు భ్రమముగా సూత్రమధ్యమనిమ్నాభిముఖంబుగాఁ బరిభ్రమించునట్లే నేనును గర్మపాశబద్ధుండనై యూర్ధ్వాధోమధ్యభాగంబులకు యాతాయాతంబులఁ గావించుచుంటిని. ఇట్లే నేనీభయంకరసంసారచక్రంబునఁ బడి చిరకాలమునుండి సంచరించిపోవుచుంటిని. దీనికంటెం బ్రచ్చటను గనుంగొనఁజాలకుంటిని.

మహాపరిభూ ! నేనిప్పుడు వ్యాకులిభూతుండనై యుండనై పడియుంటిని. కర్తవ్యం బేమియు నాకు బోధపడుట లేదు. శోకసంకల్పాసులచే నభిభూతుండనై యున్న నాకుఁ బ్రతిపత్తి లేకుండఁబోవుచున్నది. ఇప్పుడు నేను కింకర్తవ్యతావిమూఢుండనై యున్నాఁడను. దుఃఖవిహ్వ

అంటిపడగు నేనిప్పుడు నీశరణంబు గోరి యున్నవాఁడను. ఓశ్రీకృష్ణా! దుఃఖితుండను, సంసారసాగరనిమగ్నుండను నగుననున్ను నీవు నీభక్తునిగా నంగీకరించెదవేని జగన్నాథా! అట్లయినచో నీకృపాకటాక్షములను నావంకకు మరలింపుము. దేవా! నాకు నీకంటెఁ బ్రాణబంధువు లెవ్వరును లేరు. నాకొఱకుఁ జింతించువా రెందును లేరు.

వాసుదేవా! నీవంటిపరిత్రాణకర్తను బడయఁ గలిగిననాకు జీవి తమరణములంగూర్చి గాని, యోగక్షేమములంగూర్చి గాని యెట్టిభ యంబును లేదు. ప్రభూ! నిన్ను యథావిధిగ నర్చింపఁజాలనినరాధ ములకు సంసారబంధమునుండి విముక్తిలాభం బెట్లు సంభవిల్లును? జగ ద్ధారణకర్తయగు కేశవునియందు భక్తిభావంబు గలుగనివిమూఢులకుఁ గులశీలవిద్యాధనజీవనంబులవలనఁ బ్రయోజన మేమున్నది? ఆసుర ప్రకృతులై విమూఢభావంబున జగన్నాథుండవగునిన్ను నిందించు వాఁడు మాటిమాటికిని జననమరణంబులం గాంచుచు ఘోరనరకంబునఁ బతితు లగుచుండుదురు. నిర్గుణుండవగునీయందు దోషారోపణముం గా వించునరాధముల కెన్నటికిని నరకాగ్నవమునుండి నిష్కృతిలాభంబు చేకూరదు.

శ్రీహరీ! నేను నిన్ననేకవిధంబులఁ బ్రార్థించుచున్నాఁడను. కర్మానుసారంబుగ నేనెచ్చట నేరూపంబున జన్మించినను, నాకు నిరం తరమును నీయందు సుదృఢంబగు భక్తిభావంబు గలుగునట్లనుగ్రహిం పుము. దేవదానవమానవాదు లెల్లరును సంయతచిత్తంబులతో నిన్నా రాధించుటవలన బరమసిద్ధిలాభముం గాంచఁ గలుగుచుందురు. కా వునఁనో స్వామీ! అట్టిని న్నెవ్వరారాధింపకుందురు? బ్రహ్మాదిదేవగణం బులైనను నిన్ను సంపూర్ణముగ నన్నుతింపఁజాలరు. ప్రభూ! అట్టిచో నజ్ఞానమండ నగునేను నిన్నుస్తోత్రము చేయుచున్నాను. ఈభక్తునిసంస్తు

తివచనంబులయందు [illegible]

పుము.

గోవిందా! సాధుజనులనుండి [illegible] మించుచునే యుండును. [illegible] బ్రసన్నుండవ వగుము. భ [illegible] యానాస్తోత్రమును భవత్ప్రీత్యర్థంబుగా [illegible] సుదేవా! నీకిదేనా నమస్కారము.

అనియిట్లు మహాకారాధ్యులు తనుసంస్తవంబుగాఁ జేయుటయు సంతోషముగా మనుగరుడధ్వజుండు వారి హారాజునకు సకలాభీష్టంబులను బ్రసాదించెను. మఱియుఁ బ్రజాపతి జమును శ్రీపతిగనిచి గోవులు మహాసమాయుధులు [illegible] గా మోక్షలాభంబు నందుమనియు. అతిస్తవనంబున [illegible] దును శ్రీస్తంబుగనుస్తవంబును బఠించి ధారణ్యాదులను [illegible] గాంచఁగలరు. ఈస్తోత్రపారాయణులకు సర్వసామ్రాజ్యశ్రీలు [illegible] బున స్థిరనివాసభాగ్యంబు సిద్ధించును. ధన్యంబును, పాపక్షయంబును, భుక్తిముక్తిప్రదంబును, మంగళమయంబును, గోపనీయంబును, పుణ్యభంబునగు నీపుణ్యస్తవంబును నాస్తికులు, మూర్ఖులు, కృతఘ్నులు, అభిమానులు, దుష్టబుద్ధులు, భక్తిరహితులు నగువారికెన్నఁడును బోధింపరాదు. భక్తియుక్తులును, సత్యశీలురును, శాంతులును, శ్రీహరి సమంచితులును, ఆస్తికులు నగువారిచే నీస్తోత్రము సద్వ్యయంబు సేయింపవలయును. ఇది సర్వపాపహరం బగుపురుషోత్తమస్తోత్రము. ఇ శేషాభీష్టఫలదంబును, సుఖమోక్షప్రదంబును, వరిష్ఠంబు నగునిది పుణ్యస్తవనామంబున విఖ్యాతంబై యుండు.

ఈస్తోత్రరాజమును సంస్మరించినంబునఁ [illegible] సుగుష్ఠిల

మును, నిత్యుడును, పురాణపురుషుండును, సగుణుడారిని ధ్యానము చేయు మహాభాగులు ముక్తిభాగులై యజ్ఞాగ్నియందు మంత్రాహుతం బగునాజ్యముంబోలి విష్ణుదేవుని దివ్యమంగళతేజమునందు విలీనులగుదురు. పరాత్పరుండగు శ్రీహరియొక్కఁడే భవదుఃఖములను హరింపువాఁడు. ఆతనికంటె సర్వకర్త యగువాఁడొవ్వఁడును లేఁడు. ఆతఁడే సృష్టియు, పాలనము, వినాశకుండును, నిఖిలసంసారమునందును సారభూతుండు సగువిష్ణుదేవుఁడు. మోక్షపరిపంథియు జగన్నియంతయు సగు శ్రీకృష్ణదేవునందు భక్తిలేనివారికి విద్యాగుణయజ్ఞదానతపంబులు నిష్ఫలంబులై పోవును. పురుషోత్తముఁడగునాపరమపురుషునియందు భక్తిగలవారే ధన్యులు. వారే శుచిమంతులును, విద్వాంసులును, యజ్ఞతపోదానాదిగుణగణంబులచే నధిక్యులును, జ్ఞాతలును, దాతలును, సత్యవంతులు నగుచున్నారు.

—♦ ప్రతిమోత్పత్తి. ♦—

మహీపతి యగు నింద్రద్యుమ్నుండవిభయుగా సనాతనుండును, జగన్నాథుండును, వాసుదేవుండు నగు పురుషోత్తమని స్తుతించి ప్రణామంబు చేసి స్నానమగ్నుండై భూతలంబునఁ గుశాసనంబున వేయునించి జనార్దనుండు తనకు సాయోత్కర్షంబవలయునను సంకల్పముతోఁ దచ్చిత్తంబున భావించుచుండెను. అనంతయుతంబును, జగద్గురుండును, శంఖచక్రగదాధరుండును, నగు వాసుదేవుం డాతనికి స్వప్నంబున సాక్షాత్కరించెను. గరుడారూఢుండును, శ్రీవత్సకౌస్తుభాలంకృతవక్షుండును, అష్టభుజుండును, నీలమేఘసంకాశవిలసితుండును, బ్రీతిస్నిగ్ధుండు నగు దేవదేవుం డిట్లు సాయోత్కర్షంచి యిట్లనియె. "నీవు ధన్యుఁడవు. నీవు గావించిన యనన్యభక్తియుక్తమగు నీస్తవంబువలన, నీ నిశ్చలభక్తికిని నేను సంతుష్టుండనైతి. వరమడుగుము. నీవి

క్లేల పరితపించెదవు? ఈ స్థానంబున జగత్ప్రాప్యమగు బరు సశాతనమగు ప్రతిమ నీకు లభించు నుపాయంబు చెప్పెదను వినుము. మహాభాగా! నేటినిశావసానంబున వినగ్నలమాస్థానమండలం బుదయించునప్పుడు లవణజలధితీరంబున నానాపుణ్యవిభూతిస్థానం బగు జలపూర్ణంబున నేకతరంగపరిస్పృశంబగు మహాజలరాశి సంద్భవంబు గాంగలదు. ఆజల కూలసమీపంబున నించుకజలంబును స్థలంబును గలసియున్నచోట మ హాభూరుహము నిలిచియుండును. ఆపాదపరాజపు సాగరతరంగము లే నాహతంబగుచుండియు నిష్కంపస్థాన యుండును. నీవు పరివారపా స్తుండవై యొక్కండవ నా తరంగమస్పర్శంబుండుం బోయినచో నాస్పర్శ ము నీకు ద్వగ్గోచరంబు గాంగలదు. తరులతాసమూలముబట్టి నీవా భూరు హమును గనిపట్టి నిశ్శంకచిత్తముతో దానిని ఛేదింపుము. అప్పు డొక సచో చెల్లవాటుసప్పటికి భిన్నంబగు నాస్పృష్టము పరమార్థస్థానంబగు నొకరూపమును చాల్పగలదు. దానివలన నీకుం బ్రతినాభరణంబు సిద్ధింపగలదు. వివేకానంబగు నీహృదయవిచారము నిష్ఫలమే పరిశ్ర జింపుము.

అని యిట్లు శ్రీమన్నారాయణుం డాభూపాలుని తిరుగడిగించి యంతర్హితుం డగుటయు రాజేంద్రుండు మేల్కాంచి తాను గాంచిన శుభస్వప్నంబునకుం బరమవిస్మయాకాంతచిత్తుండై నిశావసానమును న కెదురుచూచుచు, విష్ణుమంత్రింబులను, విష్ణుసూక్తంబులను బఠించుచు నారాత్రిని వేగించి ప్రాతఃకాలంబున లేచి యాహ్నికంబులు బుతో సాగరజలంబుల స్నానాహ్నికంబు చేసి బ్రహ్మణులకు బ్రా హ్మణుల కభీష్టదానంబు లాచరించి పూర్వోక్తనిత్యకర్మంబులం దీర్చి కొని యేకాకియై సాగరతీరంబునకుం బ్రవేశించి యన్వేషించుటయుం దే జోమయంబగు నమ్మహానృక్షమాత్రనికి ద్వగ్గోచరం బయ్యెను. అప్పు

మహోన్నతంబును మహాకాయంబును, విశాలంబును, నామజాతివిర హితంబును, గాఢాంజనసన్నిభంబునై జలమధ్యంబున నిదురించుచు న్నదియుంబోలె విరాజిల్లుచుండెను.

నరనాథుండును బరమానందంబున నమ్మహీరుహరాజమును సం దర్శించి నమస్కరించి నిశితకుఠారంబుతో బానిని ఖండించెను. అనంతర మామహావృక్షఖండమును రెండుభాగములుగాఁ జేయవలయు నని యాభూ పాలుం డాతరుఖండమువంకఁ జూచుచుండఁగాఁ దేజోమయమూర్తులు ను, దివ్యపుష్పనూతనాలంకృతులును, దివ్యగంధానులిప్తులు విష్ణుదేవ విశ్వకర్మలు బ్రాహ్మణరూపధారులై యాకస్మికముగా మహేంద్రసన్నిధిగు నమ్మహీపాలుని యెట్టయెదుటఁ బ్రత్యక్షుంబై మహారాజా! ఏమిచేయుచున్నావు? ఈవనస్పతి నిట్లు భేదించుటకు నిమిత్తమేమి? ఈమహాసింధుతటంబున మగ్నమంబును, నిబిడంబును, నిర్జనంబునగు నీ కాననమునందిట్టి వనస్పతి యిది యొక్కటియే యున్నది. దీని నూరక యేలఖండించెదవు? అని ప్రశ్నించుటయు మహారాజు ప్రముదితహృద యుండై చంద్రసూర్యసదృశులై యున్న యవ్విప్రవరుల నీక్షించి నత మస్తకుండై వారికి నమస్కరించి మృదుమధురస్వరంబున నిట్లనియెను.

మహాత్ములారా! దేవదేవుండును, అనాదియు, అనంతుండును, జగన్నాథుండును నగుపురుషోత్తము నారాధించుటకై నేనీస్థానమునం దుఁ బ్రతిమానిర్మాణమును జేయవలయు నని యభిలషించుచున్నాను. మఱియు నేనివ్విషయంబున దేవదేవుండగుపరమాత్మునిచే నిట్లాజ్ఞాపిం పఁబడితిని. అని చెప్పుటయు విశ్వవిధాతయగు విష్ణుదేవుండు మందహా సవిలసితవదనుండై యారాజచంద్రునిం గాంచి మహీపాలా! నీకిష్టసి తనంకల్పంబు గలిగినందులకు నిన్ను నేకనిధంబుల నభినందించుచున్నా ను. కదళీదళచంచలం బగునీసంసారసాగర మతిభయానకమైనది.

దీనియం దొట్టిసారంబును లేదు. కామక్రోధదుఃఖపరంపరలచే సమాకు లంబై యుండును. మఱియు నిది యింద్రియంబులను నావర్తంబుల నిండి దుస్తరమై, జలబుద్బుదంబులంబోలి యస్థిరమై, వివిధవ్యాధి పూర్ణంబై యుండును. ఇట్టినంసారమునందుండియు విష్ణుదేవు నారా ధింపవలయు ననునుత్సాహము గలవాఁడవగుటచే నీవు సంస్తవనీయుఁడ వు. సర్వగుణాలంకృతుండవగు నిన్నుఁ బ్రజాపాలకునిగాఁ బడసిన పుర నగరప్రజాసమన్వితంబగునీభూమండలము ధన్యమైనది. మహాభాగా ! లెమ్ము ! మాతోఁగలసి మధురసంభాషణంబు సేయుచు సుఖశీతలం బగునీతరుచ్ఛాయ నుపవసింపుము. నావెంటవచ్చినయీబ్రాహ్మణుఁ డు విశ్వకర్మంబోలి సకలకార్యకరణదక్షుండైనవాఁడు. నాయాజ్ఞచే నీతఁడు ప్రతిమానిర్మాణంబు చేయఁగలఁడు.

అని చెప్పుటయు నింద్రద్యుమ్నుండు సాగరతీరమును వదలి యాసమీపమునందున్న శీతలవృక్షచ్ఛాయను గూర్చుండియుండెను. అప్పుడు బ్రాహ్మణవేషధారి యగువిశ్వాత్మండు విశ్వకర్మం బిలిచి యి ట్లని యాజ్ఞాపించెను. ఓవిప్రశ్రేష్ఠా ! నీవీదారుఖండంబులతోఁ బ్రతి మానిర్మాణంబు నేయవలయును. అందు నుండుగాఁ బరమశాంతుం డును, బద్మపత్రాయతలోచనుండును, శ్రీవత్సకౌస్తుభశంఖచక్రగదాధ రుండును నగుశ్రీకృష్ణదేవునిప్రతిమను నిర్మింపవలయును. తరువాత గౌరాంగుండును, క్షీరవర్ణుండును, స్వస్తికాంకితుండును, లాంగలధరుం డును దేవదానవగంధర్వాదుల కవిదితుండు నగుననంతుని ప్రతిమను గావింపవలయును. పిమ్మట శుభలక్షణసంపన్నయు, శోభనాంగియు, సువర్ణవర్ణయు వాసుదేవభగినియు నగుసుభద్రాదేవిప్రతిమను నిర్మిం పవలయును. అని యాజ్ఞాపించెను.

సకలకర్మదక్షుం డగువిశ్వకర్మ దేవదేవునియాజ్ఞయైనంతనే ప్రతి

మానిర్మాణంబున కారంభించి ముందుగా శుక్లవర్ణుండును, శరచ్చంద్ర సమతేజుండును, ఆరక్తనేత్రుండును, మహాకాయుండును, ఫణిఫణాకుల మస్తకుండును, గదాముసలపాణియు నగుబలదేవమూర్తిని, పిమ్మటనీ లజీమూతశ్యాముండును, పుండరీకనయనుండును, అతసీపుష్పసంకాశుం డును, పీతాంబరుండును, శ్రీవత్సవక్షుండును, సౌమ్యవిగ్రహుండును, చక్రిధరుండును, సర్వపాపహరుండును, నగుశ్రీహరిదివ్యమూర్తిని, తద నంతరము శుద్ధజాంబూనదవర్ణయు, పద్మపలాశేక్షణయనయు, విచిత్రితస నాలంకృతయు, హారకేయూరభూషితయు, విచిత్రాలంకారిణియు, రత్న మాలాధారిణియు, సమున్నతవక్షోభాగయు, మనోహారిణియు నగు సుభద్రామూర్తిని యథావిధిగ నిర్మాణంబు గావించెను.

అట్లు విశ్వకర్మచే నిర్మింపఁబడిన దివ్యవసనాలంకృతంబులును, నానారత్నాలంకారశోభితంబులును, సర్వలక్షణసంపన్నంబులును, మ నోరమంబులు నగుమూఁడుప్రతిమలను గాంచి మహీపాలశేఖరుం డ గునిందద్యుమ్నుండు పరమాశ్చర్యనిమగ్నుండై మహాత్ములారా ! మీరు బ్రాహ్మణరూపులై వచ్చినదేవతలో, పరమాద్భుతదేవచరితుల గుమానవులో యెఱుంగఁజాలకున్నాఁడను. దేవమానవయక్షగంధర్వ విద్యాధరసంఘంబులలో మీరెవ్వరైననగుదురుగాక ! మాయారూపు లై వచ్చియున్న మీతత్త్వము నాకు సుబోధంబు గాకున్నది. పరమ పురుషులారా ! శరణాగతుండ నగు నాయెడలఁ బ్రసన్నులై నిజస్వ రూపంబులతో సాక్షాత్కరింపుఁడు.

—♦ పురుషోత్తమవర్ణనము. ♦—

అని యమ్మహారాజశేఖరుండు ప్రార్థించుటయు దేవదేవుం డి ట్లనియెను. రాజేంద్రా ! దేవదానవయక్షగంధర్వాదులు, మహేంద్రుఁ డు, బ్రహ్మ, రుద్రుఁడు మొదలగు వారిలో నేనెవ్వండను గాను. నన్ను

సకలార్థిహారుం డగు పురుషోత్తమునిగా నెఱుంగుదుము. నేను సర్వభూ తంబులకు నారాధనీయుండను. అనంతుండను. సర్వశాస్త్రసంకీర్తితుం డను. నిగమాంతపరిపాద్యుండను. రెండోగగణంబులు నాకు జన్మ మ్యం డనియు, వాసుదేవుం డనియు నామనిర్దేశంబు గావించి యున్నారు. స్వయముగా బ్రహ్మయు, విష్ణుండును, శివుండును, దేవరాజు గు నింద్రుండును, జగత్సంయమనుం డగు యముండును నేనే. పృథి వ్యాది సకలభూతంబులును, దేశితాగ్నులును, జలపతియగు వరుణుం డును, ధరిత్రియు, మహీధరాదిసమస్తంబును నాకంటె నన్యంబులు గావు. ఈ త్రిభువనంబులయందును వాఙ్మయంబులగునవి యన్నియు ను, స్థావరజంగమాత్మకంబగు విశ్వంబంతయును, నేనే. నాకు భిన్నం బుగ దేనికినిగూడ నస్తిత్వంబు లేదు. ఓన్యపాలా! నేను నీయెడలఁ బ్రసన్నుండ నైతిని. నీయభీష్టవరప్రదానంబు గావించెదను. అకృత పుణ్యులగువారికి నన్యన్నంబులయందైనను నాదన్యవరలాభంబు గలుగదు. నీవు దృఢభక్తిసంపన్నుండవు. కావుననే నీకు నేను సాక్షాత్కరించితిని.

అని మహాదేవుం డనుగ్రహించుటయు మహాపాలుండానందపు లకాంచితసర్వావయవుండై యోశ్రీకాంతా! శ్రీపతీ! పీతాంబరధరుం డవు, శ్రీదుండవు, శ్రీశుండవు, శ్రీనివాసుండవు, శ్రీనికేతనుండవు నగు నీకు నమస్కారము. ఆద్యుండును, ఈశానుండును, సర్వేశ్వరుండును, సర్వతోముఖుండును, నిష్కలుండును, సనాతనుండును, పరమేశ్వరుండు నగునీకుఁ బ్రణామంబులు. దేవా! నీవు శబ్దాతీతుండవు, గుణాతీతుం డవు, భావాభావవిరహితుండవు, నిర్లేపుండును, నిర్గుణుండును, సూ క్ష్ముండును, సర్వజ్ఞుండును, సర్వభావనుండును, నీలజలదసంకాశుండును, గోబ్రాహ్మణహితరతుండును, సర్వరక్షకుండును, సర్వవ్యాపియు, శంఖ చక్రధరుండును, గదాముసలధార్యియు, నీలోత్పలదళప్రభుండును, వర

మం:ంను, దేవదేవుండును, నగు నీకు శతసహస్రవందనములు. క్షీర సాగరమధ్యంబున భుజగపర్యంకశయనుండ వగు నోహృషీకేశా! నీకు నమస్కారము. సర్వపాపహరుండవగు శ్రీహరీ నీకుఁ బ్రణామము! దేవా! నీవు విభుండవును, వరదుండవును, సర్వలోకేశ్వరుండవును, మోక్షకారణుండవును, అవ్యయుండవు నగు విష్ణుదేవుఁడవు. నీకు నమస్కారము.

అని యనేకవిధంబుల వినుతించుచు సాష్టాంగప్రణామంబు గావించి యంజలిబద్ధుండై యిందద్యుమ్నుండు వినయమధురవచనంబులతో జగన్నాథా! నీవు నాయెడలఁ బ్రీతుండవై తివేని దేవతలు, అసురులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, సిద్ధసాధ్యవిద్యాధరాదులు, పరివ్రాజకులు, యోగులు, తత్త్వచింతకులు, మోక్షదర్శనులు, నగు మనీషివరులు నిరంతరమునేపరమపదముంగూర్చి ధ్యానించుచుందురో యట్టి యసితదదుర్లభంబగు పరమపదంబు నీయనుగ్రహముచే నాకు లభించుఁగాక! అని మహారాజు ప్రార్థించుటయు మహాదేవుండు మహాభాగా! నీకు సర్వశుభంబులును ప్రాప్తించుఁగాక! నాప్రసాదంబుచే నీసకలాభీష్టంబులును సిద్ధించుఁగాక! నీవు పదివేలతొమ్మిదివందలవత్సరంబులవఱకును మహామహారాజ్యభోగంబుల ననుభవించి యనంతరము దుర్లభంబగు దివ్యపదప్రాప్తుండ వయ్యెదవు. పూర్ణంబును, శాంతంబును, గుహ్యంబును, వ్యక్తావ్యక్తంబును, పరాత్పరంబును, సూక్ష్మంబును, నిర్లేపంబును, నిష్కలంబును, ధ్రువంబును, చింతాశోకవిరహితంబును, క్రియాకారణవర్జితంబును, పరమానందమయంబును, విష్ణ్వాఖ్యంబు నగు పరమపదంబును, నీవు సందర్శింపఁగలవు. మఱియు నాకాశంబును, మేఘుంబులును, రవిచంద్రతారాగణంబులును, సప్తసముద్రంబులును, మేరుమందరాదిపర్వతంబులును, నెంతకాలంబుం

నో, స్వర్గలోకంబున దేవత లెంతకాలంబు నివసించి యుందురో యం
తకాలంబువఱకు నీమహీమండలమునందు సర్వస్థానములందును కళ్ప
యంబగు నీకీర్తి ఘోషితంబగుచుండుఁగాక! నీచేఁగావింపంబడినయజ్ఞ
మునుండి సంభూతంబై యిందద్యుమ్నసరోవరనామంబున నొక దివ్య
తీర్థము విఖ్యాతంబు గాఁగలదు. ఆతీర్థజలంబుల నవగాహనంబు సే
యుమానవులు స్వర్గలోకంబునఁ బదునలువురిందుగ్రులు పరిపాలించునం
తకాలంబువఱకును సుఖోపభోగంబుల ననుభవింపఁగలరు.

ఆసరోవరంబునకు దక్షిణభాగంబున నైఋతికోణంబునందొక
వటవృక్షంబు గలదు. దాని సమీపమునందున్న మండపము కేలకీవ
నాచ్ఛన్నంబై బహువిధఫలభూరుహలతావేష్టితంబై యున్నది. ఆషా
ఢంబున శుక్లపక్షంబున మఘానక్షత్రసంకలితం బగు పంచమీ తిథి
యందు నామూర్తి నామండపమునందు స్థాపించి శుభాకాంక్షులగు
మానవులు అమూల్యంబులును, సుందరంబులు నగు వేషభూషణా దు
లచే నన్నలంకరించి మనోహరనృత్యగీతవాద్యంబులచేతను, రత్నభూ
షణ స్వర్ణదండ చామరాదివ్రిదానంబులచేతను సప్తదివసంబులవఱకు
ను ననన్నారాధించి మహోత్సవంబులు గావింపవలయును. అందుఁ జతు
రాశ్రిమనిరతు లగుబ్రాహ్మణులు నానావిధస్తోత్రింబులను, వేదపాఠం
బులను గావింపవలయును. అనంతరము బలరామకేశవమూర్తులను
సందర్శించి ప్రణామంబులు చేసి భక్తిపూర్వకంబుగ స్తోత్రింబు గా
వించినచో నట్టివారు దివ్యాయుతవర్షంబులు విష్ణుమందిరనివాసులై
నారాయణానుచరరూపంబులతో గంధర్వాప్సరోగణంబులచే సంకీర్ణు
లగుచు శ్రీమన్నారాయణసహితులై విహరింపఁగలరు. అట్టివా రాది
త్యభువనంబున నాదిత్యసన్నిభవిమానారూఢులై సంచరించుచు సకలా
భీష్టభోగంబుల ననుభవించుచుందురు.

అనిచెప్పి భగవంతుండగుపురుషోత్తముం డింద్రద్యుమ్నమహీ పాలునకు వరప్రదానంబు గావించి విశ్వకర్మసహితుండై యంతర్ధా తుం డయ్యెను. అప్పు డింద్రద్యుమ్నుండు భగవద్దర్శనంబున సంప్రీ తుండై తన్నుఁ గృతార్థునిగాఁ దలంచుకొని యుప్పొంగుచు సమాత్య పురోహితసహితుండై సుభద్రాకృష్ణబలరామమూర్తులను మణికాం చనవిచిత్రవిమానపంక్తిమంబులగురథంబులపై నధిష్ఠింపఁజేసి మహాసమా రోహముతోఁ, మంగళగీతవాద్యములతోఁ దీసికొని వచ్చి వేదఘోషం బులతోఁ బవిత్రం బగుశుభస్థానమునందు నిలిపి ద్విజసహితుండై యథావిధిగ శుభతిథియందు, శుభనక్షత్రమున, శుభముహూర్తము నం దాదివ్యప్రతిమలను బ్రతిష్ఠించెను. ఈవిధముగా నమ్మహీపతి యాచార్యమతానుసారంబుగా సకలకార్యంబులను నిర్వర్తించి విధిపూ ర్వకంబుగా నాచార్యులకు బహుదక్షిణలనొసంగి యమ్మహోత్సవ సందర్శనార్థులై వచ్చిన యతిథిసంఘంబులకందఱకును యథేష్టధనదా నంబులం గావించెను. ఇట్లు విధిసృష్టవిధానంబున నుత్తమప్రాసాద మునం దాప్రతిమలనుప్రతిష్ఠించి నానాసుగంధపుష్పంబులను, స్వర్ణర త్నాదులను, శోభనవస్త్రాదులను సమర్పించి యథావిధిగ నర్చించుచు నమ్మహారాజు నిరంతరవివిధదానక్రియలతోడను, వివిధయజ్ఞానుష్ఠా నంబులతోడను గాలక్షేపంబు సేయుచు ధర్మరాజ్యపాలనంబునఁ గృ తకృత్యుండై సకలపరిగ్రహపరిహారపూర్వకంబుగఁ బుదకు విష్ణుదేవుని పరమపదలాభంబుగాంచి కృతార్థుండయ్యెను.

మునివరులారా! నృపశ్రేష్ఠుండగునింద్రద్యుమ్ననిపుణ్యచరిత్ర మును, పవిత్రపురుషోత్తమక్షేత్రమాహాత్మ్యంబును సంక్షేపముగఁ గీ ర్తించితిని. ఇంకను నేమివినఁగోరెదరో చెప్పుఁడు! అని బ్రహ్మదేవుం డతిచ్ఛటయుఁ బరమాశ్చర్యనిమగ్నులగుమునులు పరమానందము

తో నిట్లనిరి. ఓసురశ్రేష్ఠా ! పురుషోత్తమయాత్రనెప్పుడు చేయనల యునో, యేవిధినుసరించి పంచతీర్థకృత్యంబుల నిర్వహింపవలయునో, అందొక్కొక్కతీర్థస్నానంబువలనను, దానములవలనను, దేవతానుంద ర్శనంబువలనను నేయేఫలలాభంబగునో వేఱువేఱుగ వక్కాణింపవల యును. అని ప్రార్థించుటయు బ్రహ్మదేవుండు మహర్షిశ్రేష్ఠులారా! ఒక్కసారి జ్యేష్ఠశుక్లద్వాదశీదినంబున నుపవాసియై భక్తిపూర్వకంబు గ బురుషోత్తముని దర్శించువానికి గురుత్రేతాయుగంబున సప్తాయుతవత్స రంబులు జితేంద్రియుండై జితకోపుండై తపంబు గావించినఫలము సిద్ధించును.

కావున స్వర్గాపవర్గకాంక్షితులగుమానవులు ప్రయత్నపూర్వకం బుగా జ్యేష్ఠశుక్లద్వాదశీదినంబున బురుషోత్తమసందర్శనంబు గావిం పవలయును. తీర్థసేవనులగుపుణ్యాత్ములు పంచతీర్థంబులను సేవించి పురుషోత్తము నర్చించినచో శాశ్వతవిష్ణులోకనివాసంబు లభించును. మహాజ్యేష్ఠసమయంబున బురుషోత్తమంబునకుం బోయి పంచతీర్థకృ త్యంబులనిర్వహించి పురుషోత్తమదర్శనంబు గావించుట శుభాకాంక్షు లగువారి కవశ్యకర్తవ్యము. దూరమునందుండియైనను, నిర్మలచిత్తము తో భక్తిభావంబున బురుషోత్తమనామసంకీర్తనంబు సేయువానికి యా త్రాఫలంబును, విష్ణులోకనివాసంబును లభించును. పురుషోత్తమప్రా సాదమునైనున్నచక్రమును దూరమునుండియైనను భక్తియుక్తుఁడై సం దర్శించి ప్రణామంబు గావించుమానవులు సర్వపాపవిముక్తులగుదురు.

—♦ మార్కండేయచరితదర్శనము. ♦—

మునులారా ! పూర్వకాలంబున మహాప్రళయము తటస్థించిన ప్పుడు కాల మతిభయంకరమయ్యెను. చంద్రసూర్యాదిగ్రహంబులు ను, స్థానరహితంగమాదివస్తువులు నేవియు లేకయున్నయు

త్యుండువెలుంగుచుండెను. పరిచండఘనగర్జనంబులు వినవచ్చుచుండెను. ఉల్కాపాతంబులచేఁ దరుపర్వతాదులన్నియును జూర్ణీభూతము లైపోయెను. సకలజీవగణంబులును, వినష్టంబులై పోయెను. మహోత్తరంబులగునుల్కాపాతము లగుచుండెను. సమస్తజలాశయములును శుష్కీభూతము లయ్యెను. అట్టిసమయంబునఁ బవనపరిభాకరసాహాయ్యముచే నతిభీషణంబగుసంవర్తకానలం బుద్భూతంబై పృథ్వీతలంబును భేదించుకొని రసాతలంబునఁ బ్రివేశించి దేవదానవయక్షగంధర్వాదుల కు మహాభయోత్పాదనంబు గావించుచుండెను. ఆయగ్నిజ్వాలాపరంపరలచే నాగలోకమంతయును దగ్ధమైపోయెను. భీతిమండలంబునం గలసమస్తపదార్థములును భస్మీభూతము లయ్యెను. ఊర్ధ్వాధోభాగంబులంగలయెల్లవస్తువులును నిమిషమాత్రమున వహ్నిజ్వాలలకాహుతి యైపోయెను.

అప్పుడు పరిబలవేగవంతం బగుపరిభంజనంబును, సంవర్తకానలంబును శతసహస్రసహస్రయోజనంబులప్రదేశమంతయు నల్పకాలములోనే దగ్ధీభూతంబుగాఁ జేసివై చెను. దేవాసురగంధర్వాదులును, సకలజీవులును నమ్మహానలంబున దగ్ధులైపోయిరి. ఆకల్పానలజ్వాలలు ప్రదీప్తములై, ఘోరారావంబు సేయుచుఁ గోటిసూర్యసంకాశములై సురాసురనరగంధర్వాదిపరివృతంబులగుత్రిలోకములను నిమిషములో దహించివై చెను. అంతటిమహోఘోరంబును, భీభత్సంబునగుప్రళయకాలమునందుఁ బరమధార్మికుం డగుమార్కండేయమునివరుం డొక్కఁడుమాత్రమే ధ్యాననిష్ఠుండై యుండెను. కాని మోహపాశనిబద్ధుండగునాతఁడు తృష్ణాకులితేంద్రియుండై పరితపించిపోవుచుండెను. దారుణవహ్నిజ్వాలాదర్శనంబున నాతని కంఠోష్ఠతాలువులు శుష్కీభూతము లైపోయెను. భయవిహ్వలుం డగునాతఁ డప్పుడు తృష్ణా

ర్తుండై తపంబు సాలించి యచేతనపాత్రయుండై యేమియుం దోచక సమస్తభూమండలమును బరిభ్రమింపనారంభించెను. కాని యాతని కెందును రక్షకుండను కానఁబడకుండుటచే నిట్టునట్టుఁ బరుగులెత్తుచుండెను.

ఆతనికెందును విశ్రామస్థానము కానంబడదయ్యెను. అప్పు డాతఁడువిభ్రాంతుండై యేమిచేయుదును? ఎక్కడకుఁ బోవుదును? ఎవ్వరి నాశ్రయింతును? నాకేమియుం దోచుట లేదు. సనాతనుం డును బురుషోత్తముండును నగుదేవదేవునిదివ్యదర్శనంబు నాకెప్పు డిచ్చుచును? అని యనేకవిధంబులఁ దలపోయుచు వగార్చుండేయుం డేకా గ్రచిత్తంబున మహాప్రళయకారణుండును, సనాతనుండును, బరమపద స్వరూపుండునగు జగన్నాథునింగూర్చి చింతించుచు ననతిదూరంబు నఁ బురుషేశనామంబుచే విఖ్యాతంబగు వటవృక్షమును దర్శించి య తిత్వరితంబుగ దానిసమీపమునకుం బోయి యాచెట్టుమొదటఁ గూ ర్చుండెను. ఆస్థానంబునఁ గాలానలజ్వాలాభయంబుగాని, యుగాంత వర్షణంబుగాని, యుల్కాశనిపాతంబుగాని యేమియు లేకయుండెను.

—♦ ప్రళయసందర్శనము. ♦—

అనంతరము తటిన్మాలాభీలంబులును, అద్భుతాకారంబులు న గుమేఘుంబు లన్నియు నాకాశమునం దలముకొనియెను. నీలోత్పల శ్యామలంబులును, కుముదప్రతిమంబులును, కింజల్కవర్ణంబులును, పీతహరిద్వర్ణంబులును, పద్మసలాశసంకాశంబులును, కాకాండసన్నిభంబులు నగుజలదబృందంబులు పురపర్వతాకారంబులతో నలముకొని గభీరగర్జనంబులుగావించుచుఁ గుంభవృష్టితో సకలదిశలను ముంచివై చుచుండెను. బ్రహ్మాండమంతయును గ్రిమముగా జలప్లావితమై పో

యెను. ఈవిధముగా బ్రళయానలంబును జ్వల్లార్చి యేకధారగా ద్వా దశవర్షంబులు మహావృష్టిపాతం బగుచుండెను. అప్పుడు సముద్రంబు లన్నియు వేలాతిక్రమణంబు గావించి భూమండలమునంతను ముంచి నై చెను. తుదకాసాగరంబులన్నియును, ప్రబలఝంఝూమారుతాహా తులచే సంక్షుభితంబులై చెదరిపోవుచుండ నాదిపద్మాలయుండగువిష్ణు దేవుండు భయంకరప్రభంజనమునంతను బాపము చేసి యేకార్ణవ మధ్యంబున శయనించియుండెను. దేవాసురయక్షరాక్షసాదులలోనైన లే కుండఁ బోయెను. స్థావరజంగమంబులగుసకలవస్తువులును వినష్టం బులయ్యెను.

అప్పుడు మార్కండేయుండు తానాశ్రయించియున్నవటవృక్ష మును, భూమిని, దిక్కులను, జంద్రసూర్యులను, వాయువును, మహా నలమును, మఱియేవస్తువునుగూడఁ జూడఁజాలకపోయెను. ఘోరంబ గునయ్యేకార్ణవంబున నేయాశ్రయంబును లేకుండెను. అంతటను ద మోరాశి యాక్రమించుకొని యుండెను. ఆసమయంబున జలార్ణవ మగ్నుం డగునాతఁ డొట్లో యుత్తీర్ణుం డగుటకుఁ బ్రయత్నించెను. కా ని లాభము లేకపోయెను. ఆర్తుం డగునాతఁడు జలంబులం దేలి యుండంఁ గొట్టుకొనుచుఁ బరిభ్రమించుచుండెను. ఆతని దరిఁజేర్చు టకు దిక్కెవ్వరును గానవచ్చుట లేదు. అట్లు శరణ్యంబులేక యతివి హ్వలుండై యున్నమార్కండేయుం గాంచి దయాళుం డగుపురుషో త్తముండు మధురగంభీరస్వరంబున వత్సా! సుప్రితా! బాలుండవగు నీవు చాలడస్సితివి. నీవు నాభక్తుఁడవు. మార్కండేయా! లెమ్ము! నీకేమియును భయము లేదు. నాసమీపమునకు రమ్ము! అని యూన తిచ్చెను.

ఆవాక్యంబుల నాలించి మార్కండేయుండు కుపితుండై యతి

విస్మయంబుతో చేసల నవలోకించి బిగ్గరగా నాతపోబలంబున కీవిధ
ధముగా నవజ్ఞతం గూర్చి నాపేరుపల్కి నన్నుఁ బిలుచుచున్నవారెవ్వ
రు? నన్ను బాలుండని నిర్దేశించి బహుసహస్రవత్సరంబులు గడపిననా
జీతకాలమును గూడఁ దృణీకరించుచున్నవారెవ్వరు? దేవతలయంది
ట్టివ్యవహారమెన్నఁడును గానంబడుట లేదు. దేవదేవుండగుబ్రహ్మదే
వుండు నన్ను దీర్ఘాయుష్కునిగా సృష్టించియున్నాఁడు. నన్నిప్పుడిట్లు
పిలిచి స్వయముగా మృత్యువును గోరి తెచ్చుకొనుచున్నవిగతబీభ్సుం
డెవ్వఁడు? అని యిట్లు మార్కండేయుండు, చింతావిష్టుండై యిది
యేమిస్వప్నమా? కాక నాకజ్ఞానము గలిగినదా? అని యనేకవిధంబు
లు వితర్కించుకొని నిశ్చలచిత్తంబున ధ్యానించుటయునాతనికిఁ సకల
దుఃఖవిధ్వంసిని యగుమహాశక్తి యావిర్భావం బయ్యెను.

అప్పు డాతఁడు భక్తిపూర్వకంబుగఁ బురుషోత్తమదేవునిశరణం
బు నాశ్రయింపనలయు నని నిశ్చయించుకొని యమ్మహాదేవునిధ్యా
నంబునఁ దన్మయుం డగుటయు నవ్వటభూరుహంబు మరలలో నలిలోపరి
భాగంబున నెప్పటియట్లు తోఁబుచున్నట్లాతనికిఁ గోచరించెను. ఆభూరు
హవిశాలశాఖోపరిభాగంబున విశ్వకర్మనిర్మితంబును, నవరత్నఖచితం
బును, నానారత్నాలంకారభూషితంబును నానాస్తరణావచ్ఛన్నంబును,
ఆలోకరమణీయంబును, పరిభాసమయంబు నగునొప్పుపర్యంకము పర
మాద్భుతంబుగ సమ్మానించుటకుఁ గానవచ్చెను. ఆపర్యంకోపరిభా
గంబునఁ గోటిసూర్యప్రభాభాసమానుండును, జగదుద్భవుండును, సుంద
రాంగుండును, పద్మపత్రాయతలోచనుండును, శంఖచక్రగదాధరుండు
ను, శ్రీవత్సవనమాలాలంకృతుండును, దివ్యకుండలధరుండునుఁ బగు
శ్రీకృష్ణుండు బాలకాకారంబునఁ బనళించి యుండెను.

మునివరుం డగుమార్కండేయుండు " దేవదేవుఁడగుశ్రీకృష్ణుం

గాంచి విస్మయోత్ఫుల్లనయనుండును, ఆనందపులకీతసర్వాంగుండును నై సాష్టాంగపరిణామంబు గావించి ఆహా! ఘోరంబగునీయేకార్ణవంబున సర్వంబును నిమగ్నంబై పోయిన యీసమయమునం దీబాలుం డొంటిగా నిర్భయంబుగ నిండెట్లున్నాఁడు? అని భావించుకొనుచు భూతభవిద్వర్తమానవిదుండయ్యును మార్కండేయుండు మాయామోహం బుచే నేమియు నెఱుంగనివాఁడయ్యెను. ఆతఁ డట్లజ్ఞానుండై తనతపోబలంబును, జ్ఞానంబును, గర్మంబులును, దీర్ఘజీవనంబును, మానత్వంబునుగూడ నిరర్థకంబు లయ్యె ననియు, నీమణిపర్యంకశాయియగుబాలకుం డెవ్వఁడో యెఱుంగఁజాలకుంటి ననియు నచేతప్రాయుండై చింతించుచు నేకార్ణవంబునఁ దేలిపోవుచుండెను. ఎందును శరణ్యంబు లేకుండుటచే నాతనికి నిర్వేదంబు గలిగెను. స్వమహిమాధిష్ఠితుండును, బాలార్కసదృశుండును, దివ్యతేజోమయుండు వగునామాయాబాలకుని మార్కండేయుండు పర్యంపఁజాలకపోయెను.

జలంబుల నట్లేదుళికొనివచ్చుచున్న మార్కండేయునిం గాంచి యాబాలకుండు ముండహాసవదనుండై మేఘగంభీరస్వరంబున వత్సా! నీవు చాలఁ బరిశ్రాంతుండవైన ట్లగపడుచున్నావు. నంరక్షణంబుకొఱకు ననున్నాశ్రయింపఁజూచుచుంటివి. రమ్ము! శీఘ్రిముగ వచ్చి నాశరీరంబునఁ బ్రవేశింపుము. అందువలన నీకు విశ్రాంతి గలుగును. అని ప్రబోధించుటయు మార్కండేయుండు మాటుమాట చెప్పక మోహావేశవివశుండై వివృతంబగునాబాలకునివదనంబునఁ బ్రవేశించెను.

—♦ భగవద్గర్భపరివర్తనము ♦—

అట్లు మార్కండేయుం డాబాలకునియుదరంబునఁ బ్రవేశించియుఁ గ్రమ నానాజనపదపరివృతంబగు సమస్తభూమండలమును, సప్తసము

ర్శింబులను, సప్తద్వీపంబులను, భారతాదివర్షంబులను దర్శించెను. మఱియు సర్వరత్నమయంబును, బహుకంచరయుతంబును, నానామునిజనాకీర్ణంబును, నానాతరులతాశోభితంబును, నానాసన్నివేసంపన్నంబును, నానాశ్చర్యమయంబును, వ్యాఘ్రసింహాదినానాజంతుపరివృతంబును, శక్రాదిబృందారకసేవితంబును, సిద్ధచారణయక్షోపనిరోగణాధిష్ఠితంబును, బహువిధదేవతాయతనసమలంకృతంబును, మనోహరంబునగు మేరుపర్వతమును దర్శించెను. ఈవిధముగా మార్కండేయుం డాబాలునియుదరంబున సంచరించుచు మేరుశీతశైలహేమకూటాది శకలపర్వతంబులును, కురుక్షేత్రంబును, పాంచాలమదర్శకేకయాదిసకలదేశంబులను, భూమండలమునందలి సకలతీర్థములను, గ్రామనగరకృషిగోత్ర వ్రీవాణిజ్యక్రయవిక్రియాదిస్థానంబులను, ఇంద్రాదిదేవతలను, మహర్షులను, రాక్షసులను సకలజీవులనుగూడ నత్యాశ్చర్యముతోఁ గనుంగొనుచుండెను. బ్రహ్మాదితృణపర్యంతముంగల చరాచరపంచమంతయు నయ్యుదరంబునం దమ్మునీంద్రునకు దృగ్గోచరం బయ్యెను.

అప్పు డాతని కవ్యాహతంబగుమనశ్శక్తియు, నద్భుతంబగుస్మృతిశక్తియుఁ బరమేశ్వరానుగ్రహంబున లభించుటయు నమ్మునివరుండు భగవద్గర్భస్థంబగుబ్రహ్మాండమునం దంతటను బరిభ్రమింపఁదొడంగెను. కాని యావిష్ణుదేవునిదివ్యోదరంబున కంతం బెచ్చటను నాతఁడు గనుంగొనఁ జాలఁడయ్యెను. అతఁ డెంతతిరిగినను నంతంబు గానలేక వరదుండగు నాదేవదేవునకు శరణాగతుం డయ్యెను. ఇట్లు పరమేశ్వరశరణంబు గోరినంతనే యావిష్ణుదేవుని వివృతవదనగహ్వరమునుండి యమ్మునీంద్రుఁడు బహిర్గతుం డయ్యెను.

—♦ పరమేశ్వరస్తవము ♦—

మార్కండేయమునీంద్రుం డాబాలకునిగర్భంబునుండి బహిర్గతుండై మరల నేకాగ్రవీక్షితం బైయున్న భూమండలమును, మఱియు నచ్చటశాఖాంతరంబునఁ బర్యంకముపై మునుపటివలెనే శిశురూపియైన శయనించియున్న దేవదేవుని గనుంగొనియెను. ఆపుండరీకాక్షుండును, శ్రీవత్సవక్షుండును, పీతాంబరధరుండును, చతుర్భుజుండు నగుదేవుఁడే సకలజగత్ప్రళయనంబు గావించియుండెను. అప్పు డాబాలకాకారుండగు దేవదేవుండు జలార్ణవంబునం దేలిరూపుచున్న మార్కండేయునిం గాంచి మందహాసము చేయుచు వత్సా! నాయుదరంబున నివసించుటవలన నీకించుక యాయాసము తీఱినదా? అందు సంచరించుచు నీ వెట్టివింతలను గనుంగొంటివి? మునిశ్రేష్ఠా! నీవు నాభక్తుఁడవన్న. ఆ యాసపడి నీవు ననున్నాశ్రయించితివి. కావున నొకసారి సన్నగలోకుం పుము! అని ప్రబోధించుటయు మార్కండేయుండు హర్షపులకితాంగుండై రత్నాలంకారభూషితుండును, దుర్నిరీక్ష్యుండు నగునాపురుషోత్తమునివంక దృష్టిపాతంబు గావించెను.

అంతలోనే యమ్మునిశ్రేష్ఠునిదృష్టి విమలంబును బ్రసన్నంబు నయ్యెను. దేవదేవానుగ్రహముచే నాతనికభినవచక్షుశ్శక్తి లభించినట్లయ్యెను. అప్పుడు మార్కండేయుండు సురసేవితంబులగునామహాదేవుని పాదపంకజంబులకుఁ బ్రణమిల్లి యంజలిబద్ధుండై పరమాశ్చర్యనిమగ్నచిత్తంబుతో, హర్షగద్గదస్వరంబుతో నిట్లుస్తుతింప నారంభించెను. ఓజగన్నాథా! మాయాబాలకరూపా! పద్మాక్షా! దేవదేవా! దుఃఖితుండనై శరణాగతుండనగుననున్ను రక్షింపుము. స్వామీ! నేను సంవర్తానలజ్వాలలో సంతప్తుండనై, యంగారవర్షణంబునకు భీతుండనైతిని. మఱియు నతిప్రచండవాయువేగముచే శోషితుండను, విహ్వా

లుండను, శ్రాంతుండను నైతిని. ప్రళయాదిత్యప్రతాపంబునకును, పుష్కలావర్తమేఘవర్షంబునకును గతమనుడివడిపోయితిని. పురుషోత్తమా! నాకుఁ బరిత్రాణంబు గావింపుము. జగత్ప్రభూ! తృషితుండను, క్షుధితుండను, దుఃఖితుండనునై యసహ్యశరణ్యుండనై పరితపించుచున్నాను. దేవా! నీయుదరంబున సమస్తప్రపంచమును గాంచి విస్మితుండనై విష్ణుండనైతిని. పురుషోత్తమా! నన్ను రక్షింపుము. ఆశ్రయరహితంబగునీసంసారమునందు నాకుఁ బ్రసన్నుండవగుము.

విబుధశ్రేష్ఠుండవు, విబుధప్రియుండవు, విబుధనాథుండవు, విబుధాలయుండవు, సర్వలోకేశ్వరుండవు, జగద్ధాతవు నగుచున్న నీవు నాకుఁ బ్రసన్నుండవగుము. సర్వజగత్కర్తవు, భూధరుండవు, సలిలావాసుండవు, మధుసూదనుండవు, కమలాకాంతుండవు, త్రిదశేశ్వరుండవు, కంసకేశిఘ్నుండవు, అరిష్టనాశకుండవు, వైశ్వకాంతవు, దనుజాంతకుండవు, కృష్ణుండవు నగునీవు ప్రసన్నుండవగుము. మధురావాసా! యదునందనా! ఇందావరజా! వరదా! అవ్యయా! ప్రసన్నుండవగుము. దేవా! పంచభూతంబులును, మనంబును, అహంకారంబును, బుద్ధియు, ప్రకృతియు, సత్త్వాదిగుణంబులును, జగద్వ్యాపి యగుపురుషుండును, పురుషోత్తముండును, సకలేంద్రియంబులును, శబ్దాదివిషయంబులును, దిక్కులును, కాలంబును, ధర్మంబును, వేదంబులును, సదక్షిణంబు లగుయజ్ఞంబులును, ఇందుండును, శివుండును, హరియు, బ్రహ్మేశనుండును, యముండును, రాక్షసేశ్వరుండును, జలపతి యగువరుణుండును, వాయువును, ధనేశ్వరుండును, ఈశానుండును, అగ్నితుండును, గణేశ్వరషణ్ముఖవసురుద్రాదిత్యులును, భూచరులగు యక్షగంధర్వాదులును, మరుద్గణంబులును, ఋషిగణంబులును, వాలఖిల్యగణంబులును, అశ్వినీకుమారులును మఱియు జీవసంఘాతంబులగుసకలం

బును నీస్వరూపంబులు. బ్రహ్మాదితృణపర్యంతంబునుగలసమస్తమునం దును నీకంటె భిన్నంబగువస్తు వేదియును లేదు. భూతభవిష్యద్వర్త మానాదిసకలకాలంబులును, కాలికవ్యవహారంబులును నీకంటె నన్యం బుటు గావు. కూటస్థుఁడవు, అచలుఁడవు, ధ్రువుండవు నగు నీపరమప దస్వరూపమును బ్రహ్మాదిదేవతలుగూడ నెఱుంగఁజాలరు. అల్పబుద్ధి నగునాకెట్లు విదితం బగును? దేవా! నీవు శుద్ధస్వభావుఁడవు. నిత్యుం డవు. ప్రకృతికతీతుండవు. అవ్యక్తుండవు, శాశ్వతుండవు, అనంతుఁడ వు, సర్వవ్యాపివి, ఆకాశమూర్తివి, అజుండవు, అవ్యయుండవు, విభుం డవు, నిర్గుణుండవు, నిరంజనుండవు నిన్నుస్తవంబు సేయుటకు సమర్థం డగువాఁ డెవ్వఁడు? అల్పచేతస్కుండ నగునేను గావించిసయీస్తవం బునందుగలలోపంబుల నన్నిటిని క్షమింపుము.

—♦ భగవద్దర్శనము. ♦—

మార్కండేయమునీందుఁడిట్లు సంస్తుతుండై పరమేశ్వరుం డగువిష్ణుదేవుండు మేఘగంభీరస్వరంబుతో వత్సా! నీయభీష్టంబు ఫ లింపుము. నీసకలమనోవాంఛితంబులను సఫలంబు గావించెదను. అని బాలకుండగునా దేవదేవునిముందహాసవదనమునుండి యనుగ్రహపూర్వక ముగా వెలువడినయమ్మధురవచనంబుల నాకర్ణించి మార్కండేయము నీందుఁడు, పరమప్రీతుండై తన్మనోచిత్తంబున నిట్లనియెను. దేవా! సర్వోత్తమంబగు నీమాయాశక్తి నెఱుంగఁగోరుచున్నాను. నీపాసా దంబుచే నాస్మృతిశక్తికి లోపంబు లేకుండునట్లనుగ్రహింపుము. నేను నీవిశాలోదరంబున నతివేగపరిభ్రమణంబు గావించితిని. పుండరీకాక్షా! నీవెవ్వండవో యెఱుంగింపుము. సకలజగంబును గబళితంబు గావించి యిచ్చట నిట్లుబాలకరూపంబున శయనించియుండుటకుఁ గారణమేమో తెల్పుము.

అనియిట్లు మునిముఖ్యుం డగుమార్కండేయుండు ప్రార్థించుట
యు మహావక్తయు, మహాద్యుతిమంతుండును నగుచేవదేవుం డాతని
నాదరించి యిట్లా ! దేవతలుగూడ నాతత్త్వమును సంపూర్ణముగా నె
ఱుంగఁజాలరు. నేను నీయెడలఁ బ్రీతుండ నైతినిగావున సకలజగత్క
ర్త నగునాతత్త్వమును బోధించెదను వినుము. విప్రర్షి ! పితృభక్తుండ
వును, శరణాగతుండవు నగు నీయెడలఁ బరితుష్టుండనైతిని. నీయసా
ధారణబ్రహ్మచర్యంబు నేనెఱుంగుదును. పూర్వకాలంబున నేను జ
లంబునకు నారసంజ్ఞను నిర్దేశించితిని. అందుచేతనే నాకు నారాయణ
నామంబు గలిగెను. నేనవ్యయుండను, శాశ్వతుండను, సర్వభూతవి
ధాతను, సృష్టికర్తను. విష్ణుదేవుండను, బ్రహ్మేంద్రయమవైశ్రవణులు
ను, శివసోమప్రజాపతులును, కశ్యపుండును, భూతయు, విధాతయు
నేనే. నాకగ్ని దేవుండు ముఖంబును, భూమి పాదంబులును, చంద్రార్కు
లు లోచనంబులును, గగనంబు మస్తకంబును, దిక్కులు శ్రోత్రంబు
లును, సముద్రంబులు స్వేదసంచయంబును, దిగ్గజంబులు కాయం
బును, వాయువు చిత్తంబును నైయుండును. అనేకదక్షిణాన్వితంబు
లగుక్రతుసమూహంబులచే నేనర్చింపఁబడుచుందును. వేదవిదులగువా
రు నన్నే యారాధించుచుందురు. స్వర్గాపవర్గకాంక్షితు లగుక్షత్రియు
లును, వైశ్యులు నన్నుఁ బూజించుచుందురు. చతురుదధివలయితం
బగునీధరామండలమును శేషమూర్తినై నేనే ధరించియుందును. పూ
ర్వకాలంబున నేనే వరాహరూపముతో వసుంధర నుద్ధరించితిని. బా
డబస్వరూపంబున నేనే జలరాశియందలిజలంబులను శోషము చేయు
చుందును. మరల జలంబులను గల్పించుచుందును. బ్రాహ్మణులు
నాముఖంబును, క్షత్రియులు భుజంబులును, వైశ్యులూరువులును,
శూద్రులు పాదంబులు నైయుందురు. ఋగ్యజుస్సామాథర్వవేదంబు

లునాయందే ప్రాదుర్భూతంబులై నాయందేప్రవేశించుచున్నవి. సమ గుణావలంబనులును, నియతాత్మలును, తత్త్వచింతకులును, కామక్రోధద్వేషవిరహితులును, సంగహీనులును, పాపరహితులును, సాత్వికులును, నిరహంకారులును, నియతాధ్యాత్మకోవిదులు నగు బ్రాహ్మణులు సర్వదా తన్మయచిత్తంబులతో నన్నుపాసించుచుందురు. సంవర్తకజ్యోతిని, సంవర్తకానలంబును నేనే.

నభోమండలంబున జ్యోతిర్మయంబు లగునక్షత్రంబులన్నియు నారోమకూపంబు లని యెఱుంగుము. రత్నాకరంబు లగుసముద్రంబులును, దిక్చతుష్టయంబును, వసనశయననిలయాదులును, కామక్రోధహర్షమోహాదులును నాస్వరూపంబులు. మానవులచే గావింపఁబడు నత్యదానతపంబులకును, అహింస మొదలగుసత్కర్మంబులకును నేనే మూలకారణుండను. దేవతారులగు వారందఱును నావిధానంబుననే విహితు లగుచుందురు. నామాయచే వారితత్త్వజ్ఞానము తిరోహితం బగుచుండును. నాయిచ్ఛానుసారంబుగనే వారు మెలంగుచుందురు. వేదజ్ఞానసంపన్నులై వివిధయజ్ఞానుష్ఠానంబులఁ గావించుచుక్రతుక్రీడలును, శాంతచిత్తులునగుబ్రాహ్మణులు నన్నే యనుగమించుచుందురు. లోభాభిభూతులును, కృపణులును, అనార్యులును, అకృతాత్మలును, నగువారు నన్నుఁ జేరఁజాలరు. ధర్మగ్లానియు, అధర్మాభ్యుత్థానంబు నగుకాలములయందు లోకహితంబునకై నేనవతరించుచుందును. దైత్యులు హింసాపరాయణులై, దేవతల కవధ్యులై దారుణప్రకృతులై విజృంభించుచున్నకాలములందు నేను పుణ్యాత్మలగృహంబున మానవమూర్తినై యవతరించి సర్వబాధానివారణంబు గావించుచుందును. నేను దేవమానవగంధర్వాదులను, చరాచరవస్తుప్రపంచమును సృజించి మరలమాయచే సంహారంబు చేయుచుందును. కర్మకాలంబున మరల

సృష్టి చేయుచుండును. ధర్మసంస్థాపనంబునకై నేను మానవావతారం
ము నెత్తుచుందును.

మునికులతిలకా! మదీయం బగుధర్మమూర్తి సత్యయుగంబున శ్వేతవర్ణంబును, త్రేతాయుగంబున శ్యామవర్ణంబును, ద్వాపరంబున రక్తవర్ణంబును, కలియుగంబునఁ గృష్ణవర్ణంబునై యుండును. కలియుగంబున సధర్మము మూఁడుభాగము లుండును. పర్యాయకాలంబున నేనతిదారుణకాలరూపుండనై యొక్కండనే త్రిభువనంబులను సంహరించుచుందును. త్రిధర్ముండను, విశ్వాత్ముండను, సర్వలోకసుఖావహుండను, అభిన్నుండను, సర్వగుండను, అనంతుండను, హృషీకేశుండను, ఊరుక్రమముండను నగునేను కాలచక్రంబును నడపించుచుందును. సర్వభూతహితుండనగు బ్రహ్మస్వరూపుండను నేనే—నన్నె వ్వరు నెఱుంగఁజాలరు. భక్తులు నిరంతరమును నన్నుఁ బూజించుచుందురు. ఓమునీంద్రా! నీవు నాయంసుఁ బ్రనేశించి యనుభవించినట్లే శం బంతయును నీశుభోదయంబుకొఱకే యైనది. స్థావరజంగమాత్మకంబగు పరిపంచమునందు నీవుగాంచినయెల్లవస్తువులందును భూతభావనుండ నగునాతేజము విరాజిల్లుచునే యున్నది.

ఓవిప్రర్షీ! శంఖచక్రగదాధరుండనగునారాయణుండననేనే. యుగసహస్రపరివర్తనం బగునంతవఱకును విశ్వాత్ముండ నగునేను విశ్వంబును మోహితంబుగాఁ జేసి శయనించి యుందును. మునిసత్తమా! బ్రహ్మదేవుండు భోధితుం డగునంతవఱకును శిశురూపము నెఱుంగని నేను బాలకరూపంబున నిరంతరమును విరాజిల్లుచుందును. అట్టిబ్రహ్మస్వరూపుండ నగునేను నీయెడలఁ బరితుష్టుండనై నీకు నగస్త్యావతారంబు గావించుచుంటిని. ఈయే కాణ్వనడలంబున సమస్తంబును నిశ్చలమైనను నాయనుగ్రహంబుచే నీవు స్వస్థుండవై యథాలంబును గాం

చఁగలిగితివి. నీవు నాయుదరంబునఁ బ్రవేశించి యీయంచును స్థానరజంగ మాత్మకంబగు సమస్తప్రపంచమును దర్శించితివి. కాని యందువలనఁ గూడ నీకు నాతత్త్వము సువిదితంబు గాలేదు. కావుననే నిన్నతిశీఘ్రి ముగ నాముఖవివరమునుండి బహిర్గతునిం గావించితిని. మదీయం బగునాత్మతత్త్వము సురాసురాదులకుఁగూడ నజ్ఞేయం బైనను ప్రసన్నుఁడనై సర్వంబును నీకెఱిఁగించితిని. బ్రహ్మదేవుండు ప్రబోధితుం డగునంతవఱకును నీవిచ్చటనే సుఖవిహారంబు గావించుచుండుము. బ్రహ్మదేవుండు ప్రబుద్ధుం డైనంతనే యేకాత్ముండవగునేను సమస్తప్రపంచమును యథారూపమున మరల సృష్టింపఁజేయుదును.

అని భగవానుండగు మాధవుండు మార్కండేయు ననుగ్రహించి వత్సా! నీవెందుకొఱకు నన్ను స్తుతించితివో నీయభీష్టంబు దెల్పుము. నీకు వరప్రదానంబు గావించెదను. ఆయుష్మంతుండ వగునీవు నాభక్తుఁడవు. ఇంకను దీర్ఘాయుష్మంతుఁడ వయ్యెదవుగాక! అని శుభవచనంబులచే నాశ్వాసించుటయు మార్కండేయుం డద్దేవునకు సాష్టాంగప్రణామంబు గావించి మహాత్మా! నేను నీదివ్యమంగళస్వరూపంబును దర్శింపఁగలిగితిని. నీదివ్యదర్శనంబుచే నామాయామోహంబు విగతమైపోయినది. లోకహితార్థమై నీయనుగ్రహంబుచేఁ బుణ్యంబును, నిర్మలంబు నగునీపురుషోత్తమక్షేత్రమునందు శైవభాగవతాదులకు వివాదపరిహారకంబునకై యొకశివాయతనంబును గల్పింపఁదలంచితిని. భవదీయం బగునీయుత్తమక్షేత్రమునందు శంకరమూర్తికూడఁ బ్రతిష్ఠితుండై నచో హరిహరులకభేదంబనియు, నిరువురు నేకమూర్తులే యనియు లోకులకందఱికిను సంపూర్ణవిశ్వాసము గలుగఁగలదు.

అనివిన్నవించుటయు జగన్నాథుండు ప్రీతుండై మునినాథుం గాంచి నత్సా! నీయాజ్ఞానుసారంబుగా భిన్నభావప్రశమనంబుగొఱ

మును, సకలలోకాధారంబుకొఱకును బరమకారణుండగుచు సేవ్యుడగు దేవునిదివ్యలింగమును బ్రతిష్ఠించి సత్వరంబుగ నొకశివాలయంబును నిర్మాణంబు గావింపుము. అందు శివలింగంబును, మఱియంబగుమూర్తినిగూడ బ్రతిష్ఠింపుము. హరిహరుల కెట్టిభేదంబును లేదు. నాయేకమూర్తియే ద్విరూపంబైనది. రుద్రుడే విష్ణుడు; విష్ణుడే మహేశ్వరుడు. నవనాకాశంబులకుంబోలె వీరికెట్టిభేదంబును లేదు. గరుడధ్వజుడే వృషభధ్వజుడనియు, త్రిపురాంతకుడేమురాంతకుడనియు మూఢమానవు లెఱుంగరు. నీవు నీనామంబుతో నొకశివాలయంబు నిర్మించి యాదేవదేవున కుత్తరదిగ్భాగంబున మార్కండేయహ్రదంబును గల్పింపుము. ఆదివ్యతీర్థము మానవలోకంబున సుప్రసిద్ధము గాఁగలదు. అది సర్వపాపనివారకం బగును. అని పరిబోధించి భగవానుండును, సర్వవ్యాపియు నగుజనార్దనుండంతర్ధానం డయ్యెను.

—♦ శ్రీకృష్ణదర్శనమాహాత్మ్యము. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండు వెండియు నిట్లనియెను. మునివరులారా! తీర్థసేవాతత్పరుండగువాఁడు ముందుగ మార్కండేయహ్రదంబునకుఁ బోయి యందుఁ బ్రవేశించి యుదఙ్ముఖుండై —

"సంసారసాగరే మగ్నం, పాపగ్రస్త మచేతనం
త్రాహి మాం భగవత్రాథ్న, త్రిపురారే నమోస్తుతే.
నమః శివాయ శాంతాయ, సర్వపాపహరాయ చ
స్నానం కరోమి దేవేశ, మమ నశ్యతు పాతకమ్."

అనుమంత్రమును బఠించుచు స్నానము చేసి విధిపూర్వకంబుగా దేవర్షిపితృతర్పణంబులు గావించి మరల స్నానము చేసి యాచమనపూర్వకంబుగ నటనుండి శివాలయంబునఁ బ్రవేశించి మువ్వురిని

ప్రదక్షిణం బొనరించి మూలమంత్రముతో మార్కండేయేశ్వరునకుఁ బూజాపర్యంబులు గావించి—

" త్రిలోచన నమస్తేస్తు, నమస్తే శశిభూషణ
త్రాహి మాం త్వం విరూపాక్ష, మహాదేవ నమోస్తుతే. "

అను మంత్రమును బఠించుచు నమ్మహాదేవుని ప్రసన్నుం గావించుకొనవలయును. ఇట్లు స్నానసందర్శనార్చనంబులఁ గావించువాఁడు దశాశ్వమేధఫలలాభంబు గాంచి సర్వపాపవిముక్తుండై శివలోకంబునఁ బ్రవేశించి యందు దివ్యంబులగుసకలోపభోగంబుల ననుభవించుచుఁ బ్రళయకాలంబువఱకును సుస్థిరుండై యుండఁగలఁడు.

అనంతరము కల్పతరుసన్నిధికిం బోయి ముమ్మాఱు ప్రదక్షిణం బొనరించి—

" ఓంనమోవ్యక్తరూపాయ, మహాప్రళయకారిణే
అమరత్వం సదాకల్పే హరేశ్చాయతనం వట. "

అనుమంత్రముతోఁ బూజింపవలయును. అట్లు యథావిధిగ నవ్వటంబునకుఁ బూజాప్రణామప్రదక్షిణంబులఁ గావించువాఁడు జీర్ణనిర్మోకం బగునజగరంబునుం బోలి సర్వపాపవిముక్తుండై విరాజిల్లును. ఆవృక్షచ్ఛాయ నాశ్రయించినవానికి బ్రహ్మహత్యాపాతకమునుండి నిష్కృతిలాభంబు గలుగును. కృష్ణాంగపర్యాతంబును, బ్రహ్మతేజోమయంబును, న్యగ్రోధరూపంబు నగువిష్ణుమూర్తి నారాధించుమానవులు రాజసూయాశ్వమేధంబులకంటె నుత్తమఫలలాభంబు నందువఱు. అట్టివారు స్వకులోద్ధారకులై విష్ణులోకప్రాప్తి లగుదురు. మఱియు శ్రీకృష్ణసమీపవర్తి యగునైనతేయునకు భక్తిపూర్వకంబుగఁ బ్రణమిల్లువారు సర్వపాపవిముక్త లగుదురు. వటవృక్షంబును, వైనతే

యుని దర్శించినవెనుక బురుషోత్తముని, బలభద్రుని, సుభద్రను నర్శించువారికి బరమగతిలాభంబు గలుగును.

విష్ణుమందిరంబునఁ బ్రవేశించి ముమ్మాఱు ప్రదక్షిణంబు చేసి భక్తిపూర్వకంబుగా—

"నమస్తే హలధృగ్రామ నమస్తే ముసలాయుధ
నమస్తే రేవతీకాంత, నమస్తే భక్తవత్సల.
నమస్తే బలినాం శ్రేష్ఠ, నమస్తేధరణీధర
ప్రలంబారే నమస్తేస్తు, త్రాహి మాం కృష్ణపూర్వజ."

అనుమంత్రపాఠముతో నద్దేవునిఁ బ్రసన్నుఁ గావించుకొని, యనంతుండును, అజేయుండును, సురార్చితుండును, కైలాసశిఖరాకారుండును, చంద్రాధికమనోజ్ఞవదనుండును, నీలవసనధరుండును, ఫణాచ్ఛన్నమస్తకుండును, కుండలాలంకృతుండు నగుహలధరుని భక్తిపూర్వకంబుగ ధ్యానించువాఁడభిమతఫలలాభంబు నందఁగలఁడు. అట్టివాఁడు సర్వపాపవిముక్తుఁడై ప్రళయకాలపర్యంతమును విష్ణులోకంబున సకలోపభోగంబుల ననుభవించుచుండును.

ఈవిధముగా హలధరుఁ డగుబలరాము నర్చించినపిమ్మట విచక్షణుండును, సమాహితచిత్తుండు నై ద్వాదశాక్షరమంత్రంబుతోఁ బురుషోత్తము నర్చించువాఁడు మోక్షప్రాప్తుఁ డగును. దేవతలకును, యోగులకును, సోమయాజులకునుగూడ లభింపని యుత్తమగతి యీతనికి లభించును. కావున ద్వాదశాక్షరమంత్రముతో భక్తిపూర్వకంబుగా శ్రీకృష్ణదేవునకుఁ బూజాపర్యాయంబు లాచరించి—

"జయ కృష్ణ జగన్నాథ, జయ సర్వాఘనాశన,
జయ చాణూరకేశిఘ్న, జయ కంసనిషూదన.

జయ పద్మపలాశాక్ష, జయ చక్రగదాధర,
జయ నీలాంబుదశ్యామ, జయ సర్వసుఖప్రద.
జయ దేవ జగత్పూజ్య, జయ సంసారనాశన,
జయ లోకపతే నాథ, జయ వాంఛాఫలప్రద."

అని సంస్తుతించుచు, దేవేశుండును, వరదుండును, భక్తవత్సలుండును, సర్వపాపహరుండును, సర్వకామప్రదుండును, సేనవక్షుండును, ద్విభుజుండును, పద్మాక్షుండును, మహాబాహుండును, పీతాంబరుండును, శుభాననుండును, శంఖచక్రగదాధరుండును, ముకుటాంగదభూషితుండును, సర్వలక్షణసంపన్నుండును, వనమాలియు నగు శ్రీకృష్ణదేవునిఁ బ్రసన్నుం జేసికొని ప్రణామంబు చేసి యంజలిబద్ధుండై దర్శించువాఁడు సహస్రాశ్వమేధ ఫలలాభంబు నందును. సర్వతీర్థస్నానంబును, సర్వద్రవ్యదానంబును గావించినమహాఫల మొక్కసారి శ్రీకృష్ణసందర్శనంబువలన లభింపఁగలదు. బహుసువర్ణదక్షిణలతో సకలయజ్ఞంబుల ననుష్ఠించువారును, సర్వవేదాధ్యయనంబు సేయువారును, సకలదానంబుల నాచరించువారును, సకలవ్రతంబుల నిర్వర్తించువారును, నియమాచరణంబున వివిధకఠోరతపంబులఁ గావించువారును, బ్రహ్మచర్యవ్రతనిష్ఠులగువారును, శాస్త్రనిర్దిష్టాచారులగుగృహస్థులును, వానప్రస్థధర్మప్రతిపాలకులును, సన్న్యాసులును బొందఁగలుగుసమస్తఫలంబులును శ్రీకృష్ణసందర్శనప్రణామంబులవలన లభింపఁగలవు. భక్తిభావంబున నద్దేవుని దర్శించుమానవులు మోక్షప్రాప్తులగుదురు. శ్రీకృష్ణదర్శనమాత్రంబునఁ గల్పకోటిసంభూతంబులగుసమస్తపాపంబులును నశించును.

అనంతరము విధివిహితంబుగా సుభద్రాదేవిని బూజించి ప్రణిపాతపురస్సరంబుగాఁ గృతాంజలియై,

అజితుండును, అపరిమేయుండును, భుక్తిముక్తిప్రదుండును, సగుణాదేవదేవుని సర్వగుణంబులను వర్ణించి చెప్పుట కెవ్వరును సమర్థులు గాఁజాలరు. అయినను నరసింహదేవుని మాహాత్మ్యమును సంక్షేపముగ నెఱింగించెదను. దివ్యంబులును, మానుషంబులు నగుసిద్ధులన్నియు నాదేవుని ప్రసాదములనసే సంఘటిల్లుచుండును. స్వర్గమర్త్యపాతాళంబులందును, దిక్కులను, జలంబునను, బురపర్వతంబులయందును నవ్యాహతగతి యాదేవుని యనుగ్రహంబుచేతనే సిద్ధించును. ఈచరాచరప్రపంచమున భక్తనత్సలుండగు నరసింహదేవుని కెట్టియసాధ్యంబును లేదు. ఆదేవదేవుండు మానవులకుఁ బ్రసన్నుండగు విధానము నెఱింగించెదను. ఈవిషయంబు దేవతలకుఁగూడ నవ్యక్తంబైనది.

మునివరులారా! సాధకుండు దగువాఁడు కౌపీనధారియై ధ్యాననిష్ఠుండును, జితేంద్రియుండును, నై యరణ్యంబునఁగాని, విజనస్థలంబునఁగాని, పర్వతప్రదేశంబునఁగాని, సింధుసంగమస్థానంబునఁగాని, నదీతీరంబునఁగాని శాకయావకమూలఫలపిణ్యాకాదు లాహారంబుగా నినసించి పవిత్రస్థానంబున నరసింహమూర్తిని ప్రతిష్ఠించి యథావిధిగఁ బూజించి శుక్లపక్షంబున ద్వాదశీతిథియం దుపవాసంబు చేయుచు నియతచిత్తంబుతో నృసింహమంత్రంబును లక్షజపంబు గావించినచో భగవదనుగ్రహంబుచే నట్టివానియుపపాతకంబులును, మహాపాపంబులునుగూడ నిశ్చయముగా నశింపఁగలవు.

అమ్మహాదేవునకుఁ బ్రదక్షిణంబు చేసి సుగంధదీపధూపాదులచేఁ బూజించి ప్రణామంబు చేసి యాదేవునిశిరోభాగంబునఁ గర్పూరంబును, జందనకలితంబగు జాతీపుష్పంబును సమర్పించి సాధకుండు సిద్ధుండు గాఁగలఁడు. నరసింహదేవుండు సర్వక్రియాసాధనదక్షుఁడును,

యుంచమును సేవింపఁజేయుటచే సాధకుఁడు దివ్యశరీరధారియు, మహా
లసంపన్నుండునై ప్రళయకాలపర్యంతమును రమణీయమణులతోఁగలసి
హరించుచు నంతంబున వానుదేవునియందు విలీనుండగును.

సాధకుఁ కందు నివసించుట కిష్టము లేకున్నచో నాతఁ డట
నుండి బహిర్గతుండై పట్టు, శూల, ఖడ్గ, రోచనా, మణి, రస, రస
యన, పాదుకాంజన, కృష్ణాజిన, కమండలధారినై సంజీవనీయష్టిం
ల్చి యథేచ్ఛావిహారియై యుండవచ్చును. ఆతనికి సర్వసిద్ధులును గ
గతంబు లగును. సకలశాస్త్రంబులును వచోవిధేయంబు లగును. అ
గ్నిస్తంభలింగవేష్టితం బగుత్రిశూలమును బోలినస్వసింహామంత్రము నా
క్కసారి హృదయంబున న్యస్తంబు గావించినచో భ్రూణహత్యాదిమహాపాతకంబు లాచరించినవాఁడైనను
విశుద్ధుండు డగును. అమ్మంత్రంబును హృదయాంతరంబున నుజ్జ్వలాకా
రంబుగఁ జింతించినచో ఋుహోగ్రహబాధలు వడలిపోవును.

ఈమంత్రంబుచే బాలతులకంతములందు రక్ష గట్టినచో గండ
పిండకాదిసకలశిశురోగంబులును శమించును. త్రిసంధ్యలయందును
ఘృతక్షీరంబుల నిమ్మంత్రరాజంబుచే హోమంబు గావించినచో సర్వ
రోగంబులును నశించును. ఈమంత్రంబున కసాధ్యం బగునది యీ
త్రిభువనంబులయం దేదియును లేదు. ఇది సర్వాభీష్టదాయకంబైన
ది. ఎవ్వరేదికోరి జపించిన వారికాకోరికలు సిద్ధించును. సాధకుం డ
గువాఁడు, వల్మీకమునందుఁగాని, శ్మశానమునందుఁగాని, చతుష్పథ
మునందుఁగాని సప్తముష్టిపరిమితం బగుమృత్తికను దీసి దానిని జండ

మిశ్రితంబు చేసి గోధీనములలోఁ బుట్టించి మడంగకుండఁబ్రహ్మపురాణం బగుస
రసింహప్రతిమను నిర్మింపవలయును. మఱియు భూన్యాసప్రాణంబున గోర్దో
చనముచే నరసింహామంత్రసమును గ్రహించి పిమ్మటఁ బ్రాణాయామంబుగఁ గంఠమున
ధరించి మంత్రోద్ధారం బొనరించి యాత్మయందుఁ బ్రాణాదిమధ్యాంబున న్యసింహపూజా
నంబు గావించి న్యాసంబులచేతనుఁ బ్రణవాదిచతుర్థ్యంతనామ ప్రయుక్త సంఖ్యాన్వితగ
ణనంబు చేయుచుఁబుట మంత్రోద్ధారమును జపింపవలయును. తర్వాత చేసినచో
మునుపూజాఫలంబును భోగమండలమహిమం దంతటను వర్ణోదయంబు కాం
గలదు. మఱియు తొమ్మిదినాళ్ళహోమంబునఁ గూర్చుండి నృసింహదేవు సన్నిధి
పూజించి యష్టోత్తరశతపర్యాయములు మంత్రజపంబును గావించినచో
సాధకుఁడు వారివన్నణమును నివారింపఁగలుగును. మఱియు సాధకుం
డీనిత్యమంత్రోద్ధారప్రభావమునఁ బ్రాణాయామాద్యాసంబు సేయుటకును, బంధ
పరిత్యక్తుఁడగుటకును, భోగమోక్షంబులఁ బొందుటకును సమర్థుండగును.

కావున నీమహాప్రభావసంపన్నుఁడును, మ
హాపీఠస్థుండును, సర్వాభీష్టఫలప్రదుండు నగునృసింహదేవుని భక్తి భా
వమునఁ బ్రాణాదిపూజించుట యవశ్యకర్తవ్యము. నృసింహపూజన
మున సర్వసాధనంబును, మునీంద్రాయకంబు నైనది. బ్రహ్మప్రతిష్ఠయ
నఁ బ్రథమంబున నిష్టసిద్ధినను, స్త్రీలాభంబునను, బుత్రుఁలాభంబునను, శత్రునాశంబునను,
అంతర్ధానంబునను భక్తిపూర్వకంబుగా నృసింహదేవుని బూజించినచో,
కోటిజన్మార్జితంబులగుమహాపాపములుఁ బోవు విముక్తులగుదురు. సర్వా
భీష్టఫలప్రదుండగు నృసింహదేవు సన్నిధానమువలన కలదరిద్ర్యమును, దోష.
ప్రశమనమును, గంధర్వస్త్రీసమూహదర్శనంబులు గాంచు. నృసింహదేవు
ని సంధ్యాస, సంపూజన, సంస్తవంబులవలన మానవులకు సకలాభీష్టం
బులను సిద్ధింపఁగలవు. అట్టివాఁడే రాజ్యంబును, స్వర్గంబును, మో
క్షంబుమఱియుఁ బొందుచుండు.

శ్వేతగంగయందు స్నానముచేసి, శ్వేత, మన్వన్యమూ ఛపులను దర్శించు వారు శ్వేతద్వీపగతు లగుదురు. శ్వేతమూఛవవృత్తాంతమును సంక్షేపముగఁ దెలిపెద నాకర్ణింపుఁడు.

పూర్వము కృతయుగంబున మహాబలసంపన్నుం డగు శ్వేతుం డనురాజేంద్రుండు భూమండలమును బరిపాలించుచుండెను. ఆతఁడు బుద్ధిమంతుండును, ధర్మజ్ఞుండును, శూరుండును, సత్యప్రతిజ్ఞుండును, దృఢవ్రతుండు నై యుండెను. ఆతనిపరిపాలనకాలంబున మానవులకు దశసహస్రవ్వంబులు పరమాయుస్సై యుండెను. బాల్యకాలంబున మృత్యుముఖపతితు లగువారెవ్వరును లేకుండిరి. ఇట్లాతనిపరిపాలనము సకలజీవానందదాయకమై విలసిల్లుచుండెను. ఈవిధముగాఁ గొంతకాలంబు గడచుటయు నొకప్పుడు పరమఛార్మికుండును, బ్రహ్మర్షియు నగుకపాలగోతముని కుమారుండు దండోద్దమండై తను గానిపయసునం దే మృత్యుముఖపతితుం డయ్యెను.

అప్పుడమ్మునినరుండు తనపుత్రుని మరణానుసంతాపం గొని పోయి చూపించెను. మహీపాలుం డగుశ్వేతుండును బ్రతినిత్యవిధి నుండై సుప్తనింబోలి పడియున్నబుత్రసందర్శనం గాంచి "యీశైశవమునందన గతుం డగు బాలకుని నప్తరాత్రమధ్యంబున మరలఁ జీవితునిగాఁగొని రాఁజాలనై తినేని నేనప్పుడే నిశ్చయముగాఁ బ్రజ్వలితచితారోహణంబు సేయంగలవాఁడ" నని ప్రతిజ్ఞపట్టి పదునొకండువందలనీలపద్మములతో మంత్రపాఠపూర్వకంబుగ మహాదేవు నర్చింప నారంభించెను. జగదీశ్వరుం డగుమహేశ్వరుం డప్పుడమ్మహారాజునిశ్చలభక్తిభావంబునకుఁ బ్రహ్మహృదయుండై యుమాసహితంబుగ నాతనిచెంతకేతెంచి "వత్సా! నీయారాధనంబునకు సంతుష్టుండ నైతిని" అని వచించెను.

ఆశ్వాసపూర్వకంబు లగునమ్మహితవచనంబుల నాకర్ణించినంత

నే మహీపాలుం డాకస్మికముగఁ గన్నులఁ దెరచి యెట్టయెదుట ప్రభూ తిరుదాగ్నికనూలికాలంకృతంబును, విభూషాభాసుండును, శారదాభ్ర పటుండేందుసనాశాభేండమును, శుద్ధాంచద్ధ్యాంబరుండును, బాలశశాంక శేఖరుండుండుసు, భగవానుండుగుమహేశ్వరుండు సాక్షాత్కరించి యుండుటలఁ గాంచి భయభక్తివినయసంభ్రమంబులతో నట్టివడేవునకుఁ బ్రణామం బాచరించి పరీక్షూ ! నీవు నాయెడల ననుగ్రహించి ప్రసన్నుండనై తివేని, నీకు నాయందుఁ బరిపూర్ణంబగుకరుణ గలదేని నావాగ్ధనము సంగీకరించి కాలగ్రస్తుండగు నీవిపరీక్షుమారుని బునరుజ్జీవితునిగాఁ జేసి యనుగ్రహింపుము. మహాత్మా ! ఆకస్మికముగా మరణించిన యీబాలకుని బ్రతికించి యనుగ్రహింపుమని ప్రార్థించుటయు మహేశ్వరుండు ప్రసన్నుండై యంతనే సర్వభూతభయంకరులగుయమకింకరులు మృత్యుముఖపతితుం డగు నవ్వీపరీక్షిబాలకుని బునర్జీవితుం గావించి యమ్మహారాజున కర్పించి చనిరి. ఆసమయంబున మహేశ్వరానుగ్రహముచే సకలజగంబును మంగళమయం బయ్యెను. బ్రాహ్మణకుమారుండు సంజీవితుం డయ్యెను. అనంతర మాబేనదేవుం డనుమాజేవీసహితుండై యంతర్ధానం డయ్యెను. శ్వేతుండును భూపాలచంద్రుల డీరీతిగా మునికుమారుని సంజీవితునిం గావించెను.

మహారాజగు శ్వేతుం డిట్లు సమస్తనైదిక లౌకికధర్మంబులను గ్రమంబుగఁ బరిపాలించుచు సహస్రవత్సరంబులు రాజ్యంబు గానించి కేశవారాధనతత్పరుండై పురుషోత్తమక్షేత్రంబున కేతెంచి యందు శుభతరంబును, రమణీయంబు నగుపరిదేశంబున శ్రీకృష్ణదేవునిసమీపంబు న శ్వేతగిరియందు, శతధనుర్విస్తృతం బగుప్రాసాదమును నిర్మింపఁజేసి

తస్మాధ్యంబునఁ జంద్రప్రతిమం బగుమాధవమూర్తి యథావిధిగఁ బ్ర తిష్ఠించెను. ఆసమయంబున వేదపారగులగుభూసురులకును, దీనులకు ను, దపస్వులకును బహుధనదానంబులం గావించెను. అనంతర మ మ్మహీనాథుండు శ్వేతమాధవసన్నిధానంబునఁ బ్రణిపాతపూర్వకంబు గ ద్వాదశాక్షరమంత్రమును జపించుచు, సమాధియోగంబున మౌని యై, మానసపర్యంతము ననాహారియై విష్ణుపదధ్యాన నిమగ్నుండై యుండెను.

ఇమ్మాట నాతఁడు నిర్మలభక్తిభావవిలసితుండై దేవదేవుండగు మాధవునుద్దేశించి యిట్లు స్తుతింప నారంభించెను. వాసుదేవా ! సంకర్ష ణా ! ప్రద్యుమ్నా ! అనిరుద్ధా ! నారాయణా ! నీకు నమస్కారము. బహురూపుండును, విశ్వరూపుండును, వేధయు, నిర్గుణుండును, అప్ర తర్క్యుండును, శుచియు, శుక్లకర్మ్ముండును నగుదేవునకు వందనము లు. పద్మనాభుండును, పద్మగర్భోద్భవుండును, పద్మవర్ణుండును, పద్మ హస్తుండును, పుష్కరాక్షుండును, సహస్రాక్షుండును, సహస్రపాదుం డును, సహస్రభుజుండును, వరాహుండును, వరదుండును, సుమేధయు, వరిష్ఠుండును, వరేణ్యుండును, శరణ్యుండును, అచ్యుతుండును, బాల రూపుండును, బాలపద్మప్రభుండును, బాలార్క-సోమనేత్రుండును, ధీ మంతుండును, కేశవుండును, నారాయణుండును, మాధవుండును, గో విందుండు నగునీకుఁ బ్రణామసహస్రంబులు. ఓదేవా ! నీవు విష్ణుం డవు. వసుశేతుండవు. మధుసూదనుండవు, శుద్ధతేజుండవు. అంశుమూ ర్తివి. అనంతుఁడవు. సూక్ష్మస్వరూపుఁడవు. శ్రీవత్సధారివి. త్రివిక్ర ముండవు. దివ్యపీతాంబరధరుండవు. సృష్టికర్తవు. గోప్తవు. నాథవు. గుణభృత్తుండవు. నిర్గుణుండవు. ప్రభూ ! నాయెడలఁ బ్రసన్నుండవగు ము. వామనరూపుఁడవు, వామనకర్మ్మఁడవు, వామనసేత్రుఁడవు, వా

మనవాహివి, రమణీయుండవు, పూజ్యుండవు, అవ్యక్తరూపుడవు, భ
యహారుండవు నగునీవు నన్ను బరిత్రాణంబు సేయుము. సంసారసాగ
రపోతంబవు, పరిశాంతస్వరూపుడవు, శివుడవు, సౌమ్యుడవు, రుద్రుం
డవు, ఉత్తారకుండవు, భవభంగకర్తవు, భవభోగపరిపుండవు, భవసం
ఘాతస్వరూపుడవు, భవస్థైర్యకర్తవు, దివ్యరూపుడవు, సోమాగ్నిశ్వ
సితుండవు, సోమసూర్యాంశుకేశుండవు, గోబ్రాహ్మణహితుండవు,
ఋక్స్వరూపుండవు, పదక్రమమూర్తివి, ఋక్స్తుతుండవు, ఋక్సాధనుం
డవు, యజుద్ధారణకర్తవు, యజుర్మూర్తివి, యజుర్వ్యాప్తుండవు, జుష్టుం
డవు, యజుర్వాక్యుండవు, శ్రీపతివి, శ్రీధరుండవు, శ్రీకాంతుండవు,
దాంతుండవు, యోగిజనచింత్యుండవు, యోగివి, సామస్వరూపుడవు,
సామఘోషనివరుండవు, సామసౌమ్యుండవు, సామయోగవిదుండవు, సామ
గానవిలసితుండవు, సామధారివి, సామయజ్ఞవిదుండవు, సామకరుండ
వు, అథర్వశిరుండవు, అథర్వపాదుండవు, అథర్వక్షరుండవు, వజ్రశీర్షుం
డవు, మధుకైటభనిషూదనుండవు, మహార్ణవజలశయనుండవు, వేదా
హరణకారివి, హృషీకేశుండవు నగునీకు మాటిమాటికిని నమస్కరిం
చుచున్నాను. ఓనారాయణా ! నీవువాసుదేవుడవు. లోకహితుండవు.
వు. మోహాపహారుండవు, భవభంగకరుడవు, గతిపరిమండవు. త్రైలో
క్యతేజఃకర్త వగునీవు నన్ను రక్షింపుము. ఓయోగీశ్వరా ! శుద్ధుండవు
ను, శ్యామండును, తారకుండవును, సుఖరూపుండవును, సుఖనేత్రుండవును,
సుకృతధరుండవును, వంద్యుండవును, వామదేవుండవును, దేహకర్తయు, భే
దరహితుండవును నగునీకు నమస్కారము. నిన్ను దేవతలు సన్నుతించు
చుందురు. నీవు దేవపూజితివి. వాసనివాసుండవును, వాసవ్యవహారుం
డవు, వసుకర్తయు, వసువాసప్రదుండవును, యజ్ఞస్వరూపుడవును, యజ్ఞే
శ్వరుండవును, యతియు, యోగేశ్వరుండవును, యజ్ఞధారియు, సంకర్ష

ణుండును, సర్వలంబనధరుండయినను, మేఘమండలీనవస్త్రధరుండయిను, లాంగలధ
రుండయిను, భూషణమయ శరీరము నగుసీకు వలదనుటలు. స్వామీ ! నాకు
నీకంటె నన్యులయిన దేవతలను దీర్ఘకాలము సేవించుటకు నవకాశము లేక కాన్పున నో
భక్తవత్సలా ! నీవు నాయెడ్ల దయయుంచి నన్ను నీ పాదారవిందములు చేరనిమ్ము
చుచుండుదును. దేవా ! లక్ష్మీశా ! వేంకటేశా ! మన నాకాంక్షయకం
బు లగునట్లుండుమును, సంపూర్ణకామంగలను నీకృపాదృష్టులు నీకంటె నెవ్వరును
లేరు జనార్దనా ! అనుదినంబును నీసేవలు సేయుభాగ్యం బనియు, వి
పత్సంకటవిదూరంబును, భూషణంబుచుండగని. వేసవిసంసారమునం బడి తాప
త్రయంబుచే నిరంతరమును బరితప్తుండ నగుచున్నాడను. అవశ్యకర
ణ్యుండవైన నీయుపాదారవిందము నాపేక్షించి యున్నాను. తుదిచ్చేంబంతయు
ను భవనాశ్రయమునుబోలె నొసగి. తనుత్రిపంచమునందు నేను సర్వదా
లోభాదులచే నాక్రమ్మకమూలమండ నగుచు నీవిరణంబు సంపలపించు
చుంటిని. విష్ణుదేవా ! సంసారము లనునాగి కేంపును నెట్టిపరిభవమును
లేదు. భవదీయసంకల్పాధీనమగ్నంబును చిత్తనిశ్చలాధారుబోలికను,
ఫలవిహీనం బనునాత్మకంతీనిబంధులాభంబుబోలికను నేనభిలషించుచు
న్నాడను. గోవిందా ! నాపిరికిలబాధయును వినష్టంబై పోయినది.
ఆర్తుండ నగునాజీవగం బంతరము సమసన్నిం బగుచున్నట్లు గోచరించు
చున్నది. మధుసూదనా ! మాధవా ! నన్నీసంసారసాగరమునుండి నము
ద్ధరింపుము. నేనీయసారంబగుభవాన్నసంబున మోహపాటలసమగ్నుండన్నై
యున్నాడను. పుండరీకాక్షా ! నన్నుద్ధరించుకొనుట నీకంటె నితరు
లెవ్వరును లేరు. పరిభూ! నన్ను రక్షింపుము.

అని యివ్విధంబుగా శ్వేతమహీనాథుండు సంస్తవంబు గావిం
చుటయు జగ[illegible] గన్నుభ్రాంతం
బూనకు సంపాతి [illegible]

మిాఁదంబున నీలజీమూతసంకాశుండును, పద్మపత్రాయతాక్షుండును, సుపర్ణధరుండును, క్షీరసాగరసన్నిభుండును, పాంచజన్యధరుండును, మహాద్యుతిమంతుండును, గరుడధ్వజుండును, శ్రీమంతుండును, శార్ఙ్గ ధాసిధరుండును, నై సాక్షాత్కరించి మహారాజా ! నీయుత్తమభక్తిభావంబునకు మెచ్చి నీయెడలఁ బ్రీసన్నుండ నైతిని. నీయభీష్టవరప్రార్థనంబు గావింపుము. అని యనుగ్రహించుటయు శ్వేతభూనాథుండు దేవదేవుని యమృతోపమానంబులగు నాదరవచనంబుల నాకర్ణించి యానందపులకితసర్వాంగుండై సాష్టాంగపణామంబు గావించి తద్గతంబగు నిశ్చలహృదయంబుతో స్వామీ ! నన్ను నీభక్తగణంబులలో నొక్కనిగాఁ బరిగణించియనుగ్రహించితివేని, మదభీష్టప్రధానంబు గావింప నిచ్చగించితివేని, బ్రహ్మభవనంబున కూర్ధ్వంబును, అవ్యయంబును, విరజంబును, విశుద్ధంబును, సంసారసంగవివర్జితంబును, ఉత్తమంబు నగు నైష్ణవపదంబును నాకుఁ బ్రసాదింపుమని ప్రార్థించెను.

అప్పుడు భక్తవత్సలుండగు జగన్నాథుండు సంప్రీతుండై మహీపాలశేఖరా ! విబుధమునిగణంబులకును, సిద్ధయోగిజనంబులకును గూడ నగమ్యంబును, అసామయంబును, పరమంబును, మనోరమంబును నగుమత్పదంబు నీకనాయాసంబుగ లభింపఁగలదు. నీవింకను గొంతకాలము రాజ్యసుఖోపభోగంబుల ననుభవించి యనంతరము సర్వలోకంబుల నతిక్రమించి మదీయంబగుదివ్యలోకమును జేరఁగలవు. త్రిలోకంబులయందును నీకీర్తి విస్తృతంబు గాఁగలదు. నీయెడల నాదరంబు నం జేసి నేనీప్రదేశంబున నిత్యసన్నిహితుండనై యుందును. దేవదానవగణంబు లందఱును నిరంతరమును శ్వేతగంగానామమును గీర్తించుచుండఁగలరు. రాజేంద్రా ! ఈశ్వేతగంగయందలి కుశాగ్రమాత్రంబగుజలకణంబునైనను స్పృశించుమానవులు నాభక్తశ్రేష్ఠులై స్వర్గలో

యహ్రిదంబునందు భక్తిభావనముతో నవగాహనంబు సేయుటి యవశ్యకర్తవ్యము. విశేషించి చతుర్దశీతిథియం దీహ్రిదంబున స్నానము నేయువారి సమస్తపాపంబులును నశింపఁగలవు. విశేషించి చతుర్దశీతిథియం దీహ్రిదంబున నవగాహనంబు సేయుట సర్వశ్రేష్ఠంబు. సముద్రస్నానము సర్వకాలములయందును, బ్రశస్తమైనదియే కాని ఫాల్గుణమాసియంను సముద్రస్నానంబు చేసినచో సర్వమేధఫలలాభం బగును. మార్కండేయహ్రిదంబును, అక్షయవటంబును, కృష్ణబలరాములును, మహాకోడధియు, ఇందద్యుమ్నంబును బంచతీర్థములుగాఁ బ్రశస్తములైనవి. జ్యేష్ఠమాసంబున, జ్యేష్ఠానక్షత్రయుక్తం బగుపూర్ణిమకుఁ బురుషోత్తమక్షేత్రయాత్రి గావింపవలయును. అప్పుడు మనోవాక్కాయశుద్ధుండును, ఏకాగ్రచిత్తుండును, సర్వద్వంద్వవిముక్తుండును, విమత్సరుండును, వీతరాగుండునై కల్పవృక్షసమీపవర్తినకటం బోయి స్నానంబుచేసి, వటమూలి యగుజనార్దనునకు నుపస్థాన ప్రదక్షిణము గావించినచో సప్తజన్మార్జితమహాపాపంబులు నశించుటయే కాక మహాపుణ్యగతిలాభంబు కరతలామలకం బగును.

అమ్మహాతీర్థంబు చతుర్యుగంబులందును గ్రీష్మముగా వటంబును, వటేశ్వరంబును, గృష్ణబును, పురాణపురుషంబు ననునామంబులచే విరాజిల్లుచుండును. మఱియు దానిప్రమాణము యుగంబులనుబట్టి క్రమముగా నేకయోజనంబును, బాదోనయోజనంబును, అర్ధయోజనంబును, బాదయోజనంబు నై యుండును. యథావిధిగ మంత్రిపాతంబు సేయుచు నాకల్పవటంబునకుఁ బ్రణామంబు చేసి దక్షిణాభిముఖంబుగాఁ దిగ్నిశతధనుష్పరిమితదూరంబు పోయినచో నాటనున్న భగవానుం డగువిష్ణుదేవుని స్వర్గద్వారమును, సాగరజలసమాకృష్టంబగు కాష్ఠంబును దృగ్గోచరం బగును. అచ్చట విష్ణుపూజాపరిచక్రణంబు

లర గావించుచో సర్వపాపములనుండి విముక్తుండు గాగును.

అనంతర మగ్రసేనుని సంబర్శించి యాస్థానోచితంబుగ సముదర్శనంబుం బోయి తదాచమనపూర్వకంబుగా దేవర్షి, పవమాన ఋషుం డగుకశ్యపనారాయణుని ధ్యానించి తదీయంబగు అష్టాక్షర మంత్రముచే సంగనాస్యనకరనాస్యసంబులు గావింపవలయును. మనీషితులు "ఓంనమోనారాయణాయ" అనునీయష్టాక్షర మంత్రి మే మ్మంత్రతాడం బనియు, నితరమంత్రింబు లన్నియు మనో భ్రాంతికారంబు లనియుఁ జెప్పుదురు. ఈదివ్యమంత్రిమే సర్వార్థ సాధకమైనది. ఉదకంబు సరునిసంతతి యగుటచే దానికి నారంబను నామ్య గలిగెను. ఆయుదకమే యయనమనుగా గలవాఁడగుటచే సరునకు నారాయణనామంబు గలిగెను. వేదంబులును, దివ్యజ్ఞానమును, యజ్ఞంబులును, గ్రియాసమూహంబులును, బంచభూతంబులును, మనంబు మొదలగునాడ నారాయణనారాయణంబు లైనవి. అహంకారమును, బుద్ధియు, నారాయణాత్మకములైనవి. భూతభవిష్యద్వర్తమానంబులును, జీవ, సంజ్ఞకంబు లగుపురుషులనుగూర్చి దివసకలపక్షములనుగూడ నారాయణాత్మకములే. జలస్థలనభోంబులయందును, సర్గమునందును, గగనమునందును, బర్వతములయందును ఎల్లయెడలను వ్యాపించి నారాయణుఁడు విరాజిల్లుచున్నాఁడు. మేయినూట లేల? బ్రహ్మాదిత్రిణపర్యంతమును గలయీసమస్తసృష్టియంచయును నారాయణాత్మకమైనది. ఈజగంబున నారాయణునికంటె శ్రేష్ఠుఁడును జేదియును లేదు. ద్యులోకభూలోకంబును, జరాచరంబు నగుపనుబుట్టుమునందు నాతఁడే వ్యాపించి యున్నాఁడు. జలంబును, జలసంబంధమునగాన నారాయణుఁడయ్యెనంబురు. కావున బొపహారం డగునారాయణుని బరమభక్తంబున నియతుండై స్మరింపవలయును.

విశేషించి విశుద్ధుం డగుమానవుండు స్నానకాలంబున నా
యణునిఁ బూజించి ధ్యానపూర్వకంబుగ నంగన్యాసకరన్యాసంబులఁ
గావింపవలయును. అంగుష్ఠహస్తద్వయంబుల నోంకారమును, దక్ష
నతర్జన్యాద్యంగుళిదళంబులయం దితరవర్ణంబులను విశ్వసింపవలయు
ను. వామపాదంబున "ఓం" కారమును, దక్షిణపాదమున "న"
కారమును, వామకటియందు "మో" కారంబును, దక్షిణకటియం
దు "నా" కారంబును, నాభిదేశంబున "రా" కారమును, వామ
బాహువున "య" కారమును, దక్షిణబాహువున "ణా" కారము
ను మస్తకంబున "య" కారమును విన్యాసంబు చేసి, యూర్ధ్వాధో
భాగంబులను, హృదయంబుననను, బార్శ్వంబులను, పృష్ఠంబుననను, అ
గ్నిభాగమునను నారాయణుని ధ్యానించుచు నభిజ్ఞుం డగువాఁడు
"గోవిందుండు నాపూర్వదిక్కునను, మధుసూదనుండు దక్షిణంబున
ను, శ్రీధరుండు పశ్చిమంబుననను, కేశవుం డుత్తరంబుననను, విష్ణుదేవుం
డగ్నికోణంబుననను, మాధవుండు నైఋతికోణంబుననను, హృషీకేశుండు
వాయవ్యకోణమునను, వామనుం డీశానకోణమునను, వరాహుండు
భూతలంబుననను, త్రివిక్రముం డూర్ధ్వంబుననను నిల్చి నన్ను రక్షించుఁ
గాక" అను కవచమును బఠించుచు నేనే శంఖచక్రగదాధరుం డగు
నారాయణదేవుండ నని భావించుకొని ధ్యానించుచు:—

"త్వమగ్ని ర్ద్విపదాం నాథ, రేతోధాః కామదీపనః,
పరిధానః సర్వభూతానాం జీవానాం ప్రభు రవ్యయః.
అమృతస్యారణి స్త్వం హి, దేవయోని ర్వపాంపతే,
వ్యజినం హర మే సర్వం, తీర్థరాజ నమోస్తు తే."

అనుమంత్రము నుచ్చరించుచు విధ్యుక్తముగ స్నాన మాచరింపవలయు
ను. అన్యపరికారంబున సాగరస్నానంబుసేయుట పరిశస్తంభుగాదు.

నైదికమంత్రంబులచే నగ్నిమీకంబును, పూజనంబును గావించి యుషుమ్నాణమంత్రమును జపింపవలయును. అగుయుష్ణసూక్త మంత్రమేధయాగమువలెనే యఖిలపాపహారమైనది. అనంతరము తీరమునకు జేరి విశుద్ధవసనధారియై పాణాయామాచమనసంధ్యోపాసనంబునం దీర్చి భాస్కరారాధనంబు గావించి భాస్కరుని ద్రోశించియూర్ధ్వంబుగాఁ బుష్పాంజలి నిక్షేపించి యూర్ధ్వబాహుండై యాదిత్యపీఠికొఱకు కస్తూత్తరగాయత్రీమంత్రజపంబును, సౌరమంత్రజపంబును, సమాహితచిత్తంబుతో గావించి పరిదక్షిణనమస్కారంబు లాచరించి పాశ్చిమాభిముఖుడై యుపవసించి సాయంసంధ్యోపాసనంబును, దేవమానవపితృతర్పణంబులను, నామగోత్రోచ్చారపూర్వకంబుగాఁ దిలమిశ్రితజలంబులగునుదకములచే యథావిధిగఁ బితృతర్పణంబులను గావింపవలయును. దేవతర్పణానంతరముననే పితృతర్పణంబున కధికారి యగును.

శ్రాద్ధహోమాదికంబులగుక్రియలన్నియు నేకహస్తంబుచేతనే నిర్వహింపవచ్చును గాని సర్వకాలంబులయందును దర్పణముమాత్రము ముభయహస్తములతోడను గావింపవలయును. నామగోత్రోచ్చారణంబు చేసి వామతర్జనీకరంబులతో "తృప్యతాం" అను మంత్రమున జలసేచనంబు గావింపవలయును. అగ్నిహోత్రియైనవాఁడు తనశౌచీరమునం దెచ్చటనైన నంటియున్నతిలలచేఁ దర్పణంబు చేయువానికిపితృదేవతలు త్వజ్జాంసరుధిరాస్థిమూలంబున తర్పితులైనట్లుగా ససంతుష్టులు అగుదురు. కావున స్వీయాంగస్థితంబులగుతిలలతోనైనను దర్పణంబు గావింపంజనదు. అందువలనఁ గర్తకుఁగూడ మహాపాపంబు సంభవించును. భూతలంబుననుండి జలంబులయందుగాని, జలంబులయందుండి భూతలంబునఁ గాని పితృతర్పణంబు గావించుట నిషిద్ధము. అందువలనఁ బితృదేవతలకుఁ బ్రాప్తి గలుగఁజాలదు. జలంబులయందు గాని,

పాత్రంబులయందు గాని తర్పణంబు సేయంజనదు. క్రుద్ధుండైనై కొన్ని యేకహస్తంబుతోఁ గాని చేయఁగూడదు. శ్రద్ధాయుక్తుం డగువాఁడు తీరంబున నుపవసించి భూతలంబుననే తర్పణంబు విడువనలయును.

ద్విజవరులారా ! నేను పితృగణంబుల కీభూమండలము నట్టియ స్థానముగా దానము చేసి యున్నాను. కావునఁ బితృప్రీతికొఱకు భూ తలంబుననే తర్పణంబు సేయవలయును. భూతలమందే జనించి యం దే నివసించి, యందే లయంబు గాంచుచుండుట గావున భూమియం దే జలదానంబు చేయునలయును. తర్పణకాలంబున సాగ్రంబు లగు కుశలను బఱచి మంత్రంబులతో నావాహనపూర్వకంబుగా దేవపితృ తర్పణంబుల గావింపవలయును. పాచీనాగ్రంబులగుకుశలయందు దే వతలకును, దక్షిణాగ్రంబులగుకుశలయందుఁ బితృదేవతలకును దర్పణం బులు విడువవలయును.

—♦ పూజావిధి. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండు వెండియు నిట్లనియెను. ఓవిప్ర వరులారా ! ఇట్లు దేవర్షిపితృతర్పణాదుల నిర్వర్తించి యాచమనంబుచేసి వాజ్మియతుండై మహోదధితీరంబున హస్తమాత్రంబును, జతుష్కో ణంబును, జతుర్ద్వారమయంబును సుశోభనంబు నగునొకమండలమును జిత్రించి యందుఁ గర్ణికాయుతంబుగ నష్టదళపద్మంబును లిఖించి యు ష్టాక్షరమంత్రంబుచే విభుండగునారాయణు నందుఁ బూజింపవలయు ను. ఇఁక గాయశుద్ధివిధానంబు దెలిపెదను. ఉపాసకుండగువాఁడు హృదయంబునఁ జక్రిరేఖాన్వితంబగునోంకారమును ధ్యానించుచు, ఉజ్జ్వలంబును, త్రిశిఖాన్వితంబును, పాపహరంబును, చంద్రిమండల మధ్యస్థితంబును నగురాకారమును మస్తకంబున, శుక్లవర్ణంబును, సు

గా నర్చింపవలయును. మఱియుఁ బూర్వదళంబున వాసుదేవుని, దక్షి
ణదళంబున సంకర్షణుని, పశ్చిమదళంబునఁ బ్రద్యుమ్నుని, ఉత్తరదళం
బున ననిరుద్ధుని, అగ్నికోణంబున వరాహుని, నైఋతికోణంబున నర
సింహుని, వాయవ్యకోణంబున మాధవుని, ఈశానకోణంబునఁ ద్రివి
క్రముని విన్యాసంబుచేసి వాసుదేవసమ్ముఖంబున గరుడుని, వామపా
ర్శ్వంబునఁ జక్రమును, దక్షిణభాగమునఁ జక్రమును, గదను అగ్ని వా
మభాగంబునశార్ఙ్గధనువును, దక్షిణభాగంబునఁ దూణీరద్వయమును,
వామంబున ఖడ్గమును, దక్షిణమున శ్రీదేవిని, ఉత్తరభాగంబునఁ
బుష్టిని విన్యసింపవలయును. మఱియు సమ్ముఖంబున వనమాలికను,
శ్రీవత్సమును, కౌస్తుభమును, చతుర్దిశలను, చతుష్కోణంబులను దేవ
దేవునిదివ్యాస్త్రంబులను విన్యాసంబు చేయవలయును. అనంతర మూ
ర్ధ్వాధోదిశలయం దష్టదిక్పాలకులను, అనంతుని విన్యాసంబు చేసి పూ
జింపవలయును.

ఈరీతిగా మండలంబునందు దేవదేవుం డగుజనార్దనుని బూజిం
చువాఁడు నిశ్చయముగా నభిమతార్థసిద్ధుం డగును. ఇట్లు విధివిధా
నంబునఁ బూజింపఁబడుచున్నజనార్దనదేవుని దర్శించువాఁడు గూడ న
వ్యయుం డగువిష్ణుదేవుని యందు విలీనుఁడు గాఁగలఁడు. ఇట్లొక్క సా
రి కేశవు నర్చించువాఁడు జన్మజరామృత్యువిజయుండై విష్ణుపదోపగ
తుం డగును. అశ్రద్ధ సేయక నిరంతరమును నారాయణస్మరణంబు
గావించువాఁడు శ్వేతద్వీపనివాసుం డగును. ప్రణవాదినమోంతంబు
ను, సర్వతత్త్వమయంబు నగువాసుదేవనామమే యీతనిదివ్యమంత్రం
బుగా నిర్దిష్టం బయ్యెను. ఆమంత్రముచేతనే యథాక్రమంబుగ పీఠ
భవుష్పాదుల నర్పింపవలయును. అనంతరము యథావిహితక్రియం
బున ముద్రాప్రదర్శనంబు గావించి మంత్రజ్ఞుం డగువాఁ డష్టకంబుగా

సౌభాగ్యశాలియు, సత్యవాదియు, జితేంద్రియుఁడును, వేదశాస్త్రవిదుండును, యాగశీలుండు నగు వైష్ణవబ్రాహ్మణుఁడై జనించి యంతమున వైష్ణవయోగంబుచే మోక్షప్రాప్తుం డగును.

గ్రహణములు, సంక్రాంతులు, అయనపుణ్యకాలములు, వత్సరాదులు మొదలగు పర్వదినంబులయందును, ఆషాఢకార్తికమాఘమాసంబులయందలిశుభదినంబులను బురుషోత్తమక్షేత్రంబునందు దానంబులు గావించినచో సనత్యతీర్థంబులం గావించినవానికంటె సహస్రగుణఫలప్రాప్తియగును. అచ్చటఁ బితృదేవతలకుఁ బిండప్రదానంబు చేసినచోఁ బితృదేవతలు లక్షయతృప్తిం గాంతురు. ఈమాహాత్మ్యశ్రవణస్తవము పురుషార్థప్రదంబును, శ్రేయస్కరంబును, భుక్తిముక్తిప్రదంబును, ధన్యంబును, పుణ్యంబును, సర్వకామప్రదంబును, సర్వపాపహరంబును, దుస్స్వప్ననాశకంబు నైనది. ఈపుణ్యవృత్తాంతమును నాస్తికుల కెన్నఁడు నెఱిఁగింపఁదగదు. ఈపవిత్రక్షేత్రమాహాత్మ్యము లోకంబునఁ బ్రచారితంబు గావలెనని యీ సకలతీర్థంబులును సనాత్మనితంబు లగుచుండును. పుష్కరాదిసత్యతీర్థంబులును దమ యేమకనుమాపంబు లగుఫలంబులఁ బ్రసాదించుచుండును గాని యీపురుషోత్తమక్షేత్రము సకలతీర్థఫలంబులను బ్రసాదింపఁగలదు.

భూతలమునందలి సకలనదీజలంబులను సాగరంబునఁ బ్రవేశించుటచే సరిత్పతి యగుసముద్రము సర్వతీర్థశ్రేష్ఠం డగుచున్నాఁడు. కావున సర్వకామప్రదంబగుసాగరమే తీర్థరాజము. భాస్కరాభ్యుదయంబునఁ దమఃపటలముంబోలి సముద్రస్నానంబునఁ బాపసమూహంబంతయు వినష్టం బగును. ఈతీర్థరాజంబుకంటె సమంబగుతీర్థం బెందును లేదు. పరిభ్రమ డగునారాయణుండు సర్వదా సంస్థితుండై యుండు నీతీర్థరాజమునందలి గుణగణంబులను వర్ణించుటకు సమస్త లో

వ్వరున్నారు ? ఈతీర్థరాజంబుసందుఁ దోంబదితొమ్మిదికోట్ల తీర్థంబులు విరాజిల్లుచుండును. ఇందుఁ గావించు స్నాన, దాన, జప, హోమ, దేవార్చనాదు లక్షయఫలదాయకంబు లైనవి.

—♦ పంచతీర్థమాహాత్మ్యము. ♦—

మునివరులారా ! సముద్రస్నానానంతరంబున యజ్ఞాంగసంభవంబగుతీర్థంబును సేవింపవలయును. అందుఁ బరమపావనం బగునిందవ్యమ్మనసరోవరము గలదు. ధీమంతుం డగువాఁడు శుచియై, యాచమనంబుచేసి మనంబున హరిధ్యానంబును, జలస్పర్శంబును గావించుచు —

" అశ్వమేధాంగసంభూత, తీర్థ సర్వాఘనాశన,
స్నానం త్వయి కరో మ్యద్య, పాపం హర నమోస్తు తే. "

అను మంత్రమున్ నుచ్చరించుచు విధిపూర్వకముగ స్నానంబును, దేవర్షిపిత్రృగణంబులకుఁ దిలతర్పణంబును, బిత్రృదేవతలకుఁ బిండప్రదానంబును, బురుషోత్తమునకుఁ బూజనంబును గావించినచో శతాశ్వమేధఫలలాభంబు నందుటయే కాక, లక్షకులమునందు సప్తపురుషాంతరములపూర్వులను, సప్తపురుషాంతరములవఱకును దనతరువాతివారిని విష్ణులోకప్రాప్తులం గావించును.

ఈవిధముగా నేకాదశీదినంబున నుపవసించి పంచతీర్థకృత్యంబులను నిర్వర్తించి జ్యేష్ఠపూర్ణిమయందు పురుషోత్తమసంవర్గసంబు గావించుటవలనఁగూడఁ బూర్వోక్తఫలలాభం బగును. మాఘాదిపుణ్యమాసంబులకంటె నిందు జ్యేష్ఠమాసమును విశేషించి చెప్పుటకుఁ గారణమేమనిన — ఈభూతలమునందలి సరిత్తులు, సరోవరములు, పుష్కరిణులు, తటాకములు, వాపీకూపహ్రదులు, నదులు, సముద్రములు మొ

దలగు సకలత్రైలోక్యమును జేష్టాదేవియే యయి మహాబలముతో నొకనిర్ణయం బువటికును, బురుషోత్తమునకొకరింబు నుద్భవింపం బ్రారంభించుచుండును. కావున నాసమయ, మీవు, దేవతాసమ్మతమునను ఇష్టదేవతాలమునం చే యుద్ధము నిర్వర్తించుట యుక్తమగునవధారింపుము. జ్యేష్ఠ శుక్లదశమి మొదలు పదిదినములను మాంసంచయించి గాపును పరిహార యనునామ ముచే విఖ్యాతం బైనది.

సరోత్పన్నమందిరము జ్యేష్ఠదేవత సకలనియమం నియమితచిత్తంబు తో బలరామకృష్ణులను, మహాప్రభావశీలిని, సేవించువారిని సమస్తపాపవి ముక్తుంచును, సిద్ధార్థకప్రయోగంబు జరుగును. ఈ వ్రతాచరణంబునను, ది వ్రీణాయనంబు నందు మాఘమాసం దుష్టస్వప్నం బయిదుఃఖఫలంబాయక పోవును. సా లుసమాసంబుం బురుషోత్తమునందు మనసు గోవించుని మహాలాభాసాదనమైన మును దర్శించుటవలన గోవిందసాంనిధ్యంబగుటం జేసును. నిష్ణువంబుల యందు యథాపూర్వముగా నిశ్చలభక్తి బ్రవర్తిల్లు బలరామకృష్ణులను, సుభ ద్రాదేవిని సంసర్గించువానికి సమస్తమనోరథంబులనును దప్పక ఫలంబును ము త్తమఫలలాభంబు గలుగును. ధనచర్చితుండగుపరిక్షిత్తుపై సమస్తరిపుసమూహంబులవాడి మహాశక్తులోకపాలిస్తుం డగును. జ్యేష్ఠమాసంబున, జ్యేష్ఠానక్షత్రయుక్తంబగుదినంబున బురు షోత్తమని సేవించువానికి తనయింటిలంబున నేకవింశతిపురుషాంతరముల వారి కూర్ధ్వగతిని గల్పించి తాను విష్ణులోకపాలిస్తుండగును.

—♦ మహాజ్యేష్ఠాపరిశంస. ♦—

మునివరులారా ! రాశీసప్తత్రయాదిదేవోగానుసారంబుగా మహా జ్యేష్ఠాపుణ్యకాలము తటస్థించినప్పుడు సరయూస్నానపూర్వకముగా బురు షోత్తమక్షేత్రయాత్ర నిర్వర్తించుట మానవుల కందరికిని నవశ్యకర్త

వ్యము. ఆదినఱబునకుఁ బురుషోత్తమయాత్ర చేసి రామకృష్ణులను సంభావించి పర్షించు వాఁడు ద్వాదశయాత్రాఫలము కంటె నధికఫలలాభంబు నందఁగలఁడు. పర్యాగయు, కురుక్షేత్రము, నైమిశారణ్యము, పుష్కరము, గయ, గంగాద్వారము, కుశావర్తము, గంగాసాగరసంగమము, కోకాముఖము, సూకరము, మథుర, మరుస్థానము, సాలగ్రామము, వాయుతీర్థము, మందరము, సింధుసాగరము, పిండారకము, చిత్రకూటము, పర్భాసము, కనఖలము, శంఖోద్ధారము, ద్వారక, బదరికాశ్రమము, లోహకుండము, అశ్వతీర్థము, సర్వపాపప్రమోచనము, కమలాలయము, కోటితీర్థము, అమరకంటకము, లోహార్గళము, జంబుమార్గముసోమతీర్థము, పృథూదకము, ఉత్పలావర్తకము, పృథుతుంగము, కుంజకము, ఏకామ్రకము, కేదారము, కాశి, విరజ, కాలంజరము, గోకర్ణము, శ్రీశైలము, గంధమాదనము, మహేంద్రము, మలయము, వింధ్యము, పారియాత్రము, హిమాలయము, సహ్యము, శుక్తిమంతము, గోమంతము, అర్బుదము, గంగ, యమున, సరస్వతి, గోమతి, బ్రహ్మపుత్ర, గోదావరి, భీమరథి, తుంగభద్ర, నర్మద, తాపి, పయోష్ణి, కావేరి, శిప్ర, చర్మణ్వతి, వితస్త, చంద్రభాగ, శతద్రు, బాహుద, ఋషికుల్య, కుమారి, విపాశ, దృషద్వతి, సరయు, నాకగంగ, గండకి, మహానది, కౌశిక, కరతోయ, త్రిస్రోత, మధువాహిని, వైతరణి మొదలగుగా గల భూతలమునందలి యెల్లతీర్థంబులును, సర్వక్షేత్రములును, సర్వసాగరంబులును, సర్వశైలంబులును, సర్వనదీనదంబులును సందర్శించి సేవించినఫలంబును, సూర్యగ్రహణాదులయందుఁగావించిన మహాదానాదులవలనఁ గలుగుపుణ్యఫలంబునుగూడ నొక్కసారి మహాజ్యేష్ఠపున్యకాలంబున శ్రీకృష్ణసందర్శనము గావించినంతనే సిద్ధింపఁగలదు.

కావున నే యష్టమీ స్నానమునుగూర్చి వ్రతోపవాసాదులు గూడ నవశ్యకాలంబున బురుషులు గావింపనగునని చెప్పుచున్నాడను. అదియుం బున శ్రీసుభద్రారామకృష్ణులను సేవించినవారికి విష్ణుసాయుజ్యంబు గలుగును. అట్టిపుణ్యాత్ములు ప్రభాతకాలంబునందు విష్ణులోకంబున సకలభోగంబుల ననుభవించుచుండి యనంతరము మహర్లోకంబున ఁ జతుర్వేదపారగులుండుదురు, స్వధర్మనిరతులుం దగు బ్రాహ్మణులం బుట్టి శాంతులుండుదురు, శ్రీకృష్ణభక్తులుండుట్ చేయనంతంబున నిష్టసిద్ధులుగా వలంబనంబుచే ముక్తులం డగుదురు.

—♦ కృష్ణస్నానసమాపకథ్యము. ♦—

అని చెప్పి బ్రహ్మదేవుండు మఱియు నిట్లనియెను. మునిశ్రేష్ఠులారా! సర్వపాపహరంబును, పుణ్యప్రదంబునగు శ్రీకృష్ణబలరాముల యు,సుభద్రాయొక్కయుస్నానసవృత్తాంతమునుజెప్పెదనాకర్ణింపుడు. జ్యేష్ఠమాసంబునఁ బూర్ణిమాతిథియందుఁ జంద్రైవతం బగునక్షత్రమున హరిస్నానము ప్రశస్తమైనది. తత్కాలంబున నందున్నకూపము సర్వతీర్థమయంబును, నిర్మలంబు నై యుండును. అప్పు డచ్చట భోగవతి సాక్షాత్కరించి యుండును. కావున శ్రీరామకృష్ణులను సుభద్రాదేవిని నభిషేకించుటకై యాకూపమునుండి హేమకలశంబులచే జలంబులను గొని తెచ్చి పిమ్మట దేవతామూర్తులకు స్నానార్థమై పతాకాభిశోభితంబును, సుదృఢంబును, సుశుభసంచారంబును, నస్రృపుష్పాలంకృతంబును, విస్తీర్ణంబును, ధూపధూపితంబును, శ్వేతవస్త్రావృతంబును, మాంగల్యకహారాలంకృతంబు నగు మంచమైన, శ్రీరామకృష్ణులను, వారి సముమ సుభద్రాదేవిని సంస్థాపించి వివిధవిచిత్రమంగళధ్వనులతోడను, బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రావి శతసహస్రసహస్ర స్త్రీపురుషజనంబులు

అప్పుడు కింపురుషాదులు గానము చేయుచుండిరి. అప్సరోగణంబులు నృత్యము చేయుచుండిరి. దేవదుందుభులు శబ్దాయమానము లగుచుండెను. సురభితలానిలంబులు వీచుచుండెను. మేఘములు గగనమునుండి పుష్పంబుల వర్షించుచుండెను. మునులును సిద్ధచారణాదులును, జయధ్వనులు గావించుచుండిరి. ఇంద్రాదిదేవతలును, సకలర్షులును, పిశ్యగణంబులును, బ్రజావతులును, మతియు స్వర్గవాసులగు సకలదేవతలును మంగళమయంబు లగు సభిషేకద్రవ్యములతో నగూఢ సచ్ఛాటికి వచ్చి యుండిరి.

ఇంద్రుడు, విష్ణుడేస్వరుడు, సూర్యచంద్రులు, ధాత, యు, విధాతయు, అనలుడు, అనిలుడు, పూషుండును, భగుండును, అర్యముండును, త్వష్టయు, అంశుండును, వివస్వంతుండును, పర్జన్యులగు మిత్రాదిత్యులును, రుద్రులును, వసువులును, అశ్వినీకుమారులును, విశ్వేదేవతలును, మరుత్తులును, సాధ్యులును, పిశాచగణంబులును, గంధర్వులును, యక్షరాక్షసోరగంబులును, అప్సరోగణంబులును, దేవర్షులును, బ్రహ్మర్షులును, రాజర్షులును, వాలఖిల్యులును, భృగ్వంగిరాది సప్తపితృదేవతలగు మహర్షులును, విద్యాధరులును, దైత్యగణంబులును, దానవులగువారుగూడ గలసి బ్రహ్మదేవుండును, సప్తర్షులును, సనకాదులును, గిరిగణంబులును, ఋతువులును, మూర్తిమంతంబు లగు నదీనదీసంఘంబులును, పవిత్రతీర్థంబులును, సముద్రంబులును, హ్రదంబులును, కల్పలతలు, దివ్యౌషధులును, మహాస్త్రంబులును దేవమాతయగుదితియు, ప్రతిసర్గసంహారకర్తలగు దేవులును, ఉమాశచీదేవులును, సినీవాలి, అనుమతి, కుహూ, రాక, ధిషణ మొదలగు దేవపత్నిగణంబులును, సోమసంఘంబును, వింధ్యంబును, మేరువును, సానుచరం బగు నైరావతంబును, కల్పవృక్షోపశోభితంబులును, ఋతు

వులును, దివారాత్రింబులును, సంవత్సరంబులును, ఊహ్యాశ్చ్యింబును, నాగేంద్రుండును, నామనుండును, అరుణుండును, గరుడుండును, సకలంబులగు నోషధులును, భగవానుం డగు ధర్మదేవుండును, కాలుండును, యముండును, మృత్యువును, యనూనుచరులును దత్కాలంబున బురుషోత్తమదేవుని యభిషేకదర్శనార్థమై విచ్చేసి యుందురు.

వారందఱును మంగళకరంబులగు సకల ద్రవ్యములం గైకొని భూతలగతులై వచ్చి సపుష్పంబులగు కాంచనకలశంబులతోఁ బవిత్రసరస్వతీజలంబులచేతను, దివ్యంబులగునాకాశగంగాజలంబులచేతను, రామకృష్ణుల కభిషేకంబు గావింతురు. అప్పుడు వివిధంబులగు నానేకదివ్యవిమానములు వరుసలుతీరి యంబరభాగంబున సంచారము నేయుచుండును. అవియన్నియును దివ్యపతాకాభిశోభితంబులును, నృత్యగీతవాద్యాదులచే విలసితంబులునై శోభిల్లుచుండును. ఈవిధముగా నవ్వుడు శ్రీరామకృష్ణులకును, సుభద్రాదేవికిని గూడ నభిషేకంబు గావించి హర్షోత్ఫుల్లహృదయములతో నింద్రాదిదేవతలందఱును పురుషోత్తమదేవునిం గూర్చి

" జయ జయ లోకపాల భక్తరక్షక, జయజయ పరిణతవత్సల,
జయజయ భూతచరణ జయజయాదిదేవ బహుకారణ,
జయజయ వాసుదేవ, జయజయాసురసంహారణ,
జయజయ దివ్యమాన, జయజయత్రిదశవర,
జయజయ జలధిశయన, జయజయ యోగివర,
జయజయ సూర్యనేత్ర, జయజయ దేవరాజ,
జయజయ కైటభారే, జయజయ వేదవర,
జయజయ కర్మరూప, జయజయ యజ్ఞవర,
జయజయ కమలనాభ, జయజయ శైలచర,

జయజయ యోగశాయిన్, జయజయ యోగధర,
జయజయ విశ్వమూర్తే, జయజయ చక్రధర,
జయజయ భూతనాథ, జయజయ ధరణీధర.
జయజయ శేషశాయిన్, జయజయ పీతవాసో,
జయజయ సోమకాంత, జయజయ యోగవాస,
జయజయ దహనవక్త్ర, జయజయ ధర్మవాస,
జయజయ గుణనిధాన, జయజయ శ్రీనివాస,
జయజయ గరుడగమన, జయజయ సుఖనివాస,
జయజయ ధర్మకేతో, జయజయ మహీనివాస,
జయజయ గహనచరిత, జయజయ యోగిగమ్య,
జయజయ మధునివాస, జయజయ వేదవేద్య,
జయజయ శాంతికర, జయజయ యోగిచింత్య,
జయజయ పుష్టికర, జయజయ జ్ఞానమూర్తే,
జయజయ కమలాకర, జయజయ భవవైద్య,
జయజయ ముక్తికర, జయజయ విమలదేహ,
జయజయ సత్త్వనిలయ, జయజయ గుణసమృద్ధ,
జయజయ యజ్ఞకర, జయజయ గుణవిహీన,
జయజయ మోక్షకర, జయజయ భూశరణ్య,
జయజయ కాంతియుత, జయజయ లోకశరణ,
జయజయ లక్ష్మీయుత, జయజయ పంకజాక్ష,
జయజయ సృష్టికర, జయజయ యోగయుత,
జయజయ యాతసీకుసుమశ్యామదేహ,
జయజయ సముద్రవిస్తృదేహ,
జయజయ లక్ష్మీపంకజ షట్చరణ,

జయజయ భక్తనశే, జయజయ శ్రీకాంతే,
జయజయ పరమశాంతే, జయజయ పరమసార,
జయజయ చక్రినర, జయజయ భోగియుతే,
జయజయ నీలాంబర, జయజయ కాంతికర,
జయజయ మోక్షనర, జయజయ కలుషహార.
జయ కృష్ణ జగన్నాథ, జయసంకర్షణానుజ
జయ పద్మపలాశాక్ష, జయ వాంఛాఫలప్రద.
జయ సులావ్యక్తోరస్క, జయ చక్రిగదాధర,
జయ పద్మాలయాకాంత, జయ విష్ణో నమోస్తుతే. "

అని యనేకవిధంబుల స్తోత్రిసాతంబు గావించుచు నంబరతలం బునంనుండి శ్రీకృష్ణబలరాములనును, సుభద్రాదేవికిని బ్రణామంబు లం గావించి తమతమనివాసములకుం బోవుచుండ. అప్పుడు గగనభా గంబంతయుదివ్యపతాకాభిశోభితంబులును, రత్నకాంతుల్పిక్తలంబులు నగు సువర్ణవిమానములచే నిండి యుండును. ఆసమయంబున భూలో కవాసులందఱును, బురుషోత్తమబలరామసుభద్రలను దర్శించి యవ్య యపదప్రాప్తు లగుదురు. మంచముపై బలరామసుభద్రాసహితుండై యున్నపురుషోత్తమని దర్శించువారికి నిరామయపదంబు లభించు న నుట కెట్టిసంశయమును లేదు.

మునివరులారా! సుభద్రాబలరామసహితుండగుశ్రీకృష్ణుని దర్శిం చినచో బుష్కరక్షేత్రంబున శతసహస్రగోదానములు గావించిన ఫ లంబు సిద్ధించును. మంచస్థుండగుశ్రీకృష్ణదేవుని దర్శించినచో శతకన్యాదానఫలంబు లభించును. శతనిష్కపరిమితంబగుస్వర్ణదానం బును, సహస్రగోదానంబును, విధివిహితం బగుభూదానమును, అతి థుల కన్నదానంబును, వృషోత్సర్జనంబును, గ్రీష్మకాలంబున జలదా

నంబును, తిలాధేనుదానంబును, గజాశ్వనిష్కదానంబులును, చాంద్రా
యణవ్రతానుష్ఠానంబును, జలధేనుదానంబును, ఏకమాసోపవాసంబును
గూడ శ్రీకృష్ణసందర్శనంబుతో సమానములు గాఁజాలవు.

వేయిమాట లేల ? సమస్తతీర్థంబులును, సమస్తవ్రతంబులును,
సమస్తదానంబులును గావించుటకంటె నొక్కసారి మంచస్థులగు శ్రీకృ
ష్ణబలరాములను సుభద్రాదేవిని దర్శించుటయే యధికఫలప్రదం బగు
చున్నది. స్త్రీపురుషు లెల్లరును బురుషోత్తమసందర్శనం బు సేయవల
యును. అట్టివారికి సర్వతీర్థసంసేవనఫలంబు సిద్ధించును. కృష్ణాభి
కానంతరమున నాజలంబును శిరములం దాల్చినచో, నంధ్యలును,
మృతాపత్యలును, దుర్భగలును, గ్రహపీడితలును, భూతావిష్టలును,
[illegible]రింతలును సగుణమణీమణి లభీష్టఫలలాభంబు నొందుదురు.
అబలంబుల సభిమిస్థలగువారి కోరినకోరిక లన్నియును సిద్ధించును.
భూతలమునం గలయెల్లతీర్థజలంబులును గలసి యాస్నానదేనజలంబున
మోడశాంశఫలంబున్నై నను గల్పనీయంబులను. కాపున శ్రీకృష్ణస్నానావశి
ష్టజలంబులచే నెట్టిస్నానము సభిషేచనంబు చేసికొనుట శ్రేయోదా
యకము.

స్నానాంతరంబు దక్షిణాభిముఖుఁడై పేండారకమున్న శ్రీకృష్ణదేవు
ని దర్శించువారు బ్రహ్మహత్యాదిసర్వపాపంబులనుండియు ముక్తులగు
దురు. అట్టివారికి ముముక్షుకు భూప్రదక్షిణంబు గావించినఫలంబు
లభించును. భూతలమునందలి సకలతీర్థములను సేవించుట, బదరికాశ్ర
మంబు పోయి నారాయణుని దర్శించుట, పరుక్షేత్రంబునను, గం
గాద్వారమునందును, స్నానదానాదులంగావించుట, మాసుమాసం
బున బ్రహ్మహత్యాత్ర గావించుట, మహాభిషానం బగుకార్తికంబున
బుష్కరగమనంబు సేయుట, గంగాసాగరసంగమంబున స్నానదానం

బు లాచరించుట, సంగాయసునాసరస్వత్యాది పుణ్యనదులయందును, బుణ్యసరోవరంబులయందును సవగాహనం బొనరించుట సూర్యచంద్రాదిగ్రహణంబులయందు విధిధ్వానంబులు సేయుట మొనలగువాని వలన లభించుపుణ్యఫలంబంతయును, శ్రీకృష్ణదేవునిదర్శనాభిముఖయాత్రాదర్శనమువలన లభింపఁగలదు. పేయేల ? వేదశాస్త్రపురాణాదులయందు మహర్షులచే బ్రకటింపఁబడిన తంబులగు సకలపుణ్యకర్మంబులకును లభించుఫలంబంతయును బలరామసుభద్రాసహితంబుగా దర్శనాభిముఖయాత్రం గావించు శ్రీకృష్ణుని దర్శించినంతమాత్రమున గలతలామలకంబు గాఁగలదు.

—♦ గుండియాత్రామాహాత్మ్యము. ♦—

శ్రీకృష్ణబలరాములును, సుభద్రాదేవియు రథారోహణంబు గావించి గుండియాత్ర చేయుచుండఁగా దర్శించువారు విష్ణులోక ప్రాప్తి లగుదురు. ఆగుండియామండపంబున సప్తాహపర్యంతమును వేం చేసియున్నయాదివ్యమూర్తులను సేవించువారికి సర్వాభీష్టసిద్ధి యగును.

ఋషిపతులారా ! పూర్వకాలంబున సంప్రద్యుమ్నుఁడు మొదలుగాఁ గలపుత్రులందఱు తనకు పౌత్రులందఱు బ్రతిష్ఠించియున్నపురుషోత్తమదేవుఁడు గాంచి దేవదేవా ! మదీయంబగుసరోవరతీరంబున బ్రతివత్సరంబును సప్తాహపర్యంతమును భవదీయం బగుయాత్రోత్సవంబు గుండియాత్రాభిధానంబున సువిఖ్యాతం బగుంగాక ! అని ప్రార్థించుటయుఁ బ్రసన్నుఁడగుపురుషోత్తమదేవుండు మహారాజా ! నీసరోవరతీరంబున సప్తాహంబువఱకును మదీయంబగుగుండియాత్రోత్సవంబు గాఁగలదు. అప్పుడు మండపస్థితుండ నగుననన్నును, బలరామదేవుని, సుభద్రాదేవిని సమాహితచిత్తులై గంధపుష్పధూపదీపనైవేద్యాదులతోడను పరిణామప్రదక్షిణజయ

[illegible] చువారు బ్రహ్మప్రోయ[illegible] ను, స్త్రీలైన
ను, బుషులైనను సర్వాభీష్టసిద్ధి లగుపురు. అట్టివారికి దుర్లభం
గువాంఛిత మేదియు నుండదు.

అనిదేవదేవుండగుపురుషోత్తముం డనుగ్రహించుటయు, రాజ
శ్రేష్ఠుండును, శ్రీనుండైన నగుపురుషోత్తమున్నిండు కృతార్థుండయ్యె
ను. కాపున సర్వవిధంబులను బ్రియుల్మించి శ్రేయస్కాముం డగునాఁ
డు గుండివామండవంబున సర్వకామప్రదాత యగుపురుషోత్తమదేవుని
సేవింపవలయును. ఆసమయంబున బురుషోత్తమసందర్శనంబువలన సక
త్రునకు సంతానంబును, నిర్ధనునకు ధనంబును, రోగి కారోగ్యంబును,
గన్యకు ననుకూలపరిపూర్ణ యగుటయే కాక, ఆయువును, గీర్తియు,
యశంబును, మేధయు, బలంబును, విద్యయు, ధృతియు, రూపయౌవన
సంపత్తులును సర్వోత్తమాభీష్టభోగంబులనుగూడ లభించును. ఆపు
ణ్యంబున, తొల్లిపుణ్యంబున గుండివాయాత్రోత్సవసమయంబునఁ బురు
షోత్తముని సేవించువారి కశ్వమేధాదికఫలలాభంబు సిద్ధించును. అట్టి
వారు తమకులంబునఁ దమపూర్వుల నేమంతరంబులవారిని, మెనుపు
నేమంతరంబులవారిని దరింపఁ జేయుటయే కాక దివ్యవిమానారూఢులై
వ్యాప్తరస్థానయమానులై నిష్టలోకంబునఁ బ్రీతిమీఱి యమరులు సిద్ధ
భోగంబుల ననుభవించుచుఁ బ్రళయకాలంబువఱకు నుండి యమరత్వ
ము మర్త్యలోకంబునఁ జతుర్వేదులగుబ్రాహ్మణులై మనుజ జన్మం
బైష్ణవయోగంబుచే మోక్షమును గాంచఁగలరు.

—♦ ద్వాదశయాత్రామాహాత్మ్యము. ♦—

మునిశేఖరులారా ! ఊర్ధ్వానంబునందును, భూర్భువరంబునందును,
విష్ణునంబునందును, గుండివాయాత్రాసమయమునందును బురుషోత్తమ

ని సేవించువారు సర్వాభీష్టసిద్ధులై పదుగురల్పుకెందుర్కును పరిపాలించునం తకాలమువఱకును విష్ణులోకంబున సమస్తభోగంబుల ననుభవింపఁగలరు. జ్యేష్ఠమాసంబునఁ బురుషోత్తమయాత్రగావించువారు కల్పాంతంబువఱకును విష్ణులోకంబున సుఖనివాసులై యుందురు.

మానవులు విధ్యుక్తముగా ద్వాదశయాత్రలను గావించి యనంతరము యథావిధిగఁ బాపనాశినీప్రతిష్ఠం గావింపవలయును. జ్యేష్ఠమాసంబున, శుక్లపక్షంబున నేకాదశియందు నిర్మలచిత్తంబుతో శుచియై పవిత్రింబగుజలాశయంబునకుం బోయి శుద్ధుండై యాచమనంబు చేసి సర్వతీర్థావాహనం బొనరించి నారాయణుని ధ్యానించుచు విధివిహితముగా స్నానము చేసి [illegible] ధౌతవసనధారియై సూర్యాభిముఖంబుగ [illegible] నిఖిలపాపహారిణియు, పావనియు, [illegible] గూర్చి యష్టోత్తరశతపర్యాయములు మఱ్ఱిపండు [illegible] హితుండై పుణ్యమయంబు లగుసౌరమంత్రములను బఠించుచు వాది త్యునకు ముమ్మాఱు ప్రదక్షిణంబును, ప్రణామంబును గావింపవలయును.

బ్రాహ్మణాదివర్ణత్రయంబునకును స్నానజపవిధానంబులు వేదమునందు నిర్దేశింపఁబడి యుండెను. కాని స్త్రీశూద్రాదులకుమాత్రము మఱ్ఱివేదోక్తవిధులు లేవు. ఏనైనను. మహానభావముతోఁ బురుషోత్తమస్థానమునఁ బ్రవేశించి కరపాదప్రక్షాళనంబును, ఆచమనంబును ఘృతక్షీరమధుగంధోదకంబులచేతను, జందనజలంబులచేతను భక్తిపూర్వకంబుగాఁ బురుషోత్తమదేవు నభిషేకించి, వస్త్రసమర్పణంబు చేసి చందనాగురుకర్పూరకుంకుమాదులచే విలేపనంబును, కమలమల్లికాదికుసుమంబులచేఁ బూజనంబును, ధూపసేవనంబును, ఘృతపాయసాదులచే

ధ్వాదశదీపదానంబును, పాయసాపూపమోదకాది శ్రేష్ఠపదార్థంబుల చే నైవేద్యంబును, ఫలదానంబును గావింపవలయును. ఈవిధముగా బంచోపచారంబులచేతను దేవదేవు నర్చించి "నమఃపురుషోత్తమా య" అనుమంత్రమును, అష్టోత్తరశతవర్యాయములు జపంబు చేయ వలయును.

అనంతరము భక్తిపూర్వకంబుగా

"నమస్తే సర్వలోకేశ, భక్తానా మభయప్రద
సంసారసాగరే మగ్నం, త్రాహి మాం పురుషోత్తమ.
యాస్తే మయాద్య స్వప్నాంత యాత్రాయాం, దుష్టస్వప్న నగత్పతే,
పరిహారాయ తస్య గోవింద, సంపూర్ణాస్తు భవంతు మే."

అని ప్రార్థించుచుండ బురుషోత్తమును దేవుని బ్రసన్నుం గావించు కొని దంతధావనాదులు గావించి దేవగురుదేవుల క్షేమసంభాషణంబును జేయ గావున గురుదేవునుగూడ బుష్పవస్త్రాభరణాదులచే భక్తిభావంబున నర్చింపవలయును.

పిమ్మట ప్రాతఃకాలసంధ్యాదులు దీర్చి దేవదేవు పరిభాగంబున వినిహితపుష్పం బులచే నొకసిచిత్రమండపమును గల్పించి మాణిక్యసింహాసనంబులచేత ను, ధ్వజపతాకాతోరణములచేతను రాత్రియందలియును జాగరణంబుచేసి నిర్మలాకాశంబున చంద్రోదయమందు దేవపూజాద్రవ్యములను, వ్రతసంభారములు ను, ఖలిహారార్థాన్నమును, దీపోద్యోతములను, శ్రీత్రిరాత్రియులు నగు నాల్గినిధులు [illegible] యమర్చించి పూర్వదినంబువలెనే పుణ్యస్త్రీ [illegible] నిర్వర్తించి యనంతరము బ్రాహ్మణులు [illegible] వాటిక గోసువర్ణచక్రప్రదానకాలస్త్ర ధనాదులను దానము చేయనెలయును. బ్రాహ్మణులు లేనిచో సంతుష్టులైన చో గోవిందుండును సంతుష్టుండు నగును. పిమ్మట నాచార్యునిగూడ

నిష్ఠ యర్చించి కాంస్యపాత్రంబున సంతర్పితునిం గానింపవలయును. అనంతరము నివమంత్రితు లగుబ్రాహ్మణులకు పాయసాదులు, పక్వాన్నములు, గుడఘృతమిశ్రితంబు లగువివిధభక్ష్యభోజ్యలేహ్యపానీయంబులను సమర్పించి వారిని సంతర్పితులుగ గావించి యథాశక్తి వస్త్రాభరణాదులతో వారికి జలపూర్ణకుంభదానంబులు చేయవలయును. అట్లు విప్రవర్గంబును బూజించినపిమ్మట విష్ణుతుల్యుండును, జ్ఞానప్రదుండును నగుగురుని గూడ నిష్ఠ పూజించి—

"సర్వవ్యాపీ జగన్నాథః. శంఖచక్రగదాధరః
అనాదినిధనో దేవః, ప్రీయతాం పురుషోత్తమః."

అను మంత్రమును బఠించుచు గురుబ్రాహ్మణులకు ముమ్మ్రొక్కి పరిదక్షిణంబును, ప్రణామంబులను గావించి భక్తిభావంబుతో వారిని వీడుకొలుపుచు సీమాంతంబువఱకును వారి ననుగమించి మరల నమస్కారంబు చేసి సెలవుగైకొని వచ్చి దీనులును, భిక్షుకులు, నన్నార్థులు నగువారిం దనిపి, బంధువులు, స్వజనులు, సహోపాసకులు నగువారితోఁ గలసి తానును భుజింపవలయును.

ఇట్లు నిశ్చలభక్తిభావముతోఁ బురుషోత్తము నారాధించు స్త్రీ లైనను, పురుషులైనను సహస్రాశ్వమేధఫలంబును, శతరాజసూయఫలంబును గాంచుటయేకాక తమవంశమునం దతీతానాగతశతపురుషాంతరంబుల నుద్ధరించి స్వర్గపాత్రులై సర్వలక్షణసంపన్నులును, సర్వకామసంసిద్ధులును, దివ్యమూర్తులును, నిత్యయౌవనసమంచితులును, సద్గుణాలంకృతులును, గంధర్వాప్సరోగణస్తూయమానులునై యాదివ్యసన్నిభంబగు దివ్యవిమానము నధిరోహించి యనాయాసంబుగ నఖిలలోకసంచారంబు గావించుచు శతకల్పంబులవఱకును, విష్ణులోకంబున సకలోపభోగంబుల ననుభవించుచుందురు. అట్టివారు విష్ణుపే

ప్రపంచంబులి శంబుచక్రాగదాంగంబులను, చతుర్భుజంబులై పరమాసంతర
బున బేనతాసనాసీనంబుగ యమ్మహాప్రభావంబు గాంచుచుండ జిరకా
లంబుండి యనంతరమున సచ్చిదాత్మకానందనిత్యనిరంతరాభిన్నం బగుబ్రహ్మ
పదంబుఁ జేరి యవ్వల నవతీర్ణంబుగావలయు విధిగంబుల నన
భవించుచు నసంఖ్యములుగాను, మహాకల్పాయుష్కంబు
ను, బహుదివ్యవిమానసంచారంబులంబును, సచ్చిదాత్మకానందనిత్యతా ని
వ్యంబును సాధించుచున్నంబుగ బ్రహ్మలోకంబు యమ్మహాకల్పంబులవరకు
నందనేకభోగంబుల ననుభవించి ప్రమథముగా నాలోకంబును వ్యాప్తికాల
పర్యంతమును, బ్రాజాపత్యలోకంబును వ్యాప్తికాలపర్యంతమును, ఇంద్ర
లోకంబునఁ బండ్రాండ్రకల్పంబులపర్యంతమును, సురలోకంబునఁ బ్రతా
రింశత్కల్పంబులపర్యంతమును, సుధాలోకంబునఁ బ్రతాకాలంబు
ను, యింద్రలోకంబున నిరువదియేడ్వేలకల్పంబులును, ఐరావతలోకంబున బ్ర
కల్పంబులును, మనుష్యలోకంబున నూటయిరువదికల్పంబులును నుండి తిర్యగ్లో
ర్గభంబులను బశుపక్షిసరీసృపంబులు మొదలుగాఁ గలయధమజాతులను
న ధార్మికంబును, బాపిష్ఠంబును, మహాదుష్కృతంబును, వ్యాధాలంబ్యకృతం
డు నగుచాండాలుని కుక్షి నుదయించి, యాయుష్యంబు నిరయంబులు
లగుబహుయమయాతనలు నొందుచు నాయాసంబులోకంబునఁ జే
యష్టోపభోగంబులు ననుభవించి మానవుని కుక్షియందు నాలుగ్గ
ణసంపన్నంబుగ బ్రాహ్మణ [illegible] నాశ్రమ
చి మున్నుండుగాక. మహాత్మా! ఇది నీకు బ్రహ్మ బుధుఁ
త్రాఫలమున్నది.

మునీంద్రా! [illegible] మ
స్వరంబున,

ముంగూర్చి చెప్పెదను. సర్వాశ్చర్యమయంబును, వైకుంఠపూజితంబును, బుణ్యస్థానంబు నగువిష్ణులోకము సర్వలోకంబులయందును శ్రేష్ఠమైనది. అందుఁ బారిజాతాశోకపనసనారికేళపున్నాగచందనవకుళసహకారచందనాదివృక్షంబులును, మాలతీమల్లికాద్రాక్షాదిలతలును సర్వర్తుఫలపుష్పసమంచితంబులై శోభిల్లుచుండును. మతియు ననేకవిధంబులగుపుష్పసరిమళంబులచేతను, కలవిహంగకలాలాపంబులచేతను మందమలయానిలంబులచేతను నందలియుపవనంబులు విలసిల్లుచుండును. కమలేందీవరమండితంబులగుజలాశయములయందు హంసకారండవచక్రవాకాదిజలవిహంగములు మధురాలాపంబులు సేయుచు విహరించుచుండును. అందలి కాంచనమయంబు లగుదివ్యవిమానశ్రేణులకు లెక్కయే లేదు. అవియన్నియు నానారత్నభూషితంబులును, అప్సరోగణాలంకృతంబులును, గంధర్వగీతవిలసితంబులునై, హేమమయశయ్యాసనంబులతోడను, నానాభోగ్యపరికరంబులతోడను దద్దుణాదిత్యప్రభల దెసల వెల్లివిరియఁజేయుచు శోభిల్లుచుండును. అవి సమున్నతచిత్రపతాకాలంకృతంబులును, ముక్తాహారభూషితంబులును, వివిధకుసుమగంధామోదితంబులును, చందనాగురుధూపితంబులును, మంగళవాద్యముఖరితంబులును, కింకిణీజాలశోభితంబులును, మనోజవంబులు నాలోకరమణీయములు నై యుండును.

అట్టివిమానములనధిరోహించి లోకపూజ్యంబగునవిష్ణులోకంబున సుందరీసహితులగుసురగణంబులు సర్వదా సుఖవిహారంబులు గావించుచుందురు. పీనోన్నతవక్షోభాగలును, సూక్ష్మనలగ్నలును, చంద్రవదనలును, మదమాతంగగమనలు నగుగంధర్వకామినులును, అప్సరోయువతులును పురుషోత్తముని బరివేష్టించి రత్నఖచితంబు లగుస్వర్ణదండములు గలచామరంబులచే వీచుచుండుదురు. యక్షవిద్యాధరసి

ద్ధగంధర్వాప్సరులమనోజ్ఞగీతవాద్యములచే నాభ్యానమాత్ర్యవసుధను సర్వదా సన్నిధ్వనితం బగుచుండును. పుణ్యాత్ములకాత్మానుసదృశభోగసం పదలం దనిత్యనివాసంబై యది.

దక్షిణోదగ్దిగంబునం గలనటమున నిందుసాంబు డింతి భాగవానుడును, బుండరీకాక్షసంజ్ఞుడును, విష్వక్సేనాఖ్యుడు మనుచోక్తి నుండి సంతతి చి సేవించువారు సూర్యప్రకాశంబులకన్నను నతి కాంతులను మహనీయతేజంబులై యావిష్ణులోకంబుం బ్రకాశింపం గావించుచుండిరి. ఈ కాంచనసన్నిభదివ్యమూర్తులను నామసంకీర్తనంబులు చేసి సకలదుఃఖదూరులై, చనుదెంచి, యమదూతలను, మహాఘోరకింకరులను, మహామాలికాధారులను, క్రూరభోగినీగణంబులను, శంఖాచక్రగదాపాశంబులను సాక్షాద్విష్ణుస్వరూపంబుం బిరాజిల్లుచుండుదురు. ఈ మహాస్థానయం బగువిష్ణులోకంబులో నరులు సమస్తపాపంబులం బాసి చేరుదురు.

అందుఁ జేరఁగలిగినమహాత్ములకు నిరవధికానందాస్పదం బగు. ఈ రమపదంబును జేరువారు మేను దేహాభిమానంబును విడిచినవారు ద్వితులై యందు సుఖనివసనంబు సేయుచుండుదురు. ఆభవనాంగణంబు నఁ దప్తకాంచనమండనంబును, సదాలంబితాకాశంబును, దివ్యమణి డితంబును, శతసహస్రస్తంభాలంకృతంబును, ఈ మణిమయాసనవి బును, హైమపాత్రకాంతీస్థానంబు మహాప్రమాణంబును నై యొప్పు ను. అది వివిధపక్షిరుతులను మనోహరసుగంధంబులతో నలరి కాగణపరివృతంబును శేషాస్థానాకారమండలాకారంబు నై విరాజిల్లుచుం డును.

అందలి చతుర్ద్వారములును మణిస్తంభంబులును, కనకమణిమయతో తంబులును, సప్తప్రకారసమంచితంబులును, మహాగోపురంబులును, మ నోహరంబులు నై యుండును. ఇట్లు విష్ణుస్థానంబు గాంచినమయం

బును, రెండవది మరకతమయంబును, మూడవది యింద్రనీలమయం బును, నాల్గవది మహానీలమయంబును, ఐదవది పద్మరాగమయం బును, ఆఱవది హిరణ్మయంబును, ఏడవది సైదూర్యమయంబు నై యుండును. ఆమహాభవనము రత్నమయంబులును, హేమపరివాళాం కురభూషితంబులును, అద్భుతంబులుసగు నూర్ధ్వస్తంభంబులచే శోభిల్లు చుండును. ఆమందిరమునం దెల్లయెడల సిద్ధగణంబులు విహరించుచుం డఁ దారకాగణపరివృతుం డగుపూర్ణేందూనుడానాకారునింబోలి పీతాంబరుం డును, శ్యామసుందరుండును, శ్రీవత్సలాంఛితుండును, సుదర్శనచక్రధ రుండును నగువిష్ణుదేవుండు విభాసిల్లుచుండును.

ఆతఁడు కుండేందుసదృశసంకాశంబును, హారగోక్షీరసదృశంబును సముజ్జ్వలంబు నగుపద్మమును దక్షిణకరంబునం దాల్చి యుండును. ఆతనిసవ్యహస్తంబున మహాశబ్దసనునిర్ఘోషంబును, సహాసాధిపత్యమయం బును, విఖ్యాతంబు నగుపాంచజన్యము శోభిల్లుచుండును. దుష్కృత వినాశకంబును, దైత్యదానవసిద్ధగణామోఘపరిభావసంపన్నంబును, జ్వా లదగ్నిశిఖాసంకాశంబు నగుకౌమోదకియు, సూర్యసన్నిభంబగు శార్ఙ్గం బును నాతనిదక్షిణవామకరంబుల విరాజిల్లుచుండును.

సూర్యసదృశంబులును, జ్వాలామాలాకులంబులు నగుశరనికరం బులచేఁ ద్రిభువనసంహారంబు గావింపఁగలవాఁడును, సర్వానందకరుం డును, శ్రీమంతుండును, సర్వశాస్త్రజ్ఞుండును, సర్వజగద్గురుండును, సర్వదేవతావంద్యుండును, సహస్రశీర్షుండును, సహస్రాక్షుండును, సహస్రచరణుండును, సహస్రాభిధానుండును, సహస్రాంగుండును, సహస్ర భావయుండును, సింహాసనగతుండును, పద్మపత్రాయతనయనుండును, విద్యుత్కాంతిమంతుండును, సురసిద్ధసేవితచరణారవిందుండును, చరా చరగురుండును, జగన్నాథుండు నగునాతఁడు యక్షవిద్యాధరగంధర్వాది

సకలదేవతాసంస్తూయమానుండై [illegible]

ఆదివ్యనుండిరంబుల గీర్తి, ప్రష్టి, మేధ, వపుష్టి, నతి, బుద్ధి, సిద్ధి, క్షాంతి, మూర్తి, దుష్టి, గాయత్రి, సావిత్రి, సుధ, నన్ని మంగళ, ప్రభ, కాంతి, నారాయణి, ధాత్రి, కీర్తి, నిదానస్థి, సంచామని, నిదర్శి, రాత్రి, మాయ, మొదలగుసతులు [illegible] చ్చానిహారంబుల గావించుచుండుదురు. మరియు ప్రాప్తి, మేనక, రంభ, సహజన్య, తిలోత్తమ, సిద్ధాదేవ, పూర్వచిత్తి, సుభగ, విశ్వాచి, విష్ణులాసన, భద్రాంగి, చిత్రసేన, క్షేమధూర్తి, మనోహార, మునిమనోమోహిని, రామ, చిత్రమధ్య, మధుకాంక్ష, లక్ష్మీ, నీలపయంతల, మన్మథోద్దీపిని, అలంబుష, మిశ్రకేశి, మహాపద్మలు, క్రతుస్థలు, వసంతి, పూర్ణచిత్తి, సహానంది, మనోహరలును, పరమలు [illegible] గమనలును, సుందరీశిరోమణులు సకలవిద్యలు దేవతలు సర్వాలంకార విభూషితలై నృత్యగీతవినోదంబులచే నిత్యాసంనిధిపరాయణులు గావించుచుందురు.

ఆ పురుషోత్తమమందిరంబున [illegible] హేమాంతసంబులును, ప్రవృత్తిపాదములును, [illegible] తుర్యపదవిభంబులును గానరాన్పు. దివ్యకామ [illegible] మూసందజసకంబును, సర్వకామపరిపూరణమును [illegible] శ్రేష్ఠంబగులోకం బేదియును లేదు. [illegible] స్వర్గాదిలోకంబులన్నియును, దీనిదాసులు [illegible] లడుగులపు. సర్వగుణాస్వాదంబును, సర్వోపద్రవనివారణంబును, బహిర్గతంబును, సదావిశ్చర్యమయంబు [illegible] లంపటులును, [illegible] సకలులు నగువారు [illegible]

రుం డగువాసుదేవు నారాధించుచుండు వైష్ణవశిఖామణులకుమాత్రమే విష్ణులోకము సుగమంబై యుండును.

మునివరులారా! దక్షిణసముద్రతీరంబునఁ బరమపుణ్యంబగు పురుషోత్తమక్షేత్రంబున శ్రీకృష్ణబలరాములను, సుభద్రాదేవిని, సందర్శించి సేవించుచుఁ గల్పవృక్షనికటంబునఁ గళేబరమును త్యజించువాఁడు విష్ణులోకగతు లగుచుండు. వటవృక్షాంతరాళంబునను, సముద్రమధ్యంబునను నిలిచి పురుషోత్తమునిఁ స్మరించుచుఁ బురుషోత్తమక్షేత్రంబున మరణించువారును విష్ణులోకంబుఁ జేరఁగలుగుదురు.

—♦ పురుషోత్తమమాహాత్మ్యము. ♦—

మునివరులారా! ఈభూమండలంబునం గలపుణ్యాయతనంబులన్నియును, బురుషోత్తమక్షేత్రమున షోడశాంశమునైనను బోలఁజాలవు. సర్వలోకంబులయందును, సర్వేశ్వరుం డగువిష్ణుదేవునివలెనే సమస్తతీర్థములయందును బురుషోత్తమక్షేత్రము శ్రేష్ఠంబైనది. ఆదిత్యగణంబులలో విష్ణుండును, సత్కృతంబులలోఁ జండకుండును, జలాశయంబులలో సాగరంబును, వసువులలోఁ బావకుండును, రుద్రులలో శంకరుండును, వర్ణంబులలో బ్రాహ్మణుండును, విహంగంబులలో వైనతేయుండును, శిఖరంబులలో సుమేరువును, సర్వతంబులలో హిమవంతంబును, రమణీయనదులలో లక్ష్మియు, సరిన్నదమోహంబులలో జాహ్నవియు, గజేంద్రంబులలో నైరావతంబును, మహాస్త్రములలో భృగుండు మొ; సేనానులలోఁ గుమారుండును, సిద్ధులలోఁ గపిలుండును, అశ్వంబులలో నుచ్చైశ్రవంబును, కవులలో నుశనుండును, మునులలో వ్యాసుండును, యజ్ఞసాధనములలోఁ గుబేరుండును, ఇంద్రియంబులలో మనంబును, భూతంబులలో భూమియు, వృక్షంబులలో నశ్వత్థంబును,

స్వవమానంబులగువానిలోఁ బవనంబును, సర్వాంకాశములలోఁ జూ
డామణియు, గంధర్వులలోఁ జిత్రరథుండును, శస్త్రంబులలో వజ్రా
యుధంబును, సర్వవర్ణంబులలో "అ" కారంబును, ఛందంబులలో
గాయత్రియు, అంగంబులలో నుత్తమాంగంబును, స్త్రీగణంబులలో
సతీశిరోమణియగుసరుంధతియు, సమస్తవిద్యలలో బ్రహ్మవిద్యను,
మానవులలో మహీపాలుండును, ధేనువులలోఁ గామధేనువును, లో
హంబులలో సువర్ణంబును, సర్పంబులలో వాసుకియు, క్షేత్రగణంబు
లలోఁ బ్రహ్మక్షేత్రుండును, ధనుస్సంతులలో శ్రీరామచంద్రుండును, మీ
నాదులలో మకరంబును, మృగంబులలో సింహంబును, సముద్రంబు
లలో క్షీరాంబుధియు, యుగాదిగణంబులలో వసంతుండును, సంయము
లలో యముండును, దేవగురులలో నారదుండును, గాయత్రీమంత్రయుంబుల
లోఁ గాంచనంబును, పవిత్రసమూహంబులలో దర్భిణియు, క్షేత్ర
తులలో దక్షుండును, ఋషిగణంబులలోఁ గశ్యపుండును, నిధానం
బులలో భాస్కరుండును, మంత్రంబులలోఁ బ్రణవంబును, యజ్ఞంబుల
లో నశ్వమేధంబును, ఓషధులలో ధాన్యంబును, స్త్రీరత్నంబులలోఁ బ్ర
ణతరాజంబును శ్రేష్ఠంబు లైనట్టి శీలంబు లన్నియుఁ దనయందును, మహా
తారకంబగుపురుషోత్తమమంత్రంబును సర్వశ్రేష్ఠమనుచు.

—♦ శ్రీకృష్ణావతారము. ♦—

విపశ్చిదులారా! పురాణకథాశ్రవణం బరుసుమహత్తరమైన స్వర్గశ్రీ
తోఁ దుల్యంబగుమోక్షంబును సిద్ధసాధనమంత్రంబుకంటెను సహాయం
యుండలేదు. ఈవిషయమున మనకొకపురాతనమైన వృత్తాంతమును వక్ష్యమా
రుషోత్తమమహాత్మ్యమును వెలువరించుటకు మహర్షులు
తం బగుపురుషోత్తమక్షేత్రమున సూతమహాముని

బ్రహ్మక్షేత్రమొక్క సారి లభించినట్లే మానవులకుఁ బునర్జన్మంబు లేకుం డఁబోవును. శ్రీహరిసన్నిధానం బగుపురుషోత్తమస్థానంబునం దొక్క వత్సరంబుగాని, యొక్కమాసంబు గాని నివసించి యట్లోవు నుపాసించు వానికి క్షేత్రమాహాత్మ్యంబునలన జపహోమతపోదానాదులవలనంగ లుగు సంపూర్ణఫలంబు సంప్రాప్తంబు గాఁగలదు. అట్టివానికి సర్వ దేవోత్తేశ్వరుఁడగుశ్రీహరిపరమపదంబు లభించును.

కల్పన్మృత్యుంబును, బలరాముని, శ్రీకృష్ణుని, సుభద్రాదేవిని, మార్కండేయుని, ఇంద్రద్యుమ్నుని, మాధవుని, స్వర్గద్వారంబును గూర్చి సవిస్తరంబుగఁ బ్రశంసించి తన్మాహాత్మ్యంబును, సాగరస్నానమార్జనాదివిధులను, యథాకాలంబున భాగీరథీసమాగమసంకీర్తనంబును మాహృదయంబులకు సువిదితం బగునట్లుగావించితిని. సుప్రసిద్ధం బగు పురుషోత్తమక్షేత్రమునందలి సరహస్యంబులగువిషయంబుల నన్నిటిని మాకెఱిఁగించితిని.

మునివరులారా! పూర్వకాలంబునం దొక్కప్పుడు నారదుండు నన్ను సందర్శించి ఓలోకపితామహా! జగత్పతీ! తపోయజ్ఞదానతీర్థస మాహాత్మ్యంబులలోఁ బవిత్రంబగు నుత్తమతీర్థముంగూర్చి నాకెఱిగింపవ లయునని ప్రార్థించుటయు నేనిట్లు వర్ణించి చెప్పితిని. వత్సా! నారదా! స్వర్గమర్త్యరసాతలంబులయందు దైవంబును, ఆసురంబును, ఆర్షంబును, మానుషంబు నని చతుర్విధంబులగుతీర్థంబులు విరాజిల్లుచుండును. అందు మానుషతీర్థంబులకంటె నార్షంబులును, వానికంటె నాసురంబులును, వానికంటె దైవతీర్థంబులును శ్రేష్ఠఫలదాయకము లైనవి. బ్రహ్మవిష్ణుమహేశ్వరులచే దైవతీర్థములు నిర్మితంబులయ్యెను. ఇతరదైవతంబులచేఁ బ్రకల్పితంబులగు నన్యతీర్థంబులు వానికంటెఁ బ్రభానంబులు గావు. దేవతీర్థనిర్మితంబుఁగు వాతీర్థంబులే త్రిభువనపావన

బుట్ట యుండును. అట్టిక్షీరంబు బ్రహ్మదినంబులు సహస్రయుగంబులుండుటం బట్టి క్షీరద్వీపము క్షీరంబనఁబడినది. అందు బుగర్భమునందు దివ్యమహాతీర్థము సన్నిధి స్థప్రధానం బైనది.

అట్టిభారతవర్షంబునందలి సకలతీర్థంబులందుఁగల్గు ఫలం బొసంగుచుండి యుంటిని. అందు నీమమవంతంబిదానమును, విధిపూర్వకబలంబుసహితమును నమమఁ బ్రీతిఁజేయుచున్న దేవతాసమూహంబును, మహర్షిసమూహంబును మధ్యస్థంబులును, దేవసుభవంబు లగుసాధుజనులును, సమాధిసిద్ధి పరిధానంబులుగాఁ బ్రీతిసంసేవఁబడుచున్నది. దేవతలచేఁ గూడఁ గన్న భూమిగాఁ బరిగణింపఁబడుచున్న భారతవర్షమునందుఁ బ్రీతిఁజేయుచుండు ఋటచే నీపంక్తిఁజెందినవులును దేవతీర్థములుగాఁ బ్రీఖ్యాతంబు లయ్యెను. మఱియు నందందుగల యమూర్తి వతీర్థంబు లాసురతీర్థంబులచే నావృతంబు లగుటంజేసి యన్నియు నాసురతీర్థంబు లై పోయెను.

మహాస్థలగువారనేకదివ్యాయతనంబులయందును మహాతేజంబు గావించి దైవబలంబునను, దపస్సాహాయ్యంబునలసను ననేకంబులగు నాగ్నతీర్థములను గల్పించి యుండిరి. ఆత్మమాగధంబును, మోహంబును, ఐశ్వర్యమును, దేవతార్చనమును, శలమును, మహాయశంబును గాంక్షించి మానవులుగూడ నందందుఁ దీర్థప్రతిష్ఠలుఁ గావించి యున్నారు. అవి యన్నియు మానుషతీర్థంబులు. ఇది చతుర్విధతీర్థవిశేషనంబు. ఈభేదంబు నితరు లెవ్వరు నెఱుంగఁజాలరు. దీనిని గ్రహించుటకు నీవర్హుండవు. అనాయాసంబుగా నభీష్టఫలసిద్ధింగాంచఁగోరు మానవులకు తీర్థసేవనంబుకంటె నన్యోపాయంబు లేదు.

గోదావరి, భీమరథి, తుంగభద్ర, వేణి, తాపి, పయోష్ణి రేవానదులు వింధ్యాచలదక్షిణభాగమునుండియు, భాగీరథి, నర్మద, యమున, సరస్వతి, దృషద్వతి, విపాశ, యనునవియు హిమాలయమునుం

యు వినిర్మితంబు లగుచుండును. పుణ్యోదకంబులగు నీరములు దేవతీర్థంబులుగాఁ బ్రభావితము లగుచున్నవి. గయుఁడు, కోల్లాసురుఁడు, వృత్రుఁడు, త్రిపురాసురుఁడు, అంధకుఁడు, హయగ్రీవుఁడు, లవణుఁడు, నముచి, శ్యేనగతుఁడు, యమునుఁడు, పాతాళకేతుఁడు, మయుఁడు, పుష్కరుఁడు మొదలుగాఁ గల యసురగణంబులచేఁ గల్పింపఁబడిన శుభకరంబులగు తీర్థంబులాసురతీర్థంబులు. ప్రభాస, భార్గవ, అగస్త్య, నర, నారాయణ, వసిష్ఠ, భరద్వాజ, గౌతమ, కశ్యప, మను ప్రభృతిమునిగణంబులచే సేవితంబులగు స్థానంబు లార్షతీర్థములు. అంబరీషుఁడు, హరిశ్చంద్రుఁడు, మాంధాత, మరుత్తు, పురుకుత్సు, కకుత్థులుఁడు, భదాశ్వుఁడు, సగరుఁడు, అశ్వపూపుఁడు, నాచికేతుఁడు, నృపాకపి మొదలగుమహారాజులచే నిర్మితంబు లగునవి మానుషతీర్థంబులు. మానవులు యశోలాభంబుకొఱకుఁ దీర్థనిర్మాణంబు గావించిరి. కాని, త్రిజగంబులయందును దైవతీర్థంబులు తమంతటనే సముద్భూతంబు లయ్యెను. ఈసకలతీర్థంబులును పుణ్యోదకంబులుగ నిర్ణయంబు లయ్యెను. ఇది తీర్థభేదపరికారంబు.

—♦ శంభువివాహసంభవము. ♦—

అని బ్రహ్మదేవుండు చెప్పుటయు, నారదుం డిట్లనియె. లోకపితామహా! దేవతీర్థయనిర్మితంబు లగుతీర్థంబులు నప్పుణ్యతీర్థంబు లని వచించితివి. వానిస్వరూపభేదంబు సవిస్తరంబుగా నెఱింగింపు మని వేఁడుటయు సురజ్యేష్ఠుఁ డిట్లనియె. దేవర్షియనిర్మితంబు లగుతీర్థంబులు దృష్టిగోచరంబులు గానంతవఱకును అన్యతీర్థంబులును, అన్యక్షేత్రంబులును, అన్యంబు లగు యజ్ఞములును పరిశస్తంబులై యుండును. నిఖిలాభీష్టపరిదాయినియు, సరిద్వరయు నగు గంగాదేవి త్రిపథవత్యనామంబున విఖ్యాత యైనది. ఇప్పుడు తదుత్పత్తిచారిత్రంబు వ

ర్ణించెద నాకర్ణింపుము. అయుతనేత్రంబులకుఁ బూర్వము దేవతాకా
శ్యంబుల కంతరాత్మగుంబుగాఁ జూచుటం జేసి నిసురనాయకుండు మదీ
యవపరిభావంబుచే నవర్ణనుండైతే దేవగణంబుల మహర్షిసంబుల
నవహరించుచుండఁ బంచాశ్చేయములు నిపాయముల్ దీవ్రతపంబు
జగత్పవిత్రానుష్ఠానంబునం బ్రసన్నుఁడయ్యెనంబుధిగంభీరులై
లులై యనన్య మనస్కులయ్యు నిన్ను గొనియాడుదురుగాఁ బ్రోవుము.

దేవదేవా! దీనబాంధవా! దయాళో! శరణ్యా! దేవా!
జగంబులకు నధిపుండవు అనుపమ [illegible]! దేవా!
ష్టవు, అనుపమాంగివి, యనిర్దేశ్యవు, నప్రమేయవు నగు
నీకంటె విపన్నివారణుం డన్యుండు [illegible] లేఁడు. పురాణపురుషా! [illegible] నీ
రు. పురాణపురుషా! [illegible] నీ
బుకంటె నాథుఁడు లేఁడు. శరణ్యా! దీనులకు బంధువవు
దండిగివి; స్తుతి.
చును. [illegible]
రింపుము. [illegible]
నీ వాదికర్తవు. [illegible]
తారంబుల [illegible]
భుత్వముతో [illegible]
లగు దేవత [illegible]
అనన్యగోచరభక్తి [illegible]

[illegible]
త్పతియు నను భక్తసంరక్షణ [illegible]! [illegible]
కెవ్వరివలన భయంబులేదు. [illegible]
తాగణంబులు [illegible]

కంటికి నతిభీషణంబును లోమహాస్థిరంబును నగు భయోత్పాదనం
బైనది. యుద్ధంబునఁ గాని తపోబలమ్మునఁగాని కోపమ్మునఁ గాని
యీతనికి వినాశంబును గూర్చుట మాకు నెట్టిసామర్థ్యంబును లేదు.
పదిదినంబులకంటెఁ దక్కువవయస్సు గలబాలునినిచలననే యీతండు
మృతుం డగును. ఇంక నెట్టియుపాయంబుచేతనుసూడ నాతనికి మర
ణంబు గలుగనేరదు. ఎట్టినీతి నుపయోగించుట కర్తవ్యమో యట్లు
గావింపుము. అని దేవతలు ప్రార్థించుటయు నారాయణుఁడేనుండు విబు
ధవరులారా! నేను బలోత్కటుండను గాను. నావలనఁగాని నాసంతా
నమువలనఁగాని మత్తియేచేవతలవలనఁగాని యయ్యసురవధంబు గానే
రదు. ఈశ్వరుండు ప్రసన్నుండైన శక్తియున్నం బగు నపత్యంబు నుద్భ
వింపఁజేసినచో నయ్యపత్యంబునలన లోకభయంకరుఁ డగు తారకుం
డు నిధనప్రాప్తుండు గాఁగలండు. కావున నోసురవరులారా! రండు.
మనము బ్రహ్మగణసమేతులమై పోయి యీశ్వరుండు దారపరిగ్రహ
ణంబు గావించునట్లు ప్రోత్సహింతము. అని విష్ణుదేవుం డూహ్వాసించుటయు
సురగణంబులు పోదై యని రమ్మనయం బగుహిమాలయంబునకుం జని
హిమాలయప్రియ యగు మేనను, హిమవంతుని సందర్శించి యేకవా
క్యంబుగా దక్షుసందినియు జగజ్జననియు శంభుప్రణయినియు బుద్ధి, ప్ర
జ్ఞ, ధృతి, మేధ, లజ్జ, పుష్టి, సరస్వతి మొదలుగాఁ గల బహురూపం
బులచే జగంబులఁ బవిత్రంబుసేయుచు జగద్ధాత్రియై విరాజిల్లు నమ్మ
హాదేవి దేవకార్యార్థంబుగా మాయపత్యంబై యవతరించి జగన్మాత
యగునామె పుత్రల నీశ్వరుని వరించి మీకును మాకును రక్షకురాలు
గాఁగలదు. అని బోధించుటయు హిమవంతుండును, మేవయుఁ బర
మానందంబున మహాప్రసాదం బని వక్కాణించిరి.

పిమ్మట జగజ్జనని యగు గౌరీదేవి హిమాలయుఁ డ్యాసాబు

శంభుం డవేధ్యుం డైనను నేనాతని నిశ్చయముగా వేధింపవలయుము. త్రిలోకవిజయంబు లగునా బాణము లాతనిమేనఁ బ్రభావమును జూపఁజాలకుండునా యని దృఢముగ భావించుకొనియెను. ఈవిచిత్ర సంఘటనమును దిలకించుటకై దేవతలందఱును గుమిగూడి వచ్చి యుండిరి. కాని త్రిలోచనుని యేకనూత్రిదృష్టిపాతంబు చేతనే రతికాంతుండు నిలువున భస్మీభూతుం డయ్యెను. ఆదుస్సహదుర్ఘటనముఁ గాంచి యచటిదేవతలును భయాతురులై చేతులు జోడించుకొని యమ్మహాదేవునింగూర్చి నేనా ! తారకాసురపీడనంబు న మేమందఱమును సహింపలేము సర్వాధుచున్నారము. భక్తవత్సలుండవగునీవు లోకానుగ్రహంబుఁగలుగుఁ బొనర్పుము పాణిగ్రహణంబు గావింపు మనిప్రార్థించిరి.

మనసశరవినిర్భిన్నహృదయుఁడగుమహాదుండును సురగణంబుల ప్రార్థనంబునకుఁ దథ్యమంచే తదీయంగీకారమును సూచించెను. అప్పుడు దేవతాగణంబులును, అరుంధతీవశిష్ఠులును, చక్రపాణియగువిష్ణుదేవుండును, నేనును విధినిచే నాజ్ఞాపింపఁబడి సోమనంతంబునకుం బోయి ప్రబోధించి పర్వతేశ్వరునకును బరమేశ్వరునకును వియ్యమును గల్పించితిమి.

—♦ గంగోత్పత్తి. ♦—

మునివరులారా ! నానారత్నచిత్రితంబును, నానాతరులతాకీర్ణంబును, నానాద్విజగణనిషేవితంబును, సదీనదసరోవరకూపతటాకాది నానాజలాశయపరివృతంబును, దేవగంధర్వసిద్ధచారణాది సకలసుమనో విహారస్థానంబు నగుహిమాలయము పరమోత్సవనివాసమగ్నంబై యుండెను. హగ్నోత్కర్షంబునకుఁ బ్రధానకారణంబులగు సుఖసమీరణంబులు వీచుచుండెను. మేరుమందరకైలాసమైనాకాదిసుగసిచయంబు లాహిమ

వంతుని బరివేష్టించి యుండెను. నశిష్టాగస్త్యపులస్త్యలోమశాదిమహా
ర్షులందఱును నచ్చట మేంచేసి యుండిరి. పార్వతీపరమేశ్వరులకల్యాణ
మహోత్సవంబు లారంభములయ్యెను. వజ్రస్తంభసమంచితంబును,
ముక్తాహారాలంకృతంబును, నానారత్నఖచితంబు నగువినాహవేదిక ని
ర్మింపఁబడియెను. జయ, లక్ష్మి, శుభ, క్షాంతి, కీర్తి, తుష్టి మొదలు
గాఁగలశోభనదేవతలు వివాహమండపము నలంకరించి యుండిరి. మే
రుమందరకైలాసాద్రిలంబులచేతను, స్వయముగ విష్ణుదేవునిచేతను
సన్మానింపఁబడి మేమమయుం డగుమైనాకభూధరేశ్వరుండు శోభిల్లు
చుండెను.

మహాస్థలమును, లోకపాలకులమేలుమును, ఆదిత్యాలమును, మణిస్తంభంబులు
ను శూలపాణి యగుమహాదేవుని వివాహమండపమును నిర్మించిరి. విశ్వ
కర్మ స్వయముగా గనకమణిశోభితమగుమంటపమును కల్యాణవేదికను ని
ర్మాణంబు గావించెను. అయ్యాశ్వేశ్వరుని కల్యాణమహోత్సవసం
దర్శనార్థమై సురభి, నందిని, నంద, సునంద, కామదోహిని, సముద్ర
ములు, నదులు, సరోవరములు, ఓషధులు, లోకపూజ్యగణంబు
లును, వనస్పతులును సకలదేవతలునుగూడ వచ్చియుండిరి. భూదేవి
భూసంబంధక్రియలను, ఓషధులక్రియలను, వరుణుండు పానక్రి
యలను, ధనదుండు దానక్రియలను నిర్వహించుభారమును వహించి
యుండిరి. అగ్నిదేవుండు స్వయముగా నభీష్టాన్నంబులఁ బచనము సే
యుచుండెను. విష్ణుదేవుండు పూజాకార్యంబుల నిర్వర్తించుచుండెను.
సరహస్యంబులగుపేదంబులు గానముచేయ నారంభించెను. గంధర్వా
ప్సరోగణంబులును, కిన్నరగణంబులును నృత్యగీతహాస్యాలాపంబులఁ
గావించుచుండిరి. మైనాకుండు లాజహోమంబునకునియుక్తుండయ్యెను.

కల్యాణమండపంబునఁ బుణ్యాహవాచనము లారంభమయ్యె

ను. మునిసంఘములు వినోదాశ్చర్యకరంబులై యుండిరి. అప్పుడు యథావిధిగ నగ్నిపరిష్టుతినంబును, లాజహోమంబును, నగ్నిప్రదక్షిణంబును సంపన్నంబు లయ్యెను. అనంతరము విష్ణుదేవునిప్రేరణంబున శంభుండు ప్రస్తరస్పర్శనంబు సేయుచు దేవిపాదాంగుష్ఠమును స్పృశించెను.

మునివిగురులారా! అప్పుడు హోమకార్యంబుల నిర్వర్తించుచున్ననేను దేవదేవుని సమీపంబున నున్నజగన్మాతయగుపార్వతిం గాంచినంతనే దుష్టబుద్ధివశంబున మదీయం బగువీర్యంబు నిపతితం బయ్యెను. అకారణంబుచే లజ్జాకలుషితుండ నగునేనప్పుడు మద్వీర్యంబు నొక్కచో నిక్షేపించితిని. అమోఘంబగునాతేజమునుండి వాలఖిల్యము నిగణంబు లుద్భూతు లగుటయు దేవతాసంఘంబున హాహాకారంబు పుట్టెను. నేనును లజ్జాక్రాంతహృదయుండనై చటాలునఁ బీఠమునుండి లేచిపోవుటయు దేవతలు మహాశ్చర్యనిమగ్నులై నావంకనే చూడఁదొడంగిరి.

అప్పుడు భగవానుం డగుమహాదేవుం డట్లు పోవుచున్ననన్నుం గాంచి నందీశ్వరునిం బిలిచి నీవుపోయి యవ్విరించి నిటకుఁ దీసికొనిరమ్ము! నేనాతని బాపవిముక్తునిం గావించెద నని యాజ్ఞాపించెను. సాధుసత్తము లపరాధులయెడలఁ గృపార్ద్రహృదయు లయ్యెదరు. విషయంబులు విద్వాంసులకైనను మోహోత్పాదనంబు గావించును—పరమేశ్వరుం డగునుమాపతి నాయెడల నిట్లు పరిసన్నుండైన భూమియును జలంబును బాపమోచనంబునకుఁ బ్రధానోపాయములు. నేనిప్పుడు వానియందలిసారంబును సంగ్రహించెద ననిచెప్పి మహాదేవుండు లోకమంగళంబుకొఱకు భూజలంబులయందలిసారమును దీసి భూసారంబునఁ గమండలునిర్మాణంబు చేసి యందు జలసారమును నిక్షేపించి

పావమానాద్యసూక్తంబులచే నభిమంత్రించి యందుఁ ద్రిలోకపావని యగుశక్తిని ధ్యానంబు చేసి నన్నుంగాంచి మోవిరించీ ! నీవీకమండలువును బరిగ్రహింపుము. భూజలదేవతలు జగన్మాతలు. ఉత్పత్తిస్థితినాశహేతువులు హరియందేపరితిస్థితములై యున్నవి. జలభూసారమయంబగునీకమండలుమధ్యంబున సనాతనధర్మంబులును, యజ్ఞంబులును, భుక్తిముక్తులును, స్థావరజంగమంబులును నిలిచి యున్నవి.

ఈజలస్మరణంబున మానసికపాపంబులును, వర్ణనంబున వాచికపాతకంబులును, స్నానపానాభిషేచనంబులవలనఁ గాయికకలుషంబులును వినష్టంబు లగును. ఈజగంబునందు జలమే పరమపావనం బగు నమృతస్వరూపము. ఓవిధాతా ! నేను దీని నభిమంత్రింబు గావించితిని. నీవీకమండలువును బరిగ్రహింపుము. ఈకమండలుజలంబుల స్మరించుటవలనను, గీర్తించుటవలనను మానవులు సర్వాభీష్టసిద్ధు లగుదురు. కావున నీవు దీనిం గైకొనుము. పంచభూతంబులలో జలమే శ్రేష్ఠం బైనది. అట్టిజలరాశిమధ్యంబున నీకమండలుజలము సర్వోత్కృష్టం బైనది. కావున నీవీకమండలువును గ్రహింపుము. శుభకరంబును, బుణ్యదంబు నగునింజలమును స్పృశించుటయు, స్మరించుటయు, సందర్శించుటయుఁ బాపమోక్షణంబునకుఁ బ్రధానసాధనములు. అని బోధించి మహాదేవుండు పరమానుగ్రహంబున నాకాకమండలుపరిదానంబు గావించెను. అప్పుడు సకలదేవతలును బరమాహ్లాదంబున జయ జయశబ్దంబుల నుచ్చరించుచు దేవదేవేశ్వరుండగు నమ్మహాదేవునుద్దేశించి "సర్వలోకనాథా ! మీవివాహోత్సవసమయంబున నీపంకజాసనుండు జగన్మాత యగు దేవిపాందాంగుష్ఠముం గాంచి పాపభావనంబుచేసి పతితుండైనను జగజ్జనకుండవగునీవాతనియెడలఁగరుణించి యాతనిఁ బవిత్రుంజేయుటకై స్మరణమాత్రంబున సకలపుణ్యపరిదాయిని

యుఁ బుణ్యమయకండలునివాసినియు నగుగంగాదేవిని బ్రసాదించి యనుగ్రహించితి వని యనేకవిధంబుల వినుతింప నారంభించిరి.

—♦ వామనావతారము. ♦—

అని యిట్లు బ్రహ్మదేవుండు చెప్పుటయు నారదుండు దేవా! గంగాదేవి నీకమండలుమధ్యంబున నిల్చి నీపుణ్యవర్ధనంబునకుఁ గారణ మైనది. ఆదేవి మర్త్యధామంబున కేట్లు లభించినదో యానతీయవల యు ననిపార్థించెను. అప్పుడు బ్రహ్మదేవుం డిట్లు చెప్పందొడంగెను. వత్సా! పూర్వకాలంబున దేవతలకుఁ బరమశత్రుండై బలినామంబు చే నొకమహోత్సాహుండు చక్రవర్తియై యుండెను. అతనికెందును బ రాజయంబు లేదు. అతనిమహోన్నతిం గాంచి దేవతలు చింతితులై యందఱు నేకీభవించి యాతనినెట్లుయిన జయింపవలయు నని మంత్రా లోచనంబులు సేయ నారంభించిరి.

ఆబలిదైత్యుని రాజ్యశాసనసమయంబునఁ ద్రైలోక్యంబును నిష్కంటకమై యుండెను. అతనిపరిపాలనంబునం దాధివ్యాధులు గా ని, శత్రుభయంబులుగాని, ఈతిబాధలుగాని, అధర్మముగాని, అభా వముగాని, ఆర్తనాదములుగాని, దుర్జనోపద్రవములుగాని యెవ్వరికిని స్వప్నంబులందైనను ననుభూతంబులు గాక యుండెను. అప్పుడు దేవ త లాతనిమహోన్నతి యనుశరంబుచే భగ్నచిత్తులును, కీర్తియనుఖడ్గం బుచే ద్విధాకృతులును, శాసనశక్తిచే భిన్నాంగులునై యెందును శాం తి యనుమాటలేక పరితపించుచు నాతని యశఃపావకజ్వాలలచేఁ బ్ర తప్తగాత్రులును, భయవిహ్వలులునై మాత్సర్యవశంబున విష్ణుదేవుని శరణంబు గోరి వచ్చి ప్రార్థనాపూర్వకంబులగుదీనస్వరములతో దేవ దేవా! శంఖచక్రగదాధరా! ఆర్తులమును, గతసత్త్వులము నగుమమ్ము

గటాక్షింపుము. జనార్దనా ! నీవు మారక్షణంబుకొఱకే యాయుధధా
రివైతివి. జగన్నాథా ! నీవంటిరక్షకునిపాదపు గాంచియుండియు మేమి
ట్టికష్టముల ననుభవింపవలసివచ్చినది. దేవా ! నీపరిణామస్తవంబులకు
వినియోగింపఁదగినమావాక్కుల నిప్పు డాదైత్యుని నమస్కారస్తవంబు
లకై యెట్లుపయోగింపఁగలుగుదుము ? మేము మనోవాక్కర్మంబుల
చే భవదేకశరణ్యులమై యున్నాము. మీచరణకమలంబులనాశ్రయిం
చియున్నమే మాదనుజున కెట్లు నమస్కరింపఁగలము ? అచ్యుతా !
మేమనేకయజ్ఞంబులయందు నిన్నేయర్చించుచు నుదారవచనంబులతో
నిన్నేకీర్తించుచుండుదుము. నీవంటిదేవదేవునియాశ్రితుల మగుమేమాత
ని నెట్లాశ్రయింతుము. ఇందరిపరిముఖులగుదేవతలంతయును నీబలమే
రక్షణంబుగా నీచే నున్నతపదాభిషిక్తులై యున్నారు. అట్టివారొక్క
దైత్యునకుఁ లోబడియుండుట యవమానకరము గాదా ? నీవుబ్రహ్మ
రూపివై సృష్టియు, విష్ణురూపివై పాలనంబును, రుద్రరూపివై లయం
బును గావించుచుందువు. మేము నీకుభిన్నుండగుదైత్యునకు నమస్క
రించుట యెట్లు ? దేవా ! ఈజగంబునం దైశ్వర్యమే ప్రధానమైనది.
అది లేకున్నచో లాభ మేమున్నది? హృతైశ్వర్యులమగుమేమిప్పుడాతని
కెట్లు నమస్కరింపఁగలము ? ఆదిమధ్యాంతరహితుండవును, జరాచరగు
రుండవు నగు నీవుండఁగా వినశ్వరుండును, శత్రుండు నగుదైత్యునకు
మేము నమస్కరించుటయా ? దేవా ! మేమందఱమును నీదైశ్వర్యబ
లంబుచేఁ బరిపుష్టులమై యెప్పటికైనఁ ద్రిభువనవిజయంబు గావించి
స్వాస్థ్యలాభంబు నందుదుముగాని యాదైత్యునకు వినతులమై యుం
డఁగలమా ?

అని యిట్లనేకవిధంబుల దేవతలు ప్రార్థించుటయు గదాధరుం
డు కరుణాళుండై సురవరులారా ! దైత్యేశ్వరుండగుబలి మద్భక్తుండు.

ఆతఁడు సురాసురగణంబులకవధ్యుఁడు. ఆబలీంద్రుఁడు నాచే నెట్లు పా
లింపఁదగినవాఁడో యట్లే మీరును బరిపోషింపఁదగినవారై యున్నా
రు. నేనెట్టియుద్ధమును గావింపకుండఁగనే యుత్తమోపాయంబున నాత
నిరాజ్యంబును గైకొని బంధించి యారాజ్యమును మీకొసంగెదను.
అని యనుగ్రహించుటయు దేవతలు పరమానందహృదయములతో
నమ్మహాదేవునికడ సెలవుగైకొని నిజనివాసంబులకుం బోయిరి.

అనంతరము భగవానుం డగుదేవేశ్వరుం డదితిగర్భంబునఁ బ్ర
వేశించి యజ్ఞేశ్వరుండును, యజ్ఞపురుషుండు నగునాతఁడు వామనుండై
యవతరించెను. దేవతలందఱును మహోత్సవములఁ గావించుచు ను
త్సాహముతో భావిఫలోదయంబున కెదురు సూచుచుండిరి. అంతఁ
గొంతకాలమునకు బలిశ్రేష్ఠుం డగుబలి యశ్వమేధదీక్షితుం డయ్యె
ను. అనేకులగుమహర్షులు యజ్ఞార్థమై వచ్చియుండిరి. వేదవేదాంగవేది
యగుశుక్రాచార్యుండు పురోహితుం డయ్యెను. ఆతఁడు బుత్విక్క
ర్మనిరతుం డైనంతనే హవిర్భాగవారణార్థమై దేవగంధర్వాదులు లేతెం
చిరి. "దీయతాం, భుజ్యతాం" అనుధ్వనులు చెలరేఁగెను. ఈవిధ
ముగా సకలయజ్ఞక్రియలును సంపూర్ణపాత్రయము లగుచున్నసమయం
బునఁ బ్రత్రకుండలమండితుం డగువామనమూర్తి సామగానంబు సేయు
చు యజ్ఞశాలం బ్రవేశించి యయ్యజ్ఞంబునుగూర్చి యనేకవిధములఁ
బ్రశంసించెను.

అప్పుడు భృగునందనుం డగుశుక్రాచార్యుండు దైత్యనిషూద
నుండును, బ్రహ్మరూపధరుండు నగునవ్యామనమూర్తిం గాంచి యా
తఁడే సకలయజ్ఞంబులకును, దపంబులకును ఫలదాత యనియు, రాక్ష
సకులంబులకు నిహంత యనియు స్పష్టముగా గ్రహించెను. తోడనే
యాచార్యుఁడు సంభ్రమముతో విజయుండును, బలిశ్రేష్ఠుండును, దానశీ

లుండును, సస్త్రీకుండును, యజ్ఞదీక్షితుండు నగుబలిచక్రవర్తి గాంచి యో రాజా! వామనాకృతి యగునివ్విష్ణుండు నీయజ్ఞశాలం బ్రవేశించియున్నాడు. ఈతడు నిజముగా బ్రాహ్మణుండు గాడు. యజ్ఞనాహనుండును, యజ్ఞేశ్వరుండు నగువాసుదేవుడే దేవహితార్థమై యదితిగర్భంబున శిశురూపంబున నుదయించి యీవిధముగా నిప్పుడు నిన్ను యాచించుటకై వచ్చియున్నాడు. కావున నోప్రభూ! నాతో నాలోచింపకుండ నీవీతని కిష్టదానంబును గావింపనలదని బోధించెను.

అరిందముం డగుబలిచక్రవర్తి యాచార్యునివచనంబులాకర్ణించి గురువరా! యజ్ఞేశ్వరుడే యీరీతిగా నవతరించి మద్గృహంబున బ్రవేశించుటచే నేను ధన్యుండనైతిని. అతడేమివాంఛించునో దాని నొసంగుట కింకను నాలోచన లేల? అని చెప్పి సతీపురోహితసహితుండై వామనమూర్తి కూర్చుండియున్నతావునకుం బోయి పరిణామంబు చేసి చేతులు జోడించుకొని నిలిచి మహాత్మా! నీకేమికావలయునో యర్థింపుమని కోరుటయు వామనుండు పదత్రయపరిమితం బగుభూదానముకంటె నాకన్యవాంఛితం బేదియును లేదని చెప్పెను. బలిచక్రవర్తియుఁ దగ్గణపే మణికలశోదకంబునందలిజలంబులచే ధారాపూర్వకంబుగ నవ్వామదేవునకు మూఁడడుగులభూమిని దానము చేసెను.

సమస్తమహర్షిగణంబులును, స్వయముగఁ బురోహితుండగు శుక్రాచార్యుండును, పరిధానులగుదైత్యగణంబులును జూచుచుండఁగనే వామనమూర్తి కావిధముగా భూదానము గావింపఁబడియెను. అప్పుడు వామనమూర్తి మృదుమధురస్వరంబుతో స్వస్తివచనంబులను వ్వరించుచు రాజా! నీవు సుఖివయ్యెదవుగాక! నాభూమిని నాకు సంపరిదానంబు నేయుము. నేను పోవలయుననుటయు బలీంద్రుండు డగ్గో

యని చెప్పి యాతనినంకఁ దిలకించుచు నిలువఁబడియెను. అట్లు చూ
చుచుండఁగనే వామనుండు విరాణ్మూర్తిధారణముం గావించి చంద్ర
సూర్యులు స్తనాంతరాళంబునను, గగనంబు మస్తకంబునను నిలుచు
నంతటిదూరంబుగాఁ బెరిఁగి నిలిచెను. యజ్ఞపురుషుండును, అచ్యు
తుండు నగునాతనివికృమాకృతి కంతంబు లేకుండెను.

అప్పుడు బైత్యేంద్రుండగు బలి పత్నీసహితుండై యమ్మహా
దేవునకుఁ బ్రణామంబు చేసి వినయమధురభాషణంబులతో శ్రీహరీ!
జగన్నాథా! విష్ణుదేవా! నీవు నీశక్త్యనుసారంబుగా నీయిచ్చవచ్చినం
తదూరమువఱకును నీపదంబులచే నాక్రమింపుము. దేవా! ఆకార
ణంబుచే నేనుగూడ నెల్లవిధంబుల మహోన్నతపదలాభంబు నందఁగ
లుగుదును. అని విజ్ఞాపనంబు చేయుటయు మహాక్రితుమూర్తియగు
విష్ణుమూర్తి యట్లే యని చెప్పి కూర్మపృష్ఠంబువఱకును గలయధోలో
కంబు లన్నియు నేకపాదంబుచేతను, బ్రహ్మలోకపర్యంతముం గల
యూర్ధ్వలోకములన్నియు నేకపాదంబుచేతను నాక్రమించి యసురేశ్వ
రా! నాతృతీయపాదంబు మించుటకు స్థానం బెచ్చట నున్నది? ఈస
మస్తపంచమును నారెండడుగులకొలతకు సరిపోయినది. నీవన్నయ
ట్లుగా మూఁడవయడుగునకుఁ దగినతావు నొసంగుమని యడిగెను.

అంత బలిదానవేంద్రుండు మందహాసంబు సేయుచు దేవాది
దేవా! నేను సృష్టికర్తను గానుగదా! ఈవిశ్వంబంతయును నీచేతనే
కల్పింపంబడినది. జగన్మయా! నీదోషంబుచేతనే యిది యంతయు
నల్పంబై పోయినది. ఇట్టిచో నేనేమి చేయుదును? కేశవా! అయిన
ను నేనన్నటికి నసత్యమాడువాఁడను గాను. కావున నీమూఁడవపదం
బును నాప్రథమపదం బుంచి నన్ను సత్యప్రతిజ్ఞునిగా ననుగ్రహింపుమ
ని ప్రార్థించుటయు వేదమూర్తి యగుభగవానుండు ప్రసన్నుండై వై

త్యరాజా! నీనిర్మలభక్తిభావంబునకు నేను ప్రీతుండనైతిని. నీయభీష్టవరప్రదానంబు గావింపుద నర్థింపు యను గ్రహించెను.

కాని బలిచక్రవర్తి యొట్టివరంబును గోరుకొనఁడయ్యెను. అప్పుడు జగన్నాథుండును, త్రివిక్రముండు నగువిష్ణుదేవుండు సంతోషించి యమ్మహాదానశీలుండగు నసురేశ్వరునకు రసాతలాధిపత్యంబును, అత్మాధిపత్యంబును భావికాలంబున నింద్రపదంబును, అవినశ్వరం బగు మహాయశంబును బ్రసాదించి సస్త్రీకుండగుబలిదానవేందుని రసాతలరాజ్యసింహాసనంబునఁ బ్రతిష్ఠించి యథాపూర్వంబుగా స్వర్గరాజ్యమును దేవేంద్రునకుఁ గరగతంబు గావించెను.

—♦ గంగాదేవికి హరజటాజూటప్రాప్తి. ♦—

అని చెప్పి జలజసంభవుండు మరల నిట్లు చెప్పం దొడంగెను.

నారదా! ఆసమయంబున మజ్జననంబునకుఁ గారణుండగువిష్ణుదేవుని సకలదేవతార్చితం బగుద్వితీయపాదము మదీయంబగు మందిరంబు నలంకరించుటయుఁ ద్రిభువనపరిశుద్ధం బగుసవిష్ణుపాదము నేవిధముగా నర్చింపవలయునని భావించుచు నేసీవిశ్వంబంతయును బరికించితిని. ఆప్పుడునాకు సకలవస్తునిచయంబులకంటెను నాకమండలువే పవిత్రంబైనదనియుఁ, ద్రిపురాసురారి యగుదేవదేవునిచే నిక్షేపింపఁబడినయందలి జలమే పవిత్రితమంబనియు నిశ్చయంబుగాఁ దోఁచుటయు వరంబును, వరణీయంబును, వరదంబును, శాంతికరంబును, పరమంబును, శుభంబును, శుభదంబును, నిత్యంబును, భుక్తిముక్తిప్రదంబును, మాతృస్వరూపంబును, భవరోగామృతౌషధంబును, పవిత్రంబును, పావనంబును, పూజ్యంబును, జ్యేష్ఠంబును, శ్రేష్ఠంబును, గుణాన్వితంబును నగు మదీయకమండలుజ్జలంబుచే ముందుగనేనుపవిత్రుండనై మజ్జనమొండగు

విష్ణుదేవున కమ్ముకల్పనంబు గావించితిని.

నేనట్లు కమండలుజలంబు నతిపవిత్రంబుగా భావించి యమ్ముకు సంకల్పంబు గావించినంతనే కమండలుగర్భమునుండి సుమంత్రింబగు నమ్ముజలంబు వెలువడి యావిశ్వమూర్తిచరణకమలంబు నభిషేకించు టయు నవ్వారిధార క్రమముగా మేరుశైలశిఖరంబునఁ బతితంబై నాల్గుభాగములుగా విభక్తంబై భూతలంబునఁ బూర్వదక్షిణపశ్చిమోత్త రదిశల ననుసరించి ప్రవహింపఁదొడంగెను. అప్పుడు దక్షిణముగాఁ బ్రవహించుచున్న జలధారను మహేశ్వరుండు తనజటాజూటంబున ధరియించెను. పశ్చిమవాహిని మరల మత్కమండలుమధ్యంబుననే ప్రవేశించెను. ఉత్తరవాహినిని విష్ణుదేవుండు పరిగ్రహించెను. సుఖప్రదంబగు పూర్వవాహినిని మహర్షులును, పితృగణంబులును, లోకపాలకులును బరమాదరంబున స్వీకరించిరి. అందుచేతనే యాజలంబునకు శ్రేష్ఠత్వంబు గలిగెను.

విష్ణుపాదంబునుండి విగళితంబై దక్షిణాభిముఖంబుగఁ బ్రవహించి మహాప్రభావసంపన్నుండగుమహేశ్వరునిజటాజూటంబు నలంకరించి యున్న జగత్పవిత్రంబగువారిధారయే సకలలోకంబులకును మాతృస్వరూపంబై నది. ఆదివ్యగంగాప్రభావమును స్మరించినంతమాత్రమునఁనే సర్వాభీష్టంబులును సిద్ధింపఁగలవు.

—♦ గౌతమచరిత్రము. ♦—

వత్సా! నారదా! మహేశ్వరజటాజూటంబు నలంకరించి విరాజిల్లుచున్న త్రిలోకపావనియగు గంగాదేవి యిరువురు మహాపురుషుల వలన రెండుభాగములుగా భూతలంబునకుఁ దీసికొనిరాఁబడియెను. అందొకభాగమును గౌతముఁడనునొకబ్రాహ్మణుఁడు వ్రతదానజపతపం

బులచే మహేశ్వరు నారాధించి తత్ప్రసాదంబుచే భూమండలమునకుఁ గొనితెచ్చెను. రెండవభాగంబును మహాబలవంతుండగు భగీరథుం డనుతాజేయుచింప తపోనియమంబులచే శంకరునిమెప్పించి తదమ్రగాం బున నవనీతలంబునకుఁ గొనితెచ్చెను. ఈరీతిగా గంగాదేవికి ద్వైరూప్యంబు సంకల్పితం బయ్యెను. ఆచరిత్రంబు సవిస్తరంబుగాఁ జెప్పెద నాకర్ణింపుము.

ఉమాదేవి మహేశ్వరున కర్ధాంగిగాఁ యాతని కనంతపత్నియై యున్నసమయంబునందే గంగాదేవికూడ నాదేవదేవుని యమూల్యప్రేమలాభముం గాంచెను. పూర్వము గౌరీకల్యాణసమయంబున నాయెడలం గలిగినమనఃకాలుష్యంబు కారణంబుగా సంభవించిన మహాదోషమును నివారణంబు గావించుటకై దీనదయాపరుండును, శ్రీమంతుండు నగుశివుండు చింతాన్వితుండై పార్వతీదేవివంక దృష్టిపాతం బొనరించుచు విశేషరూపంబున రసవృత్తి నవలంబించుటయు నమ్మహాదేవునియం దత్యర్థమంబగుధనోదయం బయ్యెను. అట్టిరస స్వరూపిణి యగుగంగాదేవియందు రసికత్వమును, ప్రియాత్వమును, స్త్రీత్వమును, పావనత్వమును విశేషించి యుండుటంజేసి ఉమాపరమేశ్వరున కన్నిటికంటెను గంగాదేవియే యధికప్రియపాత్రురాలై యుండెను. కావునఁనే యద్దేవదేవుం డాదేవిని నిరంతరమును బ్రేమతో భావించుచుండును. మఱియుఁ గొండొకకారణంబున గంగాదేవి యాశంకరుని జటాజూటంబునఁగూడ నుత్పన్నం బయ్యెను. ఈశ్వరేశ్వరుం డగుశివుం డాగంగాదేవి నతిగోపనంబుగా జటాజూటమధ్యంబున ధరించి యుండెను.

అట్లు శివజటాజూటంబున నిత్యానపాయినియై విరాజిల్లుచున్న గంగాభవానిం గాంచి భవానీదేవి యెంతమాత్రమును సహింపఁజాల

క నిరంతరమును జింతించుచుండెను. మఱియు నయ్యుమాదేవి యీమె
పతివీఁబాసి నప్పుడప్పుడు గంగను బరిత్యజింపవలయు నని గంగాధరు
నిరూపించి యనేకవిధముల బలవంతపఱుచుచుండెను. కాని రసికశేఖ
రుండగు శంభుండుమాత్రి మేవిధముచేనైనను రసపరిత్యాగంబు నేయఁ
జాలక గంగాదేవి నట్లే జటాజూటమధ్యమునందు రహస్యముగాఁ దా
ల్చి యుండెను.

భవానీదేవి యిదియంతయుం గాంచి విచారించి యొకప్పు డే
కాంతముగా నుండి గజాననస్కందులను, జయను బిలిపించి వారితో
నిట్లనియెను. చూచితిరా! కాముకుండగు కైలాసనాథుం డెంత చెప్పినను
గంగను విడువఁజాలకున్నాఁడు. ఆగంగ చంద్రశేఖరున కేకాంతపత్ని
యురాలై యుండుట నాకసహ్యంబుగా నున్నది. ఇఁక నయ్యిరువు
రి సంబంధముఁబాపును శాశ్వతవిచ్ఛేదముం గల్పించుట కుపాయ మేమి
యుం దోఁచకున్నది. అనియనేకవిధంబుల వారితో మంత్రాలోచనం
బు నేయుచు వినాయకు నుద్దేశించి వత్సా! నాపాణేశ్వరుం డగుశం
కరుండు గంగను నెత్తిపైఁబెట్టుకొని నిరంతరము నాతరించుచుండుట
నాకు విచారకరముగా నున్నది. దేవాసురయక్షగంధర్వాదులును, మ
ఱియే యితరరాజన్యులును, మీరును, నేనునుగూడ నెంతపరియత్నిం
చినను మహేశ్వరుం డాగంగను బరిత్యజించునని తోఁచుట లేదు. కా
వున నేను మరల హిమాలయంబునకుం బోయి నాయుద్దేశముసిద్ధించుట
కై ఘోరతపంబు గావింపవలసియున్నది. అట్లు గాదేని మహాపుణ్య
మూర్తి యగుబ్రాహ్మణుం డెవ్వఁడైన దారుణతపంబు చేసి శంకరజ
టాజూటంబు నలంకరించి యున్న యాగంగనర్థించి భూతలంబున శివ
తరింపఁజేయుటకై నఁ బ్రయత్నింపవలయును.

అని చెప్పుటయు విఘ్ననాయకుండు తల్లివచనంబుల నాలకించి

అమ్మా! ఈవిషయంబున నన్నియు, నేనును, జయయును బాగుగ నాలోచించి కర్తవ్యంబు నిశ్చయించి మజ్జనకుండు గంగాదేవిని బరిత్యజించు మనట్టివిధానంబు గావించెనను. నీవీవిషయంబు నిక విచారింపవలదని నివేదించుటయుఁ బొగ్వతీదేవి యయ్యాలుజిల్లి యకార్యభారమును వినాయకునియందుంచి నిశ్చింతురాలై యుండెను.

ఇట్లుండ మర్త్యలోకంబునఁ బదునాలుగు వత్సరంబులపర్యంతము నతిఘోరం బగుననావృష్టిసంభవించుటయు, స్థావరజంగమాత్మకంబగుజగంబంతయును దల్లడిల్లిపోవుచుండెను. అట్టివిపత్సమయంబునందుఁగూడ ధర్మనిష్ఠుండగుగౌతమమునీంద్రుని సర్వకామప్రదంబగు పుణ్యాశ్రమంబున నెట్టికష్టంబును గానరాకుండెను. పూర్వకాలంబున నేను సమస్తప్రపంచమును మాలిన్యపుష్టింప సంకల్పించి దేవగిరియందొక మహాయజ్ఞమును గావించితిని. అందుచే నాకైలేంద్రమునకు బ్రహ్మగిరి యనునామంబు విఖ్యాతం బయ్యెను. గౌతమమునీంద్రుఁడు పూర్వతరాజము నాశ్రయించి సర్వదా నివసించుచుండెను.

ఆబ్రహ్మగిరియందలి మంగళమయంబును, పుణ్యమయంబు నగునమ్మునీంద్రుని పావనాశ్రమంబున నాదివ్యాధులును, దుర్భిక్షంబును, అనావృష్టియు, శోకభయంబులును, దారిద్ర్యదుఃఖంబులును గానరాకుండెను. అయ్యనావృష్టిసమయంబున నాతనిపుణ్యాశ్రమమునందు దక్క మఱియెందును హానికరవ్యాధులు లేకుండెను. ఆగౌతమమునీంద్రునివంటిదాతలును, సూక్తులును, యజ్ఞులును, మఱియెందును లేరు. ఆకాలంబున గౌతముని సత్కార్యంబులచే సర్వసస్యంబు లగుసకలదేవతలును సంప్రీతు లగుచుండిరి. అందుచే దేవమానవలోకంబులయందంతటను గౌతమునిపవిత్రనామము సంకీర్తితం బగుచుండెను. అప్పటిమాసవసంఘమధ్యం దాతఁడొక్కఁడే నిరంతరాయమగ స్వధర

శతుండై! విశాజిల్లుచుండెను.

కృతముగా సకలాశ్రమవాసులగుమునీంద్రులకందఱకును గౌ తమునిమహాత్మభావముంగూర్చి తెలియవచ్చుటయు వారందఱును గ లసి వెవకికొనుచు నయ్యాశ్రమంబునకు వచ్చి యమ్మునీంద్రునియాశ్ర యముం గాంచి సుఖోపవిష్టులై యుండిరి. గౌతముండును వారినందఱ నాదరించి కొందఱనిశిష్యులనలెను, గొందఱని బుత్రులవలెను, గొంద ఱని దంపతులవలెను భావించి యుచితరీతిని బరిపోషించుచుండెను. ఎ వ్వరు దేనిని వాంఛింతురో, దేనిని గైకొందురో, దేనిననురూపముగ భావింతురో యట్టిభోజ్యపదార్థములన్నిం వారికి సమర్పించుచు గౌత ముండు తనయాశ్రమసమాగతులగుమునీందులందఱకు ననేకవిధం బులఁ బతిచర్యలం గావించుచు సర్వదా సంతృప్తులఁ గావించుచుండె ను. ఆగౌతమమునీంద్రునియాజ్ఞచే నోషధులన్నియును బల్లులం బోలి యాశ్రమవాసులనందఱను నిత్యమును దనియించుచుండెను.

ఆసంయమీంద్రుండు త్రిమూర్తులను నిరంతరము నారాధించు చుండెను. ఆతనితపఃప్రభావముచే నోషధులన్నియు నేకకాలమునం డే మొలకలెత్తి ఫలించి భావిఫలంబులకై మరల నంకురితంబు లగు చుండెను. అందుచే నాతనికి సకలాభీష్టపదార్థములును సర్వదా సంసి ద్ధము లగుచుండెను. గౌతముండును బ్రతిదినంబును దనయాశ్రమవా సులఁజేయుసమును బరిశీలించుచుఁ బ్రియపూర్వకంబుగ వారి నాదరించు చుఁ జాలకాలమువఱకు నందఱను స్వకుటుంబములోనివారిగా భావిం చి పోషించెను. సకలమునిజనంబులు నీవిధముగా నాతనియాశ్రమం బున సంతర్పితులగుటంజేసి మునిసార్వభౌముం డగుగౌతమునికీర్తి కృ తముగాఁ ద్రిభువనవిఖ్యాతం బయ్యెను.

అప్పుడు వినాయకుండు తల్లిని గుమారుని జయను నొక్కచో

జేర్చి యాలోచించి తల్లీ! దేవభవనంబున నిరంతరమును గౌతమీ
నీందుగ్రహదివ్యప్రభావము సంకీర్తింపఁబడుచున్నది. దేవతల కసాధ్యం
బు లగుకార్యములనుగూడ సాధించుట కాతపోధనుండు సమర్థుం డని
నేను విని యుంటిని. మహాతపోబలసంపన్నుం డగునాగౌతముఁ డెట్లా
యినను బరమేశ్వరు నారాధించి సంప్రీతుం గావించి యట్లేవచ్చేవ్రు
జటాజూటవిహారిణి యగుగంగాదేవిని భూతలంబున కవతరింపఁజేయఁ
గలఁడని నాకు సంపూర్ణమగు విశ్వాసమున్నది. కావున నాతం డెట్లైన
గంగకొఱకు గంగాధరుని ప్రార్థించునట్టియుపాయము నాలోచించి
యట్టిప్రయత్నముం గావించుట మనకిప్పు డవశ్యకర్తవ్యము. ఆతని
మూలమునఁ గాని గంగాదేవి భూతలంబున కవతరింపఁగలదు.

అని విన్నవించి వినాయకుండు జననియనుగ్రహంబు వడసి యా
ప్పుడే బ్రహ్మసూత్రధరుండును, గృశశరీరుండు నగు గౌతమునిం
దుని యాశ్రమంబునుగూర్చి ప్రయాణంబు సాగించి యథాకాలం
బున సయ్యనఁ బూశ్రమంబును జేరి యచ్చటిమునిగణంబులతోఁ గలసి
తానును గొంతకాలం బందుండి యొకనాఁ డమ్మునివరుల నందఱం
బిలిచి విప్రశేఖరులారా! చిరకాలమునుండి మనమీయాశ్రమంబున
గౌతమమునియనుగ్రహంబుచే నెట్టికొఱంతయును లేకుండఁ గాలక్షే
ము గావించి యున్నాము. ఇఁక మనము స్వస్థానంబులకుఁ బోవుట
యుచితవిధానమై యున్నది. కావున మనల నింతకాలంబువఱకు నా
దరించి పోషించిన గౌతమమునీందుగ్రహకు మనయుద్దేశముల నెఱిఁగించి
యాతనికడ సెలవు గైకొని పోవుదము. అని ప్రబోధించెను.

ప్రజ్ఞానిధియును, సకలసమ్మతుండు నగువిఘ్నేశ్వరునివచనం
బుల కమ్మునివరులందఱు నంగీకరించి తమప్రయాణముంగూర్చి గౌత
మున కెఱిఁగించుటయుఁ బ్రేమమయుం డగుసమ్మునీంద్రుండు వారి

పోకకు సమ్మతింపక మునిశ్రేష్ఠులారా ! నేను కృతాంజలినై వినయ భావంబున మీయందఱకును జరణశుశ్రూషలం గావించెదను. పుత్రి తుల్యం డగునావంటిపరిచారకుం డుండఁగా మీవంటిభూసురాగ్రే సరు లన్యాశ్రమంబునకుం బోవుట యుచితంబు గాదు. మీనివాసం బుచేతనే పుణ్యమయంబై యున్నయీయాశ్రమము మీదేయని భా వింపుఁడు. ఎల్లవిధంబుల స్వకీయంబై యెందును గొఱంతలేకయున్న యీయాశ్రమంబును విడిచి మీరన్యస్థలమునకుం బోవలసినయావశ్యక తయేమున్నది ? కావున నాయెడల ననుగ్రహించి మీరందఱు నిందే సుఖంబుగ నివసించి యుండుఁడని ప్రార్థించెను.

ఇట్లు చెప్పుచున్నగౌతముని ప్రశాంతనిజమనోహరవచనంబుల నాలకించి గణేశ్వరుండు తనప్రభాసకార్యంబున కంతరాయంబు తట స్థింపనున్నదని విచారించి మరల నాబ్రాహ్మణులసందఱ నొక్కచోఁ జేర్చి మునివరులారా ! మనమందఱమును గూడ నీగౌతమున కన్నదా సుల మైపోయితిమి. ఇట్టిమనలను స్వార్థపరుం డగుగౌతముం డూరక విడిచిపుచ్చునా ? మన మెట్లు సామవచనంబులచే నాతనియనుమతిం బడసి స్వస్థానంబులకుఁ బోవఁజాలమూ. ఇంతకాలంబువఱకును మనల నెల్లవిధంబులఁ బోషించిన ద్విజశ్రేష్ఠుండగు గౌతముండు దండార్హుఁడు గాఁడుగదా ! అందుచేతనే యాతని నెట్లయినఁ దప్పించుకొనిపోవుట కు నాకొకయుపాయంబు దోఁచుచున్నది. మీరందఱు నంగీకరించిన చో నేనట్టికార్యంబు నిర్వహించుటకుఁ బ్రయత్నించెద ననిచెప్పెను.

అప్పుడమ్మునివరులందఱును వినాయకుని యాలోచనంబున కం గీకరించి మహాత్మా ! సాధుసత్తముండగు నీగౌతమునుఁగూర్చినకును, సకలలోకంబులకును, సమస్తబ్రాహ్మణసంఘంబులకును శ్రేయోలాభం

బు సిద్ధించునట్టి సరమోపాయంబును గానింపుము. అని పార్థించుట
యు గణేశ్వరుండు భూసురేంద్రులారా ! పుణ్యచరితులగు నీగౌతము
మునీంద్రునకు మహశోసకారణం బగుసద్బ్రహ్మత్వమునే యనుసరించెద నని
చెప్పి వారినందఱను మున్మాటికిని సమ్మతింపఁజేసి యాబ్రాహ్మణప్ర
వరులకందఱకును బ్రియోపాయంబు చేసి జగజ్జననీయగు నిజజననికార్యం
బును నిర్విఘ్నంబుగా నిగ్వహింప నిశ్చయించి జలయం బిలిచి యో శు
భాననా ! నీవితరు లెవ్వరికి నెటుంగరానివిధంబున నొకగణు స్తమకార్యం
బును దీర్పవలయును. నీవు గోరూపధారిణివై గౌతమాశ్రమంబునఁ
బ్రవేశించి వికృతరూపంబున సందలినసస్యక్షేత్రమును విధ్వస్తంబు గావిం
చుచుండుము. ఆసమయంబు నెవ్వఁడువచ్చి నినొకచిన్న బెబ్బకొట్టిన
ను దోడనే యంబా యని యరుచుచు జీవితావస్థయును, మృతావస్థ
యును గాని భావముతో నీవు నిలిచినఁ బోటనే కూలఁబడిపోనలయును.

అని బోధించుటయుఁ బొగ్వతీప్రియపరిచారిక యగుజయాదేవి
వినాయకునిమతంబు ననుసరించి గోరూపమున్ దాల్చి గౌతమునీందు
నిశాలిక్షేత్రంబునఁ బ్రవేశించి యందలిసకలసస్యంబులను భక్షించుచు
యథేచ్ఛావిహారంబు సేయుచుండెను. విప్రవరుం డగుగౌతముఁడు విక్ర
తాకారంబుననున్న యాధేనువుం గాంచి యదలించి యొకజీర్ణతృణం
బుతోఁ బ్రహరించుటయుఁ దక్షణమందే చీత్కారంబు సేయుచు నా
యావుభూపతితంబై పోయెను. ధేనువు కూలఁబడిపోయినంతనే బ్రా
హ్మణసంఘంబునం దొక్కఁపెట్టున హాహాకారంబువుట్టెను. అప్పుడు
బ్రాహ్మణులందఱును వినాయకపురస్సరంబుగా గౌతమునిచెంత కతుదెం
చి ఓమునిపుంగవా ! మేమిఁక నీయాశ్రమంబున నిలువఁజాలము. మే
మన్యస్థానంబులకుం బోయి నివసించి యుండెదము. ఇంతకాలంబువఱ
కును నీవు మమ్మందఱను బుత్రనిర్విశేషంబోలి వరమాదరంబునఁ బరిపాలిం

చితివి. 'కావున మేమిప్పు డేకగ్రీవముగా నీయనుమతికొఱకుఁ బ్రార్థిం చుచున్నాము.

అని మునివరులందఱు నేకవాక్యంబుగాఁ బలుకుటయు గౌతమ మునీంద్రుండు వజ్రాహతంబగుభూరుహరాజమువోలె నిశ్చేష్టుండై భయమనోన్ముఖుఁడై యున్నయాబ్రాహ్మణులయెదుట నిలువునఁ గూలఁబ డిపోయెను. అప్పుడు బ్రాహ్మణులండఱును సాంత్వనవచనంబులతో మునీంద్రా! చూచితివా! రుద్రజననియు, జగత్పావనియు నగుగోదే వి నీపవిత్రాశ్రమంబునఁ బడిపోయినది. తీర్థదేవతాస్వరూపిణి యగు గోమాత యిందుఁ బతితయైపోవుట కారణంబుగా మేమిటనుండి వెడ లిపోవుటయే యవశ్యకర్తవ్యం బైనది. ఇంకను మేమియాశ్రమము నందే నివసించి యుంటిమేని మాయొనరించుసత్కర్మానుష్ఠానంబు ల న్నియును నిష్ఫలంబులై పోవును. కేవలతపోధనంబుకంటె మాకిక న వ్యంబగుధనం బేమున్నది? అదియే మాకుఁ బ్రధానంబైనది.

అని మునివరులందఱు నేకవాక్యంబుగాఁ బలుకుటయు మునివ రుండగుగౌతముండు వారియెదుట వినయవినమితుండై నిలిచి మహా త్ములారా! మీరందఱు నిప్పుడు నాకు సహాయులై నిలిచియుండి న న్నెట్లో పవిత్రునిం గావింపుఁడు. అని ప్రార్థించుటయు బ్రాహ్మణపరి వృతుండగును, భగవానుండు నగువిఘ్నేశ్వరుం డప్పుడు గౌతముం గాం చి సంయమీంద్రా! ఈధేనువిప్పుడు మరణించునో, జీవించునో యెట్లు నిశ్చయించుటకు నవకాశము గానవచ్చుట లేదు. ఇట్టిస్థితిలో నీపాప కార్యంబునకు నిష్కృతినిగాని, గతిని గాని నిర్ణయించి చెప్పుట కుపా యము మేమున్నది? అని ప్రశ్నించుటయు గౌతముండు మహాత్మా! నే నేమిచేసినచో నీధేనువు జీవించి మరల లేచునో, ఎట్టిప్రాయశ్చిత్తంబు వలన నాపాపంబునకు నిష్కృతిలాభం బగునో దయయుంచి నిర్ణయిం

చుటకు మీకంటను సమస్తులగుచూ దెన్నిరున్నారు? నాయెడల నను గ్రహించి యిట్టివోపాపనోదసంబుల్ల మీరువిధించినకార్యమును మ నఃపూర్వకంబుగా నిర్వహించుటకు నేను సంసిద్ధుడనై యున్నాడను.

అని యీవిధముగా వసుపరిభావసంపన్నుండును, శాంతమూ ర్తియు, సచ్చరితుండును సగుగౌతముఁడు పల్కించుటయు బ్రాహ్మణ రూపధరుండగువినాయకుం డాతనిం గాంచి గౌతమమునీంద్రా! నేని మ్మునివరులమతంబుల ననుసరించి యొకయుపాయమును జెప్పుచున్నా ను. దీనిని నీవును వీరునుగూడ సంగీకరించి తీర్పవలయును. అవ్యక్తం డగు బ్రహ్మదేవునికమండలుమధ్యగతంబగుజలంబు మహేశ్వరజటా జూటము నలంకరించియున్నవిషయము మనమందఱము నెఱింగియే యున్నాము. మునివరుండ వగునీవు మహాతపసంబు గావించి నియమ పూర్వకంబుగ నాజలము నిచ్చటికిం దెచ్చి భూపతితనైయున్న యీగో మాత నభిషేకింపఁగలిగినచో నన్నువిధంబులఁ బరిశుద్ధుండవు గాఁగలవు. అప్పు డిట్టిసంకోచంబును లేక మీమందఱమును నీయాశ్రమంబున నివ సించి యుందుము. అని వినాయకుండు చెప్పినంతనే స్వర్గమునుండి విజయధ్వనులు చెలఁగెను. పుష్పవర్షంబు గురిసెను.

అంత గౌతముండు కృతాంజలియై భూసురవరులారా! మదీ యం బగుతపోబలంబుచేతను మహేశ్వరుని యనుగ్రహంబుచేతను, బ్రహ్మాణ్యులకృపారసంబుచేతను, మీయందఱుపరిశ్రమంబుచేతను నా యుత్తమసంకల్పం బవశ్యంబుగ సంసిద్ధం బగుఁగాక! యనుటయు బ్రా హ్మణులందఱు నట్లే యగుఁగాక! యని యేకవాక్యంబుగాఁ బలికి గౌ తముని యనుమతివడసి యన్నజలసమృద్ధంబు లగుతమతమయాశ్రమం బులకుం బోయిరి. గణనాథుండును గృతకృత్యుండై జయాసహితంబు గ వెడలిపోయెను. మునిప్రవరుం డగుగౌతముండు నిజతపోబలంబుచే

నిష్పాపుండై యీవిచిత్రసంఘటనముంగూర్చి యనేకవిధంబులభావించి ముహూర్తమాత్రంబున జ్ఞానదృష్టిచే సర్వంబును గ్రహించి యాత్మపా పవినోదనమిషంబున దేవకార్యసాధనంబును, గౌరీదేవి కభీష్టసంపాదనంబును, సకలలోకోపకారంబు నగునని నిశ్చయించి గంగానయనం బెల్లవిధంబుల శ్రేయస్కరంబని భావించి తనకెట్టిపాపంబును నిజంబుగ సంభవింపలేదని యెఱింగి ప్రీతుండై త్రిలోచనుండగు వృషభవాహ నుండును, జగత్పతియు నగుదేవదేవు నారాధించుటకై యాబ్రహ్మగిరి నుండి నికలసురాసురసంపూజితంబును, ఉమామహేశ్వరసంశోభితంబు నగుకైలాసశైలంబునకుఁ బ్రయాణ మయ్యెను.

—♦ గౌతమాశ్రమయనము ♦—

వత్సా! నారదా! ప్రక్షాళనసంపన్నుండగుగౌతమమునిచం ద్రుండు కైలాసంబుఁ జేరి మహాసత్వమున శుచియై యు పవసించి యీవిధంబునస్తోత్రము సేయ నారంభించెను. ఈశ్వరా! నీవు భోగార్థులగుజీవుల కభీష్టభోగపరిదానంబు సేయుటకై గుణవంత బులును, మహాత్మంబులు నగుఅష్టమూర్తులను ధరించి యుంటివి. సోమమూర్తివగు నిన్నెల్లరును సర్వదామహాదేవనామంబున సంకీర్తనం బు సేయుచుందురు. సకలలోకసుఖసంపాదనంబుకొఱకును, సమస్తచ రాచరభరణంబుకొఱకును, సంపదభివృద్ధిసంపాదనంబుకొఱకును మహే శ్వరుండ వగునీవు మహిమయరూపంబుల విరాజిల్లుచుందువు. దేవా! నీవు జలస్వరూపుండవై సృష్టిస్థితిలయంబులను గల్పించుచు భూమండ లంబున కాధారుండవై యుందువు. శివుండవు, శాంతస్వరూపుండవు ను నగునీవు లోకంబులకు శర్మధర్మంబులను బ్రసాదించుచుందువు. దేవా! ఈజగంబంతయును నీచేతనే పరితిష్ఠితం బైనది. చంచార్క

మయం బగునీరూపము కాలవిభాగంబును, అమృతవర్షణంబును, సృ
ష్టిస్థితివినాశంబులను, గావించుచు జీవులకు హర్షసౌఖ్యోన్నతులను గ
ల్పించుచుండును. త్రిలోచనా ! నీవు వ్యక్తి, గతి, శక్తి, జీవనవ్యవస్థాపన్ని
మోడంబులను, బ్రకాశించుచుండ్ల నీ రూపమునూ నీవే యుందువు. కాని
వస్తుతః నీ వాకృతిపరిమితుడవు. నీదివ్యశక్తి స్వరూపము నెఱింగినవా రెవ్వరు
ను లేరు. దేవా ! నీవు ఎక్కడనుండియూ ఎట్లు విరాజిల్లుచుందువు. కార్యం
బులును, ధర్మార్థములును, చిత్తము, సంచరించుటయును, చ్యావాభూము
లును, భుక్తిముక్తులును నీయధీనములు నీకంటె సహాయంబులు గావు. ధ
ర్మవ్యవస్థకొఱకై ఋగ్యజుస్సామాథర్వణులను వేదసంఘము లగు వివిధవేదశి
ఖలను, వివిధపురాణాగమంబులను, బ్రహ్మవిష్ణ్వీశ్వరాదులను, వివిధశాస్త్రము
లను విభాగించి, వీటిపై నీవు ప్రత్యక్షరూపుడవై యుందువు. శంభూ !
యజ్ఞయ, యజ్ఞంబులను, విహితకర్మంబులను, ఋత్విక్కులను,
యజ్ఞస్థానంబులను, యజ్ఞపశువులను, యూపాకంబులగు దేశకాలపా
త్రాదులను నీవస్వరూపంబులు. నీయందు మనోవాక్కులకు పరమూర్ధన్యత్వం
బుగా నిర్ధారించబడినది. నీవు ఋగ్వేదుడవు, పరితిభాండవు, పరిదాత
వు, పరిదానంబవు, పరస్వరూపుడవు, పరమాత్మవు, పరమపురుషుండవు, ప్ర
త్యగాత్మవు, పరాపరాత్మవు నీవయుందువు. దేవేశ ! సమస్తంబును నీవే.
పరమేశ్వరా ! వేదవిద్యాస్వరూపంబులకును, సురాసురదేవంబులకును మతీయు
బుద్ధిపరిముఖంబులను నిరంతరవిరాజితుడవు. అజుండ
వు, అప్రమేయుండవు, విభుండవు, సత్యస్వరూపుడవు, భగవానుండవు
నగునీకు నమస్కారము.

దేవా ! పరిక్షతి యంతయు పరికటీభూతం బై యున్నసమ
యంబున విశ్వామిత్రుండగు నీవు ప్రకృతినంతను స్వకీయంబగు సంప
త్తిగా భావించి యథేచ్ఛాసంచారంబుచే చిన్నరూపంబులం బ్రతిభాసి

ల్లుచుండుచున్న. బహువిశ్వమూర్తినగు నీ ప్రభావం బచింత్యంబై నది. ప్రభవంబున కాదికారణంబును, నిత్యంబును, సర్వలక్షణసంపన్నంబును, విలక్షణంబును, శివంబును నగు నీ దివ్యశక్తినల ననాదినుండియు ననవరతంబును సృష్టిస్థితి వృద్ధిలయంబులు సంభవించుచున్నవి. ఆది వ్యశక్తి నీ కభిన్నంబై నది. దాని కసాధ్యం బగునది యేదియును లేదు. హరుండ వగు నీ కాశక్తియే ప్రియురాలు. నిఖిలజగజ్జనయిత్రియు, మహోయశస్వినియు, సోమప్రియయు నగు నయ్యంబాదేవి ప్రీతికొఱకు జీవులు నిరంతరమును పరమాన్నభనాదిదానంబులును, ధర్మాచరణంబులును తపోనుష్ఠానంబులును గావించుచుందురు. ఏదేవికృపాపాంగమును దేవేంద్రాదులకూడ నపేక్షించుచుండునో, ఏతల్లినామోచ్చారణంబుచే సకలమంగళంబులును సంప్రాప్తంబు లగునో, ఏజనని సమస్తజగంబులయందును వ్యాపించి విరాజిల్లుచుండునో అట్టిచందిరికావిమలకాంతిస్వరూపిణి యగు నమ్మహాదేవి నిరంతరమును విశ్వమండలమును విమలీకృతమును జేయుచున్నది. బ్రహ్మాదిస్తంబపర్యంతమునుగల చరాచరప్రపంచమునందలి జీవుల బుద్ధినయనచైతన్యంబులును, మనఃప్రముఖాంతఃకరణంబులును స్వప్రసాదంబున సఫలంబులుగా జేయు జగద్గురుస్వరూపిణి యగు నాసుందరీమూర్తియే నిశ్చయముగా నావాగీశ్వరి. ఇతరులమాటలేల? చతుర్ముఖునకుగూడ మనోమాలిన్యమున గల్పింపరాని జగన్మాత యగు నవ్వాగ్వీశ్వరియే అనేకవిధంబుల నాలోచించి పరమోపాయంబు నిశ్చయించి సమస్తప్రపంచంబును పవిత్రంబుగా జేయుటకై గంగావతారంబు నంగీకరించియున్నది.

దేవా! విశ్వావాసు లగు సకలజీవులును శ్రుతివాక్యంబులచే పరమేశ్వరుని ప్రభుత్వమునూర్చి యాలోచించి వివిధపరిమాణపూర్వకంబుగా సకలధర్మంబుల ననుష్ఠించి నానాభోగంబుల ననుభవింపగ

లగుచున్నారు. పరమేశ్వరా! అవి యున్నియును నీవిభూతికళలు న
న్యంబులు గావు. సమస్తనిగమాగమకావ్యంబులును క్రియలును కా
రణంబులును గూడ ననాదికర్తవగు నీసిద్ధ లనియే నిర్ణయంబు లైనవి.
సారభూతంబును, ఏకమాత్రోచ్చారణీయంబును, పరమంబును బ్రహ్మ
పదంబు నగునిన్ను భావించి నిన్నెనుగబుంచి మోక్షగణంబులు ముక్తి
లగుచుండుదు. అట్టివారి కేకోద బుసరావృత్తి లేదు. సాధకోన్మత్త మ
నిన నుమాపతి వగు నీవే. భగవానుండ వగు నీపు మాయానరేంబును
నేయోగరూపంబుల ధరించుచుందువో జగన్మాతయగు నీశ్వరిగూడ ప
దనురూపంబు లగునవతారంబుల నొందుచుండును. తల్లి యగునాపో
యండే పతివ్రతాధర్మము ప్రతిష్ఠితంబై యున్నది. జగత్పితరులగు నీ
పార్వతీపరమేశ్వరులారా! వీరాను సమస్కారము.

అని యిట్లు గౌతముండు ప్రార్థించుటయు, నృషభధ్వజుం డగు
మహేశ్వరుండు భవానీ సహితుండుగ బ్రమథగణపరివృతుండై యూత
నియెదుట సాక్షాత్కరించి ప్రసన్నచిత్తంబున వరాన్! గౌతమా! నీ
యుత్తమభక్తికిని స్తోత్రంబునకును ప్రశాచరణంబునకును నేను బరితు
ష్టుండ నైతిని. దేవగణంబులను దుర్లభంబైనదైనను నీయభీష్టంబును
దీర్చుటకు సంసిద్ధుండ నైతిని. వరప్రార్థనంబు గావింపు మనుటయు వా
క్యవిశారదుం డగు గౌతముండు విశ్వవిధాత యగుసీశ్వరుని వాక్యప్ర
వణంబునం బ్రహర్షితపులకాంకితవిగ్రహుండై యూనుండ భూమ్యంబులు
విడుచుచు ఆహా! ఏమి! నాభాగ్యంబు! నాధర్మము సాఫల్యం బైన
ది. నావిప్రపూజనము ఫలించినది. లోకగతి యంతవిచిత్ర మైనది!
అని భావించి మహాదేవా! నీవు నాయెడలఁ బరితుష్టుండవైతివేని భ
వదీయం బగు జటాజూటంబున నివసించి యున్న సురాసంపాదని యగు
గంగాదేవిని నాకుఁ బ్రసాదింపుము. సర్వదేవేశా! త్రిపురాంతకా! నీ
కు నమస్కారము.

అని గౌతముండు ప్రార్థింపఁగాఁ దలంచుచుండు బ్రీతుండై మునికులతిలకా ! నీయుపకారంబుకొఱకును త్రిలోకహితంబుకొఱకును నిన్నంతర్యామిగా నీవు గంగాదేవి నర్థింపఁగలిగితివి. ఇంకను నీ కేమి గావలయును ? అని యనుగ్రహించినంతనే గౌతముండు మదీయంబగు సీస్తోత్రకార్యమునే నేభక్తుండై నను నిన్ను సంకల్పంబు గావించినంతనే యీతనికలాభీష్టంబులును సంపన్నంబులగునట్లు చేయుము. జగన్నాథా ! నీజటాజూటనివాసినియు, త్రిలోకపావనియు, శ్రేయసియు నగుగంగాదేవిని బ్రహ్మగిరినుండి యవనరింపఁజేయుము. ఆదేవి సమస్తనదులయందు నుత్తమతీర్థంబై సాగరాభిముఖంబుగఁ బ్రవహించుచుండగాక ! అందలిజలంబులయందు స్నానమాచరించినచో మనోవాక్కాయికంబులగు బ్రహ్మహత్యాదిమహాపాతకంబు లన్నియును నశించుగాక !

శంకరా ! చంద్రసూర్యగ్రహణములు, అయనములు, విషువత్సంక్రాంతిపర్వముహూర్తంబులగుపుణ్యసమయములును పట్టినప్పుడు సర్వతీర్థస్నానంబు గావించినఫల మీతీర్థంబును స్మరించినంతనే లభింపవలయును. సత్యయుగంబునఁ దపంబును, త్రేతాయుగంబున యజ్ఞప్రతిష్ఠానంబును, ద్వాపరంబున యజ్ఞదాననిర్వహణంబును, కలియుగంబునఁ గేవలదానంబును శ్లాఘ్యంబు లని నిర్ణయింపఁ బడినని. ఇట్టి సమస్తదేశధర్మంబులును, దేశకాలయోగంబుచేఁ బ్రసిద్ధంబులగు నాతోస్మదాచారధర్మంబులును, సకలతీర్థస్నానంబులును, దానంబులును, వ్రతంబులును సంపూర్ణముగా నిర్వహించినచో నెట్టిపుణ్యంబు లభించునో యట్టిపుణ్యం బంతయు నీగంగాదేవిని స్మరించుమాత్రనే పొందవలయును. సాగరగామిని యగునీసురతరంగిణిప్రవహించుచు ఎన్నిదినంబులు దన్నిటియందును మీరధిష్ఠించి యుండవలయును. మఱియు నిటతీర

మునుండి దశరథోజనపరియంతం బనుభూతాగమపక్షపాతియన నివసించువా
ళ్లెల్లరును ముస్తలు గావలయును. రథోత్సవాసంబు గావింపకున్నను
వారిపితృగణంబులకు మోక్షలాభంబగుంగాక ! సప్తమ్యష్టమీపాతాళంబు
లంగలసకలతీర్థంబులొకటయుగాక, తూదివ్యతీర్థంబొక్క టియు నొకటయుగా
నగుంగాక ! దేవా ! ఇదియే నాయభీష్టము. నీనీకు సమర్పించదగిన దేది
యును లేదు.

అని గౌతమమునీంద్రుడు పల్కుచుండగా నదేవదేవుడు సకలతీర్థ
బుకంబు సేకరించుమే ప్రసన్నుండై యుండెను. దీనినిమిత్తమున సేర్చము లేం
టునేన్నటికిని తీసుకొనుచుగాని ! సకలమునీసమాజంబులకంటె నీగౌతమీతీర్థమే
యుత్తమంబై సజనని మనుమొగ్గిడిని నటించుచున్నది. అని యనుగ్ర
హించి యంతర్హితుండగుచుండ, బుత్రకామమునీంద్రుడు గౌతమీసకల
మునిగణపరివృతుండై మహాభక్తిపూర్వకంబుగా నిట్లనియుంచిరి. దేవా
బుల్లును, మహర్షులును బ్రార్థించుటచేతనుంటయు, మత్ప్రియమగుటచేత
లును జయజయారావములుచేసి పితృదేవతలు ప్రతిధ్వనింపంబులుగాగా జేయు
చు విప్రవరుండగు నాగౌతముని మహిమోత్సాహంబుల నర్చించవచ్చిరి.

—♦ గౌతమీమాహాత్మ్యకథాప్రారంభము. ♦—

వత్సా ! నారదా ! గౌతముం డిట్లు పలికెను, సియుశచిష్ఠంబున
గంగను గొనితెచ్చి దేవగణములాపాపములు బోవును బ్రహ్మగిరిపాషా
ను బూజింతుం దడయుకను. బ్రహ్మగిరిపాషాణమండపమును బ్రహ్మగిరిశి
రంబున స్థాపించి త్రిలోచనుం డగు దేవదేవుని స్మరించుచుం గృతాభి
జలిమై గంగాదేవి మ్రొక్కెంది, పితామహాసంభూతా ! సర్వకామప్రదా

యినీ ! జనసీ ! నీవు నన్ను క్షమింపుము. శాంతుడాలవు గమ్ము. సకలహితసాధనంబున కై సుఖగమనంబు సేయుము. అని ప్రార్థించు టయు, గంగాదేవి దివ్యమాలికాలంకృతయు, దివ్యసుగంధానులేపిత యు, దివ్యాలంకారవిభూషితయు నగు దివ్యాకృతిం దాల్చి, వత్సా! గౌతమా ! నీవు సత్యవచనుండవైతివి. నేనిప్పుడు దేవభవనంబున కైన ను, బ్రహ్మకమండలుమధ్యంబున కైనను, రసాతలంబున కైనను బ్రియాణంబు గావించెద ననుటయు, గౌతముండు ' ఓతల్లీ ! త్రిలో కోపకారార్థమై నేను నీకొఱకుఁ ద్రిలోచను నర్చించితిని. దేవీ! దయా మయుం డగు శంకరుండు నాకు నిన్ననుగ్రహించెను. ఇవ్విషయం బున నీవు నాపార్థనంబు నన్యథా గావింపకుము ' అని వేఁడుకొనుచు న్న గౌతమునివచనంబు లాలకించి గంగాదేవి యించుక యాలోచించి తన్ను మూఁడుభాగంబులుగా విభజించుకొని స్వర్గమర్త్యపాతాళంబు లకుఁ బ్రచారంబు గావించెను. త్రిలోకగామిని యగు నాగంగాధార స్వర్గంబునఁ జతుర్భాగంబులుగను మర్త్యలోకంబున నస్తభాగంబులు గను, రసాతలంబునఁ జతుర్భాగంబులుగ విభక్త యయ్యెను. ఈవిధ ముగాఁ బంచదశభాగములై గంగాదేవి త్రిభువనంబులయందును బ్ర వహించుచుండెను.

సర్వభూతస్వరూపిణియు, సర్వపాపవినాశినియు, సర్వాభీష్టప్ర దాయినియు నగుగంగాదేవి నిత్యపావని యని వేదంబులును గీర్తించు చున్నవి. మర్త్యులు భూమండలంబునఁ బ్రవహించుచున్న యాదేవీ మూర్తినేకాని స్వర్గరసాతలంబుననున్న యామెదివ్యమూర్తుల సందర్శిం పఁజాలరు. గౌతమునిచే నిట్లనతారితంబైన గంగాదేవి సర్వదేవతాస్వ రూపిణియై పూర్వోత్తరాభిముఖంబుగఁ బ్రవహించుచుండెను.

అనంతరము మునిశార్దూలుం డగుగౌతముండు సకలదేవర్షిగణ

సేవితయుఁ, దివ్యలోకపావనియు, జగన్మాతయునగు గంగాదేవికిఁ బ్రదక్షి
ణంబునేసి సుదేష్ణ్యరుం డగుతిర్యగ్లోచనుఁ బ్రసన్నుఁ జేసి తత్తీరంబులనా
స్నానముసేయవలయు ననిభావించినంతనే కరుణాసాగరుం డగుశివుం
డచ్చట సాక్షాత్కరించుటయు, గౌరముండను క్షేత్రపాలుండు శ్రీ
ప్రభావంబున నాదేవదేవునియనుమతి నిచ్చి, మునీశ్వరా ! జగద్ధితంబు
నకై యీతీర్థస్నానవిధానంబును నిది స్థలంబుగా నుపదేశింపుమనుటయు నని
పార్థించెను.

అంతట సదాశివుండు పలుకుచున్నాఁడు ! మునుల్లారా ! తదనం
తరస్నానవిషయంబును సమస్తపాపాలు నిర్ములనంబుఁ జేయ నాకీర్తింపుము.
తీర్థసేవాతత్పరుఁడు మనుజుఁడు పుణ్యనదీసముద్రంబు నిన్న
రించి చేరినయెడ్ల గాదిమహాపురి యమరావతిని బ్రహ్మహత్యాపాపంబు
చేసి వారియాజ్ఞచేతను బ్రహ్మకపాలంబు కరంబంటిన పాపాత్ము
లతోడి వాక్యాలాపంబుఁ బరిహరించి పుణ్యాత్ములతోడ సహవాసము
యును. పాపాత్ములయుపపాతకులయు మహాపాతకులయు సంసర్గంబు
బులు గావించుపాపాత్ములను, బ్రహ్మఘ్నులను, దుర్జనులను, గీ
ర్తిసంపన్నులు సహవాసి మిత్రులైనవారిని గావించుకొనరాదు. భక్తవత్సలుని
ష్ణులును దుష్టసహవాసులైనవారిని సహవాసిమిత్రులను, లోభంబు లగుసా
ధువులకు అన్నపానాదులిచ్చినవారిని గాంచిన ధనధాన్యపుత్రయశోభా
లగు దివ్యచరిత్రులను సాలోక్యమునుఁ బొందుదురు. ఇట్టిపుణ్యస్థానంబుల నీశ్వ
సేవనంబు గావించువారికి దీర్ఘాయుర్వృద్ధి యగును.

కౌశికమహామునీంద్రా ! ఈ సంసారంబులో నిట్టిపుణ్యక్షేత్రంబుల బహు
స్థానంబుల సమస్తపాపంబులు వినాశనంబొందును. మఱియొకటి
డనగు నేనును తుంగభద్రయం దిట్టిపుణ్యతీర్థంబులఁ గనుంగొ
ను. గంగాద్వారంబున, బ్రహ్మకపాలంబున, నిరంతరనివాసంబును

నిస్థానత్రియమునందు భాగీరథీదేవి మానవులకు భుక్తిముక్తిప్రదాయిని యై యుండును. అమరకంటకక్షేత్రంబున సర్వాభీష్టంబు గను నర్మదానది ప్రవహించుచున్నది. ఈమహానది చానితోసమ్మిళితం బగుచున్నది. ప్రభాసతీర్థంబున సరస్వతీనది ప్రవహించుచున్నది. కృష్ణా, భీమరథీ, తుంగభద్రల సంగమస్థానమును, పయోష్ణీసంగమస్థానంబును ముక్తిప్రదంబులు. వత్సా! నాచమనక్షేత్రంబుచే నీగోదావరీనది ప్రవహించుచున్నస్థానంబులయం దంటిటను మానవులకు స్నానమాత్రంబున సకలాభీష్టంబులు సిద్ధించును. కొన్నితీర్థంబులు కాలసాధ్యంబును, మఱికొన్ని దేవసమాగమవశంబును బుణ్యమయంబులై యుండును గాని యీగౌతమమహానదిమాత్రము సర్వకాలంబులయందును సర్వస్థానంబులయందును బుణ్యతమంబై యుండుననుటకు సందియంబులేదు. మునిశ్రేష్ఠా! ఈదివ్యనాహిని ప్రవహించుచున్న స్వర్గతరంగిణీమధ్యంబునను సాధ్యతీర్థకోటితీర్థంబులు విరాజిల్లుచుండును.

ఈనదీమతల్లి గంగా, భూపేశ్వరి, క్షిప్రవి, బ్రహ్మి, గోదావరి, నంద, సునంద అను నామంబులచేఁ గీర్తింపఁబడుచుండును. బ్రహ్మతేజంబుచేసమానీతయైనయీగోదానదీ సకామదాయినియు, పాపనాశినియు నైనది. నాకు నిరంతరము సతిప్రియం బగు నీగోదావరీస్మరణమాత్రంబుననే సకలపాపంబులను నశింపఁజేయును. పంచభూతంబులయందును జలమే శ్రేష్ఠమైనది. దానితరువాతనే తక్కినభూతము లన్నియుఁ దీర్థభూతము లగుచున్నవి. ఈజలంబులలో భాగీరథి శ్రేష్ఠమైనది. దానికంటెను గోదావరీనది శ్రేష్ఠమైనది. హరజటాసహితం బుగ నానీతంబయిన దీనికంటె శుభావహంబు లగుతీర్థంబు లెవ్వియును లేవు. స్వర్గమర్త్యాదిలోకంబులయం దంతటను గౌతమితీర్థమే సర్వార్థసాధక మైనది. అని గౌతమునకుఁ జెప్పి శివదేవుం డగుమహేశ్వరుం డంతర్ధానం డయ్యెను.

—♦ భాగీరథీ వ్యవతరణము ♦—

వత్సా! నాగదత్తా! పుత్రికాలంబున నీ వసిష్ఠుని మనుమనిం బొంబున నిక్ష్వాకుకులంబును యజ్ఞనిధియనుండును, నిన్నొక్కనిమిత్తంబును, దానికి లుండును నగుమనుమడు డును మనుకథలు భూమినిపాలనమును బరిపాలించు చుండెను. అటమీద బహుభ్రమణాయాసము లను నిరుపమిత భోగ్యలు, ౫ లరు. అయిదును మమ్మగకాంతాసహితులు నంతఃపురమందు నిత్యంబును నోకనాడు నిరుపమితవిహారంబు డెసలు మనుష్యులు దానవులనియెడి భేదమిం పించి విధివిధానంబుల బాణిగ్రహణంబు లయిన భార్యలయందును సి శ్లేషింపవలదు మని వారించుటకు మన మనుష్యులు పుట్టుటయు రాజా! నీవు మన్నించి మనుష్యులమధ్యమున నుండుమని యానతిచ్చుట డు మని నిజభాగంబునకుం బోయినం బోయిరి గాపిలదేవు. మగిరుండును వసిష్ఠానుమతంబున నిరుపమితవిహారంబులం నొకనాడు నదీ నిధి యగు నొకమహానదీప్రవాహంబు దాటికి దరుణంబు రాజు మగ రునిచే యజ్ఞాపించినవాడై యాజ్ఞాపించి మనుష్యులు పుట్టుటయు లయునో యనుచు మది నాలోచించుచుండును మగిరుండు పంచత్వము ను వాంఛించుచు. అంత మమ్మగకాంతాసహితులు రాజు! నీ భోగ్యనలన వంశధరుం డగు నొకపుత్రుండును యజ్ఞోపవీత మిచ్చినచో నిరువదివేల మంది తనయులును గలుగుదురు నీ వంచించి మమ్ము బోనిచ్చి మేమిట్లు కొంత కాలంబునకు మమ్మగకాంతాసహితుడవై నీ వు మునివరులు గూడి సంతోషం బుద్భవించును.

రాజు గురుమనుమనియందు భూరిదక్షిణాసహితంబులు నగు నానాక్రతు ధంబులను గావించుచు. అతం డొకప్పు డొకమహాయజ్ఞంబు గావించుటకు పుత్రుల సహాయత్వకారణంబునకు నిరవొసంగుచియుండ, శతసహస్రంబు, ఫలరులు

కొంతకాలానంతర మశ్వమేధయాగము సంకల్పించి కొండొకచోనుంచెను. పరాక్రమవిభవ లగు సగరసుతులు అయ్యశ్వంబుతోడ భూమండల మంతయు సన్వేషించుచుండగ నొందటను రాతలను లాయశ్వమును రసాతలంబునకుఁ గొనిపోయిరి. మాయావులగు వాకిన్యాములను సగరసుతులు గనుం గొనఁజాలకపోయిరి. వారు కపిలుండను బ్రహ్మర్షులు సరోవరములు వనములు మొదలగుపరిసేశములయందెల్ల వెదకి యయ్యశ్వంబు నెం దును గానక దేవలోకంబునకుఁగూడఁ బోయి యందెల్లరియడల నన్వే షించిరి గాని అయ్యాగహయంబు జాడను గోచరింపకుండెను.

ఇట మహారా జగుసగరుండు ముగ్గురాణులచేఁ గృతస్వస్త్య యనుండును, గృతసుంగమనును ప్ర యుక్తశ్వంబు గానంబడకుండు టకై చింతించుచుండెను. సగరపుత్రులారాయుచు లగుసగరసుతు లల్లు య జ్ఞహయాన్వేషణార్థము గావింపుచు మందమున గానక పరితపించుచున్న సమయంబున మాయాశ్వంబు రసాతలంబున బడిన దని యాకాశవాణి పలికెను. సగరపుత్రులు తావకాటు బాలకించి తత్ క్ష ణమం దే రసాతలగమనంబున కుద్యమించి భూతలంబును ద్రవ్వి నాగంభిం చిరి. ఆపమయంబున వారు త్రుళ్ళుగొని మృత్తికాభక్షణంబుననే శాం తు లగుచు రాత్రించివంబులు భూఖననంబు గావించి రసాతలంబునఁ బ్రవేశించిరి. బలవంతులును గృతకృత్యులును సగు సగరసుందను లీరీ తిగా రసాతలంబునకు వచ్చి రను వార్త నాలకించి రాజు లందఱును భయభ్రాంతులై మహానిదాగ్నిముద్రితుండై యున్న కపిలమహాముని సమీపంబున కశ్వమును గొనిపోయి యాతనిశిరోదేశంబున దానిని బంధించిరి.

పూర్వకాలంబునఁ గపిలమునీంద్రుండు నిద్రయనుమాట నెఱుం గకుండ, బహుకాలంబు శ్రమపడి పరిధానం బగు నొకదేవకార్యంబు

సాధించి శాంతుఁడై, యాతండు సురగణంబుల నవలోకించి నాకు ను
ఖనిదార్థిస్థానంబును బ్రసాదింపుఁ డని కోరుటయు, దేవత లాతనికి రసా
తలంబును బ్రసాదించిరి. అప్పుడు కపిలుండు దేవతలం గాంచి నాని
ద్రాభంగంబు గావించువాఁ డెవ్వండైనను వర్ణణంబు భస్మీభూతుండు
గావలయును. అట్లగుటకంగీకరించినచో నేను నిరంతరాయముగ సుఖ
నిద్రం గాంతునను. కాకున్నచో నాకీనిద్రానలసఁ బ్రమాదజనంబు లేమ.
అని యడ్గించి యేనతలసమ్మతిం బొంది యాతండు రసాతలంబుఁ జేరి
శయనించి యుండెను. మాధ్యాహ్న లనురాగేనులు కపిలమునీంద్రుని
మహాప్రభావంబెఱింగినవారుగాన్పున గమ్యంబుసేయకుండఁగనే సగరసు
తను లందఱును నొక్కసారిగ సముసిదిన్నట కదియే యుపాయము మను
నిశ్చయించి యయ్యశ్వమును గపిలునినివాసంబునఁ గన్పట్టి లేఁతు
రుగునో యనుచు మను యుపనిషత్సమూహంబుతో నుపాసంబును
నిల్చి యుండిరి.

సగరసుతులు రసాతలంబుఁ బ్రవేశించినంతనే తమయశ్వము
ను, దానినధిష్ఠానమును జేయనించియున్నపురుషునిఁ గాంచి యాతఁడే
యజ్ఞహంత్రు డని యశ్వము సమీపించె నదియు, నీతని వధించి తమ
యశ్వమును గొనిపోవలయు నదియు నిశ్చయించిరి. అంచలఁ గొందఱు
మనము యశ్వమునే కొనిపోవలయునుగాని యీతనితోఁ బనియేమి
యనిరి. మఱికొందఱు, ఇదేమి మాట? మనము సోదరులము, ఏ
సనకాద్యులమును, రాజులము నై యుండఁగాని. నేనులమును దుర్వృత్తుల
ను విడిచిపెట్టుట ధర్మ్యమోచిత్యస్వభావము గాదు. మనబలప్రభావము
బుచే నీతనివినాశవిధానంబు గావించితిమనిపలుకు. అని యనుబడించి యుం
డఁ జేకమతంబుగ సంగీకరించి మఱుమాటాడ్కంబులచే నగ్నిసాక్షిగ
దిట్టుచుఁ బదతాడనంబులఁ గాలిండ్ల నాఁదుంచిరి. అప్పు డా కపిలము

నీంద్రుండు కోపభరంబున మేల్కాంచి యాసగరనందనులవంక దృష్టి పరిసారణంబు గావించినంతనే వారందఱును భస్మీభూతులై పోయిరి.

యజ్ఞదీక్షితుండగుసగరుని వృత్తాంతం బేమియును దెలియనే లేదు. అప్పుడు మహాత్ముండగునారదుండు సగరునిచెంతకుం బోయి కపిలసంస్థానంబును, యజ్ఞాశ్వస్థితియు, రాక్షసకల్పంబును, సగరనందనులవినాశంబును స్పష్టంబుగా నెఱింగించెను. అప్పుడు సగరుండు చింతాక్రాంతచిత్తుండై కర్తవ్యంబు నిశ్చయింపఁజాలక విచారించుచుండెను. అతని కసమంజసుం డనునింకొకపుత్రుండుండెనితఁడు. మూర్ఖుండగునాతఁడు పురజనులబిడ్డల నెత్తికొనిపోయి జలంబులం దకారణముగఁ బాతనై చుచుండెను. నగరజనులందఱు నీయత్యాచారమును సగటునకు విన్నవించుటయు నాతఁడు క్రుద్ధుండై యామాత్యులం బిలిచి దురాత్ముండగు నీయసమంజసుని రాజ్యమునుండి పెడలనడపవలయు నని యాజ్ఞాపించెను. రాజశాసనంబున సమాత్యు లారాజకుమారుని బలవంతముగఁ ద్రోసినై చుటయు నాతఁడు నవనాసి యైపోయెను. ఇఁక మిగిలిన య

ఆభగీరథుండు వసుధాపాలిస్థుండై తనపితామహగణంబులకున్ తిలోదకార్థి యగుచుండి చింతాపరిగతమనస్కుడయ్యెం బిదయభావంబు వృద్ధిమహారాజనగరునకరుదెంచి భగీరథుం బోయి తనపితామహులకున్నట్లుగను పాయమును చెలువవలయు నని ప్రార్థించుటయు నగరియం బాసి గాంచి నశ్వాన! తమమీయలంబున నేమిచేయనలయునో దానాతిలుకొండే ను నాకసిలమునీంద్రమునకే పోలియుగలుగు. నీవాతనినవలనన్ పోలికొ మ్మనుటయు నాభూపాలుండు మహర్షిపోలె చిహ్నంబులంబుగలుగుం జూచి వినయ దర్శించి ప్రణామపూర్వకంబుగ గ్రక్కుతూటిలిన్ను వినయమునుసభావణ బులతోడ దనయభ్యర్థము నాతనికి నివేదించెను. అంతఁ గపిలుం డొం చుకయాలోచించి యోన్నపతియా! నీపుమహాతాపంబుగావించి శం కరు నారాధించి యాతనిజటాజూటనివాసిని యగుగంగ మీపితామహ పాలభస్మంబుపైఁ బ్రవహింపంచేసినట్టి పదంబు సర్వంబును. అట్లయిన చో నీవు నీపితృదేవతల నుద్ధరించినవాఁడవ గుదువు.

అని యనుపాయంబు చెప్పినసంతసిల్లి భగీరథుం డమ్మహీంద్రునకు నమస్కరించి నేనచ్చటికిఁ బోయి యమోఘ చేయనలయునకో యనిలంగిలిన వలయునని పార్థించుటయుఁ గపిలుండు ప్రీతుండై వత్సా! నీవు వై లాసంబునకుం బోయి యచ్చటఁ బరమేశ్వరనామతీర్థసలిలం బేయుచు యథాశక్తిని దానంబు గావించిచూచో నీయభీష్టసిద్ధి కాఁగలదని పల్కి ను. భగీరథుం డయ్యుపదేశవాక్యంబు పటుదాల్చి నమస్కారపూర్వకం బుగా నమ్మునిచంద్రునిగడ సెలవిచ్చి వైలాసంబునకుఁ బ్రయా ణంబై పోయి తపంబు భోగ్యమనుచుండి మహాతిపంబు గావించుటకు సంకల్పించి యోన్నబాలవటసన్నిధానమందున! ప్రభూ! నేను బాలకుండన ను. నాబుద్ధికూడ నట్టిదియే. నేను నీవ్యతిరిక్తంబగు సంచితధనంబును నెఱింగినవాఁడను గాను. మనుపొవాక్కుస్థంబులచే నన్నిట్లు నీ తపో

కారంబు గావించినవా డున్నచో నాహితంబును గోరుచుండువా రెవ్వ
రైన నున్నచో నేను వారిహితంబునుగోరి యమరేశ్వరుండవు, సురాసు
రపూజ్యుండవు, సోమశేఖరుండవు నగునీకు నమస్కరించుచున్నాను.

మఱియును భగవంతుండ వైనయోశంకరా! నాయుత్పత్తికిని
నాయభివృద్ధికిని హేతుభూతు లైనవారును సమానగోత్రులును, సమా
నధర్మ్ములును నైన నావారింపూర్చిన యభీష్టవరప్రదానంబును గావింపు
మని బాలేందుధరుండవైన నీచరణకమలయుగులకు హృదయపూర్వకము
గా నమస్కరించుచున్నాను.

భగీరథుం డీరీతిని స్తోత్రము చేయుటయుం గరుణాసముద్రుం
డగు శివుం డాతనియెట్టయెదుట సాక్షాత్కరించి, అతిశయప్రేమముతో
మహాత్ముండైన యోభగీరథా! సుగణంబుల కసాధ్యమైనవరమునై
నను నీకిప్పుడు ప్రసాదించుటకు సంసిద్ధుండనై యున్నాఁడను. శంకర
హితచిత్తుండవై నీయభీష్టమును తెలుపుకొనుము. అని పలుకొనించివం
తట భగీరథుండు సంతుష్టమానసుండై దేవా! శంకరా! అనుచోలోకం
బునం బడి గతులు గానక యున్న నాపితృదేవతలయెల్ల నుద్ధరించి పరి
త్రాణంబు గావించుటకై నీజటాజూటంబున నునిపసించి యున్న గంగా
దేవిని నాకుఁ బ్రసాదింపుము. ఈవరమును నాకుఁ బ్రసాదించెదవేని
నాకు సమస్తవరంబుల ననుగ్రహించిన్లు భావించెదను.

ఇట్లు పార్థించుచున్న భగీరథుం గాంచి శంకరుండు సహాస్యవ
దనుండై వత్సా! నీకోరికననుసరించి సురతరంగిణి భూమిని గంగాదేవిని
నీకు ప్రాపముచేసెదను. ఆమె నొక్కసారి పార్థించెదవేని యుండెడి నీకు
లభించును. అనిపలుకుటయు భగీరథుం డాదేవదేవునివచనంబుల నాల
కించి సంప్రీతచిత్తుండై భక్తిభావంబుతో గంగాదేవిపీఠికొంటకుఁ గఠో
రతపంబును సంస్తవంబును గావించెను. అతఁడు బాలకుండయ్యును

అబోలకోచితం బగునధ్యవసాయంబున గంగామహాదేవి ప్రసన్నతను గాంచినవాఁ డయ్యెను.

ఇవ్విధంబున మహేశ్వరునిచేఁ బ్రసాదింపఁబడిన నిర్జరతరంగిణి ని దీసికొని మహాత్ముం డగుభగీరథుండు రసాతలంబునకుం జని కపిల మునీంద్రుని సందర్శించి యాతనికి సకలవృత్తాంతమును నివేదించి యథావిధిగ గంగను సంస్థాపించి ప్రదక్షిణనమస్కారంబులు గావించి కృతాంజలియై దేవీ ! కపిలశాపంబుచే మత్పితృగణంబులు దుర్గతులై యున్నారు. తల్లీ ! నీవు వారినందఱ నుద్ధరింపవలయు నని ప్రార్థించుటయు సకలలోకహితైషిణి యగుసురసదీమతల్లి సుప్రసన్నయై యుగ్రహించి సగరసందనుల నుద్ధరించుటకును, అగస్త్యునిచేఁ బానముచేయఁబడిన సాగరమును మరలఁ బూరించుటకును, సకలజీవపాపావనోదనం బుకొఱకును స్వర్గమునుండి భూలోకమున కవతరించి భగీరథప్రార్థనానుసారంబుగా సగరసుతులను బవిత్రులుగాఁ జేసి సాగరఖాతమును సండించి యనంతరము సుమేరుశైలమును ప్లావితంబుఁజేసి హిమాలయంబును జేరి యటనుండి భారతవర్షంబున కవతరించి తన్మధ్యభాగమునుండి మరలఁ బూర్వసాగరాభిముఖంబుగాఁ బ్రవహించెను. ఇది గంగావతరణవృత్తాంతము.

ఈగంగాదేవి మహాదేశ్వరి, విష్ణువి, బ్రాహ్మి, పావని, హిమాలయశిఖరాశ్రిత, భాగీరథి యను నామంబులచేఁ గీర్తింపఁబడుచుండును. ఈవిధముగా మహేశ్వరజటాజూటమునందలి దివ్యజలము ద్వి భాగములుగాఁ జేయఁబడి వింధ్యశైలంబునకు దక్షిణముగాఁ బ్రవహించున్నభాగము గౌతమీగంగానామముచేతను, ఉత్తరదిశనుండి ప్రవహించుచున్నభాగము భాగీరథీగంగానామముచేతను వ్యవహరింపఁబడుచుండెను.

వరాహతీర్థవృత్తాంతము

అని యిట్లు బ్రహ్మదేవుండు చెప్పుటయు నారదుండు దేవా! నీవదనకమలంబులనుండి వెలువడుచున్న పుణ్యకథల నాకర్ణించుచున్న కొలఁదియుఁ దనివితీరుట లేదు. ఇంకను విభిన్నంబులగు తీర్థమాహాత్మ్యములంగూర్చి నీవలన వినవలయు నని నేనెంతయుఁ గుతూహలపడుచున్నాను. లోకవిధాతా! నీవు ముందుగా బ్రాహ్మణానీతం బగు గోదావరీగంగయందలి విభిన్నతీర్థంబులంగూర్చిన యితిహాసంబులను సవిస్తరంబుగఁ దెలుపవలయు నని ప్రార్థించెను.

బ్రహ్మదేవుం డిట్లనియెను. కుమారా! సకలతీర్థభేదంబులును, వానిమాహాత్మ్యంబులును సవిస్తరముగా వర్ణించుటకు నాకుఁ గాని, యాకర్ణించుటకు నీకుఁగాని సామర్థ్యము లేదు. అయినను నేనిప్పుడు వానింగూర్చి సంక్షేపముగాఁ జెప్పెద నాలకింపుము. నేను త్రిలోచనుండగు దేవదేవునకు నమస్కారంబు గావించి శ్రుతికీర్తితంబులగుతీర్థమాహాత్మ్యంబులఁ బ్రకాశంసించెదను. ఎంతెంతయు భగవానుఁడగు శంకరుండు సాక్షాత్కరించి యుండునో యవి యన్నియును భుక్తిముక్తిప్రదాయకంబు లగుతీర్థంబకతీర్థములు. విష్ణునామంబుచే విఖ్యాతంబై త్రిలోకపూజ్యంబై యున్నవరాహతీర్థంబునుంగూర్చి మున్నుందు పరిశీలసించుచున్నాను వినుము.

పూర్వకాలంబున సింధుసేనుం డనునొకరాజసుండు సకలదేవతలను బరాజితులం గావించి యజ్ఞమూర్తి నపహరించి రసాతలంబునకుం గొనిపోయెను. అందుచే మహీమండలమంతయును నిర్యజ్ఞంబై పోయెను. యజ్ఞం బిట్లు వినష్టం బగుటచేఁ బరలోకగతి వినాశంబు గాఁగలదని భావించి దేవతలందఱును గలసి శత్రువిజయంబునకై రసాతలంబునఁ బ్రవేశించి యారక్కసునితోఁ బరిభీకరంబగుమహారణంబు గావిం

చిరి గాని తను కాంతని జియింపఁజాలకపోయిరి. అప్పుడు నిరుపాయులగునింద్రాదిదేవత లంపయిను బురాణపురుషుండగు విష్ణుదేవునిసన్నిధికిం బోయి రాత్రిసక్షీభూతంబగుయజ్ఞభ్రష్టంబగుదాంతమును నివేదనంబుగా నెత్తింగించుటయు నొండుచక్రిదానవేశ్వరుం డగునాహ్లాదాసురుఁడు పరిసన్నుండై నేను నరాహారూపంబుధరించి రసాతలంబునఁ బ్రవేశించి యాహవనీయం బగుయజ్ఞంబును మరలఁ గొని తెచ్చెదను. మీరు విచారంబు విడిచి స్వర్గంబునకుం బోయి సుఖంబుగా నుండుఁడని యూరార్చించి వారిని బంపివైచెను.

అనంతరము చక్రిధరుండగు విష్ణుదేవుండు గంగాదేవి రసాతలంబునఁ బ్రవేశించియున్నయజ్ఞమును భేదించుకొని వరాహరూపముతోఁ బాతాళంబునకుం బోయి మహోచ్చరణంబు చేసి యటనున్న దుష్టరాక్షసుల నందఱను సంహరించి యజ్ఞమూర్తినుద్ధరించి తనముఖంబునందు నిలిపికొని యొయ్యారంగా పైకి లేచి బ్రహ్మలోకమునకు బయల్వెడలెను. దేవతలందఱు నాఁటినుండియు నాదిదేవుఁడైన బ్రహ్మగిరియందు నిలిచి ప్రతీక్షించుచుండిరి. వరాహమూర్తియను గజాసురుం డీవిధముగా మరలివచ్చి గోదావరీతీరంబున దుష్టనుయంబులగు సర్వాంగములను బ్రక్షాళితంబులుగాఁ జేసికొనియెను. అప్పటినుండియు నచ్చటితీర్థమునకు వరాహకుండం బనునామము విఖ్యాతం బయ్యెను.

శ్రీహరి యీవిధంబుగా నాగంగాజలంబులయందుఁ గృతావగాహుండై వచ్చి యాహ్నికముఖస్థంబగుబ్రహ్మయజ్ఞంబును మరల దేవగణంబుల కర్పించెను. అవరాహమూర్తిముఖంబునుండి యజ్ఞం బప్పు డుత్పన్నం బయ్యెనుగావున నప్పటినుండియు యజ్ఞాంగంబులలోఁ బ్రధానం బగుస్రువంబునకు వరాహరూపంబు ప్రకల్పితం బయ్యెను. అవరాహతీర్థం బతిపవిత్రంబును, బుణ్యమయంబును, సర్వకామప్రదం

బు ష్టినది. అందవగాహనంబు సేయువారికి సకలయజ్ఞఫలంబులును సమకూటఁగలవు. అతీర్థంబునకుఁ బోయి యేపుణ్యాత్ముఁడు పితృదేవతలను స్మరించునో యాతని పితృగణంబులు సకలపాపవిముక్తులై శాశ్వతస్వర్గావాసు లగుదురు.

—♦ కపోతతీర్థమాహాత్మ్యము. ♦—

నారదా! కుశావర్తతీర్థంబును గూర్చి సంపూర్ణముగఁ గీర్తించుట కెవ్వరికిని సాధ్యంబుగాదు. ఆతీర్థస్మరణమాత్రంబుననే మానవులు కృతకృత్యు లగుదురు. అది సకలాభీష్టప్రదాయకం బగుపుణ్యతీర్థము. మహాత్ముండగుగౌతముండు గంగాదేవిని గుశలచే నానయిత్తం బు గావించి యచ్చటికిఁ గొనితెచ్చుటచేతనే యాతీర్థమునకుఁ గుశావర్తంబను నామము గలిగెను. అందు స్నానదానంబులవలనఁ బితృదేవతలు తరింపఁగలరు. సరస్వతీనామ మగునీలగంగ నీలాచలమునుండి ప్రవహించుచున్నస్థానమునందు నియమితచిత్తంబుతో స్నానము చేసి యేకొలఁదిసత్కర్మంబు నిర్వర్తించినను మహాఫలంబు లభించుటయే కాక యట్టివానిపితృదేవతలందఱు నుద్ధరింపఁబడుదురు.

ఉత్తమంబగుకపోతతీర్థము త్రిలోకవిఖ్యాతంబైనది. మహాఫలదాయకం బగునాతీర్థమునుంగూర్చినయితిహాసమును వర్ణించెద నాకర్ణింపుము. పూర్వకాలంబున బ్రహ్మగిరితటంబున దారుణప్రకృతియగు నొకవ్యాధుండు నివసించియుండి నిరంతరమును విప్రులను, సాధువులను, పశువులను, మృగంబులను సకలజీవులనుగూడ ననేకవిధంబుల హింసించుచుండెను. పాపాత్ముండగునయ్యెఱుకు మిగులఁ గోపశీలుండును; అసత్యవాదియు, భీషణాకారుండును, అత్యుగ్రుండును, వికృతవేషుండును, హింస్వభావుండును, నీలనేత్రుండును, ఊర్ధ్వతదంతుండును,

ప్రాస్వచరణుండును, హింసోద్వేరుండును, గార్దభస్వరుండును, పాపహస్తుండును, క్రూరచిత్తుండును, దారుణచరిత్రుండునై యెల్లప్పుడును ధనుర్బాణములను ధరించి జీవహింసాపరతంత్రుడై సంచరించుచుండును. ఆతనిభార్యయుఁ బుత్రులునుగూడ నాతనికనురూపచరిత్రులే యై యుండిరి.

ఒకనాఁ డక్కిరాతుండు భార్యచేఁ బ్రేరేపింపఁబడి వేఁటకై సాందారణ్యమధ్యంబునఁ బ్రవేశించి వెదకి వెదకి యనేకమృగంబులను, బక్షులను సంహరించి మఱికొన్నిటిని ప్రాణములతోనే పట్టుకొని జాలమధ్యంబున బంధించి మహానందముతో నమ్మహారణ్యంబునఁ బరిభ్రమించుచుండెను. ఇట్లుండ వేళయతిక్రమించుటయు క్షుత్పిపాసల వలన నాతనికిఁ దేహాపాయకల్యంబు తటస్థించెను.

అది ప్రభాతము. అపరాహ్ణము తిరిగిపోవుచుండెను. వ్యాధుండు మహారణ్యంబునఁ జూలదూరమువఱకును దిరిగితిరిగి పరిశ్రాంతుండై యిఁకవేఁటయందలియుత్సాహంబు విడిచి గృహాభిముఖుండై బయలుదేరెను. నడచుచుండఁగనే యంతలో నీలమేఘములు బయలుదేఱి యాకాశమంతయు నావరించుకొనియెను. తోడనే విద్యుల్లతలును, భీకరగర్జారావంబులును వెలువడియెను. ఝంఝూసమీరములు చెలరేఁగి దిసలఁ బ్రకంపితములుగాఁ జేయఁదొడంగెను. ఆవెంటనే భీకరకరకాపాతంబులతో వర్షధారాపాతం బారంభమయ్యెను. అతిదుస్సహం బగునాసమయంబునఁగూడ నాబ్రాహ్మణుండు జలధారలందోఁగుచు నింటిమొగంబై పోవుచునే యుండెను. కాని యింతనేపటి కాతఁడు త్రోవనప్పిపోయెను. మేఘములు కుంభవృష్టిగా వర్షించుచుండెను. వసంతప్రదేశం బంతయు జలమయమై యుండెను. అంతచే నాతనికి మిట్టపల్లములును, గోతులును, ముండ్లపొదలునుగూడ గోచరింపకుండెఁ

ను. ఆపాపాత్ముని కచ్చటఁ దలదాఁచుకొనుట కెట్టియాశ్రియము నగ పడదయ్యెను.

ఇట్టిస్థితిలో నాతఁడు తనలోఁ దానే "నేనేమిచేయుదును? ఏ చ్చటికిఁ బోవుదును? అంతకునిం బోలిన సకలజీవహింతకుండనగునాకుఁ గూడ నీశిలావహ్ని భయంకరముగా నున్నది! ఇచ్చట నాకాశ్రియం బిచ్చుటా రెవ్వరు నగపడుటలేదు. ఒక్కచెట్టయినను, మొట్టయైనను గూడఁ గానరాకున్నది. ఏమిచేయుదును? అతిశీఘ్రమున నేచెట్టుకిందినైన ను బోయి యీవహ్నివేగము శాంతించువఱకును దలదాఁచుకొనియెదఁ గాక!" అని భావించుకొనుచు దుస్తరగమనంబుతోఁ ముందటికిం బో యి కొలఁదిదూరంబునం దొకమహావృక్షముం గాంచి పెన్నిధింగన్న పేదవలె దానికిందికిం బోయి నిలువఁబడియెను. విశాలశాఖావిలసితం బును, బల్లవకుసుమఫలభరితంబు నగుసమ్మహాభూరుహము నక్షత్రము లలోఁ జందుఁనివలె, మృగంబులలోఁ సింహమువలె, నాశ్రమంబులలోఁ గృహస్థాశ్రమమువలె, ఇంద్రియంబులలోఁ మనంబువలె శ్రేష్ఠంబై సక లభూతంబులకాశ్రయస్థానం బగుపర్వతరాజముంబోలి విరాజిల్లుచుం డెను.

ఆతరువరము నాశ్రయించి యున్నయక్కఁ రాతునివసనంబులన్ని యును వర్షధారలచేఁ దడిసి ముద్దలై యుండెను. ఆయాసముచే దేహ మంతయు నవసన్నంబై యుండెను. ఆయనస్థలో నాతఁడు తనదార పుత్రులక్షేమముంగూర్చి భావించుకొనుచు వికలహృదయుండై యె ప్పుడు వర్షము శాంతించునా, యెప్పుడింటికిఁ బోవుదునా యని యూహిం చుచుండెను. క్రమముగా నాదిత్యుం డస్తంగతుండయ్యెను.

ఆవృక్షరాజమునం దొకకపోతము భార్యతోడను, పుత్రపౌత్రు లతోడను గలసి మహానందంబున సకలభోగంబుల ననుభవించుచు ని

శ్శంకచిత్తముతో జాలకాలమునుండి యెంతోసుఖముగా గాపురము సేయుచుండెను. పతివ్రతయైన యాతనియిల్లాలు జలానిలవహ్నిభయ వివర్జితం బగు నాతరుకోటరమునందు పతిసహితయై యతిప్రియంబు గ గాలక్షేపమొనర్చుచుండెను. కపోతము సర్వదా బిడ్డలతో గూడి యచ్చటనే పొర్లిపొర్లుచుచ్చుచుండెను. దైవవశంబున నీనాఁడు కపోతీకపోతంబులు రెండునుగూడ నాహారసంగ్రహంబునకై యావాసంబు విడిచిపోయెను. అంపు కపోతముమాత్రము యథాసమయంబున గూఁటికి వచ్చి చేరెను గాని దుర్భాగ్యముచే గపోతి యక్కిరాతునిజాలబునఁ బడిచిక్కినియెను. దాని నాలుబ్బకుండ పాణములతోనే పట్టుకొని వలలో బంధించి తెచ్చియుండెను.

అప్పు డక్కపోతము గృహిణీశూన్యం బగు గృహంబును మాతృవిహీనం బగు సంతానమును భయంకర మగు నర్థాపాతమును, నాకాంతంబగు సంధకారంబును దిలకించి యట్లనుస్సహాసమయంబున భార్యావియోగంబును భరింపంజాలకును నానేకవిధంబులఁ బలవింపఁ దొడంగెను. పాపము తనచెంత నుండి యగుకపోతి యాచెట్టుక్రింద నున్న కిరాతునివలలోఁ బడుటకాంచినంతన్న దన్నసంగతి యెఱుంగఁజాలక, ముక్తకంఠముతోఁ బ్రియురాలిగుణముల నీగీతిగాఁదలపోయుచు విలపింపం గడంగెను.

నాహృష్టపుష్టనియు, కల్యాణియు నగునిల్లాలింకను నింటికి రాలేదు. ఆడదే నాధర్మంబునకు జనని. నాప్రాణంబుల కధీశ్వరి. ధర్మార్థకామమోక్షంబులను పురుషార్థంబులకు నిత్యసహచరి. పిల్లలకుఁ దల్లయగు నామె నేను సంతోషముతో నున్నపుడు నగుమొగముతో నలరారుచుండును. కష్టముతో నున్నపుడు నాదుఃఖమును దూరముసేయుచుండును, నాయిల్లాలగు నామె నాయాలోచనములయందు సఖియై సర్వదా

నావచనానుసారంబుగఁ బ్రవర్తించుచుండును. అయ్యో ! ఆదిత్యుండస్త
గతుండైన చాలసే పయినది. కల్యాణి యగునామె యింకను రాలేదు.
నాప్రేయసి, నాకంటె నతిరిక్తంబు లగు వ్రతంబులనుగాని మంత్రంబు
లనుగాని దైవక్రియలనుగాని ధర్మములనుగాని యజ్ఞములనుగాని యె
ఱుంగినది గాదు. ఆమె నిరంతరమును పతిసేవాపరాయణ, పతివ్రత, ప
తిమంత్ర, పతిప్రియ యు నై యుండును. ఏకారణమునఁనో శుభానన
యగునామె యింకను నిల్లు చేరలేదు. నే నేమి సేయుదును ? ఎచ్చటి
కిఁ బోవుదును ? గృహిణీవిహీనంబగు నీగృహము భయంకరారణ్యము
వలెఁ గానంబడుచున్నది. లక్ష్మీస్వరూపిణి యగు నామె యున్నప్పుడు
భయంకరసమయములయందుగూడ నీగృహము శోభాయుక్తమై విరా
జిల్లుచుండెడిది. గృహిణియే గృహ మని చెప్పఁబడుచున్నది. ఆమె
యింకను నిలు సేరకుండుటకు హేతు వేమై యుండునో ! భార్యావియు
క్తుండనై నే నొకనిముసటైనను ప్రాణములను భరింపఁజాలకున్నాను.
ప్రియకరంబు లగు నీప్రాణములను బరిత్యజించెదనుగాక ! అయ్యో !
నోరెఱుంగని యీపసిబిడ్డల కేగతి గల్పించి ప్రాణములను విడువగలను?
అని యనేకవిధంబుల వాపోవుచుఁ గపోతము దుఃఖింపందొడంగెను.

అప్పు డక్కరాతునివలలోఁ దగులుకొని నిరుపాయమై పడియు
న్న కపోతి భర్తృవిలాపంబుల నాలకించి శోకగద్గదస్వరముతోఁ దనభ
ర్తఁగూర్చి ఖగరాజా ! నే నీవ్యాధునిజాలమధ్యంబునఁ జిక్కుకొని వి
వశనై పడియున్నదానను. మహామతీ ! హింసాపరుం డగు నీలుబ్ధకుం
డు నన్నుఁ బాశములచే బంధించి తెచ్చియున్నాఁడు. ఏమైన నేమి ?
నేను ధన్యురాలను. నీచే ననుగ్రహింపఁబడి నాజీవితము సఫలమైనది.
ఏమనిన, నాపరోక్షమునందు మద్గుణకీర్తనంబు గావించుచున్న ప్రాణే
శ్వరుని ప్రియమధురవచనంబులను వినఁగలిగితిని. నాయం దట్టిగు

ణంబు లున్నను లేకున్నను నేను గృతాకృతాల నైతి ననుట కిట్టిసంశ
యంబును లేదు. ప్రాణనాథుఁడు పరితుష్టుం డగుటకంటెఁ బతివ్రతల
కు భాగ్య మేమున్నది? పతి సంతుష్టుఁడగునేని సతులయెడ సకలదే
వతలును సంతుష్టు లగుచుందురు. స్వామి యసంతుష్టియే సతులకు నిశ్చ
యముగా సర్వనాశనకారణమైనది. నీవే నాస్వామివి. నీవే నాదేవత
వు. నాప్రభుండవును మిత్రుండవును పరమాశ్రయస్థానంబును నీవే.
పతిత్వంబును, పరబ్రహ్మంబును, స్వర్గంబును, మోక్షంబును నాకు నీ
కంటె నన్యంబులు గావు. కల్యాణమూర్తీ! నీపు నాకొఱ కెంతమా
త్రింబును దుఃఖింపవలదు. నీమనంబును, నీధర్మమునందే సుస్థిరంబు
గాఁ జేసికొనుము. నేను నీయనుగ్రహంబుచే నఖిలసుఖభోగంబులును
ననుభవించితిని. ఇఁక నాకొఱకు విచారించుటపలనఁ బ్రయోజనం బే
మియును లేదు. స్వధర్మనిర్వహణంబునకై సర్వేశ్వరుని ధ్యానించుచుఁ
గాపాడుకొనుచుందుము.

అని యిట్లు విధంబున నూహ్యాసించుచున్నప్రియురాలి యుపదేశ
వాక్యంబులు వినిరని చటాలునఁ గొమ్మపై నుండి యక్కపోతము క్రిం
దికి వ్రాలి సంభ్రమధ్వనిని యగు తనహృదయేశ్వరిచెంత కరుదెంచి
మృత్యుపాశయుక్తయై పడియున్న యమ్మొగలికుఱికుకును, బంధింపఁబడియు
న్నభార్యను వీక్షించి పోయసీ! ఇప్పు డిక్కడాతుం డచేతనప్రాయుం
డై యున్నవాఁడు. కావున నిదియే మంచిసమయము. నీకు బంధ
మోక్షణంబు గావించెదను. అని వక్కాణించుటయుఁ గపోతి తనపా
ణినాథునిం గాంచి మహాభాగా! నీవు నాబంధమోచనంబునకై పరి
తాపపడవలదు. ప్రాణిగణంబుల యన్యోన్యసంబంధము చిరస్థాయి
గాదుగదా! ఖేచరంబు లగు విహంగగణంబులు వ్యాధులకు నాహార
స్వరూపంబులుగా నిర్దేశింపఁబడినవి. జీవులకు జీవులే యాహారంబులు.

వచ్చి యాజ్వలత్కాష్ఠంబును గిరాతునిసన్నిధినుంచి శుష్కతృణపర్ణం బుల దానిపై వైచి పక్షుంబులచే విసరుచు నగ్నిని బ్రజ్వలింపఁజేసెను. అప్పు డయ్యనలజ్వాలలవలన శీతసీడితంబుతై యనశంబుతై యున్న యాలుబ్ధకుని యంగకంబు లన్నియును చేకుఱొనియెను.

అట్లు సచేతనుం డయ్యును నాఁకలిబాధచేఁ బూలిపోవుచున్న యావ్యాధుం గాంచి కృపారసతరంగితాంతరంగ యగుకపోతి జాలిపడి పావనచరిత్రుం డగునిసపార్శ్వేశ్వరుం గాంచి మహాభాగా! కృష్ణవ్యకుశలుండవగునీవిప్పుడు నేర్పుతో నాబంధవిమోచనంబు గావింపుము. నేను నాదేహముచే క్షుధార్తుం డగునీయభ్యాగతునకుఁ బ్రీతివిధానం బు నాచరించెదను. ఓసుప్రతా! ఇట్లు చేసితివేని లోకంబునం దతిథి పూజనంబు గావించుపుణ్యాత్ములకుఁ గరతలామలకంబు లగుపుణ్యఫ లంబు లన్నియు నీకు లభింపఁగలవు.

అని కపోతి విన్నవించుటయుఁ గపోతంబు, శుభాననా! మదీ యసహధర్మిణి వగునీవు, నేను జీవించియుండఁగనే స్వతంత్రించుగ భర్మా చరణంబు సేయుట యుచితము గాదు. ఇయ్యతిథికిఁ బ్రియాన్నప్రదానం బు గావించుటకు నేనే యర్హుండను. సకలధర్మవేదిని నగునీవింకుల కను మతింపవలయును. అని చెప్పి పరిత్యక్తశరంబు సడేలిబడకుండఁగనే కపో తం బయ్యనలంబునకు ముమ్మాఱు ప్రదక్షిణంబు సేసి చతుర్భుజుండ ను, విశ్వాత్మకుండును, శరణ్యుండును, భక్తవత్సలుండు నగుమహావిష్ణు వును సంస్మరించుచు, సాక్షాద్విష్ణుస్వరూపుండవగునోయభ్యాగతా! న న్నాహారంబుగాఁ బరిగ్రహింపు మని ప్రార్థించి యగ్నిపరివేశం బొన ర్చెను. అగ్నిజ్వాలామధ్యంబున నాక్షణంబునందే నిర్జీవుఁడై పడియున్న యక్కపోతముం గాంచి నిరంతరహింసాపరాయణుండును, వజ్రికఠోరహృ దయుండును నగునక్కిరాతుండు, చీ! చీ! మానవదేహధారణమున

గాంచియున్న నాజీవితము నిరర్థకమైనది. కలుషదూషితం బగు నాకా
యపోషణంబుకొఱకును నీసుఖరాజము తనపవిత్రజీవితము నిష్ఫము త్రృణ
ప్రాయముగా విసర్జించియైచినది. అహా! మానవుండ నయ్యును నేనెం
తటిక్రూరకర్ముండ నైపోయితిని! అని యనేకవిధంబులఁ బశ్చాత్తాప
దుఃఖితుండై లుబ్ధకుండు పరితపించుచున్నసమయంబునఁ గపోతి యా
తని గాంచి ఓమహాభాగా! సత్వరముగ నాబంధవిమోచనంబుఁ గా
వింపుము. అదిగో! స్వర్గాభిముఖంబుగఁ జనుచున్న నాస్వామి య
ప్పుడే చాల దూరమైపోవునాఁడు. అని హృదయవేగముతోఁ నెలుం
గెత్తి ప్రార్థించుటయుఁ, గిరాతుండు భీతుండునుంబోలెఁ వ్రణంబ
పక్షిరమణిబంధవిమోచనంబుం గావించెను.

తోడనే యక్కపోతి విచర్చంబైన విభునిదేహమునకుఁ బ్రదక్షి
ణంబుసేసి యగ్నిసన్నిధానంబు గావించుకొని పతితోడియనుగమనమే
పతివ్రతలకుఁ బరమధర్మము. సతుల కిదియే పరిశస్తమార్గం బని వే
దంబులు ప్రకటించుచున్నవి. ఈసద్ధర్మము జగమంతటను సమాధృతం
బై యున్నది. బాలులకైనను పుట్టలోనుండి పామును బలమొలఁది
బైకిఁ దీయుచున్నట్లు భర్త తనతేజముచే సహధర్మిణిని స్వర్గమున కాకర్షించు
కొనును. పతి ననుగమించిన సతివ్రత సార్ధకోటినరకంబులపర్యంత
ము స్వామితోఁ గలసి స్వర్గంబున సకలోపభోగంబుల ననుభవించు
చుండును. అని పరిశేంసించుచుఁ గపోతి భూదేవికిని గంగాదేవికిని తన
నివాసం బగు వనస్పతిరాజంబునకును బ్రణామంబుల నాచరించి, తన
సంతానంబునకు సమాశ్వాసపూర్వకంబుగా మహాభాగా! నీప్రసాదం
బుచే నాకిప్పుడు సతీధర్మనిర్వహణసౌభాగ్యము లభించినది. నీవీక నా
సంతానమును రక్షింపుము. నేను నాభర్తతోఁ గలిసి స్వర్గధామంబు
నకుఁ బోవుచున్నాను. అని పతివ్రత యగు నాకేకుంతసతీమణి పలుకు

చు పావకజ్వాలాపరివేశంబుం గావించెను.

ఆసమయంబున వ్యోమమండలమునుండి జయజయధ్వానంబులు దశదిశలఁ బ్రతిధ్వనితంబు లయ్యెను. తత్క్షణమే యావిహంగదంపతులు విబుధదంపతులం బోలి సూర్యసన్నిభం బగు సుందరవిమానారూఢులై యాకాశంబున వెలుంగుచు వచ్చావిట్లనుండును, విస్మయనిహ్వలుండును నగు నావ్యాధు నవలోకించి మహామతీ! మే మిప్పుడు దివ్యధామంబునకుఁ బోవుచున్నారము. సెలవొసంగుము. నీవు మాకతిథివి. మాస్వర్గగమనంబునకు సోపానస్వరూపుఁడవు. నీకు నమస్కారము. అని పలుకుచున్న విమానారూఢులగునవ్విహంగదివ్యదంపతుల నవలోకించి ప్రాణిహింసాపరాయణుండగు నావ్యాధుండు తత్క్షణం బ ధనుశ్శరాదిమృగయోపకరంబుల నన్నిటిని దూరంబుగ విసరి పాటి నై చి కృతాంజలియై ఓదివ్యదంపతులారా! మీరు నన్నిచ్చటఁ బరిత్యజించి పోవలదు. అజ్ఞానుండగు నిసూ్మనవాధమునియెడల నించుక సత్కృపాపరిదానంబు గావించుట సాధువు లగు మీకవశ్యకర్తవ్యము. నేనిప్పుడు మీకు మానసీయుండ నగునతిథిని. నాపాపనిష్కృతి కుపాయం బుపదేశించి మతెపోవలయును.

అని పశ్చాత్తప్తహృదయుండగు లుబ్ధకుండు ప్రార్థించుటయుఁ బక్షిదంపతులు పరమాదరంబున నీవుగౌతమీతీరంబునకుం బొమ్ము. నీ కచ్చట శుభం బగుఁగాక. నీచేసినపాపంబు లన్నియును పరమపావనియగు గోదావరినదిసన్నిధిని నివేదింపుము. అచ్చట నీవొకపట్టుంబు వఱకు నిలిచి పరితిదినంబు నందలి పవిత్రజలంబులలో నవగాహనంబు సేయంజాలితివేని నీసర్వపాపంబులును భస్మీభూతంబు లగును. అనంతరము మరల నొకసారి యాగంగావగాహనముం గావించితివేని ముక్తపాపుండవై పవిత్రుండవగు నీ కశ్వమేధఫలంబు లభించుటయేకాక

నీవు పుణ్యాత్ముండవయ్యెదవు. సరిద్వరయగు గౌతమీదేవి బ్రహ్మ విష్ణుమహేశ్వరులనుండి సముత్పన్న యైనది. కావున నందు మతియు నొకసారి స్నానముచేసితివేని కలుషితంబగు నీదేహమును బరిత్యజించి శ్లిష్టంబగు విమానంబు నధిరోహించి నిశ్చయముగా స్వర్గధామమును జేరఁగలవు.

అని యానతిచ్చుటయు లుబ్ధకుండు సంప్రీతుండై పట్టిడంపతులనచనానుసారంబుగ సకలకర్మంబులను నిర్వర్తించి దివ్యవిమానారూఢుండును దివ్యరూపధరుండును దివ్యమాల్యాంబరభూషితుండును దివ్యాస్పరోగణసేవితుండును నై పూర్వగతులగుకపోతదంపతులంబోలి యాతండును గౌతమీపరిభావంబున స్వర్గగతుండయ్యెను. అప్పటినుండియు నచ్చోటి పావనతీర్థము కపోతనామంబునఁ బ్రసిద్ధంబయ్యెను. ఆతీర్థరాజమునందు, స్నానదానపితృపూజనజపయజ్ఞాదిసకలకర్మంబులును గూడ సత్ఫలదాయకంబులు కాఁగలవు.

కుమారతీర్థప్రశంస

కుమారా! కార్తికేయంబు, కౌమారంబు ననునామంబులచేఁ బ్రసిద్ధంబగు నొకతీర్థము విరాజిల్లుచుండును. ఆతీర్థనామశ్రవణమాత్రంబుననే మానవులు కులవంతులు, పుత్రవంతులు నగుదురు. పూర్వకాలంబున తారకాసురుండు నిహతుండై దేవతలు స్వస్థచిత్తులైయున్నసమయంబునఁ బార్వతీదేవి సంప్రీతచిత్తముతో జ్యేష్ఠపుత్త్రుండగు కార్తికేయుం గాంచి కుమారా! ఈత్రిభువనమధ్యంబున నీకు మనఃప్రియంబు లగుభోగ్యపదార్థంబుల నన్నిటిని నాయాజ్ఞచేతను నీజనకుం డగుమహాదేవుని యనుగ్రహంబువలనను యథాసుఖంబుగ వనుభవింపు మని యానతిచ్చుటయు మాతృనచనానుసారంబుగఁ గార్తికే

యుంచు, మహోత్సాహంబుతో బలవంతముగా మనస్సునిభంబుకొఱకు దేవపత్నీగణంబుల ననుభవించదొడంగెను. అమరరమణీమణులుగూడ నట్లే యక్కుమారునిమెడల సమాసక్తహృదయులై సంచరింపందొడంగిరి.

ఓనారదా ! అప్పుడు సమస్తదేవతాపత్నులును కార్తికేయునిచే నుపభుక్తలగుటం గాంచి సురగణంబు లాతనియకార్యంబును సహింపఁజాలక త్రిలోకమాత యగు పార్వతీదేవిచెంతకుం బోయి కుమారుని మండగంబులను సవిస్తరంబుగా నివేదించుటయు, నద్దేవి మిగుల విచారించి కుమారునిం బిలిపించి యెన్నియో విధంబుల మందలించెనుగాని షడాననుండుమాత్రి మెంతకును సన్మార్గంబునకు రాఁడయ్యెను. అప్పుడు కుమారవత్సల యగు భవానీదేవి సాంబుశాపవశంబున నాత్మనందనుఁ డట్టి యసద్ధంబు వాటిల్లునో యని పుత్రస్నేహంబునఁ జింతాకులితహృదయయై దేవకార్యంబు నిర్వర్తించుటకును దేవపత్నీగణంబుల రక్షించుటకును బహుప్రకారంబుల నాలోచించి యొక్కయుపాయంబు నిశ్చయించి జగన్మయి యగు నాదేవి షడాననుండు కామించు నమరకాంతలయం దావహించియుండెను. అంత గుమారుండు తాను కామించియున్న యే దేవతరుణీమణిచెంతకుం బోయి తిలకించినను ఆదివ్యకాంతయందు మాతృదేవత యగు నంబికామూర్తియే దృగ్గోచరంబగుచుండుటయు నాతఁడు లజ్జితుండై యామెకు నమస్కారంబు సేయుచు వెడలిపోవలసినవాఁడగుచువచ్చెను. ఇట్లాతనికి సకలదేవాంగనామూర్తులయందును నిజమాతృమూర్తియే కానవచ్చుచుండుటం జేసి జగం బంతయు మాతృదేవతామయం బయియున్నట్లు లాతనికిఁ దోచినంతనే వైరాగ్యోదయం బయ్యెను. అప్పుడాతనికి భోగప్రవృత్తినుండి నివృత్తి గలిగించుటయే తల్లియుద్దేశ మని యాతనికిఁ దోఁచెను.

తల్లిమ్రుచ్చేశ మదియే యైయున్నయెడలఁ దొలుదొల్తఁ దనకు భోగవృత్తి గలిగించుటకుఁ గారణ మేయైయుండు ననుసంశయముకూడ నాతనికిఁ గలిగెను. తల్లి తనయెడలఁ గావించిన యీసమస్తవిషయంబులును హాస్యాస్పదంబుగా నుండె ననియాతఁడు భావించుకొనెను.

కుమారుం డివ్విధంబుగ ననేకాలోచనంబులు గావించుకొని లజ్జితుండై గౌతమీతీరంబునకుం బోయి నదీగర్భంబునఁ బ్రవేశించి, తల్లీ! నాప్రార్థనము నాకర్ణింపుము. ఈక్షణమునుండి స్త్రీరూపధారిణు లగు సకలజీవులును నాకు మాతృసమాన లగుదురుగాక! అని వచించుసంతలో సర్వజ్ఞుం డగు శంకరుండు పార్వతీసహితుండై సాక్షాత్కరించి, ఆఁగు మాఁగు మని నివారించుచుఁ బుత్రుని కిట్టివరప్రదానంబు గావింపవలయు నని చూలోచించుచుండఁ గృతాంజలిపుటుండగు స్కందుండు తండ్రిం జూచి యిట్లనియెను. దేవదేవా! నేను దేవసేనానాయకుండనై దేవేందుప్రసాదంబున విరాజిల్లుచున్నాను. నీతనయుండగు నట్టిభాగ్యమే నాకుఁ జాలును. అన్యవరంబులతో నా కేఁకే ప్రయోజనం బేమి యున్నది? కాని, నీవు నా కొకవరంబును ప్రసాదింపవలయు నని భావించుచున్నాను. కావున నోదేవా! నే నిప్పుడు నాకొఱకుఁ గాదు——జగద్ధితంబును గోరి ప్రార్థించుచున్నాను. ప్రసన్నుండనై నీ వాచరించుచుండవలయును. గురుపత్నీగమనంబు గావించిన మహాపాతకు లీగౌతమీజలంబుల నవగాహనంబు గావించినంతనే ధ్వాతపాతకు లయ్యెదరుగాక! ఈనదియం దోలలాడిన తిర్యగ్జాతులు గూడ నుత్తమజన్మంబులం గాంచి రూపగుణసంపన్నంబు లగుంగాక! ఇదియే నాప్రార్థనము.

అని కుమారస్వామి గోరుటయు నంబికానాథుం డట్లే యగుంగాక యని యనుగ్రహించెను. అప్పటినుండియు నాపుణ్యతీర్థము కా

ర్తికేయతీర్థంబు నాఁ బ్రఖ్యాతం బయ్యెను. అంచు గావించిన స్నాన దానాదులు సకలయజ్ఞఫలదాయకంబులు.

—♦ కృత్తికాతీర్థవృత్తాంతము. ♦—

కార్తికేయతీర్థంబునకుఁ దరువాత కృత్తికాతీర్థము ప్రసిద్ధమైనది. అందు మజ్జనం బొనరించినంతమాత్రమున సోమపానఫలంబు లభించును. పూర్వకాలంబునఁ దారకాసురసంహరణార్థము హరితాశనుండు భగవానుం డగుమహేశ్వరుని యమోఘవీర్యమును బొనము గావించెను. అమ్మహాతేజము నాస్వాదించుటవలన దివ్యతేజుం డగునగ్నిశ్వాసరు నవలోకించి యరుంధతి తక్కఁ దక్కినబుసి.పత్నులండఱును గామసంచలితహృదయ లైరి. అప్పు డయ్యగ్నిదేవునివలన నయ్యారువ్వురును గర్భవతులై తపోనిష్ఠలును, వరిష్ఠలు నగుటంజేసి తమకావించిన యసత్కార్యంబునకుఁ బశ్చాత్తాపహృదయలై యేమియు నుపాయంబు గానక విచారించుచుఁ బోయి గంగాజలంబులఁ బ్రవేశించిరి. తోడనే వారిగర్భంబులు నిస్సృతంబులై గంగాజలోపరిభాగంబున విలక్షణాకృతితోఁ దేలియాడుచు వాయువశంబున ఫేనాకృతితోనున్న యవియన్నియుఁ గలిసికొనుటంజేసి వానినుండి యేకమూర్తియు, షడాస్యుండు నగుకుమారుం డుదయించెను.

ఋషిభార్య లీవిధంబుగా గర్భపాతంబులు గావించుకొని తమ తమమందిరంబులఁ బ్రవేశించినంతనే వికృతరూపములతోఁ గానంబడుచున్నవారిం గాంచి ఋషులు సంశయించి "మోచంచలహృదయులారా! సతీజనంబున కెన్నటికిని స్వేచ్ఛాచరణంబు సమంజసంబు గానేరదు. కలుషమతులగు మీకేయాశ్రమంబుల నిలుచుట కెంతమాత్రము నర్హత లేదు. శీఘ్రముగ మీరాయిచ్చనచ్చోటికిఁ బొండు"

అని గర్వించి పరిత్యజించుటయు ఋషిపత్నులు చేయునది లేక తమ యకృత్యంబును నిందించుకొనుచు నతికరుణంబుగా దుఃఖించుచుండ నారదుండు వారిచెంత కరుదెంచి రమణీమణులారా! మీరూరక యేల దుఃఖించెదరు? మహేశ్వరాత్మజుండును, దారకాంతకుండు సగుతారకాత్మజుండు గాంగేయుండును, ఆగ్నేయుండును నై విరాజిల్లుచున్న వాడు. మీరందఱును నేకమై పోయి యాతని నాశ్రయించినచో మహాత్ముండగు నాతండు మీయభీష్టఫలదానంబు గావింపఁగలఁడని యుపదేశించెను.

దేవర్షియగునారదుం డిట్లనిష్క్రమణంబు నిరూపించుటయు నారమణీమణులించుక యూఱడిల్లి తత్క్షణమే యందఱుంగలసి బయలు దేఱి యక్కుమారుని చెంతకుంబోయి తమవృత్తాంతం బంతయు సవిస్తరంబుగా నాతనికి నివేదించిరి. అప్పుడు కుమారుండు వారియెడలఁ గరుణించి యోతల్లులారా! మీరందఱును గలసి గౌతమీతీరంబునకుం బోయి యందలిసవిత్రీజలంబులలో స్నానంబు సేయుచు మహేశ్వరుని నిరంతరము నారాధించుచుండుఁడు. నేనచ్చటికి వచ్చి మిమ్మందఱను స్వర్గంబునకుఁ బంపించెదను.

అని చెప్పుటయుఁ గృత్తికాగణంబులు కార్తికేయుని వచనానుసారంబుగా గౌతమీగంగం జేరి యందు మజ్జనంబులు గావించుచు మహేశ్వరుసర్చించి పరమేశ్వరప్రసాదంబునఁ బవిత్రులై సురమందిరగమనంబు గావించిరి. అప్పటినుండియు నాతీర్థమునకు కృత్తికాతీర్థంబను నామంబు గలిగెను. కార్తికమాసంబునఁ గృత్తికానక్షత్రసంకలితంబగు శుభదినంబున నందవగాహనంబు సేయువారికి సకలయభీష్టఫలంబులును సిద్ధింపఁగలవు. ఆతీర్థమును స్మరించుచుండువారును, దానాహత్యంబు

నాకర్ణించుచుండువారును సర్వపాపవిముక్తులై దీర్ఘాయుష్మంతులగుదురు.

—♦ దశాశ్వమేధతీర్థసంకల్పనము. ♦—

బ్రహ్మదేవుండిట్లు చెప్పందొడంగెను. మునివరులారా! దశాశ్వమేధతీర్థస్మరణంబున నశ్వమేధఫలలాభం బగును. విశ్వకర్మకు శ్రీమంతుండగు విశ్వరూపుండనుతనయుండు గలడు. ఆతనికిఁ బ్రథముండనుపుత్రుండు గలిగెను. ఆపరిభవుసకు భావనుండనునందనుండుదయించి సర్వశాస్త్రజ్ఞుండును సాన్వీగోముండును నయ్యెను. ఆమహాత్ముం డొకప్పుడు తనపురోహితుండగుకశ్యపు నవలోకించి యోము నిచందారి! ఒక్కసారిగాదశాశ్వమేధంబులు నిర్వర్తింపఁబడుచుండెనో యాపవిత్రస్థానమే మనయజ్ఞానుష్ఠానంబునకును గూడ ననుకూలంబైనది. అని బోధించుటయు భావనుండు సమ్మతించి కశ్యపుండు నిర్దేశించినపావనస్థలమునందే యజ్ఞారంభంబు గావించెను. అనేకులగుమహర్షులు బుత్విక్కర్మంబులయందు నియుక్తులై పని చేయుచుండిరి. పురోహితోపదేశానుసారంబుగా దశాశ్వమేధంబులును బ్రవృత్తంబు లయ్యెను కాని యెంతప్రయత్నించినను సయ్యజ్ఞంబులు సంపూర్ణంబులు గాక యుండెను.

అందుచే భావనుండు చింతాక్రాంతుండై మహర్షులాలంబున బరి

త్యజించి మఱియొకప్రదేశమున మఖారంభంబు గావించెను గాని యచ్చటఁగూడ ననేకము లగుసంతరాయంబులు తటస్థించెను. ఎంతయు త్సాహముతోఁ గార్యనిర్వహణంబు సేయుచున్నను యజ్ఞంబు లపరిపూర్ణంబులగుటంజేసి భావనుండు మిగులవిచారించి పురోహితుం డగుకశ్యపుంగాంచి మహాత్మా! మదీయంబులగునీయజ్ఞంబులు దేశకాలదోషంబుననో, నీదోషంబుననో, నాదోషంబుననో గాని సంపన్నంబులు గాక యున్నవి. ఇఁక నుపాయాంతర మేమున్నది! అని విచారముతోఁ జలుకుటయుఁ గశ్యపుండును జూలచింతించి భావనసహితుండై బృహస్పతికి జ్యేష్ఠభ్రాత యగుసంవర్తకునిపాలికింబోయి మహాత్మా! మేమొక్కసారిగా దశాశ్వమేధంబులు గావింప సంకల్పించి యుంటిమి. అట్టి సత్కార్యనిర్వహణంబున కనురూపం బగునుత్తమప్రదేశం బెయ్యది యో, యట్టిసత్కర్మంబును సామర్థ్యముతోఁ దీర్పంగలగురుం డెవ్వరో యానతీయవలయు ననిపార్థించెను.

బుధశ్రేష్ఠుం డగుసంవర్తకుం డప్పుడించుకసేపు ధ్యాననిష్ఠుండై యాలోచించి పూజ్యులారా! మీరు త్రిలోకగురుం డగుబ్రహ్మదేవుని చెంతకుం బోయి యీవిషయంబును నివేదింపుఁడు. అద్దేవుండు మీ యుత్తమ కర్మానుష్ఠానంబునకుఁ దగిన పుణ్యస్థలంబును నిర్దేశించి మీ కెఱింగింపఁగలఁడు. అని యుపాయంబు నిరూపించుటయు నప్పు డారా జపురోహితులిరువురును నాచెంతకు వచ్చి పరిణామపార్థనంబులు గావించి సమస్తవృత్తాంతంబును సవిస్తరంబుగా నివేదించుటయు నేను బాగుగ నాలోచించి భవానను నుద్దేశించి, రాజేంద్రా! మీ రిప్పుడు గొత మితీరంబునకుం బొండు. పుణ్యంబు లగు యజ్ఞకర్మంబు లాపవిత్రదేశంబునఁ బరిపూర్ణంబులు గాఁగలవు. మీ కిఁక వేఱొకగురునితో నావశ్యకంబు లేదు. వేదపారగుం డగునీకశ్యపుఁడే గురుశ్రేష్ఠుండై మీ

యజ్ఞకర్మంబుల సంపన్నంబులుగాఁ జేయఁగలఁడు. ఈగురుని యను గ్రహింపుమును, గౌతమీప్రసాదంబునను నీ వచ్చటఁ గావించు నేకాశ్వమేధంబువలననే దశాశ్వమేధఫలంబు లభింపఁగలదు.

అని యుపదేశించుటయు, భూతనుండు సంప్రీతుండై పరిణామపూర్వకంబుగా నాకడ నెలవు గైకొని కశ్యపసహితుండై గౌతమీతీరంబునకుం బోయి యచ్చట నశ్వమేధయాగదీక్షితుం డయ్యెను. అప్పు డయ్యజ్ఞరాజం బగు హయమేధము సముచితారబ్ధుండై యథాకాలంబునఁ బరిపూర్ణం బయ్యెను. అప్పుడు రాజగురుండు భూదానంబు గావించుట కుద్యుక్తుండు కాఁగా, ఋత్విగ్గణంబులును, బ్రాహ్మణులును, సభాసదులును గూడ నత్యాశ్చర్యముతోఁ జూడఁగా నాకాశవాణి, ఓరాజా! నీవు మాపురోహితుఁ డగుకశ్యపునకు సమస్తభూమండలంబును సంపదానంబు గావించుటకై సంకల్పించితివి. నీసత్సంకల్పమాత్రంబుననే సమస్తంబును సంపన్నంబైనది. కావున నీవిఁక భూదానసంకల్పమును బరిత్యజించి మహాఫలజనకం బగు నన్ను దానంబును గావింపుము. ఈగంగాపులినతలంబునఁ గావించిన యన్నదానఫలము త్రిలోకమధ్యంబున మఱియెందును లభింపఁబోదు. శ్రీభూసహితంబుగ నన్నుదానమును గావించినచో నెట్టిపుణ్యంబు లభించునో పరికింపసించు సామర్థ్య మెవ్వరికున్నది? బహుదక్షిణాన్వితం బగునీయశ్వమేధముం గావించి నీవు కృతకృత్యుండవు గైకొంటివి. నీకు భద్రం బగుఁగాక.

అని యాకాశవాణి బోధించినను, మహారాజగు భూవనుండు మహాదానసంకల్పంబును విడువకుండుటచే భూదేవి స్వయముగా నాతని నుద్దేశించి సార్వభౌమా! మాటిమాటికి నన్ను దానముసేయవలదు. నేను జలమధ్యంబున నిమగ్ననై యుందును. కావున నీవు నన్నెట్లుమ

దానముచేయఁజాలవు. నీసంకల్పమును విఱువు మని పల్కుటయు, భావనుండు భీతుండై, దేవీ! నే నెట్టిదానమును గావింపవలయు ననియడుగుటయు, భూదేవి మఱల సకలబ్రాహ్మణసమక్షంబున నోరాజా! ఈగౌతమీతటంబునఁ దిలలు, గోవులు, ధనము, ధాన్యములు మొదలగు మఱియే యితరవస్తువులు దానముచేసిననుఅక్షయఫలప్రాప్తిగాఁగలదు. ఇట్టిచో నీవు ఏ న్నేల దానముచేయవలయును? ఈగౌతమీతీరంబునకు వచ్చి యేకగ్రాసమాత్రంబైన నన్నదానంబును గావించిన వాఁడు సమస్తదానంబులును గావించినవాఁ డగును. ఇఁక భూదానముతోఁ బ్రయోజన మేమున్నది? అని చెప్పుటయు సార్వభౌముండగు భావనుండు, పృథ్వీదేవివచనంబులు పుణ్యసంగతంబు లని భావించి బ్రాహ్మణులకుఁ బ్రచురాన్నదానంబులను గావించెను. అప్పటినుండియు నాతీర్థము దశాశ్వమేధిక మని ప్రసిద్ధం బయ్యెను. అందఱ గాహనంబు గావించువారికి దశాశ్వమేధఫలంబు లభియించును.

—♦ పైశాచికతీర్థపరిస్తావను. ♦—

బ్రహ్మదేవుండు మఱల నిట్లనియెను. పైశాచికతీర్థము బ్రహ్మపాదులగు మునిగణంబులచే నిత్యపూజితం బైనది. గౌతమీదక్షిణతటంబునం గల యీతీర్థస్వరూపమును వర్ణించెదను. బ్రహ్మగిరిపార్శ్వంబున నంజననామకం బగు నొకశైలంబు గలదు. ఆపర్వతంబున నంజన యనునొక యప్సరస శాపభ్రష్టయై నివసించుచుండెను. ఉత్తమాంగముంబట్టి యామె వానరివలెఁ గానవచ్చుచుండెను. ఆమెభర్తకేసరి. ఆతని కద్రిక యను నింకొకభార్య గలదు. ఆమెయును శాపభ్రష్టయగునచ్చరయే. ఆమె యుత్తమాంగము మార్జాలముం బోలియుండును. అయ్యద్రికకూడ నంజనశైలముంచే నివసించుచుండెను. ఇట్ల

వ్వము ప్రభాత్రయ నామముండగు కేసరి దక్షిణసముద్రస్నానమునకుం బోయి
యుండెను.

ఆసమయంబున నగస్త్యమునీంద్రుం డయ్యంజనశైలంబున కే
తెంచుటయుఁ బ్రణామపూర్వకంబుగ నయ్యంజనయు, అద్రికయు
నమ్మునిసత్తముని యథావిధిగఁ బూజించిరి. అప్పు డగస్త్యమునీంద్రుం
డు వారియెడలఁ బ్రసన్నుండై వరప్రార్థనఁబు గావింపుఁ డని వక్కా
ణించుటయు, నాగమణీమణులలో నొక్కతె సర్వోత్కృష్టబలుం డగునొ
కకుమారుని, రెండవయామె సర్వలోకహితుం డగునొక్కపుత్త్రునిఁ
గోరుకొనిరి. అగస్త్యుండును నట్లే యగు నని యనుగ్రహించి దక్షిణాభి
ముఖుండై వెడలిపోయెను.

అనంతరము గొంతకాలమున కొకనాఁడు, పర్వతోపరిభాగంబు
న నంజనయు, నద్రికయు సవిలాసంబుగ నృత్యగీతవినోదంబులును, హా
స్యాలాపంబులును గావించుచు సంచరించుచుండ వాయుదేవుండును,
నిర్బుతియు వారిం గాంచి కామావిష్టహృదయులై మందహాసవదనం
బులతో సత్వరంబుగ వారిచెంత కరుదెంచి, ఓకాంతామణులారా!
మేము వరప్రసుల మగుదేవతలము. మీ యిరువ్రురును మాయిద్దఱకు
ను భార్యలు గావలయును. అని కోరుటయు, నక్కాంతామణు లిరు
వ్రురును సమ్మతించిరి. అనంతర మంజనాదేవిగర్భంబున వాయుదేవుని
వలన హనుమంతుండును, అద్రికాగర్భంబున నిబుతివలన నర్జినామ
కుం డగు నొకపిశాచప్రవరుండును జనియించిరి. అప్పుడాకాశవాణులు
వారిం గాంచి దేవతాప్రభావులారా! మీరిరువురు భిక్షాటనమున మీ రాయను
గ్రహంబుచే మీ కిరువ్రురుతనయులును లభియించినారు. కాని, దే
వేంద్రనిశాపంబుచే మీయుత్తమాంగంబులు వికృతంబులును దూషి
తంబులు నై యున్నవి. కావున మీరిప్పు డాదోషక్షాళనంబున

ప్రయోయంబు నిశ్చేశించి యుద్ధరింపవలయును.

అని ప్రార్థించుటయు వాయుదేవుండును, నిబుతియు సతీమణు లారా! మీరు గౌతమీతీరంబునకుం బోయి యందు స్నానదానంబు లం గావించిన-చో శాపవిముక్త లయ్యెదరు. అని యుపదేశించి వారిని సంప్రీతచిత్తులం గావించి యంతర్హితు లైరి.

అప్పుడు పైశాచమూర్తియు, అద్రికకుమారుండును నగుఅద్రి, భ్రాతయగు హనుమంతునిప్రీతికొఱకు విమాతయగు నంజనాదేవిని దీసికొనిపోయి పావనగౌతమీజలంబులయం దవగాహనము చేయించెను. ఇట్లే హనుమంతుండును, మార్జాలరూపిణియు, సవతితల్లియు నగు నదిరికను గోదావరీజలంబులలో స్నానముసేయించెను. అప్పటినుండియు నాతీర్థము పైశాచం బనియు, ఆంజనం బనియు నుభయనామంబులచేఁ బ్రఖ్యాతం బయ్యెను. సర్వకామప్రదం బగుబ్రహ్మగిరినుండి తూర్పుగాఁ ద్రిపంచాశత్ యోజనపర్యంతముం గల ప్రదేశము మార్జాలం బనియు, తత్పరస్థానంబు హనూమంతం బనియుఁ బ్రథితం బు లయ్యెను. గౌతమీనదియందలి యీ పైశాసంగమస్థానము సర్వకామప్రదంబును శుభకరంబు నై యుండును. ఆప్రదేశంబున కప్పటినుండియు శుభనామము గలిగెను.

—♦ శుద్ధాతీర్థోత్పత్తికథనము. ♦—

ఓనారదా! భూలోకవిఖ్యాతం బగుశుద్ధాతీర్థము మహాపుణ్యఫలదాయకంబును మనోభీష్టదాయకంబు నైనది. పూర్వకాలంబున వేదవిద్వరుండును, తపోధనుండును, మహర్షియు నగుకణ్వుండు శుద్ధాతురుండై యనేకాశ్రమంబులఁ దిరిగి తిరిగి క్రమంబుగా నన్నపానసమృద్ధంబును సతివవిత్రంబును నగుగౌతమాశ్రమంబుం జేరికొనియెను. అ

గంగాదేవీ! నీకు మరల మరల నమస్కరించుచున్నాను.

అని యిట్లు కణ్వమునీంద్రుండు స్తోత్రంబుచేయుచుండ మనో హారిణి యగుగంగాదేవియు, భీషణాకారిణి యగుతుంగాదేవియు నాతని యెదుట సాక్షాత్కరించుటయు ద్విజశ్రేష్ఠుండగుమునివరుండు కృతాం జలియై నమస్కరించి ఓసర్వమంగళమాంగళ్యా! బ్రాహ్మీ! మాహేశ్వరీ! వైష్ణవీ! త్రిలోచనీ! దేవీ! గోదావరీ! నీకు నమస్కారము. నీవుశివునిజటాజూటమునుండి బయలువెడలి గౌతమపాపహరణంబు గావించి సప్తవాహినులుగా విభక్తవై సాగరాభిముఖంబుగఁ బ్రవహించుచున్నావు. తల్లీ! గౌతమీ! నీకు నమస్కారము. సమస్తపాపాత్మలకును బాపస్వరూపిణీ! ధర్మకామార్థవిధ్వంసినీ! దుఃఖలోభమయీ! తుంగాదేవీ! నీకును నమస్కరించుచున్నాను. అని ప్రార్థించెను. అప్పు డాదేవు లిరువురుఁ బ్రసన్నులై యేకవాక్యంబుగా నోసుమ్రతా! కల్యాణమూర్తీ! నీయభీష్టంబు దెలుపు మని యనుగ్రహించినంతనే కణ్వుండు పరితుష్టుఁడై వారిం గాంచి యథాక్రమంబుగా, ఓదేవీగంగా! నీవు నాకు మనోభీష్టంబు లగు కామ్యపదార్థంబులను, అపారవైభవంబును, ఆయుర్వృద్ధులను, భుక్తిముక్తులను బ్రసాదింపుము. పాపహరమూర్తీ! రూక్షస్వరూపిణీ! దారిద్ర్యదాయినీ! తృష్ణాజననీ! క్షుధా! నీవు నాయందుగాని, నావంశములో నెవ్వరియందుగాని యెన్నండు నావేశింపవలదు. క్షుధాతురులైనవా రెవ్వరైన మత్కృతంబగు నీస్తవంబుచే నిన్నుఁ గీర్తించినంతనే వారిదారిద్ర్యదుఃఖంబులు వధలిపోవుఁగాక! మఱియు, మహాపుణ్యమయం బగునీతీర్థరాజమునందు భక్తిభావముతో స్నానదానజపాదులం గావించువారు లక్ష్మీసంపన్ను లగుదురుగాక! ఈతీర్థంబునం దైనను స్వగృహంబునం దైనను

ఈస్థితిమును బలించువాడు దారిద్ర్యదుఃఖితుడౌగాక భయవిముక్తుడయ్యెదరుగాక !

అని వేడుకొన్నంతనే గంగాత్రుధాదేవి లిద్దటిను గన్పించి వరప్రదానంబు గావించి నిజస్థానంబులకుఁ బ్రస్థానంబుసేసిరి. అప్పటినుండియుఁ గణ్వగంగ యనియు, త్రుధాతీర్థం బనియు నీతీర్థము పేరందెను. సర్వపాపహరం బగునీతీర్థము పితృగణంబుల కతిప్రియమైనది.

—♦ చక్రతీర్థచరిత్రము. ♦—

చక్రతీర్థనామంబున నింకొకమహాతీర్థము విఖ్యాతంబై యున్నది. అందు భక్తిపూర్వకంబుగ మజ్జనంబు సేయునారు విష్ణులోకప్రాప్తులగుదురు. శుక్లైకాదశీదినంబున నుపవసించి యాగణికాసంగమతీర్థంబున స్నానంబు చేసినచో నశ్వమేధపదలాభం బగును. పూర్వకాలంబున బహుధనసంపన్నుండగు విశ్వంభరుండను నొకవైశ్యుఁ డుండెడివాఁడు. అతనికి ముసలితనమునందుఁ బుత్రసంతానముకలిగెను. లక్ష్మీమాగుఁడు రూపవంతుఁడును గుణవంతుఁడును విలాసవంతుఁడును బ్రియదర్శనుఁడునై యుండెను. విశ్వంభరుం డాతనిఁ బ్రాణములకంటె నధికునిగ భావించి పెంచుకొనుచుండఁ గొంతకాలంబున కక్ష్మీమారుండు మృత్యుముఖపతితుం డయ్యెను. ఆకారణముచే దుఃఖపీడితులై యున్న వైశ్యదంపతులు జీవములను భరింపఁజాలక పుత్త్రునితోఁగూడ మరణించుటకుఁ గృతనిశ్చయులై యార్తనాదంబు సేయుచుఁ గుమారా ! గుణసాగరా ! నీవు మాప్రాణములకంటెను దుర్లభుండవై యుంటివి. దురాత్మండమును, పాపచిత్తుండునగు కాలుఁడు యీవసముసండే నిన్నుపహరించియున్నాఁడు. దయావిహీనుం డగునాతని నేమనినిందింపఁగల

ము. అని యనేకవిధంబులఁగరుణరసంబు దొలుకొడఁ బలవించుచున్న యాదంపతులశోకంబు నాకర్ణించి యమధర్మరాజు కృపాకులితహృద యుండై యామృతపుత్రు నచ్చటనే పరిత్యజించి రమణీయంబగు గో దావరీతీరంబునకుం బోయి యందొకపులినతలంబున నుపవసించి జనా ర్దనధ్యానంబుఁ గావించుచుఁ గాలక్షేపంబు సేయుచుండెను.

అత్యల్పకాలంబుననే భూమండల మంతయును బ్రజాసంఘము చేఁ బ్రవృద్ధం బైపోయెను. అప్పుడు భూదేవి ఏమిది? ఇంతమందిప్రజ లను నాయనుండు నింజించినవా రెవరు? ఇప్పు డొక్కజీవినైనను మృ త్యుగ్రస్తం బగుటలేదు. ఈభార మెంతకాలము నేను మోయఁగల ను? అనివిచారించుచు సురగణసహితుండై యున్నదేవేంద్రునొద్దకుం బోవుటయు భారాక్రాంతయగుభూదేవిఁగాంచి దేవేంద్రుండు ప్రణిపాత పూర్వకంబుగ, తల్లీ! నీయాగమనంబునకుం గారణంబేమనిప్రశ్నించె ను. అప్పుడు వసుభూదేవి విబుధేశ్వరా! ప్రజ లెవ్వరును మరణించుట లేదు. నేనతిభారముచే నిరంతరమును బీడిత నగుచున్నాను. దీనికిఁ గా రణం బేమో యెఱుంగవలయునని నీచెంత కరుఁదెంచితిని. అని చెప్ప టయు నిందుర్రించు, దేవి! దీనికిఁ గారణం బొండుగలదు. దానిని నే నిదివఱకే గ్రహించియుంటిని. సురేంద్రుండ నగునే నెఱుంగనివిష యంబు లెవ్వియునులేవు. అని చెప్పినంతనే భూదేవి యింద్రుంగాంచి అన్నియుంచో నీవిప్పుడే యిచ్చు నాహ్వానించి ప్రజాసంహారమునకై యాతని నియోగింపుము. అని ప్రార్థించుటయు నమరనాథుండు సత్వ రంబుగ శమనుం బోఁ బ్రోనిరావలయు ననిసిద్ధకిన్నరాదుల కాజ్ఞాపిం చెను.

దేవేంద్రునానతిని దలంపాల్చి వా రతిత్వరితంబుగ యమపురం బునకుంబోయి యన్వేషించిరిగాని యముం డచ్చటఁ గానరాఁడయ్యె

ను. తోడనే వారు మరలి వచ్చి దేవేంద్రునకు సమస్తవృత్తాంతమును నివేదించిరి. అప్పుడుశతమఖుండు భయసజనకుం డగునవిత్తనింగాంచి కాలుం డెచ్చటనున్నాఁడనిప్రశ్నించెను. అప్పుడు సూర్యభగవానుండు సురేంద్రా ! కృతాంతుం డిప్పుడు గోదావరీతీరంబునఁదీవ్రతపంబుఁ గా వించుచున్నాఁడు. దానికిఁ గారణం బేమియో నేనెఱుంగను. అని చెప్పినంతనే నిర్జరేశ్వరుండు శంకితుండై, ఎంతకష్టమెంతకష్టము. ఇంక నాయమరాధిపత్య మంతరించు నని తోఁచుచున్నది. అక్కాలుండు నిశ్చయంబుగా మత్పదంబును గాంక్షించియే గౌతమీతీరంబున మహా తపంబు సేయుచున్నాఁడు. దేవతలారా ! ఈవిషయంబున నా కిట్లే తోఁచుచున్నది. అనివచించి యింద్రుండు తక్షణమే అప్సరోగణంబుల నాహ్వానించి ఓసురసుందరీమణులారా ! నాశత్రుండగు కృతాంతుం డి ప్పుడు తపోనిరతుండై యున్నాఁడు. ఆతనితపోభంగంబుఁ గావించు టయందు సామర్థ్యముకలవా రెవ్వరైన మీలో నున్నయెడల నాకుఁ బ్రత్యుత్తరంబిండు. అని సురేంద్రుండు వాక్కాణించుటయు అప్సర స్సుందరులలో నొక్కతెయును మాఱుమాటఁ జెప్పఁజాలకపోయెను. అందుచే శకుండు కుపితుండై మీలో నెవ్వరును నామాటకు బదు లు చెప్పరా ? మంచిది. మీరు మీయిండ్లకుం బొండు. దేవతలారా! మీరందఱును సహైన్యముగ నిప్పటి సన్నిధులు కండు. మనమే స్వయ ముగా నచ్చటికిఁ బోయి తపోబలంబుచే స్వర్గపదంబును బడయఁగోరు చున్న యాశత్రువును వినాశంబుసేయుదము.

అని యిందుకుం డూహాపించినంతనే దేవసేన లన్నియును సజ్జితం బులయ్యెను. లోకరక్షకుండగు శ్రీహరి యాదేవేంద్రుని యభిప్రా యంబు నెఱింగి శమనరక్షణంబుకై స్వకీయంబగుచక్రమును ప్రేరణం

బుఁ గావించెను. ఆచక్రంబుపోయి నివసించినస్థానమే చక్రతీర్థనామం బున విఖ్యాతం బయ్యెను.

అనంతరము మేనక శంకితయై శతమఖుంగాంచి సురేశ్వరా! కాలునివంకఁ గటాక్షపాతంబుఁ గావించుట కేకామిని సాహసింపఁగలదు? దేవా! నీచేతులలోనైన మరణింపఁగలము గాని, కాలయమునికన్నులఁబడి నిలువఁజాలము. ప్రభూ! భూపయూవనగర్వితయగు నీగణికయొక్కతె యున్నది. ఈమెకూడ నీయధికారమునకు లోఁబడినదియే. ఈమె యమసమీపమునకుఁ బోవుటకై నిన్నుఁ బ్రార్థించుచున్నది. కావున నీ వంగీకరింపవలయును. అనుటయు సర్వదేవతా ప్రభుండగు శక్రుండు మే కావాక్యంబుల నంగీకరించి లతాంగియు నబలయు సగు గణికను సత్కరించి ఓసుందరీ! గణికా! నీవు శీఘ్రముగఁ బోయి మత్కార్యసాధనంబుఁ గావింపుము. కృతకృత్యనై మరలి వచ్చినంతనే నీవు శచీదేవివలె మదేకపత్నియని వయ్యెదవు.

అని యుత్సాహపఱిచి పంపివిచ్చినంతనే యగణిక యాకాశగమనంబున సచిరకాలంబునసే యమసన్నిధానంబునకుం బోయెను. అచ్చట నామె మెల్లమెల్లఁగఁ దనదేహకాంతులచే దశదిశలును వెలుంగుచుండ విలాసవిహారంబులు సేయుచుఁ దపంబు సల్పుచున్న కాలునిచెంత సంచరింపఁదొడంగెను. అప్పు డామెహావభావవిలాసచేష్టితములం గాంచినంతనే కాలుని మనంబును గలఁగిపోయెను. కాలుం డప్పుడు కామాగ్నిపూరితనేత్రద్వయంబు నున్మీలితంబుగఁజేసి గణికాభిముఖంబుగఁ గటాక్షపాతంబుఁ గావించెను. తోడనే యాగణికారత్నము నిలువున నీలాభ్రసదృశాకారంబున గౌతవిరాజలంబుల సంగమించి యాతీర్థమాహాత్మ్యంబున మరల గణికారూపయుం డాల్చి యితరగణికాకిన్న

నిజనివాసంబునకుం బోయెను. యముఁ డిట్లు పోవ్రచుండుటం గాంచి విష్ణుచక్రంబు భగవానుండును వనమాలియు నగుగోవిందుండు నివసించియున్న దివ్యస్థానంబునకుఁ బ్రస్థానంబు గావించెను.

అహల్యాసంగమతీర్థమాహాత్మ్యము.

కుమారా! పూర్వకాలంబున నేను కుతూహలాక్రాంతహృదయుండనై రూపగుణవతు లగు ననేకసుందరీమణులను సృష్టించియుంటిని. వారిలో నొకరమణీమణి సరోత్కృష్ట సౌందర్యశాలినియై యుండెను. రూపగుణవిలాసినియు, మనోహారిణియు నగునక్కన్యం గాంచి నామనంబునందు దీనిని భరించుటకును, వరించుటకును దగిన సమర్థం డెవ్వం డున్నాఁడు? దేవదానవులలోఁగాని మునిమానవగణంబులలోఁ గాని యీమెకుఁ దగిన వరుం డెచ్చటను నాకు గోచరించుటలేదు. అని యనేకపరికారంబుల నూహించి యతి లోకరూపనతి యగు నక్కన్యకను దపోనిష్ఠుండును సర్వలక్షణసంపన్నుండును, వేదవేదాంగ వేదియు, గుణజ్యేష్ఠుండును, ధీమంతుండును నగు గౌతమమునీంద్రునకు సమర్పించి ఓమునిశ్రేష్ఠా! యీ వనాగమం బగునంతవఱకును నీ వీమెను బరిపాలించుచుండుము. ఎప్పు డీమె యువతి యగునో యప్పు డీసాధ్వీమణిని నాచెంతకుఁ దీసికొనిరమ్ము. అని చెప్పి యాబాలిక నాతని కొప్పగించితిని.

మహాతపోనిష్ఠచే నిర్మలహృదయుండును, మునిశ్రేష్ఠుండును నగుగౌతముండు, యథోచితంబుగ నాబాలికను బోషించుచు నిర్దిష్టకాలంబున సాలంకృత యగు సయ్యువతీమణిని నిర్వికారచిత్తముతో నాచెంతకుఁ గొనితెచ్చెను. అకన్యకామణినామ మహల్య. అహల్యం గాంచి యింద్రాగ్నివరుణసోమముఖు లగుదేవగణంబులు మన్మథస్థానంబున కేతెంచి యీసుందరీమణిని మాకుఁ బ్రసాదింపవలయు

నని యనేకవిధంబుల వేఱువేఱుగాఁ బొగడించిరి. ఇట్లే మునిగణంబు లును సిద్ధసాధ్యగణంబులును, యక్షరక్షోగణంబులును గూడ నామె కొఱకు నన్ను స్తుతింపఁబోవఁగనే, నిన్నటినాఁటి కన్యాకామణినిఁ బ్రొద్దించు చుండుటయు, విశేషించి యయ్యింద్రుం డామెయొడలి సౌందర్యాతిశయ గంబును బ్రికటించుటయు నా కన్యా డారమణీమణి నెవ్వరి కొసంగుట కును నిష్పము లేకపోయెను. ఇంతమంది యిట్లడుగుచున్నను గౌతముఁ డు నన్నడుగనే లేదు. అప్పుడు నేను మహాత్ముం డగు గౌతముని ధైర్యగాంభీర్యాదులను జూచి విస్మితుండనై శుభానన యగు నీసుందరీ మణి కన్యా లెవ్వరును ననురూపవరులు గాఁజాలరు. దీనిని గౌతమున కే యర్పించెదను.

అని నిశ్చయించి యుసకలసురాసుగణంబులసుఋసిగణంబులు ను గూడ నీమెను వాంఛించియున్నారు. అందఱిహృదయంబుల నీమె కలచిచైచినది. ఇంచలిను గా దని గౌతముని కీమె నర్పించుట యెట్లు? ఇట్టి స్థితియందు వీరిని సమాధానపఱుచుట యెట్లు? అని యనేకవిధం బుల నాలోచించి, యా దేవర్షిసంఘంబుల నొక్కసారి విలోకించి యో మహాపురుషులారా! ఎవ్వఁ డీభూమండలము నంతయును బ్రదక్షిణం బు గావించి యందఱికంటె ముందుగ నాచెంత కరుదెంచునో యాత నికి నానందన యగు నీసుందరీమణి సహాల్యను సంప్రదానము సేయు చున్నాను. ఇక్కార్యంబున సమర్థులయినవారి కెన్నఁడు నీరమణీమ ణి లభియింపఁబోదు.

అని నేను నిర్దేశించినంతనే సకలదేవతలును గూడ నహాల్యాలా భలాలసులై భూప్రదక్షిణంబుసొంపు బహిర్గతులైరి. సకలదేవతలు నిట్లు ప్రస్థానంబు గావించుటయు సహాల్యాలాభముసకై మునివరుం డగుగౌతముండును బ్రయత్నంబు గావింపఁదలంచెను. ఆసమయంబు

న సర్వకామపరిదాయినియు, అగ్నిపరిసూత్రయు నగునొకదివ్యసురభి యు
చ్చట గోచరించుటయు గౌతముండు హానింగాంచి యాగోవునే భూదేవి
గా భావించి యాధేనువునకును నచ్చటనున్న దేవదేవుని దివ్యలింగము
నకును బ్రదక్షిణంబు గావించి తనలో సమస్తదేవతాగణంబులునుగూ
డ నొక్కసారి సమస్తభూమండలమునను బ్రదక్షిణంబునేసి వచ్చుట
కుముందుగనే నేను రెండుసారులు సకలభూమండలప్రదక్షిణంబు నొన
ర్చితి ననిసిశ్చయించుకొని తోడనే నాచెంత కరుదెంచి నమస్కారం
బు నేసి కమలాసనా! విశ్వాత్మా! నీకు నమస్కారము. ఓపరబ్రహ్మ
మూర్తీ! నే నీసమస్తనసుధామండలమును ప్రదక్షిణంబు గావించి వ
చ్చితిని. జేనేశ్వరా! ఈవిషయంబున నేది యోగ్యమో యది యం
తయును నీవే స్వయముగా నెఱుంగుదువు. అని విన్నవించుటయు దివ్య
దృష్టిచే నే నది యంతయు నెఱింగి గౌతమునిం గాంచి ముసీంద్రా!
నీవు నిశ్చయంబుగా భూప్రదక్షిణంబు నేసితివి. కావున మత్కృమా
రిక యగు సీమంతపుత్రిని నీకర్పించుచున్నాను. ఓవిప్రేంద్ర! ఏనిగ్మలాధ
ర్మము నిగమంబులకుంగూడ సవేద్యం బైనదో యట్టిదాని నీయొక్కడ
వే యెఱుంగగలిగితివి. అగ్నిపరిసూత యగు సురభి సప్తద్వీపవతి య
గు సాక్షాత్పృథ్వీస్వరూపిణి. నీవు దానిని ప్రదక్షిణంబునేసి పృథ్వీప్ర
దక్షిణంబు నొనర్చినవాడ వైతివి. అంతియకాక దేవదేవుని దివ్య
లింగమునకుం బ్రదక్షిణంబు గావించి దివ్యగుణోత్కృష్టఫలసిద్ధుండ వైతివి.
కావున సున్నితుండవగు నోగౌతమమునీంద్రా! నీశ్లైర్యంబునకును
విజ్ఞానంబునకును దపఃప్రభావంబునకును నేను సంతోషకరణంబులచే
సంప్రీతుండ నైతిని. ఋషిశ్రేష్ఠా! త్రిలోకరమణీలలామ యగు మదీ
యకన్యకారత్నమును నీకే యర్పించుచున్నాఁడను. అని చెప్పి యహ
ల్యను గౌతమునికరంబుల యం దర్పించితిని.

అహల్యాగౌతముల కల్యాణమహోత్సవములు జరుగుచున్న సమయంబున భూప్రదక్షిణంబు గాంచి దేవత లొక్కరొక్కరే యక్కడకు వచ్చి వివాహోత్సవక్రియలను బ్రత్యక్షముగాఁ గాంచి ప్రీతిదాయక మగు వారిదాంపత్యమునుగూర్చి వినుతించుచుఁ, దమతమ నివాసంబులకుం బోయిరి. శచీపతి యగు దేవేంద్రుండుమాత్రి మహాల్యం గాంచి మాశ్చర్యము వహించి యేమేనియుఁ జేయఁజాలక నిజస్థానంబునకుం బోయెను. అహల్యాగౌతముల వివాహము జరిగినతరువాతఁ బ్రీతిచిత్తుండ నగునేను సర్వకామసుధానహంబును పవిత్రంబున్ను మదీయంబు సగు బ్రహ్మగిరిని మహోత్కృం డగుగౌతమున కొసంగితిని. మునివరుం డగు గౌతముండును భార్యాసహితుండై రమణీయం బగు న్నగిరిరాజంబునకుం బోయి యచ్చట నివాసంబుఁ గల్పించుకొని సుఖోపభోగంబుల ననుభవించుచుండెను.

ఇట్లుండ నొకప్పుడు స్వర్గనాయకుం డగుశచీనాథుండు గౌతమమునీందుని పవిత్రకీర్తిచరిత్రంబు నాకర్ణించి యాతనిపుణ్యాశ్రమంబును, అమ్మునిచంద్రుని, ననిందితచరిత్ర యగునాతనిభార్యను దర్శింపవలయు ననుకుతూహలముతో భూలోకంబున కేతెంచి గౌతమాశ్రమంబును రూపలావణ్యవతి యగునాతనిప్రేయసిని, వారిసైభవంబును గనుంగొని విస్మయవిహ్వలుండై పాపాక్రాంతహృదయుం డయ్యెను. వీక్షామాత్రంబుచేతనే శతక్రతుం డహల్యయెడలఁ గామాకృష్టచేతస్కుం డయ్యెను. అప్పు డాతనికి స్వపరతారతమ్యంబును, దేశకాలభేదంబును ఋషిశాపభయంబునుగూడ నించుకంతయు గోచరింపదయ్యెను. సురాధిపత్యగర్వితుం డగు నాతండు నిత్యము సహల్యను ధ్యానించుచుండెను. దానంజేసి యాతనిసర్వాంగంబులు కామసంతప్తంబు లగుచునే యుండెను. అప్పు డయ్యమరేశ్వరుండు తానాబు

ష్యాశ్రమంబునఁ బ్రవేశించియుండుట కుపాయం బేమి యని యాలో
చించి బ్రాహ్మణవేషముతో వచ్చి యమ్మునీంద్రునకు శిష్యత్వముం
గాంచి యయ్యాశ్రమంబున నివసించియుండెను. అట్లున్నను, ఆతని
యభీష్టసాధనంబున కవకాశంబు లభింపదయ్యెను.

ఒకప్పుడు మహాపాజ్ఞుం డగు గౌతముండు పూర్వాహ్నకర్మ
యలను నిర్వర్తించుటకై శిష్యసహితంబుగా నాశ్రమంబును వదలి
చనియెను. అనాఁ డమ్మునీంద్రుం డాశ్రమప్రాంతంబులను గౌతమీ
తరంగిణిని అందుండు నితరవిప్రవర్గంబులను వివిధాశ్రమసస్యక్షేత్రంబు
లను బరీక్షించుటకై నిశ్చయించుకొనియెను. దేవేంద్రుం డిదియే
సమయం బని భావించుకొని తనమనోభీష్టసాధనంబున కుద్యుక్తుండై
యాక్షణముసందే గౌతమరూపంబును ధరియించి రమణీమణి యగు
నహల్యం గాంచి ప్రియా! నీపుగుణంబులచే నే నాకృష్టుండ నైతిని.
నీరూపస్మరణంబుచే నాయమగమగునందును వైకల్యము ఘటిల్లుచుం
డును. అని మందహాసంబుసేయుచు నహల్యాకరగ్రహణంబు గావిం
చి శతక్రతుండు గృహాంతరంబునఁ బ్రవేశించెను.

కాని, అమాయికయగు నాయహల్య యీకుతంత్రమును గ్ర
హింపఁజాలక జారుండగు నింద్రుండు నిజముగ గౌతముండే యని భా
వించి యాతనితో విహరించుచుండెను. ఆసమయంబున మహర్షి
గుగౌతముండు శిష్యసహితుండై యాశ్రమంబునఁ బ్రవేశించెను. గౌ
తముముఖంబున బ్రతిబింబంబును గృహంబున కేతెంచునప్పటికిఁ బ్ర
యభాషిణియగు నహల్య యెదురేగి కేలూతయొసంగి యుపచారం
బులచే నాతని సంతుష్టుంగావించి ప్రియమువచనంబులతోఁ బొద్దుపుచ్చు
చుండుట వాసుకన్నయె యుండెను. నేడన్న బరుగకుండుటంగాంచి మ
హాప్రజ్ఞుండగు గౌతముండు విస్మయాక్రాంతచిత్తుం డయ్యెను. ఆక్రియ

వాసు లందటయు జూచుచుండిరి. మును వేశ్యాంగనలయొద్ద నొకయుపాయద్వారదే
శంబున సిద్ధియుండెను. అప్పు డొక్కొ కపాలాంగీకృతగణంబులు
భీతులును విస్మితులునై యయస్కాంతనగాంచి మనోహరాశ్చర్య
మివిచిత్రవ్యాపారము ! నీవీయయోనిమనుటీనలంబులను లోపలను వెలుప
లనుగూడ గానంబకయున్నావు ! లోపలబ్రవేశించి పరీక్షయుసహితుం
డవైయున్నావు. మఱియును వెలుపలి దివ్యసహాయులందఱ్ నిలిచియున్నా
వు. ఆహా ! ఏమి ! నీదివ్యానుభావప్రభావము ! నీకేబుద్ధి యిట్టిసాహసములం
దాల్చియుంటివి ?

అని పరిశ్లాఘించుటయు, గొంతసమయానికినరుఁడు మిక్కిలిసాహస్యంబున
నేదియో విశేషమున్న దని భావించి నిస్సంశయుఁడుగాఁగ లోపలఁ బ్రవే
శించి, ప్రియా ! అహల్యా ! నాయందు మనస్సుంచితివేమి ? రమ్ము పలికినం
తనే యహల్య, యెన్నఁడో కళ్ళాపిమనోహరాకారుఁడు వచ్చి సంపాచరణం
బు గావించె నని తలంచి భయసంకంపిత్తయు సంభ్రమంబున నెదుర్కనుండి
చటాలున లేచి నిలువఁబడియెను. సంపాతమ్మున సంపసనింగ్రహించును ము
నిభయంబునఁ దక్షణమే మార్జాలరూపంబు ధరించెను. అప్పుడు ము
నీంద్రుండు భయవిస్మయాలయము, పిశ్చలాంగము, దుర్మోచియు నైయున్నచ్చి
యం గాంచి క్రోధభరంబున, ఓసీ ! ఎంతపాపాత్మము చేసితివి ! అని గ
ద్దించి పలికినంతనే లజ్జితయగు నహల్యనుబట్టి పరాభవమాడఁదగులకపో
యెను. అప్పు డహల్యసీందుఁడింద్రుఁడు తదీయమనోరథాన్వేషణంబు గావించుచు
సమ్ముఖంబున బిడాలరూపంబుఁ బొందిన యింద్రుం గాంచి, "ఎవరు
నీవు ? సత్యమును జెప్పుమా. అసత్యమును బల్కినచో భస్మీభూతునిం
గావింతువెదను." అని ధిక్కరించుటయు, మందహాసంబుతోడ నహల్యాంజలిపై ని
విసయంబున నోతపోధనా ! నేను శచీపతిని, సురపతిని, పురుహూతుఁ
డను. సత్యము చెప్పుచున్నాను. ఈపాపకార్యమునకు నీకే చేసితిని. ని

శ్చేయముగా నాకావించినయుపాధ్యా మతిగర్హితమైనది. స్వకరశకనిభి స్వహృదయములు చేయని యకార్యము లేమున్నవి? బ్రహ్మతేజోమ యా! కరుణానిధీ! మహాపాపాత్ముడవు నగు నన్ను క్షమింపుము. సా ధుగణంబులు కృతాపరాధులయెడలనైనను రూక్షభావం బెన్నటికిని జూపఁజాలరు. అని యీవిధంబుగా కారుణ్యభిక్షంబు నర్థించుచున్న యింద్రునియెడల నమ్మునీంద్రునికోపము పరిశమితంబు గాదయ్యెను. గౌతముం డప్పుడు రోషావేశంబున నింద్రునిం గాంచి దురాత్మా! భగా నురక్తిచే నింతటినీచకృత్యముం గావించిన నీవు సహస్రయోనివై సర్వ దా గర్హ్యుండవయ్యెదవనుగాక! అని శపించి యింకను గోపంబు దీఱ క యహల్యం గాంచి నీవు భస్మనదివై యుండు మని శపియించెను. అప్పు డహల్య మునివరునిఁ బ్రసన్నుం గావించుకొనుటకై మహాత్మా! మనంబున నెన్నఁ డన్యపురుషస్మరణంబు గావించుకాములను లక్ష్యమనరక ప్రాప్తు లగుటయే కాక తమపూర్వపురుషులకుం గూడ దుర్గతులం గూ ర్తురు. నీవు నాయెడలఁ బ్రసన్నుండవైనె నావాక్యంబుల మన్నింపుము. ఈతఁడు నీరూపంబున వచ్చి నన్నుఁ గలసియున్నాఁడు. ఈయజ్ఞా లారక్షోగణంబు లెల్లరును వీనికి సాక్షులు. అని చెప్పినంతనే వారందఱు ను సత్యము! సత్యము! అని యుచ్చరించిరి.

అప్పు డమ్మునివరుండు సత్యవృత్తాంతంబు సమస్తంబు నెఱింగి శాంతుండై సతీప్రతి యగు సహల్యం గాంచి భద్రా! నీవు నాపచ నానుసారంబుగ నడినై భగనటియగు గౌతమితోఁ గలసికొన్నప్పుడు మరల నీకు మత్ప్రియం బగుగాపంబు ప్రాప్తం బగుఁగాక! అని య నుగ్రహించినంతనే యహల్య నదీరూపధారిణియై పరివహించిపోయి గౌ తమితోఁ గలసికొని మరలఁ బూర్వరూపంబును ధరించెను.

అప్పుడు దేవేంద్రుండు కృతాంజలియై మునివరా! నేను భవ ద్భక్తుఁడనగుదును. మహాత్మా! నన్నుఁ బరిత్రాణంబు సేయుము

అని ప్రార్థించుచు మహర్షిపదకమలంబులకడఁ బతితుం డయ్యెను. అప్పుడు గౌతముండు కృపాన్వితుండై, పురందరా! నీవు పోయి గౌతమీజలంబుల నవగాహనంబు గావింపుము. తత్క్షణమందే పాపవిముక్తుండవై సహస్రాక్షుండవయ్యెదవు. అని యనుగ్రహించెను.

అప్పటినుండియు నీయహల్యాసంగమతీర్థంబు పవిత్రతీర్థంబులలోఁ బ్రధానం బయ్యెను. దీని కింద్రతీర్థం బనునామంబుగూడఁ గలదు. తీర్థసేవనుల కిది సర్వకామప్రదం బైనది.

—♦ జనస్థానతీర్థవర్ణనము ♦—

అహల్యాసంగమతీర్థమునందు స్నానదానాదులు జనస్థానతీర్థమున స్నానదానాదులు గలుగు. చతుర్యోజనవిస్తీర్ణం బగుజనస్థానతీర్థము స్మరణమాత్రంబుననే ముక్తిప్రద మైనది. పూర్వకాలంబున వైవస్వతాన్వయభూషణుం డగు జనకుం డనునొకమహారాజుండెను. వరుణనందన యగునాతనిసతీమణి ధర్మాస్థశామమోక్షపురుషార్థంబుల కాధారస్వరూపిణియై గుణార్ణవనామంబునఁ బతిభక్తిపరాయణయై విరాజిల్లుచుండెను. ఆమహారాజునకు యాజ్ఞవల్క్యుండు పురోహితుండై యుండెను.

ఒకనాఁ డమ్మహీపాలుండు పురోహితునిం గాంచి మహాత్మా! మునిసత్తములు భోగుగఁ బరీక్షించి భుక్తిముక్తులు రెంటను శ్రేష్ఠము లైనవే యని నిర్ణయించి యున్నారు. అందు దాసదాసీజనంబులతోడను, రథగజతురగాదివాహనంబులతోడను, ధనధాన్యాదులతోడను మహావైభవసంపన్నులై యిష్టోపభోగంబుల ననుభవించుటయే యత్యుత్తమం బగుభుక్తిగదా! కాని యట్టిభుక్తి పరిణామవిరసం బైనది. ఇఁక రెండవది యగుముక్తియో—కేవలము నిరత్యయమైనది. కావున నదే యది భుక్తికంటె నెల్లవిధంబుల శ్రేష్ఠతమం బైనది. ఇఁక నిస్సందేహము మనము విమర్శింపవలసినవిషయ మేమనిన—భుక్తిమూలమున ముక్తిలాభముం బడయఁ గలుగుట యెట్లనువిషయమే. ముక్తి యెప్పు

మును సర్వసంగపరిత్యాగంబువలనను, గఠోరదుఃఖభోగంబులవలనను మాత్రమే లభించుచుండును. విజ్ఞాననిధులగు మీరిప్పుడు బాగుగ నాలోచించి సుఖమార్గమున ముక్తి లభించునట్టియుపాయమును నిర్దేశింపవలయును.

అని జనకుండు వేడుకొనుటయు బురోహితుండగుయాజ్ఞవల్క్యుండించుక యాలోచించి రాజా! జలపతి యగువరుణదేవుండు నిత్యంబును నీప్రియంబు గోరు శ్వశురుండై యున్నాడు. నీవిప్పు డాతనిచెంతకు బోయి ప్రార్థించినచో నిశ్చయముగా నమ్మహాత్ముడు నీకు హితోపదేశము సేయుగలడను. అని బోధించుటయు జనకుండు పురోహితసహితుండై వరుణునొలికిం బోయి యథాక్రమంబుగా ముక్తిమార్గంబునుగూర్చి యుపదేశింపవలయు ననిపార్థించెను.

అప్పుడు వరుణదేవుండు వత్సా! శ్రద్ధాసహితముగ నాకర్ణింపుము. కర్మమార్గము, అకర్మమార్గమునని ముక్తికి రెండుమార్గంబులు గలవు. అకర్మమార్గముకంటె కర్మమార్గమే యుత్తమం బైన దని వేదంబులు చెప్పుచున్నవి. పురుషుండు చతుష్టయము సంపూర్ణముగా కర్మబద్ధమై యుండును. కేవల మకర్మమూలంబుననే ముక్తిప్రాప్తి యగుననుట వట్టి కల్ల. కర్మమువలననే సర్వసిద్ధులునుసిద్ధింపఁగలవు. కావున మానవులు సన్మార్గంబులచేతను వేదోక్తంబులగుకర్మంబుల నిత్యము నాచరించుచుండవలయును. సత్కర్మానుష్ఠానమువలననే జీవులకు భుక్తిముక్తులు ప్రాపించుచుండును. కావున నకర్మంబుకంటె కర్మమే శుభావహమైనది. కర్మము జాతిభేదములను, ఆశ్రమభేదములను ననుసరించి యుండును. చతురాశ్రమంబులును గర్మంబునకు ద్వారరూపము లై యున్నవి. అందుబ్రాహ్మణ్యంబులలో గృహస్థాశ్రమము పుణ్యమయం బైనది. దానివలనే భుక్తిముక్తులు సిద్ధించుచుండును.

అని వరుణుఁ డుపదేశించుటయు బుద్ధిమంతుం డగుజనకుఁడు
ను, బురోహితుం డగు యాజ్ఞవల్క్యుండును సంప్రీతచిత్తులై జలపతి
యగువరుణునకుఁ బ్రణామార్చనంబులు గావించి మహాత్మా ! సర్వ
జ్ఞుం డవగు నీవు మాయెడలఁ బ్రసన్నుండవై యేదేశంబున నేతీర్థము
భుక్తిముక్తిప్రదం బైనదియో యెఱింగింపవలయు నని ప్రార్థించుట
యుఁ బశ్చిమేశ్వరుం డగువరుణుండు మహాభాగులారా ! భూమధ్యం
బున భారతవర్షము పుణ్యప్రదమైనది. అందును దండకా[illegible] స
ర్వోత్తమం బైనది. ఆక్షేత్రంబునం గావించిన [illegible]ను
భుక్తిముక్తిప్రదాయకమై యుండును. [illegible]లో గౌత
మీగంగయే మానవులకు సర్వప్రధానమై [illegible]యినియై విరాజిల్లు
చున్నది. అందు గావించు స్నానదానాదులు భుక్తిముక్తిప్రదంబులు.

అని బోధించుటయు జనకుండును, యాజ్ఞవల్క్యుండును బర
మానందభరితాంతఃకరణులైరి. కొంతకాలంబునకు జనకుండు గౌతమీ
తీరంబునకుం బోయి యచ్చట నశ్వమేధయాగానుష్ఠానంబు గావించె
ను. విప్రవరుం డగు యాజ్ఞవల్క్యుఁడే యందలి సకలకర్మంబులను స
కలంబుగా నిర్వర్తించెను. ఆయజ్ఞఫలంబువలన నారాజేంద్రుండు
ముక్తుం డయ్యెను. జనకమహారాజు గావించిన యాయజ్ఞప్రభావమువ
లన గౌతమీప్రసాదముచే నింకను జాలమంది మహాపురుషులు ముక్తి
లాభంబు నందఁగలిగిరి.

అప్పటినుండియు నాదివ్యతీర్థము జనస్థానసమంబున విఖ్యాతం
బయ్యెను. అది జనకవంశస్థులకంతటికిని యజ్ఞక్షేత్రం బయ్యెను.
చతుర్యోజనవిస్తీర్ణం బగునాక్షేత్రము స్మరణమాత్రంబున సర్వపాపహా
రం బైనది. అందలి స్నానదానాదులును, పితృతర్పణంబులును, తీర్థ
స్మరణసేవనంబులును మానవులకు సర్వకామప్రదంబు లైనవి.

బ్రహ్మోపురాణము

(మూడవసంపుటము.)

మూర్తిత్రయప్రణీతము.



నిమర్శకులు

గీరరాజు పంతులు

విషయసూచిక.



		పుట.
౧	భాసుతీర్థాభివర్ణనము.	౧
౨	గరుడతీర్థాభినర్ణనము.	౭
౩	గోవర్ధనతీర్థాభినర్ణనము.	౧౨
౪	ఘోరపాపహరతీర్థమాహాత్మ్యము.	౧౪
౫	విశ్వామిత్రతీర్థవర్ణనము.	౨౦
౬	శ్వేతతీర్థవర్ణనము.	౨౩
౭	మృతేశ్వరలింగస్థాపనము.	౨౮
౮	ఖండపరశుతీర్థపరిచయము.	౩౨
౯	సోమనాథతీర్థము.	౩౪
౧౦	అగ్నితీర్థము.	౩౭
౧౧	ఋణామోచనతీర్థము.	౩౯
౧౨	కపర్దీశ్వరపాపనాశనతీర్థము.	౪౨
౧౩	సరస్వతీసంగమతీర్థము.	౪౩
౧౪	పంచతీర్థవర్ణనము.	
౧౫	శేషాదితీర్థవర్ణనము.	

౨౧	చక్రతీర్థము.	౮౪
౨౨	పిప్పలతీర్థము.	౮౯
౨౩	నాగతీర్థము.	౧౧౪
౨౪	మాతృతీర్థము.	౧౨౩
౨౫	బ్రహ్మతీర్థము.	౧౨౬
౨౬	అవిఘ్నతీర్థము.	౧౨౯
౨౭	ధేనుతీర్థము.	౧౩౧
౨౮	బడబాసలతీర్థము.	౧౩౨
౨౯	అత్రితీర్థము.	౧౩౫
౩౦	అనావృతతీర్థము.	౧౩౭
౩౧	సోమతీర్థము.	౧౩౯
౩౨	ధాన్యతీర్థము.	౧౪౧
౩౩	విదర్భా రేవతీసంగమతీర్థములు.	౧౪౨
౩౪	పుణ్యతీర్థాదివర్ణనము.	౧౪౫
౩౫	రామతీర్థము.	౧౫౦
౩౬	పుతితీర్థాదివర్ణనము.	౧౫౧
౩౭	యామ్యాదితీర్థవర్ణనము.	౧౫౩
౩౮	ఉపస్థాదివర్ణనము.	౧౫౪

శ్రీరామచంద్ర.

భవిష్యపురాణము

ప్రతిసర్గపర్వము.

క. అవ్యయు, నజు, సఖిలజగ
ద్భవ్యు, నజరు, నపరిమితు, నచింత్యు, నసంతు
భవ్యు, ననుభావ్యు, ననుగ
తవ్యు, నసంభావ్యు, దివ్యు నతలతము భక్తిన్.

—• భాషుతీర్థాభిన్నానము •—

అనంతరము బ్రహ్మదేవుండు, "మునిసత్తమా! నారదా! అనుశా వరుణానామంబులతోడ బుణ్యాతరంబులను, శుభకరంబులు నై యొప్పు లెన్ని యదిశ్రేష్ఠంబులు గలవు. అమ్మహానదులు గంగాన దితో సంగమించుస్థానంబు సకలపుణ్యప్రదంబును, సర్వోత్కృష్టం బును నైపులస్త్యుండు మరు. సమస్తపాపహారం బగు దానియుత్పత్తిని గూర్చి చెప్పినది వినుము." అని యీరీతిని వచియింపందొడంగెను.

కలడంచిచా కశ్యపప్రజాపతి జ్యేష్ఠపుత్రుండును, లోకవిఖ్యా తుండును నగు నాదిత్యుండు? ఆతడు త్రైలోక్యచక్షువు; తీక్ష్ణకిర ణుండు; సప్తాశ్వుండు; లోకపూజ్యుండు. త్వష్టప్రజాపతితనయయు, లోకాలోకగుణవిధాయి నగునుషాదేవి యాతనియనుగట్టాలాలు. ఆమె తొల్లి త్వష్టకని ప్రదానపర్వమ్ తొంబుదిరు సహస్రవత్సరాలు లోలోనిట్లు

దలంపసాగెను. "ఓర్చుకొనశక్యముగాని నహస్రకిరణంబులవేడి మిలో నిరంతరము వెలుంగుచుండు నాహృదయనాథునిసన్నిధిని నన వరతంబును నివసించుట నాకు బొక్కిలి కష్టముగా నున్నదే! ఏమి చేయుదును."

నారదా! వింతయైన యీసంఘటనమును వింటివా? విశ్వ కర్మనంద యగు నయ్యుషాదేవికి నమితప్రజ్ఞావంతు లగువైవస్వత మనువు, యముఁడు ననునిర్వురు పుత్త్రులును, పుణ్యనదీమతల్లి యగు యమున యనునొకకన్యయుఁ గలరు. సంతానవతియైనయాదేవి యీనాఁ డట్లు తలపోసి తుదకుఁ బ్రియత్నపూర్వకముగాఁ దననీడను దనపోలిక గలయాఁడుదానినిగా సృష్టించి యీమెలో నిట్లు పలికెను. "నీవును, నేనును సమానరూపవయోవిలాసంబుల మెప్పుచుంటిమి. కావున నీవు నాస్థానంబున నిల్చి, నాపతిదేశ్వరుని భక్తిశ్రద్ధలతో నారాధించుటయందును, అయనకుఁ బ్రియమును జేకూర్చుటయం దును, మతియు నాబిడ్డలను నిశాంతప్రేమతో సంరక్షించుటయం దును నెంతమాత్రమును వెలితిగానరాకుండ సంచరించుచుండుము. మతియు నీయుత్పత్తివ్యత్యాంతముగాని, నాప్రయాణోదంతముగాని నా భర్తకును, నాబిడ్డలకును నెన్నఁడును, ఏవిధమునను దెలియనీయ కుము. నే నిప్పుడే యిల్లు వెడలి పోవుచున్నచానను. ఈనిముసము మొకలుకొని నేను చెప్పినట్లు వర్తింపుము. ఇదె నాయాజ్ఞ. భద్రి ముసుమా!"

ఈమాటలకు ఛాయాదేవి సమ్మతించెను. అంతట నుషాదేవి గృహమునుండి వెలువడి తనభర్తృదేవుని తీక్ష్ణతేజమును శాంతింపఁ జేయుభావముతోఁ జిత్తనన్నిధికిఁ బోయి తనవ్యత్యాంతమంతయు నాతనికి విన్నవించెను. త్వష్టప్రజాపతియు, నామె వాక్యములను

విని చకితుఁడై "భద్రా! పతిమతు లగునారీమణుల కిట్టిస్వేచ్ఛాప్ర వృత్తి దగినపనికాదు. నీభర్తకును, విడ్డలకును నేమి గతి కల్పించి వచ్చితివి? ఈసీసాహసమునకు మిక్కిలి భీతిల్లుచునా ను. నామాట విని తిరిగి భర్తృగృహమునకుఁ బొమ్ము." అని మందలించెను. ఆమాటల కయ్యుషాదేవి "తండ్రీ! ఆవేడిమి నేను సహింపఁజాలను, అక్కడకు వెడలఁజాలను." అని మాటిమాటికిఁ బలుకుచు శీఘ్రముగా నక్కడనుండి కదలి యుత్తరకురుభూములకుఁ దపస్సుచేయుటకై వెడలి పోయెను. అచ్చోట బడబా (ఆఁడగుఱ్ఱము) రూపమును ధరియించి దుర్నిరీక్ష్యప్రతాపవంతుఁడగు తనపాణికాంతుని నిశ్చలభావముతో మనంబున నిడుకొని తీవ్రమైన తపంబు నొనరింపం దొడంగెను.

ఇక్కథ యిట్లుండ, నచ్చల నుపాస్వరూపిణి యగు ఛాయా దేవి భర్తృపరిచర్య గావించుచుఁ గొలఁదికాలములో "సావర్ణి, శనైశ్చరుఁడు" అను నిరుపురుషపుత్రులను, "విష్టి" అను నొకపుత్రికను సంతానముగాఁ బడసెను. ముందట నెట్లనన్ను సంతతి గలిగినతరువాత ఛాయాదేవి యుషాదేవిబిడ్డలకంటెఁ దనబిడ్డలనెక్కువగాఁ బ్రేమింపఁబొచ్చెను. తల్లియైనయీభేదభావమును గనిపట్టి యముండు క్రుద్ధుండై తనకాలితో ఛాయాదేవి నొక్కితన్ను తన్నెను. పుత్రుని యీయాగడమునకు సంక్షోభించి ఛాయాదేవి కుపితురాలై, "ఓరి పాపీ! నాయాజ్ఞచే నీకొండుపాదంబులును విశీర్ణంబు లగుఁగాక!" అని వైవస్వతుండైన యముని శపియించెను. యముండును విశీర్ణచరణుండై దుఃఖించుచుఁ దనతండ్రియైన సూర్యదేవునిసన్నిధి కేఁగి యావద్వృత్తాంతము నాతనికి విన్నవించెను. మఱియు నిట్లనియెను. "తండ్రీ! సురశ్రేష్ఠా! ఈమెనాతల్లి గాదు. ఏమన, చిన్నితనపు చేష్టలచే నింతానేరమైనఁదప్పచేసినను బిల్లి యించుక మందలించిన

గాని యిట్టిజీవన్మరణము నెన్నఁడు నీఁబాలదు. ఏపాపాఁడుది యైనను గడుపారఁ గన్నబిడ్డల నీరీతి దుర్భరమైన యంగవైకల్యమునకుఁ బాల్పఱుచునా? ఇంతబాల్యవయస్సున నే నీపుష్టాంగంబుల నెట్లు ధరించి యుండఁగలను? బిడ్డలు మంచివారైనను, చెడ్డబారైనను, వా రేనేరమి చేసినను తల్లి యైనది సహించుకొనును గాని యిట్టికుష్టకోపమును సహియింపదు. కావున, తండ్రీ! ఈమె నిశ్చయముగా నాజసని గాదు."

తనయుని యీవాక్యములను భానుదేవుం డాకర్ణించి నిక్కిలి విచారము నొంది యిట్లనుకొనియెను. "వాస్తవముగ నీమె యుషాదేవిచాయ గాని యమునుల జనని యైన ఛ్వాష్ట్రి గాదు. తల్లి బిడ్డల యెడ నిట్టిదుష్కార్యమును గావించియుండదు. దానిస్వభావము వేఱుగను దీనిస్వభావము వేఱుగను గానంబడుచున్నది." ఇట్లనుకొని పిమ్మటఁ దనదివ్యజ్ఞానముచే సర్వము నెఱింగి యిట్లు తలపోసెను. "విశ్వకర్మనందన యగు నుష నాప్రచండతరతాపమును సహింపఁజేయఁగోరి యుత్తరకురుభూములయందు బడబారూపమునఁ దపంబు సేయుచుఁ గాలము గడపుచున్నది." ఆదిత్యుం డీవిధముగాఁ దలంచి తనప్రాణప్రియను జూచు సభిలాషముతోఁ దానుసయిత మశ్వరూపమును ధరించి యాసౌయున్నస్థలంబునకుఁ బోయి, యచ్చట నున్న భూయోదుగుజ్జుమును గాంచి కామభావంబు విశదమగునట్లు గట్టిగా సకిలించుచు చానిని సమీపించెను. మోహాతుర మగు సయ్యశ్వమును గనియు, అట్టిదే యైనదాని హేషారవమును వినియు పతివ్రతాపరాయణయు, పతిధ్యాననిష్ఠితయు సశ్వరూపధారిణియు నగు నయ్యుష మిక్కిలి భీతిల్లినదై 'ఈయశ్వ మెక్కడిది?' అని యనుకొనుచు నయ్యశ్వమును ధ్వనించుమనఁ దనప్రాణేశ్వరునికడకుఁ బోవుతలంపుతో దృష్టి

శాభిముఖ్యమై పుణ్యవాఙ్మయమొడంగెను. పరువెత్తినప్పు డామె "యీ యాపదనుండి నన్ను రక్షించువా రెవ్వరు? దేవతలా? ఋషులారా!" అని భావించుకొనెను. అశ్వరూపధరుఁడైన సూర్యదేవుండును, అయ్యాఁడుగుఱ్ఱము వెంట నంటి పరువెత్తఁజొడంగెను. కామగ్రహావేశపరవశులగువా రెవ్వరు దుశ్చేష్టలను గావింపరు? ఈరీతిగా నారెండుగుఱ్ఱములును గంగానర్మదానదులును, వింధ్యాచలాదిపర్వతములును, వనములు, నుపవనములును దాటికొనుచు దక్షిణాభిముఖముగా ధావనమునేయసాగెను.

అట్లుపరుగువాఱుచుఁ దుదకుఁ ద్వష్టపుత్రి యగునాయాఁడు గుఱ్ఱము భయోద్విగ్నయై గానిపోనదీజలంబులయం దుఱికెను. గాత మీనదితీరంబునందలిజనస్థానాశ్రమమున నుండు ఋషు లార్తత్రాణపరాయణు లనుప్రతీతి నామె యింతకుమున్ను వినియుండెను. దానం జేసి యిప్పు డామునీంద్రు లెవ్వరైన వచ్చి తన్ను రక్షింతు రనుభావముతో నామె యానదియందు పడెను. అశ్వరూపధారి యగు భానుదేవుండును ఆనదియం దుఱుకుటకై పరువెత్తుచుండెను. అప్పు డాజనస్థాననివాసులగు మునిబాలకు లామగుఱ్ఱమును గట్టిగాఁ బట్టుకొని దానిపరువు నాపివైచిరి. మోహావేశముతో నున్నయాభాస్కరదేవుండు ఋషికుమారులను తీవ్రకోపముతోఁ జూచుచు "మీ రేకారణమున నన్నిట్లు నిరోధించినారు? ఈయపచారమునకు మీరు వటవృక్షమై పుట్టుదురుగాక!" అని శపియించెను.

అంతట నాజనస్థానమునీంద్రులు తమదివ్యదృష్టిచే నాయశ్వమును దేవముఖ్యుం డైనభానుదేవునిగా నెఱింగి యత్యంతభయభక్తి సంభ్రమాశ్చర్యమనస్కులై యాతని నెంతయు స్తుతించిరి. మునిగణస్తుతుండైన యాసూర్యదేవుండు పిమ్మటఁ దనప్రియురాలైన యయ్యాఁ

దుగుల్బమును జేరి దానిమోమునఁ దనమోమును గదియించెను. బడ బాహుపినిత్రైన యుషాదేవియు నయ్యశ్వరూపునిఁదనప్రాణేశ్వరునిఁగా నెఱింగి తూనందముతోఁ దనయసునయమును జూపెను. వారియప్ప టిసంయోగము చేతనే యాతీరమున నశ్వనీకుమారు లుదయించిరి. అప్పు డచ్చటికి సుర, సిద్ధ, సాధ్యగణంబులును, నదీగోగణంబులును, ఋషిజ్యోతిర్గణంబులును వచ్చెను. అనంతరము సప్తాశ్వనామకంబగు సూర్యదేవుని పుణ్యరథంబును సారథియగు ననూరుఁడును, యమ, వరుణ, శని, ద్వైవస్వతులును, నిజరూపములతో పుణ్యనదులగుయము నా తపతీమహానదీప్రభృతులును ఈవిచిత్రసంఘటనమును జూచుటకు వచ్చిరి. సూర్యుఁడామా యగువిశ్వకర్మయు నచ్చటికి విచ్చేసెను. అప్పుడు భానుదేవుండు తన మామరాకను, అతనియభిప్రాయంబును గ్రహించి "అయ్యా! మీపుత్రిక యీనందించునట్లు ప్రచండమైన నా తేజంబును గొంతవఱకు సానపట్టి యుపశమింపఁజేయవేఁడెదను. కావున నట్లుచేయుఁడు. నాపిఱుఁదురా లింతటినుండి సుఖపడునుగాక!" అని విశ్వకర్మతోఁ బల్కెను.

బ్రహ్మదేవుం డీప్రకారము చెప్పి మఱల నారదునితో నిట్లని యెను. సూర్యుఁ డట్లు పల్కఁగానే త్వష్టప్రజాపతియు భానుదేవుని తేజోరాశిని సముచితరీతిని సానపట్టి తగ్గునట్లొనరించెను. నారదా! నాఁటినుండియు నాస్థానము ప్రభాసతీర్థమునామముతోఁ బ్రఖ్యాతిం జెందెను. మఱియు, సూర్యుఁడు నశ్వరూపుఁడగుటఁ జేసి నశ్వనీరూపధారిణి యగు నుషాదేవి భర్తృసమాగమమునుఁ గాంచెనో, యప్పటి నశ్వినీదేవత లావిర్భవముం గాంచిరో యాస్థానంబునకు నశ్వత్థం బనుపేరు గలిగెను. పైరెండుతీర్థములే భానుతీర్థ మనియుఁ బంచవటీగ్రామ మనియు వసుసఁగాఁ బ్రఖ్యాతంబు లయ్యెను. పితృతర్పణార్థమై

కచ్చిన యమునా తపతీ నదులు రెండును గంగాసంగమప్రభావము గలిగి అరుణా, వరుణానాసంబులలోఁ బుణ్యతీర్థములుగా విఖ్యాతంబు అయ్యెను.

నారదా! ఈతీర్థంబులు [illegible] బహుపుణ్యప్రదంబులు. భారతివర్ష [illegible] సర్వ దేవతా [illegible] సమాగతంబులైయుండును గావున [illegible] సర్వకార్యంబులును సఫలయంబులగును. తీర్థంబులకథను స్మరించినను, పఠించినను, ఆకర్ణించినను సమస్తపాప క్షయ మగుటచే కాక మానవులు ధార్మికులును, సుఖసంపన్నులును నగుదురు.

—• గరుడతీర్థాధివర్ణనము •—

అనంతరము బ్రహ్మదేవుం డిట్లని చెప్పందొడంగెను. నారదా! సర్వవిఘ్న ప్రశాంతికరమైన గారుడం బనుతీర్థరాజం బొండు గలదు. దానిప్రభావంబు నుడివెదను. సావధానమనస్కుండవై యాకర్ణింపుము. ఆదిశేషుని పుత్త్రుండును, మహాబలుండును నగు మణినాగుఁడను సర్వశ్రేష్ఠుఁ డొకండు గలఁడు. అతండు నాగులకు వైరి యగు గరుత్మంతునివలని భయముచే భక్తిపూర్వకముగ శంకరు నారాధించుచుండెను. కొంతకాలమునకు మహాదేవుండు ప్రసన్నుండై "పన్న గేంద్రా! నీభక్తికి మెచ్చితిని. వలయువరంబువేఁడుము." అని పలికెను. అప్పు డానాగేంద్రుండు 'ప్రభో! మత్కులశత్రు వగుగరుడునివలని భయంబు నాకుఁ గలుగకుండునట్లు వరంబుం బ్రసాదింపుము.' అని యాశంభుదేవుని వేఁడుకొనియెను. హరమెచ్చియు నాతని కవ్వరంబుం బ్రసాదించి పిమ్మట నంతర్ధానుం డయ్యెను. నాగాంతకుండైన

గరుత్మంతుసమేత నిర్భయుండై మణినాగుండును స్వస్థానంబున కరి గెను. పిమ్మట నానాగరాజపుత్రుండు విష్ణుదేవుని శయనస్థానం బగు క్షీరసముద్రతీరంబున నిర్భయముగా జల్లగాలికి నిటునటు సంచారము చేయఁదొడంగెను. మఱియు గరుత్మంతుం డొక్కఁడ నివసించునో యా స్థానంబునకును బోయి సవిలాసంబుగఁ దిరుగాడఁజొచ్చెను. కొంతసేప టికి నాగాంతకుండు వినిర్భయుఁడై చెఱలాడుచున్న యాభుజంగకుమా రునిం జూచి యాతనిం గాళ్లతోఁ దన్నికొని తననివాసంబునకుఁ గొని పోయెను.

ఈసమయంబున మహానుభావుండైన నందికేశ్వరుండు జగత్ప్ర భుండైన మహేశ్వరునితో "దేవా! మనచుణినాగుఁడు ప్రతిదినమును వచ్చుచున్నట్లు నేఁ డేకారణముననో రాలేదు. బహుశః వానిని వైన తేయుండు భక్షించిరాఁడో, లేక బాధించియో యుండును!" అని విన్న పించెను. నందికేశ్వరునియీవాక్యములను విని శివుండు తాను నాగున కిచ్చినవరమునుగఱి జ్ఞప్తికి రాఁగా, నందిం జూచి యిట్లని యెను. "ఓయీ! నందికేశా! మణినాగుఁడు సుపర్ణునిచే బంధి తుఁడై యున్నాఁడు. తక్షణమే క్షీరసముద్రమునకు నీవు పోయి శ్రీమహావిష్ణువును స్తుతించి యానాగుని విడిపించికొని శీఘ్రముగ నాకడకుం గొనితెమ్ము" అని యానతిచ్చెను. నందియు నక్షణంబ విష్ణునన్నిధికి నేఁగి యాదేవుని స్తుతియించి మహానాగునకు మహేశ్వ రుండు వరం బిచ్చుటయు, నాతఁ డిప్పుడు గరుడనిచే బంధింపఁబడు టయు, శివునిసందేశమును సమగ్రముగ విన్నవించెను. నారాయణుం డును నందివచనంబులకు సంప్రీతచిత్తుండై పన్నగాశనునిఁ బిలిపించి యాతని కిట్లనియెను. "వినతానందన! మణినాగుని విడిచిపుచ్చి నందికేశునకు సమర్పింపుము. లోకశంకరుండగుశంకరుం డాతనిని గాంచి

యానందింపఁగలఁడు. నామాట వినుము.' అని యానతిచ్చెను. నారా
యణునివచనములను విని నంది యు నానందించెను. శాని గరుత్మం
తుఁడు మిక్కిలికోపముతో "స్వామీ! వలదు. వలదు. నేనాపా
మునీయఁజాలను. దేవా! ప్రభుభృత్యులకుఁ గలయన్యోన్యతకు
భృత్యునకుఁ బ్రియతమమైన పదార్థమును ప్రభు మోసగుచుండు
టయు, భృత్యుఁడానందించుటయు లోకమునఁ గలదు. ఇట్టిచో నా
కెన్నఁడును నీ వేవస్తువును నిచ్చియుండలేదు సరిగదా, నేను సం
పాదించుకొన్నవస్తువులనుసయిత మిప్పు డిచ్చివేయు మనుచున్నావు! చిత్ర
మింపుము! త్రిలోచనుం డిగు శంకరుండు భక్తప్రియుం డగుటచేతనే
కాదా, యీనాగుని విషపించుటకై యీనందీశ్వరుని నీసన్నిధానమున
కనిచియున్నాఁడు? ఇట్టిదయ నాపైని నీకేమైన నున్నదా? ప్రభూ!
నీభృత్యుఁడనైన నే నెంతో ప్రయాసతో నీపామును దెచ్చుకొనియు
న్నాను. దీనిని నందిపరముగా నిచ్చివేయుమనుచున్నావు! ఇదేటి
న్యాయము! నేను నిత్యమును నీకు వాహనమ నై నిన్ను వహించు
చున్నాను. ఇట్టినాకు నీ వేమైన నిచ్చుచుండుట యుక్తము. అట్లీయ
కుండుటయే కాక నేను సంపాదించుకొన్నదానినికూడ నితరుల కిమ్మని
యాజ్ఞాపించుచున్నావు. ఇట్టియాజ్ఞ మిక్కిలి యధర్మయుక్తము.
సచ్చారిత్రముగల నీయట్టిప్రభువు లిట్టివ్యవహారముల నెన్నఁడును
గలుగఁజేసికొనరు. భృత్యులకు దయతో నిత్తురుగాని వారియొద్ద
నుండి సత్ప్రభువులు లాగికొనరు. కేశవస్వామి! నావిన్నపము నాలిం
పుము! రాక్షసులయుద్ధములందు జయమునుగాంచి నాయాహార
మును నేనే సంపాదించుకొనుచున్నాను గాని యొక్కనాఁడును నిన్ను
యాచింపలేదు. నీవీయను లేదు. స్వతస్సిద్ధముగా నేను బలవంతుఁడను.
కావున నాగకుమారుని నేనే యఁజాలను."

ఇట్లు చెప్పి బ్రహ్మదేవుండు మరల వచియింపం గడంగెను. నారదా! చక్రియు, గదాధరుండునునగునవ్విష్ణుదేవుండు గరుడనియ వాక్యంబుల నాకర్ణించి, లోకపాలకనందికేశ్వరులమెదుట నింతక నవ్వి 'ఖగోత్తమా! నిరంతరము నన్ను మోయుటచేతనేసుమా నీ వీరీతిని గృశించిపోవుట! రాక్షసయుద్ధంబులయందు నాకుఁ గలుగుచున్నజయములుసయితము బలవంతుఁడ వగు నీసాయముచేతనే!" అని జతకోపుండైన యాశ్రీపతి పలికి మరల నిట్లనియెను. "ఓమహాబలశాలీ! నీశక్తి నుపయోగించి నాచేతిచిటికెనవ్రేలిని మోయుము." అని తనకనిష్ఠాంగుళి నానందికేశ్వరునిభ్రూల గరుడనిశిరముపై నునిచి మఱియునిట్లనియెను:—"వివాంగమపుంగవ! నిజముగా నీవు నన్ను నిత్యమును మోచుచున్నావు. ఇప్పుడు ధర్మబలమును బరీక్షింపుము!"

నారాయణుం డీరీతిని బలుకుచుండఁగానే యాతనిచిటికెనవ్రేలిని ధరించియున్నగరుత్మంతునిశిరం బాతనికుక్షిలోనికిఁ గూరుకొనిపోవుచుండెను. మఱియుఁ దక్షణమే యాతనికుక్షియు నాతనిపాదమునుగ్రిగి చూర్ణమైపోయెను. అంతట నైనతేయుఁడు కృతాంజలియై లజ్జాభయంబులు మనంబునం బెనఁగొన దీనత్వముతో "దేవా! జగన్నాథ! నాయీయపరాధమును మన్నించి నీభృత్యుండ నైననన్ను రక్షింపుము! రక్షింపుము! నీమహామహిమఁ దెలిసికొన నేనెంతవాఁడను? నీవు సర్వలోకంబులకును బ్రభుండవు. సర్వలోకంబులను నీకుక్షిని ధరించియున్నవాఁడవు. ప్రభువులు భృత్యవర్గము చేయు నపరాధసహస్రంబుల మన్నింతురు. లోకంబున నెవ్వ రేయపరాధంబుల నొనర్చినను నీవు వారిని రక్షించుకరుణాస్వభావుండ వని మునీంద్రులు వచియింతురు. కావున దేవా! రక్షింపుము! రక్షింపుము!" అనియిట్లుగరుడుండు వైకుంఠదేవునిం బ్రార్థించి, మఱియు జగదంబిక యగురమా

దేవి నిట్లు స్తుతియించెను. "జననీ! పుత్త్రివత్సలా! పద్మాలయా! దీనుండైన నీబిడ్డని నార్తుని నన్ను రక్షింపుము తల్లీ!"

అంత శ్రీదేవి కరుణాకులచిత్తయై తనభర్తయైన జనార్దనునిం గాంచి "నాథా! విపన్నుం డైనయీభృత్యుని రక్షింపుము!" అని పలికెను. అప్పుడు జనార్దనదేవుఁడు శివానుచరుండైన నందికేశ్వరునిం గాంచి యిట్లనియెను. "ఓయీ! నందీ! ఈనాగకుమారునితో గరుడ నిం దీసికొని మహేశ్వరసన్నిధానమునకుం బొమ్ము. ప్రసన్నచిత్తుఁ డైనయాదేవునికటాక్షదృష్టిచే నీతనిదేహము యథారూపమును బడ యును." విష్ణుదేవునియీవాక్యములను విని నందికేశ్వరుండు వల్లెయని పల్కి పన్నగపన్నగాశనులం దోడ్కొని శంభుసన్ముఖమ్మునకుఁ బోయి సమస్తవృత్తాంతము నాదేవదేవునకు విన్నవించెను. చంద్రశేఖరుండు ను గరుత్మంతునిపైఁ గారుణ్యవీక్షణముం బఱపి యాతని కిట్లనియెను. "ఓమహాబాహుఁడా! లోకపావనియు, సర్వకామప్రదాయినియు, శాంతిస్వరూపిణియు, గంగయు నగు గౌతమీమహానదియందు స్నాన మొనరింతువేని నీపూర్వశరీరమును నీవు పొందఁగలవు. మఱియు నా స్నానమహిమవలన ప్రాణికోటుల సమస్తపాపములును పరిహరము లగుటయేకాక దైవదుర్విపాకమువలన వినష్టములైన సమస్తకార్యము లును జక్కఁబడి యెల్లకోర్కెలును సఫలంబులు గాఁగలవు. భూత సముదాయంబునకు గౌతమియే యుత్తమశరణము."

శంకరునియీవాక్యములను విని ఖగేశ్వరుం డైన గరుడుఁడు ప్రణతుఁడై తత్క్షణమే మహాగంగ యగు గోదావరీనదియందు స్నానం బొనర్చి శివకేశవులను నమస్కారపూర్వకముగా మనసార స్మరియించె ను. నారదా! అప్పు డావినతానందనుండు స్వర్ణచ్ఛాయమును, మహా బలసంయుతంబును, వజ్రసంకాశంబును, వేగవంతంబును నగుశరీరము

గలవాడయ్యెను. అనంతర మాతండు విష్ణుసన్నిధి కేగి యాతనికి సాష్టాంగనమస్కారం బొనర్చి యావద్వృత్తాంతమును విన్నవించి సుఖంబుండెను.

వత్సా! నారదా! గయత్సగుండు స్నానం బొనర్చిన యానాటినుండియు నాతీర్థంబు గయుడతీర్థం బనునామంబునఁ బ్రసిద్ధికెక్కెను. ఆతీర్థంబు సర్వకామప్రదంబు. మానవుండు పరిశుద్ధచిత్తముతో నాతీర్థంబున నొకమాఱు స్నానం బొనర్చినను సకలాభీష్టంబులను బొందఁ గలఁడు. అచ్చటఁగావించు నల్పమాత్రదానాదికర్మంబు లైనను నక్షయంబులై హరిహరప్రీతిపాత్రంబులై మానవునకు సకలపుణ్యఫలదంబులు గాఁగలవు.

—• గోవ్యసతీర్థాభివర్ణనము •—

అనంతరము పరమేష్ఠి నారదున కిట్లనియెను. వత్సా! స్మరణమాత్రసర్వపాపహరంబును, పితృపుణ్యజనకంబును నగుగోవ్యసతీర్థం బొండు గలదు. దానిప్రభావమును నేను స్పష్టముగాఁ జూచియుంటిని. చెప్పెదను వినుము. జాబాలియను బ్రాహ్మణకర్షకుఁ డొకానొకఁడు సుప్రసిద్ధుండు గలఁడు. అతండు తనవ్యవసాయమునందు దనయెడ్లను వానిపాటునుండి విడువఁడు సరికదా, మాటిమాటికి మునికోలతో వానిపృష్ఠభాగంబులను, పార్శ్వభాగంబులను బొడుచుచుఁ గొట్టుచు బాధించుచుండెను. పాపము! నోరులేనియాజంతువులు లోలోన దుఃఖించుచు కన్నులనిండ నీరుగ్రుక్కుకొనుచు చేయునది లేక యట్లే యాకర్షకుఁడు పెట్టుబాధల ననుభవింపుచు నుండెను. ఇట్లనేనికుకర్మ వ్యథలఁ గాంచి గోమాత యగుకామధేనువు, నందీశ్వరునితో నాయెడ్లు పడెడుపాట్లను జెప్పి దుఃఖించెను. నందీశ్వరుఁడును

మిక్కిలి జాలింబడి తనయధిపతియగు శంకరునితో నీవృత్తాంతమును విన్నవించెను. ఈశ్వరుండు నందిచెప్పిన యక్కథను విని "నందీ! చింతింపకుము. ఈవిషయమున నీ వేమితలంచిన నది యగునట్లు వరంబిచ్చితి. నీకోరికి సిద్ధించుఁబొమ్ము." అని పలికెను.

నందియు, స్వర్గ, మర్త్య, పాతాళలోకంబులయందున్న గోజాతి నెల్ల శంభుదేవుని వరప్రసాదబలంబునఁ దక్షణమే రొంకచోట సమావేశపఱచి "మీరెవ్వరును నెచ్చటికిని బోవలదు. ఎవ్వరికిని గానుపింపవలదు." అని యాజ్ఞాపించెను. అంతట దేవతలందఱును, నారదా! నాసన్నిధికివచ్చి యిట్లు మొఱపెట్టుకొనిరి. "దేవా! ఏకారణముననో గోజాతి యంతయు నొక్కమాఱుగ మాయమయ్యెను. గోవులు లేకుండ ముల్లోకములవారును జీవించుటయెట్లు?" అమరులిట్లు ప్రార్థింపఁగా నేను వారితో 'సురలారా! పశుపతియైన మహాదేవుని సన్నిధానమునకుఁ బోయి యాతనిం బ్రార్థింపుఁడు.' అని చెప్పితిని. అప్పుడు సర్వసమూహం బెల్ల కైలాసగిరి కేగి శంకరునితో గోగణాభావంబుంగూర్చి విజ్ఞాపించిరి. ఈశానుం డిట్లనియెను. 'ఈవిషయము నావాహనం బగునందీశ్వరుఁడేకాని నే నిసుమంతయు నెఱుఁగను. ఆతనికడకుఁబొండు."

అప్పుడు దేవతావర్గం బంతయు నందిచెంతకుఁ బోయి, 'ఓపరోపకారీ! మాకెల్లరకు గోప్రదానం బొనరింపుము.' నందికేశుండును వారిపలుకులను విని 'ఓవిబుధులారా! మీరందఱును గాత మీపుణ్యతీరంబున గోసవననామకంబగు యాగంబు నొనర్చుఁడు. అక్కడకు స్వర్గమర్త్యాదిలోకంబులం గల సమస్తగోజాతియు వచ్చి మిమ్మానందపఱుచును.' అని పలికెను. అంతట గోసవననామకం బగు యజ్ఞం బాగోదావరీమహానదీతటంబున దేవతలచే నారంభింపఁబడెను.

అపుణ్యస్థలంబునకు సకలగోసమూహంబులును నేలయానినట్లు వచ్చి యాపుణ్యతీరం బంతయు నిండించెను. దేవతలును, మనుష్యులును మిక్కిలి యానందముంబొందిరి. నాటంగొలె గోవులకుఁ బూజ్యత హెచ్చెను.

నారదా! నాటినుండియు నాపుణ్యస్థానంబునకు గోవర్ధనతీర్థం బనునామంబు విఖ్యాతం బయ్యెను. ఆతీర్థంబున స్నాన మాచరించి నంతమాత్రంబుననే సహస్రగోవులకు దానం బొనర్చినఫలంబు గలుగును. అచ్చట నించుకంత దానకర్మం బాచరించునో నెట్టియపూర్వ ఫలంబు గలుగునో వర్ణింపఁజాలను.

—ధౌతపాపతీర్థమాహాత్మ్యము.—

పుత్రీ! నారదా! సమస్తపాపభయాపహమును, పాపప్రణాశననామకంబును నగు తీర్థరాజం బొండు గలదు. దానినామనిరూపణమును, తన్మాహాత్మ్యంబును జెప్పెదను. అనన్యచిత్తుండవై యాకర్ణింపుము. తొల్లి ధృతవ్రతుండను లోకవిశ్రుతుండైన బ్రాహ్మణుండొకం డుండెడివాఁడు. అతని భార్య మహి. ఆమె తరుణియు, జగదేకసుందరియు నై యుండెను. ఆదంపతులకు సనాజ్ఞాతుఁ డను సూర్యసన్నిభుం డగు నొకపుత్త్రుఁ డుదయించెను. ఆపుత్త్రుఁడు జనియించినతరువాత, పాపము! ధృతవ్రతుండు పరలోకగామి యయ్యెను. అనంతరము బాలవిధవ యగు నాయువతి దనకును దనపుత్త్రునకును దగినపోషణము గలయాశ్రయ మేదియు లేకపోవుటచే తననందనుని వెంటఁగొని గాలవమహాముని యాశ్రమమునకుఁ బోయెను. కొలఁదిదినము లయినపిమ్మట నామె పురుషకాంక్షిణియు, స్వేచ్ఛాచారాభిరతియు నై తనపుత్త్రు నయాశ్రమమునకడ విడిచిపెట్టి పాపమోహావృత్తితో బహుదేశంబులఁ బరిభ్రమింపఁజొచ్చెను. ఇచ్చట నామెపు

త్తుఁడును గాలవాశ్రమమున వేదవేదాంగపారగుఁ డయ్యె, మాతృ
దోషంబునంజేసి దేశాభిరతుఁడై నానాదేశపరిభ్రమణవశంబున మహా
జనసంకులం బగు జనస్థానం బనునొకపత్తనంబుం జేరెను. అంతకు
మున్న యాతనితల్లి మహియు బహువిషయపర్యటనంబొనర్చి క్రమ
ముగా నాపురమునకే వచ్చి స్వైరిణీవృత్తితో నివసించియుండెను.
బ్రాహ్మణకుమారుఁడును నానగరంబునం గలవేశ్యాంగనలతోడి
పొత్తునకు మరఁగి తిరుగుచుండెను. ఇట్లినమయంబున నాతనితల్లియు
సుందరీమణియు నగు మహి, వేశ్యావృత్తితో ధనికులును, రూపవంతు
లును నగు పురుషుల నాకర్షించుచుండెను. ఆక్విజబాలకుండు మహిని
దనతల్లి యనియు, నామె యీతనిఁ దనకుమారుఁడనియు నెఱుఁగ
కయే దైవయోగంబునఁ బరస్పరవిమోహితులై సంగమక్రీడకు లో
నైరి. ఈరీతి మోహాపారవశ్యంబున నొకరివృత్తాంత మొకరు తెలిసి
కొనకయే యాతల్లీకొడుకులు చాలదినములు కామవ్యాపారంబుఁ
గడపిరైరి. ఆవిప్రకుమారుం డట్లు నిరంతరవిమోహవ్యాపారనిమ
గ్నుఁడై యుండియుఁ బితృతపోబలంబునంజేసి ధర్మకర్మములయందు
మాత్ర మప్రమత్తుఁడై యుండెను. అనుదినము ప్రాతఃకాలంబున
మేల్కాంచి గౌతమీనదీతీరంబున కేగి తద్గంగయందు స్నానం బొనర్చి
సంధ్యాద్యనుష్ఠానంబులను, బ్రహ్మయజ్ఞపితృతర్పణంబులను నెఱవే
ర్చుకొని, యచ్చటిపెద్దలకు నమస్కరించి, మరల నింటికి వచ్చుచు
నుండెను.

వింటివా, నారదా ! అత్యాశ్చర్యకరమైన యీవిషయమును ? మాతృగమనంబున నాబ్రాహ్మణపుత్రుని శరీరాంగకములెల్ల వేకువ
జామువేళకు కుష్ఠవ్యాధినిపీడితములై శిథిలములై చీము, రక్తములను
స్రవించుచున్న వయ్యను పవిత్రములైన గోదావరీజలంబులందు స్నాన

ముచేసిన వెంటనే పరిశుద్ధములై పుటము వెట్టినబంగారమో లే నత్యంత శోభాయుతములై ప్రకాశించుచు వచ్చుచుండెను. నిత్యమును దానిట్లు విరూపియు, కురూపియు నగుచుండుట యాద్విజనందనుం డెఱుఁగనే యెఱుఁగఁడు. ఏమన, దాత్రులయందు గలిగినయాదోషంబుచే నైన యంగవైరూప్యము గోదావరీనదీతీర్థగంగాసంస్పర్శంబున నపగతమగు చుండఁగా నాబ్రాహ్మణపుత్రుఁడు, పుడమికి నడతెంచిన భాస్కరదేవుని మూర్తివలెఁ బ్రత్యహమును వెలుంగుచుండెను. దానంజేసి యా వికృతాకార మాతని కెఱుంగరాకయే యుండెను.

ఇక్కథ యిట్లుండఁగా, పూర్వ మీబ్రాహ్మణకుమారునిఁ బెంచి పెద్దవానిని జేసిన తపోధనపరాయణుండును మహోత్కృష్టు నగు గాలవమహాముని యిచ్చటి దానున్నయాశ్రమమును వదలి పవిత్రమైన యీగౌతమీగంగాతీరంబునకు మునిశిష్యసంఘంబులతోఁ గదలివచ్చి యచ్చటనాశ్రమమును నిర్మించుకొని యచ్చటనే నివసించు చుండెను.

ఆవిప్రకుమారుండు గోదావరీగంగాస్నానానంతరంబున నిత్యమును తత్తీరంబునం గలవయోజ్యేష్ఠులగు బ్రాహ్మణవరులతోఁ బాటు గాలవమహాముని నీక్షించినంతనే నమస్కరించి, యింటికిఁ బోవుచువచ్చెను. గంగాస్నానంబునకుఁ బూర్వమును, స్నానమునకుఁ దరువాతను అతండు పొందుచువచ్చిన రూపపరివర్తనమును గాంచి యాగాలవమహాముని యత్యాశ్చర్యమగ్నుఁడై "ఏమి! ఈయువకుఁడు పరిణమించిన రెండురూపములను దాల్చుచున్నాఁడు! దీని కేదో గూఢమైనకారణ ముండవలయును." అని తలపోయుచువచ్చెను. ఒకనాఁ డావిప్రకుమారుఁడు యథాప్రకారము తనకుఁ బ్రణామ మొనర్ప వచ్చినప్పుడు విస్మయకారుణ్యాచిత్తుఁడై యాతనిఁ జేరదీసి బిలిచి యాగాలవమహా

ముని, ''వత్సా! నీ వెవ్వరు? ఎచ్చటికిఁ బోయెదవు? ఏమిచేయు చుందువు? నీభోజనం బెక్కడ? నీపేరేమి? నీవెచ్చట శయనిం తువు? నీభార్య యెవ్వరు? ఈవిషయము లెల్ల నాకుఁ జెలుపుము!'' అని యడిగెను. అయన ప్రశ్నములను విని యా ద్విజనందనుండు, 'స్వామీ! మీరడిగినప్రశ్నంబులకుఁ దగురుత్తరంబులం చెలిసికొని తేపటియుదయంబున మనవిచేసెదను' అని చెప్పి యాయనకుఁ నమస్కరించి యింటికిం బోయెను.

అట్లా బ్రాహ్మణకుమారుం డింటికివచ్చి రాత్రి భోజనాంతరము నిజశయ్యం జేరి యంతలో గాలపుని సంప్రశ్నంబు లెల్ల జ్ఞప్తికి రాఁగా, త్రుళ్లిపడి తల్లు డాసి యున్నయా స్వైరిణిం గాంచి యిట్లు వలికెను. ''నీవు వేశ్య వయ్యును సర్వసద్గుణసంపన్నురాలవ్రను విశేషించి పవిత్రివను నై యున్నావు. మనయిపురిబ్రేమంబు గఱుడంబై మనబ్రాణమ్ము లున్నంతకాలము నిట్లే యుండుగాక! నిన్ను నేను గొన్నిసంగతుల నడుగుచున్నాను. వానికిఁ దగుప్రత్యుత్తరముల నిమ్ము—నీపేరెవ్వరు? నీకుల మెయ్యది? నీపూర్వనివాస మెక్కడ? నీబంధువు లెచ్చట నున్నారు? ఈవిషయంబు లెల్ల నాకు సవిస్తరముగాఁ జెప్పుము.'' అని యక్కుమారుం డడుగఁగా, నాబుధకి యిట్లనియెను.

''ఆర్యా! ధృతవ్రతుం డను విఖ్యాతబ్రాహ్మణుం డొకం డుండెడివాఁడు. నేనాతని భార్యను. నన్ను మహీ యని యందురు మా కిరువురకు నొకపుత్త్రుండు గలిగినపదపుపాత నాభర్త మరణం చెను. దిక్కు గానక యక్కుమారుని గాలవాశ్రమంబున విడిచి పురాకృతదోషనశేంబునఁ గుబ్రమాగతంబైన ధర్మంబును విడనాడి స్వైరిణినై యిప్పు డిచ్చట నిన్నుంటిని. ఓనిద్రవర్య! నన్ను బ్రాహ్మణ

స్త్రీగా నెలుంగుము. నాపుత్త్రుఁడు గాలవాశ్రమమున రక్షింపఁబడు చున్నాఁడు. ఆతఁ డీపాటికిఁ బెద్దవాఁడై సమస్తవిద్యాపారంగతుండై యుండియుండును.''

బ్రాహ్మణి చెప్పిన యీవృత్తాంతంబు విని యాద్విజకుమారుండు నిర్విణ్ణుండై, అవయవపటుత్వము సడలిపోవ, శయ్యనుండి తక్షణమే భూతలంబునఁ బడిపోయెను. ఆతనియాపాటుంగాంచి యక్కుఁలట, ''ఓవిప్రశ్రేష్ఠా! ఏమి వచ్చినది నీ విట్లగుటకు? నీకు నాపైఁ గల ప్రేమ యెక్కడకుఁ బోయెను? నావృత్తాంతమున నీకు మనోవ్యధను గలిగించిన వాక్య మేది?'' అని ససంభ్రమమై పలి కెను. అంతట విప్రసుతుండు తనకుఁ జానే యూఁజిఁచుకొని వైశ్యాపాపమున నున్నయాబ్రాహ్మణికి నిట్లనియెను.

''అక్కటా! మహానుభావుండును తపోనియమవంతుండును నగు ధృతవ్రతుండు నాతండ్రి! నే నాయనపుత్త్రుండను! ఈసీపు నాతల్లివైన మహీసతివి. దైవయోగంబున మన కిట్టినంగమంబు ఘటిల్లినది.''

ఈవచనంబుల నాలకించి యావిప్రకాంత విధియోగంబున నైన తనదురవస్థకు మిక్కిలి దుఃఖపిల్లెను. తల్లియుఁ, బుత్త్రుండును నిట్లు దుఃఖనిమగ్నులై యాకాత్రి గడపిరి. అంతట లోకంబు నెల్ల వెలిఁగించుచు సూర్యోదయవేళ సంప్రాప్తం బయ్యెను. అప్పు డాబ్రాహ్మణతనయుఁడు తనగురువైన గాలవమహాముని సన్నిధికిం బోయి యాతనికిఁ దనవృత్తాంతము నిట్లు నివేదించెను.

ఓబ్రహ్మణ్యశ్రేష్ఠా! మహామునీంద్రా! నేను సుప్రసిద్ధుఁ డైన ధృతవ్రతుని పుత్త్రుఁడను. ఇంతకుమున్ను మీచేఁ బోషింపఁబడినవాఁడను, ఉపనయనాదిసంస్కారంబులను గాంచినవాఁడను నేనే. ఓప్రభో!

ఆనాఁడు మీయాశ్రమంబున నన్ను నర్పించి చనిన మహీ యసునది మాతల్లి. అనంతరవృత్తాంతము నేమని విన్నవింతును? ఇఁక నేమి చేయుదును. ఈనాపాపంబునకుఁ బ్రాయశ్చిత్త మేది?" అని శోకింపఁ బూఁనెను. గాలవుండును ద్విజసుతుని చెప్పినవృత్తాంతమువలన విషయ మంతయును గ్రహించి యిట్లనియెను. "వత్సా! శోకంబు మానుము. నిత్యమును నపూర్వమైన నీయుపద్యయమును గాంచియే విషయవైశద్యముకొఱకు నిన్నట్లు ప్రశ్నించితిని. ఇప్పుడు నీసంగతి యంతయును నాకు విశదమైనది. చింతిల్లకుము. నీపాపపుంజ మెల్ల నీగంగాస్నానంబువలన నిసుమంతయేని మిగులకుండ నేదినంబున కా దినంబే ప్రక్షాళితంబై క్షయంబుం గాంచియున్నది. దీనికి నీతీర్థమాహాత్మ్యంబును నీగౌతమీమహాగంగాప్రవాదంబును గారణంబులు. ఇవియుండఁగాక నాయనా! నీవు పవిత్రుఁడవైతివి. దీనికి నింతమాత్రంబును సందేహింప నక్కఱలేదు. ఏమన, నేను నిత్యమును నీ వీతీరంబున కరుగుదెంచునప్పుడు కలుషావృతంబైన విరూపంబును, స్నానానంతరంబు సూర్యాగ్నిసన్నిభంబైన గుణోత్తరరూపంబును నీమెడఁ గాంచుచున్నవాఁడను. మఱియు స్నానమునకు నీవు వచ్చునప్పుడు సమస్తపాపంబులును నీమొగంబున వేలుచున్నట్లును స్నానం బొనర్చి నీవు పోవునప్పు డాపాపంబు లన్నియు డుల్లిపోయి నీవు పరిశుద్ధస్వరూపుఁడవై పావనుఁడ వగుచున్నట్లును నేను నిత్యమును గనుఁగొనుచునే యున్నాను. కావునఁ బాపభయముగాని నీవుచేసికొనవలసిన ప్రాయశ్చిత్తముగాని యీగౌతమీగంగాదేవియనుగ్రహంబున నీకు లే దని దృఢముగా నమ్ముము. వేశ్యారూపిణి యైన యీకాంత నీశిష్యురాలై యని నే నెఱుఁగుదును. ఈమె యత్యంతపశ్చాత్తప్త యైనది గావున నీమె యుఁ బాపములనుండి నివృత్త యైనది. పశ్చాత్తాపమువంటి ప్రాయ

స్నిగ్ధత్వము లేమగునా? వత్సా! ప్రాణికోటికి విషయలోలత్వము స్వాభావికమే. అయినను, పురాకృతపుణ్యావిశేషంబున సత్సాంగత్యము లభించి, యీయాజీవ్య లాయూపాపంబులనుండి నివృత్తంబు లగుచుండును. నీజనని పూర్వపుణ్యాబలంబున నిప్పుడు మిక్కిలి పశ్చాత్తప్తురాలైనది. ఈపవిత్రతీర్థంబున నవగాహనం బొనరించునేని పరమపవిత్రురాలగునుజుమ్ము!"

నారదా! గాలవమౌనీంద్రుని యీయుపదేశవాక్యంబులను విని యమామాతాపుత్రులు లిరువురును నితాంతభక్తిసంతోషంబొప్ప నాగాత మీగంగయందు భక్తిపూర్వకంబుగ స్నానం బొనర్చి యిరువురు నొక్కమాఱుగ బాపవిముక్తులైరి. అదినండుసుండియు నమ్మహాతీర్థంబునకు ధౌతపాపనామంబు సుప్రసిద్ధం బయ్యెను. మఱియు దానికి పాపహరణాశ్రమం బనియు, గాలవతీర్థం బనియు నితరనామంబులు గలవు. ఈతీర్థరాజంబు సమస్తపాతకంబులను, ఉపపాతకంబులను నశింపఁ జేయుటయే కాక లగుస్వీయపుణ్యతీర్థంబై యొప్పారుచున్నది.

పిశాచమోచనతీర్థవర్ణనము

అనంతరము బ్రహ్మదేవుఁ డిట్లనియెను. నారదా! కశేరధనం దనుం డగుశ్రీరామచంద్రుండు సీతాసహితుండై పితృదేవతలకుఁ దర్పణం బొనరించినతీర్థం బు పితృతీర్థం బని చెప్పంబడుచున్నది. అచ్చటఁ గావించు స్నానదానపితృతర్పణాదికకర్మంబు లెల్ల నక్షయంబు లగును. అచ్చోట రఘువంశతిలకుండును, రాజేంద్రుండును నగు శ్రీరాముఁడు తత్త్వవిదు లగుమహాత్ములతోఁ గూడియున్న విశ్వామిత్రసంయమీంద్రుని భక్తిమెయిఁ బూజించెను. పరమపవిత్రంబును, పుణ్యదాయకంబును నగు నాస్థలంబు విశ్వామిత్రతీర్థం బనం బరఁగుచున్నది. అటి

ర్థరాజంబున కానామము వేదవాదులగు ముసీందులచే నిర్దిష్టంబు గాఁబడినది. ఆనామమెట్లు గలిగెనో వివరించెద నాకర్ణింపుము.

పూర్వకాలమున నొకప్పుడు లోకభయంకరం బగు ననావృష్టి దోషము సంభవించెను. ఈదోషసమయంబున విశ్వామిత్రమహాని భార్యను, శిష్యులను వెంటఁబెట్టుకొని సుక్షేత్రం బగు గౌతమీనదీతీరంబునకు వచ్చెను. ఆకటిచే మలమలమాడుచుఁ గృశాంగుఁడై యున్న తనయాలుబిడ్డలను శిష్యులను గాంచి వ్యథాకులితచిత్తుండై పూజ్యుఁడైన యవ్విశ్వామిత్రమునిచంద్రుఁడు తనశిష్యులం జేరఁబిలిచి యిట్లనియెను. "వత్సలారా! ఎచ్చటకిఁ బోయి దైవనుసరే, ఏవిధముగా నైననుసరే, ఏమాత్రమైనసరే, ఎట్లున్ననుసరే భక్ష్యభోజ్యాద్యాములైన యాహారపదార్థములను గొనిరండు! ఆలస్యము వలదు. ఇవిగో! ఈదారిని పొండు. క్షణకాలములోఁ దెండు." గురువర్యుఁ డిట్లాజ్ఞాపింపఁగానే క్షుధార్తులగుచున్న యాశిష్యులు భోజనపదార్థసంగ్రహణార్థము బయలువెడలి పోయి, పలుచోట్లం దిరిగితిరిగి తుదకుఁ జచ్చిపడియున్న దొకశునకమును గాంచి దానిం గొని శీఘ్రముగ గురువుచెంతకు వచ్చి చచ్చినకుక్కను నాయన కిచ్చిరి. విశ్వామిత్రుండును "భద్రమగు!" అనుచు సంప్రీతితో దానిం గ్రహించెను. పిమ్మట నమ్మునీంద్రుండు శిష్యులం గనుంగొని "దీనిమాంసమును ఖండించి, జలములం బ్రోక్షణంబు చేసి పచనం బొనర్పుఁడు; యథావిధిగ దాని నగ్నియందు వేల్చి, దేవ, ఋషి, పితృ, గుర్వతిథులకు సంప్రీతిం గావించినపిమ్మట తచ్ఛేషమును మన మందఱమును భుజింతము." అని చెప్పెను. తదాజ్ఞానుసారముగ నాతనిపాత్రులా ప్రకారము చానిని పచనము గావింపఁ గడఁగిరి.

కుక్కమాంసమును వండుచున్నప్పుడే దానినుడికించుచున్న

యగ్ని దేవుఁడు దేవమాతృరూపమున నమర సభకుం బోయి దేవగణం బులతో ''అయ్యో! దేవత లెల్లరును క్షుధాతురుండైన కౌశికబ్రాహ్మీంద్రునిచేఁ గల్పితంబైన కుక్కురమాంసమును భక్షింపనై యున్నారు.'' అని పలికెను. వీతిహోత్రునియీవచనంబుఁ వినిచి నిర్జరనాథుఁడగునింద్రుండు జేగురూపము ధరించి యాకాశమార్గంబున నచ్చి విశ్వామిత్రశిష్యులు వండుచున్నయామాంసపూర్ణ పాత్రము నెత్తికొని గగనవీథి కెగసిపోయెను! అది గాంచి యాశిష్యులు గురునన్నిధికిం బోయి శ్యేన మొనర్చిన యపకారమును గురువునకు విన్నవించిరి. ఆకటిచేఁ గడు పంటుకొనిపోవుచున్న యామునీంద్రుం డా మాటలు విని కుపిస్తుండై, బేవేఁగ్రుని శపియించుటకు సంసిద్ధుండయ్యెను. ఈసంగతిని సునాసీరుం డెఱింగి శరవేగమునఁ గ్రిందికి వచ్చి యామాంసస్థాలిని మధుపూర్ణపాత్రము (తేనెకుండ)గా మార్చి యాపంటపొయ్యిపై నునిచెను. దానిం జూచి యాబ్రహ్మర్షి సత్తముండు, కోపిధమ్మిల్లితస్వరంబున 'ఇంద్రా! నీ వమృతముకు దెచ్చి యున్నను మా కక్కఱలేదు. దాని నీవేతీసికొనిపొమ్ము. మాకుక్కమాంసమునే మాకిమ్ము. అట్లియ్యవేని నిన్ను భస్మీభూతునిం గావించెదను' అని వాక్రుచ్చెను. అప్పు డింద్రుండు కడుంగడు భీతుండై ''మహామునీంద్రా! అసహ్యాకరమైన కుక్కురమాంసముతో నేమిపని? జిహ్వాకంపయిన తేనెను హోమముచేసి, యనంతరము సకుటుంబముగ నారగింపుము.'' అని పలికెను.

దేవనాయకుని యూనాహ్యమ్ములు నాకర్ణించి బ్రహ్మర్షివరుండు ''దివస్పతీ! వలదు! అమృతువు వలదు! ఈమధుసేవనమువలన నయ్యెడిలాభమేమి? జీవలోక మెల్ల క్షుధాతురమై కృశించి యుండఁగా, నేను మాత్రి మామధు వెట్లు భక్షింపఁగలను? అందఱకును

నమృతము లభించునేని నేనును నమృతమును భక్షించెదను. లేదేని దేవపితృదేవతల కీకుర్కుటమాంసమును నివేదించి తచ్ఛేషమే నేనును భుజించెదను. దీనివలన నా కేవిధమైనపాపమును లేదు." అని పలికెను.

అప్పుడు భీతచేతసుండైయున్న సహాసాత్యుండు చేయునది లేక తత్క్షణమే మేఘబృందమును రప్పించి యమృతవర్షముఁ గురియించెను. అయ్యమృతముచేఁ బ్రజలెల్లఁ నంతృప్తులైరి. ఈరీతిని విశ్వామిత్రుఁడమృతవర్షమును దెప్పించి దానిచే దేవపితాదిలోకత్రయమును సంతృప్తంబు గావించి మించి యనంతరము దానును దనకుటుంబమును, శిష్యగణంబుతోఁ గకుత్థార నారగించి పరివృష్టహృదయుం డయ్యెను.

నారదా! సురనాథుండు స్వయముగ వచ్చి యమృతవర్షమును గురియించి విశ్వామిత్రుండు మాంసనిసర్జనముఁ గావించిననాఁటనుండియు బహు పుణ్యప్రదం బైనయాతీర్థంబునకు విశ్వామిత్రతీర్థం బను నామం బాఖ్యాతం బయ్యెను. అచ్చటఁ గావించుస్నానదానాది కర్మంబు లెల్ల బహుకోటిఫలంబుల నొసగును. అందును మానవులకు నతీర్థంబు సమస్తపుణ్యప్రదంబు—మఱియు నీసుప్రసిద్ధతీర్థంబునకు విశ్వామిత్ర మనునామంబె కాక మధుతీర్థం బనియు, ఇంద్రతీర్థం బనియు, శ్వేతతీర్థం బనియుఁ బర్జన్యతీర్థం బనియు నితరనామంబులును గలవు.

—• శ్వేతతీర్థవర్ణనము. •—

ఇట్లు చెప్పి బ్రహ్మదేవుండు మరల నారదునితో నిట్లనియెను. కుమారా! త్రైలోక్యవిశ్రుతంబును, శుభప్రదంబును నగుశ్వేతతీర్థం బనుతీర్థరాజం బొకండు గలదు. ఈతీర్థనామంబు శ్రవణముల సోఁకి

యగ్నిదేవుఁడు దేవమాతకూపమున నమర సభకుం బోయి దేవగణం బులతో ''అమ్మో! దేవత లెల్లరును క్షుధాతురుండైన కౌశికబు ద్ధీంద్రునిచేఁ గల్పితంబైన కుక్కుటమాంసమును భక్షింపనై యున్నా రు.'' అని పలికెను. వీతిహోత్రునియీవచనంబుఁ నాలించి నిర్జ రనాథుఁ డగునింద్రుండు జేగకూపము ధరించి యాకాశమార్గంబున నచ్చి విశ్వామిత్రశిష్యులు వండుచున్నయామాంసపూర్ణ పాత్రము నెత్తికొని గగనవీథి కెగసిపోయెను! అది గాంచి యాశిష్యులు గురు నన్నిధికిం బోయి శ్యేన మొనర్చిన యపకారమును గురువునకు విన్న వించిరి. అడటిచేఁ గడు పంటుకొనిపోవుచున్న యామునీంద్రుఁ డా మాటలు విని కుపితుండై, బేవేంద్రుని శపియించుటకు సంసిద్ధుం డయ్యెను. ఈసంగతిని సునాసీరుం డెఱింగి శరవేగమునఁ గ్రిందికి వచ్చి యామాంసస్థాలిని మధుపూర్ణపాత్రము (తేనెకుండ) గా మార్చి యాపంటపొయ్యిపై నునిచెను. దానిం జూచి యాఋషిసత్తముండు, కోపధూమ్రితస్వరంబున 'ఇంద్రా! నీ వమృతముకు దెచ్చి యున్నను మా కక్కఱలేదు. దాని నీవేతీసికొనిపొమ్ము. మాకుక్కమాంస మునే మాకిమ్ము. అట్లియ్యవేని నిన్ను భస్మీభూతునిం గావించెదను' అని వాక్కాణించెను. అప్పు డింద్రుండు కడుంగడు భీతుండై "మహా మునీంద్రా! అసహ్యకరమైన కుక్కుటమాంసముతో నేమిపని? జిహ్వా కింపయిన తేనెను హోమముచేసి, యనంతరము సకుటుంబముగ నారగింపుము." అని పలికెను.

దేవనాయకుని యీవాక్యముల నాకర్ణించి ఋషిప్రవరుండు ''దివస్పతీ! వలదు! ఆమధువు వలదు! ఈమధుసేవనమువలన నయ్యెడిలాభమేమి? జీవలోక మెల్ల క్షుధాతురమై కృశించి యుం డఁగా, నేను మాత్ర మీమధు వెట్లు భక్షింపఁగలను? ఆడఱకును

నమృతము లభించునేని నేనును నమృతమును భక్షించెదను. లేదేని దేవపితృదేవతల కీకుర్కురమాంసమును నివేదించి తచ్ఛేషమే నేనును భుజించెదను. దీనివలన నా కేవిధమైనపాపమును లేదు." అని పలికెను.

అప్పుడు భీతచేతస్కుడైయున్న సహాసాత్కుండు చేయునది లేక తత్క్షణమే మేఘబృందమును రప్పించి యమృతవర్షముఁ గురియించెను. అయ్యమృతముచేఁ బ్రజలెల్లఁ సంతృప్తులైరి. ఈరీతిని విశ్వామిత్రుఁడమృతవర్షమును దెప్పించి దానిచే దేవపితాదిలోకత్రయమును సంతృప్తంబు గావించి మించి యనంతరము దానును దనకుటుంబమును, శిష్యగణంబుతోఁ గడుపార నారగించి పరిహృష్టహృదయుఁడయ్యెను.

నారదా! సురనాథుండు స్వయముగ వచ్చి యమృతవర్షమును గురియించి విశ్వామిత్రుండు మాంసనిసర్జనముఁ గావించిననాఁటినుండియు బహు పుణ్యప్రదం బైనయాతీర్థంబునకు విశ్వామిత్రతీర్థం బను నామం బాఖ్యాతం బయ్యెను. అచ్చటఁ గావించుస్నానదానాది కర్మంబు లెల్ల బహుకోటిఫలంబుల నొసగును. అందును మానవులకమున కీతీర్థంబు సమస్తపుణ్యప్రదంబు—మఱియు నీసుప్రసిద్ధతీర్థంబునకు విశ్వామిత్ర మనునామంబె కాక మధుతీర్థం బనియు, ఇంద్రతీర్థం బనియు, శ్వేతతీర్థం బనియుఁ బర్జన్యతీర్థం బనియు నితరనామంబులును గలవు.

—• శ్వేతతీర్థవర్ణనము. •—

ఇట్లు చెప్పి బ్రహ్మదేవుండు మరల నారదునితో నిట్లనియెను. కుమారా! త్రైలోక్యవిశ్రుతంబును, శుభప్రదంబును నగు శ్వేతతీర్థం బనుతీర్థరాజం బొకండు గలదు. ఈతీర్థనామంబు శ్రవణముల సోఁకి

నంతమాత్రంబున సమస్తపాపంబులును నశించిపోవుచున్నవి. పూర్వకాలమున గౌతమమహర్షికి బ్రాణసఖుఁడును, అతిథిపూజానిరతుండును, గౌతమీనదీతీరనివాసియు, మనోవాక్కాయకర్మంబుల నెప్పుడును శివుని ధ్యానించుచుఁ బూజించుచు నుండువాఁడును నగుశ్వేతుఁడను బ్రాహ్మణశ్రేష్ఠుం డొకండు గలఁడు. శివభక్తుఁడగు నాద్విజవర్యుఁడు నిరతిని అతిథిసంతర్పణములతోడను, శివధ్యానముతోడను, తద్భక్తిపరాయణత్వముతోడను దనయాయువునంతయుఁ గడపినైచెను. అనంతర మొకనాఁటితో నాతనియాయువు చెల్లఁగా యమధర్మరాజు నాజ్ఞచే యమకింకరు లాశివభక్తునిప్రాణములను దీసికొనిపోవలయునని వచ్చిరి కాని వారాతనిగృహంబునఁ బ్రవేశింపఁజాలకపోయిరి.

ఆలస్యం బగుటయు నప్పుడు చిత్రకుండు మృత్యుదేవతం బిలిచి యోమృత్యువా! గతాయువగుశ్వేతుం డింకను రాలేదు. అతనిఁ గొనితెచ్చుటకై పోయిన యమదూతలును రాలేదు. దీనికిఁ గారణమేమో తెలియకున్నది. వాస్తవముగా నీవు మృత్యువు గదా! నీవిట్లు నియమము నుల్లఘింపుట యుచితము గాదు. అని పలుకుటయు మృత్యువు కోపించి యాక్షణంబుననే తానుస్వయముగా శ్వేతగృహంబునకుం బోయి చూచెను. యమదూత లాయింటివెలుపల భయవిహ్వలులై నిలిచియుండిరి. వారిం గాంచి యిట్లనియేనుని మృత్యువు ప్రశ్నించుటయు యమదూతలు జంకుచు "అదిగో! చూడుము ఈశ్వేతుని శివుండు స్వాయత్తుఁగా సంరక్షించుచున్నాఁడు. అందుచే మేమాతని వంకఁ జేరఁజాలకైతిమి. శివులము గాఁజాలకున్నాము. మహాదేవుం డెవ్వరినెఱఁగి బ్రసన్నుఁడై యుండునో వారి కితరభయంబు లెట్లుండును!" అని చెప్పిరి. అప్పుడు పాశపాణి యగుమృత్యువు శ్వేతుని సన్నిధానమునకుం బోయెను. ఆమృత్యువునుగాని కింకరులనుగాని

యూ బ్రాహ్మణుఁడు చూడనే లేదు. అతఁడు నిశ్చలభక్తిపూర్వకంబుగాఁ శివారాధనముం గావించుచుండెను. అప్పుడు పాశమును జేతఁబట్టు కొనివచ్చిన మృత్యువుం గాంచి శివానుచరుండగుదండి "ఓమృత్యువా! నీవిచ్చటి కేలవచ్చితి"వని ప్రశ్నించెను. "నేనిక్కడీశ్వరుం డమరవిప్రునిఁ దీసికొనిపోవుటకై వచ్చితి" నని మృత్యువు ప్రత్యుత్తరం బిచ్చెను.

అప్పుడు దండి నీవిటనుండి వెడలిపోవలయు నని చెప్పుచున్నను వినక మృత్యువు శ్వేతునిపైఁ బాశమును వైచుటయు దండి కుపితుఁడై శివనేత్రం బగుదండముచే మృత్యువును బ్రహరించెను. అమోఘాభూతముతో మృత్యువు క్రిందఁబడిపోయెను. ఆమృత్యునిహతిం గాంచి యమకింకరులు వెదరి యతిత్వరితంబుగ యమసన్నిధికిం బోయి యెల్లవృత్తాంతము నాతనికి విన్నవించిరి. అది విని మహిషవాహనుం డగుయముండు కుపితుండై చిత్రగుప్తుని, యమదండమును, మహిషమును, భూతబేతాళములను, ఆధివ్యాధులను, అక్షిరోగము, కర్ణరోగము. కుక్షిరోగము, కర్ణమూలము, త్రివిధజ్వరములు మొదలగు రోగములను, సమస్తనరకములను ద్వరపడవలయు నని యాదేశించి స్వయంబుగఁ దానే యతిత్వరితగమనముతో నచ్చటికిం బోయెను. ఇట్లు బలపరివృతుఁడై మహిషవాహనారూఢుండై వచ్చియున్న ప్రేతనాథునిం గాంచి నందీశ్వరుండు వినాయకునకును, స్కందునకును, భూతపతికిని, దండికిని దదాగమనంబు నెఱింగించెను.

ఆసమయంబున నచ్చట సర్వలోకభయంకరంబగు మహారణంబు జరిగెను. కార్తికేయుండు తనతీవ్రాయుధం బగుశక్తిచే యమకింకరుల దేహములను భిన్నభిన్నములుగాఁ జేసి యమునికూడఁ బ్రబలాహతునిం గావించెను. అప్పుడు హతశేషులగు నాయు సత్వరంబుగ

నాదిత్యునిచెంతకుం బోయి సర్వవృత్తాంతము . నాతని కెఱింగించిరి. ఆయుక్తవ్యాపారము నాలించి యాదిత్యుండు బ్రహ్మ, విష్ణుదేవుడు, ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, చంద్రుడు, ఆదిత్యగణము, మరుద్గణము, లోకపాలగణము మొదలగువారితోఁ గలసి యాస్థానమునకుం బోయి గంగాతీరంబున మృతావస్థయందున్న దక్షిణేశ్వరుం గాంచి మిగులవిచారించెను. అప్పుడు సముద్రనదీనదంబులును, నగంబులును, వివిధజీవులును వైవస్వతునిం గాంచుటకై వచ్చియుండిరి. అట్లు హీన బలుండై పడియున్న యమునింగాంచి యెల్లవారును భయపరికంపితు లైపోయిరి.

అప్పుడు దేవత లందఱును మహాదేవుం డగుశివునకుఁ బునఃపునరభివందనంబులు గావించుచు కరకమలంబులు మోడించుకొని "ఓ యాదికర్తా! నీలకంఠా! భక్తజనానురాగంబును, దుష్టదమనసామర్థ్యంబును నీకు నిత్యంబులు" అట్టినీకు మానమస్కారము. ఓబ్రహ్మప్రియా! దేవప్రియా! నీకుఁ బ్రణామశతంబులు. ఈశ్వేతుండనుద్విజుండు నీయందే బరమభక్తుఁడు. ఈతని కీఁక నాయువు లేదు. అయినను నిప్పటు సమస్తదేవతలును గూడి యీతని గొనిపోఁజాలకున్నారు. ఓజగన్నాథా! ఇట్టినీభక్తప్రియత్వముం గాంచి మేమందఱమును బరమహర్షంబు నందుచున్నారము. కృపాళుండవగునీశరణంబు గన్నవారిని కృతాంతుండైనను దేరిచూడఁజాలఁడు. ఇందువలననే శివస్వరూపుండవగునిన్ను సకలజీవులు నాశ్రయించుచుందురు. ఓశంకరా! నీవే యీవిశ్వంబున కంతకును బ్రభుండవు. ఈవిశ్వపాలనంబునకు నీకంటెను సమర్థుం డగువాఁ డెవ్వఁడున్నాఁడు?" అని యిట్లు సన్నుతించుటయు శివుండు పరిసన్నుండై వారియెట్టియెదుట సాక్షాత్కరించి "మీకేమి కావలయునో కోరుకొనుఁడు" అని యనుగ్రహించెను.

అంత దేవతలందఱును సంతుష్టులై ఓమహాదేవా! వైవస్వతుం డగు యముఁడు సర్వజీవనియామకుండై యున్నవాఁడు. ఈతఁడీలోకం బున ధర్మాధర్మవ్యవస్థాపనంబుఁజేయుఁ బ్రతిష్ఠితుం డయ్యెను. ఈతఁ డెట్టియపరాధమును గావించినవాఁడు గాఁడు; ఎట్టిపాపమును జేసి యెఱుంగఁడు. ఈతఁడు లేకున్నచో జగద్విధాతయుద్దేశమేదియును సిద్ధింపఁజాలదు. ఈతఁ డెంతమాత్రమును వధార్హుండు గాఁడు. కావున నోదేవా! ఈతనిసపరివారంబుగఁ బునర్జీవితునిం గావింపుము. మహాత్ములంగూర్చి కావించినప్రార్థనము సఫలము గావలసినదే కాని యెన్నటికిని విఫలముగానేరదుగదా!" అని యనేకవిధంబులఁ బ్రార్థించిరి.

అప్పుడు భగవంతుఁడగుశివుండు దేవతలందఱును నామాట కంగీకరించినచో నేనీతని బ్రదికించెద నని చెప్పెను. ఆమాట విని దేవతలు దేవరయిష్టానుసారము మేమందఱమును బ్రవర్తించెదము. వారి విరించిప్రభృతులగుసకలదేవతలును సకలజగంబులును నీయధీనములుగదా!" అనుటయుభగవానుండగుశంకరుండు "అట్లయినచో మద్భక్తులగువా రెన్నటికిని మృత్యుముఖపతితులు గాకుందురుగాక!" అనియెను. అంతదేవతలందఱును గృతాంజలిపుటులై "దేవా! మీరిట్లు తలంచుట యుక్తము గాదు. అట్లయినచో సచరాచరప్రపంచంబఁతయు నమరత్వముం గాంచఁగలదు. ఓజగన్మయా! ఇఁక మర్త్యులకు నమర్త్యులకును భేదమేముండును? కావున మీరిట్లాదేశించుట న్యాయముగాదు" అని విన్నవించిరి.

భగవానుండగుశివుండు మరల నిట్లనియెను. ఓదేవతలారా! మీరు నామాటల నాలకింపుఁడు. నాభక్తులును, విష్ణుభక్తులును, గాతమీసేవానిరతులును గేవలము మాయధీనులే యైయుందురుగాక! వారియెడల నీయమున కెట్టియధికారమును లేకుండఁగాక! అతఁడు

వారిమాటలైన నెన్నకుండవలయును. అధిన్యాధులు వారినెన్నడు సేవింపముగను బొందింపకుండవలయును. శివశరణ్యులగువారి కవిలంబముగ ముక్తి లభించుఁగాక! సానుచరుండగుయముండు వారి కెప్పుడు నను వినతుండై యుండవలయును. అని యీవిధంబటయు జీవకులం బడుగు మహాదేవునివాక్యములను శిరసావహించిరి.

అప్పుడు భగవాముఁడు నందికేశ్వరుఁగాంచి నీవు గౌతమీ జలంబులచే మృతులగుయమానులనభిషేకింపు మనియాజ్ఞాపించెను. అనంతరము నందిచే నభిషిక్తులై యనూనులై యనుగును బున్నీతులై దక్షిణాభిముఖులుగఁ బ్రస్థానంబు గావించిరి. గౌతమీనది యుత్తరతీరంబున విష్ణుప్రభృతులగుసకలదేవతలును జేరువేవుం డగుమహేశ్వరుని బూజించిరి. అచ్చట నష్టాయుతంబులును, జతుర్దశసహస్రంబులు నగుతీర్థంబు లుత్పన్నంబు లయ్యెను. అట్లీ దక్షిణతీరంబునను ముఖ్యదివ్యాలవేలతీర్థములు పిరాజిల్లెను. ఇది శ్వేతలోహితపుణ్యచరిత్రము. అచ్చట మృత్యుపతనం బగుటచే దీనికి మృత్యుతీర్థంబను నామంబు గూడ గలిగెను. ఈతీర్థశ్రవణమాత్రంబున బరమాయువును, తీర్థస్నానంబున సర్వపాపక్షయంబు నగును. భుక్తిముక్తిదాయకంబగునీ తీర్థచరిత్రశ్రవణపఠనాదులును, స్మరణంబును గూడ బాపనాశకంబులు.

—: మృకసంజీవనీతీర్థము :—

మానవులకు సర్వసిద్ధిప్రదంబును, సర్వపాపప్రశమనంబును, సర్వవ్యాధినివారణంబు నగు మృకతీర్థము లోకవిఖ్యాతమైనది. అంగిరుఁడు, భృగుఁడు మనుపరమధార్మికులగు మిరువురుఋషులు గలరు. వారికి రూపగుణసంపన్నులును, మహాపాత్రులు నగుజీవుఁడు, కవియను సుపుత్రులు జనించిరి. ఆసుమాపతిరువురును నిరంతర

మును దల్లిదండ్రులకు విధేయుఁడై వర్ధిల్లుచుండిరి. కొంతకాలమునకుఁ దండ్రి లయ్యిరువురకుమారుల నుపనీతులం గావించి తమలో నొక రాపుత్రిద్వయమును విద్యాధ్యయనంబు సేయుచుటకును దక్కిన వారు నిర్విచారముగ నుండుటకును నాలోచించుకొనిరి. అప్పు డంగి రసుఁ భార్గవుఁడు గాంచి "నే నీతనయులకిరువురకును విద్యాభ్యా సంబు గావించెదను. నీవు సుఖింబుగ నుండుము" అనియెను. భృగు వసుం డాతనివచనంబు లాలించి యదియే యుక్తం బనియంగీకరించి తనతనయుం డగుశుక్రునిశిక్షాభారమంతయు నంగిరునిపైఁ బెట్టి తాను వెడలిపోయెను. అంగిరుఁడే యయ్యిభయబాలకులకును విద్యాభ్యా సము సేయుచుండెను.

కాని యంగిరునివిద్యాశిక్షణముమాత్రము సమభావముతో నుండక తనపుత్రునియందుఁ బక్షపాతము గలిగి యుండెను. అది యెఱింగి బాలుఁ డగుశుక్రుఁ డొకనాఁడు గురునిం గాంచి "గురు దేవా! నీవు పరిలిదనంబును విషమభావంబున నన్నుఁ జదివించుచు న్నావు. వాస్తవముగా నీవంటిగురునకుఁ బుత్రుఁడనియును, శిష్యుఁడ నియును భేదభావ ముంపఁ దగుచితము గాదు. కేవలము మూఢులగు దేశికులుమాత్రమే శిష్యకోటియందు వైషమ్యమును గలిగి యుం దురు. విషమబుద్ధులగురుపులపాపమునకుఁ బరిమితి యనునది లేదు. ఓ మహాచార్యవర్యా! నీవు సర్వజ్ఞుఁడవు. నేనునీకుఁ బునఃపునరభివాద నంబు లాచరించుచున్నాను. మఱియొకగురునియొద్ద విద్యాభ్యాసంబు గావించుకొనుటకు నన్ను నియోగింపుము. మహాత్మా! నేనిప్పుడు నాతండ్రిచెంతకుఁ బోయి యాచించెదను. అతఁడును విషమబుద్ధియే యగునేని మఱియొకచోటి కెక్కడకైనను బోయెదను. స్వామీ! నీకింతయుఁ విన్నవించితిని. ఇఁక నాకు సెలవియ్యవలయును" అని

ప్రార్థించి యాతఁడు గురునిచే ననుమతుఁడై యటనుండి వెడలిపో యెను

అట్లు పోవుచు నాతఁడు తనతో "నేను సకలవిద్యాపారంగతుఁడ నైనతరువాతనే జనకునిచెంతకుం జనియెదను. నాకట్టిగురుం డెచ్చట లభించును? ఈవిషయమై నేనెవ్వరి నడుగుదును?" అని భావించుకొనుచు మహాప్రాజ్ఞుండును, వృద్ధుండు నగు గౌతమునిసన్నిధికిం బోయి యోమునిశ్రేష్ఠా! నాకెవ్వఁడు గురుండు కాఁగలఁడనుచో యానతీయవలయును. నీవు నిర్దేశించిన యాగురునిచెంతకుఁ బోయి నేనాశ్రయించెద నని ప్రార్థించెను. గౌతముండును బాగుగ నాలోచించి జగద్గురుండును, జగదీశ్వరుండు నగుశంభుండు నీకుఁ దగినగురుండని తెలిపెను. ఆతనినాశ్రయించుటకు నేనెచ్చటికిఁ బోవలయునని శుక్రుండు ప్రశ్నించుటయు నీవు గౌతమితీరంబునకుం బోయి శుచివై స్తోత్రపాఠంబులచే శంకరునిఁ బరితుష్టుం గావింపుము. అతఁడు ప్రసన్నుఁడై నీకు విద్యాదానంబు గావించు నని గౌతముండు బోధించెను.

ఇట్లు గౌతమునిచేఁ బ్రబోధితుఁడై భార్గవుండు గోదావరీతటంబునకుం జని యందు స్నానంబు చేసి శుచియై యథావిధిగ మహాదేవు నీవిధముగా స్తుతింప నారంభించెను. "ఓబాలచంద్రధరా! ప్రభూ! శంకరా! నేను కేవలమును బాలకుఁడను. నాబుద్ధిగూడ బాలజనోచితమైనదియే. నీస్తోత్రగీతముల నేనేమియు నెఱుంగను. నీకు నానమస్కారము. నాగురుండు వన్నుఁ బరిత్యజించి యున్నాఁడు. నాకిఁక సఖు లెవ్వరును లేరు. ఇవ్వఁడు నాకు నీవే సర్వవిధములను ప్రభుండవు. మహత్తులకు మహత్తును, గురులకు గురుండవు నగునీకు వందన సహస్రంబు లాచరించుచున్నాను. నేనల్పబాలకుఁడను. ఓజగన్మయా!

నమస్కారము. ఓసురేశ్వరా ! నేను విద్యార్థినై యున్నాను. నాకు నీతత్వ మించుకంతయును దెలియదు. నీకృపావలోకముల నాపైఁ బరగింపుము. ఓలోకసాక్షీ ! నీకు నమస్కారము. " అని యిట్లు శుక్రుఁడు స్తోత్రము చేయుటయు మహేశ్వరుండు ప్రసన్నుండై కుమారా ! దేవదుర్లభం బగువరం బెద్దియైనను గోరుకొమ్మని యనుగ్రహించెను.

అప్పు డుదారబుద్ధి యగుశుక్రుండు కృతాంజలియై " దేవ దేవా ! బ్రహ్మాదిదేవతలును, సమస్తఋషిగణంబులునుగూడ నెఱుంగ నిమహావిద్యను నాకుఁ బ్రసాదింపఁగోరెదను. నీవే నాకుఁ బరమగురుండవు " అని వేడుకొనియెను. అంత శంకరుండు విబుధగణంబుల కపరిజ్ఞాతం బగుమృతసంజీవనీవిద్య నాతని కుపదేశించుటయే కాక సకలలోకికవిద్యలనుగూడ నాతనికిఁ బ్రసాదించెను. శంకరుండు ప్రసన్నుండైనచో నిఁక వరప్రదానమున కభావ మేమున్నది? శుక్రుండిట్లు మహాదేవునివలన విద్యాలాభంబు నంది తనదనకునిసన్నిధికిం బోయెను. ఆభార్గవుం డావిద్యాప్రభావముచే దైత్యగణంబులకుఁ బూజనీయుండగుగురుండయ్యెను.

ఒకప్పుడు బృహస్పతిపుత్రుం డగుకచుండనువాఁడు కారణాంతరముచే నాతనికడనుండి యమ్మహావిద్యను గ్రహించెను. క్రమముగా నాతనిమూలమున బృహస్పతియును సకలదేవతలునుగూడ నమ్మహావిద్యను బడయఁగలిగిరి. ఆశుక్రుం డేస్థానమునందుండి యీమహేశ్వరు నారాధించి మృతసంజీవనీవిద్యను సాధింపఁగలిగెనో యాస్థానము గౌతమీనదీయుత్తరతీరము. అదియే శుక్రతీర్థం బను నామంబునఁ బ్రసిద్ధం బయ్యెను. దానికి మృతసంజీవనీతీర్థం బనుగూడ నామాంతరము గలదు. ఈదివ్యతీర్థ మాయురారోగ్యవర్ధక [illegible] చ్చటిస్నాన దానాదులు స్వల్పంబులైనను నక్షయఫలప్

—: ఇంద్రతీర్థప్రశంస :—

బ్రహ్మహత్యాపవినాశకంబును జగద్విఖ్యాతంబు నగునింద్ర తీర్థమును స్మరించినమాత్రమునఁనే యఖిలపాపక్లేశంబులును వినష్టంబు లగును. పూర్వకాలంబున నిందుండు వృత్రసంహారంబు చేసిన వెనుక నయ్యిందునికు బ్రహ్మహత్య తలఫ్టించెను. ఎచ్చటికేగిన నచ్చటనే ప్రత్యక్షంబగుచున్న దీభయంకరబ్రహ్మహత్యా గాంచి యింద్రుండు భీతుండై యొకమహాసరోవరంబుఁ జేరి యందలిపద్మనాళమధ్యంబున మృణాలతంతురూపంబు దాల్చి దాఁగియుండెను. కాని బ్రహ్మహత్య మాత్రి మాత్రనికొఱ కాసరస్తీరంబున దివ్యవర్షసహస్రపర్యంతమును గాచుకొనియుండెను. ఆసమయంబున దేవత లిందవిహీనులై యెట్లయినఁ దమప్రభునిఁ దీసికొనిరావలయు ననునుద్దేశముతో ననేకవిధముల నాలోచించుచుండిరి. అప్పుడు బ్రహ్మదేవుండు దేవతల గాంచి గౌతమీజలంబులచే నింద్రు నభిషిక్తుం గావించినచో నాతఁడు పవిత్రుండుఁ గాఁగలఁడని బోధించెను. దేవతలట్లే నిశ్చయించుకొని సత్వరంబుగ గౌతమీతీరంబునకుం బోయి యచ్చట సురపతిని గోదావరీ జలంబులచే నభిషిక్తుం గావించిరి. దేవర్షిగణంబు లిట్లయ్యిందుని నభిషేకించుచుండుటఁ గాంచి గౌతముండు కోపించి ఱగురుతల్పగుండగు నిమ్మహేంద్రుని నిట్లభిషేకించుట తగదు. ఓదేవతలారా! సత్వరంబుగ మీరిటనుండి వెడలిపొండు. పోనిచో మిమ్ముండఱ నిట భస్మీభూతులం గావించెదను" అని యదలించెను. అమ్మహర్షివచనంబులకు భయపడి దేవతలందఱును దేవేంద్రుని వెంటఁబెట్టుకొని యటనుండి కదలి సర్మదానదీకిం బోయి దానియుత్తరతలంబున నిందునభిషేకింపనుద్యుక్తులైరి. అ[illegible] గవానుండగుమాండవ్యమునిశేఖరుండు ఱమీరిం[illegible] చినచో మిమ్ము భస్మీభూతులం గావింతు నని

వారించెను. అమాటవిని యమరు లామునిచంద్రునకేకవిధముల నానాధించి '' మహాముసీంద్రా! ఈమహేంద్రు నెచ్చట నభిషేకిం పఁజూచిన నచ్చటనే విఘ్నము తటస్థించుచున్నది. ఓకల్యాణమూర్తీ! వరమండవై నీవు మాకట్టివిఘ్నములను శాంతింపఁజేయవలయును. ఈశతమఖు నిక నెచ్చట నభిషేకింపవలయునో యాపతిని వలయును. మహేంద్రునిపాపపరిక్షాళనంబగు స్థానము సర్వసస్యఫలప్రదంబును, బుణ్యమయంబు నగునట్లనుగ్రహింపవలయును. అచ్చట ననావృష్టి దుర్భిక్షాదిభయంబులు లేక యాస్థానము సర్వకామప్రదంబు గావలయును. '' అని దేవతలర్థించుటయుఁ ద్రిలోకపూజ్యుం డగుమాండవ్యుండు ప్రసన్నుండయ్యెను. కావున నాస్థలంబున నింద్రాభిషేకంబును బాపమలక్షాళనంబు నయ్యెను. అప్పటినుండి దేవమునిగణంబు లాస్థలంబును మాళవనామంబునఁ గీర్తించుచుండిరి. సురపతియభిషేకంబువలన నది నిర్మలంబయ్యెను.

అప్పు డచ్చటికి గౌతమాగంగను గొనితెచ్చి మఱియును బవిత్రంబు గావించుకొఱకయ్యింద్రు నభిషేకించిరి. ఆసమయంబున బ్రహ్మాయు సురగణంబులును, ఋషులును, విష్ణుదేవుండును, వసిష్ఠుఁడు, గౌతముఁడు, అగస్త్యుఁడు, అత్రి, కశ్యపుఁడు మఱియు నితరదేవర్షిగణంబులును, యక్షపన్నగాదులును గలసి యాగౌతమీజలంబులచే నింద్రునభిషేకించిరి. బ్రహ్మాయుఁ దనకమండలుజలంబులచే నింద్రునభిషేకించెను. ఆజలంబువలన నప్పుడు సిప్రయనుపుణ్యనది ప్రాదుర్భవించి గౌతమీసంగతంబయ్యెను. ఆనదీసంగమస్థానము సర్వదా దేవమునిజనసేవితంబై యప్పటినుండియు పుణ్యసంగమం బనునామంబునఁ బ్రఖ్యాతం బయ్యెను. సిప్రానదీసంగమస్థానమే పవిత్రింపఁబడు నింద్రతీర్థంబయ్యెను. అందు సప్తసహస్రపుణ్యతీర్థంబులు ప్రవేశితంబు లయ్యె

ను. ఆసకలతీర్థంబులయందును, విశేషించి యాసిక్తాసంగమస్థానంబు నను గావించు నేసత్కర్మంబులైనను నక్షయపుణ్యఫలప్రదంబు లగు ననుట కెట్టిసంశయమును లేదు. ఈపుణ్యచరిత్రమును వినువారును బఠించువారును మనోవాక్కాయకృతంబు లగు సకలపాపంబులనుం డియు విడివడి ముక్తిలాభంబు నందగలరు.

—• పౌలస్త్యతీర్థము •—

పౌలస్త్యతీర్థము మానవగణంబులకు సర్వకామప్రదమైనది. ఆతీర్థసేవనంబుచే భ్రష్టరాజ్యులకు రాజ్యప్రాప్తి యగును. పూర్వకాలంబున నుత్తరదిగధీశ్వరుం డగుకుబేరుండు మహాసమృద్ధిశాలియు, సర్వార్థసిద్ధుండు నైయుండెను. ఆతఁడు విశ్రవబ్రహ్మకు జ్యేష్ఠపుత్రుఁడు. మొట్టమొదట నతఁడు లంకారాజ్యమునఁ బ్రతిష్ఠితుం డయ్యెను. ఆతనికి వైమాత్రేయులగు రావణుఁడు, కుంభకర్ణుఁడు, విభీషణుఁడు ననుబలశాలురు ముప్పురు భ్రాత లుండిరి. ధనదుం డాసోదరులతోఁ గూడ బ్రహ్మదత్తం బగువిమానము నధిరోహించి ప్రతిదినమును భక్తిభావముతో బ్రహ్మదేవునిసందర్శింపఁ బోవుచుండెను. రావణునితల్లి యాకుబేరునిసంపత్తిం గాంచి యసూయాపరవశయై యొకనాఁడు తనపుత్రులం జేరి "ఓకుమారులారా! నాబ్రతుకువలన నేమిప్రయోజనము? నేను చచ్చుటయే మంచిది. సవతిచిడ్డలగు దేవదానవులు పరస్పరజయాభిలాషులై యొకరిమైశ్వర్యము నొకరు వాంఛించుచుఁ బ్రవర్తించుచుందురు. కాని మీయం దట్టిపురుషత్వము లేదు. జయేచ్ఛగాని, శక్తిగాని యించుకంతయును లేదు. శత్రుజనకు లొంగి యాతని ననుసరించి జీవించువానిబ్రతుకు నిరర్థకముగదా!" అని యుగ్గడించి మిగుల విచారించెను.

అన్న చెప్పినతల్లిమాటల నాలించి రావణకుంభకర్ణవిభీషణులు వెంటనే వనంబునకుం బోయి మహాతపంబు గావింప నారంభించిరి. తరువాత వారు బ్రహ్మదేవునిచే వరంబులను బడసి వచ్చి తల్లివచనానుసారముగా మాతులమాతామహులమూలమున లంకారాజ్యమును మాకొసంగవలయు నని కుబేరునకు రాయబార మంపించిరి. మాతృద్రోహముచేతను, రాక్షసభావమువలనను వారికి ధనపతితో గర్భశత్రుత్వము వర్ధిల్లెను. అప్పు డయ్యిరుతెగలవారికిని దేవాసురులకుం బోలె ఘోరయుద్ధంబు సంప్రాప్తంబయ్యెను. ఆరణంబున వారు తమయగ్రజుం డగుకుబేరుని నిర్జించి పుష్పకంబును, లంకారాజ్యమును దమవశంబుగఁ జేసికొనిరి. అనంతరము రావణుఁడు "ఈత్రిలోకమధ్యంబున నాయన్నయగుధనదుని కైవ్వర్యాశ్రయ మిచ్చెదరో వారిని నేను వధింపకవిడువను." అని మెల్లమెల్లఁ జాటించెను. కుబేరుం డీరీతిగా రావణునిచే విదూరితుండై యెందు నాశ్రయవిరహితుం డయ్యెను. ఆతఁడు తనపితామహుం డగుపులస్త్యునిసన్నిధికిం బోయి యాతనికి నమస్కరించి "మహాత్మా! దురాత్ముం డగురావణునిచే నేనిట్లు విడాడితుండ నైతిని. ఇఁక నే నేమిచేయవలయునో సెలవీయవలయును. ఏనైవము నాశ్రయించి యెచ్చట నిలువవలయునో నాకే మియును దోచుఁట లేదు." అని విన్నవించెను.

పులస్త్యుండు పౌత్రునివచనంబు లాకర్ణించి "కుమారా! నీవిప్పుడు గౌతమీతీరమునకుంబోయి యచ్చట మహాదేవు నారాధనంబు గావింపుము. అనదీజలాభ్యంతరంబునకు రావణాదు లెవ్వరును రాఁజాలరు. నీకచ్చట నిర్విఘ్నముగాఁ గార్యసిద్ధి యగును." అని బోధించుటయు యజ్ఞేశ్వరుండు తాతాపితరులను, ధర్మపత్నిని, వృద్ధుండగు పులస్త్యునిఁ దనవెంటఁబెట్టుకొని గౌతమీతటంబునకుంబోయి

యా పావనసలిలంబులందు సుస్నాతుండై యతిసియమంబున భక్తిముక్తిపూర్వకం డగుశివునింగూర్చి స్తోత్రము చేయ నారంభించెను. "ఓశంకరా! నీవీచరాచరవిశ్వంబునకుఁ బ్రభుండవు. నీకంటెఁ బ్రధానుం డెవ్వండును లేఁడు. అజ్ఞానవశంబున నీయెడలనపచారంబు గావించువాఁడు శోచనీయావస్థం గాంచును. నీ వష్టమూర్తివై యీవిశ్వంబు నంతను వహించి యున్నాఁడవు. నీయాజ్ఞచే సర్వంబును నిష్పన్నం బగుచున్నది. వేదజ్ఞుం డగువానికిమాత్రమే నీతత్త్వంబు విదితంబగును. కాని యజ్ఞుండగువాఁడు నీమాహాత్మ్యము నెఱుంగఁజాలఁడు. ఓదేవా! అంబ యగుగౌరీదేవి తనగాత్రిమలంబుచే నొకబొమ్మంగావించి పరిహాసంబుగా "ఈతఁడు పుత్రుఁడు" అని చెప్పినంతమాత్రమునఁనే నీ కృపాదృష్టిచే నాప్రతిమ బలపరాక్రమశాలి యగువిఘ్నేశ్వరుం డై విరాజిల్లెను. ఆహా! నీకటాక్షమహిమ యనిర్వాచ్యము గదా! దేవి యగు గిరిజ పూర్వము కామదేవుండు నిహతుండగుటచే దాంపత్యధర్మం బభావం బగుటంగాంచి యశుష్లావితనయనంబులతో నీవిషయంబునుగూర్చి నివేదించుటయు సోమమూర్తి వగునీదేహమునుండి మరల మనోభవుఁడును, రతియును, మదకారియగువసంతుండును జనియించిరి. దేవా! నీప్రభావ మెవ్వరు వర్ణింపఁగలరు?" అని యిట్లు యక్షనాయకుండు స్తవంబు చేయుటయుఁ బ్రీతుఁడై తనియెమట సాహాత్కరించి వరప్రార్థనంబు గావింపుమని యాతని హెచ్చరించెను. కాని పరమానందముచే గుబేరుం డేమియును మాటాడఁజాలకపోయెను. అతం డిట్లు మౌనమువహించి యుండుటయు శివుండు మరల మరల వరంబుగోరుకొనుమని హెచ్చరించుచుండెను.

అప్పు డాకాశవాణి పులస్త్యునియొక్కయు, విశ్రవునియొక్కయు, భరతునియొక్కయు నభిప్రాయమును గ్రహించి "ఓమహాదేవా!

ఈకుబేరునకు ధనపాలకత్వము లభించుఁగాక! మఱియు నీతనికి భవిత వ్యము భూతంబుగను, దాతవ్యము దత్తముగను, పాప్తవ్యము పాప్తంబుగను నగుఁగాక!" అనియెను. ఆవాక్యము లాక్షణంబుననే కార్యసాధకంబునఁ బరిణతంబులయ్యెను. అప్పుడు కుబేరుండు సోమేశ్వర లింగార్చనంబు గావించి దిక్పాలకత్వమును, ధనాధిపత్యమును దాన శీలత్వమును బడయఁగలిగెను. ధనదుం డాకాశవాణివచనంబు లాలించి భూలపాణిముద్దేశించి "మహాదేవా! ఈదైవవాక్యము సఫలం బగుఁగాక! ఇదియే నామనోరథము" అనియెను. దేవదేవుండును "తథాస్తు" అని యంగీకరించెను. ఇట్లు ధనదుండు పుణ్యవరప్రాప్తుఁడగుటయు పులస్త్యుండును, విశ్రవుండును నాతని నభినందించుచు స్వస్థానంబునకుఁ బ్రస్థానంబు గావించిరి. అప్పటినుండియు నీతీర్థంబునకుఁ బాలస్త్యం బనియు, వైశ్రవసంబనియు, ధనదతీర్థంబనియు నామంబులు గలిగెను. ఈతీర్థము సర్వకామవరదంబును, పవిత్రంబును, శుభావహం బు నైనది. ఇందు స్నానదానాదులు బహుపుణ్యజనకంబు లగును.

—• అగ్నితీర్థము •—

సర్వకర్తుఫలప్రదం బగు నగ్నితీర్థము సర్వపాపవినాశకమై నది. పూర్వము జాతవేదుం డనునామంబున నగ్నిదేవునకు భాగధేయుఁడు విఖ్యాతుండై యుండెను. ఆతఁడు దేవతలకు హవ్యమును మోచికొనిపోవుచుండెను. ఒకప్పుడు గౌతమీతీరంబున ఋషులయజ్ఞశాల నుండి జాతవేదుండు హవ్యమును గైకొనిపోవుచుండఁగా బలవంతుం డగుమధుదైత్యుండు దేవర్షిసమక్షంబున నయ్యగ్నిసోదరుని వధించివై చెను. అతఁడు మరణించుటచే దేవతలకు హవ్యప్రాప్తి లేకుండెను. తనప్రియసోదరుని మరణవార్త విని ప్రతిహర్తయుండు క్రోధావేశవి వ

శుండై గంగాజలంబులఁ బ్రవేశించెను. అనలుం డిట్లు జలనిమగ్నుం డగుటఁజూచి సగ్నిజీవు లగుదేవతలును, మానవులును బ్రాణపరిత్యాగంబు గావించుకొనుచుండిరి. అగ్నిదేవుండు జలప్రవిష్టుండై యున్న చోటికి సమస్తదేవతలును, పితృదేవతలును, మహర్షులును విచ్చేసి యయ్యనలుంగూర్చి యందఱు నేకవాక్యంబుగా మహాత్మా! నీవు లేక మేము జీవింపఁజాలము. ఓయగ్నిదేవా! నీవు హవ్యకవ్యంబులచే దేవ పితృగణంబులను, అన్నపాకంబుచే మనుష్యాదులను, క్లేదనంబుచే బీజాదులను సంజీవింపఁజేయుదువు. నీవు మమ్ముద్ధరింపవలయు." అని సన్నుతించుటయు నగ్నిదేవుండు "ఓదేవతలారా! మీరు చెప్పినయు ద్యోగ్యకార్యంబులన్నియును గావించుటకు మరఁగించిన నాప్రభావమొక్కఁడే సమర్థుఁడు. మీకార్యసాధనవిషయంబున నిత్యప్రయత్నుం డగుజాత వేదుని కెట్టిగతి కలిగినదో నాకును నట్టిగతియే కలుగఁగలదు. కావున మీకార్యంబుల నిర్వర్తించుటకు నా కుత్సాహంబు లేదు. సర్వసమర్థుం డగుజాతవేదునికే యిట్టియవస్థ వచ్చినప్పుడు నే నెంతవాఁడను! ఐహికాముష్మికకర్మసాధనంబునకు నా కెట్టిశక్తియును లేదు. ఉన్నను నాకునట్టియవస్థ తటస్థించునేమో యని మానుకొనియున్నాను." అని చెప్పుటయు దేవతలు "ఓ హవ్యవాహనా! నీకుఁ బరమాయువును, గర్మప్రీతియును, సర్వాధికారశక్తియును బ్రసాదించుచున్నాము. మఱి యుఁ బ్రయోజనములను, అనయోజనములను సమర్పించెదము. నీవు దేవతలకు ముఖస్వరూపుఁడవు. ప్రథమాహుతి నీకే నివేదింపఁబడుచున్నది. నీచే నెసంగఁబడినదానిఁజే మాకు భోజనము" అని యనేకవిధంబుల దేవతలందఱును బ్రార్థించుటయు నగ్నిదేవుఁడు పరితుష్టుండై వారియాక్షలను మన్నించి యైహికాముష్మికంబులును పారలౌకికంబులు నగు పూర్వకర్మంబులను గావించుట కెట్టియెడల నిర్భయుఁడను సమర్థుం

డను నమ్యెను. ఆతఁడు జాతవేదుఁడు, బృహద్భానుఁడు, సప్తార్చి, నీలలోహితుఁడు, జలగర్భుఁడు, శమీగర్భుఁడు, యజ్ఞగర్భుఁడు మొద లుగాఁగలనామంబులచే నభిహితుం డయ్యెను. అప్పుడు దేవత లాతని జలంబులనుండి వెడలించి యభిషేచనంబు గావించిరి. ఉభయపదవా సవశంబున నాతఁడు సర్వగుం డయ్యెను. అగ్నిదేవుండు జలంబుల నుండి మొట్టమొదట యావిర్భవించినస్థాన మగ్నితీర్థనామంబున విఖ్యాతం బయ్యెను. దేవతలందఱు నాతీర్థంబునకు విచ్చేసియుం డిరి. అచ్చట నింకను బహుగుణయుతంబు లగునప్తశతతీర్థంబులు గల వు. నియమవ్రతులై యాతీర్థంబులయందు స్నానదానాదులం గావించు వారు వాయమేధఫలలాభంబు నంకఁగలరు. అందు దేవతీర్థం బనుమ తియొకతీర్థంబు గలదు. ఆతీర్థంబున కాగ్నేయంబున జాతవేదసనామ కంబును, అగ్నిప్రతిష్ఠితంబును, బహువర్ణవిశిష్టంబును నగునొకలింగం బు గలదు. తద్దర్శనమాత్రంబుననే సకలయజ్ఞఫలలాభం బగును.

—• ఋణమోచనతీర్థము. •—

పూర్వకాలంబునఁ గాశీవాసునకుఁ బృథుశ్రవుం డనునొకపు త్రుండు జనించెను. ఆతఁడు వైరాగ్యవశంబున దారపరిగ్రహంబు సేయక యగ్నిదేవు నుపాసింపకయుండెను. ఆతనితమ్ముఁడు సమస్థం డయ్యును బరివిత్తి నగుదుననన్నభయంబునఁ బెండ్లియాడకయుండెను. అప్పుడు వారిపితృదేవత లాయన్నదమ్ముల నిరువురను జేరి "కుమారు లారా! మీరు ఋణత్రయవిమోచనంబుకొరకు దారపరిగ్రహంబు చేయవలయునని యభ్యర్థించుటయు జ్యేష్ఠుం డగుపృథుశ్రవుండు "నేను బెండ్లియాడను. ఋణ మన నేమి? విమోచన మన నేమి?" యని యెను. అప్పుడు కనిష్ఠుఁడు పితృగణంబులను గాంచి "అన్న యుండఁ

గాఁ దమ్ముఁడ నగునేను బరిణయమాడుట యుక్తము గాదుగదా!" యనియెను. అసహోదరులవచనంబు లాలించి పితృదేవతలు ఇట్లుమా రులారా! మీరు పుణ్యాత్మాయినియు, లోకపావనియు నగుగౌతమిచెం తకుం బోయి యందు శ్రద్ధాభక్తులతో స్నానతర్పణాదులం గావింపుఁ డు. అందువలన మీనికలాభీష్టంబులును సిద్ధింపఁగలవు. గౌతమీనదికి వినతి గావించుటయును, దానినిదర్శించుటయును, ధ్యానించుటయును సర్వకామఫలసిద్ధికిఁ గారణంబు లగును. గౌతమీస్నానంబునకు జా త్యాదివిచారంబును, దేశకాలంబులును లేవు. అందువలన జ్యేష్ఠుఁడు ఋణవిముక్తుండు గాఁగలఁడు. కనిష్ఠుండును బరిత్రిదోషంబు పో ర యఁడు." అనిబోధించిరి. అనంతరము పృథుశ్రవుండు గౌతమీనదికిం బోయి స్నానతర్పణాదులనిర్వర్తించి త్రైలోక్యంబునందును ఋణవిము క్తుం డయ్యెను. అదిమొదలుగా నాతీర్థము ఋణమోచననామంబునఁ బ్రసిద్ధంబయ్యెను. ఋణియగువాఁడు గౌతమీసలిలంబుల స్నానదా నంబులఁ గావించి త్రైతస్మార్త ఋణంబులనుండి విముక్తుండై సుఖలా భంబు నందఁగలఁడు.

—• కద్రూసుపర్ణాసంగమతీర్థము. •—

సుపర్ణాసంగమంబును, కాద్రవాసంగమంబునను రెండుతీర్థ ములు గలవు. ఆతీర్థపులినంబులయందు మహాదేవుం డగుమహేశ్వరుం డు నిత్యాశ్రీయుండై విరాజిల్లుచుండును. అచ్చట నగ్నీకుండము, కౌ ద్రము, వైష్ణవము, సౌరము, సౌమ్యము, బ్రాహ్మము, కౌమారము, వారుణము ననునామములచే నింకను ననేకతీర్థంబులు గలవు. అట్టా నంబున నప్సరానది గౌతమీగంగతో సంగమించియుండును. ఈసకల తీర్థస్మరణమాత్రంబున నరుండు కృతకృత్యుం డగును. పూర్వకాలం

బున వాలఖిల్యమహర్షిగణంబులు మహేంద్రునిచే హింసితులై పోయి తమతపంబునం దర్ధభాగంబు సమర్పించి మహాముని యగుకశ్యపుం గాంచి యిట్లనిరి. ''ఓమహాభాగా! యింద్రదర్పంబుచే భంజింపఁగల యెకకుమారుని మాకు దయసేయుము. మేము మితపంబులయొద్ద ర్ధాంశంబును నీకు సమర్పించుచున్నాము.'' అనిప్రార్థించుటయుఁ గశ్యపుండు తథాస్తుఅని యంగీకరించి యాతఁడు సుపర్ణకును సర్పమాత యగుకద్రువునకును గర్భాధానంబు గావించి పోవుచు గర్భిణులగు నయ్యువతులం గాంచి '' యీరమణీమణులారా! మీ రెన్నఁడు నెట్టి యపచారంబు గావింపవలదు. మఱియు సంతతి లభించువఱకు నెచ్చటికిని బోవలదు. పోయినచో మిమ్ము శపించెదను.'' అని బోధించి వెడలిపోయెను. అనంతర మాకాంతలిరువురును స్వాభావికం బగు వయోధర్మముచే గర్వితలై గంగాతీరంబున సప్తర్షిగణంబులును గూడి చుచున్న బ్రహ్మబృందసమాకీర్ణంబగు మహాసత్రంబును గాంచఁగోయిరి. తత్త్వదర్శులగుమునివరు లెన్నియోపర్యాయములు నివారించినను వినక వా రాయజ్ఞశాలయందే యుండి మునివరులసామదానంబులను హవిర్దానంబులను నపహసించుచుండిరి. స్త్రీజనంబులదుర్వినయంబు నెవ్వరు సహింపఁగలరు? బ్రాహ్మణులు వారివికృతవర్తనములం గాంచి కోపించి '' మీరిరువురును రెండువన్నె లైపోవుదురుగాక!'' యని శపించిరి. తోడనే యయ్యిరువురును సుపర్ణాకద్రూనామకంబు లగునది లైపోయిరి. అనంతర మొకప్పుడు కశ్యపప్రజాపతి యింటికి వచ్చి తనయిరువురుభార్యలవృత్తాంతమును ఋషులవలన సవిస్తరముగ నెఱింగి విస్మయాక్రాంతుఁడై యిప్పుడు నే నేమిచేయవలయునని మనుల విచారించెను. తుద కాతఁడు వాలఖిల్యమునిగణంబుల కీవృత్తాంత మంతయును దెలుపుటకు వారిపు విష్ణువై '' యీ

మహాత్మా! నీవు గౌతమీతీరంబునకుం బోయి యచ్చట మహేశ్వరుని స్తోత్రంబు చేయుము. అందువలన మీకు మఱల భార్యాద్వయంబు లభింపఁగలదు. మహాదేవుఁ డగుమహేశ్వరుండు బ్రహ్మహత్యాభయంబున భీతుండై గౌతమీజలమధ్యంబున మధ్యమేశ్వరనామంబున విఖ్యాతుండై నిత్యవాసంబుచేయుచున్నాఁడు." అని చెప్పుటయు జితవ్రతుం డగుకశ్యపుఁడు గోదావరికిం బోయి యందు సుస్నాతుండై పవిత్రంబులును, మనోహరంబులు నగు వాక్యంబులతోఁ దేవదేవుండగుమహేశ్వరు నిట్లు వినుతింపందొడంగెను. "లోకత్రయంబున కధీశ్వరుండును నెందునేవస్తువునందు నెట్టియభిమానలేశంబు లేనివాఁడును అగు నిఖలవిశ్వవిధాత శివుఁడు సిద్ధినాథుండు నాకుఁ బ్రసన్నుం డగుఁగాక! మహాదేవా! చరాచరప్రపంచమంతయును దాపత్రయమూహము బగు దివాకరతాపముచేఁ దపించి తల్లడిల్లుచుండును. ప్రాణిమాత్రనివారణంబునకు నీవొక్కఁడవే సమర్థుఁడవు. నీగుణత్రయసంయోగవిశేషంబును గూర్చి దేవతలుగూడ గ్రహింపఁజాలరు. అట్టి విచిత్రమూర్తివగు నిన్నుఁ బొంతించుచుండువారు సర్వదా సుఖులును, దానశీలురును, వశేణ్యులును గాఁగలరు."

అని యిట్లు కశ్యపుఁడు ప్రార్థించుటయు శంకరుండు ప్రసన్నుండై "ఓమునీంద్రా! నీయిరువురుభార్యలును మరలఁ బ్రాదుర్భూతలగుదురుగాక! నదీమహాపములం దాల్చియున్నవారు సరిద్వరయగు గంగతోఁ గలిసికొన్నంతనే స్వస్వరూపములం దాల్చి గంగాప్రసాదముచే నెప్పటివలె గర్భిణులయ్యెదరు" అని యనుగ్రహించెను. మహాముసీంద్రుఁడగు కశ్యపుండును బ్రీతుఁడై శివానుగ్రహంబున భార్యాద్వయముం బడసి యాగౌతమీతీరమునందు బ్రాహ్మణులఁ బిలిపించి యజ్ఞాంతలకు విధివిధానంబున సీమంతోన్నయనంబు నిర్వ

ర్తించి బ్రాహ్మణగణంబులకెల్లఁ వివిధసత్కార-రములం గావించెను. ఆ కశ్యపుని యింటఁ బ్రాహ్మణులు భోజనము చేయుచుండఁగా భర్తృపార్శ్వవర్తినై యున్న కదూకాంత యావిప్రులవంక వక్రదృష్టిం బరగించి పరిహసించెను. అది చూచి బ్రాహ్మణులు సంక్షుభితులై "ఓ పాపాత్మురాలా ! నీవేకన్నులతో మమ్ముపహసించితివో యాకన్నులు భగ్నంబులగుఁగాక" యని శపించిరి. తోడనే యాసర్వమాత్ర గుడ్డిదినైపోయెను. అప్పుడు కశ్యపుఁడమ్మహాస్థల నందఱను బలువిధములవేఁడుకొనుటయు వారనుగ్రహించి "సరిల్లలామంబను తీర్థమిని సేవించినచో సవాస్రికోటిపాపంబులైనను నంక్షయంబులు గాఁగలవు" అని సూచించిరి. అనంతరము కశ్యపుఁడింద్రుఁడు భార్యాసహితుండై తీర్థమాతీరంబునకుం బోయి సేవించి కృతకృత్యుండయ్యెను. అప్పటినుండియు నాతీర్థము సంగమతీర్థం బను నామంబున విఖ్యాతం బయ్యెను. ఆతీర్థము సర్వపాపవినాశకంబును సర్వయజ్ఞఫలప్రదంబునై వికాశిల్లుచున్నది.

—• సరస్వతీసంగమతీర్థము •—

సువిఖ్యాతం బగుపురూరవతీర్థము వేదవిదులచే నిర్దిష్టంబైనది. ఆతీర్థస్మరణంబునఁ బాపక్షయం బగును. తద్దర్శనంబువలనం గలుగు ఫలం బింతయని వచింపఁజాలము. ఒకప్పుడు పురూరవుఁడు బ్రహ్మసభకుం బోయి యచ్చట విరించిసమీపంబున సవిలాసంబుగ వాసిం చుచున్న సరస్వతీనదిం గాంచి విస్మితుండై రూపవతియగు నూర్వశిని దేశించి "యో రమణీమణీ ! విలాసవతియు, సాధ్వియు నగు నీసుందరి యెవ్వరు ? ఈమె సరసిజాసనుచెంత నుండి సభనంతను బ్రకాశింపఁ జేయుచున్నది. ఈయువతి రమణీసంఘమునకు శిరోమణి యని తో

చుచున్నది. " అని ప్రశ్నించుటయు నూర్వశి రాజేంద్రా ! ఇక్కన్య కామలగర్భుని తనయ. పుణ్యనిలయ యగు దేవనది సరస్వతి. ఈమె తినదినము నిచ్చటికి వచ్చుచుఁ బోవుచుండును. " అని చెప్పెను. ఆ మాట విని పురూరవుం డాశ్చర్యంబు నంది యాసరస్వతి నెటులైన నాచెంతకుఁ గొనిరావలయు నని యూర్వశి నర్థించెను. ఊర్వశియు నట్లే యని పోయి సరస్వతికి రాజాభిప్రాయము నెఱింగించెను. సర స్వతియు నట్లే యని యంగీకరించి పురూరవుని సన్నిధికిం బోయెను. పురూరవుండును సరస్వతీతీరంబున బహువత్సరంబులవఱకును విలాసవి హారంబు గావించుచుండెను. కొంతకాలంబున కాతనివలన నామె గర్భంబున సరస్వంతుఁ డను మునీంద్రుని గాంచెను. ఆసరస్వంతునకు బృహద్గర్భుండు జనించెను.

సరస్వతి యిట్లు పరిత్యజింపబడుటయును పురూరవుని చెంతకుం బోవుచుం డుట తనయనుచరులవలన వినియు, నామెకు సరస్వంతుండను తన యుండు గలిగెనను తెలిసియు నియు బ్రహ్మదేవుఁడు మిగుల గోపించి యా సరస్వతిని మహానదియై పోవునట్లు శపించెను. ఆసరస్వతియు బ్రహ్మశా పంబునకు భీతయై గౌతమిచెంతకుం బోయి బ్రహ్మకుమారుఁడు సంజాత యు, నిఖలజగత్ప్రసవిత్రియు, లోకమాతృస్వరూపిణియు, ఐహికాముష్మి కశుభఫలప్రదాయినియు, తాపత్రయ వినాశినియుఁ, బుణ్యసలిలయు నగునానదీమతల్లిని గాంచి తనశాపవృత్తాంతమంతయు నామె కామూ లాగ్రముగా నివేదించెను. అప్పుడు గౌతమి హిరణ్యగర్భు నుద్దేశించి ఓ దేవా ! నీవు కృపాళుండవై యీసరస్వతికి శాపముక్తిం గావిం పుము. ఈదేవిని శపించుట నీకుచితముగాదు. స్త్రీజనము పురుషులఁ గావించుటయే సమాజన్యాయము గలదిగా ! దేవా ! సకలకాంతలును స్వభావచపలలే యైయుందురు. సకలజగంబును సృజించినట్టి స్త్రీ

స్వభావ మేల తెలియలేదు? ఓయంబుజాసనా! ఈజగంబునఁ గాము వశీకృతులు గానివా రెవ్వరున్నారు!" అని విన్నవించుటయు బ్రహ్మ జేరుంకు సరస్వతికి శాపమోక్షణంబు గావించి యిఁక సరస్వతి యెల్ల రకును దృశ్యయగుఁగాక యనియెను. బ్రహ్మశాపవశంబున నప్పటి నుండియు సరస్వతి భూమండలంబున దృశ్యాదృశ్యరూపంబున విరాజిల్లుచుండెను. సరస్వతి శాపాకులమై గంగానదితో సంగమించిన స్థాన మునకు ధార్మికుం డగుపుహారవుంకు పోయి యచ్చట మహాతపంబు గావించి సిద్ధేశ్వరుండగు మహాదేవు ననుగ్రహంబునను, గంగాప్రసాదం బునను సర్వకామఫలసిద్ధుం డయ్యెను. అప్పటినుండియు నాతీర్థము పుహారతీర్థం బని ప్రసిద్ధం బయ్యెను. ఆసరస్వతీసంగమతీర్థము బ్రహ్మ తీర్థనామంబునఁ గీర్తితంబయ్యెను. ఆస్థాన-బున సిద్ధేశ్వరుంకు విరాజిల్లుచుండెను. ఆలింగము సర్వాభీష్టదాయకమైనది.

పంచతీర్థవర్ణనము.

సావిత్రి, గాయత్రి, శ్రద్ధ, మేధ, సరస్వతి యనుతీర్థంబు లతి పవిత్రంబులని మునులు చెప్పుదురు. ఆతీర్థజలస్నానపానంబులవలన సకలపాపంబులను నశించి ముక్తి లభించును. సావిత్రియు, గాయత్రి యు, శ్రద్ధయు, మేధయు, సరస్వతియును గూడ బ్రహ్మతనూజలు. వారు ధర్మసంస్థాపనంబునకు హేతువులు. వారిలో జ్యేష్ఠురాలగు సావిత్రిని జలజాసనుండు సర్వలోకసుందరిగను, సర్వశ్రేష్ఠగను నిర్మించెను. అసుందరిం గాంచినంతనే పద్మగర్భునిహృదయము చలించుటయు నాతఁ డామెను గ్రహింపఁ బ్రియత్నించెను. కాని యాబాలిక యాతనియుద్దేశమును గ్రహించి భయపడి మృగరూపముం దాల్చి పలాయిత యయ్యెను. విరించియు మృగరూపధరుండై యామెను

వెన్నంటి బయలుదేఱెను. ఆసమయంబున ధర్మరక్షణంబుకొఱకు శంక
యుండు మృగవ్యాధరూపముం దాల్చి మృగరూపియగు బ్రహ్మయొద్ద
కుం బోయి నిన్ను నేను వధించెద నని శరాసనంబున బాణంబును
సంధించెను. అప్పుడు విధాత మిగులభయపడి యాచుమక్రర్మమునుండి
నివృత్తుండయ్యెను. అనంతరమాకన్యలెల్లగురుకు నదులైపోయిరి.
అయినను బ్రహ్మసన్నిధికి యథారూపములతో వచ్చుచుఁ బోవుచుం
డిరి. ఆమైదుగురుకు నదులై సంగమించినస్థానము పంచతీర్థం బనఁ
రందెను. ఆపుణ్యసంగమస్థానమునఁ గావించిన స్నానదానాదికంబులు
స్వల్పంబులైనను నధికఫలప్రదంబు లగును. శంకుఁడు మృగవ్యా
ధుఁడై ధర్మరక్షణంబు చేసినచోటు సర్వకామప్రదం బగుపుణ్యతీర్థం
బయ్యెను. అవ్వటి బ్రహ్మతీర్థము స్వర్గమోక్షప్రద మైనది.

—♦ శమ్యాదితీర్థవర్ణనము. ♦—

సర్వపాపప్రశమనం బగుశమీతీర్థము సుప్రసిద్ధమైనది. విజ
యుండును, ఋతధ్వజుఁడు నగుపితృవ్రతుండును నొకరాజు
గలఁడు. ఆతఁడు గౌతమీదక్షిణతీరంబున నశ్వమేధదీక్షితుం డయ్యె
ను. ఆతనికి వసిష్ఠుండు పురోహితుండయ్యెను. ఇట్లు ఋత్విక్కు
లు, పురోహితులు, మహాస్థలమును బరివేష్టించి యుండ నారాజు యజ్ఞ
రంభంబు గావించెను. అప్పుడు హిరణ్యాక్షుండను నొకదానవుఁడు
యజ్ఞక్షేత్రంబున కేతెంచుటయు నాతనిం గాంచి యింద్రాదిదేవతలు
చాలమంది స్వర్గమునకుం బలాయితులై పోయిరి. అగ్నిశమీవృక్షం
బునందును, విష్ణుదేవుఁ డశ్వత్థవృక్షంబునందును, భానుం డర్కవృక్షం
బునందును, శివుఁడు వటవృక్షంబునందును చాగి యుండిరి. హవ్యవా
హనుండు గంగాజలమధ్యంబునఁ బ్రవేశించెను. అశ్వశీకుఁడు పుట

యజ్ఞాశ్వంబున విలీనుఁ జైరి. యముండు వాయసాకృతిం దాల్చెను. ఆసమయంబున భగవానుం డగువసిష్ఠుండుమాత్ర మించుకంతయును జలింపక తనబ్రహ్మదండముచే నాజైత్యుని ససైన్యముగ వితాడితుసిం గావించి యాతఁడు పలాయితుం జైనంతనే మఱల యజ్ఞారంభంబు. సేయించి నిర్విఘ్నంబుగ సంపన్నంబు గావించెను. కావున నచ్చటి పూర్వోక్తతీర్థంబు లన్నియును దిశాశ్వమేధఫలజనకంబులై విరాజిల్లెను. అందు మొదటిది శమీతీర్థము, రెండవది వైష్ణవతీర్థము, మూఁడవది అర్కతీర్థము, నాల్గవది సౌమ్యతీర్థము, అయిదవది వసిష్ఠతీర్థము. ఈ సకలతీర్థంబులును సర్వకామప్రదంబులు. ఆయజ్ఞంబు సంపూర్ణం బైనంతనే సకలదేవతలును, ఋషులును సంతుష్టులై పురోహితుం డగు వసిష్ఠునకును, యజమానుం డగుపితృవర్తునకును ఆతీర్థమాహాత్మ్యమును, ఆవృక్షమాహాత్మ్యమును సవిస్తరంబుగ వినిపించి పరమానందముతో స్వస్థానంబులకుం బోయిరి. అతీర్థంబులన్నియు నశ్వమేధఫలప్రదంబు లని దేవతలు చెప్పియుండిరి. అందు స్నానదానంబులం గావించు నరులు పవిత్రులగుదురు. మఱియు నశ్వమేధయజ్ఞఫలంబును గాంతు రనుటకు సంశయము లేదు.

—: సహస్రతీర్థవర్ణనము. :—

ఇక్ష్వాకువంశంబున సుప్రసిద్ధుం డగుహరిశ్చంద్రుం డనునొక మహారాజు గలఁడు. ఒకనాఁ డాతనిమందిరంబునకుఁ బర్వతనారదులు విచ్చేయుటయు నమ్మహీపాలుండు వారికి విధివిధానంబున నతిథిసత్కారంబు లాచరించి "మునివరులారా! లోకమునందు సకలమానవులును బుత్రార్థమై యెట్టికష్టములనైన ననుభవించుచుందురు. పుత్రునివలన నేమిప్రయోజన మున్నది? స్నానమును, అస్థానములును, ఉన్నములును,

మధ్యము ననుగూడ నిట్లే పుత్రార్థులై శ్రమపడుచుందురు. ఈవిషయమే నాకు సంశయముగానున్నది. మహాత్ములగుమీరు నాకు బోధింపవలయును.'' అని ప్రార్థించుటయు నద్దేవమునులు ''మహారాజా! ఈ ప్రశ్నంబునకుఁ బదులును, మాఱులును, చేలును సదుత్తరంబులు గలవు. ఏమైననేమి—వానిలోఁ బ్రధానం బగునొక్కయుత్తరమునుజెప్పెదను వినుము. అపుత్రకుఁడగువానికిఁ బరలోకగతి లేదు. పుత్రముఖదర్శనంబు గావించి సుస్నాతుఁ డగుపురుషుఁడు దశాశ్వమేధంబులు నిర్వర్తించి యవబృథస్నానంబు లాచరించినఫలంబు నందఁగలుగును. పుత్రునివలననే యూర్ధ్వప్రతిష్ఠయు, నమరత్వంబును సిద్ధించుచున్నది. దేవత లమృతమువలనను, బ్రాహ్మణాదివర్ణంబులవారు పుత్రులవలనను నమరత్వంబు గాంతురు. పుత్రుండు పితృపితామహాదులను ఋణత్రయవిముక్తులంగావించును. పుత్రవ్యతీతంబు లగు మూలజలశ్రాద్ధంబులును, సన్యాసాదులును, తపంబులును గూడ నెట్టిఫలంబును జేకూర్పఁజాలవు. పుత్రునివలననే స్వర్గమును మోక్షమును లభించును. పుత్రుఁడే మానవులకుఁ బరమార్థము. మఱియుఁ బుత్రుఁడే ధర్మమును, గామమును, అర్థము నగుచున్నాఁడు. పుత్రుఁడే మోక్షము. అతఁడే పరమజ్యోతి. సర్వజీవులను దరింపఁజేయుట కాతఁడే కర్త. ధర్మకామార్థసిద్ధికిఁ బుత్రుఁడొక్కఁడే పరమసాధనమగుచున్నాఁడు. అపుత్రకుం డగునాఁడు చేయుదానంబులును, వ్రతహోమాదికంబులును నిరర్థకంబు లగును. కావునఁ ద్రిజగంబులయందును బుత్రతుల్యంబగువస్తు వేకియును లేదు'' అని చెప్పిరి.

ఆమాటలు విని హరిశ్చంద్రుండు విస్మయాక్రాంతుఁడై ''మహాత్ములారా! ఎచ్చటికిఁ బోయి యేమి గావించిన నాకుఁ బుత్రలాభంబు గలుగును? ఏపురుషకారమువలన, నేయుపాయమువలన,

నేమంత్రిజపంబువలన, నేయజ్ఞారంభంబువలనఁ బుత్రోత్పాదనంబగునో యానతీయవలయును.'' అని ప్రార్థించుటయుఁ బర్వతనారదులించుకసేపు ధ్యానంబు గావించి పుత్రార్థి యగుహరిశ్చంద్రుం గాంచి ''ఓసార్వభౌమా! నీవు గాతమ్మానదికిం బొమ్ము. అచ్చట జలపతి యగువరుణుండు నీమనోభీష్టముం దీర్పఁగలఁడు. ఆజలపతి సర్వకామప్రదుం డని మునులు వచింతురు. కావున నాతండు ప్రీతుండైనచో యథాసమయంబున నీకుఁ బుత్రలాభంబు సమకూర్పఁగలఁడు.'' అని బోధించుటయు నృపవరుం డగుహరిశ్చంద్రుండు సంతుష్టుండై గాతమ్మాతీరంబునకుం బోయి వరుణారాధనంబు గావించెను. అంత వరుణుం డాతనికి సాక్షాత్కరించి ''ఓరాజా! త్రిలోకాలంకారమూర్తియగునొకపుత్రుని నీకుఁ బ్రసాదించెదను. ఆపుత్రమూలంబున నీవొకయజ్ఞంబు గావించినచో మరల నీకొకపుత్రుండు లభింపఁగలఁడు'' అని యనుగ్రహించెను.

హరిశ్చంద్రుండ్లే యని యంగీకరించి వారుణచరుసిద్ధాణంబు గావించి దానిని భార్యకొసంగెను. ఆమె దానిం గైకొని సేవించుటయు యుక్తకాలంబున నామెకొకసుపుత్రుం దుదయించెను. తరువాత వాగ్మియగుజలపతి హరిశ్చంద్రునికడకుం బోయి ''రాజా! ఈతనయునిమూలమున యజ్ఞాచరణంబు గావింపవలయు ననువిషయము నీకు జ్ఞప్తియుండున్నదా?'' అని ప్రశ్నించుటయు హరిశ్చంద్రుండు మహాత్మా! దశదినంబులతిక్రమించువఱకు నితఁడు పవిత్రుండు గానేరఁడు. యజ్ఞపశువుగా నెట్లుపయోగించును? ఈదశాహానంతరంబున యజ్ఞంబు గావించెద'' నని చెప్పెను. ఆమాటకు వరుణుం డంగీకరించి స్వస్థానంబునకుం బోయి దశదినంబులు గడచినంతనే మరల వచ్చి యజ్ఞంబు గావింపుమని కోరెను. అప్పుడు హరిశ్చంద్రుండు పుత్రప్రే

మచే ఁఁ దేవా! యీబిడ్డ కింకను బాల్య రాలేదు. యజ్ఞపశువుగా నుపయోగించు కొన్ను? పగ్గము వచ్చినవెనుక యజ్ఞము చేయుదును.'' అనిచెప్పతండ్రియు వరుణుండు వెడలిపోయి రాజపుత్రునకు దంతోద్గమ మై సప్తవర్షంబులయ్యాను వచ్చినప్పుడు మరల వచ్చి యజ్ఞంబు సేయు మని హరిశ్చంద్రునిఁ గోరెను. అప్పు డాతఁ డుద్యోజలపతీ! యీబాలసింహమున్నియు నూఱి నూత్నదంతము లుదయించినవెనుక యజ్ఞము చేసెదఁ'' నని చెప్పెను. వరుణుఁ డిట్లేయని పోయి యథా సమయమునకు మరల వచ్చెను. అతనిం గాంచి హరిశ్చంద్రుండు ఁఁమహాత్మా! ధనుర్వేదాభిజ్ఞుండు గానిక్షత్రియకుమారుండు యజ్ఞపశు త్వమున కిచ్చుండు గాడు గదా'' యని చెప్పెను. వరుణుం డింకేమి చే యఁగలఁడు? సరేయని వెడలిపోయెను. తదనంతరం రాజపుత్రుండు గురు రోహితుండు సమస్తస్మృతిశాస్త్రవిద్యాపారగుండై సర్వవేదంబులను సర్వ శాస్త్రంబులను జదివి తండ్రిందమునంఁ బోజశేవర్షవయస్కుండును నై యుపావరాజ్యంబున కభిషిక్తుఁ డయ్యెను. అంత నొకనాఁడు వరు ణుండు ప్రేతచిత్తంబుతోఁ బుత్రసహితుం డగుహరిశ్చంద్రునొద్దకు వచ్చి నీ విప్పుడైన నీయజ్ఞపశువునిమ్ము మని కోరెను. అప్పు డు హరిశ్చంద్రుండు తనయంగీకారమును సూచించి వరుణసమక్షంబున బుత్రు నుద్దేశించి ఁఁరోహితమహారాజా! నిన్నుఁ బశుపుగఁజేసి వరుణు నుద్దేశించి యజ్ఞంబు గావింపవలయును. లెమ్ము'' అనియెను. అమాట విని రోహితుం డిది యేమని యమగుటయు హరిశ్చంద్రుఁడు సన్నివేశాంతరుఁ డగుచు నాతని కిట్లనిచెను. అమాట విని రోహితుండు ఁఁమహారాజా! బ్రూహ్యస్మద్రోహితసహితంబుగ నుచ్చైర్లోకనాథుఁ డగుపిన్నతండ్రి నుద్దేశించి యొకయజ్ఞంబు గావింపవలయు నని నే నిది వఱకే సంకల్పించియుంటిని. నీవును వరుణుండును ముదుసుగ నాకార్యా

బున కామోదింపవలయును'' అని విన్నవించుటయు వరుణుడు గో హితవచనంబులకుఁ గోపించి పైఁ బెడలిపోయెను. అకాలవరణంబు న హరిశ్చంద్రుండు జలోదరపీడితుఁడయ్యెను. రోహితుండు దివ్య ధనుర్బాణంబులు దాల్చి సరుద్వేగంబుతో వనంబునకుం బోయెను. పిమ్మట వారిశ్చంద్రుండు వరుణదేవు నుపాసించి పుత్రలాభంబు గాం చినగంగాతీరంబునకుం బోయి యచ్చట నివసించి యుండెను. ఇట్లము చాలుసంవత్సరములు గడచినతరువాత రోహితుండు తనతండ్రిరోగ వార్త నారద్వారంబున నెఱింగి తనలో ''నేను పుత్రుండఁ బ్రపుట్టి తండ్రికిఁ బ్రత్యుపకారి నైతిని. ఇట్టినాజన్మ మువలన నేమి ప్రయోజనము?'' అని విచారించి వెంటనే గంగాతీరంబునకుం బోయి మహాజ్వాలలలోఁ బ్రవేశించెను. అంతఁ బ్రజాపతి యగు హరిశ్చంద్రుఁడు ముప్పదియొకపుత్రులతోఁ గూడ నిర్భ యుఁడును బరివేష్టితుం డై జీవితము నపేక్షింపక సిద్ధుఁడుగ నిలిచియుండెను. రోహితుం డాతనిఁ గాంచి నమస్కరించి ''తండ్రీ! నీవు కృ తకృత్యుఁడవై పరిణతవయస్కుండవై చింతాక్రాంతులగు పుత్రులతోఁ గూడి యిట్లు నిలుచుచున్నావు. దీనికిఁ గారణమేమో పలుకుమనుడు'' అని యనుఁ గుటయు హరిశ్చంద్రుఁడు ''రాజకుమారా! నా కెట్టి వ్యసనమును లేదు. నేను బోపింపఁబడినవారలనేకులు గలరు. అన్నము లేకమే మిండ్లలో మును జచ్చుటకు సిద్ధముగ నున్నారము. ఇంతకంటె మాకు జీవనోపాయ మేమున్నది?'' అనిచెప్పుటయు రాజకుమారుఁడు ''తండ్రీ! నీయభిప్రాయ మేమో చెప్పు'' మనియెను.

అప్పు డజీగర్తుండు ''నాకు స్వర్ణము గాని, రజితము గాని, గోధనము గాని, ధాన్యము గాని, వస్త్రాదులు గాని యేమియును లేవు. జీవితమున కాపద్వృత్తియును లేదు. భార్యాపుత్రసహితముగా మే మైదుగురమున్నారము. మాలో నెవ్వనినైనఁ గ్రయ్యంబునకుఁ

గైకొని మా కింత యన్నము పెట్టగలరట్లకుం డెవ్వండును లేడు." అనుటయు రోహితుండు మీలో నెవ్వరినైన విక్రయించుటకు సత్య ముగా నుద్దేశ మున్నదా? బ్రాహ్మణుల సత్యవాక్కు లగుటచే నీ వ్యర్థా వచింపబోదని నేను భావించుచున్నాను" అనుటయు నజీగ ర్తుండు "నాకు మువ్వురు పుత్రులున్నారు; నేనున్నాను; నాభా ర్యయున్నది. కోరినధన మిచ్చి మాలో నెవ్వరినైనం గ్రియమునకుం దీసికొనవచ్చును. వానివలనం దక్కినవార మెట్లో జీవింతుము" అని యెను. రోహితుం డామాట విని "ఓమహాబుద్ధీ! మీరు వృద్ధులు. మీవలనఁగాని మీభార్యవలనఁగాని మా కెట్టిప్రయోజనమును లేదు. ముప్పురు పుత్రులలో నొక్కయువకుని నాకు విక్రయింపవలయు" ననిం కోరెను. అప్పు డజీగర్తుండు నేను నాజ్యేష్ఠపుత్రుం డగు శునఃపు చ్ఛుని విక్రయింపఁజాలను. అట్లే కనిష్ఠపుత్రుని విక్రయించుట కాతని తల్లి యంగీకరింపదు. కావున నామధ్యమపుత్రుం డగు శునశ్శేపుని నేను విక్రయించెదను. ఎంతమూల్య మిచ్చెదవో చెప్పుము." అని యెను. రోహితుం డామాట విని వరుణయాగంబునకు గుణశ్రేష్ఠుం డగు నొకపురుషునిఁ బశువుగాఁ గల్పింపవలసి యున్నది. కావున నంపు లకు నీ వంగీకరించి నీసుమాతని విక్రయింపఁదలఁచితివేని యెంతమూ ల్యము వాంఛింతువో తెల్పు మనియెను. అజీగర్తుండు డబ్బు విక్రయిం చుట కంగీకరించి వేయిగోవులను, విశేషనుధాన్యమును, సవాస్రసు వర్ణముదలను, సవాసోవస్త్రములను మూల్యముగ నిచ్చినచో నాకు మాతని విక్రయించెద ననియెను. రోహితుం డట్లే యని యజీగర్తున కాతఁ డడిగినధనంబును, వస్త్రాదులను సమర్పించి బుషికుమారునిఁ గైకొని తండ్రిచెంతకుం బోయి తా నాబుషిపుత్రుని మూల్య మిచ్చి కొన్నవృత్తాంతమును దండ్రి కెరింగించి "యో తండ్రీ! నీ వీక్రీతుఁ

శుమూలంబున వరుణయాగంబు నిర్వర్తించి రోగవిముక్తుండ వగు"మని విన్నవించెను. హరిశ్చంద్రుండును పుత్రవచనంబు లాలించి "ఓ మాతా! బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులును నీమూఁడవర్ణము లవారును మహారాజుచే బ్రతిపాలింపఁబడఁదగినవారు. అందు విశేషించి ద్విజశ్రేష్ఠులు సర్వవర్ణంబులకును గురువులు. భగవానుండగు విష్ణుదేవునకుఁగూడఁ బూజనీయులగుబ్రాహ్మణులు మనవంటివారి కెల్లఁ బ్రథముల సన్మానాగ్రహులని వేఱుగఁ జెప్పనక్కరలేదు. నాయనా! యిటు వినుము. ఎవ్వరినిఁ బరాభవించుటవలన నృపగణంబులకుఁ గుల క్షయం బగునో యట్టిబ్రాహ్మణుని బశువుగఁ జేసి యజ్ఞంబును గావించి నే నెట్లు దీనజనరక్షణంబునకు సముద్యుండను గాఁగలను? ఎట్లయిన నీబ్రాహ్మణు నెన్నఁటికిని యజ్ఞపశువుగాఁ జేయఁజాలను. ఇది కేవల మసంగతము. నాకు మరణ మైన నగుఁగాక! ఈద్విజపుత్రుని బశువ్రగాఁ జేయఁజాలను. కుమారా! నీ పితనిం గైకొని నీయిచ్ఛ వచ్చినచోటికిం బొమ్ము." అని చెప్పుచుండఁగా నాకాశవాణి "ఓ హరిశ్చంద్రసార్వభౌమా! నీవు ఋత్విక్కులను పురోహితులను బుత్రుండగు రోహితుని విప్రరూపియగు నీపశువును గూడ వెంటఁ బెట్టుకొని గౌతమీతీర్థంబునకుం బోయి యజ్ఞానుష్ఠానంబు గావింపుము. అచ్చట నీవునశ్శేషుని బశువుగ వధింపకుండఁగనే నీచేతనుప్సిత మగుయజ్ఞంబు సంపన్నంబు కాఁగలదు. కావున నీ విప్పుడే గౌతమికిం బొమ్మని ప్రబోధించెను. హరిశ్చంద్రుఁడా వచనంబు లాలించి సత్వ రంబుగ గౌతమీతీరంబునకుం బోయి విశ్వామిత్రుఁడు, వశిష్ఠుఁడు, వామదేవుఁడు మొదలగుమహర్షిగణంబులతోఁగూడ నాగంగాతీరం బున నరమేధయజ్ఞంబున దీక్షితుం డయ్యెను. వేది మండప యూప కుండాది లగుసమస్తయజ్ఞోపకరణంబులను యథావిధిగ సంకల్పితంబు

లమ్యెను. యజ్ఞారంభ మగుటయు శునశ్శేపుని బలిపశూపంబున బం
ధించి సమంత్రకంబులగు జలంబులచే ప్రోక్షించుచు గావించిరి. అది
యంతయు గాంచి విశ్వామిత్రుండు సకలదేవతలను, మహర్షులను,
మహారాజను హరిశ్చంద్రుని, అతనిపుత్రుండగు రోహితుని నిర్దేశించి
"ఓమహాత్ములారా! మీరందఱు నీద్విజపుత్రుడు పడుశునశ్శేపు
నను గ్రహింపవలయును. ఈయజ్ఞంబునందు వేఱువేఱుగ మాపిత్రాదు
లను నభిలషించుదేవతలందఱు నీపశునశ్శేపు ననుగ్రహింపవలయును.
ఈయజ్ఞంబున మంత్రోచ్చారణపూర్వంబుగ నీతని వపాలోమత్వ
చ్ఛేదనాదులు హోమము చేయవలసి యున్నది. ఓసదస్యులగు
బ్రాహ్మణవరులారా! మీరెల్లరును నాప్రార్థనమును మన్నించి గౌత
మియందు స్నానముచేసి వేఱువేఱువిధంబుల దేవతలనండఱను మాత్ర
పరిగ్రహంబులచే బ్రసన్నులుగా జేసెదరు గాక! హవిర్భాగములను దేవతలం
దఱును, మహర్షులగు మునివరులెల్లరును బశుస్వరూపియగు నీపిపృ
దేవుడగు సంజ్ఞీ చెదరుగాక!" అని ప్రార్థించుటయు హరిశ్చం
ద్రుండును ముసిగణాంబులు నాతనివచనంబుల కంగీకరించిరి. అనం
తరము శునశ్శేపుండు త్రిలోకపావని యగుగౌతమీసంగమంబందు స్నా
తుండై హవిర్భాగహారులగు దేవతలందఱను ప్రోక్షణము చేయనారం
భించెను. ఆస్తవంబునకు సమస్తదేవతలును సంతుష్టులై విశ్వామి
త్రుండు వినుచుండ శునశ్శేపునుద్దేశించి "ఈయజ్ఞంబు శునశ్శేప
వధివ్యలీకంబుగానే సర్వసంపన్నం బగుఁగాక" యని యనుగ్రహిం
చిరి. యజ్ఞకర్త యగువసుఱుడే స్వయముగ వచ్చి హరిశ్చంద్రున
కీపశుయాగ మెఱింగించెను. హరిశ్చంద్రుడు లోకవిశ్రుతం బగునరమే
ధయాగ మప్పు డవిచ్ఛిన్నముగా సంపూర్ణం బయ్యెను. దేవగణంబులను,
ముసిగణంబులను, పితృగణంబును బ్రసన్నులగుటవలననే యమ్మ

హారాజు మహేశ్వరం బిట్లు ఫలస్థింగాంచెను.

అప్పుడు విశ్వామిత్రుండయ్యీశ్వరప్రభావసన్నాడలంబున శునశ్శేపుని బరమాదరంబునఁ గౌగిలించుకొని మాత్మపుత్రునిగా భావించి యాదరించెను. విశ్వామిత్రుండు శునశ్శేపుని దనజ్యేష్ఠపుత్రునిగాఁ జేసికొనియెను. కాని యాతనిపుత్రులు శునశ్శేపునిఁ దమకుజ్యేష్ఠునిగ నంగీకరింపఁజాలరైరి. అందువలన విశ్వామిత్రుండు కోపించి తన కుమారులను శపించెను. అందు శునశ్శేపుని జ్యేష్ఠునిగా నంగీకరించిన వాఁడే విశ్వామిత్రున కాదరపాత్రుఁడైరి. ఈనదీపులనంబులన్నియును గౌతమీదక్షిణతీరంబునఁ దటస్థంబైనవి. ఆతీరదేశంబున విఖ్యాతంబు లగుపుణ్యతీర్థంబు లనేకంబులు గలవు. అందు వారిశ్చంద్ర శునశ్శేప విశ్వామిత్ర రోహితాశ్వనామంబులచే నష్టనహస్రచతుష్టితీర్థంబులు విరాజిల్లుచున్నవి. ఆసకలతీర్థంబులందును స్నానదానంబులఁ గాంచు వారు పరమేశ్వరసాయుజ్యంబు నందఁగలరు. ఈవిజ్ఞానమును భక్తితోఁ బఠించువారును, బఠింపఁజేయువారును, వినువారును నపుత్రకులైనను బుత్రవంతులగుదురు. వారికభీష్టంబు లన్నియును సిద్ధింపఁగలవు.

—• నదీనదసంగమతీర్థవర్ణనము. •—

ఓనారదా! సువిఖ్యాతం బగుసోమతీర్థము పితృగణంబులకుఁ బ్రీతిదాయకమైనది. పూర్వకాలంబున నమ్మతిమథుఁడు మహోగ్రమునిపుత్రులకు రాజై యుండెను. ఆతఁడు దేవతలతో వైరంబుఁబట్టి దేవతలందఱును గలసి యొకప్పుడు బ్రహ్మయొద్దకుఁ బోయి "యో పద్మాసనా! మాకుఁ బ్రాణప్రదుండైనసోముని గంధర్వులు గైకొని యున్నారు. మేమును దేవర్షిగణంబులును గూడ నాతనికొఱకు వగచెదము;

తులమై యున్నాము. అతండు మరల నెట్లయిన మాకు లభించును పాయంబు నానతీయవలయును." అని ప్రార్థించుటయు సరస్వతీదేవి దేవతలం గాంచి "ఓదేవతలారా! గంధర్వస్త్రీలెల్లప్పుడును గేవలము స్త్రీజనానురాగులై యుందురు. కావున మీరు నన్ను వారికి సమర్పించి మీసోమునిం బొందుడు." అనిచెప్పెను. అనుటయు, దేవతలు వాగ్దేవిం గాంచి "తల్లీ! మేము నిన్నట్లు సమర్పించుటకు సమర్థులము గాఁ జాలము. సోముండు లేకున్నను మేము జీవింపఁగలము గాని నిన్ను విడిచి మే మొక్కనిముసమైనను నిలువఁజాలము. అనుటయు భారతీదేవి నేను మరల నిచ్చటికే వచ్చెదను. ఈవిషయంబున మీ రొక్కకార్యంబు గావింపవలయును. మీ రందఱును గలిసి గౌతమీదక్షిణతీరంబున నొకిమహాయజ్ఞంబు గావింపవలయును. అచ్చటికి దేవగంధర్వాదులెల్లరును జేరుట తటస్థించును. గంధర్వులు నిత్యమును రమణీప్రియులై యుందురు. అసమయంబున మీరు వారికిఁ జంద్రునికొఱకు నన్నుఁ బణంబు గావింపుఁడని యుపదేశించెను. సరస్వతీవచనంబులయందలివిశ్వాసంబుచే దేవతలందఱు నట్లు చేయుట కంగీకరించిరి. అనంతరము దేవయక్షగంధర్వపన్నగాదులెల్లరును వేఱువేఱుగ దేవగిరియందు జరుగఁబోవుమహాయజ్ఞంబునకు విచ్చేయవలయునని దేవదూత లాహ్వానంబు గావించిరి. సురగంధర్వయక్షకిన్నరసిద్ధసాధ్యులును, ఋషిగణంబులును దేవగిరికి విచ్చేసిరి. గౌతమీతీరంబున మహాస్థలచే నస్వకారంభంబు గావింపఁబడియెను. అప్పుడు సహాసాధ్యుండు "ఓదేవతలారా! మీరు గంధర్వులను బూజించి వారికి సోమునకు బదులుగా సరస్వతిని సమర్పించువిషయమును బ్రస్తావింపవలయునని తెలియఁజేసెను. దేవతలట్లు తెలుపులయు స్త్రీకామునకు లగుగంధర్వులు సరస్వతినిఁ గైకొని సహాస్రాక్షునకు సోముని సమర్పించివైచిరి.

అప్పటినుండియు నమతగణంబులకుఁ జంద్రుండును గంధర్వగణంబుల కు సరస్వతియు నాత్మీయులైరి. సరస్వతి గంధర్వులచెంతనే నివసించి యుండెను గాని రహస్యముగా నాఁటి నిత్యమును సురగణంబులచెంత కేతెంచుచు నీవిషయమును నిగూఢముగ నుంచవలయు నని వారికి బోధించుచుండెను. దేవతల కీతీతిగా సోమక్రయంబు సిద్ధంబయ్యెను. క్రమక్రమముగ సోముండును సరస్వతియుఁగూడ దేవతలవారే యైరి. గంధర్వులలో వారెవ్వరును నిలుచులయే లేదు. దేవతలచే నిట్లు సోమసంగ్రహంబు గావింపఁబడినయజ్ఞసమయంబున గౌతమీతటంబున గోవులు, దేవతలు, పర్వతములు, యక్షులు, రాక్షసులు, సిద్ధులు, సాధ్యులు, మునులు, గుహ్యకులు, గంధర్వులు, మరుత్తులు, పన్నగులు, సంజీవన్యాదిసర్వౌషధులు, లోకపాలకులు, ఋషులు, ఆదిత్యులు, అష్టవసువులు, అశ్వినీకుమారులు, మఱియుయజ్ఞభాగయోగ్యులగు సకలదేవతలును సమ్మిళితులైయుండిరి. ఇంతయేకాక తత్కాలంబునఁ బంచవింశతినదులు గౌతమీగంగయందుఁ బ్రవేశించియుండెను. అయ్యజ్ఞంబునందుఁ బూర్ణాహుతి గావించినస్థానము పుణ్యతీర్థంబనునామంబునఁ గీర్తితంబయ్యెను. గౌతమియందు నదులన్నియును బ్రవేశించినస్థానములు తన్నదీనామంబులచేఁ బ్రసిద్ధము లయ్యెను. ఆపుణ్యతీర్థంబులలో సోమతీర్థము, గంధర్వతీర్థము, దేవతీర్థము, పూర్ణాతీర్థము, సాలతీర్థము, శిఖిపర్ణాసంగమతీర్థము, స్వాగతాసంగమతీర్థము, కుసుమాసంగమతీర్థము, పుష్పసంగమతీర్థము, శుభకర్ణికాసంగమతీర్థము, వైష్ణవీసంగమతీర్థము, వాసవీసంగమతీర్థము, మఱియు శిల్య, ఆర్క్య, శిఖి, కుసుంభిక, ఉపావర్త్య, శాంతిజ, దేవజ, అజ, వృష్ణ, భద్ర, సురయనునదులు గౌతమీసంగతంబులైనతీర్థంబులును సుప్రసిద్ధంబులు. అదేవపర్వతంబున మఱియు భూసుండలస్థంబులగునవలసదీనదసంగమతీర్థంబులును

సన్నిహితంబులయ్యెను. సోమసంగ్రహణార్థమై యాతీర్థంబు లన్నియును నయ్యజ్ఞమండపమునకు విచ్చేసెను. ఆతీర్థంబులన్నియును గౌతమీ గంగయందు సంగమించి కొన్నికొన్నినదులుగను, కొన్నికొన్నిసరోవరంబులుగను, కొన్నికొన్నిస్రవంబులుగను విఖ్యాతంబులయ్యెను. ఈ సకలతీర్థంబులయందును స్నానతర్పణంబులును, జపహోమాదులును, పితృతర్పణంబులును గావించుట మానవులకు సుఖకరము. ఈతీర్థసేవనంబు సర్వకామప్రదంబును, భుక్తిముక్తిదాయకంబు నైనది. ఈతీర్థనామంబులు స్మరించినను, ఉచ్చరించినను సర్వపాపవిమోచనంబగును.

అమృతాసంగమతీర్థము.

పరివారసంగమం బరు నొకమహానది గలదు. అచ్చట సకలలోకహితకరుండగు సిద్ధేశ్వరుండు విరాజిల్లుచుండును. పూర్వకాలంబున దేవాసురుల కతిదారుణం బగుసంగ్రామంబు జరిగెను. కొంతకాలమ్ము పోరాడినతరువాత నిరుతెగలవారును మేరుశైలంబునఁ గలసి యాలోచించుకొని యందఱును బ్రయత్నించి యెట్లయిన సమృతమును సంపాదించి తన్మూలమున నెల్లరు నమరత్వంబుగాంచవలయు ననియుఁ దరువాత నైకమత్యముతో లోకపాలనంబు చేయుచు శాంతిసుఖంబులం గాంచవలయు ననియు, నింతటినుండి పరస్పరయుద్ధవిగ్రహంబులు మానవలయు ననియు, యుద్ధము దుఃఖమూలం బనియు, స్వాజ్ఞితసంపత్తిమూలంబున నన్యోన్యమును మాత్సర్యంబు లేకుండఁ బ్రేమభావంబున భోగానుభవంబు గావింపవలయు ననియు నిశ్చయించుకొనిరి. మతీయు వారు పరస్పరస్నేహభావమే యన్యోన్యసుఖదాయకం బనియు, విపరీతవ్యవహారంబులయందు మన మెన్నఁడును బ్రవే

శింపరాదనియు, త్రైలోక్యరాజ్యమైనను, కైవల్యమైనను, నంతకంటె మించినసుఖంబైనను నిర్వైరంబువలననే లభించుననియు భావించుకొని నైకమత్యంబు గాంచి శత్రుత్వమును విడిచి యుండిరి.

ఈవిధముగా దేవాసురులు పరస్పరశ్రేయోభిలాషులై మందర పర్వతమును గవ్వముగను, వాసుకిని రజ్జువుగను జేసి సముద్రమును మథింప నారంభించిరి. అప్పు డాసాగరంబునందు బహిర్గతంబును సుర ప్రియంబు నగునమృతం బుత్పన్నంబయ్యెను. అది మాచి వారందఱు గృతకృత్యులమైతి మని భావించి యిప్పు డెవరిస్థానంబులకు వారుపోవుటకును, మరల నొకసుభముహూర్తంబున వచ్చి యాయమృతంబును యథాయోగ్యంబుగా బంచుకొని యనుభవించుటకు నిశ్చయించుకొని యమసులు ససురులునుగూడ స్వస్థానంబులకుం బోయిరి. రాక్షసు లట్లు పోయినతరువాత దేవతలందఱు నొక్కచోఁ జేరి "భాగ్యవశంబున మనశత్రువులందఱును వడలిపోయినారు. మంచి పని జరిగినది. ఈయమృతమునం దొక్కచుక్కయైనను రక్కసులకు దక్కనీయఁగూడదు." అని యాలోచించుకొనిరి. బృహస్పతి యందుల కంగీకరించి "దేవతలారా! పాపాత్ములగు రాక్షసుల కీతమాత్రమును దెలియకుండ మీరీయమృతమును సేవింపవలయును. శత్రువుల నెట్లయినను బరాభవంబు గావించుటయే యుచితాలోచనము. ద్వేషింపఁదగినవారి నెప్పుడును ద్వేషించుటయే కర్తవ్యము. శత్రువుల నెన్నఁడును విశ్వసింపఁగూడదు. వారితో నాలోచింపఁగూడదు. వారికిట్టిరహస్యమును దెల్లడింపఁగూడదు. కావున నసురుల కీయమృతంబు నీయఁగూడదు. అమృతపానంబు గావించినచో వారుగూడ నమరులే యగుదురు. అట్టయినచో వారిని బరాజితులం గావించుట యసాధ్యమగు."

అని బ్రహ్మనందనులు దేవతలందరుల కిట్లనిరి. "ఓ గురుపత్నీ! మనమెచ్చటికిఁ బోవుదము. ఎచ్చటికేగిన మనకు మన మంత్రరక్షణము బగును? ఎచ్చట నుండిన యమృతమును సేవింపవలయును? ఈవిషయంబును మాకు బోధింపవలయును. మేము నీయా జ్ఞానుసరించి వర్తించెదము" అని విన్నవించుటయు బృహస్పతి "ఓ యమరవరులారా! మీరిప్పుడు వనజాసనునిఁ జెంతకుం బోయి యిట్టి సమయంబున నుపాయమోపాయంబు నెఱింగింపఁ బ్రార్థింపుఁడు. ఆపితామహుఁడు భూతయును, భవ్యయును దాతయుఁగదా!" అని యుపదేశించెను. దేవతలప్పుడు బ్రహ్మసన్నిధికిం బోయి యాతనికిఁ బ్రణామంబులర్పించి యీనృత్తాంతము నంతయు నివేదించిరి. అప్పుడు విరించి విబుధగణాంబులతోఁగూడ విష్ణుదేవుని సన్నిధికిం బోయి వారి పాటుల సమక్షంబున నెట్టివిషయంబుల నెఱింగించెను.

అనంతరము బ్రహ్మయు, విష్ణువును, మహేశ్వరుండును బాగుగ నాలోచించి సకలదేవతలను వెంటఁబెట్టుకొని రాక్షసుల కెవ్వరికి నెఱుంగరానిచోటఁ జేరుకొఁదరమునకుం బోయిరి. అప్పుడు విష్ణుదేవుని రక్షణార్థమునకు నియోగించి దేవతలు సోమపానంబున కుద్యుక్తులైరి. అప్పుడు సోమపానంబున కప్సరలెవ్వరో, యెవ్వరనప్సరలో యాక్తిత్యాదు లరిశీలించుచుండిరి. విష్ణుదేవుండు రక్షకుండై యుండెను. సోముం డమృతదాత యయ్యెను. ఈరహస్యకృత్యమును సింహికాసుతుండును, మహాప్రాజ్ఞుండు నగు రాహువుదక్క నితరదైత్యులును, దానవులు నెవ్వరు నెఱుంగఁజాలకుండిరి. రాహువీసంగతిని గ్రహించి కానుపూపధారియై దేవగణమధ్యంబునఁ బ్రవేశించి యుండెను. ఆదేవతలలో నెగడుగనే పానపాత్రను దాల్చియుండెను. దివాకరుం డది చూచి సోమునకు సంజ్ఞ చేసెను. సోముండు విష్ణుదేవునకు

విజ్ఞాపనంబు గావించెను. ఆసంగతి వినంతమాత్రముననే చంద్ర
కుండు సుధాపానంబు గావించుచున్న రాహువు మస్తకంబును ఖండిం
చివైచెను. కాని యాశిరం బమరత్వంబు నందెను. ఆదైత్యుని శిరో
మహీతలంబు బాహుశరీరమునాత్రిము మహీతలంబునఁ బారలాపచుం
డెను. అమృతస్పర్శనంబు గాంచిన యాయొండెమునుగూడ నమర
త్వంబు గాంచి గోదావరీనదీతీరంబున భూతలం బాతయును బ్రకం
పితం బగునట్లు పడిపోయెను. అది యొకియద్భుతఘటనముగాఁ
బరిణమించెను. మొండెము శిరంబును, శిరము మొండెమును నపే
క్షించియుండును. కాని యప్పుడాయావశ్యకము లేకుండ శిరంబును
మొండెమునుగూడఁ బ్రత్యేకముగ నమరత్వంబుం గాంచెను.

దేవత లటియంతయుం గాంచి శంకాన్వితస్వాంతులై ఁఈమస్త
కంబు నిరీశ్వరంబును జేయుట తటస్థించినచో నీతండు సమస్తదేవతలను
భక్షించివైచుననఁదటసమర్థుండు గాఁగలఁడు. కావున మన మిభూతల
పతితం బగుశరీరమును దహించివేయవలయును.” అని యూహించు
కొని వారందఱును ససంభ్రమముతో పోయి యావృత్తాంతమును శంక
రునకు నివేదించి మోదేవా! ఈదైత్యదేహమును నీవే సంహరింపవల
యును. నీవు కరుణాసాగరుఁడవు. శరణాగతరక్షకుఁడవు. ఈరక్కసుని
కళేబరము మకలఁ దలలో ఁగలియకుండునట్టియుపాయమును నీవే
కావింపవలయును.” అనిప్రార్థించుటయు ముఁదేవుండు మాతృగణ
సహితంబుగా జగన్మాతయు, లోకపాలినియు నగుశతయోజనీశక్తిని
ప్రేరణంబు గావించెను. ఆశక్తియు సహస్రాయుధధారిణియు, భోజనా
కాంక్షిణియు నై మహీతలగతం బగుదైత్యదేహంబు మెక్కుచుండెను.
సకలదేవతలు నొక్కటిగాఁ జేరి మేరుపర్వతముపై నాదైత్యశిరంబు
శాంతింపఁజేయుటయందు సప్రయత్నులై యుండిరి. అప్పుడయ్యా

శ్వరి సకలశ్రీపరమేశ్వరశ్రీహేత్వై యాదైత్యదేహాముత్ బహువర్షశ
బులవఱకును మహారణంబు గావించుచుండెను.

అప్పుడు రాహుశిరంబు దేవతలనుద్దేశించి "సురవరులారా! మీరు నాదేహమును భేదించి యందుగల యుత్కృష్టరసంబు నాక
ర్షింపుడు. అయుగ్మరసంబు వేఱైనంతనే యాదేహము భస్మీభూ
తం బైపోవును. కావున ముందుగ మీరాపని చేయుడు. ఈవృథా
శ్రమం బంతయు నెందులకు?" అని తెలియఁజేసెను. అమాట విని
దేవతలందఱును బ్రీతులై యారాహుశిరంబును గ్రీష్మగణమధ్య
బునఁ బ్రతిష్ఠించి యభిషిక్తంబు గావించిరి. ఆరాహువును గ్రీష్మవి
లాపంబు సంది ముదంబు గాంచెను. అనంతరము దేవతలవచనా
నుసారంబుగా వైశీశక్తియు నయ్యసురుని కళేబరంబును భేదించి దాని
నుండి సత్వరంబుగా నత్యుత్తమంబగు సుధారసంబు నాకర్షించి నీర
సంబగు నమ్మొండెమును భక్షింప నారంభించెను. అదేవి యగు నంబి
కాకాళరాత్రి, భద్రికాళి, మహాబలయనువివిధనామంబులచే బ్రకీర్తిత
యయ్యెను. అద్దేవి యాదైత్యదేహమునుండి సుధారసము నాకర్షించి
యొక్కచోఁ జేర్చెను. ఆరసంబు క్రమంబుగాఁ బ్రసరించి పృథివీనా
మంబున నదీసహితంబుగాఁ బరిణమించెను. అవశిష్టం బగురసంబు
నద్దేవి సేవించివైచెను. రాహుదేహారససముద్భూత యగు నాప్రవ
హానది శుద్ధావహంబగు సమృతజలంబుతోఁ బ్రవహించుచు రుద్రశక్తి
సమన్వితయై మహాప్రవాహంబుగ విరాజిల్లుచుండెను. అనదియందు
బహుగుణాఢ్యంబు లగుపంచసహస్రతీర్థంబులుగలవు. అందు సర్వదేవ
తాగణపూజితుండగు శివుండు స్వయంబుగ నివసించి యుండును.
దేవతలందఱును సంతుష్టులై వేఱువేఱుగా నానది కనేకవరంబుల
నొసంగిరి. దేవత లన్నదీమతల్లినుద్దేఁచి "ఓదేవీ! నీవు

యగుశంభుం డెట్లు జగత్పూజ్యుం డైయుండునో యట్లే నీవును బూజ నీయవయ్యెదవు గాక ! లోకహితంబుకొఱకు నీవిందు వసింపుము. ఓరసేశ్వరీ ! నీవు సకలజీవులకును సిద్ధిదాయినివై సర్వదా భూమండల మునఁ బ్రసిద్ధిఁ గాంచి యుండుము. నీనామకీర్తనంబును, నీస్తోత్రం బును, నీధ్యానంబును సకలాభీష్టప్రదంబు లగుఁగాక ! భక్తియుక్తులై సర్వదానీకుఁ బ్రణామంబు లర్పించువారు నీయనుగ్రహంబుచే సర్వా ర్థసిద్ధు లగుదురుగాక ! సనాతనులగు శివశర్మలింగ నిత్యసన్నిధానులై యుండుటచే నీస్థానంబునకు సివాసపురనామంబు ప్రఖ్యాతిం బగుఁ గాక నీవు గౌతమీగంగతో సంగమించిన యీస్థానము సర్వదేవ తాప్రియం బగుఁగాక. ఇందు స్నానదానాదికంబులు భుక్తిముక్తి ప్రద మంబు లగుఁగాక ! ఈక్షేత్రంబునందు మానవులకు దేవమనుష్యభంబు లగునభీష్టంబులుగూడ లభించుఁగాక ! " అని యనుగ్రహించి సకల దేవతలు నంతర్ధానులైరి. మహాదేవుండు పంపిన శక్తి యమృతమై యీవిధముగాఁ బ్రవరానదీనామంబున ప్రఖ్యాతిలాభముంగాంచెను.

—♦ వృద్ధాసంగమతీర్థము. ♦—

వృద్ధాసంగమతీర్థంబున వృద్ధేశ్వరుం డగుశివుండు ప్రతిష్ఠితుం డై యుండును. ఈతీర్థచరిత్రము పాపనాశకరంబైనది. పూర్వకాలం బున వృద్ధగౌతమనామంబున మహాతపుండగుమునీంద్రుం డుం డెను. ఆతఁడు గౌతమునకు మఱియొకపుత్రుఁడు. అమ్మునికుమారుండు బాల్యమునుండియు నాసికాహీనుండై యుండెను. అట్టివికృతరూప ముతోనే యాతఁడు జన్మించెను. కినుకమిగుగా వృద్ధగౌతముండు వైరాగ్యంబు గాంచి వివిధతీర్థక్షేత్రంబులకుఁ బర్యటనంబు గావింప నారంభించెను. నాసికావిహీనుండగుటచే నాతఁ డేగునపయొక్కనైనను

విద్యాభ్యాసంబు గావించుటకు సిద్ధపడియెను. శిష్యులగుమునికుమారులతోఁ గలసియుండుటకుఁగూడ నతండు లజ్జించెను. తండ్రియగు గౌతముం డాతనికి యజ్ఞసమయంబున నుపనయనంబు గావించెను. అనంతరము వృద్ధగౌతముండు మరలఁదీర్థసేవనంబునకు బయలుదేఱెను. ఈవిధముగాఁ బాలకాలము గడచెను. గాయత్రీమంత్రి మొక్కటియే యాతనికిఁ బరమవిద్యయై యుండెను. అంతకంటె నెక్కువేదాధ్యయనముగాని, శాస్త్రసమాలోచనముగాని యాతని కించుకంతయును సంప్రాప్తింపలేదు. నిత్యము నాతఁడు నియతవ్రతుండై యగ్నికార్యంబు గావించుచుఁ గేవలగాయత్రీమంత్రాభ్యాసంబువలన నామమాత్రబ్రాహ్మణుండై యుండెను. అగ్నినుపాసించుటవలనను, గాయత్రినిజపించుట వలనను నాతనిబ్రాహ్మణత్వము సురక్షితం బయ్యెను. విధ్యుక్తంబుగ నగ్నిదేవుని, గాయత్రీదేవిని నుపాసించుటవలన నాతనికిఁ గ్రమక్రమముగా నాయుర్వృద్ధి యగుచుండెను. ఆతనికిఁ బెండ్లి కాలేదు. అతనికిఁ గన్యనిచ్చుట కెవ్వరు నంగీకరింపకపోయిరి. ఆతఁడనేకపుణ్యవనంబులను, బుణ్యక్షేత్రములను, బుణ్యతీర్థములను దర్శించుచుఁ బ్రచారము చేయుచుండెను. అట్లాతఁడనేకాశ్రమంబులను గాంచెను.

ఇట్లు పరిభ్రమించుచు నాతఁ డొకప్పుడు హిమవన్నగంబునకుఁ బోయి యచ్చట వల్లీవిలపమాలినిమనోహరం బగు నొకగుహం గాంచి యందునివసింపవలయు నని యాలోచించుకొని యాగుహామధ్యంబునఁ బ్రవేశించి యందొక యుత్తమురాలగుకాంతం గాంచెను. అకాంత వృద్ధురాలును, కృశశరీరిణియు, శిథిలావయవయు, తపోనిరతయు నైయుండెను. ఆమె బ్రహ్మచర్యవ్రతంబు నవలంబించి విషయలాలసత్వమును బరిహరించి యాత్మనిష్ఠానంబున నేకాకిని యై నివ

సించి యుండెను. ముసిశ్రేష్ఠుం డగువృద్ధగౌతముం డామెను గాంచి నమస్కరించుట కుక్కుక్తుం డగుటయు నావృద్ధురా లాతని వారించి "మహాత్మా! నీవు నాకు గురుండవు. నేను నీకు నమస్కారార్హురాలను గాను. గురునిచే నమస్కారంబు నొందువాని యాయువును, విద్య యు, ధనంబును, కీర్తియు, ధర్మంబును, స్వర్గాదిఫలంబులును గూడ వినష్టంబు లైపోవును." అనిచెప్పుటయు వృద్ధగౌతముండు విస్మితుండై నిటలతటంబున నంజలి ఘటియించి "ఓమోభగవతీ! నీవు తపస్వినివి. అందుచే గుణజ్యేష్ఠురాలవు. మఱియు నాకంటె వయోవృద్ధురాలవు. అల్పవిద్యావంతుండను, అల్పవయస్కుండను, అల్పుండను నగునేను నీకు గురుండ నెట్లగుదును? నీ వట్లు భావించుట యుచితముగాదు." అనుటయు నావృద్ధురాలు "ముసీంద్రా! పూర్వము బుతుధ్వజుం డనునొకరాజు గుణవంతుండును, మతిమంతుండును, బలవంతుండును, ధర్మపరాయణుండు నైయుండెను. ఆతడొకప్పుడు మృగయాసక్తుడై యరణ్యంబునకు బ్రవేశించి యాగుహామధ్యంబుననే విశ్రమించి యుండెను. బుతుధ్వజుం డప్పటికి యువకుండును, విచక్షణుండును, సర్వకార్యదక్షుండును నైయుండెను. అప్పు డాతనిచెంత బహుపరివారంబును, వాహనాదులును బరివేష్టించి యుండెను. ఈగుహామధ్యంబున నున్నప్పుడు గంధర్వరాజసుహోత్ర యగునుశ్యామ యనునొక యచ్చరవెలంది యాతనిం గాంచెను. ఆరాజుగూడ నామెం గాంచి కామపీడితుం డయ్యెను. అయ్యప్సరోరమణియు నామహారాజుం గామించెను. ఓమహామతీ! అప్పు డయ్యిరువురకును బరస్పరసంయోగంబు గలిగెను. కామావసానంబున నారాజేంద్రుం డానుశ్యామ నచ్చట విడిచి స్వకీయంబగురాజధానికిం బోయెను. అనంతరము కాలక్రమంబున నానుశ్యామగర్భంబున నేను జన్మించితిని. ఓతపోధనా! మా

తల్లి న న్నీగుహామధ్యంబున నుంచి వెడలిపోవుచు ఁనాబిడ్డా! నీ విచ్చటినుండి మెచ్చటికిని బోవలదు. ఈగుహామధ్యంబునఁ బ్రవేశించుపురుషుఁడే నీకు భర్త కాఁగలఁడు.'' అనిచెప్పి స్వర్గానంబునకుంబోయెను. అప్పటినుండియు నే నీగుహాయందే నివసించియున్నాను. ఇంతకాలంబునకుఁ బురుషుఁడన్న నీవొక్కఁడవే యిచ్చటికి వచ్చితివి. ఇంతలోకుఁ బూర్వము నా కిచ్చట మఱి యెట్టిపురుషదర్శనమును గాలేదు. నా మాతృవచనంబును బట్టి నీవే నాకు భర్త వైతివి. ఓబ్రాహ్మణప్రవరా! నాతండ్రి యగుబుతుధ్వజుం డశీతిసహస్రవర్షంబులు రాజ్యపాలనంబు చేసి యిచటనే తపశ్చరణంబు గావించి స్వర్గంబునకుం బోయెను. అతనియనంతరమున నాభ్రాతకూడ దశసహస్రవర్షంబులు ధరణీతలంబు నేలి యాతండును స్వర్గప్రాప్తుండయ్యెను. నేను నాతండ్రిరాజ్యపరిపాలనకాలంబునుండియు నీగుహామధ్యంబుననే యున్నాను. నాకింకను వివాహము కాలేదు. నా కిప్పుడు తల్లిగాని, తండ్రిగాని యెవ్వరును లేరు. నాకు నేనే కర్తనై స్వతంత్రురాలనై యున్నాను. మఱియు నేను రాజకుమారికను. కావున నోవిప్రశ్రేష్ఠా! వ్రతచారిణిని. పురుషాస్థానిని నైననన్ను నీవు వరింపవలయును.'' అనిపోరుటయు వృద్ధగౌతముండు ఁఓభద్రా! నేను గేవలము వేయేండ్లవాఁడను. నీవు నాకంటె నెన్నియో వేలయేండ్లవయోధిక వైయున్నావు. నీమాటకు నే నేమి చెప్పఁగలను? నేను బాలకుఁడను. నీవు వృద్ధురాలవు. ఇట్టి మనయిరువురకును బరస్పరవైవాహికసంబంధము సంఘటనం బగుటయసంభవము.'' అనియెను. అప్పుడావృద్ధురాలు ఁమహాత్మా! యెట్లయినను నీవే నాకు భర్తగా నిర్దిష్టుండ వైతివి. ఇఁక నామనం బితరపురుషులవంకకుఁ బ్రసరింపఁజాలదు. నాకుఁ బరమేశ్వరప్రదత్తుండగు భర్తవు నీవే. నాప్రార్థనంబు నీ వన్యథాకరింపవలదు. ఏకారణంబుచే

ైన నిరపరాధురాలను, అనువ్రతను నగుననున్న నీవు పెండ్లియాడుట కిచ్చగింపనిచో నీసమక్షమందే యీక్షణంబున నాప్రాణంబులను విస ర్జించెదను. వాస్తవముగా నాశించినవస్తువు లభింపనప్పుడు మానవుల కు మరణమే మంగళకరమైనది. మఱియొకమాట నీ వాలోచించుకొ నవలయును. అనురక్తు లగువారిని విసర్జించుటవలనఁ గలుగుపాతకము నకుఁ బరిమితి లేదుసుమా!" అని చెప్పెను.

వృద్ధగౌతముఁ డామాట లాలించి "యోశోభనాంగీ! నాకు విద్య లేదు. తపస్సు లేదు. నేను గేవల మకించనుఁడను. విశేషించి వికృతాకారుఁడను. ఎట్టిభోగసుఖంబునకైనను నే నెట్లర్హుఁడను? కే వలము నావంటివాఁడు నీవంటికాంతకు యోగ్యవరుండు కాఁజాలఁడు. ఇదిగో! ఇటుచూడుము. నాకు నాసిక లేదు. విద్య లేదు. తపస్సు లేదు. నేను నిన్నుఁ గైకొని యేమి చేయఁగలను? కాని యొక్కమా టమాత్రము చెప్పఁగలను. ఎట్లయిన నెప్పటికైన సురూపంబును విద్యయు నాకు లభించినచో నప్పుడు నీవు చెప్పినట్లు చేయఁగలను" అనియెను. వృద్ధుఁడా లించుక యాలోచించి "యోమహాత్మా! నేను దపంబుచే సరస్వతీదేవిని సంతృప్తచిత్తుఁ గావించితిని. మతియు రూప వంతుఁ డగువరుణుండును, అగ్నిదేవుండును నాతపంబునకు బరితుష్టిం గాంచియున్నారు. కావున వాగీశ్వరియగుభారతీదేవి నీకు విద్యాదా నంబును, రూపవంతుండగునగ్నిదేవుండు సురూపంబును ప్రసాదింపఁ గలరు." అనిచెప్పుచు నావృద్ధుఁడాలు వాణీవిభావసులను ప్రార్థించి వారిమూలంబున వృద్ధగౌతముని విద్యారూపసంపన్నుఁ గావించెను. అప్పుడు వృద్ధబ్రాహ్మణుఁ డగుగౌతముండు విద్వాంసుండును, సుం దరుండును, గాంతిమంతుండును నై పరమానందంబున నావృద్ధురా లి పాణిగ్రహణంబు గావించి మనోహరణి యగునారమణితోఁగూడి

పరిపుల్లహృదయముతో నాగుహామధ్యంబున బహువత్సంబులు యజ్ఞ చోష్ణభోగంబుల ననుభవించెను. ఒకప్పు డావృద్ధదంపతులు ముదిత హృదయులై యాగిరిగుహాయందు నివసించి యుండగా విమలచేతస్కులగువశిష్ఠవామదేవాదిమహర్షులు సకలపుణ్యతీర్థపర్యటనంబు గావించుచు నచ్చటికి విచ్చేసిరి. వృద్ధగౌతముండు భార్యాసహితుండై యథాయోగ్యంబుగ వారికందఱ కతిథిసత్కారంబు గావించెను. అవచ్ఛినమహర్షులలో బాల్యభావాపన్నులును, యౌవనోన్మత్తులును, ప్రౌఢగర్వాంధులును నగుకొందఱు ఋషులావృద్ధకాంతను సుందరాకారుండగుగౌతమునిగాంచి యపహాస్యంబు గావింప నారంభించిరి. అప్పుడు మఱికొందఱఋషులు లక్ష్యపెట్టక గాంచి ఇదేమో వృద్ధురాలా! యీగౌతముండు నీకేమగును? ఓకల్యాణీ! యీతండు నీపుత్రుండో పౌత్రుడో నిజము చెప్పవలయును. మీవారిలోగొంద ఱీవిషయమును గూర్చియే నవ్వుకొనుచున్నారు. వృద్ధుండగుపురుషునకు యువతి విషస్వరూపిణి యగుగాని వృద్ధురాలికి యువకుడమృతస్వరూపుడే యగును. కాని యిట్లహో! యీతకాలమునకు నిష్టానిష్టంబులకుఁ బరస్పరానుకూలసాహచర్యము మేమిచ్చటఁ గన్నులారఁ జూడఁగలిగితిమి.'' అని యూపహసింపులమెఱపులనే కొందఱు ఋషు లిట్లు ప్రస్తావించిరి. తరువాత నమ్మహర్షులందఱును యథాయోగ్యంబుగ నాదంపతులవలన సత్కారంబులు గాంచి ప్రీతచేతస్కులై వెడలిపోయిరి.

అనంతరము మహాపాపిష్ఠులగునాదంపతులు మహర్షులవచనంబులు నాలించి తనుత్యజింపమొనరించి యుభయులును దుఃఖితులును లజ్జితులునుగూడ నైపోయిరి. అప్పుడు వృద్ధగౌతముండు మునిశ్రేష్ఠు డగునగస్త్యుని పాలికిం బోయి ఓ మహాత్మా! ఏతీ

క్షంబును సేవించిన సత్వరంబుగ సర్వశ్రేయంబులును, భుక్తిముక్తులను సంఘటితంబు లగునో యట్టిదివ్యతీర్థముంగూర్చి నా కెఱింగింపవలయును." అని ప్రార్థించుటయు నగస్త్యుండు "ఓవిప్రోత్తమా! నేను పూర్వము మహర్షులవలన విన్నవిషయమును జెప్పుచున్నాను. గౌతమితీరమునకుం బోయినచో నిశ్చయముగా సర్వాభీష్టంబులును సిద్ధింపఁగలవు. కావున నోమహాబుద్ధీ! నీవు పాపనాశిని యగుగౌతమితీర్థంబును సేవింపుము. నేను గూడ నీతో వచ్చెదను." అని యగస్త్యుండు చెప్పుటయు వృద్ధగౌతముఁడు వృద్ధురా లగుతనభార్యతోఁగూడ గౌతమితటంబునకుఁ బోయి సతీసహితుం డై తీవ్రతపంబు గావించి శంకరుని, విష్ణుదేవుని, గౌతమీగంగను బ్రసన్నులఁ గావించుకొని "యోశివా! యీవిశ్వంబునందు భున్నులగుమానవులకు మరు భూమియందలి మహాతటంబునుం బోలి పితృసహితుండ వగునీ వొక్కండవే శరణ్యుండవు. ఓకృష్ణా! అనావృష్టిదగ్ధంబు లగుసస్య సమూహంబులకు ఘనాగమంబునుంబోలి యీజగంబునందలి యుత్తమమధ్యమాధమంబులగు భూతబృందంబులకు సర్వార్థా నీవొక్కండవే తోపహారివి. మాతేయు నోగౌతమీ! నీ వమృతతరంగిణివై వైకుంఠమార్గమును భేదించుకొనివచ్చి యథోగతులును, నంతప్తులు నగు భూజనంబులకు నాశ్రయదాయినివై యున్నావు." అని ప్రార్థించుటయు శరణాగతదీనజనంబుల దుఃఖనివారిణి యగుగౌతమీదేవి సుప్రసన్నయై వృద్ధసహితుం డగుగౌతమునింగాంచి "యోవత్సా! నీవు నాసలిలంబులు కలశంబునం జేర్చి మంత్రపూతంబులుగఁ జేసి వివిధోపచారంబులచే నర్చించి నీసహధర్మిణి నభిషేకింపుము. అప్పుడు నీభార్య ప్రియయు, సురూపయు, సుగుణశరీరిణియు, సుభగయు, సులోచనయు, సులక్షణసంపన్నయు, సుకుమారిణియుఁ గాఁగలదు. అనఁ

తర మాసాహవతి యగు నీభార్య యిట్లే ని న్నభిషేకించినంతనే నీవు
ను సర్వలక్షణసంపన్నుండ వై కమనీయాకారుండవు కాగలవు."
అని యనుగ్రహించుటయు నాదంపతులు గౌతమీవచనానుసారం
బుగ నభిషిక్తులై సురూపప్రాప్తులైరి. అప్పుడు వారియభిషేకజలం-బు
లును నావృక్షరాలినామము ననుసరించి వృద్ధానామంబున విఖ్యాతం
బగు నొకమహావాహినియై ప్రవహించెను. అప్పు డాసమీపవాసు లై
లగుమహాత్ములాగౌతమనందనునకు వృద్ధగౌతమనామంబును నిచ్చిం
చిరి. అనంతరము ప్రత్యక్షస్వరూపిణి యగుగౌతమీగంగ ను ద్దేశించి
"యో దేవీ! నాపేరిటం బ్రవహించుచున్న యీవృద్ధగౌతమి నీతో
నెచ్చట సంగమించునో యాస్థానము సర్వతీర్థంబుల యంనును శ్రేష్ఠ
స్థానం బగుంగాక! అ స్థానతీర్థంబునం గావించిన స్నానదానహోమా
మాదికంబులు పితృగణంబులకుం బరమప్రీతికరంబులును, మానవు
లకు రూపసౌభాగ్యసంపత్కారణాంబులును, పుత్రపౌత్రప్రదంబులును,
ఆయురారోగ్యకరంబులును, కల్యాణజయపరిమోదిపరిపూర్ణకంబులు న
గుంగాక!" అని ప్రార్థించుటయు గౌతమీదేవి గౌతమపత్ని యగు
వృద్ధరాలివచనంబులకు. తథాస్తు" అని సమ్మతి నాలోంగించెను. అచ్చు
ట నావృద్ధగౌతమునిచే ప్రతిష్ఠిత మైనలింగమావృద్ధరాలి నామము
ననుసరించి వృద్ధేశ్వరాభిధానంబునం బ్రసిద్ధంబయ్యెను. ఆవృద్ధరా
లిలో నావృద్ధగౌతమున యాస్థానమునందే నభీష్టప్రాప్తి యయ్యెను.
అచ్చటి స్నానదానంబులు సర్వాభీష్టదాయకంబులు. అప్పటినుండియు
నాతీర్థంబునకు వృద్ధాసంగమం బనునామంబు గలిగెను.

—♦ కి లా తీ ర్థ ము ♦—

సువిఖ్యాతం బగు కిలాతీర్థము సర్వసిద్ధిప్రదమైనది. ఆతీర్థసేవ

నంబు గావించువాఁడు బ్రహ్మహత్యాదిపాపవిముక్తుఁడై ముక్తులగుదురు. వైవస్వతవంశంబునందుఁ బవిత్రచరిత్రుండగు ఇలుండను నరనాథుండు జనించెను. అతఁడు ధర్మయుక్తంబుగఁ బ్రజాపాలనంబు చేయుచు నొకనాఁడు బహుసేనాబలసహితుఁడై వేటకొఱకు వనంబునకుం బోయెను. వివిధవిహంగకలకలారావసమన్వితంబును, కుసుమితఫలితలతాతతియుండితంబును, బహుజంతుసమాకీర్ణంబు నగునయ్యరణ్యంబునఁ దిరుగుచున్నకొలఁది నన్నరనాథునకు వేటయాడనాసక్తి క్రమక్రమంబుగ వర్ధిల్లుచుండెను. అతఁడట్లు మృగయాసక్తుండై యసహాయుండై రాజపురుషులం గాంచి మీరందఱును రాజధానికి మరలిపోఁడు. నాపుత్రుండు రాజ్యపాలనంబునకు నియుక్తుఁడై యుండెనుగదా. మీరు పోయి కోశబలవాహనాదులను, సకలరాజకార్యంబులను యథావిధిగఁ బాలించుచుండుఁడు. ధీమంతుండగు నస్మిష్యంచను నమ్మంత్రిహితంబుగా రాజపత్నులను వెంటఁబెట్టుకొని తండ్రివలె మన్మందిరమునకుఁ బోవుంగాక ! నేను కొంతకాలము మృగయాశీలుఁడగునారణ్యకులను, వాజివారణాదిపరివారంబునుగూడి యీవనంబున విహరించివచ్చెదను. తక్కినవారందఱును రాజధానికిఁ బోవలయును.

అని యాదేశించుటయు నందఱును రాజాజ్ఞనంగీకరించి రాజధానికిం బోయిరి. అనంతర మిలుండు మెల్లమెల్లగాఁ బ్రయాణంబు సాగించి రత్నమయం బగుహిమాలయంబుఁ జేరి యందు నివసించియుండెను. అతఁడప్పుడు తానున్నచోటికి సమీపంబున నానారత్నచిత్రితం బగునొక సుందరకంబరమును దర్శించెను. అది సమన్వ్యండను నొకయక్షనాథునకు నివాసమై యుండెను. ఆతనికిఁ బతివ్రతయగు సమయనుభార్యగలదు.ఆతఁడొకొక్కప్పుడు ప్రియాసహితంబుగ మృగరూపముం దాల్చి యిచ్ఛవచ్చినరీతి విహరించుచు నొక్క

ప్పుడు నృత్యగీతాములం గావించుచు నవ్వనంబున విహరించుచుండెను. అయ్యాటలుండు మృగరూపధరుం డయ్యును సకలవిషయాభిజ్ఞుండై యుండెను. అందుచే నిలుం డాకందరము యక్షపాలితం బని యించుకంతయు నెఱుంగఁజాలఁ డయ్యెను. అందుచే నమ్మహీపాలుండు తన పరివారంబుతో రత్నఖచితంబగు నవ్విశాలగుహాప్రదేశంబు నాకర్మించుకొని యందు వసించి యుండెను.

అప్పుడు మృగరూపధరుండై యున్న యాయుండు రాజగావించిన యీయాయసంగతవ్యాపారముం గాంచి కుపితుండై "మహారాజగు నీయిలుని బలప్రయోగముచే నేను జయింపఁజాలను. ఒకవేళ బ్రాహ్మణత మనుకొన్నను నీతఁడు సామాన్యముగా నాశ్రమమును నాకు విమోచనట్లు తోఁచుటలేదు." అని యాలోచించుకొని ధనుర్ధరుఁడును, శూరులును, ఆప్తులగు నగు తనపరివారయుక్తులంగాంచి "మీరెల్లరును బోయి మదీయోత్తమంబగు నయ్యిలుం డిట్లయినను నామందిరమును వదలిపోవునట్టి యేర్పాటు గావింపవలయును" అని యాజ్ఞాపించుటయు రణదుర్మదులగుయక్షులు లారాజుచెంతకుం బోయి "ఓరాజా! నీవు మాగుహాగృహంబును విడిచిపొమ్ము! అట్లుపోకున్నచో యుద్ధంబునఁ బరాజితునిం గావించి పలాయితుని జేసెదము" అని చెప్పిరి.

ఇట్లుం డామాటలకుఁ గ్రోధావిష్టుండై వారితో మహారణంబు గావించి యందఱను బరాజితులం జేసెను. అతఁడు పదిదినంబులవఱకు నాగుహయందే నివసించి యుండెను. యక్షనాథుఁడు మృగరూపధరుండై మృగీరూపధారిణియగు భార్యతోఁ గలసి వనవాసంబు చేయుచుండెను. ఆతఁ డిట్లు హృతమందిరుండును, హృతపరివారుండును, వనగతుండునై చింతాక్రాంతస్వాంతంబునఁ దనపత్నియగు యక్షీణిం గాంచి "ఓప్రియా! మృగయానక్తుండును, దుష్టచిత్తుండు

నగునీరాజు మనగృహంబు నపహరించియున్నాఁడు. ఈతనికిఁ బ్రతీకారంబు గావించునుపాయంబేమైననాలోచింపవలయును. సకలమహీపాలురును బాపవ్యసనాసక్తులై రాజ్యవినాశంబు దెచ్చుకొనుచుందురు. నీవు మనోజ్ఞవారిపూరంబుఁ దాల్చి యాతని నెల్లయిన నుమావనం బుకడకుఁ దీసికొనిపొమ్ము. అవనంబునఁ బ్రవేశించినంతమాత్రమునఁ యాతండు స్త్రీయైపోవును. ఓభద్రా! ఇకార్యంబు నీవేచేయఁగలవు. నేను చేయఁజాలను. అట్లు నీవు గావించినవెనుక నీవు యక్షిణివయ్యెదవు. నేను నెప్పటివలె యక్షుండ నయ్యెదను" అనుటయు యక్షిణి "నాథా! ఉమావనంబున కాతని మరలించుకొని నీవేలపోఁగూడదు?" అని ప్రశ్నించెను. అప్పుడు యక్షుండు "ప్రియా! ఒకప్పుడు మహాదేవుండగుశివుండు గిరిజాసహితుండై దేవగణంబులతోఁ గూడి హిమాలయపృష్ఠ-బున విహరించుచుండెను. అప్పుడు పార్వతీదేవి యేకాంతముగా శంకరుం గాంచి "నాథా! రతివ్యాపారము గోపనంబు చేయుట స్త్రీజనంబునకు స్వభావము. కావున నీవు నాకొక సురక్షితం బగురహస్యపరిదేశమును దయచేయవలయును. అస్థానంబునకుమావనంబను నామంబు ప్రసిద్ధం బగుఁగాక! అచ్చటికి నీవును, గణేశ్వరుండును, గార్తికేయుండును, నందీశ్వరుండును దక్కఁ దక్కినవారెవ్వరు వచ్చినను స్త్రీలైపోవుదురుగాక!" అని ప్రార్థించుటయుఁ జందమాలి ప్రసన్నుండై సంకల్పమాత్రంబున నుమావనంబును గల్పించి యద్దేవికిఁ బ్రసాదించెను. కావునఁ బురుషుండ నగునే నచ్చటికిఁ బోవుట కవకాశము లేదు." అని చెప్పెను.

అమాట విని కామరూపిణి యగుయక్షిణి మృగరూపముం దాల్చి యిలుని కెదుట విహరింపఁ దొడంగెను. అసమీపమునందే యక్షుండును నిలిచి యుండెను. మృగయాసక్తచిత్తుం డగునిలుం డా

లేడిం గాంచి యశ్వారూఢుండును, ధనుర్ధరుండునై దానిని వెంబడిం చి పోయెను. ఆమాయలేడియు నాతని నలయించి యుమావనంబున కుఁ దీసికొని పోయెను. ఇలుం డావనంబునఁ బ్రవేశించినంతనే స్త్రీ మూర్తి యైపోయెను. అప్పుడు యక్షిణి మృగరూపమును బరిత్య జించి యథారూపము నాల్చి నెరయశోకవృక్షంబుచెంత నొకకొ మ్మపైఁ జేయి వైచి నిలువఁబడి యుండెను.

దివ్యాభరణభూషితయు, దివ్యవసనాలంకృతయు, దివ్యగంధా నులిప్తయు, దివ్యమూర్తియు, నగుయక్షిణి యట్లు కృతకృత్యయై య శ్వారూఢుండును, శ్రాంతుఁడునగు నమ్మహారాజుం గాంచి నవ్వుచు ''ఓయిలాదేవీ! నీవాఁడదాన వయ్యు నశ్వారోహణంబు గావించి యెంతిగా నెచ్చటికిఁ బోయెదవు? ఇట్లు పురుషవేషధారిణివై యెవ్వరి కొఱకన్వేషించుచున్నావు?'' అని ప్రశ్నించెను. మహారాజునిలుం డు యక్షిణి తెల్పినట్లు స్త్రీజనోచితం బగుసంబోధనము గావించినందు లకుఁ గ్రోధావిష్టుండై యీమెనడలించుచు ''నాలేడియేమైనది?'' అని ప్రశ్నించెను. యక్షిణి పకపక నవ్వుచు ''ఓయిలాదేవీ! ఇంకను జూచు కొనుట లేదా?'' అని పరిహసించుటయు నిలుండు కుపితుండై ధను వున బాణమును సంధించి యక్షిణిపైఁ బ్రయోగింప సంసిద్ధుఁడయ్యె ను. యక్షిణి మరల నెప్పటివలెనే ''ఓరమణీమణీ! నిన్ను నీవు బాగు గఁ జూచుకొని, బాగుగ గ్రహించుకొని తరువాత నామాటలయందు లి సత్యాసత్యములను బరీక్షింపుము'' అని పలికెను.

ఆమాట విని యిలుం డదరిపడి తనవక్షంబును బరీక్షించుకొని నిర్విణ్ణుండై ''ఏమిది! ఇట్లయిపోయితి నేమి?'' అని విచారించుచు యక్షిణిం గాంచి ''ఓసుభ్రతా! నీవెవ్వరు? నేనిచ్చటికి వచ్చి యిట్లు స్త్రీనైపోవులకుఁ గారణ మేమి? దయ యుంచి సర్వమును స్పష్టము

గా నెఱింగింపుము" అని వేఁడుకొనుటయు యక్షిణి "ఓరాజేంద్రా! నీవింతవఱకుఁ బ్రవేశించియున్న హేమాలయసుందరకందరము మా నివాసస్థానము. నాభర్త యక్షరాజగు సుమన్వ్యుఁడు. నీవు మానివా సము నాక్రమించుటచే నిన్ను యుద్ధంబున జయింపఁజాలక నేనిట్లు మృగరూపంబుఁ దాల్చి యియ్యుమావసంబునకు నిన్నుఁ దరలించుకొ ని వచ్చితిని. ఈయుమావసంబునఁ బురుషు లెవ్వరు ప్రవేశించినను స్త్రీలైపోవుదు రని మున్ను మహాదేవుండు నిర్దేశించి యుండెను. అం దుచే నీవిచ్చటికి వచ్చి స్త్రీత్వముం గాంచితివి. జరగినదాని కీఁక విచారించుటవలన లాభము లేదు. విచిత్రం బగుభవితవ్యతాగతివిలా సము లెవ్వరు గ్రహింపఁగలరు?" అనియెను.

ఆమాటలు విన్నంతనే స్త్రీరూపధారి యగు నిలుంపు భూమీ యశ్వమునుండి యిలాతలంబునం బడియెను. యక్షిణి యూరని లేవనెత్తి యుపచారంబులు చేసి యూఱడించుచు "ఓరాజా! నీవు స్త్రీవైపోయితివి. ఇఁక దీనికిఁ బ్రతిక్రియ యేదియును లేదు. ఎవ్వరును నిన్ను మరలఁ బురుషునిఁగాఁ జేయఁజాలరు. కావున నీవింతటినుండి స్త్రీజనోచితంబులగు నృత్యగీతాదివిద్యల నభ్యసించి రమణీరమణీయా లంకారములం బాల్చుచు, స్త్రీలాలిత్యములను, స్త్రీవిలాసములను గాంచి స్త్రీజనకర్తవ్యంబులను నిర్వర్తింపుచుండుము" అనిబోధించెను.

ఆమె యట్లు చెప్పుచుండఁగనే యిలునకు స్త్రీజనోచితంబులగు వేషభూషణాదులును, విలాసవిభ్రమాదులును విచిత్రంబుగా సంప్రా ప్తంబు లయ్యెను. అప్పు డిలుం డిలాదేవియై యక్షిణిం గాంచి శోక గద్గదస్వరముతో "ఓకల్యాణీ! దైవనియోగంబుచే నేనిట్లు తరుణి నైతిని. కాని నాకు భర్త యెవ్వరు? నేనిఁక నేమి చేయవలయును? నాకు మరలఁ బురుషత్వ మెట్లు లభింపఁగలదు? దుఃఖాస్పదాలనగు నా

యంచుఁ గనుఁగొంచి నాకుఁ దరణోపాయమును బ్రిబోధింపుము! ఆస్థల మున్దర్శించుటకంటె నధికం బగుపుణ్యం బేదియును లేదుగదా!" అని వేఁడుకొనుటయు యక్ష్మణి కరుణాంతఃకరణముతో "ఓశోభనాంగీ! ఈయుమావనంబునకుఁ బూర్వభాగంబున సోమనందనుం డగుబుధుని యాశ్రమంబు గలదు. అతఁడు నిత్యమును దనతండ్రియగు చంద్రుని సందర్శించుటకై యీమార్గముననే వచ్చుచుండును. అతఁడట్లు ప్రశాంతభావంబున వచ్చుచున్నప్పు డీవు నీరూపయౌవనవిలాసాదుల చే నాతనిం బ్రసన్ననిఁ గావించుకొనుము. అబుధునియనుగ్రహంబు వలన నీసర్వాభీష్టంబులును సిద్ధింపఁగలవు." అని యామె నూఱడించి యక్ష్మణి యంతర్హితయై నిజనివాసంబునకుం బోయి భర్తయగుయట్టు నకు సకలవృత్తాంతమును సవిస్తరంబుగ నెఱింగించెను. యట్టుం డంతయు నాలకించి సంతుష్టుం డయ్యెను.

ఇట నుమావనంబున నిలాదేవి యథాసుఖంబుగ నివసించి యుండి నృత్యగీతాదులచేఁ గాలక్షేపము చేసికొనుచుండెను. ఒకనాఁ డామె యతిలోకవిలాసంబుమెఱయ నృత్యము చేయుచుండఁగాఁ దండ్రి దర్శనంబునకుఁ బోవుచున్నబుధుఁ డారమణీమణిఁ గాంచి యాశ్చర్యముతో నామెచెంగటికిం బోయి "ఓసుందరీమణీ! నేను చంద్రనందనుండను. బుధుండను వాఁడను. నీరూపలావణ్యవిలాసంబులకుఁ బ్రేమించి వచ్చితిని. నీవు నన్ను భర్తగా నంగీకరించి మొల్లవిధంబుల నాపాణిగ్రియ వగుము" అని యార్తించెను. ఇలయు యక్ష్మణివచనంబులం బలుచుకొని యిరియే విధివిధానం బా నిశ్చయుమొనరి భక్తిపూర్వకంబుగ బుధు నభిషేకించుచు నాతనిపాణిగ్రహణంబున కంగీకరించి పరమానందభరితహృదయ యయ్యెను.

బుధుఁ డాసుందరీమణి నాశ్లేషోత్సవిఁగా బ్రియంబొంది స్వస్థానం

బుధకుం గొనిపోయి పరమప్రేమభావంబున నామెతోఁ గలసి సుఖానందంబుల ననుభవించుచుండెను. అయ్యిలాదేవియు నెల్లవిధంబుల భర్తయగుబుధుని బరితృప్తుం గావించుచుండెను. ఇట్లు చాలకాలంబు గడచుటయుఁ బరితుష్టహృదయుం డగుబుధుం డొకనాఁ డాసుందరీమణిం గాంచి "ప్రియతమా! నీసంసేవనంబులకు నేను సంతుష్టుండనైతిని. నీహృదయంబున నెట్టికోరిక యున్నదో తెలుపుము! తపోబలంబుచే నీయభీష్టం బెద్దియైనను దీర్చెదను. సంశయ మించుకంతయును లేకుండఁ గోరుకొనుము" అని యనుగ్రహించుటయు నిలాదేవి యాక్షణమునందే "మహాత్మా! నాకుఁ బ్రేమనుయుం డగునొకసుపుత్రునిఁ బ్రసాదింపవలయును." అని ప్రార్థించెను.

బుధుండామను బ్రసన్నహృదయుండై "ఓ పార్వతీశ్వరీ! అమోఘపరాక్రమండ నగునావలన నీగర్భమునందు క్షత్రియశ్రేష్ఠులసితుండును, లోకవిశ్రుతుండు నగునొకకుమారుండు జనింపఁగలఁడు. అక్కుమారుండు తేజంబుచే నాదిత్యుండును, బుద్ధిచే బృహస్పతియు, క్షమాగుణంబుచే భూమండలంబును, ధైర్యముచే విష్ణుదేవుండును, క్రోధముచే హుతాశనుండునై త్రిలోకపరిశోభితుండు గాఁగలఁడు. అతనిచేఁ జంద్రవంశంబు సుప్రతిష్ఠితంబు గాఁగలదు" అని యానతిచ్చెను. అంతఁ గొంతకాలంబున కయ్యిలాదేవిగర్భమునుండి గంభీరఘోషణంబు గావించుచు నొకసుపుత్రుం డుదయించెను. అక్కుమారుని జననసమయంబున స్వర్గలోకమం దంతటను జయధ్వనులు చెలరేగెను. అప్పుడు సకలదేవతలును, బ్రహ్మయు, బ్రహ్మర్షులును బుధాశ్రమంబునకు విచ్చేసి గభీరాకారుండు సేయుచు జనించిన యక్కుమారునకు పురూరవుం డని నామకరణంబు గావించి యనేకవిధంబుల నాశీర్వదించి చనిరి.

బుధుండును దనతనయుం డగుపురూరవుని శ్రద్ధతోఁ బుత్రోచితంబు లగు విద్యలన్నిం గథ్యయనంబు చేయించుచు సరహస్యం బగుధనుర్వేద మును సంపూర్ణముగ నభ్యసింపఁజేసెను. పురూరవుఁడును శుశ్రూషా చంచుఁడవలెఁ గళలతోఁ గూడఁ దానుకు దినదినప్రవర్ధమానుం డగు చుండెను. ఒకనాఁడు మహామతి యగుపురూరవుండు ఖిన్నవదనయై యున్నతల్లిం గాంచి యిట్లనియె హృదయకుసుందు విచార మున్నట్లు గ్రహించి వినయమధురభాషణంబులతో "అమ్మా! నాతండ్రియగుబుధుఁడు నీకుఁ బ్రియతముఁడై యుండెను. సర్వక్రియాసమర్థుండవగునేను నీకుఁ బుత్రుండనై యుంటిని ఇట్టినీకు మనస్తాపముఁ గలుగుటకుఁ గారణ మేమున్నది? దయ యుంచి యెఱిఁగింపవలయును." అని ప్రార్థించెను.

ఇలాదేవి కుమారునివచనంబు లాలించి "నాయనా! నీపుణ్యమునే వచించితివి. విబుధశ్రేష్ఠుం డగుబుధుని భార్యగను, సకలసుగుణాకరుండ వగునిన్నుఁ దనయునిఁగను బడయఁగలిగిన నేను ధన్యురాలనే. అయినను నాకుఁ బూర్వస్మృతి కలిగినప్పు డెల్ల నన్నొక్కదుస్సహదుఃఖ మాక్రమించుచుండును." అని చెప్పెను. పురూరవుం డామాట విని యదరిపడి "జననీ! ఆదుఃఖమునకుఁ గారణ మేమో తెలుపుము. నీదుఃఖనివారణంబు గావించుట కుమారుండ నగునా కవశ్యకర్తవ్యము గదా!" అనియెను. అప్పు డిలాదేవి "వత్సా! అది యతిగూఢ మగువిషయము. నీకేమని చెప్పఁగలను? చెప్పకుండ నెట్లోపిచారమునడఁగించుకొనఁగలను? శోకార్ణవ నిమగ్నులగుతల్లిదండ్రుల నుద్ధరించుటకు తనయునికంటె నన్యగతి యేదియును లేదుగదా!" అనుచుండఁగనే పురూరవుండు జననిచరణకమలంబులకు సాష్టాంగప్రణామం బాచరించి వినయవినమితుండై "తల్లీ! సర్వవిషయంబులను విస్పష్టంగ

నాకెఱింగింపుము." అని ప్రార్థించెను.

అప్పు డిలాదేవి యిక్ష్వాకువంశప్రశస్తియు, నావంశమునందుఁ దాను జనించుటయు, దనరాజ్యప్రాప్తియుఁ, దినకుసంతానము గలుగుటయు, వసిష్ఠుండు తనకుఁ బురోహితుం డగుటయు, తనకొకభార్య యుండుటయు, తనప్రాభవంబును, దాను మృగయాసక్తిచే వనంబునఁ బ్రవేశించుటయు, హిమాలయకందరంబునఁ బ్రవేశించుటయు, యక్ష విరోధంబును, యక్షిణీకారణంబున నుమావనప్రవేశంబు చేయుటయు నచ్చటఁ దనస్త్రీత్వప్రాప్తియు, బుధసమాగమంబును, మరల స్త్రీత్వం బునఁబుత్రప్రాప్తియు మున్నగువిషయంబులను పరస్పరంబుగా నందను నకెఱింగించెను.

అచరిత్రిం బంతయు నాలకించి కుమారుం డగపురూరవుండు విచారగ్రస్తహృదయుండై దీనస్వరంబున "అమ్మీ! నేనేమి చేయుదునుఁ? ఏమి చేసిన నీకు సంతోషముగా నుండును! ఈసంసారమునం దిట్లుం డుటయే నీకానందముగా నున్నయెడల దీనిని మరలఁ బరిత్యజింపఁ జేయుటకుఁ బ్రియత్నించుట యెందులకు? ఇది కాక నీకింకేదియైనఁ గోరిక యున్నచో నానతిమ్ము! నాశక్తి నంతను వినియోగించి నీయభీష్ట సంపాదనంబు గావింతును." అని చెప్పెను. ఇలాదేవి విచారముత్తో "కుమారా! నేను పూర్వమువలెనే మరలఁ బుంస్త్వముం గాంచి విపులం బగునారాజ్యమును గ్రహించి పూర్వపుత్రులను, నిన్నును రాజ్యాభిషిక్తులం గావించి కన్నులపండువుగాఁ గాంచవలయు నని యాసించుచున్నాను. తండ్రీ! నాసంతాన మగుమీ కనుకూలముగా దానధర్మములను, యజ్ఞయాగాదులను గావించి రాజ్య మంతయును మీచేతులయం దొప్పగించి ముక్తిమార్గముం జూచుకొనవలయు నని యపేక్షించుచున్నాను." అని చెప్పుటయుఁ బురూరవుఁడు "అమ్మా! నీకు

మరలఁ బురుషత్వము గలుగుట కేమియుపాయ మున్నదో నీవే చెప్ప వలయును. తపంబువలనఁగాని, మఱియేవిధంబుగఁగాని లభించునని నీకుఁ దోచిన దో నెఱింగింపవలయును. నాశక్తికొలఁదిని బ్రయత్నించి సాధించెదను.'' అనియెను. ఇట్లు కృతనిశ్చయుండై పలికినకుమారుం గాంచి యిట్లాదేవి ''పుత్రా! నీవు మాజనకునిచెంతకుం బోయి యీ విషయముంగూర్చి యాలోచింపుము. అతఁడు సర్వజ్ఞుఁడు. కావున నీకాతఁ డవశ్యముగ హితోపదేశము చేయఁగలఁడు'' అనిబోధించెను.

తల్లిమాట ననుసరించి యిలానందనుం డగుపుష్కరవుం డా క్షణమునందే తండ్రిచెంతకుం బోయి ప్రణామంబాచరించి యెల్లవృ త్తాంతంబు నాతనికి నివేదించి కర్తవ్యోపాయము నుపదేశింపవలయు నని ప్రార్థించెను. అప్పుడు బుధుండు నవ్వుచు ''కుమారా! మహారా జగునిలుని ప్రభావమును నేనెఱుంగుదును. అతఁ డేవిధముగా నిలా దేవి మైపోయెనోకూడ నెఱుంగుదును. ఉమావనప్రవేశముంగూర్చి యు, నీశ్వరాజ్ఞంగూర్చియు నేనెఱుంగుదును. ఈశాపమోక్షణంబున కుమాశంకరుల యారాధనంబుకంటె సన్మార్గాయం బేదియును లేదు. వారియనుగ్రహమువలననే యిలకు మరలఁ బురుషత్వము లభింపవల యును.'' అని బోధించెను. పుష్కరవుండు తండ్రియుపదేశంబును గ్ర హించి ''తండ్రీ! నేనీచరాచరవిశ్వంబునకుఁ బితరులగు గౌరీశంకరుల నారాధించెదను. ఏతెఱంగువలన నెట్టిపుత్రసేవనంబువలన నాకు వారి సందర్శనము లభించునో యానతీయవలయును'' అని ప్రార్థించెను.

అప్పుడు బుధుండు కుమారునుద్దేశించి ''వత్సా! అట్లయినచో నీవు గౌతమీతీరంబునకుం బొమ్ము. అచ్చట నిరంతరమును శివుండు శివాసహితుండై విరాజిల్లుచుండును. శ్రీమంతుఁడును, శాపహంతయు వరప్రదాతయు నగుసద్దేవుని నీవచ్చట నారాధింపుము'' అని యుపదే

శించుటయుఁ బురూరవుండు ముదితహృదయుండై తండ్రికి వందనంబు చేసి యాతనికడ సెలవు గైకొని జననీపుత్రస్వాంబును గోరి తపంబు గావింపవలయు ననుతమకముతో గిరివరంబగు హిమనంతంబునకును, భూజ్యాలగుతల్లికిని బ్రణామంబులు గావించి యనుజ్ఞనడసి గౌతమీతటంబునకుఁ బ్రయాణంబు గావించెను. ఇలాదేవియును, బుధుండును గూడ నాతనివెనుకనే బయలుదేఱి పోవుచుండిరి కొంతకాలంబునకుఁ బురూరవుండు గౌతమీ జేరుకొని యాపావనసలిలంబులయందవగాహనంబు చేసి స్నానాంతంబున నియతచిత్తుండై దేవదేవుండగు శంకరునింగూర్చి స్తోత్రపాఠంబులఁ గావింప నారంభించెను. అతనితోఁ గలసి యిలయు, బుధుండునుగూడ నిట్లు స్తోత్రము చేయఁదొడంగిరి.

"స్వశరీరసంజాతంబగు కుంకుమకాంతిచే హేమసుందరవిగ్రహంబులవలెఁ బ్రకాశించునట్టిరుద్రులచే నిత్యారాధితులగునట్టియు జగంబున కంతకును రక్షకులగునట్టియు దేవదేవులగు నుమాశంకరులు నాకు శరణ్యులగుదురుగాక" అని బుధుండు ప్రార్థించుటయు నిలాదేవి—"ఈజగంబునఁ దాపత్రయవానలదగ్ధులైన జీవులెవ్వరిఁ జింతించినంతమాత్రమున సుఖలాభంబు నందుదురో యట్టిశంకరీశంకరులు నాకు శరణ్యులగుదురుగాక! ఓదేవదేవా! మహేశ్వరా! నేనార్తురాలను. నామనంబు నిత్యపరితప్తం బగుచున్నది. ఈజగంబునఁ గ్లేశాదులనుండి జీవుల నుద్ధరించుటకు నీకంటెఁ గర్తలింకెవ్వరును లేరు. పుణ్యమయంబులును, శరణ్యంబులు నగు నీచరణకమలములు నాకు దిక్కగుగాక" అని ప్రార్థించెను. అనంతరము పురూరవుండు "ఎవ్వరిప్రభావముచే నీవిశ్వం బంతయు నావిర్భూతంబై యంతంబున సర్వంబు నెవ్వరియందు విలీనం బగుచుండునో యట్టియుమామహేశ్వరుల చరణసరసిజంబులు నాకు శరణంబు

లగుఁగాక ! ఓవిశ్వేశ్వరాద్యా ! విశ్వాత్మకా ! నీవు నాకుఁ బ్రసన్నుండవగుము. తొల్లి వివాహసమయంబున దేవప్రీతిగణంబులచేఁ బ్రార్థితుండవై నీవు ప్రీతిపూర్వకముగా నేదేవిపాదములను గ్రహించితివో యట్టి విశ్వజననిపాదకమలములు నాకాశ్రయంబు లగుఁగాక ! " అని ప్రార్థించెను.

అప్పుడు దేవదేవి యగుశ్రీదేవి ప్రసన్నయై " వత్సా ! పురూరవా ! నీవు కృతకృత్యుండవైతివి. మీయెల్లరకును మంగళంబగుఁగాక ! మీయభీష్టంబులు దేవమర్షభంబు లైనను మీకుఁ బ్రసాదించెదను. ఏమికావలయునో యెఱింగింపుఁడు " అని యనుగ్రహించుటయుఁ బురూరవుండు " ఓయాచిక్యా ! ఇభుండనుమహారాజ నీసమయం బెఱుంగక నీవనంబునఁ బ్రవేశించి స్త్రీయైపోయెను. ఓసురేశ్వరీ ! నీవాతని యపచారమును క్షమించి యెప్పటివలె నాతనికిఁ బురుషత్వము లభించున ట్లనుగ్రహింపుము. " అని వేఁడుకొనియెను. అప్పుడు భవాని శివునివంకఁదిలకించి యాతనియభిప్రాయముం గైకొని " తథాస్తు " అనియెను. ఈశ్వరుండును దేవివచనంబు ననుసరించి " ఈయిళాదేవి గౌతమీసలిలంబుల స్నానంబు గావించినంతనే మరలఁ బుంస్త్వంబు నందఁగలదు. " అని యానతిచ్చెను.

బుధసహధర్మిణి యగునిళాదేవి యాక్షణమునందే గౌతమీజలంబులఁ బ్రవేశించి స్నానంబు గావించినంతనే యామెశరీరమునుండి యొకజలపిశాచము వినిర్గతం బయ్యెను. అప్పు డామెకు సంప్రాప్తించిన నృత్యగీతాదికళలును, స్త్రీసహజవిలాసవిభ్రమాదులును గూడ నాపిశాచముతోఁ గలసి గౌతమీజలంబుల విలీనము లయ్యెను. అపావనసలిలంబునుండి నృత్య, గీత, సౌభాగ్య యనుమూఁడునదులు పాదుర్భూతంబు లయ్యెను.

అపుణ్యనదీత్రయమును గోదావరీజలంబుగఁ గలసిపోయెను. అస్థలంబున మూఁడు పుణ్యసంగమతీర్థములు ప్రతిష్ఠితంబు లయ్యెను. అసంగమత్రయంబున స్నానదానాదులంగావించువారికి స్వర్గఫలప్రాప్తి యగును. ఉమామహేశ్వరానుగ్రహంబున నిర్ధనుఁడు మరలఁ బుణ్యత్వంబు గాంచి మహాభ్యుదయంబుకొఱకు నచ్చట నొకయశ్వమేధ యాగంబు గావించెను. ఆయజ్ఞంబుకొఱకుఁ బురోహితుండగు వసిష్ఠుండును, భార్యాపుత్రాదులును, అమాత్యులును సేనలును, పరిజనులును నుండ నచ్చటికి విచ్చేసిరి.

అయ్యిళుండు దండకారణ్యంబునఁ జతురంగబలయుతంబగునొక రాజ్యమును స్థాపించెను. ఇళానగరము దానికి రాజధానియై యుండెను. అతఁడు తనపుత్రులకందఱకును సూర్యవంశీయమానుసారంబుగఁ బట్టాభిషేకంబులు గావించి యనంతరమునఁ దనస్త్రీత్వమునందు జనించినపుత్రుండగు పురూరవుని జంద్రవంశక్రమంబున నభిషిక్తుం గావించెను. ఆపురూరవుండుచంద్రవంశంబున కాదిపురుషుండైసుప్రసిద్ధుండును, శ్రీమంతుండు నగు సార్వభౌముం డయ్యెను. ఇళునిపుత్రులందఱికంటె నాతఁడే బుద్ధిమంతుండును, శ్రేష్ఠుండు నయ్యెను. అయ్యిళుండు యజ్ఞానుష్ఠానంబు గావించినట్టియు, నాతనియిరువెగలపుత్రులకును సమ్మేళనంబు గూర్చినట్టియు, యక్షిణీదత్తంబు లగునృత్యగీతసౌభాగ్యములు నదీరూపంబులై గౌతమియందుఁ గలసినట్టియు దివ్యస్థలంబులయం దుభయతీరంబులను షోడశసహస్రపుణ్యతీర్థంబులుత్పన్నంబు లయ్యెను. అచ్చట నిళేశ్వరనామంబున నొకశివలింగము విరాజిల్లుచుండును. ఆసకలతీర్థంబులయందలి స్నానదానంబులును సర్వయజ్ఞఫలప్రదంబు లగును.

—♦ చక్రతీర్థము ♦—

చక్రతీర్థము బ్రహ్మహత్యాదిమహాపాతకవినాశకరమైనది. ఆతీర్థమునందలి చక్రేశ్వరుని యనుగ్రహంబున విష్ణుదేవుండు చక్రిలాభంబు గాంచెను. అట్టిస్థానమునందుఁ జక్రి చక్రార్థమై శంకరు నారాధించుటచేతనే దానికిఁ జక్రతీర్థం బను నామము గలిగెను. ఆతీర్థనామస్మరణమాత్రంబుననే పాపనాశనం బగును.

పూర్వకాలంబున దక్షుండు యజ్ఞారంభంబు గావించుటయు సకలదేవగణంబులు నమ్మఖశాల కేతెంచి యుండిరి. కాని దక్షుండు తనయల్లుండగు మహేశ్వరునియందు దోషారోపణంబు గావించి యూతని హవ్యాగంబున కాహ్వానింపలేదు. దాక్షాయణి యగు సతీదేవి తనతండ్రి యజ్ఞంబు చేయుచుండుటయును, గోపముచే దన్నును దన భర్తను చివకుండుటయే కాక యనేకవిధముల నిందించుటయును సహాల్యవలన విని మిగులఁ గుపితయయ్యెను.

ఆదేవదేవి తనపతిదూషణమును సహింపఁజాలక కోపావేశవివశయై "జనకునకు సర్వనాశంబు గావించెదను. పాపాత్ములను నేసెంతమాత్రమును క్షమింపఁజాలను. పతినింద నాలకించియు సహించియుండువారి పాపంబున కవధి యున్నదా? పతి యెట్టివాఁడైనను నాతఁడే సతులకుఁ బరమగతి. అట్టిశ్రీ జగచ్చరగురుండును, సకలలోకజనకుండును, మహాదేవుండు నగునానాథునిఁగూర్చ నిందావాక్యముల నాలకించిన నాకీదేహముతో నిమిత్త మేమున్నది? కావున నేనెట్లను దేహత్యాగంబు గావించి తీరెదను." అని నిశ్చయించుకొని కోపానలప్రజ్వలితహృదయముతో భక్తయజ్ఞవాటంబునకుం బోయి యందుఁ జానుఁను జనకునిచే నవమా

నితనై శిష్టైకప్రాణయగునద్దేవి యోగబలంబుచే దేహత్యాగంబు గావించెను.

ఆఘోరవార్తను మహేశ్వరుండు నారదునివలన నెఱింగి సతీ పరిచారిక లగుజయవిజయులం గాంచి "సతియెన్నటనున్నది?" యని ప్రశ్నించెను. వారు శోకగద్గదకంఠములతో నెల్లవృత్తాంతమును విన్న వించిరి. అప్పుడు మహేశ్వరుండు క్రోధోజ్జ్వలుండై భయంకరభూత గణంబులచేఁ బరివృతుండై దక్షయజ్ఞవాటంబునఁ బ్రవేశించి యజ్ఞపరి కరంబులన్నియును విధ్వస్తంబులుగాఁ జేయఁదొడంగెను. ఆయాగశాల యంతయు సకలదేవతలతోడను, సకలబ్రాహ్మణగణంబులతోడను నిండియుండెను. యజమానుం డగుదక్షుండు పరిశుద్ధభావముతో యజ్ఞరక్షణంబు గావించుచుండెను. మహాతపస్వులగువసిష్ఠాదిమహర్షు లచ్చటికి విచ్చేసి యుండిరి. ఇంద్రాదిదేవతలును, వసుగణంబులును జతుర్దిశలయందును రక్షోనియుక్తులై యుండిరి. ఋగ్యజుస్సామగ నం బులును, స్వాహాకారవంబులును యాగభూమియందంతటను మాఱు మ్రోగుచుండెను. శ్రద్ధ, తుష్టి, శాంతి, లజ్జ, భూమి, అంతరిక్ష, శర్వరి, క్షాంతి, ఉష, ఆశ జయ, మతి మొదలుగాఁగలదేవీమూర్తులు ను, మఱియు నితరదేవీమూర్తులును యజ్ఞస్థలము నలంకరించియుండిరి. అమఖమంటపమును విశ్వకర్మ నిర్మించియుండెను. సురభి, నందిని, కామదోహిని, కామవర్షిణి మున్నగుధేనుగణంబులచే నయ్యజ్ఞక్షేత్ర ము సర్వాధికసమృద్ధిసంపన్నంబై యుండెను. కల్పవృక్ష, పారిజాత, కల్పలతాదులును, మఱియు నుత్తమంబు లగుసకలోపస్కరవస్తువులు నందు నిండి యుండెను. ఇంద్రుండును, పూషుండును, విష్ణుండును స్వయము గా నయ్యజ్ఞమును సంరక్షించుచుండిరి. యాగశాలయందెల్లయెడలను

"వడ్డింపుము ! భజింపుము" అనునాదరవాక్యములు ప్రతిధ్వనించుచుండెను.

మొట్టమొదటనే భద్రకాళీసహితుండగువీరభద్రుండు దయ్యజ్ఞశాలయందుఁ బ్రవేశించెను. తరువాతఁ గోధోజ్జ్వలుండగు పినాకపాణి భూతగణపరివేష్టితుండై ప్రవేశించి యజ్ఞధ్వంసంబు గావింపనారంభించెను. అప్పు డాహవమథగణాబుల వికృతవిజృంభణాంబువలన మఖశాలయు దంతేతను మహాసంక్షోభముదయించెను. కొందఱు పాఱిపోవుచుండిరి. కొందఱు మహాదేవునిం జేరి పార్థించుచుండిరి. వేఱొకకొందఱు కోపావేశముతోఁ శంకరు నెదిరించుచుండిరి. ప్రమథులందఱును యజ్ఞధ్వంసంబు గావించుచుండుటం గాంచి సహింపఁజాలక మహాకోపముతోఁ బూషుండు మహాదేవు నెదిరించి విక్రమించుటయు శంకరుం డాతని దంతంబులను భగ్నంబులుగాఁ జేసివైచెను. అట్లే యింద్రుండును నీశ్వరునిచే విశాతితుం డయ్యెను. వీరభద్రుండు భగుని కన్నులను బెరికివైచి దివాకరునిబాహుద్వయముం బట్టుకొని లాగి యాతని గిరగిరఁ ద్రిప్పి దూరముగా విసరివైచెను.

అప్పుడు సకలదేవతలును జక్రధరునిశరణంబు గోరి "ఓగదాధరా ! నీవీభూతనాథునిభయంబునుండి మమ్ముద్ధరింపుము ! మహేశ్వరానుచరుం డగునీరఁడెవ్వఁడో గాని ప్రమథనాయకుండై వచ్చి వైష్ణవం బగునిమ్మహాపఖంబునంతను విధ్వంసంబు గావించుచున్నాఁడు. నీవు రక్షింపకున్నచో నిఁక మాకు వెట్టి శరణ్యంబును లేదు" అని ప్రార్థింపులయు విష్ణుదేవుండు భూతనాథునివైఁ జక్రప్రయోగంబు గావించెను. వోడనే భూతవరి యాచక్రంబును ద్రుంగివైచెను. ఇట్లు విష్ణుదేవునిపుదగ్ననాయుధంబు విజితం బగుటయు లోకపాలకు లందఱును భీతిల్లి శలాయితు లైపోయిరి.

అప్పుడు దక్షప్రజాపతి మహాదేవుని సన్నిధికిం బోయి "ఓశం కరా! సోమేశ్వరా! సర్వజ్ఞా! నీకు జయం బగుఁగాక! కల్యాణ కరుండవు, కాలాత్మకుండవు నగునీకు నమస్కారము. ఓనీలకంఠా! నీ వాదికర్తవు. బ్రహ్మప్రియుండవు. బ్రహ్మస్వరూపుండవగునీకు వంద నము. ఓత్రిధామా! పరమేశ్వరా! త్రినేత్రా! త్రిమూర్తి! నీకుఁ బ్రణామము. ఈత్రిలోకంబులకును నీవాధారుండవు. కామదాతవుం వేదాంతవేద్యుండవు. పరమాత్మస్వరూపుండవగునీకు మ్రొక్కెదను. యజ్ఞస్వరూపుండవు, యజ్ఞధాముండవు, యజ్ఞదాతవు, హవ్యవాహ నుండవు, యజ్ఞహర్తవు, యజ్ఞఫలదుండవు నగునీవు నాకు శరణ్యుండ వగుము. ఓశరణాగతవత్సలా! జగన్నాథా! నన్ను రక్షింపుము. ప్రభూ! నీవు భక్తులకును, అభక్తులకుఁగూడ వత్సలుండవు. కాపున నాకు రక్షకుండ వగుము!" అని యనేకవిధంబులఁ బ్రార్థించెను.

అప్పుడు పరమకారుణికుండును, సర్వభూతాత్మకుండును మం గళనిదానుండనగుభగవానుండు ప్రసన్నుండై దక్షునిప్రార్థనానుసారం బుగా నాతనియజ్ఞంబు సర్వసంపన్నంబైనయట్లనుగ్రహించి యాతనికి యజ్ఞఫలంబును బ్రసాదించి భూతగణంబులతోఁగూడ నంతర్హితుం డయ్యెను. యజ్ఞార్థమై యచ్చటికి విచ్చేసిన దేవర్షిగణంబు లెల్లరును దమతమనివాసంబులకుం బోయిరి.

అనంతరము కొంతకాలంబునకు దేవదానవులకుఁ బరస్పరక లహంబు సంభవించుటయు దేవతలు భయభ్రాంతులై యేమియుం జేయఁజాలక జనార్దనుం డగుశ్రీపతింగూర్చి "ఓజగన్నాథా! బ్రహ్మేం ద్రాదులు నీకరుణాకటాక్షలేశముం గోరి బహుకాలంబు తపంబు చేయుచుందురు. శ్రీదేవి నీపాదకమలనిరతయై యున్నది. నీవు బ్రహ్మ భూతుండవు. ఈత్రిలోకంబులయందును గరుడవాహనుండ వగునీకంటె

రక్షకు లింకొక్కరు లేరు. నీకు సమానులు గాని, నీకంటె నధికులు గాని యెవ్వరును లేరు. దయామయుండ వగునీవీ మహాభయంబునుండి సంరక్షింపుము.'' అని ప్రార్థించుటయు శంఖచక్రగదాధరుం డగు భగవానుండు ప్రసన్నుండై ''ఓదేవతలారా! మీయభీష్టమేమో తెలుపుడు!'' అని యనుగ్రహించెను. అప్పుడు సురవరు లందఱు నేకవాక్యముగా ''మహాత్మా! ఇప్పుడు మాకు సంప్రాప్తించిన యతి తీవ్రంబగు దైత్యభయంబునుండి మమ్మునుద్ధరింపుము'' అని వేఁడుకొనిరి.

వారిదీనాలాపంబుల నాలకించి కృపాళుండగు విష్ణుదేవుం డిం దుమక యాలోచించి ''సురవరులారా! నేనేమి చేయుదును! నాచ క్రాయుధమును శంకరుండు గ్రసించివైచెను. ఇట్టిస్థితిలో మీకును దైత్యపీడనంబు సంఘటిల్లినది. మంచిది. ఇప్పటికి మీమీనివాసం బులకుఁ బొండు! మీకు భద్రం బగునట్టి యుపాయ మాలోచించెదను'' అని ప్రబోధించి వారిని బంపివైచి గోవిందుండు గోదావరీతీ రంబునకుఁ బోయి చక్రసంపాదనార్థమై యచ్చట శంకరునింగూర్చి తపంబు చేయ నారంభించెను. అతఁడు నిత్యమును సహస్రసునర్ణకమ లంబులతో భక్తిపూర్వకంబుగా భవానీశ్వరునిఁ బూజింపఁదొడఁగెను. నారాయణుఁ డొకనాఁడట్లు నాగకేయూరుఁడగు నగజామనో నాథునిఁ బూజించుచుండఁగా సహస్రకమలంబులలో నొకకుసుమంబు గానరాదయ్యెను. అప్పుడు కమలాక్షుండగు కమలామనోహరుఁ డన్యోపాయంబు లేక తనచేతోజాతనంబు గావించి యగ్ర్యంబును గావించి సహస్రకమలాన్వితంబగు నయ్యగ్ర్యమును ధ్యానాంతంబున మహాత్మునకు సమర్పణంబు గావించుచు ''ఓదేవదేవా! సర్వాంత ర్యామివగునీకు సకలజీవహృదయంబులును విదితంబులైయుండును. సకలజీవులకును నీవే కర్తవును, శరణ్యుండవు నైయున్నావు. దయాభిం

డవును లోకరక్షకుండవు నగునిన్ను నేను వేఱుగఁ బ్రార్థింపనక్కఱ లేదు. సర్వదేవతాప్రియంబగు నాయభీష్టమును సఫలంబు గావింపుము." అని ప్రార్థించెను.

అప్పుడు పరమేశ్వరుండు భవానీసహితుండై యూపద్మాక్షునకు సాక్షాత్కరించి యూతనిఁ బరమాదరంబున గాఢాలింగనంబు చేసికొని "మహాత్మా! త్రొల్లిటివలెనే నీనయనంబు ప్రకాశమానంబగుఁగాక! నీచక్రంబు మరల నీకు లభించుఁగాక!" అని యింకను ననేక వరంబులను బ్రసాదించెను. అనుమయంబున సకలదేవతలు నచ్చటికేతెంచి హరిహరులను, సరిద్వర యగు గౌతమిని ననేకవిధంబుల సన్నుతులం గావించిరి. అప్పటినుండియు నాక్షేత్రమునకుఁ జక్రతీర్థం బను నామము గలిగెను. ఈతీర్థమాహాత్మ్యశ్రవణము సర్వపాపవినాశకమైనది. ఈతీర్థంబునందు స్నానంబును, దానంబును, పితృతర్పణాదులను గావించువారు సర్వపాపవిముక్తులగుదురు. అట్టివారు తమపితృదేవతలతోఁగూడ స్వర్గలోకసుఖంబులం గాంతురు. చక్రాంకితంబగు నాతీర్థ మిప్పటికిని దర్శనీయం బగుచున్నది.

పిప్పలతీర్థము.

పూర్వకాలంబున గుణాఢ్యుండగుదధీచి యనునొకమునివరుండు గలఁడు. అతనిదేవి యగుగభస్తిని కులీనయుఁ బతివ్రతయునై యుండెను. ఆమెకు బడబ యను మఱియొకనామము గలదు. దధీచి గార్హస్థ్యధర్మనిరతుండై పరోపకారంబును నగ్నికార్యంబులఁ దీర్చుచు నియమవ్రతుండై యుండెను. అతఁడు భాగీరథీతీరంబున నాశ్రమంబు నిర్మించుకొని సహధర్మిణీసహితుండై నిత్యంబును గతోదకక్షేత్రంబు గావించుచుండెను. ఆతఁడు నిత్యముసు దేవార్చనంబును, నతిథిసేవయు యథావిధిగ

నిర్వర్తించుచు సర్వగుణసంపన్నుండై రెండవయగస్త్యుండునుంబోలి విరాజిల్లుచుండెను. ఆతనితపఃప్రభావముచే విపత్తులగుదైత్యులయ్యాశ్రమప్రదేశంబునఁ బ్రవేశింపఁజాలకుండిరి.

ఒకప్పుడు రుద్రులు, ఆదిత్యులు, అశ్వినీకుమారులు, ఇంద్రుఁడు, విష్ణుదేవుఁడు, యముఁడు, అగ్నిదేవుఁడు మొదలగుదేవతలందఱును మహారణంబున దానవులను బరాజితులం గావించి పరమానందపులకితశరీరులై, మరుద్గణసన్నుతులై మునిశ్రేష్ఠుండగుదధీచియాశ్రమంబున కేతెంచి యాతనికిఁ బ్రణామంబు గావించిరి. దధీచియుఁ బ్రహృష్టహృదయుండై భార్యాసహితంబుగ నాదేవతలనందఱను వేఱువేఱుగా సత్కృతులం గావించి కుశలప్రశ్నంబు చేసెను. దేవతలును సమస్తసిద్ధులై యమ్మునివరునకుఁ బునఃపునఃప్రణామంబులు గావించుచు సంతుష్టచిత్తములతో "ఓబ్రహ్మర్షిశేఖరా! భూలోకకల్పకప్రతిమానుండగు నీవంటిసంయమీంద్రుండు మాయెడలఁ బ్రసన్నుండై యుండగా మాకింకొకంబున దుర్లభంబులగునభీష్టంబు లేమియుండును? తపోనిధీ! ఈజగంబున తీర్థస్నానంబును, భూతదయయు, మీవంటిమహాపురుషుల సందర్శనంబును జేహాచారులకుఁ బరమఫలదంబులైయుండును. మునీంద్రా! నీవు మాకుశలం బడిగితివిగానఁ జెప్పుచున్నాము. మేము దానవులనందఱను జయించి యందలిమహావీరులనంతఁబనుఁ వధించి విజయోత్సాహముతో నీయాశ్రమంబునకు వచ్చియుంటిమి. ఓబ్రహ్మవిద్వరా! నీసందర్శనమువలన మేమెంతయుఁ బరితృప్తులమైతిమి. విశేషించి మాకిక నాయుధంబులతోఁ బ్రయోజన మేమియునులేదు. వీనిని నిత్యమును వహించుటవలన భారమే గాని యెట్టియుపయోగంబును లేదు. కావున నీయాయుధంబుల నెచ్చటనైన దాచికొనవలసియున్నది. కాని మాకట్టిసురక్షితస్థానం బేదియు నగపడుట లేదు.

వీని స్వర్గమందుంచితిమేని శత్రుపు బగురాక్షసు లతింగి యిట్లయిన నపహరింపఁగలరు. రసాతలమందుంచినను నపహరించుటకు వారి కవ కాశమే యుండును. ఓమానసీయా! ఇన్నియు నాలోచించుకొని చా నవాగమ్యం బగునీయాశ్రమంబున మాయాయుధంబులన్నిటిని దాఁ చికొనిపోవలయు నని వచ్చితిమి. ఇటనుంచినచో నిఁక మాకట్టిభయ శంకయు నుండదు. నీప్రభావంబుచే సురక్షితం బగునియ్యాశ్రమంబు ను రాక్షసులు తేరిచూడ్డనైనఁజాలరు. ఇక్కాలంబున నీవంటితపోధ నుం డెవ్వండును లేఁడు. ఓబ్రహ్మర్షిశిరోమణీ! మేము శత్రువులను జయించితిమి. దానవులెల్లరు నిదివఁ జేకే నిహతులైపోయిరి. కృతార్థం బులును, భారభూతంబులు నగునీయస్త్రంబులతో మాకిఁక నేవలసి నపని యేమున్నది? ఇఁక నీసాన్నిధ్యమే వీనికి సురక్షితం బగునుత్తమ స్థానము. విజయోత్సాహులమగుమేమింక స్వర్గంబునకుఁ బోయి నం దినవిహారంబు సేయుచు యథేచ్ఛోపభోగంబుల ననుభవించి సుఖంపఁ దలఁచి యున్నారము. ఆవశ్యకమైనప్పుడు మేమందిఱమును మరల నీయాశ్రమంబున కేతెంచి మాయాయుధంబులఁ దీసికొనిపోయెదము. అంతవఱకును వీనిని గాపాడుభార మంతయును నీయంకుఁ జిత్తిమి. వీనిని రక్షించుటకు నీవొక్కఁడవే సమర్థుఁడవు. కావున నీవీదేవకార్య మున కనుమతించి మాకు సెలవొసంగినచో సుఖంబుగఁ బోయివచ్చె దము" అని ప్రార్థించిరి.

దధీచిమునీంద్రుండు దేవతలవచనంబుల కంగీకరించెను గాని ప్రియశీల యగునాతనిసతీమణిమాత్రి మందుల కిట్టపడక "నాథా! తపోనిరతుల మగుమనధర్మంబునకు విరుద్ధముగా దేవకార్యభారమును వల్లపై వేసికొని యేమి చేయఁగలము? శస్త్రాస్త్ర [illegible] నిష్ఠలను, సర్వసంగపరిత్యక్తులగు మాకు [illegible]

పరకార్యభారనహనము కేవల మనుచితము గాదా! ఇందువలన నూ
రక మన కెన్నడో యనర్థములు గలుగక మానవు. సర్వసములగు
మీరు దేవతలయెడల నభిమానముచే వారియాయుధరక్షణముకొఱకుఁ
దావొసంగినచో దేవద్వేషులు మిమ్ము శత్రువుగా భావింపకమానరు.
ఇంతేకాక యీయస్త్రంబులలోఁ బ్రిమాదవశంబున నేదియైనఁ బో
యినచో దేవతలుమాత్రము మీమెఱలఁ గుపితులు గాకుందురా?
విశేషించి యమరులును మీకుఁ బరమశత్రులగుదురు. కావున నీపర
ద్రవ్యరక్షణభారమును వహించుట మనవంటివారి కెంతమాత్రమును
దగదు. ఈయాయుధములు మీరు గాపాడుచున్నంతవఱకే దేవతలు
మీకు మిత్రులై యుందురు. అవి నష్టంబుగాని, యపహృతంబులు
గాని యైనప్పుడు వాఁడే మీకుఁ బరమవిరోధులగుదురు, నాథా!
శ్రీగలవాఁడు ద్రవ్యము నశ్రులకు దానము చేయుకరణి. అల్పసామర్థ్యం
బు లేనిసాధుపురుషులు మనోవాక్కర్మంబులచేఁ బరోపకారంబు గా
వించుచుందురు. అంతియకాని పరధనరక్షణభారమును వహించుట
సాధుజనోచితంబగుధర్మము గానేరదు. కావునఁనోనాథా! మీరిక్కా
ర్యమును బరిత్యజించుటయే మీకుఁ బరమధర్మము" అనివిన్నవించెను.
దక్షిణమునీంద్రుండు యుక్తియుక్తంబులును, ధర్మసంగతంబులు నగు
సమాధర్మిణివచనంబు లాకర్ణించియు, దేవతలకు మాఱుమాట చెప్పఁ
జాలకపోయెను. మునిపత్ని యిఁకఁ జేయునది లేక కానున్నది కాక
మాన దని దైవమునై భారమువైచి యూరకుండెను.

అప్పుడు దేవతలందఱు నత్యుజ్జ్వలంబు లగుతమతమయాయు
ధంబు లన్నియు నమ్మునీంద్రునియాశ్రమంబున స్థాపించి యాపరమ
తపోనిధికిఁ బ్రణామంబులు గావించి కృతకృత్యులై స్వస్థానంబులకుం
బోయిరి. దేవతల్లు పరమప్రీతులై చనుటయు దక్షిణమునీంద్రుండును

సతీసహితుండై యథాసుఖంబుగ నసహ్యక్లేశంబున ధర్మాచరణపర తుండై కాలక్షేపము చేయుచుండెను. ఇట్లు దేవకూనాసహస్రంబుగా సహస్రవర్షంబులు గడచిపోయెను. కాని దేవత లెవ్వరును దమయ స్త్రీబులను దీసికొనిపోవుటకై మరల రాలేదు.

అప్పు డొకనాడు దధీచిమునీంద్రుండు భార్యయగుగభస్తినిం గాంచి "ఓభద్రా! దానవులెల్లరును నామెడల ద్వేషభావముం గాంచియున్నట్లు తెలియవచ్చుచున్నది. ఇంతకాల మైనను నీయాయు ధములం గైకొనిపోవుటకు దేవత లెవ్వరును రచ్చట లేదు. ఇప్పుడు మనకుం గర్తవ్యమేమో యాలోచింపవలయును." అనుటయుం బరమ పతివ్రత యగుగభస్తీదేవి వినయవినమితయై మృదుస్వరంబున "నాథా! నాకుం దోచినవిషయమును నేను మొన్నమొదటనే చెప్పితిని. తదు వాత నిప్పు డేమి చేయవలయునో మీరే బాగుగనాలోచించి నిశ్చ యించుకొనవలయును. ఇప్పు డుపాయమెఱింగించుటకు నాకెట్టిసామ ర్థ్యమును లేదు. దానవులందఱును బలవంతులగుటయే కాక తపోబల సంపన్నులుగూడ నైయున్నారు. వారు సర్వసన్నద్ధులై వచ్చి మెట్ల యిన నచిరకాలములోనే యీయాయుధస్త్రీబుల నపహరించి కొనిపో కపూనారు" అని వినవిచేసెను. దధీచి మునివరుండు కొంతసేపాలో చించి యనోపాయంబు గానక మనోనిగ్రహం బొనర్చి, పవిత్రంబులు నగుతనకమండలుజలంబులచే నయ్యస్త్రీబులయవ్వలం బ్రోక్షితంబు లుగాఁ జేసి వానినుండి వెలువడిన సర్వాస్త్రమయంబును, బవిత్రంబును దేజోమయంబును నగుజలంబును బానము చేసివైచెను. ఆకారణంబు చే నయ్యాయుధంబు లన్నియును నిర్వీర్యంబులై కాలవశంబునఁ గ్రమ క్రమంబుగా క్షయప్రాప్తంబులయ్యెను.

అనంతరము దేవతలు వచ్చి దధీచిం దర్శించి "మునీంద్రా!

శత్రుప్రయుక్తమైనది లేదు. చెలరేగి మమ్ము బాధించుచున్నారు. ఆయుధవిహీనుల మగుమేము వారివిజృంభణము నడ్డగింపజాలకున్నాము. కావున నీయొద్ద దాచుకొన్నమాయాయుధములను మాకుఁ బ్రసాదింపవలయును" అని యడుగుటయు సంయమీంద్రుఁడు "అసుర వరులారా! చాలకాలమైనను మీరు మరల రాకుండుటచే మీమాయాయుధంబులను రాక్షసులెవ్వ రపహరింతురో యనుభయముచే వాని ని రక్షింపఁజాలక మంత్రజలంబులచే ద్రవీభూతంబులుగఁ జేసి పానము చేసినైచితిని. ఇప్పు డవి యస్థియును నాదేహాస్థంబులై యున్నవి. ఆయస్త్రశస్త్రంబుల నపహరించుకొనిపోయినచో నసురులు మహాబలవంతు లగుదు రనుభయముచే నేనట్లు చేయవలసివచ్చినది. ఇప్పుడు నన్నేమి చేయుమందురో మీరే చెప్పవలయును" అనియెను.

దేవత లామాట లాలించి మిగులవినయముతో "ఓమునిశ్రేష్ఠా! మాయాస్త్రశస్త్రములను మరల మాకు దయచేయనలయు ననికోరుటకంటె మేమేమిచెప్పఁగలము? ఆయుధబలము లేకయున్నచో మేము నిశ్చయముగా నసురులచేఁ బరాజితుల మగుదుము. శత్రువులు దినదినంబును బలిష్ఠులైపోవుచున్నారు. వారిని దప్పించుకొని మేమెక్కడకుఁ బోఁగలము? స్వర్గంబునఁగాని, మర్త్యలోకంబునఁగాని, పాతాళంబునఁగాని మాకు నిలువ నీక లేకుండఁబోవునని భయపడుచున్నాము. నీవు తపోధనులలో నగ్రగణ్యుండవు. నీసన్నిధి నింతకంటె నధికముగా ప్రసంగించుట యుచితము గాదు. దీనికిఁ దగినయుపాయము నీవే యాలోచింపవలయును" అని విన్నవించిరి.

అప్పుడు దధీచి ఖిన్నుండై "అమరవరులారా! మీమాయుధంబు లన్నియు నిప్పుడు నాదేహస్థితంబులై యున్నవి. నిర్విచారముగా మీరు వానినిఁ గైకొనుఁడు" అనుటయు దేవతలు "మునీంద్రా!

నీమెయిముకలను గొనిపోయి మేమేమి చేసికొందుము! అమరవీరుల మగుమే మస్త్రనిహీనులమగుటచే నాఁడువారికఁ జెఁ నధములమై యున్నాము" అని విచారముతోఁ బలికిరి. దధీచియు నిరాలంబు లగు నిర్జరగణంబులమెఁడలఁ గృపాళుఁడై "సురర్షభులారా! నేను యోగబలంబుచే దేహత్యాగంబు గావించెదను. మీరు నాశరీరము నందలి యుత్తమంబులగు నస్థులం గైకొనిపోయి యత్యుత్తమాస్త్ర శస్త్రంబుల నిర్మించుకొనుఁడు" అనిచెను.

అగ్నికల్పుం డగుదధీచిమునీంద్రుఁ డట్లు పాయంబు చెప్పుటయు దేవతలందఱు నందుల కంగీకరించిరి. అప్పటికి దధీచిభార్య యంతర్వత్నియై యుండుటచే నాశ్రమంబున లేకుండెను. దేవతల కామెయెడల భయంబు గలదు గావున నామె లేనప్పుడే యిక్కార్యమును సాధించుకొనవలయు నని తలంచి దధీచింగాంచి సకలామరలోకకల్యాణంబు కొఱకు నీవట్లేయనుగ్రహింపవలయు నని ప్రార్థించిరి.

దధీచిమునీంద్రుండును బరమసంతుష్టుఁడై ముస్యజంబులగుప్రాణంబులను బరిత్యజింప నిశ్చయించుకొని "దేవతలారా! మీరు నామెయిముకలను మాత్రము గైకొని తృప్తినందుఁడు. తక్కినదేహముతో మీకేమిప్రయోజనమున్నది?" అని చెప్పుచుఁ బద్మాసనాసీనుఁడై నాసాగ్రంబున దృష్టిఁగీలించి ప్రసన్నచిత్తుఁడై యోగబలంబుచే వహ్నిసహితంబుగా వాయువును మెల్లమెల్లగా హృదాకాశమధ్యంబునకుఁ గొనిపోయి యపరిమేయంబును, నుపాసితవ్యంబును, నగుబ్రహ్మస్వరూపంబునందు బుద్ధిస్థాపనంబు గావించి మహత్కృతు నవమాన శేషుఁడు బ్రహ్మసాయుజ్యప్రాప్తుఁ డయ్యెను.

తోడనే యాతనిపవిత్రశరీరంబు నిర్జీవ మగుటయు దేవతలు విశ్వకర్మ బిలిచి "ఓశిల్పకళాప్రవీణా! నీవిప్పుడీంద్రునిశల్యంబులచే

సుత్తమాస్త్రనస్త్రములను నిర్మింపుము" అని కోరిరి. ఆచార్యుడు
స్తము [illegible] బును చేకొని యొయుకలను దీసికొని యాయుధ
నిర్మాణమును గావించుటకు విశ్వకర్మసాహసింపజాలకపోయెను. అట్టి
దానుపర్మం బొచరించుట కాతండు భీతుం డయ్యెను. ఎవ్వరైన నీ
శల్యంబు [illegible] దీసి నాకిచ్చినచో నాక్షణమునందే యుత్తమాయుధంబు
లం గావింపగల నని చెప్పెను. అప్పుడు దేవతలు గోగణంబులం బిలి
చి గోధేయసంఘమువారా ! మీహితంబుకొఱకే వజ్రాయుధనిర్మా
ణంబు గావింపవలసి యున్నది. కావున మీరేమునివరుని దేహంబును
విదారితంబుగఁ జేసి యందలిశల్యంబులను బవిత్రంబులుగ నొనరించి
మాకర్పింపవలయును" అని ప్రార్థించిరి.

అప్పుడు గోవులు దేవతలయాజ్ఞానుసారంబుగా దధీచియొయుకల
నొలిచి దేహనంబుచే వాని నన్నిటినిఁ బవిత్రంబులుగఁజేసి విశ్వకర్మ
కొసంగెను. అనంతరము దేవతలు దీనవదనంబులతో స్వర్గనములకుం
బోయిరి, గోసమూహంబును వెడలిపోయెను. విశ్వకర్మ యాశల్యంబులం
గైకొని సర్వసుపర్వప్రియంబుగా శస్త్రాస్త్రంబులను నిర్మించి దేవత
లందఱకును సమర్పించెను.

అనంతరము శీలవతియు, నర్భిణియు, భద్రలక్షణసంపన్నయు
నగుదధీచిభార్య బలకలశేవాస్త్రమై ఫలపుష్పంబులచే నుమాదేవిని
బూజించుటకును, అగ్నిహోత్రంబులను, అశ్వినీశ్వరుని, అశ్వియంబు
ను సందర్శించుటకును గుతూహలంబుతో బయలుదేఱి వచ్చుచుండెను.
మార్గమధ్యంబున నుల్కాపాతముచే నామెకు గమననిరోధంబయ్యెను.
అయినను నామె సనంభ్రమంబుగా నాశ్రమంబున కేతెంచి యందు
నాథుండు గానంబడకుండుటచే శంకించి యగ్నిహోత్రంబులోయి ఏనా
థవిలేశ్వరుం డెచ్చటికిఁబోయెను?" అనిప్రశ్నించుటయు నగ్నిదేవుండు

విషణ్ణహృదయముతో సమస్తవృత్తాంతము నామె కెఱిఁగించెను. ఆ మాటలు విన్నంతనే యాసతీమణి దుఃఖావేశముచే నీఱువునఁ గూలఁ బడిపోయెను. అగ్నిదేవుఁ డామె నసేకవిధంబుల నాశ్వాసించుచుండెను.

అప్పుడు గళ్ళస్తిని దుఃఖము నడంచుకొని యించుకసేపాఁగి చించి యొక్కదీర్ఘశ్వాసమును విడిచి "దేవతలు స్వార్థపరులై యిట్టి దారుణకర్మంబున కుఁగీకరించిరి. అట్టియాస్తులగుదేవతలనందఱను శాపోపహతులం గావించుట యుచితము గాదు. నేనే నానాథునిదేహముతోఁగూడ నగ్నిప్రవేశంబు గావించెదను. పతిదేవతసగు నాకిఁక కంటె నిష్పన్నకర్తవ్యంబు మఱియొండు లేదు" అని నిశ్చయించుకొని యతికష్టముచేఁ గోపసంవరణంబు గావించుకొని యాత్మేశ్వరు నుద్దేశించి ధర్మసంగతంబు లగువచనంబులతో "ప్రాణేశ్వరా! ఈజగంబున నుత్పన్నంబులగువస్తువు లన్నింటికిని వినాశంబు దప్పదు. కావున మరణించినవారికై విచారించుట యవివేకము. పుణ్యాత్ములగుమానవులు గోబ్రాహ్మణదేవహితార్థమై ప్రాణపరిత్యాగంబు గావింతురు. పరిణామశీలం బగుసృష్టిపంచమునందు ధర్మమయుఁడును, సమర్థంబునగుదేహముం గాంచి దేవతలకొఱకైనను, బ్రాహ్మణులకొఱకైనను దానిని వినియోగించు పుణ్యపురుషులే నిజముగా ధన్యజీవను లగుచున్నారు. దేహధారులగువా రీనాఁడు గాకున్న నేనాఁటికైనను బ్రాణములను విసువవలసినవాఁడే గదా! దేవబ్రాహ్మణులప్రియంబుకొఱ కాత్మసమర్పణంబుగావించువా రీశ్వరతుల్యు లని ప్రశంసింపఁబడుచుందురు. నేను వలకనుచున్నను నాస్వామి దేవతలయాయుధరక్షణభారమును వహించి యుండెను. పరమేశ్వరునియుద్దేశమం దేమియున్నదో యెవ్వరు గ్రహింపఁగలరు? అతనివిచిత్రచర్య లన్నియు నలోకసామాన్యములుగదా!" అని బహుప్రకారంబుల భావించుకొని యమ్మునిపత్ని

యథావిధిగ నగ్నిపూజనంబు నిర్వర్తించి నిజేశ్వరునిశల్యవిహీనం బగు నవశిష్టశరీరము నగ్నియందుంచి తానుగూడ నగ్నిప్రవేశంబుచేయుచుఁ దనగర్భంబు చీల్చుకొని యందలిబాలకునిఁ బైకెత్తిపట్టుకొని గంగాదేవిని, భూదేవిని, పుణ్యాశ్రమంబును, ఆశ్రీమస్థంబులగునోషధులను, వనస్పతులను నాహ్వానించుచు నతల్లియుఁ, నాఁడీయు, జ్ఞాతులును, బంధువులును మఱియెట్టిరక్షణమును లేనియీబాలకుని భూతగణంబులును, ఓషధిగణంబులును, లోకపాలకులును బరిపాలించెదరుగాత! పితృమాతృవిహీనులగుబిడ్డల నాత్మీయులం బోలె భావించి లాలించి పాలించుపుణ్యాత్ములు బ్రహ్మేంద్రాదులకుఁగూడ వందనీయు లగుదురు" అని యుగ్గడించుచుఁ బతిప్రాణయగునాసాధ్వీమణి యక్కుమారుని పిప్పలతరుమండపసమీపంబునం దుంచి తానగ్నిప్రదక్షిణాభిచరించి నమస్కారంబు చేసి యజ్ఞపాత్రసహితంబుగా ననలమధ్యంబునఁ బ్రవేశించి స్వామిసమేతంబుగా స్వర్గంబును జేరుకొనియెను.

ఆసతీశిరోమణి యతిలోకసత్కృత్యముం గాంచి యమ్మునిదంపతుల యభావంబును సహింపఁజాలక యాశ్రమస్థితంబులగువృక్షంబులును, వనజంతువులునుగూడ రోదనము చేయ నారంభించెను. "దధీచిమునీంద్రుండు మమ్మండఅయు బిడ్డలవలెఁ బరిపాలించెను. ఆతఁడే మాకుఁ దండ్రి యయ్యెను. మేమిప్పు డనాథలైదరిద్రులను బాసి పోరాదు. తల్లిదండ్రులు స్వర్గస్థులైనపిమ్మట వారిపుత్త్రిల నక్కృత్రిమసేవింపనంబునఁ బాలించుపుణ్యాత్ములు ధన్యులు. దధీచియు, గభస్తినియు మొదటిసుండియు జనసీజనకులై మమ్ముఁ గాపాడుచుండిరి. నిర్భాగ్యుల మగుమాకిప్పుడు వారిరువురునుగూడఁ గనరానిపోయిరి. దైవవిధియిట్లున్నది. కానిమ్ము! ఎట్లయినను మాకింతటినుండి యుఁ బాలకుఁడే దధీచిమునీంద్రుఁడు. ఇక్కుమారుఁడే జనని

యనుగళ్పిని. ఇట్లు భావించుకొని యీచెడ్డను బ్రేమలో జూచుకొ నుచుండుటయే మాకవశ్యకర్తవ్యము." అని యాశ్రమస్థంబులగు వన స్పతులును, ఓషధులును నిశ్చయించుకొని తమయధీశ్వరుండగు సోము నిం బ్రార్థించి యమృతమును సంపాదించి దాని నమ్మునికుమారునిచే సేవింపఁ జేసిరి.

అయ్యమృతపానంబువలన మునిబాలకుండు శుక్లపక్షచంద్రునిం బోలి దినదినపరివర్ధమానుం డగుచుండెను. పిప్పలవృక్షంబులచే సుర క్షితుం డైనయక్కుమారునకు పిప్పలాదుం డనునామంబు గలిగెను. అతఁడు క్రమముగాఁ బెద్దవాఁడై యాతఁడొకనాఁడు తనజీవితముం గూర్చి విస్మయంబంది మానవులవలన మానవులును, బక్షులవలనఁ బక్షులును, బీజములవలన వనస్పతులు నుత్పన్నంబులగుట సహజము. కాని కరచరణాంబులుగల నావంటిజీవి వృక్షంబులవలన జనించుట విం తగానున్నది. ఇట్టివైషమ్యము లోకమునం దెచ్చట నగపడుట లేదు. అని యనుకొనియెను. ఆమాటలు వృక్షంబు లాలించి పిప్పలాదున కాతనిజన్మవృత్తాంతమును, అతనితల్లిదండ్రులపుణ్యచరిత్రమును సవి స్తరంబుగా నెఱిగించెను. అది యంతయు విన్నంతనే పిప్పలాదుండు దుఃఖావేగముచే నిలువునఁ గూలఁబడిపోవుటయు వృక్షములాతని లేవ నెత్తి ధర్మసంగతంబులగువచనంబులతో నాశ్వాసించెను.

అప్పుడు పిప్పలాదుండించుక తేరుకొని వనస్పతులం గాంచి "నేను నాపితృహంతకులగుమురాత్ములను సశింపఁదలచెదను. అట్లు చే యకున్నచో నాజన్మమునకుఁ బ్రయోజన మేమున్నది? తండ్రిమిత్రుల కనువర్తనుండును, అతనిశత్రువులకుఁ బ్రతికూలుండునగువాఁడే పుత్ర నామంబునకు యోగ్యుఁడగుచున్నాఁడు. అట్లు గానివాఁడు శత్రుఁడే కాని పుత్రుండు గాఁడేరఁడు. పితృమిత్రులగువా రెట్టియహితులైనను

రక్షణీయుఁడే యని పండితులు చెప్పుదురు.'' అనిదుఃఖావేశంబునఁ బలుకుచున్నపిప్పలాదుని వనస్పతులు సోమసమీపంబునకుం గొని పోయి యాతనియుద్దేశ మంతయును జంద్రునకు నివేదించెను. సోముం డమ్మహామునిం గాంచి ''వత్సా! నీవు విధివిహితంబగు విద్యను, తపో బలంబును, మంగళమయంబగువాక్కును, శౌర్యమును, రూపమును, బలంబును వర్ధిల్లఁజేసికొనుము. నాయాజ్ఞవలన నీకవి యన్నియును లభింపఁగలవు'' అని బోధించెను.

అప్పుడు పిప్పలాదుండు వినయవినమితుండై యోషధీనాథు నుద్దేశించి ''మహాత్మా! పితృహత్యకుఁ బ్రతిక్రియఁ గావింపనంతవఱ కు నాకేతపోవిద్యాబలంబులవలన నేమిప్రయోజనము! దేవా! నాసం కల్పము సిద్ధించుటకు నేనెచ్చటికిఁ బోవలయునో, ఏతీర్థమును సేవింప వలయునో, ఏమంత్రమును జపింపవలయునో, ఏదేవత నారాధింపవల యునో ముందుగ నాకుపదేశింపవలయును'' అని ప్రార్థించుటయు నమృతాంశుం డించుకయాలోచించి మహాదేవుండగుమహేశ్వరుఁడే సకలాభీష్టప్రదాయకుఁడు. సకలజీవులకు నాతఁడే భుక్తిముక్తిప్రదా యకుఁ డనుట కెట్టిసంశయమును లేదు. అనిచెప్పెను. అది విని పిప్ప లాదుండు ''ప్రభూ! నేను బాలకుఁడను. బాల్యచాపల్యము నన్నింక ను వదలలేదు. నాకెట్టిసామర్థ్యమును లేదు. ఎట్లతపంబును గావించి యెఱుంగను. ఇట్టినేను మహాదేవు నెట్లు సందర్శింపఁగలుగుదును?'' అని ప్రశ్నించెను. అప్పుడు చంద్రుండు ''కుమారా! నీవు గౌతమీ తీరంబునకుఁ బోయి యచ్చటఁ జక్రేశ్వరుండగుమహాదేవు నారాధించి ప్రార్థింపుము. అద్దేవుం డతిసులభంబుగనే ప్రసన్నుండు గాఁగలఁడు. ఇరుకపదాయుఁడగు నాభగవానుండు భక్తవత్సలుండై నిరంతర ము నచ్చటనే సుప్రతిష్ఠితుండై యుండును. ప్రభవిష్ణుం డగువిష్ణుదేవుం

డాతనిసందర్శించియుండెను. సకలదేవారాధ్యుం డగుశంకరుండిచ్చట నే విష్ణుదేవునకు సుదర్శనచక్రమును బ్రసాదించెను. ఓమహాబుద్ధీ! దండకారణ్యమధ్యమునుండి ప్రవహించుచున్న యీగౌతమీతీరమునకుం బోయి యచ్చట జకోశ్వరతీర్థంబున నీశ్వరారాధనంబుఁ గావింపుము. ఆతీర్థ మీవనస్పతు లెఱుంగనిది గాదు. నీకచ్చటఁ బరమేశ్వరుండు ప్రీతుండై సకామ్యేష్టంబులను బ్రసాదించును." అని బోధించెను.

ఓమహేశ్వరుం డిట్లు బోధించుటయు మునికుమారుండగుపిప్పలాదుండు మహాదేవుండు చకోశ్వరరూపంబున విరాజిల్లుచున్నయీ పుణ్యక్షేత్రముంగూర్చి బయలుదేఱెను. అతనియందలిచేమచే నాశ్రమస్థంబులగువనస్పతులును బయలుదేఱెను. ఇట్లందఱు నాతీర్థంబుఁ జేరుటయు పిప్పలాదుండు గోదావరీజలంబులయందు స్నానం బాచరించి త్రిభువనేశ్వరునకు నమస్కారంబు చేసి శుచియై యేకాగ్రచిత్తంబున "దేవా! ధీరహృదయు లగుసాధువులు మనఃప్రాణంబులను జయించి నిఖలవాసనాదూరులై, సకలకర్మబంధంబులను బరిత్యజించి ముక్తిలాభంబుకొఱకుఁ గేవల మేకాంతభావంబున నెవ్వనిశరణంబు నపేక్షించుచుందురో యట్టిదేవాదిదేవుండవగునీకు నమస్కారము. సర్వసాక్షియు, సకలాంతరాత్ముండును, సకలేశ్వరుండును, సకలకళానిధానుండును, స్మరహరుండును నగుశంకరుండు నామనోభీష్టము నెఱింగి కరుణామయుండై సిద్ధింపఁజేయుఁగాక! దశాననుం డగురావణుండు దిక్పాలురను జయించి దేవపూజ్యుండును, త్రిపురారియు నగునీకైలాసనగరము నాందోళితంబుగఁ జేయఁగడంగుటయు నీవు నీయంగుష్ఠముచే నాతని రసాతలంబునకుంగూడ నధోలోకంబున కడఁచివైచితివి. అప్పుడు విశీర్ణదేహుం డగు రావణుండు భయార్తుండై ప్రార్థించుటయు నీవు కృపితుండవయ్యును నవ్వుచు సలీసహితంబుగ నాతనియెడలఁ బ్రస

న్నుండవై యభీష్టవరంబులఁ బ్రసాదించితివి. అట్టి యయుక్తదాతలు నీకంటె నెవ్వరున్నారు? ఓమహేశ్వరా! నిత్యశివపూజాబలంబున బా ణాసురుండు మహేంద్రవైభవమునుగూడ నధఃకరించి ప్రసిద్ధ యశుం డయ్యెను. ఒకప్పుడు కార్తికేయుండు సర్వశత్రుసంహారంబు గావించి దేవతలనందఱను బ్రీతులఁజేసి జనకుండవగు నీకు నమస్కరించుటకై నీసన్నిధి కేతెంచి సకోపితలఁబునఁ గూర్చుండి యున్న గణపతిం గాంచి కుపితుండగుటయు బుత్రివాత్సల్యంబున నీవాతని నఁకంబునం బెట్టుకొని హాస్యంబు గావించితివి. బాలకుం డగుకార్తికేయుండు బాల్యచాపలంబున నీమొడియందును, దల్లిమొడియందు నెక్కినారి యే కూర్చుండవలయు ననిక్షించెను. ఎంతబ్రీతిమాలినను నకుం మారుండు పట్టు విడువకుండుటచే నాతనిఁజోరుడిగించుటకై నీవప్ప ర్ధనారీమూర్తిం దాల్చితివి. మహాదేవా! నీవాత్సల్యము నెవ్వరు వర్ణింపఁగలరు? నేను బాలుండను నాయెడలం గరుణించి నాయభీష్టం బు దీర్పుము!" అని ప్రార్థింపఁదొడంగెను.

అప్పుడు స్వయంభువుం డగుశంభుండు ప్రీతుండై "ఓపిప్పలా దా! నీకుశుభమగుఁగాక! నీయభీష్టంబు నెఱింగింపుము" అనియెను. అమ్మునికుమారుండు పరమానందభరితహృదయుండై "మహాదేవా! మహాయశస్వి యగునాజనకుని దేవతలు వధించియున్నారు. నాతండ్రి యదాంభికుఁ డగుసత్యవాది. నాతల్లి పరమపతివ్రత. అయిపుర్రకును దేవతలమూలంబున వినాశంబు గలిగెననువార్త వినినప్పటినుండియు నేను దుఃఖక్రోధాభిహతుండనై యున్నాఁడను. ఇఁక నాకుజీవితమునం దెట్టివాంఛయును లేదు. దయాళుండవగునీవు దేవతలకు వినాశంబు గల్పించు సామర్థ్యమును నాకుఁ బ్రసాదింపవలయును. ఓచంద్రశేఖ రా! నీవు త్రిలోకజనసేవ్యుండవుగదా!" అని కోరుటయు నీశ్వరుండు

"వత్సా! నీవు నాత్మలీయనయనంబును దర్శింపఁగలిగినచో నమర వినాశంబునకు సమర్థుండవు గాఁగలవు" అని యెను.

అప్పుడు పిప్పలాదుండు ముక్కంటిమూఁడవకంటిని దర్శించుట కుఁ బ్రయత్నించెను గాని యట్లు చూడఁజాలకపోయెను. ఈశ్వరుం డాతనియెడలఁ గరుణాళుండై "బాలకా! నీవు కొంతకాలము తపంబు గావింపుము! అతఁడపుడు నీ నాత్మలీయనేత్రమును జూడఁగలవు. అప్పుడు నీసర్వాభీష్టంబులును లభించును" అని ప్రబోధించెను. ధర్మాత్ముండగుదధీచికిఁ దనయుం డగుపిప్పలాదుండు బాలుండయ్యును దపశ్చరణంబునకుఁ గృతనిశ్చయుండై యాక్షేత్రమునందే యనన్యచిత్తంబున శివధ్యానరతుండై బహువత్సరంబులు కఠోరతపంబు గావించెను. అతఁడు ప్రతిదినంబును బ్రాతఃకాలంబున లేచి స్నాతమాహ్నికుండును, గురువందనంబును గావించి సుఖాసనోపవిష్టుండై సుషుమ్నానాడియందు మనంబును లగ్నంబుగఁ జేసి నాభిస్థానంబున హస్తస్వస్తికారోపణంబు చేసి సకలసంసారస్మృతుల నుజ్జగించి యేకమాత్రంబగు శివజ్యోతిని ధ్యానింపఁ దొడంగెను. ఇట్లుండఁ గొంతకాలంబున కాతని క్షేత్రమాహాత్మ్యమువలన మహాదేవునినేత్రలీయనయనము కన్నులఁగట్టినట్లగపడియెను.

అప్పుడు పిప్పలాదుండు మహానందముతోఁ గృతాంజలియు వినయవినమితుండునై "ఓదేవదేవా! శంభో! నీనేత్రలీయనయనజ్యోతి నాదృష్టిపథంబునం దెప్పుడు వెలుంగుచుఁ జోచనో యప్పుడు నా సర్వాభీష్టంబులును సిద్ధించు నని వరం బొసంగితివి. ఇప్పుడు నాకట్టి దివ్యనందర్శనము లభించినది. కావున శత్రువినాశనంబునకుఁ దగిన సామర్థ్యమును నాకుఁ బ్రసాదింపుఁగాక" అని ప్రార్థించెను. అంతలో నాకాశమార్గంబులకునడ్డుపడుచు గాంచి "ఓమూఢబుద్ధీ!

నీజనని స్వర్గారోహణంబు గావించునప్పుడు పరదోహనిరతులగుచా రాత్మహితవిస్మృతులై భ్రాంతిచిత్తంబులు గలవారగుటవలన నిరయ పతితు లగుదురని వచించియుండెను. కావున నీవు మాతృవాక్యపాల నంబు చేయఁదగును. నీవంటివానికిఁ బరదోహంబు కర్తవ్యంబు గా నేరదు" అనిపలుకుటయు పిప్పలాదుండు కంపితుండై యభిమానముచే నంతర్దగ్ధుం డగుచుండెను. తనజననిసాధువాక్య మాతనికి నిరర్థకమని తోఁచెను. ఆతఁడప్పు డీశ్వరునుద్దేశించి "వరమిమ్ము! పసిబిడ్డనైన నాయభీష్టంబు దీర్పుము" అని యేకాగ్రచిత్తముతోఁ బ్రార్థింపఁదొ డంగెను.

అంతలో నద్దేవునితృతీయనయనమునుండి బడబాస్మరణంబు గావించుచు నొకకృత్తి బహిర్గతం బయ్యెను.ఆకృత్తి బాలగర్భిణి యగు పిప్పలాదునిజననినామమును స్మరించుచు బడబానామంబున ననలగర్భి ణియై సర్వప్రాణివినాశంబు గావించుటకు సంసిద్ధయై యుండెను. అది మృత్యుజిహ్వాంబోలి యతిభీషణంబగునాకృతితో మహాద్రుమం దాల్చియుండెను. ఆకృత్య యట్లుదయించినంతనే పిప్పలాదుం గాంచి "చెప్పుము! నేనేమిచేయవలయునో యాజ్ఞాపింపుము" అనియెను. నీవు నాశత్రువులగుసకలదేవతలను భక్షింపవలయు నని పిప్పలాదుం డాజ్ఞాపించెను.

"తథాస్తు" అని యాకృత్తి మొట్టమొదటనే పిప్పలాదునిఁ బట్టుకొని భక్షింపఁగడంగెను. అమ్మునికుమారుండదరిపడి "ఇదియే మని!" అనియెను. నీయియు దేవనిర్మితంబగుశరీరమే కాదా యని యా కృత్తి ప్రత్యుత్తరం బిచ్చెను.అప్పు డాతఁడు భీతుండై శివసన్నిధికింబరు గెత్తుకొనిపోయి యద్దేవు ననేకవిధంబుల సన్నుతించుటయు శంకరుండు ప్రసన్నుండై "ఓకృత్యా! నీవీప్రదేశంబునకుఁ జుట్టును యోజనపరి

మితంబగుస్థలంబునం దున్నిప్రజల నేవిధంబునను హింసింపఁగూడదు. కావున నీవు దూరముగఁ బోయి నీకర్తవ్యమును దీర్చుకొనుము!" అని యాదేశించుటయు ఋషినిర్మితంబును, బడబాకృతియునగు నాకృతి పిప్పలతీర్థంబునకు యోజనదూరంబునకుఁ బోయి యచ్చట నిలిచియుండెను. దానినుండి లోకక్షయసమర్థంబగు భీషణాగ్నిజ్వాల ప్రజ్వరిల్లుఁ దొడంగెను.

దానింగాంచి దేవతలందఱును భయభ్రాంతులై గౌతమీతీరంబున కేతెంచి పిప్పలేశ్వరుండగు మహాదేవుని సందర్శించి "ఓశివా! ఎల్లయెడలఁ బరిభూతులును, అస్తులు, శాంతచిత్తులునగుసకలజీవులను రక్షించుటకు నీవొక్కఁడవే శరణ్యుండవై యున్నాఁడవు. దేవా! నీవలననుత్పన్నంబైన యీకృత్య తనదారుణానలజ్వాలలచే మమ్ముఁ బీడించుచున్నది. మమ్మీవిపత్తునుండి యుద్ధరింపవలయును. నీవాస్తుల కభయప్రదుండవుగదా! ఋషిప్రార్థనంబువలన నీయుగ్రనేత్రంబునుండి జనించినయీకృత్తి త్రిలోకంబులను దహించివైచుట కుద్యుక్తమైయున్నది. ఇట్టిస్థితిలో లోకరక్షణంబు గావించుటకు నీకంటె శక్తులింకెవ్వరున్నారు" అనియనేకవిధంబుల నభినుతులం గావించుటయు నపన్నేశ్వరుండు "భీయమకులారా! ఇచ్చట యోజనమధ్యస్థితం బగుపాడే శంబునంగల జీవుల నీకృత్య యేమియును జేయఁజాలదు. కావున మీరందఱు నిచ్చటనే వసించి యుండుఁడు! అందువలన నీశక్తిచే మీకెట్టి భయంబును గలుగదు." అని యానతిచ్చెను.

దేవతలాదేవునివచనంబు లాలించి "ఓజగన్నాథా! మేమెల్ల కాలమును నివసించుటకు నీవు మాకు స్వర్గమును బ్రసాదించి యుంటివి. దానిని బరిత్యజించి మేమిచ్చట నెట్లుండఁగలము?" అనిపరిశీలించుట

యు శంకరుఁడు సురవరులారా! ఈదేవుఁడగుదివాకరుఁడు విశ్వ చక్షుఁడు, విశ్వముఖుఁడు నై తనరశ్మిజాలంబుచే నిత్యము జగ మునంతయు నుష్ణాపితంబుగఁ జేయుచు జగజ్జనకస్వరూపుఁడై యున్నాఁ డు. కావున నాతఁడొక్కఁడు నీస్థానంబున నిలిచియున్నఁ జాలును." అని యుపదేశించెను. అట్లు చేయుటకు దేవతలందఱు నంగీకరించిరి. అప్పుడు త్వష్ట భాస్కరుని గాంచి "ప్రజాకర్తృకా! విబుధరక్షణం బుకొఱకు నీవిచ్చట నిలిచియుండవలయును. మేముందఱమును గూడ మాయంశముల నిందు మహాదేవసాన్నిధ్యమున నిలిపి యుంచెదము." అని ప్రార్థించి దేవతలందఱును జ్యేష్ఠేశ్వరతీర్థంబునకు యోజనమధ్య పరిదేశమునందు నలుదెసల నుభయతీరంబులను స్వాంశంబులతో నివ సించి యుండిరి. ఈవిధముగా సకలదేవాంశలను గాంచియున్న యీ పరిదేశము మహామహిమంబుచే విరాజిల్లుచుండెను. అప్పటినుండియు నాజ్యేష్ఠిని మూఁడుకోట్లసైయవందలతీర్థములతో విలసిల్లుచుండెను. అసకలతీర్థమాహాత్మ్యంబుల నెవ్వరును వర్ణించుటకుఁగాని, యాకర్ణించు టకుఁగాని సమర్థులు గాఁజాలరు.

అనంతరము సురలందఱును వినయవినమితులై సవాశిపుఁడిట్లే శించి "ప్రభో దేవదేవా! జగన్మయా! నీవిపుడిప్పలాదుని శాంతింపఁజేయవల యును" అని ప్రార్థించుటయు జగన్నాథుఁడగుశంకరుఁడు మునికుమా రుని గాంచి "వత్సా! ఈదేవతలనందఱను భస్మము చేసివైచినను నీ తల్లిదండ్రులు తిరిగి రానేరరుగదా! ధర్మవేది యగునీతండ్రి దైవత కార్యముకొఱకే తనప్రాణములను త్యజించియున్నాఁడు. వాస్తవముగా నీజనకునివంటి దీనదయాళుఁడును, ఆర్తత్రాణపరాయణుఁడును నగు మహాత్ముఁడీజగంబునందు మఱియొకఁడు లేఁడు. నీజనని మహాపతి వ్రత. ఆమెయు స్వర్గారోహణము గాంచినది. ఆదంపతులవంటిపు

ణ్యులు మఱి యెవ్వరున్నారు? అగస్త్యపత్నియగు లోపాముద్రయు, వసిష్ఠసహాధర్మిణి యగునరుంధతియు ఘనగౌరవశాలిని యగునీతల్లితో సమానులగుయశస్వినులు గాదు. ఎన్నియస్థలమూలమున దేవతలం దరుపు, విజయవర్తులపు, సుఖవంతులు నైయుండిరో యట్టినీతండ్రి పరిత్యాతయశ కాయముతో వినాబ్రుచున్నాడు. నీవంటిసుకుమారుని గాంచిన సీతల్లియు నక్షయయశోభాగినియయుండి. ఇంతకంటె నీకుఁ జెప్పవలసిన చేమున్నది? నీప్రతాపముచే నీదేవతలందఱు భీతులై కర్తవ్యవిమూఢులై స్వస్థభ్రష్టులై యెట్లు తల్లడిలుచున్నారో చూడుము! శాంతచిత్తుండవై పరియెపిలఁ గరుణామయుండవగుము ఆర్షజనస్త్రీబాలకులకెట్టి నత్యాచారధర్మం బేదియురు లేదని యెఱుంగుదుము. మానిపుత్రకోష్ఠ జగంబున నెంతకాలంబు ప్రకీర్తింపబగు చుండునో యంతకాలము నీతండు స్వస్థసౌఖ్యంబుల ననుభవించు చుండును. పరలోకంబున నీతండు నిర్వికారుండై వసించి యుండును. యశంబులేనివారును, శాస్త్రోక్తసహితులు నగుహరు జీవించియుండియు మృతప్రాయులు, సంశ్లాఘ్యులు నైయుందురు. దానశీలురు గానివారు నపుంసకులకంటె సధములై యుందురు. ధర్మశీలురుగాని వారు శోచ్యులై యుందురు" అని బోధించెను.

దేవదేవుని ప్రబోధవచనంబు లాలించి పిప్పలాయుండు శాంతుండై యంజలిబట్టి "ఓదేవా! మనోవాక్కర్మంబులచే పరంపరమును మదీయహితంబు గోరువారియొక్కయు, నిశితజ్ఞులయొక్కయు మంగళంబు కొఱకు నేను నీకు నమస్కరించుచున్నాను. నన్నుఁ బెంచినట్టియు నాకుసహకర్మలైనట్టియు భర్తలకు నీవు నభీష్టంబులను ప్రసాదింప వలయును. ఓ చాలుంచుశేఖరా! నీకు నమస్కారము. ఓనమఃశివా! నా కెన్నుపిథములఁ దన్నిడఁబ్రాలై పరస్పరలీలచే పాలించిన పిప్పలవృక్షంబు

లనామముతో నీతీర్థంబు ప్రసిద్ధం బగుఁగాక! ఇందువలన వానికిఁ జిరప్రతిష్ఠితం బగుఁగాక! ఇట్లు నీవనుగ్రహించిన చో నేను వానిఋణ మునుండి విముక్తుఁడ నగుదును. ఈభూలోకంబునం గలదేవతీర్థక్షేత్రం బు లన్నటికంటెఁ నీతీర్థము మహామహిమాన్వితంబగుఁగాక! దేవతలం డతు నాయీవచనంబుల కామోదింతురుగాక! వారల్లనుగ్రహించిన చో నేను వారియపరాధంబును క్షమింపఁగలను" అనియెను.

అప్పు డింద్రాదిదేవతలందఱును దధీచిశంకనుండగుపిప్పలాదుని మధురవచనంబులయెడలఁ దమయామోదమును ప్రకటించిరి. శంకరుం డును బాలకుండైనపిప్పలాదుని బుద్ధివిద్యావినయశౌర్యబలసాహసంబు లకును, సత్యవచనంబులకును, జననీజనకులయెడలం గలభక్తిభావంబు నకును ప్రీతుండై "వత్సా! ఎట్టికుర్మభఁగుపియకామ్యవస్తువులైనను నీకుఁ బ్రాప్తంబులు గాఁగలవు. ఇంకను నీకుఁ గల్యాణకరంబులగు నభీష్టంబులున్నచో చెప్పుము! నీవెఱతమాత్రమును సంశయింపవల దు" అని వరమనుగ్రహించుటయు మునికుమారుండు సంతుష్టుండై "దేవా! ఈగోదావరీజలంబులయందు సుస్నాతులై భవత్సక్తులం బూ జించు ధర్మపరులకు సర్వాభీష్టసిద్ధియు, శివపదలాభంబును సంప్రా ప్తించుఁగాక! నాజననీజనకులకును, నన్నుఁబాలించిన యీపిప్పలాది బంధువులకును భవత్పదంబు దయచేయవలయును. వారు పరమప్ర భుండవగునిన్ను సందర్శించుమఁ బరమసుఖప్రాప్తు లయ్యెదరుగాక!" అని ప్రార్థించెను.

దేవదేవుండగు మహేశ్వరుం డిక్కుమారునికోరినవరంబుల నెల్లఁ బ్రసాదించి తానునుదేవతలతోఁగూడ నేకవాక్యంబుగా నాతని నభినందించెను. దేవతలందఱును భయవిముక్తులై శివసన్నిధానంబున దధీచినందను నుద్దేశించి "ఓదధ్యఙ్గనందనా! నీమూలమున దేవతలయుద్ధే

శము నిస్సంశయముగా ఫలించినది. దేవదేవుండును, త్రిలోకవంద్యుండు
నగు త్రిలోచనుని యాజ్ఞను నీవు పాలించితివి. నీవు నీకొఱకు కొట్టికొ
రికను గోరుకొనలేదు. పరోపకారార్థమే నీవు వరప్రార్థనంబు గావిం
చితివి. కావున మేము నీకొకవరదానమును గావింపఁ గుతూహలపడు
చున్నాము. నీవు మఱియొకవరంబును గోరుకొనుము" అని యర్థించు
టయు పిప్పలాదుండు కృతాంజలియై శంకరప్రముఖసకలదేవతలకును,
ఉమాదేవికిని, పిప్పలవృక్షంబులకును బ్రణామంబు లాచరించి "నాకు
నాజననీజనకులను దర్శింపవలయు ననికోరికయున్నది. వారు నాకు
సాహాయ్యకరింతురుగాక! ఈజగంబునఁ దల్లిదండ్రుల యాజ్ఞలలో మెలం
గుచు, నిత్యమును వారిని సేవించుచు, వారిపాదపద్మంబుల నారాధిం
చుచుండు కుమారుఁడు ధన్యులుగదా! ఇట్టివారలు ఆయువు, శరీరము
కులమును, బలమును, బుద్ధియుఁ గలిగినవారలకు ఫలముగాఁ బితృకా
ర్యతత్పరు లగువారే కృతకృత్యులు. పశుపక్ష్యాదులకుఁగూడ నతిసు
లభం బగుమాతృదర్శనము నిర్భాగ్యుండ నగునాకు దుర్లభ మైపోయి
నది. నేనెంతటిమహాపాపము గావించుటచే నిట్టిగతి నాకుఁ గలిగినదో
తెలిసికొనఁజాలకున్నాను. తల్లిదండ్రులసందర్శనము లోకమందందఱి
కును దుర్లభమే మైనచో నాకింతయధిక మగుటకు గలుగదు. అందఱికిని సులభ
మగునది నాయొక్కనికే లభింపకుండఁ బోయినది. ఓదేవతలారా!
నాతల్లిదండ్రుల నొక్కసారి దర్శింపఁగలిగినచో నామనోవాక్కర్మఫల
ప్రాప్తి కాఁగలదు. తల్లిదండ్రులదర్శనము లభింపనివా రెన్నిమహా
పాపములను జేసికొనియుందురో యెవ్వరు లెక్కింపఁగలరు?" అని
రి యెను.

అమాట లాలించి దేవతలును మహర్షులును నాలోచించుకొని
"కుమారా! నిన్ను దర్శించుటకై నీతల్లిదండ్రులు వినూనారూఢులై

వచ్చుచున్నాడు. నీవు వారి నిప్పుడే దర్శింపఁగలవు. శోకమోహ విషాదంబులను బరిత్యజించి శాంతచిత్తుండవై యుండుము. అదిగో! చూడుము. స్వర్ణమణిమయభూషణాలంకృతం బగుదివ్యవిమానము నధిరోహించి నీజననీజనకు లంతరాళంబున నిలిచియున్నారు. జేవతా కాంతలాపుణ్యదంపతులనుఁ జామరంబులు వీచుచున్నారుచూచితివా? కిన్నరులు వారిని సేవించుచున్నారు" అని చూపిరి. పిప్పలాదుఁడు తల్లిదండ్రులను గన్నులారఁగాంచి పరమానందమందై శివసన్నిధానం బున వారికినమస్కారంబులు గావించెను. వారినయనంబులనుండి హార్దానందజలంబు బొంగుకుచుండెను. పుత్రుండు వారింగాంచి యతి కష్టముతో' విషాదగద్గదస్వరంబున "జననీజనకులారా! కులప్రదీపకు లగుపుత్రులు తల్లిదండ్రుల నుద్ధరింతురు. కాని నేనుమాత్రము కేవలము మాతృక్లేశముఁబాపకే యీమెగర్భంబున నిలిచితిని. అట్టికర్మ తిరస్కృతుఁడను నేను దేవతాప్రసాదముచే మీసందర్శనభాగ్యముఁ గాంచితిని" అని విచారించుచు వారితో' మఱి యేమియు మాటాడఁజాల కపోయెను. అప్పుడు దేవతలందఱును "వత్సా! ఈజగంబున నీవే ధన్యుండవు. నీకీర్తిస్వర్గంబువఱకును వ్యాపించినది. నీవు తల్లిదండ్రులను బడసిన దేవతల ననుగ్రహించితివి. నీవంటిపుత్రునిం గాంచిన నీ తల్లిదండ్రుల కృత్యముఁగాకపోసి గలిగినది." అని పలుకుచుండఁగా స్వర్గలోకమునుండి యాతేజోమాంగముపైఁ బుష్పవృష్టము గురిసెను. దేవతలాతనిఁగూర్చి జయధ్వనులం గావించిరి.

సహోదరులారా! ఇంతటితో పిప్పలాదుఁడు తనతండ్రికిని, సురభికిని, గౌతమాగ్నికిను నమస్కారంబులు గావించి "ఓతండ్రీ! నీవు దారపరిగ్రహంబు గావించి భక్తిభావంబున నీను శ్రేయస్సునని, గౌతమిని సేవించుచుఁ బుత్రవంతుండవై ఒప్పారఁజేసి

లఁబులను యజ్ఞఁబులను నిర్వర్తించి కృతకృత్యుఁడవై చిరకాలఁబు స్వర్గసుఖంబు లనుభవింపుము." అని యాశీర్వదించెను. పిప్పలాయుఁడు ఋను బీత్యవాక్యపాలనంబునకు బద్ధకంకణుం డయ్యెను. అప్పుడు దధీచి కుమారుని మరలమరల నూఱడించుచు భార్యాసహితుండై సురగణానుమతంబున మరలస్వర్గారోహణంబు గావించెను.

అప్పుడు దేవతలు ససంభ్రములై ఁఁమునికుమారా! నీచే నిర్మితంబైన యీకృత్యనుండి దారుణానలజ్వాలలు వెలువడుచున్నవి. జగద్ధితంబుకొఱకు వీనిని శాంతింపఁజేయుము." అని వేఁడికొనుటయు పిప్పలాదుండు ఁఁనేనీకృత్యను నివారించుటకు సమర్థుండను గాను. నే నసత్యము చెప్పఁజాలను. మీరే దానిని శాంతింపఁజేసికొనుఁడు. ఈభీషణాకారిణి యగుకృత్తి నాయెడలఁగూడ విపరీతభావముతో నున్నది." అనియెను. అంత దేవతలు కృత్తిని సందర్శించి శాంతింపవలయునని యూహించి, అగ్నిదేవునిఁగూడ ననేకవిధంబులఁ బ్రార్థించిరి. కాని యూయిరువురుగూడ నందుల కంగీకరింపక ఁఁమీ యభీష్టమును భక్షించుటకొఱకే మేమీబ్రాహ్మణునిచే నుత్పాదితులమైతిమి. మేము సర్వభూతభక్షణంబునకై యుద్యమించితిమి. ఇది యన్యథా యెట్లు కాఁగలదు? పంచమహాభూతంబులును, చరాచరంబగు సమస్తప్రపంచమునుగూడ మాముఖద్వారమునఁ బ్రవేశింపవలసినదే. ఈవిషయంబున నిఁకఁ జెప్పవలసిన దేమున్నది?" అని నిశ్చయంబుగాఁ బలుకుటయు దేవతలు బ్రహ్మతోఁ బాలోచించి మీయిరువురును క్రమక్రమముగా లోకగ్రాసము గావింపుఁడని కోరిరి. మీయిచ్ఛానుసారంబుగ సర్వంబును నాకు భక్ష్యంబగుఁగాక యనిపలుకుచు నాకృత్య యూర్ధ్వముననుండి నిటలాగ్నిజ్వాలామాత్రము లోకభీకరముగ వెలువడుచుండుటఁ

యు సుర లయ్యగ్నిం గాంచి ''ఓయగ్నిదేవా! జలం బన్నిటికంటెను జ్యేష్ఠతమంబైనది. నీవును ఆదిమూర్తివే. జలంబులకంటెను సముద్రుడు జ్యేష్ఠుడు. కావున నీవాతని భక్షింపుము. మాచెప్పినమాట విని నీవచ్చటికిఁ బోయి సముద్రుని యథాసుఖంబుగ భుజింపుము'' అని ప్రార్థించిరి.

అగ్నిదేవుఁ డించుక శంకితుండై ''జలంబులలో నేను ప్రవేశించుట యెట్లు? నేనచ్చటికిఁ జేరినంతనే మీరందఱును జేరి నన్నానుహ జలంబునఁ బ్లావితునిం గావింపుఁడు'' అనియెను. దేవత లాతనిం దీసికొనిపోవుట కుపాయంబు గానక ''ఓవైశ్యానరా! నిన్నచ్చటి కెట్లు గొనిపోవలయునో నీవేచెప్పవలయు నని యడిగిరి. అగ్ని యించుక యాలోచించి ''గుణవతి యగుకన్యక స్వర్ణకలశంబున నన్నుంచి యచ్చటికిఁ దీసికొనిపోయినచో నేనశ్రమంబుగఁ బోగలను'' అని చెప్పెను. అప్పుడు దేవతలు వీతిహోత్రుని వరుణాలయంబునకుం గొనిపోవలయు నని సరస్వతీదేవిం బ్రార్థించిరి. సరస్వతి వారిం గాంచి ''నేనొక్కటె సీతనిం దీసికొని పోఁజాలను. నావంటివారు మఱినలుగురై వచ్చి సీతనినతిశీఘ్రముగ సముద్రమునందుఁ జేర్పఁగలుగుదుము'' అని చెప్పెను. అమరు లామాట లాలించి గంగను, యమునను, నర్మదను, తపతిని సరస్వతికి సాయపడవలయు నని ప్రార్థించిరి. వారందులకు సమ్మతించుటయు సరస్వతీదేవి వారినాహ్వయ్యంబున నయ్యనలుని గనకకలశంబునం జేర్చి జగత్పతియగుసోమనాథుండు విబుధగణసహితుండై వెలసియున్నప్రభాసతీర్థంబున కాతనిం దీసికొనిపోయెను. అక్షేత్రంబునందు సరస్వతీప్రముఖపంచనదులును విశ్రమించెను. ప్రబలుండగు ననలుం డచ్చట నుండి మెల్లమెల్లగా జలపానంబు గావింపఁ దొడంగెను.

అనంతరము దేవతలు పరమేశ్వరుం గాంచి "దేవా! దధీచిము నీంద్రునియస్థిసమూహమును స్పృశించియున్నమాకును, గోగణంబుల కును బవిత్రత యెట్లుచేకూరునో యానతీయవలయును" అని ప్రార్థిం చుటయు శివుండు "దేవతలును, గోగణంబులునుగూడ యత్నపూర్వ కంబుగ గంగావగాహనంబు గావించినచో బాపవిముక్తి యగును. అమ్మునీంద్రునిశల్యంబులును భావనగంగాజలధౌతంబులై పవిత్రంబు లుగాగలవు" అని బోధించెను. దేవతాగణంబులు మహాదేవునియా జ్ఞానుసారంబుగా గంగాస్నానంబు చేసి పాపముక్తిం గాంచెను. అందు వలన నాతీర్థంబునకుఁ బాపనాశనం బనునామంబు గలిగెను. అచ్చటఁ గావించుస్నానదానాదికంబులు బ్రహ్మహత్యాదిమహాపాపవిమోచకం బులు. గోగణంబులు స్నానముచేసిన స్థానము గోతీర్థంబనునామంబు గాంచెను. అచ్చట స్నానంబు గావించిన గోమేధయాగఫలంబు సిద్ధిం చును. దధీచిశల్యంబులు ధౌతంబులైనచోట పితృతీర్థనామంబున విరాజిల్లుచున్నది. ఆతీర్థంబునఁ బ్రేతభస్మమునుగాని, శల్యములను గాని, నఖరోమాకులనుగాని నిక్షేపించినచో నట్టిప్రేతల కాచంద్రా ర్కముగ స్వర్గవాసంబు లభించును. అట్టివా రెంతపాపాత్ములైనను వారికి నిస్సంశయముగా స్వర్గప్రాప్తి కాఁగలదు. చక్రేశ్వరతీర్థము మొదలుకొని మూఁడుతీర్థంబులును సకలపుణ్యఫలదంబులైయుండును.

తరువాత దేవతలు సంప్రీతులై మహాదేవు నుద్దేశించి "దేవ దేవా! ఈస్థానంబున సూర్యనారాయణుండు సుప్రతిష్ఠితుండై యుండఁ గలఁడు. మేమిఁక మాస్థానంబులకుం బోవుట కనుమతింపఁగోరెదము. సూర్యుఁడే యీజగంబునకు సనాతనాత్మస్వరూపుఁడై యున్నాఁడు. అతఁడే సర్వదేవమయుఁడు. మేమాతని నీతీర్థంబునఁ బ్రతిష్ఠించితిమి. జగద్ధాత్రి యగుగంగయు, త్రిలోకపుండగుమహాదేవుండును వెలసి

ఱుగఁ బాపము సర్వదేవాధిష్ఠితంబే కదా!" అని విన్నవించి దేవతలు పిప్పలాగమనికడ నెలపు గైకొని నిజనివాసంబులకుం జనిరి. కాల క్రమంబునఁ బిప్పలవృక్షంబు లన్నియును స్వర్గావాసంబు గాంచెను. పరితాపవంతుఁ డగుపిప్పలాదుఁ డాకపిప్పలవృక్షమును క్షేత్రపాల కర్తవ్యంబునకు నియోగించి తాను శివపూజం గావించుచు గౌతమాత్మజాతను బెండ్లియాడి యామెవలన సంతానంబు గాంచి శ్రీలాభంబును యశోలాభంబును గాంచి యంతంబున సుహృజ్జనసహితంబుగా స్వర్గప్రాప్తిం గాంచెను. అప్పటినుండియు నాతీర్థము పిప్పలేశ్వరనామంబున విఖ్యాతంబయ్యెను. అతీర్థస్మరణమాత్రంబున సకలయజ్ఞఫలంబులును లభించును. దానిని దర్శించుటవలనను, నచ్చట స్నానదానాదులం గావించుటవలనను నెట్టిపుణ్యఫలంబులు సిద్ధించునో యెవ్వరును వర్ణింపఁజాలరు. అచ్చట మహాదేవుఁడు చక్రేశ్వరపిప్పలేశ్వరనామంబుల చేఁ బ్రఖ్యాతుండై యుండెను. సరహస్యంబుగ నీవృత్తాంతము నెఱిఁగినవారికి సర్వకామప్రాప్తి యగును. సూర్యప్రతిష్ఠవలనను, సకలదేవలోకాధిష్ఠానమువలనను నీక్షేత్రమునకుఁ బ్రతిష్ఠానంబను నామ్యాయంబు గలిగెను. ఇది దేవతలకతిప్రియమైనది. అతిపుణ్యతమం బగునీచరిత్రమును శ్రద్ధతో వినువారును, బఠించువారును, స్మరించువారును దీర్ఘాయుష్మంతులై ధనవంతులును, ధార్మికులునై యంతంబున శివసాయుజ్యంబు నందఁగలరు.

—• నాగతీర్థము. •—

నాగేశ్వరమహాదేవునిచే విరాజితం బగునాగతీర్థము సర్వకామప్రదమైనది. పూర్వకాలంబునఁ బ్రతిష్ఠానపురంబు రాజధానిగా సోమవంశతిలకుఁ డగు శూరసేనుఁ డనురాజు పాలించుచుండెను. శ్రీమం

తుండును, మతిమంతుండు నగునాభూపాలుండు సంతానంబుకొఱకు సతీసహితంబుగ ననేకపుణ్యవ్రతంబు లాచరించెను. వానికి ఫలంబుగా నొంతకాలంబున కాతనిసహధర్మిణి గర్భిణియై కర్మవశంబున నతి భీషణాకారుండగు నొకసర్పకుమారునిఁ బ్రసవించెను. మహారాజకుమారునిసంగతి యితరుల కెవ్వరికిని దెలియనీయక యతిరహస్యంబుగ నాతని బెంచుచుండిరి. రాజునకు సర్పకుమారుం డుదయించె ననువిషయము తల్లిదండ్రులకంటె నితరులెవ్వరు నెఱుంగరు. అమాత్యులు పురోహితులు దాదులు మొదలగువారికిఁగూడ నీవృత్తాంత మవిదితమై యుండెను.

మహారాజసర్పకుమారుని జూచుకొనుచుఁ బ్రభ్యహమును సతీసహితంబుగా సంతసం బగుచుండెను. ''మాగర్భంబున నిట్టిసర్పం బుదయించుటకంటె మేమపుత్రికులమైయున్నను మంచిదే గదా! ఇది మహావిషధరంబయ్యును మనుష్యుడవలె మాటలాడఁగలుగుచున్నది. ఈవిచిత్రజన్మమునకుఁ గారణమేమి చెపుమా!'' అని తల్లిదండ్రులు విచారించుచుండిరి. ఇట్లుండ నొకనాఁ డాసర్పకుమారుఁడు తండ్రిం గాంచి ''తీజసకా! నాకుఁ జూడాకర్మంబును నిర్వర్తించి యుపనయనం బు గావించి వేదాధ్యయనంబు చేయించుటకుఁ బ్రయత్నింపుము. ద్విజాతులగువారు వేదాభ్యాసము గావింపనంతవఱకును శూద్రతుల్యులై యుందురు.'' అని ప్రార్థించెను. తోగసేనుఁడు కుమారునివచనం బు లాలించి మిగులదుఃఖితుండై యొకసబ్రహ్మణుని రావించి సుతుని కుచితసంస్కారంబుల నాచరింపఁజేయించెను.

వానికుమారుఁ డాబ్రాహ్మణునిచెంత వేదాధ్యయనంబుచేయుచు నొకనాఁడు దనకులం గాంచి ''తండ్రీ! నేను పెద్దవాఁడనైతిని. నాకు వివాహంబు గావింపవలయును. కుమారునకుఁ బెండ్లిగావింప

నంతవఱకుఁ దండ్రికిఁ గార్యసిద్ధి గానేరదు. పుత్రవంతుండై యెవ్వఁ డక్కుమారునకి వేదవిహితంబులగు సకలసంస్కారంబులను గావింపఁ జాలకుండినో యాతఁడు నరకపతితుండగును" అని చెప్పుటయు మహారాజు విస్మితుండై పన్నగరూపుండగు తనయుం గాంచి యెట్లో తప్పించుకొనవలయు నరునుద్దేశముతో "నాపేరు విన్నంతనే మహా వీరపురుషులుగూడ భయభ్రాంతులగుచుందురు. అట్టినాకుమారున కుఁ గన్యాదానము చేయుము నని నాయొద్ద కెవ్వరు వచ్చి చెప్పఁగిలరు" అనియెను.

ఫణికుమారుం డామాటలాలించి "తండ్రీ! వివాహంబులు బహుప్రకారంబులై యున్నవి. అందు రాజులకు శస్త్రబలప్రకటనం బుచేఁ గన్యాహరణంబుగావించి చేసికొనువివాహమే యుత్తమమైనది. పుత్రునకుఁ బరిణయంబు గావించువఱకును దండ్రికృతకృత్యుండు గానేరఁడు. నాకు నీవు పెండ్లి చేయకున్నచో నేను నిశ్చయముగా గంగా జలంబులం 'బడి ప్రాణత్యాగంబు గావించుకొందును" అనియెను. మహారాజు కుమారుని దృఢోద్వేగము నెఱింగి యమాత్యులను బిలిపించి "నాకుమారుండగునాగేశ్వరుండు యువరాజ్యాభిషేకంబున కర్హుండై యున్నవాఁడు. ఆతఁడు గుణాకరుండును, మతిమంతుండును శూరుండును, దుర్జయుండును, శత్రుతాపనుండునై యుండెను. రథ గజతురగధరుశ్చాలనంబున నాతనితో సమానుఁడీజగంబున నెవ్వండును లేఁడు. నేనిప్పుడు పెద్దవాఁడ నైతిని. కుమారునకు వివాహం బు గావించుట నాకనన్యకర్తవ్యమై యున్నది. రాజ్యభారం బాతఁ డాతనిపైఁ బెట్టి నేనిఁక నిశ్చింతుఁడ నై యుండెదను. వివాహంబైనఁ గాని కుమారుఁ బాల్యచాపల్యంబు వదలదు. కావున నాకిల్లవిధంబుల హితుఁ లెఱుఁగుఁ నాకుమారునిపెండ్లిప్రయత్నంబుఁ గావింపవలయును

అతనికిఁ బరిణయంబైనచో నాయెల్లవిచార బులును వదలిపోఁగలవు. పుత్రునియందు రాజ్యభారంబునుంచి వనవాసంబు గావించురాజులే సుకృతాత్ములుగదా!" అని చెప్పెను.

అమాత్యులును రాజాజ్ఞను శిరంబునం దాల్చి కృతాంజలిపుటులై వినీతభావంబున "ఓమహారాజా! నీవు జగత్ప్రసిద్ధచరిత్రుఁడవు. అట్టినీకుమారుఁడును గుణశ్రేష్ఠుండగును. అతనివివాహంబుకొఱకు అంత యాలోచన యెందులకు?" అనుటయు రాజు గంభీరభావముతో నూరకుండినే కాని తనకుమారుఁడు సర్వమూర్ఖుఁడని యమాత్యులకుఁ గూడఁ దెలుపలేదు. అమాత్యుల కావిషయమేమియును దెలియనే తెలియదు. రాజసంగతినల్లే రహస్యముగ నుంచి మిత్రులనుద్దేశించి మరల "మంత్రులారా! ఎచ్చటనైన సద్గుణవతియగుకన్యయున్నట్లు మీకుఁ దెలియవచ్చినదా? ఎవ్వరితో సంబంధముచేసికొనిన మనకుల గౌరవములకు భంగము కలుగకుండునో, ఎవ్వనివంశ ముత్తమమైనదో యట్టిశ్రీమంతుఁడును, భాగ్యభోగసంపన్నుఁడును, శౌర్యసాహసాలం కారుఁడును, గుణవంతుఁడు నగుపాత్రునిగూర్చి వాకుఁ దెలుపవలయు ను" అని యడిగెను.

అప్పుడు రాజకుటుంబాభిమానియు, హితాకాంక్షియు, సాధు చరిత్రుండును, సత్కులసంజాతుండు నగునొకమంత్రి రాజాభిప్రాయం బును గ్రహించి "ఓమహాప్రభూ! పూర్వదేశమున సుజయుఁడను నొకభూపాలశేఖరుండు గలఁడు. అతనిచతురంగబలంబులకును, రత్నం బులకును లెక్కలేదు. ఆమహారాజునకు మహాధనుర్ధరులగు నెనమం దిపుత్రులు గలరు. వారికి భోగవతి యనునొకసోదరి యున్నది. ఆమెసాక్షాల్లక్ష్మీస్వరూపిణియే. నాథుఁడా! ఆకన్య వరయువర జున కర్ధాంగియగుటకు యోగ్యురాలని నాకు తోఁచినది" అని మనవి

చేసెను. రాజావృద్ధామాత్యునివచనంబుల కానందించి "అమాత్య శేఖరా! విజయభూపాలుండు తనతనయను మనయువరాజున కిచ్చునట్టి యుపాయ మాలోచింపవలయు" అనియెను. ఆమాటవిని యా మంత్రి యక్కార్యనిర్వాహణంబునకుఁ దన్ను నియోగింపవలయు ననికోరెను. మహారాజుచలకు సమ్మతించి వస్త్రభూషణాదులచే నాతని సన్మానించి విపులసైన్యముతో నాతని విజయభూపాలుచెంతకుఁ బంపించెను.

అమాత్యుండును బూర్వదేశంబునకుం జని వివిధనీతిగర్భితవచనంబులచేతను, వివిధోపాయంబులచేతను విజయభూవల్లభునిమన్ననలం గాంచి యాతనితనయ యగుభోగవతిని శూరసేనమహీకాంతునితనయుని కొసంగునట్లు సంబంధమును స్థిరపఱచుకొనియెను. విజయుండు సభాస్థానంబున నామంత్రిశేఖరుని సన్మానించి తనకన్యనిచ్చుటకు సమ్మతించెను. అట్లుకృతకృత్యుండై వృద్ధామాత్యుండు విజయమహీరమణునికడ సెలవు గైకొని మరలఁ బ్రతిష్ఠానంబున కేతెంచి శూరసేనున కెల్లవిషయంబులను సవిస్తరంబుగ విన్నవించెను. మహారాజు మంత్రిశేఖరునిసామర్థ్యమును గొనియాడెను.

తదనంతరం గొంతకాలంబునకు రాజానుమతముం గాంచి యా తనియాలోచనము నంగీకరించి వృద్ధామాత్యుండు వస్త్రాలంకారభూషితులగు సితేతరనచివగణంబులతోడను, భుజనబలంబులతోడను, బహుసేనాబలంబులతోడను మహాసైభవముతోడిను వివాహప్రస్తావంబు గైకొని మహారాజగుపిజయునిచెంతకుం బోయి సభాముఖంబున నాతని సందర్శించి "మహారాజా! మాశూరసేనభూపాలనందనుండగు నాగేశ్వరుఁడు మిగులసుగుణవంతుఁడు. బుద్ధిమంతుఁడు. కొండొక కారణంబున నాతఁడిచ్చటి కేతెంచుట కంగీకరింపలేదు. ఓనృపాలా!

క్షత్రియవివాహంబులనేకప్రకారంబులై యుండునుగదా! వసునిశ్ర్రుంబునకును, భూషణంబునకును నూడఁ బెట్టి గావింపవచ్చును. కేవలము క్షత్రియులకైనను, బ్రాహ్మణులకైనను సర్వదా సత్యవాక్యమే ప్రధానమైనది. ఈవిశ్వాసమునుంచి మీరు మాయువరాజు కృపాణంబునకును గిరీటంబునకును వరపాణిగ్రహ్యంబు గల్పించి కన్యాదానంబు గావించుట కంగీకరింపవలయును" అని ప్రార్థించెను.

విజయమహీరమణుఁడావృద్ధామాత్యునివచనంబులయందు విశ్వాసముంచి వరస్థానంబున నాతనిఖడ్గంబునుంచి భోగవతీపరిణయమును సంపన్నంబు గావించి, తఁ డప్రధానామాత్యునితోఁ గూడ నాబిడ్డను భర్తృగృహంబునకుఁ బంపించెను. రాజసువిజయుండు ప్రహ్లాదుడయుండై తనకుమాడికకు యౌతకంబుగా బహుగోహిరణ్యాంబులను దాసదాసీజనంబును, రథగజతురగాదులను నొసంగి తనసుతితోఁగూడఁ బంపించెను. మఱియు నాతఁడు వరపక్షముండి మేలొందినవారినెల్ల బహువిధసన్మానంబులచేఁ బరితృప్తులం గావించెను. క్రమముగా వారు ప్రతిష్ఠానంబున కేతెంచుటయు వృద్ధామాత్యుండు నవవధూసహితంబుగా విజయభూపాలుం డాసంగిన యెల్లబలమునూ నఖిలమును శూరసేనధరణీవరునకు నివేదించి యెల్లవిషయంబులను సవిస్తరంబుగ విన్నపంబు చేసి కృతకృత్యుండయ్యెను. కన్యయగుభోగవతితోఁగూడ వచ్చిన యమాత్యాదిపరిజనంబులకందఱకును శూరసేనుండు బహుమానపురస్సరంబుగ సత్కృతులం గావించి వారి సంపించెను.

రూపయౌవనగుణసంపన్న యగుభోగవతీకన్య స్వామిగృహంబుఁ జేరి సర్వదా ప్రశాంతచిత్తంబున నత్తిమామలకు శుశ్రూషలం గావించుచు సుఖముగా నుండెను. ఆమె భర్త యొకభయంకరసర్ప

ముగదా? ఆసర్పకుమారుఁడు రాజభవనంబునం దొకసువర్ణమణిమ
యంబును, సుగంధకుసుమమయంబును, సుశీతలంబును, నిర్జనంబును
నగుగృహంబున నివసించి యుండెను. భోగవతి యత్తవారింటికి వచ్చు
టయే గాని యింతవఱకును దనభర్తను దర్శించి యుండలేదు. సర్ప
కుమారుఁడు ప్రతిదినమును దల్లిం గాంచి నాభార్యయగురాజకుమారి
నాచెంతకు వచ్చుట లేదేమమ్మా యని యడుగుచుండెను. కుమారుని
యాత్రిముంగాంచి తల్లియొకనాఁడు దాసింబిలిచి "ఓసుభగా! నీవు
నాకోడలుభోగవతిచెంతకుఁ బోయి యామెతో నేకాంతముగా నీభర్త
యొకనాఁగకుమారుఁ డని చెప్పము! ఆమాట విని యామె యేమను
నో వచ్చి నాకుఁ జెలుపుము." అని చెప్పి యామెను బంపెను.

దాసియు రాణియాజ్ఞ నంగీకరించి భోగవతిచెంతకుం బోయి
యెవ్వరు లేకుండఁ జూచి సవినయంబుగా "అమ్మా! నీభర్త కేవలము
మానవుఁడు గాఁడు. అతఁడు దేవతామూర్తి. సర్పాకారముతోఁ నుం
డును. నీవీమాట యెవ్వరికిని దెలియనీయవలదు" అని చెప్పెను.
భోగవతి యామాట విని "సాధారణముగా మానవమానవతులకు
మానవులే భర్తలగుదురు. నాపుణ్యవశంబున నాకు దేవమూర్తి
స్వామి యయ్యెను" అని పరమానందముతోఁ బలికెను. అప్పుడు
దాసి మరలివచ్చి యాసర్పకుమారునకును, రాజునకును, రాణికిని
భోగవతిమనస్సంతుష్టినిగూర్చి యెఱింగించెను. రాజంతయు నాలించి
కర్మగతింగూర్చి తలంచుకొని విచారింపఁదొడంగెను.

ఇట్లు కొంతకాలము గడచినతరువాత నొకనాఁడు భోగవతి
తనప్రాణసఖిం గాంచి "చెలీ! నావయసంతయును నిరర్థకముగాఁ గడ
చిపోవుచున్నది. నానాథు నొకసారి చూపింపవా?" అనియెను. సఖి
మిగులవిచారించియు దనహృదయంబునెఱుకపడనీయక యాభోగవతిని

మొటఁబెట్టుకొనిపోయి యతిభీషణాంజనోపశోభితాంబును బ్రీతిం
యందున్న నాగేశ్వరుని దర్శింపఁజేసెను. అరమోడ్పుఁగ్రీ యూనిద్రనష్టాసం
బున సుగంధకుసుమశయ్యపై శయనించియున్న సచ్చాకాండగు స్వా
మిం గాంచి కృతాంజలియై మృదుమధురస్వరంబున ''నాథా! నేఁ
డేవశత్నినైతిని. నీచే నిట్లనుగ్రహింపఁబడి నేఁడు ధన్యనైతిని.'' అని
పలుకుచు నాతనిపర్యంకంబుఁ జేరి యాసక్తముతం నర్మభాషణచేత
యనేకప్రకారంబుల నుపచారించి సంతృప్తిం గూర్పఁదొడంగెను. అప్పు
డామె గీతవాద్యంబులచేతను, అంగసంగమంబులచేతను నాథుండగు
నాసర్వకుమారునితో నతివిలాసముగ విహరింపఁదొడంగెఁ. సుగంధ
కుసుమంబుల నర్చించియు, నమృతపానీయాహుల నర్పించియు నాతని
సంతృప్తుం గావించుచుండెను. అభోగవతి యట్లు విహరించుచుండఁ
నామె ప్రసాదంబువలన నానాగకుమారునకుఁ బూర్వజ్ఞానం బుది
యించెను.

అట్లు దైవకృతంబగుసమస్తవృత్తాంతము నాతనికి బోధయగుట
యు నాసర్వకుమారుఁడు రాత్రి యేకాంతముగా భోగవతింగూర్చి
''ప్రియా! నీవు రాజకుమారివయ్యును భీకరాకారుండగు నగునన్నుఁ
జూచి యేలభయపడుటలేదు?'' అని ప్రశ్నించెను. అప్పుడు భోగవతి
''ఆత్మేశ్వరా! దైవవిహితంబులగు సంఘటనములఁ బరిహరించుకొనుట
యెవ్వరితరము? విశేషించి పతిదేవ నతులకుఁ బరమగతి గదా!'' అని
యెను. అమాటకు నాగేశ్వరుండు సంతుష్టుండై మందహాసంబు చేయు
చు ''దేవీ! నీకు నామొడలం గలభక్తికి నేను సంతుష్టుండ నైతిని. నీ
కేమి గావలయునో కోరుకొనుము. ఓరన్నంగీ! నీవుప్రసాదంబుచే నాకుఁ
బూర్వస్మృతి గలిగినది. పూర్వము నేను దేవదేవుం డగుపినాకపాణిచే
శపింపఁబడితిని. శేషపుత్రుండ నగునేను మహాదేవునకుఁ గరాళంకార

మై యుంటిని. అప్పుడు నీవే నాకు భార్యవు. ఒకప్పు డీశ్వరుం డువాదేవితో సరససల్లాపంబులాడుచు నామె వచనంబులకుఁ బ్రీతుండై చిన్నగా నవ్వుచుండెను. ఆతనిసన్నిధానమునం దున్న నేనును నిస్సంశయముగా హసింపసారంభించితిని. అది చూచి శంభుండు కుపితుండై నన్ను మానవగర్భంబున సర్వజన్మంబు గాంచునట్లు శపించెను. అందువలన నీవును నాకొఱకు మానవివై జనించితివి. కాని నీకుఁ బూర్వస్మృతి యున్నది. మహేశ్వరుండు నన్నుశపించినప్పుడు నేనును నీవును గలసి యద్దేవుని కృపాప్రార్థనంబు గావించుటయు వాతండు పసిన్నుండై ‘నీవు నీపతితోఁగలసి గౌతమీతీరంబున ననన్నారాధింపుము. అప్పుడు నీవు నీభార్యసాహాయ్యంబువలన శాపవిముక్తుండవయ్యెదవు” అని యనుగ్రహించెను. ఓభూపాలనా! అందువలననే నేనిట్లు సర్వాకృతివై జనించితిని. ఇప్పుడు నన్ను నీవు గౌతమీతీరంబునకుఁ దీసికొనిపోయి నాతోఁగూడ శివపూజ గావింపుము. ఈరీతిగాఁ జేసినచో నేను శాపముక్తుండ నగుదును. తరువాత మనమిరువురమును శివపదలాభంబు నందఁగలము. ప్రియా! ఈజగంబునందలి జీవుల కందఱకును శివుఁడే యేకమాత్రశరణ్యుఁడు గదా!” అని చెప్పెను.

భర్తృవచనంబు లాలించి భోగవతీదేవి యీవృత్తాంతమంతయు నత్తమామల కెఱింగించి వారియనుమతిం గాంచి తననాథునితో గౌతమీతటంబునకుం దీసికొనిపోయి యాపావనజలంబుల నవగాహనంబు గావించి పతితోఁగలసి శివపూజం గావింప నారంభించెను. అప్పుడు భగవానుం డగుశివుండు ప్రసన్నుండై యానాగేశ్వరునకు దివ్యరూపంబును బ్రసాదించెను. సర్పకుమారుండును మనోహరపుష్పాభరణాంబు గావించి సతీసహితంబుగా జననీజనకుల చెంతకుం జని

నమస్కారంబు గావించి తమశివలోకగమనంబునకు వారియనుమతిం గోరుటయు మహామతియగుశూరసేనభూపతి యంతయు నెఱిఁగినవాఁ డై "వత్సా! నీవే మాకేకపుత్రుఁడవు. ఈరాజ్యమంతయునీయది. కావున నీవించెల్లివిధంబుల రాజభోగంబు లనుభవించుచు బహుపుత్ర వంతుండై మద్వంశము నభివృద్ధిగావించి తల్లిదండ్రులమగుమేము పర లోకంబున కరిగినతరువాత శివపురంబునకుఁ బోవచ్చును. కుమారా! మాయభియతంబుదీర్చి కొంతకాలంబు మాపుత్రుండవై విహరించి మాకన్నులపండువు చేయుము" అని సరితిశయప్రేమపూర్వకంబుగ వచియించెను.

నాగేశ్వరుండును బిత్రవచనంబుల కంగీకరించి కమనీయమూర్తి యై జననీజనకులపరమాదరంబు గాంచుచు రాజ్యపాలనభారంబు వహించి పుత్రవంతుండై పితరులయనంతరంబునఁ బుత్రులకుమహీరా జ్యంబును భాగించి యొసంగి కొంతకాలంబు వానప్రస్థాశ్రమంబుస్వీక రించి పిమ్మటఁ గళత్రసహితుండై శివపురంబుఁ జేరుకొనియెను. అప్ప టినుండియు నాతీర్థము నాగతీర్థంబని ప్రసిద్ధిగాంచెను. అచ్చటనే భోగవతీదేవి నాగేశ్వరునిఁ బ్రతిష్ఠించెను. ఆతీర్థంబునందలి స్నానదా నాదులు సకలయజ్ఞఫలదాయకంబులు.

— మాతృతీర్థము —

జగద్విఖ్యాతం బగుమాతృతీర్థము మానవులకు సర్వసిద్ధిప్రద మైనది. ఆతీర్థస్మరణమాత్రంబున సకలజీవులకును ఘనసాపహారాతి యగును. పూర్వకాలంబున నతిభీమాంబకదేవ సురయు, నుసన్వా ప్తంబయ్యెను. ఆసమరంబునం దమకు లసురవీరులను జయింపఁజాలం పోయిరి. అప్పుడు బ్రహ్మాదేవుండు సురసమూహంబుగా శూలపాణిసన్ని

ధీం బోణు కృతాంజలిపుటుండై ''దేవదేవా! మున్ను సురాసురులు గలసి సముద్రమథనంబు గావించినప్పు డందు ముందుగా గాలకూటం బుదయించెను. దానిని నీవుగాక యెవ్వరు హరింపఁగలిగిరి? మన్మథుం డు కుసుమధన్వియై కుసుమశరంబులచేఁ ద్రిభువనంబులను జయించి మించినయోఘుఁడు. అట్టిశాఁడు సురాసురవంద్యుండవగునీపై శర సంధానంబు గావించినంతనే విఱుచుంబు వంచెను. ఓస్మరహరా! క్షీర సాగరమథనం బుదయించినయమృతమును దేవతల కనుగ్రహించి నీవు హాలాహలంబును గంఠంబువఁ దాల్చియుంటివి. ఓనీలకంఠా! అంతటి సమర్థులగుప్రభువులు నీకంటె నెవ్వరున్నారు? అట్టిత్రిభువనేశ్వరుండ వగునీ వసురవిజితులగు సమరులనుద్ధరింపవలయునం'' అనిప్రార్థించెను.

భగవానుండగు శూలపాణి పద్మాసనుని స్తోత్రంబునకుఁ బ్రస న్నుండై ''ఓదేవతలారా! మీరాయభీష్టవరప్రార్థనంబు గావింపుఁడు'' అని యనుగ్రహించెను. అప్పుడు దేవతలు సంతుష్టులై ''ఓవృషభ ధ్వజా! దానవులవలన మాకతివిషమసంకటంబు సంప్రాప్తించినది. నీవు మాకునహాయుండవై వచ్చి దురాత్ము లగునయ్యసురుల నిర్జింప వలయును. మమ్మురక్షింపవలయును. మేము నీమూలముననే దిక్కు గలవారమైతిమి. నీవు మాకకారణమిత్రుండవు గాకయున్నచో నార్త లమగుమాకన్యగతి యేమున్నది?'' అనిప్రార్థించుటయు మహాదేవుండు కరుణించి దేవతలతోఁ గలసి యసురదళంబులు విడిసియున్నచోటికిం బోయి వారితో నతిఘోరరణంబు గావించెను.

అసంగరంబున శంకరుండు క్రాంతుండై భయంకరరూపంబును ధరియించెను. ఆతనిలలాటఫలకమునుండి స్వేదబిందువులు నిపతితంబు లగుచుండెను. ఇట్లాతఁడు తామసీమూర్తిం దాల్చి దైత్యసంహారంబు చేయుద్యోగించెను. అసురవీరు లాభయంకరాకారమును గాంచి మాత

నితో రణంబు చేయఁజాలక మేరుపృష్ఠంబునుండి భూతలంబునకుఁ బలాయితులైపోయిరి. ఈశ్వరుండును వారిని దరిమిదరిమికొట్టుచుఁ బెంబడించుటచే వారు భూమండలమంతటను బరిభ్రమింపఁజొచ్చిరి. కాని శూలపాణిమాత్రము కోపావేశముచే వారిని వెంబడించి తంపుచునే యుండెను. అట్లు మహాభణంబు గావించుచుండఁగా నింతమాత్రలలాటమునుండి ఘర్మబిందువులు రాలుచువే యుండెను. అట్లాదేవుని స్వేదబిందువులు పడినచోటునందెల్ల మాతృగణంబు ముద్భూతంబులగుచుండెను. అమ్మాతృగణంబులందఱును గలసి మేమిఁకాక్షసంహారమును భక్షించెద మని శంకరునిం గూర్చి ప్రార్థించిరి. భగవానుఁడు వరములిచ్చుచు వారింగాంచి "ఈదానవులు స్వర్గమునుండి భూతలంబునకును, అటనుండి రసాతలంబునకును బరుగులెత్తుచున్నారు. వారెచ్చటికిఁ బోయిన నచ్చటికి మీరును బోయి యీమహాసురులను వధింపుఁడు! ఇప్పు డయ్యసురులు నాభయంబుచే రసాతలంబున దాఁగియున్నారు. మీరును వారిననుసరించి రసాతలంబునకరుగుఁడు!" అనియాజ్ఞాపించెను.

మాతృగణంబు లప్పుడు భూతలంబుమ భేదించుకొని దైత్యవీరులు దాఁగియున్నరసాతలంబునఁ బ్రవేశించి యయ్యసురులపయింబడి మహాసంగ్రామంబుగావించి యతిభీషణాకారంబులతో వారినంతటిని వధించి మరల దేవతలున్నచోటికేతెంచి విజయవార్తం దెలియఁజేసిరి. మాతృగణంబు లట్లు మరలివచ్చునంతవఱకును దేవతలాగాతమీతీరంబుననే నిలిచియుండిరి. మాతృగణంబులప్రస్థానంబును, సురగణంబులప్రతిస్థానంబును గాంచినయాహ్లేశ్వరుఁడు ప్రహ్లేశానామంబునఁ బ్రసిద్ధుఁ బయ్యెను. మాతృగణంబులు జనించినప్రదేశంబు లన్నియు మాతృతీర్థంబు లయ్యెను. అతీర్థంబు లన్నిటియందును రత్నాకరంబువఱకును భూబిలంబులు విరాజిల్లుచుండు. అప్పుడు దేవతలంత

ఱను మాతృగణంబులకు శివునివలెనే మీరును లోకము వారిచే బూజింపఁబడుదురుగాక యని వరంబుల నొసంగి యంతర్ధానులైరి. మాతృగణంబు లచ్చటనే ప్రతిష్ఠితంబులై యుండెను. ఆమాతృదేవీ మూర్తులు విరాజిల్లుచుండు స్థానంబు లన్నియును మాతృతీర్థంబు లయ్యెను.

ఆసకలతీర్థంబులును సురసేవ్యంబులే యనుచుండ నిఁక మాన వులమాట చెప్పనేల? అందలిస్నానదానాదులును, తర్పణంబులును గూడ నక్షయఫలప్రదంబు లగునని మహాదేవుం డానతిచ్చెను. ఈమా తృతీర్థవృత్తాంతమును స్మరించువారును, బఠించువారును, ఆకర్ణించు వారునుగూడ నాయురారోగ్యసుఖభోగంబులం గాంచఁగలరు.

—• బ్రహ్మతీర్థము •—

నేవమర్లభంబగుబ్రహ్మతీర్థము మానవగణంబులకు భోగమోక్ష ప్రదమైనది పూర్వకథయందు వర్ణింపఁబడినట్లుగా దానవసేనలు రసా తలంబునకుఁ బలాయితంబులగుచుండ మాతృగణంబులు భీషణాకార ములతో వారిని వెంబడించుచుండిరి. దేవతలందఱును గాతమీతలం బున నిలిచి యుండిరి. అప్పుడు గర్దభాకృతిం గాంచిన యతిభీషణం బగు బ్రహ్మదేవునిపంచమువక్త్రము మేఘగంభీరంబగునుచ్చైస్వరముతో "ఓ దైత్యవీరులారా! దానవసైనికులారా! మీరూరక భయపడి యేలపాఱిపోయెదరు? మీకెంతమాత్రమును నపాయము లేదు. శీఘ్రముగా మరలిరండు! నేనీసకలదేవతలను క్షణములో భక్షించివై చెదను." అని హెచ్చరించుచు దేవతలను భక్షించుటకుఁ బ్రయత్నిం పుఁ దొడంగెను.

అప్పుడు విబుధవరులందఱును భయభ్రాంతులై విష్ణుదేవుని గూర్చి "జగన్నాథా! మమ్ము రక్షింపుము! మా వినాశంబున కుద్యుక్తం బైనయీబ్రహ్మశిరంబును ఖండింపుము!" అని ప్రార్థింప నారాయణుం డిట్లనియె. అప్పుడు విష్ణుదేవుండు వారికి సాంత్వంబు కల్పించి "ఓయమరశ్రేష్ఠులారా! నేనీచక్రంబుచే సరసిజాసనునివక్త్రంబును భేదింపఁగలను. కాని యట్లు విచ్ఛిన్నంబయ్యు నాతని వదనంబు సకలలోకసంహారంబు చేయఁగలదు. కావున నేనొకయుపాయంబు చెప్పెదను వినుండు. త్రిలోచనుం డొక్కఁడే యీబ్రహ్మశిరచ్ఛేదనంబున కర్హుఁడు. అతఁడే దీనిని ధరించుటకు సమర్థుఁడు" అని బోధించుటయు నిర్జరులందఱును నిశ్చలచిత్తంబులతో శివస్తోత్రంబులను పఠింప నారంభించిరి.

అంతశివుం డమరగీతంబులకు సంతృప్తుఁడై వారికి సాంత్వంబు కల్పించి "సురవరులారా! నేనీబ్రహ్మదేవుని యతిభీషణం బగుపాపశిరంబును నఖంబులచేఁగాని, శస్త్రంబులచేఁగాని ఖండింతును గాని దాని నెచ్చటఁ బాఱవేయవలయునో తోఁచుటలేదు" అని చెప్పకుండఁగా భూదేవి "ఓదేవా! నేనీశిరంబును మోయఁజాలను. ఆశిరఃపతనంబువలన నేను రసాతలంబుకంటె నధోలోకంబునకుఁ గ్రుంగిపోపోవలసినదాన నగుదును" అని భయసంభ్రమంబులతో విన్నవించెను. తరువాత సముద్రుండును భీతుండై "మహాదేవా! నేనైనను దీని ధరింపఁజాలను. దీనిని నాయందుఁ బాఱవైచినంతమాత్రముననే నేను తుమ్మీభూతుండ నైపోదును." అని మనవి చేసెను. అప్పుడు నకలదేవతలు నేకవాక్యముగా "శంకరా! భక్తవశంకరా! లోకానుగ్రహంబుచే నీవే యీశిరంబును ధరింపవలయును" అని ప్రార్థించిరి.

ఈయుత్తరంబు ఖండింపకున్న లోకవినాశంబు చేయక మాన్న

దు. ఖండించినను దీనివలన జగద్వినాశమే కలుగునట్లున్నది." అని తలంచి శివుం డాశిరంబును నఖంబులచే దుంచివైచి తనకరంబు వసే నిలుపుకొనియెను. అమ్మహాదేవునిదుష్కరకార్యంబును గాంచి యమరులందఱు నాగాతమిత్రతటంబున నిశ్చలభక్తిభావంబులతో ననే కవిధంబుల నంబికానాథుని బ్రస్తుతించుచు "ఓదేవా! అతిభీషణంబగు నీబ్రహ్మశిరంబు మాకు మృత్యుముఖంబై మమ్మెల్లరను గబళింప నుద్యుక్తంబై యుండ నీవు మాయెడలఁ గరుణాళుండవై సూచీముఖాగ్నిబున దాని జవివిఘాతంబై యెండుఁ బడవైచినను నపాయంబ గుణని భావించి నీవే కరంబునం దాల్చి మమ్మును లోకంబులను రక్షించితివి. నీభూతదయ యసాధారణమైనది" అని మహాదేవునిఁ గీర్తించిరి.

అప్పటినుండియు నాతీర్థంబునకు బ్రహ్మతీర్థంబని పేరు గలిగెను. చతుర్ముఖబ్రహ్మమూర్తి యిప్పటికి నందు విరాజిల్లుచున్నది. అబ్రహ్మశిరంబును దర్శించివంతమాత్రమున బ్రహ్మవధప్రాప్తి యగును. పుణ్యంబు బ్రహ్మశిరచ్ఛేదంబు గావించినస్థానము రుద్రతీర్థమయ్యెను. ఆతీర్థమునందే సర్వదేవతాస్వరూపుండగు దివాకరుఁడు విరాజిల్లుచుండును. ఈతీర్థంబులోనుగూడ సూర్యనామంబు గాంచి నిరయయుజ్జ్వలప్రభంబులై యున్నవి. ఇచ్చట స్నానంబాచరించి సూర్యనారాయణుని సందర్శించువారికిఁ బునర్జన్మంబు గలుగదు. మహాదేవుండు బ్రహ్మదేవుని పంచమశిరంబు నిట్లు ఖండించి దాని నవిముక్తక్షేత్రంబున స్థాపించెను. గాతమిత్రతటంబున బ్రహ్మతీర్థంబునందు బ్రహ్మశిరస్నానమాత్రంబు దర్శించి యవిముక్తక్షేత్రంబున శివుఁగొలిచినఫలం బను బ్రహ్మకపాలముం గాంచువారు బ్రహ్మహంతకులైనను బవిత్రులగుదురు.

—। అవిఘ్నతీర్థము ।—

అవిఘ్నతీర్థము సర్వవిఘ్నవినాశకమైనది. ఒకప్పుడు గౌతమీనది కుత్తరతీరంబున దేవయజ్ఞంబు ప్రారంభింపఁబడి విఘ్నదోషంబులచే సంపూర్ణంబు గాక యుండెను. అప్పుడు దేవతలందఱును బ్రహ్మదేవునిపాలికిం బోయి సర్వవృత్తాంతమును నివేదించిరి. బ్రహ్మదేవుఁడించుకసేపు ధ్యానంబు గావించి "ఓసురవరులారా! వినాయకుండు గావించువిఘ్నంబులవలన మీయజ్ఞంబు పూర్తి గాకయున్నది. కావున మీరందఱును గలసి యాపదేవుం డగు వినాయకునిఁ బ్రార్థింపుఁడు" అని బోధించెను. దేవతల్లఁగే చేయుకుమని విన్నవించి మరలగౌతమీతీరంబున కేతెంచి గోదావరీజలంబులయం దవగాహనంబులు చేసి నిర్మలచిత్తులై భక్తిపూర్వకంబుగా "సమస్తకార్యంబులకధీశ్వరుండును, బ్రహ్మవిష్ణుపరిముఖనిఖలదేవగణంబులకును సర్వదావంద్యుండును, పూజ్యుండును, చింతనీయుండును నగువిఘ్ననాయకుండ నీకు శరణ్యుండగుఁగాక! వినాయకునింబోలి మఱియేదేవతలునుగూడ నభీష్టప్రదులు గాఁజాలరు. ఇట్టిదృఢనిశ్చయముతోనే త్రిపురవినాశంబుకొఱకుఁ ద్రిపురాంతకుండును వినాయకుని ముందుగఁ బూజించి యుండెను. అట్టియంబికావందనుండు మాయజ్ఞంబును నిర్విఘ్నముగఁ గొనసాగించుఁగాక! ఎవ్వని ధ్యానించుటచే నకలజీవాభిమతంబులును సిద్ధించునో, ఎవ్వఁడు దేవదేవియగుభవానిసంకల్పమాత్రంబుననే జన్మించెనో, ఎవ్వనియవయంబులవలన చరాచరప్రపంచమంతయును మహానందముం గాంచెనో, కృతార్థులగుదేవతలందఱు నేకవాక్యముగా జనన సమయంబునందే యెవ్వనికి విఘ్నేశ్వరుండని నామకరణంబు గావించిరో, ఎవ్వఁడు తల్లియొడియాదుండి యీమె పలదని వారించుచున్నను వినోదముకొఱకు బాలచంద్రుని బలవంతముగా శివజటాజూటము

ధ్వంబుఁ గప్పియుంచునో, ఎవ్వఁడు తృప్తుండయ్యెను, సోదరమాత్స ర్యంబువలనఁ దల్లిని విడువక స్తన్యపానంబు గావించుచుండునో, నీవు లంబోదరుండవగుమని శివుఁ డెవ్వనికి నామకరణంబు గావించి యుం డెనో, ఎవ్వఁడు నూపురారవంబు చెలంగ నటిలోకవినోదంబుగా నృ త్యంబు చేయుటం జాంచి సురగణపరివేష్టితుండగుశంకరుండు నంతు ష్టుండై యెవ్వనికి గణాధిపత్యంబు నొసంగి యభిషేకంబు గావించెనో, ఖడ్గకరంబున విఘ్నపాశంబును, మఱియొకభుజంబునఁ గుఠారమును ధరించి యెవ్వఁడు తన్నుఁ బూజింపనితల్లిదండ్రులకైనను విఘ్నంబుల నాపాదించుచుండునో యట్టివిఘ్నేశ్వరునితో సమానులగుదేవత లెవ్వ రున్నారు? ధర్మార్థకామకర్మంబులయందు సర్వపూజ్యుండును, దేవా సురులకు నిత్యారాధ్యుండును, సఫలారాధితుండును, పూర్వపూజ్యుం డగువినాయకునకు మాఱమస్కారము. స్వతంత్రుండును, సము ర్థుండును, అతిగర్వితుండును, భ్రాతృప్రియుండును, మూషకవాహ నుండును, సర్వఫలదాయకుండును, నగుదేవుఁడు మాకు వందనీయుఁ డగుఁగాక! సరసనృత్యగీతవిశారదుండును, వివిధవినోదంబులచేఁ దల్లి తాతండ్రులఁ బ్రీతులఁ గూర్చువాఁడును, సంతుష్టుండు నగుగణేశ్వరుఁడు మాకు రక్షకుండగుఁగాక! దేవప్రియుండును, అసురవైరియు, పితృభక్తుండును సర్వసమృద్ధిశాలియు నగుగణపతిని మేమాశ్రయించెదము. ఎవ్వఁడు తండ్రిచేఁ బూజితుండై నిర్విఘ్నంబుగ నాత్రిపురవిజయంబును సాధించెనో, యట్టివిఘ్ననాయకునకు మావందనములు." అని యనేక విధంబుల వినాయకునిఁ బ్రార్థింపఁదొడంగిరి.

గణనాథుండును వారిసన్నుతులకు సంతుష్టుండై "ఓనిర్జర పుంగవులారా! నాప్రసాదంబుచే మీయభీష్టంబు నిరంతరాయముగ నెరవేఱుఁగాక! మీరు నన్నుఁగూర్చి కావించినయీస్తోత్రమును

నియతవ్రతుఁడై నిశ్చలభక్తిభావంబునఁ బఠించువారికి దారిద్ర్యదుఃఖంబులు లేకుండఁజేతు! ఈక్షేత్రంబున భక్తిశ్రద్ధలతోఁ స్నానదానంబులు గావించువారికి నిశ్శ్రేయంబుగా సర్వకార్యసిద్ధి కాఁగలదు" అని యనుగ్రహించుటయు సమకాలమునందే దేవతలందఱును "తథాస్తు" అనియేకగ్రీవముగా నుచ్చరించిరి. తదుపరి వారందఱును యజ్ఞపరిసమాప్తి గావించుకొని స్వధామంబులకుం జనిరి. అప్పటినుండియు నాక్షేత్రమున కవిఘ్నతీర్థం బనునామంబు గలిగెను. అది సర్వకామప్రదంబును, సర్వవిఘ్నవినాశకంబు నైనది.

—॥ శేషతీర్థము ॥—

లోకవిఖ్యాతం బగుశేషతీర్థము సర్వాభీష్టదాయకమైనది. పూర్వకాలంబున శేషుండు రసాతలంబునకంతకును బ్రిథుండై పన్నగకులంబునంతనుం బరిపాలించుచుండెను. కాని కొంతకాలంబునకు దైత్యదానవులందుఁ బ్రవేశించి యాతని విదూరితునిం గావించిరి. అప్పుడు సర్పనాయకుండు విహ్వలుండై బ్రహ్మదేవునిచెంతకుం బోయి "దేవా! నీవు మాకును దానవులకునుమూఁడ రసాతలమును దానము చేసితివి. ఇప్పు డారాక్షసులు ప్రబలులై మాకందుఁ దావులేకుండఁ జేయుచున్నారు. కావున మేమిప్పుడు నీశరణంబుగోరి వచ్చితిమి. నీవే మా జీవనంబున కుపాయంబు చూపవలయును" అని ప్రార్థించుటయుఁ బద్మగర్భుండు "ఓయురగేంద్రా! నీవు గౌతమీతీరంబునకుం బోయి యచ్చటఁ బరమేశ్వరునిఁ బ్రార్థించినచో నీమనోరథసిద్ధి కాఁగలదు. అతనికంటె వభీష్టప్రదాత లీత్రిలోకంబులయం దెవ్వరును లేరు" అని యానతిచ్చెను.

అంత నసనాతుఁడ గౌతమిం జేరి యాఁడు స్నానంబు గావించి

గంగాధరుఁడుద్దేశించి "ఓమహాదేవా! నీవు త్రిలోకనాథుండవు. దక్ష యజ్ఞధ్వంసకుండవు. ఆదికర్తవు. ఈవిశ్వంబంతయును నీస్వరూపము. సహస్రశీర్షుండవు, సర్వసంహారకుండవు, సోమసూర్యాగ్నిజలస్వరూపుడవు; సర్వస్వరూపుడవు, సర్వేశ్వరుడవు నగునీకుఁ బునఃపునఃప్రణామంబు లాచరించుచున్నాను." అని స్తోత్రంబు గావించుచు నచ్చటఁ బరమేశ్వరు నుద్దేశించి హోమంబులం గావించెను. అయ్యగ్ని కుండము సర్వదా ఋజ్వరిల్లుచుండును. అందుచే నచ్చటిజలంబులు విశోష్ణంబులై యుండును.

మహేశ్వరుం డాతనిభక్తికి సంతుష్టుండై యానాగేశ్వరునకు రసాతలసామ్రాజ్యంబును బ్రసాదించెను. శేషుండును గృతార్థుండై శంకరుని యనుజ్ఞంగాంచి రసాతలంబుఁజేరి యచ్చట సుఖంబుగ నుండెను. అప్పటినుండియు నాతీర్థము శేషతీర్థంబయ్యెను. అది సర్వకామప్రదంబును, పవిత్రంబును, రోగదారిద్ర్యాపహారంబునై విరాజిల్లుచుండును. అచ్చటస్నానంబు లగువారి కాయురారోగ్యభాగ్యంబులు సిద్ధించును. ఈచరిత్రశ్రవణపఠనాకులు భుక్తిముక్తిప్రదాయకంబులు. అచ్చట శేషేశ్వరుండు ప్రతిష్ఠితుండై యున్నాఁడు. ఆప్రదేశంబున గౌతమికి నవంకలను రెండువేలనూఁతీర్థంబులు గలవు. అవియన్నియును సర్వకామదాయకంబులు.

బడబానలతీర్థము

బడబానలతీర్థంబున మహానలేశ్వరుండు ప్రతిష్ఠితుండై యుండెను. అందు బడబాగ్ని పరివహించుచుండును. ఈతీర్థము జరామృత్యునివారకమైనది. పూర్వము నైమిశారణ్యంబున మహర్షులాకతీర్థసత్రము ప్రారంభించిరి. అయ్యవసరంబునందు ఋషులు మృత్యువును

శమిత్రపదంబున నియోగించిరి. అదీక్షుయజ్ఞంబునందు మృత్యువు సవ
నకార్యనియుక్తుడై యుండుటచే జిరాచరప్రపంచమునందుఁ బశువు
లుదక్కఁ– మఱియెవ్వరును మృతులు గాకుండిరి. మానవులందఱు నమ
రులైపోయిరి. అప్పుడు స్వర్గము శూన్యంబై మర్త్యలోకము జననం
కుల మగుచుండెను. మృత్యువిట్లు జీవహత్యయం దుపేక్షఁ జూపుచుం
డుటవలన దేవతలు రాక్షసులనుద్దేశించి "మీరు పోయి మహర్షులయ
జ్ఞమును ధ్వంసము చేయుఁడు" అని చెప్పిరి. ఆమాటలు విని రాక్ష
సులు "యజ్ఞధ్వంసంబుగావించుటవలన మాకేమిలాభము! నిష్కా-ర
ణంబుగా నిష్ఫలంబుగాఁ గార్యారంభంబు గావించుననివేకు లెవ్వరుం
దురు?" అని ప్రశ్నించుటయు నమరులు మీరు యజ్ఞార్థభాగంబు
లభింపఁగలదని చెప్పిరి.

అప్పుడు రాక్షసులందఱు నందుల కంగీకరించి యజ్ఞవినాశార్థం
బుగా నైమిశవనంబునకుం జనిరి. ఋషులీవృత్తాంతమంతయుం దెలిసి
కొని మృత్యువుం గాంచి "ఓమృత్యువా! రాక్షసులు యజ్ఞవినా
శంబు గావింపవచ్చుచున్నారు. ఇప్పుడు మేమేమి చేయవలయును?"
అని ప్రశ్నించి మృత్యువు చెప్పినయుపాయంబు ననుసరించి దాతందఱు
నవ్వనంబును బరిత్యజించి యజ్ఞపరికరములన్నియు వచ్చుటనే విడిచి
యగ్నినిమాత్రము గైకొని గౌతమారీరంబునకుం బోయి యచ్చట
స్నానంబులు గావించి మఖసంరక్షణార్థమై మహాదేవు నారాధించి
యంజలిబద్ధులై "లీలామాత్రంబుగ నీవిశ్వంబును సృష్టించినవాఁడను,
భుజనత్రయంబునకు విధాతయు, విశ్వమూర్తియు, సదసద్వ్యక్తమం
డును, పరమపురుషుండు నగు సోమేశ్వరుండు మాకు శరణ్యుం డగుఁ
గాక!" అని ప్రార్థింపఁదొడంగిరి. అప్పుడు మృత్యువు "ఓదేవా!
నీవిచ్ఛామాత్రంబున జగదుత్పత్తిస్థితి లయ బుధఁ గావించుచుందువు.

త్రిదశశక్తీ! శంకరా! నీవు మాకు రక్షకుండవగుము. మహాకాయుండవు, మహానలుండవు, మహానీలుండవు, మహామూర్తిధరుండవు నగు సోమహేశ్వరా! మమ్ము రక్షింపుము!" అని ప్రార్థించుటయు భగవానుండు ప్రసన్నుండై వరప్రార్థనంబుగావింపుమని యనుగ్రహించెను.

మృత్యువు పరమానందముతో "మహాదేవా! మాయజ్ఞంబు నకు రాక్షసులవలన మహాభయంబు వాటిల్లినది. ఈయజ్ఞంబు సంపన్నంబగునటులను నీవు మమ్ములను ముఖంబునుగూడ సంరక్షింపవలయును" అని ప్రార్థించెను. శంకరుండట్లే యని యనుగ్రహించెను. ఇట్లు మృత్యుసాహాయ్యముచే మహాస్థలయజ్ఞంబును బూర్తిగావించిరి. అప్పుడమకులు హవిర్భాగంబులకై క్రమక్రమంబుగ నేతెంచుటయు మృత్యువు వారింపగాంచి "మీరు మాయజ్ఞంబును విధ్వస్తంబుగావించుటకై రాక్షసులను ప్రేరేపించితిరి. హవిర్భాగహారులయ్యును మీరిట్టియకార్యంబు గావించితిరి కావున నింతటినుండి మీకు రాక్షసులు శత్రువులయ్యెదరుగాక!" అని శపించెను. అప్పటినుండియు నసురులమరులకు శత్రువులైరి.

అసమయంబునే మహర్షులు మృత్యువునకడలఁ బ్రీతులై బడబయనుకృత్యనాతనికి భార్యగాఁ జేసి యామెకు మంగళస్నానంబు గావించిరి. ఆయభిషేకజలము ప్రవహించి బడబానది యయ్యెను. ఆస్థానంబునందు మృత్యు వొకశివలింగమును ప్రతిష్ఠించెను. అలింగము మహాసేనానామంబున విఖ్యాతం బయ్యెను. అప్పటినుండియు నాతీర్థమునకు బడబాసంగమనామంబు గలిగెను. మహావిశ్వేశ్వరుండు వెలసియున్నయాక్షేత్రము భుక్తిముక్తిప్రదమైనది. ఆక్షేత్రంబునందు గౌతమీయుభయతీరంబులను సర్వకామప్రదంబులగు సహస్రతీర్థంబులు గలవు. అని యన్నియును స్మరణమాత్రంబుననే సకలపాపములను నశింపఁ జేయును.

——। ఆత్మతీర్థము ।——

జ్ఞానేశ్వరక్షేత్ర మగునాత్మతీర్థము భోగమోక్షదాయకమైనది. అత్రినందనుం డగు దత్తాత్రేయుండు సర్వజ్ఞుండును, శర్వభక్తుండునై యుండెను. అతఁ డొకనాఁడు తండ్రిచెంతకుం బోయి పరికరం బొ చరించి "ఓబ్రహ్మవిద్వరా! నాకు బ్రహ్మజ్ఞానంబు గావలయును. అందుకొఱకు నేనెచ్చటికిఁ బోవలయునో, యెవ్వరినాశ్రయింపవలయునో యెఱింగింపవలయును" అని ప్రార్థించుటయు నత్రిమునీంద్రుం డింపుక యాలోచించి "కుమారా! నీవు గౌతమీతీరంబునకుం బోయి మహాదేవు నారాధింపుము. అతండు ప్రీతుండైనచో నీకుం జ్ఞాన లాభంబు చేయఁగలఁడు." అని బోధించెను.

దత్తాత్రేయుండు పితృవచనానుసారంబుగా గౌతమికిం బోయి యందుఁ గృతస్నానుండై భక్తిభావంబునఁ గృతాంజలియై శంకరు నుద్దేశించి "ఓసోమనాథా! నేను దైవవశంబున మోహాంధుండనై సంసారకూపంబున భవదుఃఖపంకనిమగ్నుండనై యుంటిని. మఱియు నజ్ఞానాంధకారాచ్ఛన్నుండనై క్లేశోన్మార్గముం గనుఁగొనఁజాల కుంటిని. పాపంబులను శూలపుఁబోటులచేతను, సంకల్పంబులనుకత్తి వరకులచేతను నిరంతరమును బీడితుండనై, భీషణాంబురగు పంచేంద్రి యంబుల తీవ్రితాపంబునఁ బ్రతప్తుండనై యత్రిశాంతుండనై యున్న నన్ను రక్షింపుము. భీకరదారిద్ర్యపీడనంబునను, దారుణరోగానలతా పంబునను గృశించి మృత్యుభుజంగమూర్ఛాంతుండనై నిశాంతభీతుండ నగు నేనిప్పుడేమి చేయుదును? స్వామీ! నీవు జననమరణదుఃఖ తూపితుండనై భూత్రాపంబుచేతను, దృశ్యచేతను, రజస్తమోగుణాది లచేతను పరిభూతుండనై వివశుండనై యున్న నాయెడలఁ గృపాదృష్టిఁ బ్రసరింపఁజేయుము. దేవా! కామక్రోధాదిశత్రువులచే విజితుండనై

యున్ననన్నుఁ బ్రోవుము. ఈజగంబున నెక్కడనైన దుఃఖార్తులగువారి కెవ్వరైన నూఱడించువారు లభింతురు. కాని నాకుమాత్రము నీకంటె రక్షకులును బ్రియవక్తలును గానవచ్చుట లేదు. "నమశ్శివాయ" యను మంత్రమును జపించుభాగ్యము లభించువఱకును మోహభయదుఃఖములును, అజ్ఞానమును, దారిద్ర్యమును, వ్యాధులును, మృత్యువును గూడ బాధించుచునే యుండును. మహాదేవా! నాకుఁ ధర్మము లేదు. భక్తి లేదు. వివేకము లేదు. దయ లేదు. సర్వవిధములఁ బతితుండ నగుచేను నీకు రక్షణీయుండను. నాచిత్తకమలంబున నీచరణపద్మంబుల నిలిపి ధ్యానించుటకంటె స్వర్గాధిపత్యముగూడ నాకు వాంఛనీయము గాదు. కావున నాకట్టిభాగ్యమును ప్రసాదింపవలయు నని ప్రార్థించుచున్నాను. నాయభీష్టంబు సఫలంబు గావింపుము. నేను పాపాత్ముండనైనను శరణాగతుండను గావున నాపలుకు నాదరింపుము. శివనామకీర్తనంబులు వినవచ్చుచోటనే నాకు నిత్యనివాసంబు లభించుఁగాక! "ఓగౌరీపతీ! శంకరా! సోమనాథా! విశ్వేశ్వరా! కరుణానిధీ! సర్వాత్మా!" అని పుణ్యపురుషులు స్తోత్రంబులుగావించుదివ్యస్థలంబున నిలిచియుండుట కష్టసాధ్యము లోకంబునఁ గొలదిమందిమాత్రమే యుందురు. స్వామీ! నాకట్టిభాగ్యమును ప్రసాదింపుము!" అని ప్రార్థించుటయు శంకరుండు ప్రసన్నుండై వరప్రార్థనంబు గావింపుమని యనుగ్రహించెను.

అతినందనుం డందులకుఁ బరమానందభరితుండై "ఓత్రిదశవందితా! నాకాత్మజ్ఞానంబును, భవద్విషయకంబులగు భక్తిముక్తులను ప్రసాదింపుము! ఈతీర్థము సర్వతీర్థంబులయందును బుణ్యతమం బగుఁ గాక!" అని ప్రార్థించెను. ఈశ్వరుండు "తథాస్తు" అని యనుగ్రహించి యంతర్ధానుండయ్యెను. అప్పటినుండియు నాదివ్యస్థలంబు

నాశ్మలిష్ఠం బని పండితులు కీర్తించుచుండిరి. అందలి స్నానదానంబులు ముక్తిప్రదంబులు.

—।। అశ్వత్థతీర్థము. ।।—

పూర్వకాలంబున భగవానుం డగునగస్త్యుండు దేవతాప్రేరణం బున సహస్రమునిజనపరివృతుండై యత్యున్నతంబును, సుఫీరంబును, మేరుమాత్రాండవిపక్షంబును, శతశృంగవిశిష్టంబును, బహుతరుషండ సమాకులంబును, నగశ్రేష్ఠంబునగు వింధ్యపర్వతమును సమీపించి భూభూధరంబు నాశీర్వదించి జేనకార్యసిద్ధింగోరి ''ఓనగరాజా! నేను తపస్సిద్ధులగుమునిగణంబులతోఁ గలసి దక్షిణతీర్థయాత్ర గావించుచున్నాఁడను. నీవు నాకాతిథ్యరూపంబుగా మార్గంబు నొసంగి మరల నేను వచ్చువఱకు నిట్లే యుండవలయును. ఇదియే నాకోరిక.'' అనుటయు వింధ్యపర్వతం బట్లే యని యంగీకరించెను.

అనంతర మగస్త్యుండు ముసిజనసహితంబుగా బ్రయాణంబు గావించి గౌతమీతీరంబుఁ జేరి యచ్చట యజ్ఞదీక్షితుండై యేకవత్సర వ్యాప్తం బగుమఖంబును గావింప నారంభించెను. ఆసమయంబున నైటభతనయులగు నశ్వత్థుండును, పిప్పలుండు ననునిరువురుపాపపు తక్కసులు కూరిరులై యాసవనధ్వంసంబు గావించుటకు ఛిద్రాన్వేషణంబు గావించుచుండిరి. అందశ్వత్థుండు వృక్షరూపముం దాల్చి తన్నుఁ జేరినవారినెల్ల భక్షించివైచుచుండెను. పిప్పలుండు బ్రాహ్మణరూపధరుండై సామగానంబు చేయుచు విద్యార్థులై తన్నుఁజేరవచ్చిన శిష్యుల సుదరస్థులం గావించుకొనుచుండెను. అకారణముచేతనే యిప్పటికిని బ్రాహ్మణులలో సామగాయకు లగువారు నిర్దయులుగాఁ బరిగణింపఁబడుచున్నారు.

ఆరక్కసులవలనఁ గ్రమక్రమముగా బ్రాహ్మణులందఱు నిట్లు క్షీణించుచుండఁగ మునులుగ్రహించి యూగౌతమీదక్షిణతీరంబునఁ దపోనిరతుండై యున్నరవినందనుఁ డగుశనైశ్చరునిచెంతకుం బోయి రాక్షసకృతంబు లగుదుష్కృతంబుల నెల్ల నాతనికి నివేదించిరి. అప్పుడు సూర్యనందనుండు ''మీమునిప్రవరులారా! నాతపంబు పూర్తియైన లేనుహాత నేనారాక్షసులను వినాశంబు గావించెదను. తపస్సిద్ధియైనఁ గాని నాకట్టిసామర్థ్యంబు గలుగదు'' అనిచెప్పుటయు మునులాతనికిఁ దమతపోబలంబు నిచ్చెదమని దృఢనిశ్చయులై పలికిరి. అందులకు రవిపుత్రుం డంగీకరించి వారివలనఁ దపోబలసంపన్నుండై బ్రాహ్మణరూపంబు దాల్చి ముందుగా నశ్వత్థాకృతి యగురాక్షసునొద్దకుం బోయి ప్రదక్షిణంబు గావింపఁదొడంగుటయు నాదానవుం డాతని బ్రాహ్మణమాత్రుండగనే భావించి మాయారూపంబున గ్రసించివైచెను. శనియు నాతనియుదరంబునఁ బ్రవేశించి యందుఁ గన్నులు విచ్చి యూరితెంబుల నన్నిటిం గాంచుటయు నాతీవ్రదృక్ప్రభావంబువలన నావృక్షమాత్రుఁడునే భస్మీభూతం బయ్యెను.

ఈవిధముగా సూర్యనందనుం డేకవీరుఁడై పాపనిలయుం డగునయ్యశ్వత్థరాక్షసుని నిహతుం గావించి దోషాకరుం డగువిప్రరూపదైత్యునియొద్దకుం జని వినయముతోఁ దన్ను శిష్యునిగా గ్రహింపవలయు ననియర్థించెను. అట్లేయని దారుణచరిత్రుం డగునాపిప్పలదైత్యుఁ డంగీకరించి పాఠంబు చెప్పుచు నాతని సామాన్యబ్రాహ్మణుఁడనే భావించి యూకస్మికముగఁ గబళించివైచెను. మార్తాండనందనుండాతనిగర్భంబునం జేరి కన్నులు విచ్చి చూచుటయు నశ్వత్థదైత్యుఁడలనే యూతండును నిమిషములో భస్మమైపోయెను. ఇట్లు శనైశ్చరుం డయ్యువురు నరాశనులను వధించివైచి యింకను నేనేమి చేయ

వలయునో యానతీయవలయునని మునులం గోరెను.

అప్పు డగస్త్యాదులగుమహామునులందఱును బరమానందభరిత హృదయులై యాతని కనేకవరంబులనొసంగిరి. అంతశ్శైశ్చరుండు సంతుష్టుండై ''మదీయంబగునారణంబున నీయశ్వత్థతీర్థంబునం దనగాహనంబు గావించువారికి సర్వకార్యసిద్ధి యగును. వారికి నానలన నొక్కి పీడయును గలుగదు. శనివారంబునఁ బ్రాతఃకాలంబున లేచి యిందు స్నానంబు జేయువారికి సకలగ్రహపీడలను శమింపఁగలవు'' అని యానతిచ్చెను. అప్పటినుండియు నాతీర్థ మశ్వత్థపిప్పలనామంబులచే విరాజిల్లుచుండెను. అందు శనైశ్చరము, అగస్త్యము, సౌత్రికము, యాజ్ఞికము, సామగము మొదలుగాగలపోడశసహస్రతీర్థంబులు గలవు. అవి యన్నియును సత్రయాగఫలప్రదంబులై యుండును.

—: సోమతీర్థము. :—

సోమతీర్థస్నానంబువలన సోమపానఫలంబు లభించునని పెద్దలు చెప్పుదురు. పూర్వ మోషధు లన్నియును జగన్మాతలుగా నిశ్చితంబులై యుండెను. ధర్మస్వాధ్యాయయజ్ఞకర్మంబులు వానియందుఁ బ్రతిష్ఠితంబు లయ్యెను. సచరాచరంబగుత్రైలోక్యంబు నవియే భరించి యుండెను. వానివలన నఖిలలోకోపశాంతి యగుచుండెను. జగజ్జీవనధారణమున కేకమూలికహేతువగునన్నము వానివలననే లభించుచుండెను. అట్లుజగద్వంద్యంబు లగునోషధులన్నియు సహంకారశూన్యంబులై బ్రహ్మదేవునుద్దేశించి ''ఓదేవా! మాకొకయధీశ్వరుని బసాదింపవలయును.'' అనికోయటయు హిరణ్యగర్భుండు మీకచిరకాలంబుననే యొకప్రభుండు లభింపఁగలఁడని యానతిచ్చెను. అప్పు డోషధులు ''మేమెక్కడకుఁ బోయిన మాప్రభుండు లభించును'' అని

యడిగెను. బ్రహ్మ యోషధులయెడలఁబ్రసన్నుండై " మీరందఱును గౌతమీతీరంబునకుం జనుఁడు. అట గౌతమిని భాగ్యించినచో లోకపూజితుండగుపభుండు మీకు లభింపఁగలఁడు " అని చెప్పెను.

ఓషధు లట్లు గౌతమిఁజేరి " ఓపుణ్యవాహినీ ! భవానీ ! గౌతమీ ! నీవీభూమండలంబున కవతరింపకున్నచో వివిధదుఃఖార్తులగుజీవులకు నన్యశరణ్యం బేమున్నది ? నీవు సాక్షాత్కరించి మహాపాపంబును నశింపఁజేయుచుండుటవలన భూలోకవాసు లెల్లరును ధన్యులగుచున్నారు. ఓత్రిలోకవందితా ! నీయుపారవిభూతిఁగూర్చి యెన్నఁగను వర్ణింపఁజాలుదుము. స్మరారియగుశంకరుండు గారిచే నాలింగితుం డయ్యెను నిన్ను శిరంబునఁ దాల్చి యున్నాఁడు. ఓయభీష్టదాయినీ ! మాతా ! నీకు నమోనమస్కారము. పాపనాశినీ ! బ్రహ్మమయీ ! విష్ణుపాదపద్మోద్భవా ! శంభుజటావినిర్గతా ! నీకుఁ బ్రణామంబులు. " అని యనేకవిధంబుల స్తుతించుటయు గౌతమిప్రసన్నయై మీకేమికావలయు ననియడిగెను. అప్పుడోషధులు ఓజగన్మాతా ! మాకుఁ బతిగాఁ బ్రజాస్వామిగను మొకరాజు గావలయు ననిరి.

గౌతమి యోషధులం గాంచి " నేను మాతృగణంబులగు మీరునుగూడి నమ్మితిమ్మహాఫలము. కావున నేను మీకిమృతాత్ముండగుసోమునిఁ బతిగా నొసంగుచున్నాను. " అని యనుగ్రహించెను. దేవతలును, ఋషులును, సోముండును, ఓషధిగణంబులును మహానవ్యాక్యంబు లామోదించిరి. అప్పుడోషధులు సర్వాపనివారకుండును, అమృతాత్మకుండు నగు చంద్రుని రాజుగాఁ బడసి సంతసముతో స్వస్థానంబులకుం జనియెరు. అప్పటికుండియు వాస్థానము సోమతీర్థనామంబున విఖ్యాతంబయ్యెను. అందు స్నానదానజపాది

గావించుటవలనఁ బితృగణంబులకు స్వర్గప్రాప్తి యగును. ఈతీర్థమా హాత్మ్యంబు నాకర్ణించువా రాయుష్మంతులును, ధనవంతులున, బుత్ర వంతులు నగుదురు.

—• ధాన్యతీర్థము. •—

సర్వకామప్రదంబును, సర్వాపన్నివారకంబును, సుభిక్షదం బును, క్షేమదాయకంబు నగుధాన్యతీర్థము జగత్ప్రసిద్ధంబైనది. ఓమ ధూ! సోముని రాజుగను, బతిగను బడసి పరమానందముతో గంగా దేవివలనఁ దాము గాంచిన వరంబునుగూర్చి సకలలోకంబులయందును బ్రశంసింపుచుండెను. ఁఁ వేదవిదులు వేదచోదితం బగునొకపుణ్యగాథ నిన్ను చెప్పుచుందురు:—గంగాసమాహాతంబున మాతృస్వరూపంబును, సస్యశ్యామలంబు నగుభూమిని దానము చేయువారఖిలమితసకలఫల ప్రాప్తి లగుదురు. సస్యవతి యగుభూమిని, గోవును, ఓషధులను విష్ణు బ్రహ్మేశ్వరస్వరూపుండగు బ్రాహ్మణునకు దానముచేయువారి సకల పుణ్యకర్మంబులు నక్షయంబు లగును. వారి సకలాభీష్టంబులను సిద్ధిం చును. సోముం డోషధులకుఁ బతియుఁ బ్రభుండు నని యెఱింగి యోష ధులను దానము చేయువారు సర్వాభిమత ఫలంబులం గాంచుటయే కాక బ్రహ్మలోకంబునఁ బూజితు లగుదురు. ఓషధులు పరమానం దముతోఁ దమప్రభుం డగుచంద్రు నుద్దేశించి ఁఁ ఓసోమేశ్వరా! ఉత్తమోత్తముఁడు నగునీకిని రాచరప్రపంచ మంతయు ననీనమైనది. ఓరాజా! మమ్ము బ్రాహ్మణులకెవ్వరు దానము చేయుదురో వారిని నీవు భవసాగరమునుండి యుద్ధరింపుము. బ్రహ్మరూపిణులము, ప్రాణ రూపిణులము. ఁఁ మమ్ము ప్రీతిమాత్రంబులయందు నివేదించువారికి నీవు ముక్తి నొసఁగుము! నిత్యమును మమ్ము బ్రాహ్మణులకుదానము

చేయు జిత్రవతుల కట్టిదానక్రియయే మాయుపాసనంబగుఁగాక!మాచే నధిష్ఠితంబును, స్థావరజంగమసంకలితంబు నగుభూమిని విప్రవరులకు దానము చేసి వారికుపభోగయోగ్యంబు లగుహవ్యకవ్యామృతంబుల నర్పించి యెవ్వఁడీవైదికగాథను బఠియించునో యట్టివానిని నీవుద్ధరింప వలయును" అని వేఁడుకొనియెను.

ఈవైదికగాథ యోషధులచే గానము చేయఁబడినయోగాతమొ లీరమే ధాన్యతీర్థనామంబున విఖ్యాతంబయ్యెను. అందోషధీతీర్థము, సోమతీర్థము, అమృతతీర్థము, వేదగాథాతీర్థము ననుమఱికొన్నితీర్థంబు లుగలవు. ఈసకలతీర్థంబులయందును గావింపఁబడిన స్నానజపహోమ దానతర్పణాదు లక్షయపుణ్యఫలదంబులై యుండును. అచ్చటనే గాతమికుత్తరతీరంబునఁ బదునాఱువందలపుణ్యతీర్థంబులు విరాజిల్లు చుండును. అవియన్నియును సర్వపాపహరంబులు.

ఇదర్భాకేవలీసంగమతీర్థములు

గాతమీతీరంబున విదర్భాసంగమంబును, కేవలీసంగమంబు ననుఁ రెండు తీర్థంబులు గలవు. పూర్వకాలంబునఁ దపఃప్రభావసంపన్నుఁడు నగుభరద్వాజుండను మహర్షి గలఁడు. అతనికి వికృతాకారిణియు, వికృతస్వరయు నగు కేవలి యనుఁ జెలసోదరికలదు. భరద్వాజుఁ డొకప్పుడు గాతమీగంగాదక్షిణతీరంబునఁ గూర్చుండి చింతాకులితహృదయముతో "భీషణాకారిణి యగు నాసోదరి నెవ్వని కిచ్చి పెండ్లి చేయుదును? ఈమె నెవ్వరి కిచ్చెద ననిన వారే వలదను చున్నారు. ఎవ్వరికి నక్కఱకురాని యిక్కన్య నాకు దుఃఖకారణమై యున్నది." అని విచారించుచుండఁ దపోవయస్కుండును, శుభాకారుండును, శాంతుండును, దాంతుండును, గుణాకరుండు నగు కపం

డను మునివరుం డాతనిసన్నిధి కేతెంచి యభివాదనంబు గావించెను.

భరద్వాజుం డాతనికి విధివిహితంబుగా సత్కారంబు లొసగించి నమ్మునిపుంగవునం డాతనిఁ గూర్చుండఁ జేసి యీగమనకారణంబు ప్రశ్నించుటయు కతుండు వినయవినమితుండై నేనువిద్యార్థినై భవద్దర్శనంబునకు వచ్చితిని. మీకు యోగ్యమగురీతి నాచరింపఁగోరెద ననివిన్నవించెను. భరద్వాజుం డందులకు సంతుష్టుండై "పురాణములు, స్మృతులు, వేదములు, నితరంబులగు ధర్మశాస్త్రములు మొదలగువానిలో నీకిష్టమగువాని నధ్యయనంబు గావింపుము! ఓమహాప్రాజ్ఞా! ఈసకలవిద్యలును నాకు విదితంబులే. నీకేవిద్య గావలయునో యెఱింగింపుము. వాస్తవముగా కులీనుండును, ధార్మికుండును, గురుశుశ్రూషాపరుండును, అభిమానియు, శ్రుతిధరుండు నగు శిష్యుండు లభించుట పుణ్యవిశేషంబుగదా!" అనియెను. అప్పుడు కతుండు "ఓబ్రహ్మవిద్వరా! నేను నిష్పాపుఁడను. సత్యవాదిని. ఇట్టిసేవిష్యుండ నగునాకు సర్వవిద్యలను బోధింపవలయును" అని కోరెను. భరద్వాజుం డందులకు సమ్మతించి కొలఁదికాలములోనే యాతనికిఁ గల్ల విద్యలను బ్రసాదించెను.

కతుండిట్లు ప్రాప్తవిద్యుండై గురుండగు భరద్వాజునుద్దేశించి "గురుదేవా? నేను నీకభీష్టం బగుదక్షిణ నొసంగవలయు నని కుతూహలపడుచున్నాను. మీకేది దుర్లభంబై యుండెనో యెఱింగింపఁగోరెదను. మీకు నమస్కారము. గురువునొద్ద విద్యాలాభంబు గాంచియవివేకముచే నాతనికిఁ బారితోషికంబు నివేదింపకుండఁ బోవువాఁడు అచంద్రతారార్కముగా నిరయపతితుఁ లగుచుఁను." అని విన్నవించుటయు భరద్వాజుండు సంతోషించి "నీవు విధిపూర్వకంబుగా నాసోదరి యగుసే వతిని భార్యారూపంబునఁ బరిగ్రహింపుము. ఈమెలోఁ

గూడి ప్రేమపూర్ణుండనై విహరింపుము. ఇదియే నాకు గురుదక్షిణ!" అనియెను. కపుండు విస్మితుండై "గురుపుత్రవా? శిష్యుండు సర్వథా గురునకు సోదరునివంటివాడును, బుత్రునివంటివాడు నైయుండును. శిష్యునకు గురుండు పిత్రసమానుండగును. ఇట్టిచో మనయిరువురికిని వివాహసంబంధము ధర్మసంగత మెట్లు కాగలదు?" అని విన్న వించెను.

భరద్వాజుండు శిష్యునిం గాంచి "నీవు నామాటను జెల్లిం పుము. నాయాజ్ఞను బరిపాలించుటయే నీవు నాకిచ్చుగురుదక్షిణ. ఇది యంతయు జాగుగ నాలోచించుకొని నీవీ రేవతిని బరిగ్రహింపుము." అని దృఢనిశ్చయుండై యాజ్ఞాపించెను. కపుండు డీక మాటుమాట చెప్పక రేవతీకరగ్రహణంబున కంగీకరించెను. భరద్వాజుండును రేవతి నాతనికిచ్చి విధివిహితంబుగా వివాహంబు గావించెను. కపుండు తను బరిగ్రహించి యామె వికృతరూపంబును మాన్పవలయునని సం కల్పించి యాగోదావరీతీరంబునన శంకరారాధనంబు గావింప నారం భించెను. అతనితపంబునకు మహాదేవుండు ప్రసన్నుండై రేవతిని శుభ రూపలావణ్యసంపన్నం గావించెను. అప్పుడు కపుండు రేవతి నభిషే కించుటయు నాజలంబు నదీరూపంబునఁ బ్రవహించి గౌతమీజలంబు లం జేరుకొనియెను. సౌభాగ్యదాయిని యగు నానది రేవతీనామం బున విఖ్యాతమయ్యెను. పిమ్మట రేవతి పుణ్యరూపసిద్ధికొఱకు దర్భో దకరబుచే నభిషిక్త యయ్యెను. అజలధార విదర్భానామకంబగునది యయ్యెను. ఆరేవతీవిదర్భవాహినులు రెండును గౌతమీసంగమంబు గావించినచోటులందు గావించు స్నానదానాదులు సర్వపాపక్షయకం బులును, విష్ణులోకప్రాప్యంబులు నగును. అచ్చట గౌతమియుభయతీ రంబులందును నుత్తమంబు లగు నేతీర్థంబులు విరాజమానంబు

లమ్మెయ్యది. అవియన్నియును సర్వసిద్ధిప్రదంబులు.

—। పుణ్యతీర్థాదివర్ణనము. ।—

గంగానది కుక్కురతీర్థంబున సువిఖ్యాతం బగు పూర్ణతీర్థంబు గలదు. మానవుం డజ్ఞానంబుచే నైన నందు స్నానముచేసి పాపవిముక్తుం డగును. భగవాను లగుచక్రపాణియును, వినాకపాణియు నిం గూడ సుస్థితు లై యుండు నాదివ్యస్థలమును ధన్వంతరి యనువ్యక్తియు దేవతాధ్యక్షు లెవ్వరును వర్ణించి కృతార్థులు కాఁజాలరు.

పూర్వము కల్పాదియందు మహారాజగునాయువుకుమారుఁడు ధన్వంతరియను బ్రభుండు బహుదక్షిణాలతో నశ్వమేధాదిమహాయజ్ఞ ములను గావించి పుత్రపౌత్రులగుభోగ్యభోగంబు లనుభవించిసంసారము నందలిపరిణామవైరస్యమును గ్రహించి పరమవైరాగ్యంబు నవలంబించి గిరిశృంగంబులు, గంగాదినదీతటంబులు, సముద్రతీరంబులు, శివమందిరములు, విష్ణుభవనములు మొదలగుపుణ్యక్షేత్రములు బహుపుణ్యాత్ములకుఁ బ్రశస్తంబు లనియు, సత్కృతఫలప్రదంబు లనియు విని యున్న వాఁడు గావున గౌతమీనాగరసంగమస్థానంబున భీమేశ్వరచరణసన్నిధానంబున జ్ఞానవైరాగ్యయుక్తంబగుచిత్తంబుతో మహాతపంబు గావింప నారంభించెను.

పూర్వ మాధరావసుశాసనంబునకు భయపడి తముండను నొక్కరక్కసుండు సముద్రంబునఁ బ్రవేశించి సహస్రవర్షంబులవఱకు నంతు దాగియుండెను. ఇప్పుడు ధన్వంతరి రాజ్యంబును విడిచి తపంబు చేయుచుండె నని యెఱింగి యాదానవుండు నిర్భీతుండై సముద్రంబు వెలువడి పూర్వవైరంబువలన ధన్వంతరి నెట్టఱిని నధిపవలయు ననుచు

నుద్దేశముతో నాతని మూశిమంబునకుం బోయి ధన్వంతరిం గాంచి శంకాకులితహృదయుండై ।। ఈతఁడు రాజ్యపాలనసమయంబున నన్ను నేకపత్న్యయములు నిర్జించియున్నాఁడు. ఇప్పుడు రాజ్యత్యాగంబు గావించుటచే నీతఁడసమగ్రుండై యుండునని భావించితిని. కాని యిదియేమి ! బ్రహ్మజ్ఞాన సంపన్నుం డగునీతఁడు జపహోమనిరతుండై నాకేకాక త్రిలోకంబులకును హరిరీత్యుండై యున్నాఁడు. ఇట్టి యీతని నేనెట్లు సంహరింపఁగలను ? '' అని యనేకవిధంబులు నాలోచించుకొని యారక్కసుండు మాయాబలంబువలన రమణీయాకారము గలయొకరమణీమూర్తిం దాల్చి నుందహాససుందరవదనముతో, మోహమత్తుంబులగునపాంగావలోకనంబుల నలుదెసలఁ బ్రసరింపఁ జేయుచు నాకాంక్షనెట్టయెదుట నృత్యగీతంబులు గావించుచు విహరింపఁదొడఁగెను.

సౌమ్యాకృతియు, నయకళాన్వితయు, ననురక్తయు, సుందరాంగియు, చతురయు, నగునక్కపటకామినిం గాంచి మహారాజగు ధన్వంతరి దయాన్వితుండై ।। ఓకల్యాణీ ! నీవెవ్వఁవు ? ఈవనంబున కేలతచ్చితివి ? నీవెవ్వరిం గాంచి పరితోషంబు నందుచున్నావు ? '' అని ప్రశ్నించుటయు నమ్మాయామానవతి ।। రాజేంద్రా ! నాసంతోషమునకుఁ గారకు లీజగంబున నీకంటె మఱియెవ్వరున్నాఁడు. హృదయనయనానందకరుండవగు నిన్ను దర్శించియే పరమహర్షంబున మాటిమాటికిని నేనిట్లు నీసముఖమునందు విహరించుచున్నాను. నేనెంతటి పుణ్యాత్మురాలనైనను దుర్లభురాలను '' అని చెప్పుటయు ధన్వంతరి యామెగుణంబునకే కఠోరతపంబును జాలించి తన్నిష్ఠుండును, తత్పరాయణుండు నై నిరంతరము నారమణీమణినే మనంబున ధ్యానించుచుఁ దదేకశరణ్యుం డైపోయెను. తమోగుణ్యం డీరీతిగా నాతనితపోవినా

శనంబు గావించి యంతర్హితుం డయ్యెను.

ధన్వంతరిమహాతేజంబునకు మెచ్చి యాతనికి వరంబు లీయ వచ్చినబ్రహ్మదేవుం డానమయంబునఁ దపోధర్షిష్ణుండై విహ్వలీభూతుం డగుచు, మైత్రేయుండనైయున్నయీరాజుం గాంచి విచారించి యనేక వచంబులఁ బ్రశ్నోత్తరములచే నాతని నాశ్వాసించి "ఓరాజా! నీశత్రుం డగుతముండనుదానవుండు నీతపోవినాశంబు గావింపవచ్చి యిట్లు కృతకృత్యుండై పోయినాఁడు. ఇఁక విచారించుటవలన నేమిలాభము? సాధారణతమోమణులే మానవుల కానందకారణములను, తాపహారణములు నగుచుండుదురు. అట్టిచో నీయాయువు యగునాసుందరిమాట చెప్పవలయునా?" అనుటయు ధన్వంతరి విచారించుచు సమీహిత ప్రాప్తికాఁకు నేనేమిచేయవలయునో యానతీయవలయు నని బ్రహ్మదేవుని ప్రార్థించెను.

అనఁబ్రహ్మయును డాతనియెడలఁ గరుణించి "రాజా! నీవిప్పుడు సర్వప్రయత్నంబులచేతను జనార్దనదేవు నారాధింపుము. అట్లయినచో నీయభీష్టసిద్ధి కాఁగలదు. ఆతఁడే యఖిలజగంబులకును గర్తయు, భర్తయునైయున్నవాఁడు. వేదవేద్యుండును, బుద్ధాతనుండు నగునాతనికంటెను సర్వాభీష్టప్రదాత లేనివనత్రయంబునం దెవ్వరును లేరు" అని ప్రబోధించుటయు నాసమీపోద్యమంబున నగ్రశైలం బగుహిమాలయంబునకుం జని భక్తిపూర్వకంబుగఁ గృతాంజలిపుటుండై దేవదేవుం డగు విష్ణుమూర్తి నిట్లు స్తుతి ప నారంభించెను.

"ఓవిష్ణూ! అచింత్యా! జిష్ణూ! అచ్యుతా! గోపాలా! లక్ష్మీశా! జగన్మయా! కృష్ణా! భూతిపతి! సర్వగా! గోవిందా! నీకు జయ మగుఁగాక! ఓనాథా! పద్మగర్భయనుండవు, విశ్వకర్తవు, విశ్వభోక్తవు, విశ్వధాతవు, ఈశ్వరుండవు, బుద్ధవుండవు, సదసదాత్మ

కుఁడవు, ధర్మరూపుఁడవు నగునీకు నమస్కారము. కల్యాణాత్మయు, భూతపుండును, భూతేశ్వరుండును, కాముఁడుండును, రాముఁడును, మానవిధాత్మయు నగునీకువందనము. ఓపీతాంబరధరా! సర్వేశా! కర్మఁబును, గర్మదుండవును నీవే. నీమంగళాకృతికి జయము. సత్యా ధినాథునకు, వేదవిదునకు జన్మదునకు, జన్మస్థునకు, పరమాత్మునకు, ముక్తిదాతకు, ముక్తిస్వరూపునకు, భక్తిదునకు, లోకదునకు, లోకే శునకుఁ, గేశవునకు నీకు నమస్కారము. పాపవినాశకుని, భక్తవత్స లుని, చక్రిణిని, మానదుని, మానమూర్తిని, ధర్మదుని, ధర్మస్వ రూపుని నిన్ను ధ్యానించెదను. లోకనమస్కృతుండును, సంసారపార గుండును, అన్నదుండును, అన్నంబును, వాచస్పతియు, శాంతిదుం డును, శాంతియు, సర్వజయవరప్రదాత్మయు, యజ్ఞకుండును, యజ్ఞం బును, యజ్ఞభోక్తృణుండును, దానదాత్మయు, దానమూర్తియు, సైత భసూత్రనుండును, కీర్తిదుండును, కీర్తియు, ముక్తిదుండును, ముక్తిధ రుండును, సౌఖ్యదుండును, సౌఖ్యాత్ముండును, పావనపావనుండును, పావనుండును, పావనమూర్తియు, జ్యోతిర్మూర్తియు, కామనుండును, విత్తేశ్వరుండును, భూనుకేతనుండును, సర్వజగద్ధాత్మయు నగునీకు జయమగుఁగాక! ఓపుండరీకాక్షా! త్రైలోక్యజీవక్లేశవినాశనదక్షా! కృపానిధీ! విష్ణుదేవా! నాశిరంబున నీకరకమలంబుఁ జేర్చి యాశీర్వ దింపుము"

అని సన్నుతించుచుండ సర్వకామప్రదుండును, భగవానుం డును, శంఖచక్రగదాధరుండును, నగుమహాదేవుండు వరదానోద్య తుండై సాయోక్యంబిచ్చుటయు ధన్వంతరి యద్దేవదేవు నవలోకించి కృత పరిణాముండై సురరాజ్యాధిపత్యమును వాంఛించెను. భక్తవత్సలుం డగుశివుండు నాతని కట్లు వరం బిచ్చి యాతనిచే సన్నుతుఁడై

యుంతర్హితుం డయ్యెను. ఇట్లు నరనాథుండు త్రిదశేశ్వరత్వముం గాం చెను గాని పురాకృతదుష్కర్మవశంబున నాతఁడు సహస్రాక్షుం డగు టయే కాక మూఁడుసారులు పదచ్యుతుండుగూడ నయ్యెను. మఱియు నహుషునిచే నవమానితుం డయ్యెను. బ్రహ్మహత్యాపదూషితుం డయ్యెను. వృత్రవధ, అహల్యాగమనము మొదలగు దుష్కర్మము లచేఁ గలుషితుం డయ్యెను.

ఇట్లాతఁడు తనకుఁ దటస్థించిన యవస్థల నన్నిటిని దలంచు కొని వికలహృదయుండై యొకప్పుడు బృహస్పతి నవలోకించి "ఓగు రుదేవా! నేనేకారణముచే రాజ్యభ్రష్టుండ నైతిని! నడుమనజిమఁ బడభ్రష్టత్వముకంటె నరులకుఁ జిరదరిద్రతయే మంచిదిగదా! అగా హ్యమగు కర్మగతి నిజస్వరూపము నివ్వరెఱుంగఁగలుగుదురు? ఈవిష యంబున నిఖలాగమరహస్యవేది వగు నీకుఁ బోధింపఁగలవా రెవ్వ రును లేరు." అని ప్రార్థించుటయు దేవగురుండు "మహేంద్రా! నీవు త్రికాలవేది యగు విధాతపాలికిం బోయి ప్రశ్నింపుము. నీకీవిష యెంకువలనఁ గలిగెనో యాతఁడు చెప్పఁగలఁడు." అని బోధించి యాతని వెంటఁబెట్టుకొని బ్రహ్మదేవునిసన్నిధికిం బోయెను.

అప్పు డయ్యుగువురును హిరణ్యగర్భునకుఁ బ్రణామంబులు గా వి చి బద్ధాంజలిపుటులై "దేవా! మాకిట్టిమహావిపత్తు సంభవించు టకుఁ గారణ మేమో తెలుపవలయును" అని ప్రార్థించుటయుఁ బద్మా సనుం డించుక యాలోచించి "ఓబృహస్పతీ! ఖండధర్మదోషంబున నీమహేంద్రునకు రాజ్యచ్యుతి గలిగినది. దేశకాలాదుష్టదోషంబువల నను, శ్రద్ధాయజ్ఞాదివిపర్యయ బువలనను, యథాయోగ్యదక్షిణా దానంబువలనను, అయోగ్యక్షవ్యదానంబువలనను, దేవభూదేవాజ్ఞల నను, మఱియు నితరకోపంబులవలనను మానవులకు స్వధర్మఖండ

త్వము తటస్థించును. అందుచే మనస్తాపంబును, దుర్నివార్యంబగు నిద్రయు నీకలుగు మంచును. వికలచిత్తముతో ధర్మకార్యానుష్ఠానము చేసినచో నందువలన ప్రయోజనము కాకుండుటయే కాక యనిష్టంబు గూడ సంభవించును. కావున ధర్మకర్మంబులు నిర్మలచిత్తంబుతో జేసి నిర్వహింపవలయును" అని బోధించి మాంకుశవిపూర్వవృత్తాంతంబును, ధన్వంతరియను నాతనితెఱ బునకుఁ దమోగ్రైతుత్వంబు విష్ణుంబు గల్పించుటయు, విష్ణుదేవుం డాతని గూర్చించి యిచ్ఛాధిపత్యంబును బ్రసాదించుటయు నెఱింగించెను.

ఇట్లు సంక్షేపమున నవపూర్వవృత్తంబు నాలకించి విస్మితుండై కపిలాసనునకుఁ బునఃపరిణామంబు గావించి "మహాత్మా! ఇట్టి నాదోషంబు నివృత్తిఁ బొందుటకుపాయం బానతీయవలయును." అని ప్రార్థించెను. బ్రహ్మయు నించుకసేపు ధ్యాననిమీలిత నయనుండై యనంతరము "ఓసాధుశార్దూలా! మీవిషన్నివారణం బగుటకుపాయముం దెల్పెద నాలింపుఁడు. మీరు గౌతమీతీరంబునకుం బోయి యచ్చట సర్వసిద్ధికారణులును, సంసారదుఃఖతారణులును, నిర్వాణస్వరూపులు నగుమహాపురుషులనుగూర్చి ప్రార్థంబు గావింపుఁడు. గౌతమికరంబెను, శివకేశపులకంబును బుణ్యపావనాంతికనివాసంబు నిత్యయును లేదు" అని బోధించుటయు నంతర్బహ్యాస్వతులాఖ్యాణంబునకే బయలుదేఱి గౌతమీతీరమునకుం బోయి యాగోదావరీసలిలంబుల స్నానాదులై పరమానందహృదయములతో హరిహరకథలను వినుతింప నారంభించిరి.

అప్పుడొక్కనాఁడు విష్ణుదేవునిఁగూర్చి "దేవా! నీకు నస్మదిష్టావతారమూర్తి వగునీకు నమస్కారము. వరుణోపేంద్రయమస్వరూపుఁడవగునీకు వందనము. త్రిలోకమూర్తివి పరమేశ్వరుండవై నగునీకుం బ్రణామశతంబులు. పీతవసనా! లక్ష్మీనివాసా! భక్తవత్సలుఁడగునీకు

శ్రీమంతుఁడవు. నీవు బహుళాపహ్నుతిపాటుండవు. బహుకర్మాప్తిశీస్థండవు. సుఖనిధానుండవగు నిన్నాశ్రయించి యీజగంబున బహుజీవులు సుఖంబచుంచురు. కరుణాసాగరుండవగు నీశ్వరత్వంబు లభింపశంతవఱకు మానవులు నిశ్చింతులుగుదురు, మలినులుగుదురు, దీనులై యుందురు " అని ప్రార్థించుచుండ గురుండిట్లనియె " ఓదేవా ! సూక్ష్ముండవు, ఆనంతరూపుండవు, ఓంకారాత్మకుండవు, ప్రకృతికిఁ బరుండవు, చిద్రూపుండవు, ఆనందమయుండవు, విశ్వస్వరూపుండవనుచు మునులెవ్వరు చెప్పుదురు. వారునిష్కాములయ్యును నీశ్వరుండవగునిన్నుఁ బంచవిధయజ్ఞంబులచే నారాధించుచుఁ గృతకృత్యులై సంసారార్ణవంబు నుత్తరించి దివ్యభవనంబు నాశ్రయింతురు. ఓశంకరా ! సర్వభూతహితము లగునట్టిమహాత్ములు నిశ్చలచిత్తులై జ్ఞానపరిభావనముచే కర్మఫలంబుల నుజ్జగించి ధ్యానమూలంబున నీయందు విలీనులై యుందురు. వర్ణాశ్రమధర్మంబులచేఁ గాని, వేదశాస్త్రజ్ఞానముచేఁ గాని, ధ్యానయోగముచేఁ దాని, సమాధినిష్ఠచేఁ గాని మఱియేయితరసాధనముచేఁగాని నిన్నుఁ బడయుట కవకాశము లేదు. అందుచేతనే మేము భక్తిభావముతో జగన్మంగళకరుండవు, మంగళమూర్తివి, సోమమూర్తివి, రుద్రుండవు నగు నిన్నాశ్రయించి యున్నారము. ఓదేవదేవా ! నీచరణకమలంబుల నాశ్రయించినమాత్రుఁడైనను ముక్తుఁడు గాఁగలఁడు. వివిధంబులగు జ్ఞానములును, యజ్ఞములును, తపంబులును, ధ్యానంబులును, హోమంబులును మఱియు మహాఫలదాయకంబులగు నితరకార్యంబులును నీయొడలం గలనిరంతరభక్తితో సమానంబులు గావాలవు. ఓజగన్నివాసా ! సకలజీవపార్థనీయంబులగు స్వర్గమోక్షాదిఫలంబులు పొందించుటకు నీపాదభక్తియే పరమోపాయమై యున్నది. నీపాదభక్తి లభించుటకు, బరమోపాయ మితరమా కొట్టినీయును గనుపెట్టియుండలేదు. సదాచార

రం బగునీజగంబున కంతకు నంతరాత్మయు, కర్తయు, హర్తయు, పరి పోషకుండు నగునిన్ను మాయామోహితచిత్తు లగుమండు లెట్లు గ్ర హింపఁగలుగుదురు ? కావున నోదయానిధీ ! భక్తి యున్నను లేకున్ను న్ను మాకు నీస్థూలరూపసంపూజనంబుకంటె గత్యంతరం బేదియును లేదు. ఓయీశ్వరా ! నీవు నీమహత్త్వంబును బ్రకటించి మావంటి పాపాత్ములయెడలఁ బ్రసన్నుండి వగుము. దేవా ! నీవు స్థూలసూక్ష్మస్వ రూపుఁడవు; అనాదివి, నిత్యుఁడవు, జగజ్జనకుండవు; జగన్మాతవు, సదసత్స్వరూపుఁడవు. పురాణపురుషు లిట్టిమహావాక్యములచే నిన్ను స్తుతించి యున్నారు. అట్టిసోమేశ్వరుండ వగునీకు నమస్కారము.” అని యనేకవిధంబుల సంస్తవంబు గావించెను.

అయిందవిబృహస్పతులస్తోత్రంబులకు హరినాథు లిట్టులను బ్రీతులై మీయభీప్సితంబు లెఱింగింపవలయు నని యానతిచ్చుటయు నింద్రుండు ఓయీశ్వరేశ్వరులారా ! నాయెడల మీకనుగ్రహంబుగల దేని నాయిందత్వంబునకు మాటిమాటికిని భంగంబు గల్పించునట్టి పాపము శాంతించి యిందపదంబు సుస్థిరం బగునట్లనుగ్రహింపఁగోరె దను.” అని ప్రార్థించుటయు నిరుపాయనిరాధారనిర్వికారస్వరూపు లును, సర్వలోకశరణ్యులును, భుక్తిముక్తిప్రదులును నగువారివారులు “తథాస్తు” అనుచు నింద్రునుల నభినందించి సుప్రసన్నహృదయము లతో మందస్మితంబు సేయుచు “ఓసుశీలురాలా ! ఈగోదామీ నది త్రిలోకేశ్వరి. ఇమ్మహాతీర్థము వాంఛితార్థప్రదమైనది. మీరీనది యందు భక్తిపూర్వకంబుగ స్నానంబు గావింపుఁడు. బృహస్పతి మహేంద్రునిసౌభాగ్యంబునకును, ఐశ్వర్యశైర్యములకొఱకును మమ్ము స్మరిం చుచు నభిషేకంబు సేయుఁడు” అని పలికి “ఓగోదావరీ ! నేనీజన్మంబునను, పూర్వజన్మంబులయందును గావించిన సుకృతలేశ మేమాత్రమైన

నున్నయెడల నది సంపూర్ణస్వయంభూగంగాఖ్యతల్లీ! నీకు నమస్కారము" అనుమంత్రమునుబఠించుచు గౌతమీస్నానంబుగావించువారియనంపూర్ణఫలంబులవియు మాయనుగ్రహంబుచే సంపూర్ణంబులు గాఁగలవు. అట్టివారు పూర్వజన్మకృతం బగుఖండఫలదోషమునుండి విముక్తులగుదురు.

అని బోధించుటయు సురపతియును, సాధుస్వభావయును సంప్రీతులైరి. అప్పుడు బృహస్పతి గౌతమీజలంబులచే యథావిధిగ నభిషిక్తుం గావించెను. ఆయుదక మొగపుణ్యానదిగాఁబరిణమించెను. అది గౌతమితో సంగమించినస్థాన మతిపుణ్యప్రద మైనది. అచ్చట నిందిసన్నుతుం డగువిష్ణుదేవుండు స్వయంభుగ నావిర్భవించియుండెను. అప్పుడువిప్రసాదంబుచే శ్రీకుండు త్రిలోకరాజ్యంబుం గాంచెను. అచ్చట హరి గోవిందనామంబున విఖ్యాతుం డయ్యెను. ప్రతివేశ్వరునకుఁ దిలోకసమ్మతంబగు గో (గూ) ఢానంబు గావించుటచే విష్ణుం డచ్చట గోవిందనామంబుఁ గాంచి యుండెను. విష్ణుం డింకనికి రాజ్యదానంబు గావించెను. శివుఁ డది నిశ్చలంబుగా నుండునట్లనుగ్రహించెను. ఇంకనిశ్రేయస్సాధనంబుకొఱకు బృహస్పతి శివునిం ప్రార్థించినస్థానమునం దీశ్వరుండు త్రిలోకపూజితం బగుసిద్ధేశ్వరలింగమూర్తిం దాల్చి యుండెను. అప్పటినుండియు నది గోవిందతీర్థం బయ్యెను. మంగళానంగనము. పూర్ణతీర్థము, ఇంద్రతీర్థము, బార్హస్పత్యతీర్థము, గోవిందతీర్థము, సిద్ధేశ్వరతీర్థము వీనియందుఁ గావించుస్నానదానాదికంబు లక్షయఫలదంబులు. ఈతీర్థంబు లన్నియును విశ్వలోకవల్లభంబులు. ఈతీర్థమాహాత్మ్యమును, బఠించువాఁడును, వినువారును, స్మరించువారును తీర్థస్నానఫలప్రాప్తులగుదురు. గౌతమీనది యుభయతీరంబులయందు నీరీతిగా మువ్వదియేనుతీర్థంబులుగలవు.

అవి యున్నియును సర్వసిద్ధిప్రదంబులు. అందు పూర్ణతీర్థంబుతోఁ దుల్యం బగునది యేదియును లేదు. ఆతీర్థమును సేవింపనివారిజన్మము నిష్ఫలమైనది.

—• రామతీర్థము. •—

సుప్రసిద్ధం బగురామతీర్థముం గూర్చి యూలకించినంతనే మానవులు సర్వపాపవిముక్తు లగుదురు. అది భ్రూణహత్యాపాపనాశక మైనది. ఇక్ష్వాకువంశంబున సువిఖ్యాతుండును, బలశాలియుండును, మతిమంతుండును, శూరుండు నగుదశరథుండను మహారాజు జనించి సైన్యకంబగుశాజ్యమును బాలించుచుండెను. ఆతనికి రూపలక్షణవతులును, సౌభాగ్యసంపన్నలు నగు కౌసల్య, సుమిత్ర, కైక యను మువ్వురు భార్యలు గలరు. బ్రహ్మవిద్వరుండగువసిష్ఠుండు పురోహితుండుగాఁ బాలించుచున్న యూరాజు రాజ్యంబున నాధివ్యాధులును, అనావృష్టిమృత్యుభయంబులును లేక సర్వవర్ణంబులవారును స్వధర్మనిర్వాహులై పరమానందముతో నుండిరి.

ఆదశరథునిశాజ్యపాలనసమయంబున స్వర్గశాజ్యంబుకొఱకు దేవదానవులకుఁ బరస్పరవివాదంబు తటస్థించెను. వారు మహారణంబు గావించుచు నొకప్పుడు జేనతలును, మఱియొకప్పుడు దానవులును జయలాభంబు గాంచుచుండిరి. అందుచేఁ ద్రిభువనంబులును సంక్షుబ్ధంబు లగుచుండుటచే వారిసంగ్రామప్రయత్నమును శాంతింపఁజేయుటకై బ్రహ్మదేవుం డనేకప్రయత్నములం గావించెను. కాని యుం దెవ్వరును రణవిముఖులుగాక పోరాడుచుండిరి. అప్పుడు దేవతలు రాక్షసులను జయింపఁజాలక తమవిపత్తుంగూర్చి హరిహరులకు విన్నవించుకొనుటయు శివకేశవులాలోచించి "మీరు తపోబలసంపన్నులై

మరల యుద్ధంబు చేసినచో జయంబు నందఁగలరు " అని బోధించిరి.

సురలఁదమ్ము నల్లే మహోత్సవంబుఁ గావించి బలసంపన్నులై మాత్సర్యంబు విడువక మరల దైత్యుల నెదిరించి మహారణంబు గావింపఁదొడఁగిరి. అదారుణసమరంబున నేపక్షమునకును జయంబు చేకూరలేదు. అసమయంబున నాకాశవాణి "దశరథమహారాజ నీవ్యతిపక్షముండునో వారికి జయంబు లభించును " అని యానతిచ్చెను. అదివ్యవాక్యము లాలించి సురాసురులును దశరథసాహాయ్యంబు గాంచఁగోరి ప్రయాణంబు చేసిరి. అసమయంబున మహాబలశాలి యగు వాయుదేవుండు శీఘ్రముగా దశరథునిం జేరి " ఓమహారాజా ! దేవతల మగుమాకును దైత్యులకును యుద్ధము జరగుచున్నది. నీసహాయంబు గాంచినపక్షమునకు జయము గలుగునని దివ్యవాణి వచించినది. కావున నీవు మాపక్షమునఁ జేరినచో దేవతలకు విజయంబగును " అని యర్థించుటయు దశరథుండు " వాయుదేవా ! నేను తప్పక మీకు సహాయము చేసెదను. నీవు యథాసుఖముగాఁ బోవచ్చును. " అని చెప్పి యాతనిఁ బంపివైచెను.

పిమ్మట రాక్షసప్రముఖులు వచ్చి దశరథుని సంబర్మించి విజయయాత్ర వగుసీవు మాకు సాహాయ్యంబు చేయవలయు నని ప్రార్థించిరి. అప్పుడారాజు " ఓరాక్షసవరులారా ! ఇంతికుముందే వాయుదేవుఁడు వచ్చి నన్నర్థించి యున్నాఁడు. నేను దేవతలపక్షమునఁ జేరుట కంగీకరించితిని. మాట తప్పుట పాడిగాదుగదా! కావున మీరు దయచేయుఁడు" అని చెప్పెను. రాక్షసులు హతాశులై వెనుదిరిగిపోయిరి.

అల్లే దశరథుఁడు స్వర్గమునకుఁ బోలు మహోగ్రసంభ్రమంబున దైత్యవీరులఁ జెండాడుచుండ నముచిశాత్రవగణంబుల నిశితశరంబులచే నాతనిరథమునఁ దిలి యత్నము భగ్నమైపోయెను. రాజున కాసంగతియే

తెలియుము. కాని యీతనిచెంతనే యున్న కైకేయి యీసంగతిని గ్రహించి రాజునకుఁ జెప్పకుండఁగనే స్వందనాక్షస్థానసంను దిన హస్తమునుంచి రథగమనంబున కిష్టనిరోధమును లేకుండఁ గాపాడెను. అయత్యమ్బుతకృత్యమునలననే దశరథుండు నిజయుండై దేవతలనల వరలాభంబు గాంచి మరల నయోధ్యకుఁ బోవుచుఁ బూర్ణసుఖ్యంబునఁ గైకేయి సాహసకృత్యమునుం గూర్చి తెలిసికొని విస్మితుండై సుప్రసన్న చిత్తంబున నాకెకు మూఁడువరంబుల నొసంగెను. కైకేయియుఁ దన యిచ్చవచ్చినప్పు డావరంబులఁ గోరుకొందు ననివిన్నవించెను. అప్పుడు దశరథుం డామె కనేకాలంకారములను చాతిప్రీకముగా నొసంగి సుఖంబుగా నిజనగరంబును బ్రవేశించెను. ఉచితసమయంబులయందుఁ బ్రియులచేఁ బ్రియురాండ్రకుఁ బ్రసాదింపఁబడఁదగని దేమి యును ?

ఒకప్పుడు దశరథుఁడు కొండఱుమృగయులచేఁ బరివృతుండై వేఁటకొఱకు నరణ్యంబునకుం బోయి రాత్రికాలంబున నొకజలాశయ స్థానంబున దాఁగి యుండెను. రాజునకు సప్తవ్యసనంబులందగుఁబట యనుచితం బని యెఱింగి యుఁడియు దశరథుఁడు జలాగతజంతు సంతానమును వధింప నారంభించెను. కాలవిపర్యయముఁ గూర్చి యేమని చెప్పఁగలము ? ఆ రాజు విడిసినపర్వతంబునందే శ్రవణుం డను నొక ముసీంద్రుని యాశ్రమంబు గలఁడు. ఆమునియు, నతనిభార్యయును గూడ నంధులును, బధిరులు నైయుండిరి. ఆదంపతులు పుత్త్రునిం బిలిచి ! కుమారా ! మాకు దప్పి యగుచున్నది. కాని యీయర్ధ రాత్రి యంధకారబంధురమై యున్నది. నీవు బాలుఁడవు. ఏమి చేయఁ గలుగుదువు ? అంధులును, బధిరులు నగునృద్ధులజీవగము హేయ మైనది గదా ! జరాజీర్ణదేహుల జీవితంబుకంటె దుస్సహంబగునది యేయున్నది ? సకలాగమము లను వృక్షంబులై యాప్త లక్షణవాక్యం

బుత్రై యున్నంతవఱకుమాత్రమే మానవులు జీవించుట యుచితము. తదనంతర బ్రతికియుండుటకంటెఁ బుణ్యతీర్థంబులయందు దేహత్యాగంబు గావించుటయే మేలు" అని విచారించుచుండుటయుఁ బితృభక్తితత్పరుఁడగునక్కుమారుని తల్లిదండ్రుల యవస్థకు దుఃఖితుండై మధురభాషణంబులతో "నేను బ్రతికియుండఁగా మీకు విచారమెందులకు? తల్లిదండ్రుల ఋణపీడనమును హరింపఁజాలని తనయునివలనఁ గలుగుట కేమిపరితోషమగును! " అని చెప్పి ముసిపుస్త్రీం డయ్యర్ధరాత్రంబునఁ గలశహస్తుండై మెల్లమెల్లగా సరోవరంబు ప్రవేశించి జనియించెను.

అముసికుమారుండు వ్యగ్రభావముతో సరసి నవతరించుచుండుటయు నాచప్పుడాలించి దశరథుఁడా వైపున కగ్రసరుఁడయ్యెను. ఆయిరువురును స్వకార్యమునందు నియతచిత్తులై యుండుటచే నొకరి నొకరు చూచుట లేదు. ఋషికుమారుఁడు త్వరితముగా గలశము నందు జలము నింపుకొనుచుండెను. ఆధ్వని నాలించి దశరథుఁడు గజభ్రాంతిచే శబ్దానుసారంబుగా నిసుమంతానంబు గావించెను. వనగజము రాజుల కవధ్యంబనుధర్మము వానిఁ జంపకుండ నివ్వనివంచితుండై దశరథుఁ డస్త్రీయశాస్త్ర [illegible] మ్యమోహశరంబుచే నాహతుండు డగుముసిపెనుఁ [illegible] అయ్యో! సత్పుత్ర బ్రహ్మణుడ నగునాయెజలు నిర్జీవాకుంభస్థమున్ గావించినవారెవ్వరు? నే నెట్టి యపరాధమును జేసి యెఱుంగనే!" అని యార్తనాదము చేయుచు భూతలపతితుం డయ్యెను. అయ్యార్తస్వరము నాలించి, క్రమంబుగా నవసన్నుం డగుచున్న ముసికుమారుం గాంచి దశరథుండు సిగ్గుత్సాహముతో మెల్లమెల్లగా వానిని సమీపించి బ్రహ్మతేజోన్విత యగునాబాలకుని యవస్థకు మరసిల్లి శరాహతుండయుఁ బోలి తాను

ను మూర్ఛిల్లుచున్న దశరథుని గొంతవడికి స్మృతిగల్గించుకొని కరుణార సపూర్ణంబు లగువచనంబులతో " ఓద్విజనందనా ! నీవెవ్వరు ? ఈ పాపాత్మునకుఁ దెలిపి యీబ్రహ్మహత్యాపాతకమునకు నిష్కృతి నెఱింగింపుము. బ్రహ్మహత్యయు వైశ్యశూద్రులజులమాట యటుండ శ్వపచు లైనను బ్రాహ్మణుని నిదర్శనస్పర్శనంబులు గావింపఁజాలరు. అయ్యా ! సాయపచార బు నైరించి యనుగ్రహింపుము " అని ప్రార్థించెను.

అమాటలు విని విప్రకుమారుండు " అయ్యా ! నాప్రాణములు పోవ్రచున్నవి. ఇఁక నేనేమియుఁ జెప్పఁజాలను. నేను నాకొఱకు విచారించుట లేదు. నాతల్లిదండ్రులసహాయులగువృద్ధులై యున్నారు. ఇఁక వారినేవ లెవ్వరు చేయుచున్నారు ? నేను లేక వారిమ్మహాశత్రాంబున నెట్లు జీవింపఁగలరు ? నే నెంతనిర్భాగ్యుఁడనో గాని వారి శుశ్రూష గావింపకుండఁ బ్రాణంబుల విడుచుచున్నాఁడను. ఓయీశ్వరా ! ఎంతపని చేసితివి ? " అని విచారించుచు దశరథునుద్దేశించి " అయ్యా ! ఏమఁజేయఁ బ్రాణభయంబుగ నీజలకలశంబు గైకొని నాతల్లిదండ్రులకడకుం బోయి వారిదాహముం దీర్చి బ్రతికింపుము. " అని చెప్పుచుండఁగనే యాబాలకుండు గతాసుం డయ్యెను. అప్పుడు రాజు శరశరాసనంబుల విసర్జించి యాజలకలశముం గొని యతిదీనంబుగ నావృద్ధదంపతులకడకుం బోయెను. అకాత్రివేళయం దాదంపతులు నిస్సహాయులై యడఁగుచు " అయ్యా ! మనయాంత రంబు యముకుమారుం డింకను రాలేదేమి ? ఎక్కడనైన భయపడియె నో, ఏక్రూరమృగంబులకైనను బడెనో, యేమయ్యెనోకదా ! మనమేమి చేయఁగలము ? ఇఁక గతి యేమి ? అట్టికుమారుం డీలోక మునందు మఱియెవ్వఁడున్నాఁడు ! లిట్టిననుగూఁతవాఁడు మనమాట వెన్నఁడుం నెమ్మాటి యెఱుఁగఁడు. అకటా ! మనవృద్ధియు మెఱికకి

నమైనది ! కాకున్నచో నింతసేపాగని విడిచి మనప్రాణములు నిలిచి యుండఁగలవా?" అని యనేకవిధంబుల వాపోయుచుండిరి.

అసమయంబున దశరథుండు మెల్లమెల్లఁగా వారిని సమీపించుటయు నమస్కరించి డాలించి వారు తమకుమారుండు వచ్చెనని భావించి యాత్రీముతో " నాయనా ! ఇంత యాలస్యము చేసితివేమి ? అంధులమగుమాకు దృష్టిస్వరూపుఁడవు నీవే కదా ! మాకు నీకంటె నాధార మేమున్నది ? మాటాడవేమితండ్రీ ! అంధులమును, వృద్ధులము నగువానిమీఁద నీకుఁ గోపమా ? " అనిపలుకుచున్నయా మునిదంపతులశబ్దమునకుఁ ముల్లోకములవలె హృదయంబునం దగిలి వేధించుచుండుటయు దశరథుండు తనదుష్కర్మంబును దలంచుకొని పరితపించుచు భీతచిత్తుండై సంకుచితస్వరంబున " మునివరులారా ! మీతనయుండు సరోవరమునొద్దనే యున్నాఁడు " అని చెప్పెను. అమాటవిని వారదరిపడి " అయ్యా ! అదేమి ! నీవెవ్వరు ? ఏమిజరిగినదో నిజము చెప్పుము " అని ప్రశ్నించిరి. దశరథుండును క్రమముగా నెల్ల సంగతులును వారికి నివేదించుటయు నమ్మునిదంపతులు దుఃఖావేశముచే భూతలపతితులై " అయ్యా ! నీవు మమ్ముఁగూడ నచ్చటికిఁ దీసికొని పొమ్ము ! మమ్ముమాత్రము ముట్టుకొనవలదు. బ్రహ్మఘ్నుని స్పృశించుట మహాపాతకముగదా " అని వేఁడుకొనుటయు రాజువారిని వారిపుత్రుఁడు పడియున్నతావును జేర్చెను.

ఆదంపతులచ్చట మృతుఁడై పడియున్నసుతుని స్పృశించుచు ననేకవిధంబుల విలపించి రాజానుద్దేశించి " ఓపాపాత్మా ! నీవు మృత్యుమూర్తివై మాకుఁ బుత్రవియోగంబు గల్పించితివి. కావున నీవును బుత్రవియోగదుఃఖముతోనే మృతుండవయ్యెదవుగాక " అని శపించి ప్రాణంబులను విడిచిరి. అనంతరము రాజు వారికి దహనసంస్కారం

బులు గావింపఁ జేసి దుఃఖాంతఃకరణముతో మరలఁ బురఁబునకు విచ్చేసి వసిష్ఠమునీంద్రునకు సకలవృత్తాంతమును నివేదించెను. సూర్య వంశపరిభూషణులగు మహీపతులకందఱకును వసిష్ఠుఁడే పరమగతి గావున నాతఁడు బుద్ధిమంతులగు నితరద్విజశ్రేష్ఠులతోఁ గలసి యాలోచించి రాజునుద్దేశించి "దశరథరాజేంద్రా! నీవు గాలవుఁడు, వామదేవుఁడు, జాబాలి, కశ్యపుఁడు మొదలుగాఁగల సకలవిశిష్టశాస్త్రాగమాంబుల నాహ్వానించి బహుదక్షిణాన్వితంబుగా నశ్వమేధయాగంబు నిర్వర్తింపుము." అని యుపదేశించెను. దశరథుఁడునూడ నట్లే యాగంబు గావించెను. అసమయంబున దశరథుండు పవిత్రుఁడయ్యె ననియాకాశవాణి వచియించెను. మఱియు నాతఁడు వ్యవహార్యుఁడయ్యె ననియు, నాతని శ్రేష్ఠపుత్త్రునివలన నాతఁడు నిష్పాపుఁడగుననియునూడ వచించెను.

అనంతరము చిరకాలంబునకు ఋష్యశృంగమునీంద్రునియనుగ్రహంబువలన దేవకార్యసిద్ధికొఱకు దశరథునకు దేవసము లగునలువురుకుమారులు గలిగిరి. కౌసల్యయందు రాముఁడును, సుమిత్రయందు లక్ష్మణశత్రుఘ్నులును, కైకేయియందు భరతుఁడును జనించి నలువురును జనకజనకులకుఁ బ్రియులైరి, మఱియు వారలు సకలవిద్యాపారంగతులైరి. ఒకప్పుడు విశ్వామిత్రుండు రామలక్ష్మణులమహిమ నెఱింగిన వాఁడై వారిని దనయధ్వరరక్షణార్థమై సహాయులుగ నొసగవలయు నని దశరథునర్థించెను. కాని రాజు వృద్ధత్వమునందు సంతతిం గన్నవాఁడగుటచే బిడ్డల నమ్మని కర్పింపఁజాలక "మహాత్మా! నేను నారాజ్యమునైనను, శరీరమునైనను మీకు సమర్పింపఁగలను గాని యిక్కుమారుల నొసగఁజాలను." అని మనవి చేసెను. అప్పుడు వసిష్ఠుఁడు సర్వజ్ఞుఁడు "మహారాజా! రఘువంశీయులెవ్వరు నెన్నఁడును పాపిష్ఠనా

భంగము గావించుట నేర్చియుండలేదు'' అని యుగ్గడించుటతము దశ రథుం డెట్టకేల కతికష్టముతో రామలక్ష్మణులను విశ్వామిత్రునితో బంపించెను. శ్రీరామలక్ష్మణులును బిత్రవాక్యానుసారముగా విశ్వామి త్రునితో యజ్ఞసంరక్షణార్థమై బయలుదేఱిరి. అప్పుడు విశ్వామి త్రుండు సంతుష్టుండై రామలక్ష్మణులకు మహాహేశ్వరీమహావిద్యను, ధనుర్విద్యను, శస్త్రాస్త్రవిద్యను రాజయోగ్యంబు లగుసకలవిద్యలను గూడ నుపదేశించెను. రాఘవులక్ష్మణు లట్లు విద్యాలాభంబు నంది వన వాసులహితంబుకొఱకు తాటకి యను రక్కసిని వధించి యహల్యాశా పవిమోచనంబు గావించి యాగవిఘ్నకారులగురాక్షసులనందఱ నిహతు లం జేసి విశ్వామిత్రమఖంబును సంపన్నంబు గావించిరి.

పిమ్మట విశ్వామిత్రుండు రామలక్ష్మణులను వెంటఁబెట్టుకొని జనకనందర్శనంబునకై మిథిలానగరంబునకుం బోయెను. అచ్చట రాజ మండలమధ్యంబున శ్రీరాముండు లక్ష్మణసహితుండై విచిత్రధనుర్వే ద్యాపదర్శనంబొనరించెను. అందులకు జనకుండు సంప్రీతుండై శ్రీరామ చంద్రునకు లక్ష్మీస్వరూపిణియు, అయోనిజయు నగుసీతాదేవిని బ్రదానంబు గావించెను. మహారాజగుదశరథుండు వసిష్ఠమతానుసారం బుగా లక్ష్మణభరతశత్రుఘ్నులకును బరిణయంబులు నిర్వర్తించి మఱి కొంతకాలంబు చన్నవెనుక గురుజనానుమతంబున రామచంద్రునకుఁ బట్టాభిషేకంబు చేయ నిశ్చయించెను. అసమయంబునఁ గైకేయి దుర్ద్రవ్యవశంబున మంథరబోధనంబులకు వివశయై శ్రీరాముఁడు బదునాల్గు వత్సరంబులు వనవాసంబు చేయించునట్లును, భరతునకుఁ బట్టంబు గట్టు నట్లును భర్తను వరంబులుగాఁ గోరుకొనియెను. కాని దశరథుం డావరం బుల నిచ్చుట కంగీకరింపఁ జాలఁడయ్యెను గాని శ్రీరాముఁడే తండ్రి నం

గీకరింపఁజేసి యాతని సత్యపరిజ్ఞం గావించి తాను సీతాసౌమిత్రిసహితుండై వనమధ్యంబునఁ బ్రవేశించెను.

రాముం డిట్లు రాజ్యమునందలియాశను విసర్జించి సీతాలక్ష్మణసహితుండై బహిర్గతుం డగుటయు దశరథుండు దుఃఖాకులితచిత్తుండై బ్రాహ్మణశాపంబు దలంచుకొనుచు శోకావేగముచేఁ బ్రాణత్యాగంబు గావించెను. అతఁడు కర్మవశంబున యమదూతలచే నాకర్షితుండై యమభవనంబు జేరవలసినవాఁడయ్యెను. అచ్చట నతిఘోరంబులును, భీకరంబులు నగుననేకనరకంబులు గలవు. దశరథుం డానరకంబు లన్నిఁటియందును గ్రమక్రమముగా నిక్షిప్తుండై యనేకవారంబు లనేకవిధంబులుగ వేధింపఁబడుచుఁ బాపఫలభోగంబు గాంచుచుండెను. రాముండును వనాభిముఖుండై పోయిపోయి చిత్రకూటంబున నివాసంబు గావించుకొనియెను. ఆతఁడచ్చటనే మూఁడువత్సరంబు లుండెను. పిమ్మట నాతఁడు దండకారణ్యంబునఁ బ్రవేశించెను. సకలపదేశంబులయందు నీదండకారణ్యమే యధికపుణ్యప్రదమైనది. శ్రీరామచంద్రుఁడు డంబుఁజేరి యచ్చటి రాక్షసుల నందఱను సంహరించి దైత్యభయంబు వాపుటయు నది మహర్షులకుఁ బునఃపరివేశయోగ్యం బయ్యెను. రాముం డిట్లు పంచయోజనంబు లతిక్రమించి గౌతమిం జేరుకొనియెను. అప్పటికి దశరథుండు నిరయంబున నుండెను. యముండు తనకింకరులం గాంచి ''దశరథకుమారుం డగురాముం డిప్పుడు గౌతమీతటంబునకుఁ బోవుచున్నాఁడు. ఆతఁడు గౌతమికిఁ బంచక్రోశంబు లతిక్రమింపకుండునంతపఱకును మీరు దశరథుని నరకమునుండి వెడలించి తీసికొని రండు! ఇఁక నాతని నరకమునం దుంచఁగూడదు. ఈనాపుణ్యదేశమున్ బాలింపకున్నచో మీరును నరకపతితు లగుదురు. ఏకయు, నిత్యయు, శివస్వరూపయు నగుశివసంబంధపరాశక్తి జలాకారంబునఁ బరిణమించి గౌతమీ

రూపిణియై యున్నది. అది హరిహరబ్రహ్మాదులకుఁగూడ మాన్యమైనది. దానిం దిరస్కరించినదోషమున కెవ్వరివలనను నిష్కృతి గలుగదు. గౌతమీస్మరణమాత్రంబు గావించు పుత్రునివలన నెంతటిపాపాత్ముండైనను దుర్గమనరకంబునుండి యుద్ధరింపఁబడును. అట్టిచో రాముని వంటిపుత్రుఁడు గౌతమీతీరమునందుండఁగా నాతనితండ్రిని నరకమునందుంపఁగలశక్తి యెవ్వరికున్నది?" అని యూహించుటయు యమకింకరులు నరకపచ్యమానుండగు నమోధ్యాపతిని నరకమునుండి వెడలించుచు "ఓరాజసింహా! రామునివంటిపుత్రునిం గాంచిననీవు ధన్యుఁడవు. అట్టిసత్పుత్రుని నెవ్వరు పడయుఁగలరు?" అని కీర్తించిరి. దశరథుండు నోకించుక విశ్రాంతుఁడై "ఓకింకరులారా! ఘోరనరకయాతనలఁ గాంచుచున్ననన్నింతలోనే తప్పించి రక్షించుటకుఁ గారణమేమో దయయుంచి తెల్పవలయును" అని ప్రార్థించుటయు నందొకకింకరుండు "ఓరాజేంద్రా! నీకుమారుండగుశ్రీరాముం డిప్పుడు గౌతమీతీరంబునం దున్నాఁడు. అందుచేనీకు ఘోరనరకవిముక్తి లభించినది. ఈగౌతమీమహత్వము వేదశాస్త్రపురాణాదులయందుఁ బ్రశంసితమైయున్నది. దానినిప్పుడు సీతసయుండు సువ్యక్తము గావించెను. ఇప్పుడు శ్రీరాముండు లక్ష్మణసహితుండై నిన్ను స్మరించుచుఁ బిండప్రదానంబు గావించినచో నీవు సర్వపాపవిముక్తుండవై స్వర్గంబుఁ జేరఁగలవు." అని చెప్పెను.

అది విని దశరథుండు "మహాత్ములారా! నేను మీకు శరణాగతుఁడను. మీయనుజ్ఞ యైనచో నేనిప్పు డచ్చటికిం బోయి మీవాక్యములను నాకుమారులకు బోధించి వచ్చెదను" అని ప్రార్థించి వారి యనుమతిం గాంచి యప్పటి తనభీషణయాతనామయశరీరముం గాంచి తానే లజ్జితుం డగుచు నింతకుఁ గారణంబైనతనపాపకర్మంబును స్మరిం

చుకొనుచు గౌతమీతటంబునకు బయలుదేఱెను. అప్పుడు సీతారామ లక్ష్మణులు నదీతీరంబున విలాసవిహారంబు గావించి పదంపడి యథావిధిగ స్నానంబుచేసితీరంబుననుపవసించియుండిరి. అనాఁడుతీరవాసులెవ్వరికిని గూడ నెట్టియాహారంబును లేకయుండెను. అది చూచి లక్ష్మణుండు విచారముతో రాముని గాంచి ,,సోదరా! మనము దశరథరాజేంద్రుని తనయుల మైయుండియు మనకును, మనతోడి తీర్థవాసులకును దగినయాహారమును సమకూర్చుటకుఁగూడ శక్తి లేనివార మైతిమిగదా!" అనియెను. రాముండును విచారముతో ,, వత్సా! లక్ష్మణా! విధివిహితంబు లగుకర్మఫలంబుల నెట్టివారైన ననుభవింపకతప్పదు. కాకున్న నీభాతిని యున్నవ్యాకులు యున్నను మనకేయన్నాభావ మెంచులకు? మనము నిశ్చయముగా విప్రిముఖంబున హోమము చేయలేదు. అజ్ఞానవశంబున భూదేవార్చనంబును, సతర్పణంబును జేయఁజాలనివారుసర్వదా తూష్ణీంభూతులగుచుండుదురు. కాపున నవశ్యముగా నగ్నిహోత్రంబు గావింపవలయును. అందువలన మనకష్టంబు లభింపఁగలదు." అని పలుకుచుండఁగా నాసమయమునకు సరిగా దశరథుం డచ్చటికి విచ్చేసెను.

లక్ష్మణుం డాతనివికృతాకారముం గాంచి ధనువు నాకర్షించి ,, ఓకూరరాక్షసా! ఆఁగుమాఁగుము!" అనియెను. అయినను దశరథుం డాఁగక వచ్చుచుండుటం గాంచి యాతఁడు శరణాగతుం డగునని భావించి ,, ఓయీ! పొమ్ము! పొమ్ము! ఇచ్చట దశరథాత్మజుండును, ధార్మికుఁడునగు శ్రీరామచంద్రుండు విరాజిల్లుచున్నాఁడు. గురుభక్తుఁడును, సత్యసంధుఁడును, నిరపేక్షకుండును, త్రైలోక్యరక్షాదక్షుఁడు నగునామహాత్ముఁ డున్నచోటికి నీవంటిపాపాత్ములు రాఁజాలరు." అనియెను. పుత్రుని మీఁదను వచించుటయు దశరథుం డించుకసేపు తన

యంతరంగంబునఁ దనదుష్కర్మంబునుగూర్చి విచారించి మనఃపరితాప ముతో నధోముఖుండై గద్గదస్వరంబునఁ గోడలగుసీతాదేవి నుద్దేశించి ,, అమ్మా ! నేను దశరథుఁడను. ఓకుమారులారా ! నేను మూఁడు బ్రహ్మహత్యాపాపములచే నావృతుండనై యతిదుస్సహంబు లగుయా తనలఁ బడుచున్నాఁడను. ఇదిగో ! నరకపతితంబగునాదేహ మెట్లు భిన్నభిన్నములై యున్నదో చూడుఁడు ! '' అనుచుండఁగనే సీతారామ లక్ష్మణులు మువ్వురు నాతనికి సాష్టాంగపరిణామంబు లాచరించి కృతాం జలిపుటులై ,, మహారాజా ! అదేమి ? అదేమి ? '' అని భయాశ్చర్య ములతోఁ బ్రశ్నించుటయు దశరథుండు తనదుష్కర్మముంగూర్చి వారి కెఱింగించి ,, కుమారులారా ! బ్రహ్మహంతకుని దర్శించుటకూడ మహా పాపము!'' అని పలుకుచు శోకావేగముచే భూపతితుం డయ్యెను. సీతా రామలక్ష్మణులును దుఃఖభరంబుచే మూర్ఛితు లైపోయిరి. అప్పుడు శ్రీరాముండు తనవనవాసమును, తల్లులదురవస్థయు, దుఃఖహేతువగు కర్మఫలంబునలనఁ దండ్రియగుదశరథునినరకపతనమును దలఁచితలఁచి మూర్ఛితుం డగుటయు సీతాదేవి యాతని నాశ్వాసించుచు ,, నాథా ! మీవంటివారు వ్యసనాదులకు లోఁబడఁదగినవారు కారు. వ్యసనము దైవకృతమైనను, మానవకృతమైనను దానికిఁ బ్రతీకారముం గావించుట యే మీవంటివారి కవశ్యకర్తవ్యము. సహస్రయుగములు దుఃఖంచినను విపద్విముక్తి కాఁజాలదు. కావున విచక్షణు లగువా రెన్నఁడు మోహ ముగ్ధులు గాఁబోరు. ఓ నృపవర ! ఇట్టివో నిష్ఫలం బగుదుఃఖమువలన నేమిప్రయోజనము ? మామగారిబ్రహ్మహత్యలను మనము భరింతము. ముందుగా పితృభక్తుండును, పుణ్యశీలుండును, వేదపారగుండు నగు బ్రాహ్మణునిఁ జంపినపాపమును నేను వహించెదను. తరువాత యథా విధిగాఁ బాపనిష్కృతికిఁ బ్రయత్నించెదను. కొండవబ్రహ్మహత్యను

లక్ష్మణుండు పరిగ్రహించుఁగాక! మూఁడవదానిని మీరు గైకొనుఁడు!" అని చెప్పెను.

ఇట్లు ధర్మయుక్తంబులును, దృఢనిశ్చితంబులు నగు సీతాదేవివచనంబు లాలించి రామలక్ష్మణు లట్లే యని యంగీకరించిరి. అప్పుడు దశరథుండు ,, అమ్మా! బ్రహ్మవిదుండగు జనకభూపాలుని తనయవగుసీవయోనిజనగుటచే గాక శ్రీరామచంద్రుని యిల్లాలవై తివి. ఇట్టిసీవచనంబులు ధర్మసంగతంబు లగుటయందు విచిత్ర మేమున్నది? కాని మీరీ విషయంబున నించుకంతయైసను శ్రమపడ నక్క-అలేదు. మీరిగోవావరియంతు సున్నాతులై పిండప్రదానంబు గావించినచో నేను బ్రహ్మహత్యాత్రయవిముక్తుండనై స్వర్గగమనంబునకు సమర్థుండ నగుదును. ఓజానకీ! నీవు స్వకులోచితంబుగ సంభాషించితివి. కులకాంతలు భవసాగరతరణులు. ఈగాతమీపిసాదమున నాకుఁ బరసాధనంబుగావించుట యెంత!" అని సంకీర్తనంబుగావించెను.

శ్రీరామచంద్రుం డట్లే చేయుదు నని పిండప్రదానంబున కుద్యుక్తుం డయ్యెనుగాని భక్ష్యభోజ్యాదిపదార్థము లేవియు నాతని కచ్చట లభింపవయ్యెను. అప్పుడు లక్ష్మణుఁడు ,,అగ్రజా! ఇచ్చట నింగుదీఫలంబులు విశేషముగానున్నవి. వానిని గొనితెచ్చెదను. ఆపిండితోఁ బిండప్రదానము జేయవచ్చును." అనియెను. ఆమాట విని శ్రీరాముఁడు గంగాతీరమునం దండికిఁ బిండదానంబు గావించుట విధాయకంబైనను గారపిండితోఁ బిండదానము చేయనలసివచ్చెనుగదా. యని మిగుల విచారించెను. అప్పు డాకాశవాణి ,, ఓరాజకుమారా! నీవెంతమాత్రమును విచారింపవలదు. నీవు ధనలోభంబు లేని ధర్మనిరతుండవు. ఏనను నీవిప్పుడు రాజ్యభ్రష్టుఁడవును, వనవాసివి నిర్ధనుండవు నైయుంటివి. ఇట్టిస్థితిలో నీహేతర్థంబున క్రవ్యాభావంబునుగూర్చి నీవు

విచారించుట యుచితము గాదు. విత్తశాఠ్యంబునఁ గర్మంబు నిర్వర్తించుపాతకమే పతితుం డగును. మానవులు తమకు లభించునన్నభంబును నివేదించుటవలననే దేవతలును దృప్తు లగుదు రని శాస్త్రంబులు చెప్పుచున్నవి. " అని పలుకుటయు రాఘవుండు యథావిధిగ శ్రద్ధాయుక్తుండై యాక్షేత్రంబునఁ బిండదానంబు గావించెను. అపిండము భూపతితం బైనక్షణమునందే పితృశరీరము శవతీర్థంబునఁ బతితం బయ్యెను. ఈక్షేత్రము దర్శనమాత్రంబుననే మహాపాతకముల హరించు నని యప్పుడు రామభద్రునకు విశ్వాసము గలిగెను. అంతలోనే దశరథుండు తేజోమయదివ్యదేహముం దాల్చి దివ్యవిమానారూఢుండును, కిన్నరగణస్తూయమానుండునై వియత్పథంబున విరాజిల్లుచుండెను. ఆతనిచుట్టును విమానారూఢు లగుసకలదేవతలును బరివేష్టించి యుండిరి. అప్పుడాదేవగణమధ్యంబున నాదిత్యునివలె వెలుంగుచున్న తండ్రియగుదశరథుని శ్రీరామచంద్రుఁడు గుర్తింపనే లేకపోయెను. అతఁ డంజలిబద్ధుఁడై యాకసమువంకఁ జూచుచు " నాతండ్రియేఁడీ ? " అని ప్రశ్నింపఁ దొడంగెను.

అప్పుడు సీతాదేవికిని శ్రీరామునకును గూడ వినంబడునట్లు " రామభద్రా ! నీజనకుండు బ్రహ్మహత్యాత్రయవిముక్తుండై వెలుంగుచున్నాఁడు. అదిగో చూడుము ! ఆతని దేవత లెల్లరును స్వర్గమునకుఁ బిలుచుకొని పోవుచున్నారు. " అని యాకాశవాణియు " ఓరామచంద్రా ! నీవు ధన్యుఁడవు. కృతకృత్యుఁడవు. నీతండ్రికి స్వర్గము లభించినది. తనపూర్వపురుషులను నరకమునుండి యుద్ధరింపఁగలమానవుఁడే ధన్యుఁడు. ఆసుకృతాత్మునిమూలమునఁ ద్రిలోకంబులు నలంకృతంబు లగును. ఖత్రా! సూర్యసన్నిభుండగు నీజనకునిం దర్శింపుము ! పూర్వ మీతఁడు సర్వసంపన్నుం డయ్యును బాపాత్ముండగుటచే దగ్ధ

క్రమంబుం బోలియుండెను. ఇప్పుడు నిష్కించనుండయ్యును సుకృతియుఁ
జందశ్రీమాళిసన్నిభుండు నై యున్నవాఁడు'' అని ప్రబోధించిరి. అప్పుడు
దశరథుఁడు పుత్రునింగూర్చి యాశీర్వాదాభినందనపూర్వకంబుగా ,,ను
మారా! నీవు కృతకృత్యుండ వైతివి. నీకు శుభ మగుఁగాక! ఓయ
నఘా! నేను నీమూలమునఁ దరింపఁబడితిని. తల్లిదండ్రుల నుద్ధరించుతన
యుఁడే లోకమునందు ధన్యుఁడు.'' అని వచించెను. అనంతరము దేవ
తలు తమకార్యసిద్ధికొఱకు ,, వత్సా! నీవు యథాసుఖంబుగ బ్రియా
ణంబు గావింపుము.'' అని యానతిచ్చుటయు రాముండు వారిం గాంచి
,, సురవరులారా! పితృవిషయంబున నేనింకను జేయవలసిన దేమైన
నున్నచోఁ దెలుపఁగోరెదను'' అని ప్రార్థించెను. అప్పుడు దేవతలు
,, కుమారా! ఈగంగవంటినది యు, నీవంటిపుత్రుఁడును, శివునివంటిదేవ
తయును, ఓంకారమువంటిమంత్రంబులును నీజగంబున లేవనియే చెప్పవ
చ్చును. నీవు పెద్దలకుఁ దీర్పవలసినవిధు లన్నియును దీర్చితివి. నీవంటి
పుత్రునిం గాంచినపితృదేవతలు ధన్యులు. ఓమానదా! రామా! నీపి
తృదేవలందఱును దరించినారు. ఇఁక మీరందఱును యథాసుఖంబుగఁ
బయనంబు సాగింపవచ్చును'' అని ప్రబోధించిరి. దేవతలవచనంబులను,
గౌతమీమాహాత్మ్యంబును గ్రహించి లక్ష్మణుండు విస్మితుండై సీతా
రాములం గాంచి ,,ఆహా! ఈగంగప్రభావ మెంతయద్భుత మైనది!
త్రిలోకంబులయందును దీనితో సమానం బగునది లేదు. ఇట్టిత్రిలోక
పావని యగుగంగను సందర్శించుటచే మనము ధన్యులము.'' అని పర
మానందముతోఁ బలికెను. అనంతరము రాముండు పరిహర్షచిత్తుండై
యందు శివప్రతిష్ఠ గావించి షష్ట్యంశతక్రతూశోభితుండగుశంకరుని సావ
ధానంబుగాఁ బూజించి కృతాంజలిపుటుండై యిట్లని స్తుతియింపం
దొడంగెను.

(పురాణపురుషుం డగుశంభునకు నమస్కారము. అపారభావుం డగు సర్వజ్ఞునకు నమస్కారము. అవ్యయుం డగుపరదేవునకు, లోకగురుం డగునుమాపతికి, దారిద్ర్యనివారకునకు, రోగాపహారికి, అచింత్యకల్యాణస్వరూపునకు, విశ్వోద్భవబీజరూపునకు, విశ్వస్థితిహేతునకు, విశ్వసంహారకారణునకు నమస్కారము. అవ్యయుం డగుగౌరీప్రియునకు, క్షరునకు, అక్షరునకు, చిద్రూపునకు, అమేయభాస్వరుడు, త్రిలోచనునకు, భవకారుణ్యకరునకు, భవభయంకరునకు శంకరునకు సర్వజ్ఞానమస్కార ము. సర్వాభీష్టపరిదాతకు, సోమేశ్వరునకు, ఉమేశ్వరునకు, వేదత్రయ లోచనునకు, మూర్తిత్రయవర్జితునకు, నదనదీతీర్థునకు, పుణ్యాత్మకునకు, పాపహారికి నమస్కారము. మఱియు విశ్వహితరతుండును, హరుండును, విశ్వరక్షకుండును, సదసత్పరిజ్ఞేయుడు, భవాపహుడు, విశ్వపతియు, యజ్ఞేశ్వరుండును, హవ్యకవ్యస్వరూపుండును, లోకహితకరుండును, నాకుఁ బరమగతియు నగునీశ్వరునకు నమస్కారము. ఆరాధితుండై సమస్తవాంఛితంబులను బ్రసాదించు దేవునకు, దానపియునకు నాయిష్టదైవంబగుశర్వునకు నమస్కారము. సోమేశ్వరుండును, అస్వతంత్రుండును, విజయుండును, ఉమాపతియు, విఘ్నేశ్వరనందీనాథుండును, పుత్రప్రియుండును, భవదుఃఖశోకవినాశకుడును, వందారుండును, గంగాధరుండును, ఉమాధరుండును, దేవవరుండు నగునీశ్వరునకు నమస్కారము. మఱియు నజాదీశపురందరాదిసురాసురులచే నర్చితుండును, పరదైవతంబును నగుమహాత్మునకు నమస్కారము. దేవీముఖావలోకనంబు నీక్షించుటకై నేత్రత్రయంబుఁ గాంక్షించిన నాయిష్టదైవమునకుఁ బ్రణామము. మఱియుఁ బంచామృతములు, చందనము, ఉత్తమంబగు ధూపము, విచిత్రంబులగుపుష్పములు, వివిధభక్ష్యములు, ఫలమూలాదులు మున్నగునుపచారంబులచే వివిధమంత్రిమూలంబున సంపూజితుం

డగుసీశోమదేవునకు సహస్రప్రణామంబులు."

అని యిట్లు రాముండు సన్నుతించుటయు భగవానుండగు శం భుండు సాక్షాత్కరించి రామలక్ష్మణులంగాంచి "మీకు శుభంబగుఁ గాక! వరంబుల నర్థింపుఁడు" అని యానతిచ్చుటయు రాముండు వృ షభధ్వజు నుద్దేశించి "సురోత్తమా! నేను గావించిన యీస్తోత్రరా జంబు నెవ్వఁడు భక్తిపూర్వకంబుగాఁ బఠించి నీకు సంతుష్టింగూర్చునో యాతని కాక్షణంబ కార్యసిద్ధి యగుంగాక! ఈస్తవంబును బఠించుచు నీక్షేత్రంబునఁ బిండప్రదానంబు గావించువారిపితృదేవతలు నరకలోకోత్తీ ర్ణులయ్యెదరుగాక! వారందఱును దాపత్రయవివర్జితులై స్వర్గధామంబు నధిగమించుదురుగాక! ఇచ్చటఁ గావించిన స్నానమాత్రంబున మనోవా క్కాయజంబు లగుసకలకలుషంబులును నశించుఁగాక! ఇట భక్తిపూర్వం బుగఁ గావించినదానం బణుమాత్రంబైనను, అక్షయఫలదం బగుఁగాక! ఇట్లనుగ్రహింపవలయును" అని ప్రార్థించెను. శంకరుండు నట్లే యగు నని శ్రీరామచంద్రు ననుగ్రహించి యంతర్ధానంబు నేయుటయు సీతా లక్ష్మణసహితుం డగురాఘవుండు గౌతమీమూలంబునకుఁగాఁ బయ నంబు సాగించెను.

ఓనారదా! అప్పటినుండియు నీతీర్థము రామతీర్థంబనునామంబు న వ్యవహరింపఁబడుచున్నది. మార్గమధ్యమున లక్ష్మణునిహస్తమునుండి బాణము పతితంబైనస్థానము బాణతీర్థంబయ్యెను. ఈతీర్థముకూడ న శ్వాపద్వినివారకమైనది. సౌమిత్రిస్నానము చేసి శివార్చనంబు గావిం చినతోటు లక్ష్మణతీర్థంబయ్యెను. అట్లే సీతాతీర్థంబును సముద్భూతం బైనది. ఈరెండుతీర్థంబులును బహుపాపభంజకంబులు. ఎవ్వనిచరణ సంగంబుచేఁ దైలోక్యపావనియగుగంగ యుదయించెనో యట్టిశ్రీరామ చంద్రుఁడు స్వయముగా నవగాహనంబుగావించినతీర్థమునకుఁగలగౌరవ

ము నట్లనాతీతముగాదా ? అయినను చెప్పనలసివచ్చినది. శ్రీరామతీర్థం బువంటియుత్తమతీర్థము మఱియొండును లేదు.

—• పుత్రతీర్థాదివర్ణము. •—

పూర్వకాలంబున దేవాసురయుద్ధంబునందు దితిజులును, దనుజులును క్షీణించి యాదితేయులకే సర్వవిధములఁ బ్రాధాన్యలాభంబు గలిగెను. అప్పుడు దితి పుత్రవియోగదుఃఖపీడితయై సవతి యగునదితియెడల నసూయతో దనువుచెంతకుంబోయి ,,ఓభర్తా! మనయిరువురి సంతానమును వినష్టంబైనది. ఏమిచేయుదుము! లోకంబునఁ గర్మమే బలవంతమైనది గదా! అదితిసంతతి యంతయు సర్వసంపత్సమృద్ధమై రాజ్యము, యశము, విజయమును గలిగి విరాజిల్లుచున్నది. మనకందఱకును సమానభర్తృత్వమున్నను, ధర్మకర్మగుణంబులయందు సమత్వమున్నను అదితిబిడ్డలవిధముగా సమున్నతిం గాంచుటంగాంచి నేను బ్రదుకఁజాలకున్నాను. ఈదుఃఖముచే నేను కృశించిపోవుచున్నాను. అంతటిభాగ్యవతియగుసదితిం గాంచి దావానలంబుచేతనుంబోలె నాహృదయము దహించుకొనిపోవుచున్నది. సవతిసౌభాగ్యమును స్వప్నమునందైనను జూడఁజాలకున్నాను'' అని యీవిధముగా నిట్టూర్పులు విడుచుచు మ్లానవదనయై దితి వచించుచున్నసమయంబున నారదుం డటకు వచ్చి యకాంతలిరువురిచేతను బూజితుండై యించుక విశ్రమించి వానినుద్దేశించి మనోజ్ఞవచనంబులతో ,,ఓరమణులారా! మీరిట్లు విచారించుట యుచితము గాదు. సకలప్రాణములును దమయభీష్టములను బుణ్యమూలముననే పడయఁగలుగుచుండురు! దాని కుపాయమును మహానుభావుం డగుకశ్యపప్రజాపతియే మీకుఁ దెలుపఁగలఁడు" అని బోధించెను.

అప్పుడు తనువు దితిం గాంచి "అక్కా! ఆత్మగుణంబుచే భర్త యగుకశ్యపునిఁ బరితుష్టుం గావింపుము. ఆతఁడు సంతుష్టుం డైనచో సకలాభిమతంబులును లభించును." అనిచెను. ఆమాట విని దితి యట్లే చేయుదు నని చెప్పి యప్పటినుండి యనేకవిధంబులగు సపర్యలచే భర్తను సంతృప్తుఁ గావింప నారంభించెను. ఇట్లుండ నొకనాఁడు కశ్యపుండు దితిం గాంచి వచ్చిన వ్రతంబు గోరుకొమ్మని యూసతిచ్చుటయు దితి విస్మయాన్వితయై "ప్రభుకేశ్వరా! ఎవ్వనిజఠరంబువలన నేను వీరపుత్రిఁ గాంగలనో యట్టి సర్వలోకవిజయుండును, సర్వలోకనమస్కృతుఁడును, బహుగుణాన్వితుండు నగుపుత్రుని నాకుఁ బ్రసాదింపవలయును" అని ప్రార్థించినంతనే కశ్యపుండు "తథాస్తు" అని "ఓదేవీ! నేను నీకోరికపుణ్యవ్రతంబు నువదేఁ జేసెదను. ద్వాదశాబ్దంబులు సేవావ్రతపాలనంబు గావింపినచో వదిమహోత్సవదంబు కాఁగలదు. అవ్రతక్షేపంబున నేను వచ్చి నీకు సత్సంతానంబును బ్రసాదించెదను. అప్పుడు నీకోరిక సిద్ధించును. నిష్ప్రయత్నమును సాధించినచో మనోరథములు సిద్ధించును." అని బోధించుటయు దితి సంతుష్టచిత్తయై పతివలన వ్రతోపదేశంబు గాంచి తదనుష్ఠానంబునఁ బ్రవృత్తయై పతిచెప్పినవిధంబున సమస్తకర్మములను యథావిధిగ నిర్వర్తించుచుండెను. ఈజగంబునఁ దీర్థసేవ, సత్ప్రతిగ్రహము, వ్రతాచరణము మొదలగుసత్క్రియలు గావింపనివారికి మనోరథసిద్ధి యెక్కడిది?

ఇట్లు దితి వ్రతపాలనంబు గావించుటయుఁ గశ్యపుండు పరిసన్నుండై వచ్చి యూమెకు గర్భంబుఁ బ్రసాదించి "ఓశుచిస్మితా! తపోనిరతులగు మునులకుఁగూడ సహసాలావశంబునఁ గర్మవైకల్యంబు హేతువుగా నరిష్టంబు లభింపకపోదుచుండును. కావున నీవు నింద్యకార్యంబులు విసర్జించి యుత్తమస్వభావయయ్యెదవు శయనంబును, గమనం

బును, తులతింబును, జృంభణంబును, ముక్తకేశియైయుండుటను గావింప కుండవలయును. సంధ్యలయందు భూతసముదయం బేటునటుఁ జరించు చుండుఁగావున నప్పు డొకవేళ నవ్వువచ్చినచో ముఖాచ్ఛాదనంబు గా వించుకొని హసించుట కర్తవ్యము. సంధ్యాకాలంబున గృహాంతిదేశంబు నం దెప్పుడును నిలువఁగూడదు. దివారాత్రులయందెప్పుడైనను రోలు, రోకలి, చేట, పీట, మొదలగువానిని దాఁటఁగూడదు.ఉత్తర శీర్షంబుగ నెప్పుడును శయనింపఁగూడదు. విశేషించి సంధ్యాసమయం బున మిథ్యావచనంబు లాడుటయు, బరగృహాంబులకుఁ జనుటయుఁ దగదు. నిజకాంతునిదక్క నన్యపురుషు నెన్నఁడు నిరీక్షింపఁజనదు. నీవీ నియమంబులను యథావిధిగ నిర్వహింపఁగలిగినచో నీకుఁ దిగులోకైశ్వ ర్యభాజనుం డగుపుత్రుం డుదయింపఁగలఁడు'' అని బోధించెను.

లోకపూజితుండగుతనభర్త బోధసంబు లాలించి దితియు నట్లే చేసెదనని యంగీకరించెను. అంత గశ్యపుం డటనుండి వెడలిపోయెను. క్రమముగా దితి గర్భము పరివృద్ధం బగుచుండెను. ఈరహస్యం బంతయు మయదానవునకుఁ దెలిసెను. ఆతని కిందునితో మిగుల సఖ్యంబు గల దు. అందుచే నాతఁ డెల్లవిషయములు నిందునికిఁ నివేదించెను.మిత్రుం డనిన నపాయశాసవర్జితం బగువిశ్వాసైకభవనంబు గదా! బహుసు కృతవిశేషంబునఁగాని యట్టిమిత్రుండు లభింపఁడు.

అని బ్రహ్మదేవుండు చెప్పుటయు నారదుండు ''మహాత్మా! మయదానపుండు సముచితజ్ఞుఁడగదా! అట్టినమునిని వధించిన యింద్రుని తో నాతనికి మిత్రత్వం బెట్లు కలిగినదిగ?'' అని ప్రశ్నించుటయు బ్రహ్మ యిట్లు చెప్పం దొడంగెను. పూర్వము బలవంతుం డగు నముచి దైత్య చక్రంబున కధీశ్వరుండై యిందునితో మహాభయంకరం బగువైర మును గల్పించుకొని యొకప్పుడు మహారణంబున మహేంద్రుని విజితు

నిం గావించెను. అట్లు పరాజితుండై యిందుండు పాతిపోవుచుండ శూరుం డగునముచి యాతని వెంబడించెను. ఆతనిం గాంచి శతక్రతుండు భీతుండై యైరావతశిరమును బరిత్యజించి జలఫేనమధ్యంబున దాఁగికొనియెను. ఐనను నముచి తనయన్వేషణంబు విడువకుండుటచే శచీనిభుం డాతని ఫేనంబు శోకప్రభాభూతంబు గావింప నారంభించెను. ఆఫేనాహితిచేతనే తుదకు నముచికి వినాశంబు కల్పించెను. అనంతర మాతనితమ్ముఁడగుమయుం డును భ్రాతృహంత యగుమహేందుని వినాశంబుగోరి తపంబు సేయ నారంభించెను. అంతఁడు విష్ణుదేవు నారాధించి యద్దేవునివలన ననేకవరం బులం గాంచి తత్ప్రభావంబువలన దేవతల కతిభయంకరంబు లగుననేక మాయలఁ నెఱింగి యతిశాతయు, నదాలాపియు నై యుండెను. అతఁడు నిరంతరము నగ్ని దేవుని, బ్రాహ్మణులను బూజించుచుండెను. కొంతికా లంబున కాతండును దేవేంద్రునిజయించు నుద్దేశముతో సర్వఘ్నుండై తత్కాలంబున వందిజనస్తోమమానుండగుచు నర్థుల కనేకవిధంబుల ధనవితరణంబు గావించుచుండెను. ఆసంగతి వాయుదేవునివలనఁ బురు హూతుం డెఱింగి మాయామయుం డగుమయు నెట్లయిన మాయచేతనే పరాజితుఁనిం గావింపవలయుననియును ద్దేశముతో విప్రవేషంబుదాల్చి యాత నిచెంతకుం బోయి దర్శించి ,, ఓయాచకపాలకా ! నేను యాచకుండను, నాయభీష్టంబు దీర్పుము ! నీవు దాతృనందిలకస్వరూపుండ వని విని నదభ్రబ్రాహ్మణుండ నగునేను నీదర్శంబునకు వచ్చితిని. " అని మాటిమా టికిని బ్రార్థింపనారంభించెను. అది విని మయుం డాతఁడు బ్రాహ్మణుం డనియే భావించి ,, ఓయీ ! నీకేమికావలయునో కోరుకొనుము. అర్థి యెదుట నిలిచి యుండఁగా సాధువులగుదాతలు వారికోరికలకొలఁదిగొప్ప తనములంగూర్చి సంశయింపఁబోరు. " అని చెప్పుటతోడనే యింద్రుం డు ,, అయ్యా ! నేను మీతోడి స్నేహమునుగోరివచ్చితిని." అనియెను.

అమాట నిని మయుండు ,, ఓద్విజోత్తమా ! ఇందువలన నీకుఁగలుగు లాభమేమి ? '' అనియెను. ,. నీతోవైరములేకుండుటయే నాకు లాభము. నీకు శుభమగుఁగాక ! '' అని యిందుండు ప్రత్యుత్తర మిచ్చుటయు మయుండు నీవెవ్వఁడవో సత్యము వచింపుమనియెను. ఇంద్రుండప్పుడు తనసహసాక్షిమూర్తిం బ్రదర్శించెను. అది చూచి మయుండు విస్మితుండై ,, ఇదేమి ! వజ్రపాణియగు మహేంద్రుఁడా ? ఓసఖా ! ఇట్టికార్యము నీవంటివాని కయోగ్యమైనది. '' అనియెను. అప్పుడిందుండు మయు నాలింగనంబు గావించుకొని ,, మిత్రమా ! బుద్ధిమంతు లగువా రేవిధముచేనైను గార్యసిద్ధి గావించుకొందురు '' అని చెప్పెను. అదిమొదలుగా వారిరువురును బరమమిత్రులైరి. అంతటినుండి మయుండు మహేంద్రహిత నిరతుండై యుండెను.

ఇట్లు మయుండు దివిజపతిభవనంబునకుం జని దిక్ప్రవృత్తాంతంబు సకలంబు నివేదించుటయు సురేశ్వరుండు మాయావి యగుమయుం గాంచి ఇప్పుడు మనకుఁ గర్తవ్యం చేమని విచ్ఛించెను. అప్పుడు మయుండు తనికె మాయాపిదానంబు గావించెను. అంత నిందుండదు పరిహ్వష్టుండై ,, దీనివలన నేనేమి చేయవలయును'' అని పరిచ్ఛించుటయు మయుండు ,,నీవిప్పు డగస్త్యాశ్రమంబునకుం బోయి యట గర్భిణియైయున్న దితిం దర్శించి యామెకు సపర్యలం గావించుచు నటఁ గొన్నిదినంబులుండుము. అవకాశము చూచుకొని వజ్రపాణివై యామెగర్భంబునఁ బ్రవేశించి యాపిండము నీకు వశీభూతంబును, మృతంబునగునంతవఱకు నీవజ్రముతో భేదింప నారంభింపుము. అట్లయిన-చో నీకు శత్రుండగు వాఁడు జనియింపఁబోడు'' అని చెప్పెను. ఇందుండు నట్లే చేసెదనని చెప్పి మయున కనేకసత్కారంబులఁ గావించి యేకాకియై వినీతవేషంబున విమాత యగుదితిచెంతకుం బోయి సరళమార్దంబున నామెకుఁ

బరిచర్యలం గావించుచుండెను. ఆతనిమరుద్దేశమును దితిదేవిగాని గర్భ స్థపిండముగాని తదితరులెవ్వరుగాని గ్రహింపఁజాలకపోయిరి.

సహస్రాక్షుండును దితిగర్భంబునఁ బ్రవేశించు కోరికతోఁ జాల కాల మచ్చట నివసించియుండెను. కాని యాతని కెట్టియవకాశమును లభింపలేదు. ఇట్లుండ నొకనాఁడు దితిదేవి సంధ్యాసమయంబున నుత్తర శీర్షంబుగా శయనించి నిద్రించుచుండ నిదియే తగినసమయమని యిం దుర్ధుండు కులిశహస్తుండై యామెగర్భంబుసఁ బ్రవేశించెను. అప్పుడు గర్భస్థబాలుఁ డాతనిం గాంచి నిర్భయముగా ఁఓవజ్రిపాణీ! నన్నేల రక్షింపఁగూడదు? నేను నీకు సహోదరుఁడను గానా? నన్నేల చంపఁ దలఁచెదవు? ఓమహాబాహూ! యుద్ధక్షేత్రంబునఁ గాకుండ నితరస్థలం బున మారణంబు గావించుటకంటె మహాపాతకం బేదియును లేదు. ఓ శక్రా! నేను గర్భమునుండి నిర్గతుండ నైనంతనే నీతో యుద్ధము చేసెదను. అంతేకాని యిచ్చట నన్ను వధించుట నీవంటివాని కుచితము గాదు. నీవు శతక్రతుఁడవు; సహస్రాక్షుఁడవు; శచీవిభుఁడవు; పురందరుఁడవు; వజ్రపాణివి; సురేంద్రుఁడవు—ప్రభూ! ఇట్టినీ వింతటినీచకృత్యము గావించుట తగదు. నీవు నిశ్చయముగా యుద్ధకాముఁడ వైతివేని నేను గర్భమునుండి వెలువడునట్టి యుపాయముం గావింపుము. ఇట నుండి వెడలిపోమ్ము! మహాత్ములగువారు విపన్నిమగ్నులయ్యును దుష్టా ర్యవర్తులు గాఁజాలరు. నేనజ్ఞానుఁడను; అశక్తుఁడను; ఇచ్చట నాకాయుష్ణసంగ్రహంబునకుఁగూడ నుపాయంబులేదు. ఇట్టియవస్థలో నోవజ్రపాణీ! నీవు విద్యావంతుఁడ వైయుండియు నన్నుఁ జంప వచ్చి తివా. నీకు సిగ్గులేదా? కులీనులగువా రెన్నఁడును గర్హ్యకర్మంబుల నా చరింపరు. ఇట్టినన్నుఁ జంపుటవలన నీకెట్టి పౌరుషము లభించును. ఎట్టి కీర్తి కలుగునని యాసించితివి? గర్భస్థులగుభ్రాతలను జంపుదురా త్మ్మ లె

సర్వైన నుందువా ? అన్నా ! నీకు నాతో యుద్ధము చేయవలయునని వాఁఛమేయున్నచో—" అని చెప్పుచు నాబాలకుఁడు పిడికిలి బిగించి రుంపుచినిపైకి లంఘించెను. అప్పు డింపుర్ణి డుగ్రుఁడై తనకులిశంబుచే నాతనిసప్తఖండంబులుగావించెను. కోఁఛానులగుభూకువయయనువది యుండుగదా ! అంతమాత్రనుచే నాగర్భము మరణింపక యాఖండ ములు ,, అన్నా ! మేము నీసోదరులము " అని వచింప నారంభించెను. శకుర్ణి డామాటలను లక్ష్యము చేయక యందొక్కొక్కఖండము నేడే సితునియాలుగా ఖండింపఁదొడంగెను. ఆశకలంబు లన్నియు నైకకంఠ్య ముగా ,, శతకర్ణితూ ! మేము మాతృగర్భస్థులము; నీతమ్ములము; మమ్ము వధింపవలదు. " అని వాపోవఁదొడంగెను. ద్వేషవిధ్వస్తహృద యులగువారిచిత్తంబునఁ గరుణాకణ మావుఁడదుగదా ! ఇంద్రుం డీవిధం బుగా నిష్కరుణుండై యాగర్భస్థపిండమును నలువదితొమ్మిదిఖండంబులు గావించినను ఆశకలంబులు మరణింపక సజీవంబులై కరపాదాదిచిహ్నా బులతో నేకాకృతిం దాల్చి యేడ్చుచుండెను. వానింగాంచి సురపతి విస్మితుండై ,, మారుత, మారుత " అని ప్రబోధింపఁదొడంగెను. అకారణంబుననే వారందఱును మారుతులైరి. అక్కుమారులు మిగు లబలవంతులు, నోజస్వంతులు నైయుండిరి. వారట్లు గర్భమధ్యమునండే యుండి శకునకై భయపడక తమతల్లి కాశ్రీయభూతుం డగుసగస్త్య ముసీంద్రు నుద్దేశించి ,, ఓముసీంద్రా ! మాతండ్రి నీకు భ్రాతయైయుం డెను. ఆతఁడు నీతోడిస్నేహము పరిశంసనీయం బని తలంచెను. నీకును మాయందుఁగలప్రేమ యపారమైనది. ఇదిగో ! చూడుము ! ఈవజ్ర పాణి చండాలుండైనను జేయఁజాలని దుష్కృత్యముం గావించుచు న్నాఁడు." అని విన్నవించిరి.

ఆగస్త్యుఁడుపూర్వాలాపం బాలకించి ససంభ్రమండై యచటికి

వచ్చి గర్భవేదనావ్యథిత యగుదితిని సంబోధించి యూఅడించి శతకో తునియెడలఁ గుపితుండై ,, ఓయింద్రా ! నీవెల్లప్పుడును రణరంగముల యందు శత్రువులకు వెన్నుచూపెదవు గాక ! అట్లు రిపులకు వెన్నిచ్చు మోహునిజీవితముకంటె మరణమే యుత్తమమైనదిగదా !" అని శపిం చెను. అప్పుడు దితియు నీవృత్తాంతం బంతయు గ్రహించి ,, ఓరీసహా స్రాక్షా ! నీవు పురుహూచితం బగుకార్యంబు గావింపలేదు. అందుచే నీవు స్త్రీజనపరిభవంబున రాజ్యభ్రష్టుండ వయ్యెదవు గాక !" అని శపించెను. ఇంతలోఁ గశ్యపుం డచ్చటికి వచ్చుటయు శకుర్రిండు దితిగ ర్భంబుననే యుండి భయపరికంపితుండగుచు ,, తండ్రీ! నేనగస్త్యభయం బునను, దితిభయంబునను గర్భమునుండి వెలువడఁజాలకున్నాను." అని విన్నవించెను. కశ్యపుం డప్పుడు తనపుత్రునిదారుణకర్మంబును, గర్భ వానంబును, దిత్యగస్త్యులశాపంబును గ్రహించి వ్యథితహృదయుండై యింద్రునుద్దేశించి ,, కుమారా ! వెడలిరమ్ము ! ఎంతకుక్రూర్మము గావించితివి. సత్కులోత్పన్నుల లగువా రిట్టిపాపమును మనసునంతే నఁ జెట్టుకొనఁజాలరు" అనిన నింద్రుండు లజ్జితుండై దితిగర్భంబు వెలుపడి వచ్చి తండ్రియెదుటఁ దలవంచికొని నిలువఁబడియెను. ఆకారణము బట్టి యే పుణ్యపాపకర్మంబులు వర్తిల్లుతంబు లగుచుండును గదా !

అప్పు డింద్రుండు తండ్రిం గాంచి ,, మీరెప్పుడు చెప్పినట్లు చేసె దను. అందుల కెట్టిసంశయంబును లేదు" అనియెను. అంతఁ గశ్య పుండు లోకపాలకసహితంబుగా సకలదేవతలును దన్నుఁ బరివేష్టింప బ్రహ్మచెంతకుం బోయి సకలవృత్తాంతంబును నివేదించి దితికి గర్భశాం తియు, నింద్రునకు శాపమోచనంబును, గర్భస్థబాలకుల కాతనితోడి మైత్రియు నక్కమారులకారోగ్యంబును, సహస్రాక్షునకు దోషచ్యుతి యు, నగస్త్యనిశాపంబునకుఁ బరిహారంబును గటాక్షింపనలయు ననిపా

ర్థించుటయుఁ బద్మగర్భుండు ,, ఓకశ్యపప్రజాపతీ ! నీవిప్పుడు వసులోక పాలగణసహితంబుగా నిందుని గౌతమీతటంబునకుఁ గొనిపోయి యందు స్నానంబు చేయించి యీశ్వరస్తవంబు సేయింపుము. అమ్మ హాదేవునియనుగ్రహంబున సకలశుభంబులును జేకూరఁగలవు. " అని యానతిచ్చెను. కశ్యపుండు నాక్షణంబ వారిందోడ్కొని గౌతమికిం జని బ్రహ్మనచనపరికారంబు గావించెను. పుణ్యనదియగు గౌతమియు కరుణాకరుం డగుశివుండును సర్వదుఃఖాపనోదనంబునకుఁ బ్రసిద్ధులుగా శాస్త్రంబులు గీర్తించుచున్నవి. అప్పుడు కశ్యపుండు మహాదేవు నిట్లని వినుతింపం దొడంగెను. ,, ఓదేవేశా ! శంకరా ! రక్షింపుము. లోకన మస్కృతా ! పావనా ! పన్నగభూషణా ! వాగీశా ! రక్షింపుము. ధర్మ స్వరూపా! వృషధ్వజా! వేదతృతీయలోచనా రక్షింపుము. గోధరుండవు, లక్ష్మీశుండవు, గజచర్మాంబరుండవు, శర్వుండవు, సోమార్ధభూషణుం డవు, త్రిపురఘాతివి, యజ్ఞేశ్వరుండవు, సోమేశ్వరుండవు, అభీష్టప్రదా యకుండవు, కారుణ్యనిలయుండవు, మంగళదాయకుండవు, సర్వభూతప్ర భవుండవు, పాలకుండవు, వాసవుండవు, భాస్కరుండవు, విశ్వేశ్వరుండవు, బ్రాహ్మణనమస్కృతుండవు, విశ్వేశ్వరుండవు, సిద్ధేశ్వరుండవు, పూర్ణుం డవు, కృపాసింధుండవు, సగుసీవు మాయెడలఁ బ్రసన్నుండవగుము. ఓప రమేశ్వరా ! ఘోరంబగుసీసంసారం బనుకాంతారంబునఁ జరించుచుండు సకలజీవులకును నీకంటె దిక్కెవ్వరున్నారు ? అట్టినీకు నమస్కారము " అని ప్రార్థించెను.

అంతలో వృషభధ్వజుండు కశ్యపునకు సాక్షాత్కరించి వరంబు గోరుకొమ్మనియెను. అప్పుడు కశ్యపుండు వినీతభావంబున నిందునిచ ర్యయంతయు నివేదించి శక్రశాపంబును, అతనిపాపంబును, భావికాజ్య వినాశంబును, దనపుత్రులలోని పరస్పరవైరంబును, శమించునట్లు ప్రా

ర్థించెను. అంత శిష్యుండు పశ్చిమసంధ్యాసమయంబున దితిదేవిని, అగస్త్యమునీంద్రుని నుద్దేశించి ''ఓదితీ! నీకుమారులందఱును మరుత్తులు గాఁగలరు. వారందఱు నిందుసూనకు మిత్రులును యజ్ఞభాగులును నగుదురు. యజ్ఞంబులయం దింద్రునకు భాగంబిచ్చునప్పుడు ముందుగా మరుద్గణంబులకు భాగంబు కల్పితం బగుఁగాక! ఈమరుద్గణసహితుండగునింద్రుని శత్రువు లెన్నఁడును జయింపఁజాలరు. కేవల మిందుఁడే విజయుండు గాఁగలఁడు. ఓకశ్యపా! నీవు సుఖంబుండుము. ఇంతటినుండి భ్రాతృహత్యకు వొరకొనుపాపాత్ములకు వంశవిచ్ఛేదంబును, మాటిమాటికి వివన్నివగ్నతయుఁ దటస్థించుచుండుఁగాక!'' అని యానతిచ్చి యీశ్వరుండగస్త్యుంగాంచి ''మునీంద్రా! నీవీయింద్రునియెడలఁ గోపంబు నుపసంహరింపుము. ఓమహాపాజ్ఞా! శాంతింపుము! ఈసుదుస్సమయము లగుదురుగాక!'' అనిచెప్పి శివుండు పత్నియును బ్రసన్నచిత్తముతో దితిం గాంచి ''ఓదేవీ! నీవు భక్తిలోకైశ్వర్యమండితుండగు నొకపుత్రుండు గావలయునని కోరి పుణ్యవ్రతాచరణంబు గావించితివి. అట్టినీకోరిక యిప్పుడు సఫలం బైనది. శుభదర్శనులును, బలవంతులును, శూరులును, విశిష్టగుణవంతులు నగుబహుపుత్రులు నీకు లభించి యున్నారు. కావున నీవిఁక విచారింపవలదు. ఓసతీమణీ! నీకింకను గావలసినదేమైన నున్నచో వర్ణింపుము'' అని యానతిచ్చుటయు దితిదేవి కృతాంజలియై మహాదేవునకు నమస్కారంబుఁజేసి ''ఓసురపూజితా! లోకమునఁ బిల్లికుండ్రిలలో విశేషించి తల్లికే పుత్రోదర్శనము ప్రియకరమైనది. అట్టిస్థితిలో శౌర్యవిక్రమోపసంపన్నుఁడగు సత్పుత్రుఁ డుదయించినచో దల్లికెంతసంతోషమో చెప్పవలయునా? అట్టిబహుపుత్రులను నాకుఁ బ్రసాదించిన నీకృపామహిమను నెంతనివర్ణింపఁగలఁను? ఈనాఁడిట్లు నీకనుఁగొనఁ బలవంతులును, విజయులు నగుమరుదాదులకెట్టిసంశయమును లేదు. అగస్త్యాను

గ్రహంబునను, గంగాప్రవాహంబునను నాతిశయులు కశ్యపునివాత్సల్యం
బును, మహేంద్రునిసౌభాగ్యతృత్వంబును బడయుమరు గాక! ఓదేవా!
నీవు మాకుఁ బ్రసన్నుండవైనయిచ్చోటు శుభమయంబు గాకుండు
నా? దేవా! నేనిట్లు కృతార్థురాల నైతిని. అయినను భక్తివశంబున
నొక్కవిన్నపంబు గావించుకొనుచున్నాను. నామాట మన్నించి జగన్మం
గళంబు గావించుచున్నటులనుగ్రహింపనలయును" అని ప్రార్థించెను.

శివుండును బ్రసన్నుండై నీయభిప్రాయంబు చెల్లుగాకని యవ
కాశ మిచ్చుటయు సప్పుడు దితి మరల ,, ఓజగద్విధాతా! శివా!
సుకవదితో! అజగంబున సంతతి మనుజాదియే చున్నభక్షయుండు. విశే
షించి తల్లికే యది ప్రియకరమైనది. అది పుత్రసంతానమనుచో నీకఁ
జెప్పవలసిన దేమి? ఆపుత్రుండు గుణవంతుఁడును, ధీమంతుఁడును,
ఆయుష్మంతుండునై నచో నీకన స్వర్గంబుతోడను, బ్రహ్మపదంబుతో
డను బ్రయోజనం బేమున్నది? ఇహపరసుఖాభిలాషులు నెల్లప్పుడును
గుణవంతుఁ డగుపుత్రునే యభిలషించుచుండుదురు. కాన నన్ను సోదరీ
శ్వరా! లోకకల్యాణార్థమై యీక్షేత్రంబున స్నానంబు గావించువారికిఁ
బుత్రప్రాప్తి యగునట్లనుగ్రహంబు గావింపుము." అని ప్రార్థించెను.

అది విని శంకరుండు ,, దేవీ! అసహ్యశీలయనుసది మహాపా
మునకు ఫలము. ఇచ్చట స్నానము చేసినంతనే పాపనాశనం బగును.
ఇందు మునింగి సకలాభీష్టదానపూర్వకంబుగా నీస్తుతిమును జపించు
వానికిఁ బుత్రప్రాప్తి యగును. మూఁడుమాసంబు లేకాగ్రతగా స్నానదా
నంబులు గావించువారికిఁ గోటినంతసంతానము లభించును. అపుత్రిణి
యగురమణి యిందివగాహనంబు గావించి పుత్రవతి యగును. ఋతు
స్నానానంతంబున నిదమిద్ధనంబాడుమానిని బహుపుత్రవతి యగును.
గర్భవతియగుకాంత భక్తిపూర్వకంబుగా ఫలంబులతోడనాని, తిలలతోడ

గాని యిందు స్నానంబు చేసి నన్ను సందర్శించి నాస్తోత్రంబు బఠించి నచో నాయెకు' శక్రతుల్యుండగుతనయుం బుదయింపఁగలఁడు. పిత్ర్ణ దోషంబుచేఁగాని, పత్నీదోషంబుచేఁగాని, ధనాభావంబుచేఁగాని, మఱి యేకారణంబుచేఁగాని సంతానంబు పడయఁజాలనివా రీక్షేత్రంబున విధి విహితంబుగాఁ గుర్వంక పిత్రాదేవతలకుఁ బిండప్రదానంబు చేసి స్వల్ప మాత్రంబైనను స్వర్ణచానం బొనరింపఁగలిగినచోఁ దప్పక పుత్రవంతు లగుదురు. న్యాసాపహారులును, రత్నాపహర్తలును, పితృకర్మవిహీనులును నగువారునూఁ వంశవృద్ధిం గాంచఁగలుగుదురు. ఈతీర్థసేవనంబున జీవు లకుఁ బుత్రసౌఖ్యం బగుసంతానంబు గలుగును. నియతవ్రతుఁడై యీదినమగంగా సంగమంబున స్నానంబొనర్చి తీరంబునఁగల యానాది మూర్తియు, అజరుండును, అపారుండును, సచానందివిగ్రహుండును, దేవర్షిసిద్ధసాధ్యయోగీశ్వరాదిసేవితుండును, అనామయుండును జ్యోతిర్మ యుండును, లింగాత్మకుండును, ప్రభుండును నగుసిద్ధేశ్వరమహాదేవుని యథాశక్తి నుపచారాదులచేఁ బూజించినఁబను భక్తిపూర్వకంబుగఁ బూజించుచుఁ జతుర్దశి, అష్టమియొడలగుతిథులందు బ్రాహ్మణులకు సున్నదానంబు చేయుచు నన్నసంతర్పణంబుసేయునాఁడు శతపుత్రినం తుండును సకలాభీష్టుండునై యంతంబున శివసాయుజ్యంబు నందఁగ లఁడు. మఱియు నెప్పుఁడైనను, ఏయంబునందైనను ఈస్తోత్రంబుఁ బఠించినచో బుత్రవంతుఁ డగును " అని యానతిచ్చెను.

అప్పటినుండియు నాతీర్థము పుత్రతీర్థంబనువిఖ్యాతిం గాంచెను. అందలి స్నానదానాదులు సర్వకామప్రదంబులు. అచ్చట మరుద్గణం బులతో నింయసినపు మిత్రత్వంబు గలిగినచోటు మిత్రతీర్థంబనియు శక్రుండు నిష్పాపుఁడైనచోటు శక్రతీర్థంబనియు, శకునికు లక్ష్మీలా భంబగుతావు గమలాతీర్థంబనియుఁ బ్రసిద్ధంబు లయ్యెను. ఈసకలతీర్థం

బులును సర్వాభీష్టప్రదంబులు. భగవానుం డగుశివుండు దితిప్రభృతు లగు సర్వంబును మాపార్థనానుసారంబుగ నగు నని యూహించి యం తర్ధానం డయ్యెను. పిమ్మట నందఱును దమతమనివాసంబులకుం జనిరి. ఈతిమిరోదకంబునందిట్టిపుణ్యతీర్థములు లక్షలకొలఁది విరాజిల్లు చున్నవి.

యమున్యాదితీర్థవర్ణనము

ఈయమతీర్థము పితృగణములకుఁ బ్రీతికరంబును, దృష్టాదృష్టఫ లంబగునిష్టసాధకంబును, సర్వదేవర్షి సేవితంబును, సర్వపాపవినాశకరంబునై విరాజిల్లుచుండును. పూర్వకాలంబున అనుష్ణోదంబను బలవంతంబగు నొకకపోతంబు గలదు. దానికిఁ గామరూపిణి యగు హేతి యను కపోతి భార్యయై యుండెను. అనుష్ణోదుండు మృత్యువునకుఁ బౌత్రుండును, హేతి దౌహిత్రియు నై యుండిరి. కార్యకర్మంబున నాదిదంపతుల కనేక పుత్రపౌత్రులు లుదయించి వర్ధిల్లుచుండిరి. ఉలూకుం డనుపక్షిరాజు వారికి శత్రువై యుండెను. ఆతనిసంతానం బంతయు నాగ్నేయనామంబున విఖ్యాతం బైయుండెను. వారందఱును మిగుల బలవంతులు.

ఆయిరుతెగలవిహంగంబులకును జిరకాలంబువఱకును వైరంబు పర్యవర్తిల్లుచుండెను. గంగానదికుత్తరతీరంబునఁ గపోతసంతతియు, దక్షిణ తీరంబున నులూకసంతతియు వాసము చేయుచుండెను. పరస్పరవిరు ద్ధంబు లగునాపక్షిసంఘము లెప్పుడును బోరాడుచునే యుండెను. పుత్ర పౌత్రసేనాపరివృతులై వారిర్వురంతకాలంబు మహారణంబు గావించినను నందెవ్వరికి నెన్నఁడును జయంబు లభించుట లేదు. అనంతరము కపోత ము యమునిగూర్చియుఁ బితామహుం డగుమృత్యువుంగూర్చియు నా రాధనంబు గావించి యామ్యంబులగు నస్త్రంబులను సంపాదించి సర్వా ధికసామర్థ్యంబు సంపాదించెను. ఉలూకంబును అగ్నిదేవునుపాసించి

మహాబలసంపన్నం బయ్యెను. ఇట్లు యమాగ్నులవలన వరప్రాప్తు లగు నయ్యిరుతెగలవారును మదోన్మత్తులై మరల నతిభీషణంబగు మహారణం బు గావింప నారంభించిరి. అప్పుడు కపోతముపై నులూక మాగ్నే యాస్త్రముం బ్రయోగించెను. కపోతంబును శత్రువుపై యమపాశం బును, దండంబును, వ్యాఘ్రపాశంబునుగూడఁ బ్రయోగించెను.. అప్పు డు భయావహం బగునయ్యాహవంబు పూర్వకాలంబున నాడీబకసంగ్రా మంబును బోలి యుండెను.

అప్పు డులూకప్రయుక్తంబు లగుమహానలజ్వాలలచేఁ బరివేష్టి తులై తనపుత్రపౌత్రులందఱును వేగిపోవుచుండ మహాపతివ్రత యగు కపోతసతి చూచి ముఖవిహ్వలయై వివిధకాతరవచనంబులచే నగ్నిదేవ ను డ్డేశించి ,, అరూపుండును, అదానుండును, అపరోక్షుండును, నగు నగ్నిదేవునకు నమస్కారము. ఈజగంబునందలి సకలపదార్థములు నెవ్వ నియాత్మభూతములో, ఎవ్వనిమూలమున దేవతలు హవ్యభోజనంబు గావింతురో అట్టియజ్ఞభుజుండును, స్వాహాప్రియుండునగు నగ్నిదేవు నకుఁ బ్రణామము. దేవతలకు ముఖంబును, హవ్యవహనుండును, దేవ హూతయు, దేవదూతయు, నగువిభావసుని నేశరణంబు వేఁడెదను. ప్రా ణరూపంబున జీవులయంతస్థితుండును, బహిర్భాగంబున నన్నుపరిదం డును, యజ్ఞసాధనస్వరూపుండును నగుధనంజయుండు నాకు రక్షకుం డగుఁగాక !" అని యిట్లు వినుతించుటయు నగ్నిదేవుండు ,, ఓసాధ్వీ ! కపోతీ ! ఈరణరంగమున విడిచిన నాసంబంధమగునీయస్త్ర మమోఘ మైనది. ఇమ్మహాస్త్రంబునకు విశ్రాంతిస్థానంబు గల్పించు నుపాయం బేమైన నున్నచో నాకెఱిఁగింపుము !" అనియెను. అంతఁ గపోతి వినీ తస్వరముతో ,, ఓహవ్యవాహా ! ఈయమోఘశరంబు నాభర్తకును బుత్రపౌత్రాదులకు నెట్టియపాయంబును గావింపక నాయందు విశ్రాంతిం

చుఁగాక ! ,,ఓజాతవేదా ! నీవుసత్యవచనుండ వగుము. నీకు నమస్కా
రము. '' అని ప్రార్థించుటయు జాతవేదుండు ,, ఓపతివ్రతా ! నీపతి
భక్తికి నేను పరమసంతుష్టుఁడ నైతిని. ఓహేతీ ! నేను నిన్నును, నీభ
ర్తను, నీపుత్రపౌత్రులనందఱనుగూడ క్షమించితిని. ఈయగ్నిజ్వాలలు
మిమ్మెవ్వరిని దహింపకుండుఁగాక !—నీవు సుఖంబుగ నుండుము ! ''
అని యనుగ్రహించెను.

ఇది యిట్లుండఁగా యమభాశబద్ధుండై యమదండతాడితుండగు
నిజభర్తను రణరంగమునం గాంచి యులూకి దుఃఖార్తయై యమసన్నిధా
నంబునకుంజని యాతని సందర్శించి ,, ఓప్రభూ ! యమరాజా ! జనులు
నీవలనిభయంబుచేతనే బ్రహ్మచర్యానుష్ఠానంబు గావింతురు. ధీరులగు
వారు నీభయంబుననే కర్మనిష్ఠులయ్యెదరు. మఱియు సత్కర్మాచరణంబు
సేయుదురు. అసశేనాదివ్రతంబులైనను, గ్రామంబులు విడిచి యరణ్య
వాసంబులు నేయుటయైనను, సామ్యభావము నాశ్రయించుట యైనను
నీభయంబునలననే—నీభయంబువలననే సోసుయాజు లగుచుందురు.
నీభయంబువలననే విప్రులు వేదోచ్చారణంబు సేయుచుందురు. దేవా!
అట్టినీశరణంబు గోరివచ్చిన నన్ను రక్షింపుము '' అని ప్రార్థించుటయుఁ
బతివ్రతయగు సయ్యులూకిపత్నిస్తోత్రంబునకు యముండు ప్రసన్నుండై
,, ఓసతీమణీ ! నీకు శుభంబగుఁగాక ! నీయభీష్టం బేదియో తెల్పుము ''
అని యానతిచ్చెను. అప్పుడయ్యులూకి యముం గాంచి ,, ఓసురశ్రే
ష్ఠా ! నాభర్త నీపాశంబుచే బంధితుండై, నీదండంబుచేఁ బాడితుం
డగుచు బాధితుం డగుచున్నాఁడు. అట్టిమహాపున్నీతుడగునాభర్తను,
బుత్రపౌత్రాదులను రక్షింపవలయును '' అని ప్రార్థించెను. అమాట
విని యముండు కృపామయుండై ,, ఓశుభాసనా ! మదీయంబులగు
పాశదండంబు లమోఘంబులు. వానికిఁ బలసయోగ్యులు బగుస్థానంబు

నిర్దేశింపుము'' అనియెను. అనుటయు నయ్యులూకియుఁ గపోతివలెనే ''శ్రీజగన్నాథా ! నీపాశంబునన్ను బధించుఁగాక ! నీదండంబు నన్ను దండించుఁగాక ! వానిమూలమున నాపతి పుత్రపౌత్రాదికుల కెట్టి-యుపాయంబును గలుగకుండుఁగాక ''' అని చెప్పుటయు భగవానుండగు యముండు కృపాయత్తచిత్తుండై ''సాధ్వీ ! నీపతిపుత్రాదికులు నిరపాయులగుదురుగాక ! నీకును సుఖంబగుఁగాక ! '' అని కరుణించి తనపాశదండంబుల నుపసంహరించెను. అట్లే యగ్నిదేవుండును దనయస్త్రంబు నుపసంహరించెను.

అనంతర మయ్యిరువురును గలసిపోయి యులూకకంబునకును, గపోతంబునకును బరస్పరమిత్రత్వముంగూర్చి యాపక్షుల నుద్దేశించి ''ఓవిహంగశ్రేష్ఠంబులారా ! మీయభీష్టంబు గోరుకొనుఁడు '' అని యానతిచ్చుటయు నవ్విహంగద్వయం బైకకంఠ్యముగా ''శ్రీసురోత్తములారా ! మావైరవ్యాజంబున నతిదుర్లభం బగుమీదర్శనము మాకు లభించినది. మేము పాపమతులమగుపక్షులము. అట్టిమాకు వరంబులతోఁ బ్రయోజన మేమున్నది ? అయినను మీరు కరుణించి వరప్రదానంబు గావింపఁదలంచితిరి గావున మేమును గోరుకొనుచున్నాము. మాకొఱకు మేమెట్టివరంబును గోరుటలేదు. స్వార్థంబుతోఁ గూడినప్రార్థనము శోచనీయమైనది. పరార్థోద్యతుం డగువానిజీవితమే సార్థక మైనది. అగ్నియు, జలంబును, రవియు, పృథివియు, వివిధంబు లగుధాన్యంబులును బరార్థసాధనంబుకొఱకే ప్రవృత్తంబు లగుచుండును. విశేషించి సాధువులుగూడ నట్టివారే—బ్రహ్మాదిదేవతలుగూడ మృత్యుముఖపతితు లగుదురన్నచో నిక నితరులలెక్కయేమున్నది ? ఇది యంతయు నాలోచించి చూడఁగా స్వార్థంబునకై శ్రమపడుట నిరర్థకం బనిబోధ యగుచున్నది. జననకాలంబున విధియెట్లు లిఖించి యుంచెనో

యట్లు జరుగకమానదు. కాని జీవులు వృథాపౌరుషమును బ్రకటించుచుఁ గేవలక్లేశమునే యనుభవించుచుందురు. కావున నోదేవతలారా! మాకు జగన్మంగళకరం బగునొకవరంబును బ్రసాదింపఁగోరెదము" అని ప్రార్థించిరి.

అంతలోక విఖ్యాతులగు యమాగ్నులు ప్రసన్నులై యాపక్షీద్వయంబునకు ధర్మకీర్తివర్ధనంబుగను, సకలలోకశోభకరంబుగను వరంబు గోరుకొనుఁడని యానతిచ్చుటయు నవిహంగంబు లొక్కటే వాక్యముగా "ఓసురవరులారా! ఈగంగానది యుభయతటంబులను మాయాశ్రమంబులు ప్రతిష్ఠితంబు లగుఁగాక! సుకృతియైనను దుష్కృతియైనను ఈక్షేత్రమునందు స్నానదానజపహోమతర్పణాదులం గావించువాఁడు సకలాభీష్టసిద్ధుం డగుఁగాక! ఇదియే మాకుఁ బరమవరంబు" అనుటయు నద్దేవద్వయంబును "ఓపక్షులారా! మీరుకోరినట్లే యగుఁగాక! మఱియు మీయందలిప్రీతిచే నింకొకవరం బిచ్చుచున్నాము. ఈగౌతమియుత్తరతీరంబున నెవ్వరీయమస్తోత్రమును బఠింతురో వారివంశంబున సప్తపురుషాంతరంబులవఱకు నకాలమృత్యువు వారియనేరదు. ఆపురుషుండు సర్వదా సంపద్భాజనుండు గాఁగలఁడు. ప్రతిదినంబును మృత్యుస్తోత్రంబు పఠించువాఁ డష్టోత్తరశతసహస్రవ్యాధులనుండియు విముక్తుం డగును. మఱియు నీక్షేత్రంబున సప్తాహమాత్రంబు స్నానంబు చేసినవా రసూతులు త్రిమాసమధ్యంబుననును, వంధ్యలు షణ్మాసమధ్యంబుననును గర్భవతు లగుదురు. ఆనారీ వీరప్రసవిణీయు, నబ్బాలుం డాయుష్మంతుఁడును, ధనవంతుఁడును, మతిమంతుండును, బలవంతుండును, బుత్రపౌత్రసంతుండు నగును. ఇచ్చటఁ బిండాదిదానంబువలనఁ బితృదేవతలకు ముక్తిలాభం బగును. నరుఁడు క్షేత్రంబున స్నానమాత్రంబుననే మనోవాక్కాయజంబు లగుకలుషంబులు నశింపఁగలవు." అనియిట్లు

యము ఁ దనుఁగ్రహించుటయు నగ్నిదేవుండును, ‘‘ ఓపక్షివరులారా ! ఈగౌతమీదక్షిణతీరంబున నియతవ్రతులై యెవ్వరుమదీయంబగుస్తవంబును బఠింతురో వారి కాయురారోగ్యభాగ్యంబులు నేను బ్రసాదించెదను. ఎట్టినరుఁడైనను, నెట్టిచోటనైనను సీస్తవంబు పఠించినచో నగ్నిభయనివారణంబు గాఁగలదు. ఈస్తోత్రమును లిఖించి గృహమధ్యంబున స్థాపించినయెడల గృహదాహంబు గలుగదు. ఈయగ్నితీర్థంబున స్నానదానాదులఁ జేసినఁ బ్రోషధులఁ బడంబు లగును. ” అని యనుగ్రహించెను.

అప్పటినుండియు నాతీర్థంబులు యామ్యతీర్థము, అగ్నితీర్థము సనునామంబులచేఁ గీర్తితంబు లయ్యెను. అచ్చటనింకను మూఁడువేల మూఁడువందలతోఁబదిపుణ్యతీర్థంబులు గలవు. అవియన్నియు భుక్తి ముక్తిప్రదంబులు. ఈసమస్తతీర్థంబులయందును స్నానంబు చేసినచో పేర్కొనఁదగినపుణ్యంబు గాంచినవాఁడగుఁ బవిత్రుఁ డై పుత్రపౌత్రాదిసమృద్ధిం గాంచి పుణ్యవంతుఁ డై స్వర్గివాసంబుఁ గాంచఁగలఁడు.

—• తపస్తీర్థాదివర్ణనము •—

ఈతపస్తీర్థము సర్వకామప్రదంబును, బుణ్యజనకంబును, బితృప్రీతికరంబు నైనది. పూర్వకాలంబులలో జల మధికమా, అగ్నియధికమా యను తెర్కవితెర్కంబులు పుట్టెను. అందుఁ గొందఱు జలంబును, గొందఱగ్నిని బ్రశంసింపఁదొడంగిరి. వారిట్లు వాదప్రతివాదములు చేయుచుండ నందుఁ గొందఱు ‘‘అగ్నిజీవభూతం బగుటచే ననలంబుకంటె జననాధారం బేదియును లేదు. అగ్నియే యాత్మభూతంబును, హవ్యభూతంబు నైయున్నది. ఈయఖిలజగఁబు నగ్నిమూలంబుననే యుత్పన్నం బైనది. అగ్నిచేతనే సకలలోకంబులును ధరింపఁబడినవి. అగ్నియే జోతిర్మయంబును, త్రైజసంబు నగుజగదాకారముగాఁ బరిణమించినది.

కావున నగ్నికంటె శ్రేష్ఠంబును, పావనంబు నగునది యేదియును లేదు. అగ్నికంటెఁ బరతత్వంబును లేదు. అగ్నియే అంతర్జ్యోతి యని కీర్తింపఁబడుచుండుటచే నదియే పరంజ్యోతి. అగ్నిభిన్నముగ నేపదార్థంబునకును శక్తి లేదు. ఈజగత్త్రయంబు నగ్నితేజంబుచేతనే వ్యాప్తంబై యున్నది. కావునఁ బంచభూతంబులలో నగ్నియే శ్రేష్ఠమైనది. గర్భస్థంబగు బీజము సకలాంగకంబులంగాంచి వర్ధిల్లుట యగ్నిశక్తిమూలముననే—వి శేషించి యగ్నియే దేవతలకు ముఖంబై యుండెను. కావున నగ్నికంటెఁ బ్రధానపదార్థము మఱియొకటి లేదు." అని వాదించిరి.

మఱికొందఱు వేదవాదు లగుమునులు జలశ్రేష్ఠత్వమును ప్రతిపాదించుచు "జలమూలముననే యన్నము సంపన్నం బగుచున్నది. జలమువలననే జనులు శుచులగుచున్నారు. జలముచేతనే చరాచరజగంబంతయు రక్షితమైయున్నది. జలమే జగంబునకు మాతృస్వరూపము. జలము త్రైలోక్యమునకును జీవనము. జలంబునుండియే యమృతము దయించె ననిపెద్దలు చెప్పియుండిరి. దానినుండియే యోషధు లన్నియు నుదయించెను గావున జలమే సర్వభూతశ్రేష్ఠమైనది." అని ప్రశంసింప నారంభించిరి. ఇట్లు కొందఱగ్నిని, గొందఱు జలంబును గీర్తించుటయే గాని యందెవ్వరు శ్రేష్ఠులో నిర్ధారణ కాదయ్యెను. అందుచే నమ్మహర్షులు పరస్పవిరుద్ధవాదు లగుచు నెట్టి సిద్ధాంతంబును చేయఁజాలక యందఱును గలసి బ్రహ్మదేవుని చెంతకుం బోయి జలాగ్నుల యం దెవ్వరుప్రధానులో యెఱింగింపవలయునని ప్రార్థించిరి.

అప్పుడు జలజసంభవుం డించుక యాలోచించి నియతవ్రతులగునమ్మహర్షుల నుద్దేశించి "ఓమునివరులారా! జలాగ్నులు రెండును జగంబునఁ బూజ్యతమంబు లైనవియే. ఆరెండింటివలననే లోకమంతయు నుత్పన్నం బైనది. వానిమూలంబుననే హవ్యంబును, కవ్యంబును,

అమృతంబును జనించినవి. వానిమూలముననే జీవనమును, శరీరధారణము నగుచున్నవి. ఆరెండింటిలో నొకదానిమించినవి శేషమింకొకదానికి లేదు. కావున నారెండింట శ్రేష్ఠత్వమును సమానమైనదనియే తోచుచున్నది" అని బోధించెను. అందువలన జలాగ్నులయందు దేనిశ్రేష్ఠత్వమును నిర్ణయింపకుండుటచే మునులందఱును బ్రహ్మవచనంబులచే సంతృప్తిపడఁజాలక వానిశ్రేష్ఠత్వమును దెల్సికొనవలయు ననుకుతూహలముతో వాయుదేవునిసన్నిధికిం బోయి "ఓమహాత్మా! నీవు ప్రాణస్వరూపుఁడవు. కావున జలాగ్నులశ్రేష్ఠత్వంబు నిర్ణయింపనలయును. నీవు సత్యమూర్తివి" అని ప్రార్థించుటయు వాయుదేవుండు యుక్తియుక్తంబుగా "తపోధనులారా! అగ్నియంతే సకలజగంబును బ్రతిష్ఠితంబై యున్నది. కావున జలంబుకంటె ననలమే శ్రేష్ఠతమంబైనది" అని చెప్పెను.

అమాట విని పరితృప్తులగుమహర్షులాసిద్ధాంతము నంగీకరింపఁజాలక తక్కినరుషులతోఁగూడఁ గలసి వసుంధరచెంతకుం బోయి "ఓ భూదేవీ! నీవు చరాచరంబున కాధారభూతంబవు. కావున నీవు సత్యము చెప్పనలయును! జలాగ్నులయందు శ్రేష్ఠు లెవ్వరు" అని ప్రశ్నించుటయు భూదేవి మృదుస్వరముతో "సర్వభూతంబుల కానందప్రదంబును, సనాతనంబు నగుజలము నాకుఁగూడ నాధారంబై యున్నది. ఆజలమునుండియే సర్వభూతంబులు నుత్పన్నంబు లగుచుండును. కావున నన్నిటియందును జలమే శ్రేష్ఠమైనది." అని చెప్పుటయు నగ్నిప్రముఖులు కాదుకాదని నిషేధించిరి. అప్పటికిని వారిభిన్నాభిప్రాయములు స్థిరపఱపున వాఁడఁదఱును క్షీరజలధిశయనుండును భగవానుండు నగువిష్ణుదేవునిసన్నిధికిం బోయి శంఖచక్రగదాధరుం డగునద్దేవుని వివిధప్రకారంబుల నిట్లు వినుతింపందొడంగిరి.

"భూతభవిష్యద్వినుండును, బుద్ధిగుహానివేశుండును, చిత్రవిచిత్రపరిణామశీలుండును, జగత్త్రయస్వరూపుండు నగుదేవుండు మాకు దిక్కగుంగాక! పరిశయకాలంబున సర్వంబు నెవ్వనియందు లయం బగుచుండునో, మహర్షులేదేవుని శాశ్వతుం డనియు, అప్రమేయుం డనియు, వేదవేద్యుం డనియు, అక్షయుం డనియు నిర్దేశించి యుండిరో ఎవ్వని యాశ్రయంబు సర్వాభీష్టదాయకమో, అట్టిసత్యవస్తువు నాశ్రయించెదము. పంచభూతాత్మకుండును, జగదాశ్రయుండును, ప్రకృతిపురుషుండును, సర్వవ్యాపకుం డయ్యును యోగిగణంబులకుంగూడ నవిదితుండు నగుదేవుండు మాకుం బ్రసన్నుండగుంగాక! ఓవిష్ణుదేవా! అట్టిపర దైవతంబవు నీవే. ఓజగన్నివాసా! జలాగ్నులయందేది శ్రేష్ఠమెనదో యెక్రింగించి మాసంశయంబుం దీర్పవలయును. అందుకొఱకే మేమంద ఱమును నీసన్నిధికిరుదెంచి యున్నాము. నీవు స్వయముగా సత్యనిర్ధారణంబు గావింపవలయును. ఈసమస్తజీవులకును నీవంతరాత్మవై యున్నావు. ఓజగన్నాథా! ఈనిశ్వమంతయును నీవే—నీయందే సర్వంబును బ్రతీయమానం బగుచున్నది. విశ్వాత్మండవగు నీవీజగంబులోపలను, వెలుపలను, అంతటను నిండి యున్నావు. అయినను ప్రకృతివిభావముచే నెవ్వరును నిన్నుగ్రహింపఁజాలకున్నారు. దేవా ప్రసన్నుండవై మాసంశయంబు నివారింపుము"

అని వారు ప్రార్థించుచుండగా జగద్ధాత్రియు నశరీరియు నగుదేవవాణి "ఓబుషివరులారా! తపోనియమశక్తియుక్తంబుగా మీరు జలంబును అగ్నినిగూడ నుపాసింపుడు. అందెవ్వరియారాధనంబు ప్రబ్రహ్మమంబున ఫలసిద్ధింగాంచునో యాదైవతమే శ్రేష్ఠమైనదని నిశ్చయించుకొనుడు!" అని వినంబడియెను. అప్పుడు మునులందఱు నవ్వాక్యంబు సంగీకరించి యటనుండి కదలి సర్వలోకమాత్మస్వరూపిణియు,

భువనత్రయ పావనియు నగుగౌతమీతటంబునకుం జని యచ్చటఁ దపోని యతవ్రతుఁడై జలాగ్నుల నుపాసింపనారంభించిరి. అట్లు కొంతకాలంబు చనుటయు మరల వేదమాత యగుసరస్వతి యశరీరిణియై ,, ఓమౌని పుంగవులారా ! అగ్నిదేవునకు జలమే జననీస్వరూపిణి యైయున్నది. అజలంబువలననే సర్వంబును శుచిమంతం బగుచున్నది. కేవలాగ్నిపూజకులు గూడ జలవ్యతిరిక్తంబుగ నగ్ని నారాధింపఁజాలరు. సర్వత్రజలసంచారం బగుటచేతనే కర్మాధికారము గలుగుచున్నది. మానవుం డెంతటివేదవి దుం డైనను జీవితకాలం బంతయు శీతలజలావగాహనంబు సేయుచునే యుండవలెను. అట్లు సేయకున్నచో మలయుక్తుండును, అశుచియు, ధర్మ కర్మానుష్ఠానంబున కనధికారియు నగుచున్నాఁడు. జలమే సకలజగంబునకు మాతృస్వరూపిణి యగుటచే నదియే సర్వభూతంబులయందును శ్రేష్ఠతమంబైనది. విశేషించి జల మగ్నిఁగూడ జననియై యున్నది. అందుచేఁ గేవలము జలమునకే శ్రేష్ఠత్వము నిష్పన్నం బగుచున్నది. ,, అని యెఱిఁగించెను.

అయ్యాకాశవాణివచనంబు లాకర్ణించి యచ్చటివేదవాదు లగు మును లందఱు నప్పుడు వాదోపవాదంబులు వదలుకొని యేకాభిప్రాయులై జలశ్రేష్ఠత్వమునే యంగీకరించిరి. అట్లువారందఱు నొకసిద్ధాంత మునకు వచ్చిన యాపుణ్యక్షేత్రము తపస్తీర్థం బగునామముచే విఖ్యాతం బయ్యెను. మఱియు దానికి శక్రతీర్థంబనియు, అగ్నితీర్థంబనియు, సారస్వతతీర్థం బనియు, నామంబులు గలిగెను. అసకలతీర్థంబులయందును స్నానదానాదులు మహాఫలదాయకంబులు. అచ్చటఁ బుణ్యజనకంబు లగువమనాలుగువందలతీర్థంబులుగలవు. అవి యన్నియు స్వర్గమోక్షప్రదంబులు. దైవవాణి యాస్థలంబున మహర్షులసంశయవిచ్ఛేదంబు గావించిన యాస్థానంబు సరస్వతీగంగాసంగమస్థానము. ఆస్థానమహా

త్మ్య ము నెంతటివారును వర్ణింప సమర్థులు గారు.

—♦ రేవతీతీర్థవర్ణనము. ♦—

గంగానదియుత్తరతటంబున సర్వపాపవినాశకం బగురేవతీర్థంబు గలదు. పూర్వము సర్వసద్గుణసంపన్నుండగు ఆర్ష్టిషేణుండను నొకరాజుం డెను. అతనికపరలక్ష్మీంబోలి జయయనుపేరుగలసతియే భార్యయై యుం డెను. అదంపతులకు భరుండనుపుత్రుండుం గలఁడు. అతఁడు పితృభ క్తుండును, మతిమాతుండును, కార్యదక్షుండును, ధనుర్వేదవిదుండు, వేదపారదర్శియు నై యుండెను. ఆభరునకురూపవతియు, విఖ్యాతచరి త్రియు నగుసుపార్శ్వ యను కాంత సహధర్మిణియై యుండెను. మహారా జగు నార్ష్టిషేణుఁడు పుత్రుం డగుభరునియందు రాజ్యభారమం నుంచి యశ్వమేధయాగంబు నిర్వర్తింపఁదలంచి సరస్వతీతీరంబున నాశ్రమపురో హితునిచే దీక్షాగ్రహణంబు గావించి వేదశాస్త్రపరాయణు లగు ఋత్విగ్గణంబులతోడను, బ్రధానులగుమహర్షిగణంబులతోడను, బరివే ష్టితుండై బ్రాహ్మణాగ్నిసాన్నిధ్యంబున నుండఁగాఁ బ్రతాపవంతుండును శూరుండునగు మిథుం డనురక్కసుం డయ్యధ్వరధ్వంసంబు సేయుం దలంచి భార్యాపురోహితసహితంబుగా నారాజేంద్రుని బట్టి రసాతలం బునకుం గొనిపోయెను. ఇట్లఁ జేయునది లేక ఋత్విజులును, దేవతలును, స్వస్థానంబులకుఁబోయిరి.

ఆరాజపురోహితునకు దేవాపి యను తనయుండు గలఁడు. ఆబా డు తనతండ్రింగానక విస్మితుండై దుఃఖితచిత్తంబుతో నిజజననింగాంచి "అమ్మా! నాతండ్రి యెక్కడకుఁ బోయెను? పితృవిహీనుండనై నేనెట్లు జీవములతో నుండఁగలను? తల్లీ నీవు సత్యము పలుంపుము. పితృవిహీనులగు నిర్భాగ్యులజీవితము వ్యర్థమైనది. నీవువిషయంబున సత్య

ము వచింపవేని నేను జలంబులయం దైనను, నగ్నియం దైనను బడి ప్రా
ణనిసర్జనంబు చేసికొనక మానను. " అని యడిగెను. ఆమాటలు విని
తల్లి " వత్సా ! నీతండ్రి రాజసహితంబుగా నొకదానవునిచే రసాతలం
బునకుఁ గొనిపోఁబడియెను " అనునంతనే దేవాపి " అమ్మా ! ఎవఁడా
రాక్షసుఁడు ? ఎందుకొఱకు నాతండ్రిని దీసికొనిపోయినాఁడు ? అట్లు
కొనిపోవుచుండ నెవ్వరు చూచినారు ? ఆపాపపురక్కసునినివాస మెచ్చ
ట ? ఈసంగతు లన్నియును స్పష్టముగాఁ దెలుపుము " అని ప్రశ్నిం
చెను. అప్పుడాతనితల్లి " నాయనా ! మహారాజు యజ్ఞదీక్షితుండై
యుండఁగా మిగుండనుదానవుం డారాజును, ఆతనిదేవిని, మాతండ్రిని
గూడ వహ్నిబ్రాహ్మణదేవగణసమక్షంబున బలవంతముగఁ బట్టి రసాత
లంబునకుఁ గొనిపోయెను " అని చెప్పెను.

ఆవృత్తాంత మంతయు నాలకించి దేవాపి " దేవతలను, అగ్నిని
ఋత్విక్కులను, రాక్షసులను గాంచి నాతండ్రిని వెదకవలయును. ఇంత
కంటె మఱియొకమార్గము లేదు. " అని యాలోచించి రాజపురోహితుండగు
భరునిచెంతకుం బోయి " ప్రభుకుమారా ! దానవాపహృతులగుమనవారిని
రసాతలమునుండి తపోనియమవ్రతప్రభావంబుచే గ్రహించి కొనితెచ్చు
దను. అతిఘోరంబగుపరాభవంబు తటస్థించినప్పుడు తగినప్రతీకారము
గావింపఁజాలని నరాధముని జీవితముకంటె మరణమే శ్రేష్ఠమైనది.
నీతండ్రియగునార్షిషేణుం డెట్లు పాలించుచుండెనో యట్లే నీవును నిమ్మ
హీమండలంబును శాసించుచుండుము. రాజపుత్రా ! నేను కృతకృ
త్యుండనై మరల వచ్చువఱకును నాతల్లిని గాపాడుచుండుము. ఇంక
నాకు సెలవొసంగుము ! అనిచెప్పెను. రాజపుత్రుండును సకలవిధంబుల
గార్యనిశ్చయంబు సేయుచు పురోహితపుత్రుం డగుదేవాపిం గాంచి
" విప్రనందనా ! నీవు వరమేశ్వరానుగ్రహంబునఁ గార్యసిద్ధిం గాంచఁగ

లవు. యథాసుఖంబుగఁ బోయి రమ్ము? ఇంచుకంతయును జింతింప వలదు" అని ప్రోత్సహించెను.

అనంతర మబ్బాలుం డగుదేవాపి యమకేందుని చరణధ్యానం బునఁ దత్పరుండై ఋత్విగ్గణంబుల ననవేషించుచు, వారినిదర్శించి వేఱు వేఱుగ నమస్కారంబు లర్పించి కృతాంజలిపుటుండై "ఓమహాభాగు లారా! యజ్ఞదీక్షితుం డగుయజమానుని, పురోహితుని, యజమానపత్నిని రక్షించుభార మంతయు ఋత్విజులపై నుండునుగదా! అట్టిచో మీసమక్షమునుండే వారు దానవునిచే నపహృతులై పోయిరి. ఇది కేవలమనుచితముగను, అయుక్తముగను లేదా? కావున మీరీక్షణంబ మహారాజును, రాజమహిషిని, మాతండ్రియగు పురోహితుని భద్రంబుగఁ దీసికొని రావలయును. వారికెట్టియపాయంబును గలుగఁగూడదు. మీరట్లు చేయకున్నచో నాశాపంబునకుఁ బాత్రులు కాకమానరు" అని యుగ్గడించుటయు ఋత్విజులు భయపడి "భూసురకుమారా! యజ్ఞంబులయం దగ్నిదేవుఁ డత్యంబులయం దగ్నిదేవుఁ డత్యంబులయం దగ్నిదేవుఁ డత్య

దేవతలనే యడుగుము." అనియెను. అంత దేవాపి దేవతలచెంతకుం బోయి ప్రత్యేకంబుగ వారికి సమస్కరించి తనయభిశాపోద్యమంబును, ఋత్విజులయు, అగ్నిదేవునియు ప్రత్యుత్తరంబులును వారికి నివేదించెను. దేవతలావిషయంబు నాకర్ణించి విస్మితులై "విప్రనందనా! మేము వైదికమంత్రంబులచేతను ఋత్విక్కులచేతను సమాహూతులమై హవిర్భాగంబులఁ గైకొనుచుందుము. అంతేకాని మేము స్వతంత్రులము గాము. వేదంబుల ననుసరించులయే మావిధి. అందుచే మేము వేదప్రేరితులమై పని చేయుచుందుము. కావున నీవు వేదంబులనే యడుగుము" అని చెప్పిరి.

అనంతరము దేవాపి వేదంబుల నారాధించి సాక్షాత్కరింపఁజేసికొని వానికిఁ బుష్పపత్రాదులంబులుచేసి ఋత్విజులును, అగ్నియు, దేవతలును జెప్పనవిషయంబులను నివేదించెను. అప్పుడు వేదములు "ఓ మారా! మేమును బరతంత్రులమే గాని, స్వతంత్రులము గాము. మేమెప్పుడు నీశ్వరవశవర్తులమై యుండెదము. అశేషజగంబున కాధారుండయ్యు నిరాధారుండును, నిరంజనుండును, సత్యంబున కేకమాత్రాశ్రయుండును, సర్వసంపన్నిధానుండును, మహేశ్వరుండు నగుమహాదేవుఁడే సర్వంబునకుఁ గర్తయు హర్తయునై యున్నాఁడు. మేము కేవలము శబ్దమయులము. అందుచే సకలంబును వచించుటకును, సర్వంబును గ్రహించుటకును జాలియుందుము. మాప్రయోజన మింతమాత్రమే. నీ వేమియడిగినను జెప్పఁగలము. మీజనకాదుల నెవ్వరపహరించిరో, యూ తనినామంబును, నివాసంబును, బలపరాక్రమంబులు నెట్టివో చెప్పఁగ గలము. మఱియు మీవా రేడైత్యునిచే భక్షితులైపోయిరో, యింకను సజీవులై యుండిరో యెటింగింపఁగలము. నీసామర్థ్యమెట్టిదో, ఎచ్చట నెవ్వరి, నేనిష్ఠముగా నారాధించి నీవు వారిని బడయఁగలవో

ఆయుపాయముగూడ నీకు బోధింపఁగలము. ఇంతకంటె మేమేమియుఁ జేయఁజాలము. నీయాత్మీయులపోకడకు మేమెంతమాత్రమును బాధ్యులము గాము" అని స్పష్టముగాఁ దెలియఁ జేసెను.

జేవాపియు నావచనంబు లాకర్ణించి తన మనంబున నించుక యాలోచించి వేదగణంబుల నుద్దేశించి "ఆదైత్యునిచే నపహృతు లగు మాతండ్రియు, రాజును, రాణియు మరల నెట్లు లభింతురు? వారికెట్లు క్షేమముగలుగును? ఈవిషయము నాకెఱిఁగింపవలయును." అనుటయు వేదంబులు "ఓభూదేవకుమారా! నీవీక్షణంబ గౌతమీతీరంబునకుం బోయి యందు వెలసియున్నమహాదేవు నారాధింపుము. అందువలనఁ గృపాకరుఁ డగు మహేశ్వరుండు సుప్రసన్నుండై నీయభీష్టంబు నెఱవేర్పఁగలఁడు. ఓమహామతీ! దేవుండగుశివుండు సన్నుతుఁడై నిశ్చయంబుగఁ బ్రీతుం డగును. మహారాజగు నార్ష్టిషేణుండును, ఆతనిదేవియగుజయయు, నీతండ్రియగు నుపమన్యుండును నిరోగశరీరులై పాతాళతలంబున నున్నవారు. నీవు పరమేశ్వరవరప్రభావంబున నమ్మిథునైత్యుని సంహరించి స్వధర్మనిర్వహణంబువలన మహాయశంబు నందఁగలవు. మాకు శక్తియున్నంతవఱకు నీకీయుపాయము నెఱిఁగించితిమి. ఇంతకంటె మాకేమి చేయుటకును శక్తి చాలదు—"

అని వేదంబులు బోధించుటయు విప్రబాలకుం డగుదేవాపి యప్పుడే వేదంబులకడ సెలవుగైకొని గౌతమికిం జని యందు సుస్నాతుండై యించుకసేపు ధ్యానంబు గానించి యనంతరము మహాదేవు నుద్దేశించి "ఓదేవదేవేశా! నేనుబాలకుఁడను. నీవు నాగురులకు గురుండవు. నిన్ను స్తోత్రముచేసి మెప్పించుటకు నాకు శక్తి లేదు. నీసత్యస్వరూపమును నిగమనిచయంబులును, దేవతలును, మునిగణంబులును, బ్రహ్మాయు, వైకుంఠవాసుం డగువిష్ణుదేవుండునుగూడ నెఱుంగఁజాలరు. నీవెట్టివాఁడ

త్తైన నగుచువుగాక! నేను నీకు నమస్కరించుచున్నాను. ఓమహేశ్వరా! నీవిలోకంబులందగల యనాథులకును, కృపణులకును, దరిద్రులకును, రోగులకును, పాపాత్ములకును గూడ రక్షకుండవు. జగన్నాథా! తపోనియమముంజాలినమునులచేఁ బూజితులై దేవతలు మానవులకు భవత్ప్రదత్తంబులగుఫలంబులనే ప్రసాదించుచుందురు. ఒక్కసారి "శివ" యను నీనామంబు నుచ్చరించినంతమాత్రమున నెంతటియజ్ఞానులనైనను, ఎంతటి పాపాత్ములనైనను, ఎంతటి నరకార్హవు నిమగ్నులనైనను, నీవు రక్షించుచుందువు. అట్టిదయాళుండవగునీవు నన్ను రక్షింపవలయును"

అని దేవాపి ప్రార్థించుటయుఁ దిలోచనుండాతని మెట్టమెదుట సాక్షాత్కరించి పరమహృదయముతో "వత్సా! నీమెడల నేను సంతుష్టుండనైతిని. నీవు దైన్యంబు విడిచి నీయభీష్టంబు గోరుకొనుము" అని యానతిచ్చినంతనే దేవాపి కృతాంజలియై "ఓజగన్నాథా! మారాజును, రాజపత్నిని, నాతండ్రిని నేను మరలఁ బడయఁగోరుచున్నాను. మరియు రిపుండగు మిథుఁడైత్యునినిధనంబును గావించుచున్నాను" అని విన్నవించెను. అప్పు డఖిలేశ్వరుం డగుతిలోచనుఁ డట్లే యగుఁగాక యని యనుగ్రహించి గణేశ్వరుని నందికేశ్వరునిఁ బిలిచి స్వయముగఁ దిరోహితాయుధమును బ్రసాదించి వానిని రసాతలంబునకుఁ బంపించెను. వానాక్షణంబ పాతాళంబునకుం జని సైన్యంబుగ మిథుఁడైత్యుని సంహరించి దేవాపితండ్రిమొదలగువారిని విడిపించి తెచ్చి దేవాపికి సమర్పించిరి.

ధీమంతుండగు నార్ష్టిషేణుని యశ్వమేధం బప్పు డాక్షేత్రంబునఁ జేసి సంపన్నం బయ్యెను. అప్పు డచ్చటి దేవుండును, ఋత్విజులును, దేవతలును వేదంబులును, మహర్షులును దేవాపినుద్దేశించి "ఓవిప్రనందనా! భక్తవత్సలుండును, జేనజేవ్రండు నగుమహేశ్వరుండు నీకు సాక్షాత్క-

లించిన యీస్థానము దేవతీర్థం బనునామంబున విఖ్యాతంబు జగఁగాక ! ఈతీర్థంబు మానవులకు సర్వపాపహరంబును, సర్వసిద్ధిప్రదంబునై, పుణ్యజనకంబునై నీనిర్మలకీర్తిని శాశ్వతంబుగఁ జేయుచుండుఁగాక !" అని యభినందించిరి. అశ్వమేధంబు సంపన్నంబైనంతనే అర్జునునకు దేవతలు వరప్రదానంబు చేసి యాగాశ్వమిూజలఁబులనవీగాహనం భావించి తమ్మఁ గృతార్థులుగా భావించుకొనుచు స్వర్గంబునకుం జనిరి. అది మొదలుగా నాక్షేత్రంబు నుభయతీరంబులను నేఁబదివేలయోనిమిశ్రంద లతీర్థంబు లుద్భూతంబు లయ్యెను. ఆసకలతీర్థంబులును మహాత్మలడా యకంబులు.

